# STUDIES
# IN
# ANDHRA BHARATA

V2.4418
35F9R
201.
C.

K. RAMAKRISHNAIYA, M. A.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

# ఆంధ్ర భారత కవితావిమర్శనము

## (STUDIES IN ANDHRA BHARATHA)




కోరాడ రామకృష్ణయ్య, యం., ఏ.,

**K. Ramakrishnaiya,** M.A.,

READER IN TELUGU,

*University of Madras.*



ద్వితీయ సం] [వెల రు. ౩-౦-౦



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సర్వస్వామ్యములు
గ్రంథకర్తవి

V2.4413
35F9R

PRINTED AT THE
ANDHRAPATRIKA PRESS
MADRAS—1929

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7500

ప్రథమముద్రణము
౧౦౦౦ ప్రతులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri




CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

# PREFACE

This book is the result of my work, as the University Reader in Telugu. It is based on the lectures delivered by me in Nov. 1928, under the auspices of the Madras University, and is only an amplification of the matter contained therein.

Andhra Bharata is doubtless the earliest and most important work extant in Telugu from a linguistic as well as an artistic point of view; and it is only proper that a critical and historical appreciation of the Telugu language and literature should begin with a study of that great work.

Critics are often prone to remark that the last word on Telugu Bharata has already been said, and that there is nothing more to be worked on the subject. But it may be said that they have to realise that Mahabharata is a diamond with many facets still demanding the view and appreciation of the critic. Telugu language and literature have to be studied more critically from a historical point of view, their gradual development has to be traced, the underlying influences that moulded their development in different ages have to be noted, and the real place and importance of Bharata, especially of Tikkana's poetic expression and art, in Telugu

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

literature, have to be brought out, by a close comparison of the Telugu text with that of the Sanskrit original. As such, this sort of study and work has been brought under the purview of the Telugu Department. For the present I have to confine myself to Virataparva alone for purposes of comparison, as no authorised version of the original text for other Parvas is available so far.

. In this connection, it is with feelings of reverence and gratitude, that I thank Dewan Bahadur, Sir. R. Venkataratnam Naidu garu, Kt., M.A., D. Litt., Ex Vice Chancellor of this University, for having encouraged me in taking up this subject on hand as part of my work here. I have to thank N. Bangarayya garu, B.A., for the help he has rendered me in this work while he was here as a Fellow of the Telugu department. I express my deep sense of gratitude to M.R.Ry. Desoddharaka, K. Nageswara Rao Pantulu garu, the noble Patron of Telugu Literature, for the kindness with which he accepted to include my work in his Andhra Grandhamala, and the promptness with which he got it through the press. My thanks are also due to the University authorities for having permitted me to publish this work.

K. R.

---

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

# పీఠిక

---

మద్రాసు విశ్వకళాపరిషత్తులో తెలుఁగురీడరుగా నుండి క్రిందటి సంవత్సరమున నేను జేయఁగలిగిన పరిశోధనఫలితమే యీగ్రంథము.

ఆంధ్రభాషావాఙ్మయముల చరితమును, వాని నక్రమపరిణామమును అన్వేషించి విమర్శించుటయే ప్రాచ్య పరిశోధనాలయమందలి యాంధ్రశాఖ చేయఁదగిన పనిగా నున్నది. భారతమే యీ భాషలో మొదటి యుద్గ్రంథ మగుటచే, తద్భాషావాఙ్మయ పరిణామమున కిది యెంత వఱకుఁ దోడ్పడినదో తెలిసికొనవలసిన యావశ్యకత కలదు. ఇంతకుఁ బూర్వ మనేకు లనేకవిధముల దీనిని విమర్శించియే యున్నారనుట వాస్తవమే. కాని నన్న పార్యుఁడు చెప్పినట్లుగా విశ్వజనీనమై పరఁగు నీ భారత కథ్నము దాని నాశ్రయించువారి దృక్పథమునుబట్టి వింతకాంతుల నీనుచు నేయుండు ననుటకు సందేహ ము లేదు. కావున భారతకవితకుఁ దత్తద్దేశకాలపరిస్థితు లకు నెట్టినంబంధము కలదో, ఇది యాంధ్రభాషావాఙ్మయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరిణామమున కెట్లు తోడ్పడినదో, కవిత్రయమునొక్క-- అందు ముఖ్యముగా కవిబ్రహ్మయొక్క-- కవితానిర్మాణ చాతుర్య మెట్టివిశేషగుణములు కలదగుటచే సర్వాతిశాయియై వెలయుచున్నదో పరిశీలించి వినరింపఁగల విమర్శన లింకను బయలుదేఱవలసియున్నవి. గీర్వాణసారస్వత మహావృక్షశాఖకుఁ గట్టినయంటుగా బయలుదేఱి విజృంభించిన యాంధ్రసారస్వతము నందు ఆంధ్రజాతియతాగుణ మెంతవఱకు నిలిచియున్నదో పరిశీలింపవలసియున్నది. ప్రాచీనాంధ్రభాషాస్వరూపమును గుర్తించి, దానికితరద్రావిడభాషలతోడను, సంస్కృతప్రాకృతముల తోడనుగల సంబంధబాంధవ్యములనునిర్ణయించి,తద్భాషాచరిత్ర నన్వేషించుటయు నావశ్యకంబే. ఆంధ్రసారస్వత మహావృక్షమునకు 'లలితస్కంధము' ఆంధ్రభారతము. ఈస్కంధము నాశ్రయించినచో, నావృక్షమునకు 'మూలంబగు' దేశీయపుఁ బలుకుబడియు, వైకి విజృంభించిన ప్రబంధాదిశాఖల యథార్థస్థితియు మనకు సులభముగ గోచరించును. కావునఁ దే యిది యింకను భాషాసారస్వత విమర్శకుల కవశ్య మాశ్రయపాత్రం బగుచున్నది. కేవల భాషాంతరకర్తలుగ నెన్నఁబడుచున్న భారతకవుల కళాచాతుర్యవిశేషములను మూలగ్రంథముతోఁ బోల్చి విడఁదీయవలయునను తలంపే నన్నీవిమర్శనమునకుఁ బురి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొల్పినది. ప్రమాణముగ గ్రహింపఁదగిన మూలగ్రంథ పాఠము తిక్క–నపర్వములకు లభింపకపోవుటచే నీవిమర్శ నము ప్రధానముగ నొక్క–విరాటపర్వముపైననే యాధార పడవలసినదైనది. తిక్క–న ధీనినిగూర్చి చేసిన ప్రశంసనుబట్టి యాతనికవిత కిది మూలకందమనుటయు స్పష్టమే. తిక్క–నపర్వములనుగూడ మూలముతో బోల్చి చూచినచో తిక్క–నార్యుని కళాప్రతిభల మహత్త్వ మింకను బయలు వడుననుటకు సందేహము లేదు. ఇట్టి విమర్శనల ప్రయో జనమును నిర్ణయించి యిందేమైన గుణలేశములు గలిగి నచో గ్రహించి నన్నుఁ గృతార్థునిఁ జేయ సహృదయులగు పండితులను ప్రార్థించుచున్నాను.

ఇంతకుఁ బూర్వ మీవిశ్వకళాపరిష దధ్యక్షులై యుండి యీ భారతవిమర్శనము విషయమున నన్నుఁ బ్రోత్సహించిన శ్రీ దివాన్‌బహదూర్ నర్ రఘుపతి వేంకటరత్నంనాయుఁడు (కె. టి., ఎం. ఏ., డి.లిట్.) గారికి వినయపూర్వకముగు నాకృతజ్ఞతాభివందనముల నర్పించు చున్నాఁడను. ఈగ్రంథమును ప్రకటించుకొన ననుజ్ఞయొసఁగిన విశ్వవిద్యాలయాధికారులకును, ఈ పరిశోధనాలయ మున 'ఫెల్లో'గానున్న కాలమున నీగ్రంథపరిశోధన విషయ మున నాకుఁదోడ్పడిన శ్రీ నండూరి బంగారయ్య(బి. యే.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారికిని నేనెంతయుఁ గృతజ్ఞుఁడను. నా ప్రార్థన నంగీకరించి యీగ్రంథమును దమ ఆంధ్రగ్రంథమాలలోఁ జేర్చికొని యింత శీఘ్రకాలమున ముద్రించి యాంధ్రలోకము నెదుటఁ బెట్టిన యత్యుదార స్వభావులు, నాంధ్రభాషా పోషకులు, దేశోద్ధారకులు నగు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారికి నా కృతజ్ఞతాభివందన శతములు నర్పించుచున్నాఁడను.

కోరాడ రామకృష్ణయ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

# విషయసూచిక

---

## ౧

ఆంధ్రవాఙ్మయము; ఆంధ్రమహాభారతము: ౧-౭౮

విమర్శనపద్ధతులు ౮-౧౦; ఆంధ్రవాఙ్మయయుగములు ౧౦-౧౩; ప్రాచీన దేశకాలపరిస్థితులు,౧౩-౨౪; చాళుక్యుల కాలమున నాంధ్రభాషాస్థితి, ౨౪-౩౯; అహాదనకరశాసనములోని తెలుఁగుభాగము, ౩౯-౪౪; చాళుక్య భీమరాజు శాసనము, ౪౪-౪౫; దీక్షాసిశాసనము, ౪౫-౪౭; యుద్ధమల్లుని శాసనము, ౪౭-౫౧; శిష్టభాష, జానుదెనుఁగు, ౫౧-౬౬, భారతరచన-ఛందస్సామగ్రి, ౬౬-౭౪; ప్రాచీన భాషాస్వరూపము-జన్యభాషలు ౭౪-౭౮.

## ౨

మతస్థితి-వాఙ్మయము: ౭౯-౧౭౨;

భారతరచన-అవతారికలు, ౮౭-౯౫; నన్నయవైదిక దృష్టికి నిదర్శనములు,౯౫-౧౦౭; నన్నయతరువాతి కాలస్థితి,౧౦౭-౧౧౭; ఆరణ్యపర్వశేషపూరణప్రశంస; ౧౧౭-౧౨౪;ఆరణ్యపర్వశేషమునందలితిక్కనయనుకరణములు, ౧౨౪-౧౫౧;తిక్కన భారతరచన, ౧౫౧-౧౫౪; తిక్కన అద్వైతభావము, ౧౫౪-౧౫౬; తిక్కన యవతారికలు, ౧౫౬-౧౬౧; తిక్కన కవితావేశము, ౧౬౧-౧౭౨.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

## 3

భారతాంధ్రీకరణము—తిక్కన: ౧౭3-3౫౪

విరాటపర్వకథ, అందలి వైశిష్ట్యము, ౧౯౧-౨౦3; పాండవప్రవేశము, ౨౦3-౨౨౯; శమీవృక్షముపై నాయుధ నిక్షేపణము, ౨౨౯-౨3౫; బృహన్నల సారథిగాఁగుదురు కొనుట, ౨3౫-౨౪౦; విరటునికొలువు-భీముఁడు, ౨౪౦-౨౫౭; కీచకవధఘట్టము, ౨౫౭-3౫3; కీచకవధానంతర విశేషములు, 3౫3-3౭౪.

## ౪

తిక్కనార్యుని కళాప్రతిభలు: 3౭౫-౪౫౯

విరాటపర్వము—ప్రబంధలక్షణములు, 3౭౯-3౮౦; మూలకథపై తిక్కన నేసిన యాంధ్రతాముద్ర, 3౮౦-3౮౫; తిక్కనార్యుని వర్ణనలు, 3౮౫-3౯౧; ప్రకృతి వర్ణనలు, 3౯౧-3౯౬; తిక్కన మనోవృత్తివివరణశక్తి, నాటకకళా చాతుర్యము, 3౯౬-౪౦౫; తిక్కన శృంగారవర్ణనలు, ౪౦౫-౪౧౬; పాత్రపోషణరీతులు, ౪౧౭-౪౩౦; రసపోషణరీతులు, ౪౩౦-౪౩౪; నాటకరీతులు, ౪౩౪-౪౩౮; తిక్కనార్యుని భాషాశైలులు, ౪౩౮; పూర్వోత్తర సందర్భములకు జక్కనిపొందిక కల్పించుట, ౪౩౮-౪౩౦; ఉపమాలంకార ప్రయోగము, ౪౩౦-౪౪3; సందర్భానుకూలముగ భావమును స్ఫురింపఁ జేయు పదరచన, ౪33-౪3౭; ఆంధ్రభాషా జాతీయప్రయోగ నైపుణ్యము ౪3౭-౪౪౧; అర్థముమాఱిన ధాతువులు, పదజాలము, ౪౪౧-౪౫౬; కారకవిశేషములు, ౪౫౬-౪౫౮; ఉపసంహారము ౪౫౮-౪౫౯.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

# ఆంధ్రభారతకవితావిమర్శనము

## ౧

### ఆంధ్రవాఙ్మయము; ఆంధ్రమహాభారతము.

ఆంధ్రవాఙ్మయలక్ష్మికి ఆంధ్రభారత మనంతతేజోవిరాజమానం బగు శిరోలంకారము. ఆంధ్రవాఙ్మయ మహావృక్షమునకు మూల బీజము, మూలాధారము. ఆంధ్రభాషాస్రవంతి కడ్డుతగిలి నిలువఁబెట్టిన యొక పెద్ద యానకట్టు. ఆంధ్రభాషా వాఙ్మయ ప్రపంచమునకు—లేదా బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమునకు మూలభూతంబై, త్రిపుర హోపశోభితంబైనను ధర్మాద్వైతస్థిత్యుపబృంహితంబై నెగడిన దీయాంధ్రభారతామ్నాయంబు. ఈయద్వైతభావము హరిహరనాథాశ్రయణము మూలమునఁ జేఁగాక, తిక్కనార్యుని కళాప్రతిభమూలమునఁగూడ సిద్ధించినదనవచ్చును. కవిత్రయంబున ముఖ్యుండగు తిక్కనార్యుం డీయాంధ్రభారతమునకు వలెనే యాంధ్రవాఙ్మయ ప్రపంచంబునకుఁ గూడ మూలమై నిలచియున్నాఁడు. భట్టుమూర్తి తన గ్రంథాదిని స్మరించిన మూర్తిత్రయము మనభారత కవిత్రయముకంటె కొంచెము భిన్నమైనను, అతఁడు కుండలేంద్రున కొనగిన స్థానము మాత్రము ముఖ్యముగా గమనింపఁదగియున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"మహి మున్ వాగనుశాసనుండు సృజియింపం గుండలీంద్రుండు వ
న్మహనీయస్థితిమూలమై నిలువ శ్రీనాథుండు ప్రోన న్మహో
మహులై సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపు నాటించు నీ
బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమునఁ దత్పాగల్భ్యమూహించెదన్"

ఇందాంధ్రవాఙ్మయ ప్రపంచమునకు వాగనుశాసనుఁడు స్రష్ట. శ్రీనాథుండు పోషణకర్త. ఇక కుండలీంద్రుఁడన్ననో యీ ప్రపంచమునొక్క మహనీయస్థితికి మూలమై నిలచె నని చెప్పియున్నాఁడు. ఆంధ్రవాఙ్మయమున తిక్కనార్యుఁడు వాగనుశాసనశ్రీనాథాదుల నతిక్రమించి తన్మహనీయస్థితికి మూలమై నిలిచెనని చెప్పఁదగియున్నది. ఆంధ్రభాషావాఙ్మయ ప్రతిష్ఠకు భారతమే ముఖ్యకారణము. అది పంచమవేదంబై పరమాన్నాయంబగుటయేగాక యాంధ్రవాఙ్మయమున మూలగ్రంథమై యామ్నాయసదృశంబై పరమప్రమాణంబై వెలుఁగొందుచున్నది. వాఙ్మయమున మొదటి గ్రంథంబగుటయేగాక, భాషాప్రయోగ విషయమునఁగాని, కవితాప్రౌఢ్యవిషయమునఁగాని దీనిని మించినగ్రంథము లీభాషలోఁ బూర్వమునఁ గాని, పరమునఁగాని బయలు దేరియుండలేదనుట సాహసోక్తి కానేరదు. ఇందు నన్నపార్యుని కవితాప్రవాహగాంభీర్యమునకు తిక్కనార్యుని యసమాన కవితాకళాచాతుర్యము (Poetic Art) వస్త్రవెట్టుటచే దీనికిట్టి మహాప్రతిష్ఠ గలిగినది. ఒక కవియొక్క సహజశక్తి యాతఁడు తనకై పుణ్యమును వెలయించుటకుగా నేకరించిన వస్తువుయొక్క మహత్త్వమును బట్టియే వ్యక్తమగుచుండునని సాహిత్యవిమర్శకుల మతము. అర్జునుని యస్త్రకళాకై పుణ్యమునకుఁ దగినగాండివ మాతనికి దొరకినట్లే తిక్కనార్యునిప్రతిభకుఁ, గవితాశక్తికి దగినవస్తువు భారతకథ యం దాతనికి లభించినది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇన్నగమునందు గాండివ
మున్నది యదిగాని మద్భుజోద్రేక విలా
సోన్నతికోర్వవు పెద్దయు
నన్నప లీవిండ్లు గుఱుచ లల్ప బలంబుల్.

అని యర్జునుఁడు చెప్పినట్లుగా, తిక్కన మొదట నిర్వచననో త్తరరామా యణమును రచించి చూచి యది తన కవితావిలాసోన్నతి కోర్వఁడని తలంచికాఁబోలు నీభారతకథను చేపట్టినాఁడు. అందును, మొదటి మూఁడుపర్వములును నన్నయ యుద్దేశమునకును, ఆతని వైదికసంపత్తికి జీవితచరితకుఁ దగినవై యాతనిపాలఁ బడుటయు, నంతకంటెను రస వత్తరంబై యూర్జితకథోపేతంబగు భాగము తిక్కనపాలఁబడుటయు, ననునది యాంధ్రలోకము చేసికొనిన మహాపుణ్యఫలమని చెప్పవలసి యున్నది. ఇందాతని యప్రతిమాన కవితాసౌపుణ్యమేగాక, యాతని నీతిపరిచితి, యుద్ధకళాపరిచితి, లౌకికజ్ఞానసంపత్తి, రాజకీయవిషయ పరిజ్ఞానము మొదలగు నసాధారణ గుణములన్నియు వ్యక్తమగుటకుఁ దగినయవకాశము లభించినది. ఇయ్యది యాంధ్రావళి కనవరతము మోదముంగూర్చుచు, నాంధ్రజన సామాన్యమునకుఁ బురాణశ్రవణ పఠనయోగ్యంబై, ఆంధ్రకవిజనంబుల కనుకరణయోగ్యంబై, రసికులకు భిన్నరసాస్వాదనమునొలుపునై, లక్షణకర్తలపరమప్రమాణంబగు లక్ష్యంబై, నీతివేత్తలకు నీతిదాయకంబై, భాషాతత్త్వజిజ్ఞాసువులకు ప్రాచీనాంధ్రభాషా జాతీయ ప్రయోగచమత్కృతులం జవిగొల్పు నదై, సాంకేతికలక్షణలక్షితంబును, సాంకేతికజీవిత(Conventional life) సహితంబును గాకసహజము, సచలనము, సరళము, స్వాభావికము నగు నుత్తమకవితచే నొప్పారినదై, తరువాతికాలమునందలి యాం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథకవితకు మార్గదర్శకంబై నెగడినది. భారతకవుల నూతనకల్పనలే తదుపరి ప్రబంధవాఙ్మయమునకు మార్గదర్శకములైనవి.

ఈకారణముచే నాంధ్రభాషావాఙ్మయముల పరిణామక్రమమును దెలిసికొనవలయునన్నచో ఆంధ్రభారతమును సవిమర్శంబుగ బఠించుటత్యావశ్యకం బగుచున్నది. నన్నయ భారతభాగమే ప్రస్తుతముపలభ్యమానములగు నాంధ్రభాషాగ్రంథములలో మొదటివగుటచే నాంధ్రభాషకు, అంతకు పూర్వపరములగు స్థితిగతులను బరికింపవలెనన్న నన్నయభాషతోడ బోల్చిచూచికొనవలసినదే. ఆంధ్రభాష కాకాలమున లక్షణము లేకుండుటచేఁ దరువాతి కవులందఱు నన్నయ భారతమునే లక్ష్యముగాఁ జేసికొనిచెప్పవలసినదేగాని తెలుఁగుపల్కు మఱొక్కటిఁ గూర్చి చెప్పఁగారాదని దాక్షుపాటి కవిరాక్షసుఁడే నియమంబుచేసెనని యు,

ఆనూఁడుపర్వములలో
నామాన్యుఁడు నుడువు తెనుఁగు లరసికొని కృతుల్
తామ రచించిరి తిక్కసు
ధీమణి మొదలైన తొంటి తెనుఁగు కవీంద్రుల్.

అని యప్పకవి చెప్పుచున్నాఁడు. ఇట్లు భాషావిషయమునఁ దెనుఁగున భారతము పరమప్రమాణమైన గ్రంథమైనది. నన్నయకవితాశైలికిని, ఆతని భాషకును, ఆతనిభాగమందలి తెలుగు జాతీయమునకు నాతఁడు స్వయముగా నెంతవఱకు బాధ్యుఁడో గ్రహింపవలెనన్నచో నాతనికాలమందు, నంతకుపూర్వమునను గల గ్రంథములు లేదా శాసనాదులు, ఇతర సన్నిహితభాషాస్థితిగతులు—నీమొదలగువానితో నీగ్రంథమును బోల్చి తెలిసికొనవలసియున్నది. కవిరాక్షసుఁడు చేసినట్లుగా నప్పకవిచేఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జెప్పఁబడిన నియమమును తరువాతి కవులు నందు ముఖ్యముగా తిక్కనార్యుఁడు నెంతవఱకు పాటించిరో యను విషయము పరిశీలింపఁదగి యున్నది. సంస్కృతబహుళంబగు శైలి నవలంబించి రచించిన శ్రీనాథాదులుగాని, కరువాతి ప్రబంధకవులుగాని తెలుఁగుపల్కు, తెలుఁగు జాతీయము తిక్కనార్యుఁడు ప్రయోగించినంత నాతఁడు ప్రయోగించిన రీతిని ప్రయోగించియుండలేదు కావున నన్నయకుఁ బూర్వమునం డలి ప్రాచీనాంధ్రభాషాస్వరూపమును దెలిసికొనుట కిప్పుడిప్పుడు బయలువెడలుచున్న శాసనాదు లెట్లు కొంతవఱకాధారము లగుచున్నవో, అట్లే నన్నయతరువాతికాలమునందలి తెలుఁగు నుడికారమును దెలిసికొనుటకు తిక్కన తన భారతభాగమున వాడిన భాషయె ముఖ్యాధారమగుచున్నది. తరువాతి కవులలో నింతబహుళముగా శుద్ధాంధ్రభాషాజాతీయప్రయోగమును జేసినవారు లేకుండుటచే నీతినిసే ముఖ్యముగాఁ జేర్కొనవలసివచ్చుచున్నది. ఇంతకుఁబూర్వము పాల్కురికి సోమనాథాది శైవకవులు కొండఱుమాత్రము జానుతెనుంగు కొంతవాడినను, తిక్కన తిరువాతికాలములో నన్నపార్యుఁడవలంబించిన సంస్కృతభూయిష్ఠరచనయే సర్వసామాన్యమై కవిజనాదరణపాత్రమై యుండుట తటస్థించినది. తిక్కనార్యుఁడును గొంతవఱకు రచనయే చేసినను, మెత్తముమాదక్రమక్రమముగా నడుగంటుచున్న దేశీయపుబలుకుబడినామాత్రమైనను చిరస్థాయిగా నిలుపవలెనని తలంపుతో స్వీయభాషాభిమానముకలవాఁడై యద్దానిని పనిపట్టి తనగ్రంథమున వెలయించినాఁడు. ఇంచగపడు ప్రాచీనాంధ్రభాషాప్రయోగచమత్కృతులను మఱియొకచోఁ గానము. ఈవిధముగా నన్నయకంటెను గూడ తిక్కన యాంధ్రభాషకు మహోపకారము చేసినవాఁడైనాఁడు. నన్నయతిక్కనలు తమగ్రంథమున వెలయించిన యానాఁటిమాతృభాషాస్వరూప



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును దర్శించుటకుగా నాంధ్రమహాభారత మవశ్యపఠనీయంబగుచున్నది. ఇట్లు భాషావిషయమునసేగాక కవితాకళాసౌందర్య విషయమునను ఆంధ్రవాఙ్మయమున భారతమునకుగల ప్రాముఖ్యము మఱి యే గ్రంథమునకును లేదనియే నిస్సందేహముగా జెప్పవచ్చును.

అయితే భారతమనునది సంస్కృతభాషలో వ్యాసమహర్షిచే రచింపఁబడినది గదా. ఆంధ్రకవులు స్వయముగ రచించినది కాదు, భాషాంతరీకృత గ్రంథమున కిట్టి ప్రాశస్త్యమా యనుప్రశ్న కలుగవచ్చును. ఆంగ్లవాఙ్మయమున మొదటిది భాషాంతరీకృతగ్రంథ మనుటచే గాఁబోలు తెరువాత నాలుగైదువందల యేండ్లనఁటకు నట్టి గ్రంథములే బయలుదేరుట తటస్థించినది. కాని వీనిలో నే యొక్కటికైనను భారతకవితకంటె మిన్న యనిపించుకొనఁ దగినదిగాని, తిక్కనార్యుని కవితతోఁ బోల్పఁదగినదిగాని బయలుదేరలేదు. కావునసే యాంధ్ర భారత మాంధ్రకావ్యములలో నుత్కృష్టమై వ్యాసభారతముకంటెఁ గూడ నాంధ్రావళికి మోదముం గూర్చుచున్నది. పేరునకు భాషాంతరీకృతమె యైనను స్వతంత్రగ్రంథమగు మూలముకంటెను రసవత్తరంబై యున్నది. ఒకకవియొక్క గొప్పతన మాతఁడు చేపట్టిన విషయమునొక్క గౌరవమునుబట్టియే గాక, ఆ విషయమును ఆ వస్తువును దానె ట్లుపయోగ పఱచికొనినాఁడు ఎట్టిశిల్పచాతుర్యమును చూపినాఁడు దాని కేవస్నెచిన్నెలువెట్టి యెట్టి నూతనవస్తుత్వ నూతనసృష్టిగాఁ జేసి చూపి తన ప్రతిభను మెఱయించినాఁడు అనుదానిని బట్టి యుండును. ఆ కావ్యమునంతను ఆవరించియుండు నాతని యాత్మశక్తియె (Personality) తన్మహత్వమునకుఁ గారణమగుచుండును. అదియె మనము ముఖ్యముగ గమనింపఁదగిన విషయము. షేక్స్పియర్ కాళిదాసాదులు గ్రహించిన వస్తువు సర్వ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోకసామాన్యును పాతపురాణ గాథలలోనిదే. వారి శక్తిప్రతిభలే యా పాతకథలను నూతనసృష్టిగ మార్చి వారికి శాశ్వతకీర్తిని గడించినవి. ఈశక్తిని గనపఱచలేని కవిత యుత్తమమైన కవితగానేరదు. కవిహృదయము పొంగిపొరలి రావలయును. కాని యీపొంగు నుత్తమ కవి తన కళా (art) శక్తిచే మాటుపఱుచును. తిక్కనార్యుఁడు భారతము రచింపఁబూనినపుడు కవిత్వతత్త్వ నిరతిలేయానఁభావానందభరితాంతఃకరణుఁడై యుండినాఁడు. వ్యాసునికథనే తాను జెప్పుచున్ననూ తన కళాచాతుర్యమును జూపకపోలేదు. ఇట్టి కవిత యాంధ్ర వాఙ్మయమున చాల అరుదనియే చెప్పవచ్చును. భారతకవుల తరువాత నాంధ్రవాఙ్మయమున శబ్దాడంబరము, సాంకేతిక జీవితవర్ణనము, ఆలంకారికనిదర్శనానుకూల రచన, భావనాశక్తి చూపుటకుఁగాను వికృతపు వర్ణనలు పెరిగిపోయినవి. ఇట్టివి కవితకు శృంఖలములుగాని యలంకారములుగావు. శబ్దశిల్పమేగాని నిజమైన కవితాశిల్పము చాల తగ్గిపోయినది. కవిత్వము బాగుండవలెనని మఱి పది పద్యములవర్ణన పెంచుట ఔచిత్యమునకు భంగము కలిగించును. శిల్పగోపనమే కవితాకళాచాతుర్యమును వెలయింపఁజేయునది (Art lies in concealing art). తెలుఁగుకవులలో దీనిని చక్కఁగాఁ బాటించినవాఁ డొక్క తిక్కనయనియే చెప్పవలసియున్నది. ఆతని కవితలో కథాకథనగౌరవము, లేదా, వేగమే పైకిఁ గనబడునుగాని కావ్యశిల్ప మగపడదు. దానిమాటున నిది దాఁగి యుండును. ఇదియే తిక్కనయు, భారతకవులయు మహత్వమునకు మూలబీజము. మూలము వ్యాసునిదే యైనను వీరు దానినొకవిధమున స్వతంత్రగ్రంథ మనిపించునట్లే రచించినారు.

ఒక గ్రంథమును జదువునపుడు మన మేదృష్టితో చదువుచున్నామను విషయముగూడ ముఖ్యముగా గనునింపఁదగియున్నది. మహాభా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రత మద్గ్రంథము. దాని నసేకు లసేకోద్దేశములతో నాశ్రయించు చుందురు.

"ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని
యధ్యాత్మవిభులు వేదాంతమనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని
కవివృషభులు మహాకావ్య మనియు
లాక్షణికులు సర్వలక్షణంబనియును
నైతిహాసికు లితిహాసమనియు
పరమపౌరాణికుల్ బహు పురాణ సముచ్చ
యంబని మహిఁ గొనియాడుచుండ
వివిధవేదతత్త్వవేది వేదవ్యాసుఁ
డాదిమునిపరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీనమై
పరగుచుండఁ జేసె భారతంబు.

అని నన్నపార్యుండే చెప్పియున్నాఁడు. మనము దేనికొఱకు దాని నాశ్రయించుచున్నాము అనుదాననిబట్టి—లేదా మన దృక్పథమునుబట్టి యాయా వస్తు స్వరూపమునందలి విశేషగుణములు బయలు వడుచుండును. కావున సాహిత్యవిమర్శకులు భారత కవితను ఆంధ్రవాఙ్మయమును గూడ కావ్యకళాదృష్టితోఁ జదివినఁగాని యందలి కళా సౌందర్యరసామృతమును జవిగొనలేరు.

## విమర్శన పద్ధతులు

ఏ వాఙ్మయమందైన నాయా కవులు రచించిన గ్రంథములను ప్రత్యేకముగాఁ జదువుకొని యందలి విశేషములను దెలుపుచు, వాని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తోఁదృష్టినొంపుట యొకపద్ధతి. సాహిత్యపద్ధతిని—లేదా ఆలంకారిక పద్ధతిని రీతి గుణదోషపాక శయ్యాలంకారాదుల విశేషములను వ్యక్తప ఱచుచు, నాకవి ప్రాచీన నియమములను సరిగా ననుసరించెనా లేదా యని చూచి. దానినిబట్టి యా తని కవితాప్రాశస్త్యము నెన్నుపద్ధతి మఱియొకటి. ఒక గ్రంథములోని విశేషాంశములకును, దానిని రచించిన కవియొక్క— జీవితచరిత్రకును గల సంబంధము నారసి యాశఁ డట్టి గ్రంథము నారీతిని రచించుటకు గల కారణములను సాధనసంపత్తిని దెలిసికొని, వానికి పరస్పరసంబంధము, సమన్వయము కల్పించుచు, నా గ్రంథమును,ఆకవియొక్క— యితర గ్రంథములతోడను, అట్టి గ్రంథముల రచించిన యితరకవుల కృతులతోడను బోల్చి యద్దానివలన బయలుదేరు సారస్యములను వెలిపఱచుట మూఁడవపద్ధతి. ఒకకవికి, నాతని రచనలకుఁ గల సంబంధమునేగాక, వీనికి, నాయా దేశకాల పరిస్థితులకును గల సంబంధమునుగూడ నన్వేషించి, యాయా యుగములయందలి కవితారీతులకును, ఆయా కవుల రచనలకును సమన్వయము చూపి యొకకవి కాలప్రవాహమునఁబడి గతానుగతికముగఁ బోయెనా, క్రొత్తమార్గములఁద్రొక్కి— తనస్వాతంత్ర్యమును, ప్రతిభను విశేషముగ వెలయించెనా యని పరిశీలించి, ఆయా యుగములయం దాయా కవుల స్థానమును నిర్ణయించుచు నా వాఙ్మయముయొక్క—యు, నందలి భిన్నశాఖలయొక్క—యు సక్రమ పరిణామము నన్వేషించి తెలుపుట నాల్గవ పద్ధతి. వీనిలో మొదటి రెండు పద్ధతులే పూర్వకాలమునుండియు మనదేశమున నవలంబింపఁబడుచున్నవి. మిగిలిన రెండును పాశ్చాత్యసాహిత్య విమర్శనరీతుల నెఱింగినవారిచే నిటీవలి కాలమున నవలంబింపఁబడుచున్నవి. ఆంధ్రభారతము నీ రీతిగఁ జదివికొని యాంధ్రవాఙ్మయమున దీనికెట్టిస్థానము కలదో, తత్పరిణామమున కిది యెట్లు తోడ్పడినదో తెలిసికొనఁబడియున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భారతకవుల నూతనకల్పనలు తరువాతి ప్రబంధవాఙ్మయమున కెట్లు మార్గదర్శకము లైనవో పరిశీలింపనలసియున్నది. వీరి స్వతంత్రకవితా ప్రాగల్భ్య మెంతవఱకు గలవో తెలిసికొనవలెనన్న, మూలము వ్యాసర చితము గావున, దానితో సరిపోల్చిచూచినగాని వీరి ప్రతిభావిశేషము కళాచాతుర్యమును బయలుపడదు. కావున మూలముతోఁ బోల్చిచదువుట యావశ్యకమనుచున్నది. మూలప్రతు లసేకరీతులుగా నుండుటచే భారతకవు లేప్రతినిబట్టి రచించినారను సమస్య యొకటి బయలుదేఱుచున్నది. ఇట్లు సవిమర్శంబగు భారతపఠన మాంధ్రవాఙ్మయ పరిణామచరిత్ర కెంతయు నావశ్యకంబగుచున్నది.

ఇదివఱలో నాంధ్రవాఙ్మయస్వరూపము, పూర్వకవులు, మధ్యకవులు, ఆధునికకవులు, అని కాలమునుబట్టి చేసిన కవులవిభాగము మూలమునను, లేదా రామాయణకవులు, భారతకవులు, ప్రబంధకవులు, శతకకవులు, అని తద్విరచిత గ్రంథములనుబట్టి చేసిన కవులవిభాగము మూలమునను, లేదా, ఆయా కాలములం దాంధ్రవాఙ్మయపోషకులగు ప్రభువులను బట్టి చేసిన విభాగము మూలమునను, నిరూపింపఁబడుచుండినది. ఆంధ్రవాఙ్మయచరిత మా వాఙ్మయశాఖలయొక్క సక్రమపరిణామరీతిఁ బట్టి (Gradual development or evolution of types of Telugu Literature) పరిశీలించి విభాగించుట యుక్తతరంబై గన్పట్టెడు. ఆంధ్రవాఙ్మయమును తత్క్రమపరిణామమును బట్టి ఆఱయుగములుగ విభాగింపవచ్చును.

అందు మొదటిది ప్రాఙ్నన్నపార్యయుగము. ఈ యుగమున మనకు లభించిన గ్రంథము లేమియు లేవు కాని గద్యపద్యాత్మకములగు శాసనాదులు మాత్రము కొన్నిగలవు. వీనినిబట్టి నన్నపార్యుఁడు ప్రారంభించినయాంధ్రకవిత హఠాత్తుగా నాఁటితోడనే బయలు వెడలినదిగాని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యాతిడే సృష్టించినదిగాని కాదనియూ, తమిళవాఙ్మయ మంతటి ప్రాచీ వాఙ్మయము లేకున్నను కన్నడభాషయందు ప్రాచీనతమంబగు వాఙ్మయము బయలుదేరిన కాలమునుండియైనను ఆంధ్రకవితయూ బయలుదేరుటకుఁ దగిన పరిస్థితులు లేకపోలేదనియుఁ దెలియుచున్నది.

ఈయుగమందలి యాంధ్రభాషాస్వరూపము దీనికొకవైపున ప్రాకృతభాషలతోఁ గలిగిన సంసర్గప్రభావమును, మఱియొకవైపున ద్రావిడకర్ణాటభాషలతోఁగల సన్నిహితసంబంధమును గూడ సూచించుచున్నదై యున్నది.

రెండవది — పురాణయుగము — భారతాది గ్రంథములు నితర పురాణములును దెనిఁగింపఁబడినకాలము. ఈయుగమందలి గ్రంథములు భాషాంతరీకృతములే యని చెప్పవలసియున్నను ఆంధ్రభాషలో నిజమైన-సహజమైన-కవిత యీకాలమునసే బయలుదేరినదనుట నిశ్చయము.

మూఁడవయుగము-శ్రీనాథయుగము — ఇది, కవులకు సహజ కవితయం దాదరము తగ్గి స్వీయపాండిత్య ప్రకటనాకాంక్షాతిశయము పెరుగుచున్నకాలము. సంస్కృతవాఙ్మయమునందలి వస్తువునే గ్రహించి దానిరూపమును గొంత మార్చి దాని నొకప్రత్యేకస్వరూపము గల దానిగాఁ జేయఁ గవులు యత్నించుచుండినకాలము. కావునసే యిది తరువాతి ప్రబంధయుగమునకును, వెనుకటి పురాణయుగమునకును మధ్యనున్న యొకవిధమగు సంధియుగమని (age of transition) చెప్పఁదగియున్నది.

నాల్గవది ప్రబంధయుగము — మనుచరిత్రాది ప్రబంధములు బయలుదేరినకాలము. ఇంకనుఆంధ్రవాఙ్మయము సంస్కృతవాఙ్మయము యొక్క యాశ్రయమును వీడకున్నను, ఈభాషలో ప్రత్యేకస్వతంత్ర



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మను వాఙ్మయశాఖ యొక్క-టి బయలు దేరినదని చెప్పుటకిప్పటి కవకాశము గలిగినది. కాని యిది కవితలో స్వాభావికత్వము కొంతవఱకంతరించి, సాంకేతికనియమములు పెరుగఁజొచ్చిన కాలము.

ఐదవది-దక్షిణదేశవాఙ్మయ యుగము—ఈకాలమున నాంధ్రవాఙ్మయ మహావృక్షము నూతనశాఖలను బెట్టఁదొడంగినది. దీనియందాధునికయుగ చిహ్నములు కొన్నికనఁబడుటచే నిది క్రీ॥పదశతాబ్దమందున్న ప్రబంధయుగమునకును నాధునికయుగమునకును మధ్యను గల యొకవిధమగు సంధియుగమని చెప్పవచ్చును.

ఆఱవది—పాశ్చాత్యసంసర్గమువలన నూతనచైతన్యముతో, నూతన శాఖలతో ప్రకాశింపఁజొచ్చిన వాఙ్మయము గల ఆధునికయుగము.

ఆయా యుగములందలి వాఙ్మయమున కప్పటి దేశకాలపరిస్థితులెట్లు లోడ్పడినవో, కవుల కేయే కాలముల నేయే నూతనోద్భవములు కలిగినవో, ఒకయుగమందలి కవిత తరువాతి యుగములందలి కవితల కెట్లుమార్గదర్శకంబైనదో, పరిశీలించి కనుగొనినఁగాని వాఙ్మయచరిత్రను సంపూర్ణముగాఁ దెలిసికొనినవారము కాలేము. ప్రస్తుత మాంధ్రభాషలో భారతమే మొదటిగ్రంథముగా నేర్పడుటకును, అది యట్టిభాషలో నా కాలమున నారీతిగా రచింపఁబడుటకును గల కారణమును దెలిసికొనవలయునన్న, నంతకుఁ బూర్వమునఁ గల దేశభాషావాఙ్మయ పరిస్థితులను గొంత పరిశీలింపవలసియున్నది. ఈసందర్భమున నీదక్షిణదేశమునందలి యితరద్రావిడభాషలలో నాంధ్రమునకంటె ప్రాచీనంబగు వాఙ్మయముండఁగా, నాంధ్రమున లేకుండుటకుఁగల కారణములను గూడఁ దెలిసికొనవలసియున్నది. కావున ప్రాచీనదేశకాలపరిస్థితులెట్టివో, అవి యేయే కాలములం దేయే ప్రదేశముల నేయే భాషలయం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దెట్టివాఙ్మయము బయలుదేరుట కెట్లుద్భోధకంబులైనవో యించుక తెలిసికొనప్రయత్నింతముగాక.

క్రీస్తునకు పూర్వము చిరకాలము క్రిందటనే అనగా-ఆర్యులీదేశమునఁ బ్రవేశింపక పూర్వమే-అనార్యజాతులవారు కొంద ఱీదేశమున పశ్చిమమార్గమున వచ్చి ప్రవేశించి, యీదేశము నాక్రమించినట్లుగాఁ జెప్పఁబడుచున్నది. వీరివెనుక నార్యులువచ్చి యంతకుఁబూర్వమునార్యులచేనాక్రమింపఁబడి యున్న దేశమును తా మాక్రమింపఁదలఁచి వారితోఁ బోరాడి క్రమముగా వారిని తూర్పుదక్షిణభాగములకుఁ దఱుమఁజొచ్చిరి. ఈ సమయమున నీ యనార్యజాతులలోఁ గొందఱు క్రొత్తగా వచ్చిన యార్యులతోఁ బోరాడుచు, వారి కార్యకలాపములకు భంగము కలిగించి యనేకవిధముల బాధించుచు నచ్చటనె యుండి, కొంతకాలము గడచిన పిదప నాప్రదేశముల స్థిరపడిన యార్యులలోఁ గలసిపోయియుండ, మఱికొన్ని తెగలవా రా యుత్తరభూములను విడిచి క్రిందిభాగములకు వచ్చి, మధ్యదేశమును, దక్షిణదేశమును ఆక్రమించి, యచ్చట నంతకుపూర్వము నెలకొనియున్న యాదిమనివాసులను కిరాతజాతులతోఁగలసి, వారికంటె తాము కొంత నాగరకత గలవారగుటచే నా యాదిమజాతులను స్వాధీనము చేసికొని, చిన్న చిన్న రాజ్యములను స్థాపించి పరిపాలింపఁజొచ్చిరి. ఉత్తరదేశమున నిలిచిపోయినవారు తమకంటె బలవంతులను, నాగరకులునగు నార్యులతోఁగలసి వారిల యధికారమునేగాక, వారి భాషనుగూడ నంగీకరించి తామే యద్దాని నవలంబింపవలసినవారైరి. ఆర్యభాషధ్వనుల సుచ్చరించుట కలవాటు లేనట్టియు, భిన్నభాషాసంప్రదాయముల కలవడినట్టియు వీరి నోళ్లలోఁబడి నలిగి యార్యభాష కొంత వైరూప్యమునుజెంది ప్రాకృతరూపమున బరిణమించినది. అగ్రవర్ణములవారు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉత్తమతగతులవారు మాత్రమే వైదికభాషను,—శేరువాతికాలమున సంస్కారమునుబొంది సంస్కృత మను పేరుఁ బొందిన భాషను,—వ్యవహరించుచుండగా, తక్కినవారందరు నీయనార్యజాతులవారితోఁ గలిసి ప్రాచీనప్రాకృతమునసె వ్యవహరించుచు వచ్చిరి. క్రమక్రమముగా దేశభేదములనుబట్టి ప్రాకృతభేదములు సేర్పడుటయేగాక యీయనార్యజాతులతోడి కలయిక యెక్కువైనకొలఁదిని ఆ ప్రాకృతభాషలలో ననార్యభాషాసంప్రదాయములు కూడ పెరుగఁజొచ్చినవి. ఇది యుత్తరదేశభాషల స్థితి. ఇక దక్షిణదేశమునఁ జేరిన యనార్యజాతులవారు ఆయా ప్రాంతములయందలి యాదిమ నివాసులతోఁ గలసిపోయి వారికంటెఁ దాము కొంత నాగరకులగుటచే, వారిపైఁ దము ప్రభావమును సెఱపి తమభాషను నృద్ధినొందించుకొనుటచే ప్రాచీనద్రావిడభాషయనున దొకవిధముగా నేర్పడియుండును. దీనిలో నాదిమ నివాసుల భాషయుఁ గొంత కలసియుండును. కాని దానిని వేఱుపఱచుటకుఁ దగినపరిస్థితు లిప్పటి కేర్పడలేదు. ఈ దక్షిణదేశము మూఁడుప్రక్కల సముద్రమునఁజే.జుట్టబడియుండి, యుత్తరమున పర్వతారణ్యములచే నావరింపఁబడియుండుటవలన, నిచ్చటఁజేరిన యీ యనార్యజను లాయాప్రదేశములందు రాజ్యములను స్థాపించుకొని, మధ్యమధ్య తమలోఁ దాము పోరాడుకొనుచున్నను మొత్తము మీద పరదేశరాజుల యొత్తిడి కేమియు లోనుగాక, తమభాషావాఙ్మయముల యభివృద్ధికిఁ దగిన ప్రోత్సాహము కలుగఁజేయుచు వచ్చిరి. అప్పటివారి వాఙ్మయము రాజుల వీరకృత్యములను, పదాన్యతను దేశీయాచార వ్యవహారములను దేశీయుల స్థితిగతులను ప్రధానవిషయములుగాఁ జేసికొని దేశీయవృత్తములలోఁ జేయఁబడిన వర్ణనలతో నిండిన రచనలు పాటలు గలదైయుండెను. భాష సంస్కృత



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంపర్కము లేక కొంతవఱకు ద్రావిడభాషలయొక్క ప్రాచీన స్వరూపమును దెలుపునదై యుండెను. ఆ ప్రాచీనభాషలో మహత్తులకు బహువచనమున 'ర్' ప్రత్యయము జేర్చఁబడుచుండెడిదికాని, యమహత్తులకు బహువచనప్రత్యయమే లేదు. తరువాతికాలమున ప్రచారములోనికి వచ్చిన 'కళ్' ప్రత్యయము తొల్కప్పియూర్కు పూర్వము విశేషము వాడుకలో నున్న ట్లగపడదు. లింగవిభక్తి కూడ నంతగాఁ బాటింపఁబడిన ట్లగపడదు. స్త్రీ పుం రూపముల కంటె నపుంసకరూపములు-లేదా లింగరహిత (common gender)రూపములు విశేషముగా వ్యవహారములో నుండెడివి. ఆరువిభక్తులలోను పదమునకు ఇన్, ఇల్ అను రెండుపవిభక్తిక ప్రత్యయములు మాత్రమే చేర్పఁబడుచుండెడివి. చతుర్థికి 'కు' షష్ఠికి 'ఆ' అనునవి కూడ వాడుకలోఁ గలవు. అనగా 'ఇన్' అనునదే ద్వితీయ, తృతీయ, షష్ఠి, సప్తముల కన్నిటికిఁగూడ నుపయోగపడుచుండెడిది. అనేకపదములు ముఖ్యముగా ధాతువులనుండి యేర్పడిన కృద్రూపములు, గుణవాచకపదములు మొదలగునవి తరువాతి భాషలో నంతరించినవి. ఈ కాలమున భూత భవిష్యద్రూపములేగాని వర్తమానార్థకరూపములు ప్రత్యేకముగా వాడుకలోనికి రాలేదు. తుమున్నంతములు, ప్రేరణార్థకరూపములను గూడ కొన్ని తరువాతికాలమున నంతరించినవి. ఆంధ్రకన్నడభాషల ప్రాచీనస్వరూపముకూడ దీనిని పోలియె యుండునని తలంపనగును.

పిదప నార్యజను లీప్రాంతమునకు వచ్చి చేరినకొలఁది నార్యభాషా సంపర్కము దీనికిఁ గలుగుచు వచ్చెను. అది కాలక్రమమునఁ బెరుగఁ బొచ్చినను దక్షిణదేశప్రాంతములవారు దానిని దమభాషలోని కెక్కనీక కొంతవఱ కడ్డుతగిలిరి. అట్లయ్యు నార్యభాషాప్రభావము దీనిపైఁ బ్రసరింపకపోలేదు. ఈ భాషను మొదట వ్యాకరించి దీనికి లక్షణమును జేసిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వారార్యబుషులుగనో లేక బొద్ధజైన మతస్థులుగనో కనబడు చున్నారు. కవులలోగూడ పలువురార్యులే యున్నారు. కాని వారు దేశభాష నభ్యసించి దేశీయులతోఁ గలసి దేశీయులకొఱకే దేశభాష యందు గ్రంథములను రచించిరి గాని, స్వల్పసంఖ్యాకులై యుండుటచేఁ గాఁబోలు లేదా తామచ్చటికిఁ జేరుటకుఁబూర్వమే దేశము భాషావాఙ్మయమును బ్రోత్సహించుచున్న దేశీయరాజులు పరిపాలనయం దుండుటచేతనో,—దేశభాషనణఁగఁద్రొక్కి సంస్కృతమునో, ప్రాకృతమునో సంస్కృతభూయిష్ఠమగు దేశభాషనో రచించుట తటస్థింప లేదు. ఇది ప్రాచీనంబగు ద్రవిడదేశవాఙ్మయస్థితి. తరువాతి కాలపు వాఙ్మయములో సంస్కృతమయొక్క పాలు హెచ్చినను, మొదటి నుండియు కవులా దేశభాషాస్రవంతినిలో నెచ్చపడుచున్న సంస్కృత భాషాప్రవాహమునరికట్టుచు నుండుటచే, నితర దక్షిణ దేశభాషలలో వలెఁ గాక, యీ భాషయొక్క ప్రాచీనస్వరూపము కొంత నిలిచి యుండుట తటస్థించినది. ఆంధ్ర కన్నడదేశము మధ్యదేశంబై, ద్రావిడదేశమున కుత్తరభాగమున నుండుటచేఁ గాఁబోలును, దీని కుత్తరహిందూదేశముతోడను, అచ్చటి రాజ్యాంగస్థితులతోడను సంబంధ మెక్కువయై అచ్చటి భాషావాఙ్మయస్థితియు దక్షిణదేశము నందలిదానికంటె కొంత వేఱయినది. ఉత్తరహిందూదేశ మార్యజనాక్రాంతమైన సందర్భమున నచ్చటినుండివెడలి దక్షిణదేశమార్గమును బట్టిన నాగులను నానార్యజాతులలోని కొన్ని తెగలవా రీ మధ్యదేశమునఁ గూడనిలచి యీ ప్రాంతములనున్న యాదిమనివాసులతోఁ గలసిపోయి యిచ్చట నివాసముల నేర్పఱచుకొనియుండిరి. కాని వారిభాష యీ మధ్యదేశమునందలి యాదిమనివాసుల భాషతోఁ గలియుటంజేసి దక్షిణ దేశమునందేర్పడిన భాషకంటె నొంచెము మాఱురూపు చెందినది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇది యిట్లుండ మతికొంతకాలమున కుత్తరదేశమునందలి యాదిమనివా
సులతోఁ గలిగిన కలయికచేఁ గాఁబోలును వైదికాచారములందు
శ్రద్ధలేనివారై యనార్యాచారముల నవలంబించుటంజేసి యార్యజన
సంఘముచే వేదబాహ్యులుగఁ దలంపఁబడినవారును, విశ్వామిత్రసంతతి
వారుగను, దచ్ఛాపహతులుగను నైతిరేయబ్రాహ్మణమునఁ బేర్కొనఁ
బడినవారునగు మిశ్రశేణులవారుకొందఱు ఆర్యావర్తదేశమును వీడివచ్చి,
యార్యదేశ పరిసరభూములందు, అనఁగా వింధ్యకు దక్షిణభాగమునను,
దక్షిణాపథమని చెప్పఁబడు మధ్యదేశమున దండకారణ్య భాగములను
జేరుట తటస్థించినది. అంధకారబంధురంబగు నరణ్యప్రదేశమునఁ జేరి
నివసించుటచే వీరిలో గొందఱాంధ్రులని పిలువఁబడిరి. కాలక్రమమున
వీరు తూర్పుదక్షిణభాగముల నాక్రమించికొని వచ్చు సంవర్ష్మును,
మధ్యపరగణాలలోని 'తేల్' నామక నదీప్రాంతవాసులగుటచే తెలుఁగు
వారని చెప్పఁబడిన దేశీయజనసంఘముతోఁ గలసిపోయియుందురు.
కావునఁనే యాంధ్రులు తెలుఁగు వారగుట తటస్థించియుండును. ఇది
దేశీయపదంబగుటచేతనే, ఆంధ్రపదమునకె ప్రాచీనకాలమున నంతిగా
వాడుకలోనికి రాలేదు. తరువాతివారు దీనికి త్రిలింగ త్రినగములనుండి
వ్యుత్పత్తిని కల్పించిరి. పిదప వీరుచ్ఛస్థితి బొందుసరికి కృష్ణా గోదావరీ
నదులకు మధ్యభాగము నాక్రమించుకొనియుండిరి. వీరిభాష ప్రాచీన
ప్రాకృతము. ఆక్కడ వేదబాహ్యులుగ దలంపఁబడినను, మొదట
నార్యజాతులలోనివారే గావున, వీరికి నార్యవిజ్ఞానమునందును, ఆర్య
భావమయందును విశేషాభిమాన ముండకతప్పదు. వీరధికసంఖ్యాకులు
గనే వచ్చి యీ దేశజనులలోఁ గలసియుండుటచే నీదేశమునఁ దమ
విజ్ఞానమును భావను వ్యాపింపఁజేయుచు, స్వయముగ క్షత్రియ
జాతులలోనివారగుటచే దమ బుద్ధిబలముచేతను, దేహబలముచేతను,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ దేశజనులపై తమ యధికారమును నెఱపి, క్రమముగ బలవంతులై రాజ్యములను స్థాపించికొనిరి. వీరు చంద్రగుప్తుని కాలమునాఁటికే యొక లక్షపదాతులు, రెండువేల యశ్వములు, వేయిగజములతోఁ గూడిన సైన్యము కలవారై యుండిరి. ఆ కాలమునందు చంద్రగుప్తుని సైన్యము తరువాత వీరిదే గొప్పసైన్యమనియు, వీరిరాజ్యమున ప్రాకారవేష్టితములగు ముప్పది గొప్పపట్టణములు గలవనియు యవనరాయబారియగు మెగెస్థనీసు వ్రాసినాఁడని తెలిపియున్నాఁడను. వీరిముఖ్యపట్టణము కృష్ణానది యొడ్డునఁగల శ్రీకాకుళమే. వీరి ముద్యదేశమున స్వతంత్రులే యైయుండి యశోకునికాలమున నాతని సామ్రాజ్యాధిపత్యమును మాత్ర మంగీకరించియుందురు. ఆతని 12-వ శిలాశాసనమునందు, ఇక్కడ-అనగా స్వీయరాజ్యమునందున్నవారే, యవనులు, కాంభోజులు, నాభకులు, భోజులు, పితినికులు, అట్లనే ఆంధ్రులు, పులిందులు మొదలగువారిలో గూడ-వారి రాజ్యములందుగూడ-నశోకునిచే ప్రకటింపఁబడిన ధర్మశాసనమును జనులనుసరించి ప్రవర్తించుచున్నారని తెలుపఁబడినది. దీనిఁబట్టి తెక్కిన తెగలతోపాటు ఆంధ్రులు నొకవిధముగ స్వతంత్రులుగనే యున్నట్లు తెలియుచున్నది. అశోకుని తరువాత వచ్చిన వారంత బలవంతులు కాకపోవుటచే, సామ్రాజ్యము కొంతవఱకు విచ్ఛిన్నమై, దూరమున నున్న కళింగాదిరాజ్యములు స్వతంత్రముగ విజృంభింపసాగిన తరుణమున నాంధ్రరాజ్యమును పశ్చిమోత్తరదిక్కులకు విజృంభించి కొంతకాలమున కనఁగా, క్రీస్తుపూర్వము మొదటి శతాబ్దమున—మగధరాజ్యమునుగూడ నాక్రమింపఁగలిగినది. ఈ యాంధ్రరాజుల కాలమున బౌద్ధమతము, బ్రాహ్మణాదికమతములగూడ వృద్ధిల్లినది. వీరు బుద్ధభిక్షువులకొఱకు కనేకగ్రామముల నిచ్చియుండుటే గాక, స్వయముగా నశ్వమేధాది క్రతువులను జేసినవారుగా నుండుటచే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పీరికాలమున నాంధ్రదేశమున బౌద్ధమతముకూడ విశేషముగ వ్యాపించి బౌద్ధస్తూపములు మొదలగునవి నిర్మింపఁబడినను, ఆర్యమతము కూడ ప్రబలముగనే యున్నదని తలంపఁదగియున్నది. భాషావిషయమున్నో ప్రాకృతమే యాకాలమున రాజభాషయగుటచే దేశభాష లడుగంటి యున్నవి. వానికి ప్రోత్సాహములేదు. దేశీయులలో మాత్రము వాడుకలో నుండియుండును. గ్రంథరచన యేమాత్రము జరిగినను ప్రాకృత భాషలోనే జరిగినట్లు కనఁబడుచున్నది. సంస్కృతభాషగాని, కవితగాని విశేషాదరమును బడసినట్లులేదు. హాలునిచేత రచింపఁబడినదిగా దలంపఁబడుచున్న "శాలివాహన సప్తశతి" యనుగ్రంథము ప్రాచీనప్రాకృతమున నున్నది. ఇది మహారాష్ట్రీప్రాకృతమునకుఁ జేరువగానుండును. గుణాఢ్యునిచే రచింపఁబడిన 'బృహత్కథ' యుప్రాకృతముననే గాదు. కాని యిది భూతభాషయగు పైశాచీప్రాకృతమున రచింపఁబడుటచే, మొదట శాలివాహనుని యాదరము బడయలేదనియు, కొంతభాగము గ్రంథ మగ్నిసమర్పణమైనపిదప దాని మహత్వమును, నుత్కృష్టతను దెలిసికొని మిగిలినదాని నాతఁడాదరించెననియుఁ జెప్పఁబడెను. కథను బట్టి యీరాజునకు స్వీయభాషయగు మహారాష్ట్రీప్రాకృతమందున్న యభిమానము పైశాచీప్రాకృతమున లేకపోయెనని తలంపవచ్చును. మొత్తమునీఁడ ప్రాకృతభాషకే రాజాదరము కలుగుగాని దేశభాషకే మాత్రము లేదనుట స్పష్టము. కావున నాకాలమున దేశభాషారచనల కవకాశమే లేకపోయినది. అయినను ఈమధ్యదేశమందలి—అనగా నీ తెలుఁగుకన్నడ ప్రాంతములందలి దేశభాషలలో నీకాలమునసే ప్రాకృత పదము లనేకములు ప్రవేశించినవి. ఆకారణముచే నివి విశేషముగా మార్పుచెంది ప్రాకృతవికారములేయని తలంపఁబడునట్టి స్థితికి వచ్చిన వేయైనను, మహారాష్ట్రీదేశమునందుపలె దేశభాషలు కేవల మంతరించి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పోయి ప్రాకృతభాషకే యెడమిచ్చియుండలేదు. ఈ కాలమునందు ప్రాకృతభాషలతోడి కలయిక మూలమునసే యీ మధ్యదేశపుంపలి యాంధ్రకన్నడభాషలు, దక్షిణదేశభాషలనుండి యంతగా మాఱిపోవుట తటస్థించినది. తరువాతికాలమున సంస్కృతభాషాప్రవాహము వీనినింకను ముంచివేయుటచే నుతీత మాఱియిని ప్రాకృతభాషారూపములే యనియు, సంస్కృతమునుండి, ప్రాకృతమునుండియేర్పడినవే యనియు, లాక్షణికులంపఱు తలంచునంతటి స్థితి యేర్పడినది. కావునసే "ఆద్యాః ప్రకృతిః ప్రకృతి శ్చాద్యే ఏషా తయో ర్భవే ద్వికృతిః" అని సంస్కృతము, ప్రాకృతము ననురెండును, ప్రకృతులనియు నీయాంధ్రభాష, వానినుండి తక్కిన ఉత్తరహిందూస్థానభాష లేర్పడినట్లే యేర్పడిన వికృతిభాష యనియుఁ దెలిపెడి భాషాలక్షణసూత్రములు, కారికలు బయలుదేరినవి. సంస్కృతిభాషయందుఁగల గౌరవముచేతను, ఈ భాషలలో నసేకపదములు సంస్కృతప్రాకృతములనుండి వచ్చిచేరినవి కనఁబఱుచుండుటచేతను, తక్కినదేశములందు ప్రాకృతభాషలు వ్యవహారములో నుండుటచేతను ఇటీవలికాలమున భాషాలక్షణమును జెప్పఁదొడంగిన లక్షణకర్త లీభాషలను వికృతులేయని తలంచిరి. ఇంతేగాక చాలకాలమువఱకు నివి యపభ్రంశభాషలనియు వీనియందు త్తమనాయకుని గుణములను కీర్తించుచు నుత్తమగ్రంథములు రచింపకూడదనియుఁగూడ నొకమూఢవిశ్వాసము ప్రబలియుండినది. కావునసే దేశభాషకు లక్షణమేమి టనువారివాదమును ప్రతిపుటించుటపఁగా నీ యాంధ్రభాషలో మొదటిలక్షణకర్తలగు కేతన పెద్దనాదులు కొంత ప్రయత్నము చేయవలసివచ్చినది.

ఆంధ్రులు క్రీ. శ. మూడవశతాబ్ది వఱకు నీదేశమును పాలించిరి. వీరిశాసనవాఙ్మయ బృహత్సలాయనులు, శాలంకాయనులు, విష్ణుకుండినులు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొదలుపా రీయాంధ్రదేశమున రాజ్యము చేసిన ట్లగపడుచున్నది. వీరిలో గొందఱార్యులతాపలంబకులే యైనను. ప్రాకృతభాషలప్రాము ఖ్యము చెలఁగుచుఁ జేయున్నది. ఆంధ్రరాజుల శాసనములన్నియు, ప్రాకృ తమున నేయుండఁ, శాలంకాయనులశాసనములు సంస్కృతమున రచింప బడుచు వచ్చినవి. ఇట్లు కాలక్రమమున నార్యులతము విజృంభించిన కొలఁది సంస్కృతభాష విశేష వ్యాప్తిలోనికిఁవచ్చుట తటస్థించెనేగాని, దేశీయభాషల కవలంబనము మాత్రము దొరకలేదు. ఇప్పటికిని ప్రభు త్వావలంబనము సంస్కృతప్రాకృతములకే. ఆంధ్రదేశమున దొరికిన పల్లవులశాసనములు గూడ ప్రాకృతమందేయున్నవి కావున వీరికాల మునగూడ నీదేశమున ప్రాకృతమే రాజభాషయై యుండును. ఇంతే గాక వీరు కంచిని రాజధానిగా జేసికొని యాంధ్రదేశమునఁ గొంత భాగమునుమాత్రమే పాలించుటచే, ద్రావిడభాషను పోషించినను, వీరిమూలమున నాంధ్రభాషకేమియు నుపకారము గలిగినట్లు లేదు.

తరువాత నీదేశపాలకులుగ వచ్చినవారు చాళుక్యులు. లేక సల్కిరాజులు. వీరు మొదట సివాలిక్ పర్వత ప్రాంతములపాఁగనియు, రాజపుత్రస్థానమునుండి దక్షిణాపథమునకు వచ్చిచేరిరనియు దలంపఁ బడుచున్నది. ఆంధ్రరాజులతరువాత దక్షిణాపథమండలి పశ్చిమభాగ మున నొకచో బయలుదేరి క్రమముగాఁ దనయధికారమును వ్యాపింప జేయుచు నెనిమిదవశతాబ్దమున చాళుక్యులతోఁబోరాడి దక్షిణాపథ మును స్వాధీనము చేసికొనిన రాష్ట్రకూటరాజులవలెనే యీచాళుక్య లును దేశీయులే యయియుండిరి. కావునసే వీరు దేశభాషలను ప్రో త్సహింప దొడంగిరి. రాష్ట్రకూటులు జైనులై కన్నడవాఙ్మయ మును ప్రోత్సహించియుండ చాళుక్యులు మొదట కన్నడవాఙ్మయమును, తరువాత నాంధ్రవాఙ్మయమునుగూడ ప్రోత్సహించిరి. వీరు దేశీయుల



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తెగలలోనివారే యైనను ఆర్యసుతవిజ్ఞానముల ప్రభావము వీరిపై విశేషముగఁ బ్రసరించుటంజేసి, ప్రతిష్ఠకొఱకై సూర్యచంద్రవంశములలోని వారమని చెప్పుకొనుటకుఁ దమ వంశముల, నందు జేర్చుకొని, అగ్నిష్టోమాగ్నిచయన వాజపేయాది క్రతువులనుజేసి యశ్వమేధావభృథస్నాన పవిత్రులైనట్లు చెప్పుకొని, తమశాసనములను సంస్కృతభాషయందుఁ బ్రకటించుచు సంస్కృతభాషయందే విశేషాభిమానము కలవారైయున్నను, దేశభాషాభిమానమునుమాత్రము వీడక దేశభాషావాఙ్మయ రచనముఁ బ్రోత్సాహము కలుగఁజేసి "మునుమార్గకవితలోకంబున వెలయఁగ దేశికవిత పుట్టించి లెనుంగు నంధ్రవిషయమున నిలిపినవారైనారు. మొదట వీరు పశ్చిమదేశభాగమును వాతాపినగరము రాజధానిగా సుమారు రెండు శతాబ్దములు పరిపాలించి, పశ్చిమచాళుక్యులు బాదామిచాళుక్యులని పేరుగాంచినవారగుటచే, వీరిదేశమును పాలించిన కాలములో కన్నడకవితనుగూడ ప్రోత్సహించియుండిరనుటకు సందేహము లేదు కావున నేకన్నడభాషయందలికవిత యాంధ్రభాషాకవితకంటె ముందుబయలుదేరుట తటస్థించినది. అయితే వీరికాలమున బయలుదేరిన కన్నడకవిత యిప్పటివఱకు లభింపకపోవుటచే, వీరితరువాత నెనిమిదవశతాబ్ది మధ్యభాగమున దేశము నాక్రమించుకొనిన రాష్ట్రకూటరాజులలోనివాఁడగు అమోఘవర్షుఁడను నామాంతరముగల నృపతుంగుని 'కవిరాజమార్గమే' మొదటిగ్రంథముగా నెంచఁబడుచున్నది. ఈనృపతుంగుఁడు తొమ్మిదవ శతాబ్దప్రారంభమునన్నవాఁడు. ఇట్లు రాష్ట్రకూటరాజులలోనే కన్నడకవులుగూడ నుండుటచే వీరు చిరకాలమునుండి యీదేశభాషాకవితను ప్రోత్సహించుచు నుండియుందురనుటకు సందేహములేదు. చాళుక్యులనుండి యీదేశమును వీరు జయింపకపూర్వము చిరకాలమునుండి-అనగా నాంధ్రరాజ్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మంతరించిన కాలమునుండియునుగూడ—వీరు పశ్చిమదేశమున నుత్తర భాగమున కధికారులైయుండిరి డక్కన్‌మొక్క—దక్షిణభాగ మనగా మైసూరుప్రాంతమును కొంతకాలము కదంబులు, వారితరువాత గాంగులు పరిపాలించిరి. ఈగంగవంశపురాజులలో నొకడగు దుర్వినీతుడు సుప్రసిద్ధులగు ప్రాచీన కన్నడకవులలో నొకడుగా, 'కవిరాజమార్గ మును' వ్రాసినట్లు చెప్పుకొనబడియున్నాడు.

"విమలోదయ నాగార్జున, సమేతజయబంధు దుర్వినీతాదిగళీ
క్రమదోళ్ నెగ ళ్తెగద్యా, క్రమపదగురుతాప్రతీయం కైకొండిగ్."

ఇక సుమంతభద్రుడనునాతడైనవళితాబ్దంబున నున్నట్లును, జినేంద్రవ్యాకరణము, కర్ణాటకతారకు, పాణినీయానకు మొదలగు గ్రంథములను రచించి యత్యంతప్రసిద్ధుడైన 'పూజ్యపాదుల' శిష్యుడై కర్ణాటక 15 వర్గలకు టీకరచించినట్లు శాసనములవలనఁ దెలియుచున్నది. దీనినిబట్టి యైనవళితాబ్దినుండియు నీప్రాంతపురాజులు మిగులసంస్కృత భాషాభిమానముకలవారయ్యును, కన్నడభాషలో కవితను ప్రోత్సహించుచు రచించుచునున్నట్లు తెలియుచున్నది. మఱియు జైనమతాభిమానులను, సుమంతభద్రపూజ్యపాదాదులు సంస్కృతభాషాపండితులై కన్నడమున మొదటిశిష్టకవులగుటచేతనే, యీభాషలోని ప్రాచీన కవితయు సంస్కృతభూయిష్ఠరచనయే యగుట తెలిపించియుండును. ఇట్లు క్రీస్తుశకము నాలుగైదవళితాబ్దుల కాలమునకే కన్నడభాషలో కావ్యములు బయలుదేయుటకుఁ దగినపరిస్థితు లేర్పడినపని మనము తెలుపవచ్చును. చాళుక్యులకు పూర్వ మాంధ్రదేశమును పాలించినరాజులు సంస్కృత ప్రాకృతములయందే విశేషాభిమానము కలవారై దేశభాషను ప్రోత్సహింపకుండుటయే యీభాషలో నాకాలమునఁ గవులు బయలుదేరకుండుటకుఁ గారణము. ఈకాలపురాజులశాసనములన్నియు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాకృతమునలో, సంస్కృతమునలో రచింపఁబడి దేశభాషలోరచింపఁ బడకుండుటయే వీరి కీభాషయందుఁగల యనాదరమును సూచించు చున్నది. చాళుక్యరాజులు మొదట పశ్చిమదేశమున దేశభాష యగు కన్నడము ప్రాముఖ్యమునుజెంది కవితారచన కగ్గమైన స్థితిలోనికి వచ్చుటనుజూచి దాని నచట పోషించిరవా రగుటచే, వారీపూర్వదేశ మునకు వచ్చిన పిమ్మటగూడ నీదేశమందలి భాషను ప్రోత్సహింపఁ దలంచి, తమశాసనములను సంస్కృతభాషలోనలెనేయాంధ్రభాషలోఁ గూడ రచింపించి ప్రకటింపఁజొచ్చిరి.

ఏడవశతాబ్దిప్రారంభమున రెండవపులికేశిల్లభుఁడీవేగి దేశమువై దండెత్తివచ్చి యద్దాని నంతకుపూర్వ మాదేశము నేలుచున్న సాలం కాయనులనుండి యాక్రమించుకొని క్రీ శ. 615సంవత్సరమున తనతమ్ముఁ డగు కుబ్జవిష్ణువర్ధనుని నీదేశమునకు పాలకుఁడుగా నియమించెను. కాని కొద్దికాలములో నీతఁడు స్వతంత్రుఁడై తూర్పుచాళుక్య వంశమునకు మూలపురుషుఁడయ్యెను. ఈ కుబ్జవిష్ణువర్ధనుని కాలమునుండియు నీ యాంధ్రభాషలో వ్రాయఁబడిన శాసనములన్నట్లు తెలియుచుండుట చే సత్యాశ్రయ విరుదాంకితుఁడగు పులికేశికాలము నుండియే యాంధ్ర భాషకు నవలంబనము దొరికినదని నిశ్చయింపవచ్చును.

## చాళుక్యులకాలమున నాంధ్రభాషాస్థితి

ఈచాళుక్యుల రాజ్యారంభకాలమున నాంధ్రభాషాస్థితి, దాని స్వరూపము ఎట్లుండెనో, అది నన్నయ భారతమురచించినప్పటి కట్టి స్థితికెట్లువచ్చెనో తెలిసికొనవలసి యున్నది. కాని యిందుకు సాధన ములు విశేషముగా లేవు అంతకుఁ బూర్వపురాజుల శాసనములు కొన్నిం టిలో నాయాయూళ్ళ పేర్లును, వానిసరిహద్దులునుమాత్రము తెలుఁగుపద ములతోఁ దెలుపఁబడుట క్వాచిత్కముగా తటస్థించినది. శాసనముల సంస్కృతమునలో, ప్రాకృతమునలో రచింపఁబడినవి. అంతకుపూర్వ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాంధ్రరాజులయొక్కయు మొదటిపల్లవులయొక్కయు శాసనములు కేవలము ప్రాకృతమునసేయుండ సాలంకాయనుల శాసనములు కొన్ని ప్రాకృతమునను, కొన్ని సంస్కృతమునను గనఁబడుచున్నవి. ఈ సాలంకాయనులు చిత్రరథస్వామిపాదానుధ్యాతులు. వీరిలోఁ గొందఱశ్వమేధయాగమునుజేసినట్లును, పరమమాహేశ్వర, పరమభాగవతులను బిరుదులు వహించినట్లును దెలియుచున్నది. వీనినిబట్టి యీకాలమున నార్యసుతమునకు, సంస్కృతభాషకుఁ గొంతప్రాముఖ్యము కలుగుచున్నదని తలంపవచ్చును అయినను గ్రామనామములు మాత్రము దేశభాషాపదములలోఁడనే తెలుపబడినవి. సాలంకాయనందివర్మ పెదవేగిశాసనములో, ప్రాలూరు, ముండూరు, చెంచెఱువు, కంబురాంచెఱువు, ఆఱులొత్తె, అను దేశభాషాపదములు కనఁబడుచున్నవి. తరువాతి చాళుక్యులశాసనములలో సంస్కృతమున రచింపఁబడిన వానియందు గ్రామావధులను సూచించుటకుఁ దెలుఁగుపదములు ప్రయోగింపఁబడుటయేగాక, మఱికొన్నిశాసనము లాంధ్రమునఁ రచింపఁబడినవియుఁ గాననచ్చుచున్నది. నన్నయకు పూర్వమునందలి యాంధ్రభాషాస్వరూపమును దెలిసికొనుటకు నాతనికి పూర్వమున బయలుదేరినచాళుక్యరాజుల యాంధ్రశాసనములే మనకాధారములు. వానిని రెండుతెగలుగా విభాగింపవచ్చును. అందు ప్రాచీనములగునవి కేవలగద్యమున రచింపఁబడుటయెకాక ప్రాకృతభాషాసంసర్గము విశేషముగ నుండుటచేఁ గాఁబోలును సులభముగ నర్థముకాక శాసన పరిశోధకులను మిక్కిలి చిక్కుపెట్టుచున్నవి. అంతకంటె నర్వాచీనములగునవి సంస్కృతిపదసమాన భూయిష్ఠములై కొన్ని గద్య పద్యములతోఁ గూడినవియుఁ గొన్నిపద్యమయములైనవియుఁ గాననచ్చుచున్నవి. వీనిలోఁగూడ వికృతరూపములుగల పదములు, నన్నయ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాఁటికి రూపుమాఁపోయిన పదములు నసేకములున్నను, సంస్కృత పదములు విశేషముగనుండుటచే నా ప్రాచీనశాసనము లంత దుర్బోధము లగుచుండలేదు. ఇప్పటికి బయలువడిన వానిలో ప్రాచీనమైనది క్రీ. శ. ౬33 సం. ప్రాంతమువాడు, కుబ్జవిష్ణు వర్ధనుని కుమారుఁడునగు జయసింహవల్లభుని కాలమునాటిది. దక్షిణహింమా దేశశాసనములు 6 వ వాల్యమునలోఁ బ్రకటింపఁబడి యున్నది. కుబ్జవిష్ణు వర్ధనుని తెలుఁగుశాసన మొకటికలదని తెలియవచ్చుచున్నది గాని, యది ప్రకటింపఁబడలేదు.

౧. "స్వస్తిశ్రీమత్ సకలలోకాశ్రేయ జయసింహు
౨. వల్లభమహారాజులాకు ప్రవర్ద్ధమానవిజయరా
3. జ్య సంవత్సరంబుల్ ఎణుంబోది అన్నేట్టి అమ్మ్ర పూర్ణ
౪. మనాడ్డుంమ్లావిండిరాజులమట్టుకలిమడిరాజుల్
౫. మ్లావిండి సముద్రరకైనాకుబణి నేసిన కల్చిపీ
౬. టయల్లనుద్దికదు మూటికివిత్తత్తిఉత్తరంబున పులా-
౭. ంబునచెఱువుపడుమాతికోఁక ఎణుంబోది పుట్టుఱి
౮. ల్లపట్టుసేను [1*]తూప్పవకోటితా[ఱు]తోంట శాయు పడువా
౯. రంబు ఇచ్చిరి పాఱపడువారంబుమ్లావి[ం]డిశ్వరంబున కళా
౧౦. కణ్ణుసుమిచ్చితుకుచువారు యిల్లకానుపీవెఱుగువా
౧౧. రువిత్తత్రిగాణంబు[న్దొ] ల్గొట్టు [న]ంగాణంబు చువ్వు టూరు గాణంబు
.....వ్రచ్చినవారు బారాణసివేవ్రు
.....లీసిస(ము)ద్రంబుమలా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

.....డిసెనవదికి

.....రమిచ్చె.

ఇది జయసింహవల్లభుఁడు తనకుఁ 'బణిసేసిన' ఏయుద్ధమునలో సహాయముచేసిన మ్లవిండిరాజులకు 'నిత్పత్తి' గ్రామము నిచ్చినట్లుగాఁ దెలుపుచున్నది. ఇందు సంస్కృతపదములకంటే దెనుఁగు పదములే విశేషముగ నున్నవి. ఎణుంబొది, అన్నేటి, నాకు బణిసేసిన,మూటికి, పులొంబున చెఱువు, ఎణుంబొదిపుట్టు, ఆల్లపట్టునేను, తాటితోంట, పడువారంబు, ఇచ్చిరి, కుడుచువారు మొదలగునవి.

దీనితరువాతఁ దెలుఁగున రచింపఁబడినశాసనము ౬౭౫ ప్రాంతమున నున్న మంగిదొగరాజు కాలమునాటి లక్ష్మీపురశాసనము.

౧. స్వస్తిశ్రీ మగిదొగరజులముల్లు
౨. విట్రజులప్రతమరా
౩. భ్యంబున కడువం [డ్లు]
౪. లఇచ్చినరెండునటి
౫. మిరియమ్ముబోళ
౬. జపుఅంగరిపె
౭. డళిన రెండునట్టి
౮. పదేన్దుంబు ఆడ్లుప
౯. ట్టుద్రుగ్గాదేవినేలయు
౧౦. ఉఅువుటురిబోళ
౧౧. రెండుట్టియు తూఅ్పు
౧౨. ఈ రెండుట్టి అచువరు
౧౩. కళరేని బారనాసి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౪. వేగనిలాశువేళ్లు
౧౫. ముదేశెలువుళు
౧౬. వేవురు పతాను
౧౭. చమ్పిన చన్నంగు
౧౮. .....
౧౯. యళ్కయళ్యెయు
౨౦. దాభూమి తళ్యేళ్యే
౨౧. తళ్యేతధాళలం
౨౨. స్వాతాపరద
౨౩. తొగాయో
౨౪. పనళున్దరా.

ఇందును తెనుఁగుపదములే విశేషముగా నున్నవి. 'ద్రోగ' 'ప్రతమ' 'బోళ' భారణాసి, మొదలగుపదము లాకాలమంచలి వ్యవహార రూపములకు ప్రాకృతభాషాసంపర్కమును సూచించుచున్నవి.

దీని తరువాతిదిగాఁ గనఁబడుచున్నను, అంతకంటె నర్థముగాని భాషలో నున్నది 'అహాననకరశాసనము—ఇది మూఁడవ విష్ణువర్ధనుని కాలమున బయలుదేరినదిగాఁ జెప్పఁబడు చున్నది. ఈతఁడు ౭౦౯-౭౪౬ సఱకు రాజ్యముచేసినట్లు తెలియుచుండుటచే, నిది పైలక్ష్మీపురము శాసనమునకు నిరువది ముప్పదిసంవత్సరముల తరువాతిదై యుండును. మూఁడవవిష్ణువర్ధనుడు మంగిదొగరాజు పుత్రుఁడే యగుటచే నివి తండ్రికొడుకుల కాలములలో బయలుదేరిన వనుచున్నవి. కొన్ని చోట్ల నర్థముకాకున్నను మొత్తముమీఁదనీయహాననకరశాసనము, భాష, శైలి విషయములందు పైలక్ష్మీపురశాసనమునకు దగ్గిరగానున్నట్లు కనఁబడుచుండుటచే నిది మూఁడవవిష్ణువర్ధనునికాలపుదే యయియుండునని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తలంపఁదగియున్నది. ఇప్పటికి సుమారు నూటయేఁబది సంవత్సరముల తరువాత తొమ్మిదవ శతాబ్దాంతిమభాగమున గుణగ విజయాదిత్యుని కాలమున బయలుదేరిన అద్దంకి, ధర్మవరపుశాసనముల భాషను, వీని భాషను విశేష భేద ముగపడుచుండుటచే నివి వానికంటె మిగుల ప్రాచీనములే యని తలంపఁదగియున్నది. ఇవి వానివలె సంస్కృత సమాస్రపాబల్యమును, తత్సాంప్రదాయ ప్రభావమును గాక ప్రాకృత భాషాసంసర్గ ప్రాబల్యము నేచూపుచున్న వినలె నున్నవి.

## అహాదనకరశాసనములోని తెలుఁగుభాగము.

"స్వస్తిశ్రీ ప్రిథివిపల్లవపట్టనబున ఊరివారు కరిగళ్లవడవరికి ఊరిస్వాములు ఇచ్చిన స్తితి. రెండువాడలపట్టనావరశు, అరియు, డను తెఱువు, సిద్ధాయంబు దండు దసపరాధంబును సర్వబాధ పరియారవు ఊరుదాయనేసి ఇచ్చి. [రి] దీనికి వక్రంబులేదు. ఇచ్చినవారు గళరేని ఊరిస్తితిదప్పినవారు దీనికివక్రంబు వచ్చిన గచ్చురు రెండువడల ఏలేమువరులేమూల చేసినదియు చన్న వీరిపయి నాడుమథగల్గిన ఏశేషుళచేసిననేయుడు సను. మహానభియుళ్ నరాళోక మహాసత్థవుళ్ విరాపవమహానభియుళ్ గజ్ఞంబు సెడ్డనడుపుళ్ కేము స్తభునన శ్రియకనడిరజు బ్రదపెరెయ ఊరిపనిన ప్రసివర వయ్యోటి మహానభిళ్ వయ్యోటిమహాభిళ్ పనికొళు చేసేరక పఞ్చినప్రసి వయ్యోటి మహానభియుళ్ మరల కొన్డుకళ్ సర్వలోకశ్రియ మహాసత్థవుళ్ పెద్దళ్ నెరవవ్యమహా సత్థవుళ్ పసిడ్డిముడ్లు వెటన్దలచరువయ్య విష్ణువర్ధన మహాసత్థవుళ్, పసుఱ్ఱేవుల కొన్డుకళ్ అచ్చపుట్టినియు కొణ్డుకళ్ గజ్ఞ సెడ్డల నడుపుళ్ ప్రిథిమహా సత్థవుళ్ వెటన్దళ్ పొనికన్డిఅమ్ము శ్రీశనడుపు విష్ణువర్ధన, మహాసత్థల కొణ్డుకలు నిరవద్యప్రిథివి శ్రీనడిరజుళ్ గునవనమహానభియుళ్ ముద్దకఞ్చికొళ్ రమిస్వరా ప్రిథివీ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మహా-ర్ధవళ్ అపజయనువళొల కొన్డుకళ్ కొరిన్డికొళ్, కరిగల ప్రిథివీ మహాసత్తనల కొన్డుకళ్ నన్దిసుహానవిల నడుపు శ్రీమహాసత్తనళ సకల లోకశ్రేయ్య ప్రిథివీసుహాసర్తవల దినకరయ్య పఇచ్చకొళ్ శ్రీజష్టి పెన్దట్టఅగన్డాన్డు."

అహదనకరశాసనమును లక్ష్మీపురశాసనముతో బోల్చి చూడగా భాషావిషయమున తరువాతివానితోకంటె దీనితో విశేషసామ్యమున్నట్లగపడుచున్నది. పైమూడుశాసనములు గూడ ప్రాకృతభాషా సంపర్కమును విశేషముగ గనబఱచుచున్నవి. దీనికిరువాత లభించిన తెలుగుశాసనములందువలె, నీభాషలో కలిసిపోయిన తత్సమపద బాహుళ్యమిందు కనబడదు. అన్ని సంస్కృతదీర్ఘసమాసములును గనుపడవు. కాని తరువాతిశాసనములలోని బిరుదావళి మొదలగువిషయము కొంత సంస్కృతములోనే రచియింపబడియుండుటచే, నా దీర్ఘసమాసములన్నియు తెలుగులోనికి దింపుట కవసరము లేకపోయినదేమో! యుద్ధమల్లుని శాసనములో మొదటిబిరుదావళులు, సంస్కృతములో, వ్రాయబడక దీర్ఘసంస్కృత సమాసములతోగూడిన తెలుగుపద్యములు గనే వ్రాయబడినది. తక్కినపద్యములందలిభావములోగూడసర్వబాధ పరియారువు', 'సవ్వలోకశ్రేయమహాసత్తవళ్' వంటి ప్రాకృతరూపములు కనబడవు. సంస్కృతసమాసములే ధారాళముగా గ్రహింపబడుచు వచ్చినవి. 'ఉరిస్వాముళ్, మహానభియుళ్, సెడ్లు, సెడ్లనడుపుళ్, పెద్దళ్, పసుజ్ఞేవుల కొణ్డుకళ్'—ఇట్టి పదములు తెలుగులో నన్నయభావములో మనకు పరిచితములగు రూపములతో నింకను స్థిరపడక, ప్రాకృతము మూలముగా నీభావములోనికి ఏచ్ఛమార్గములో మున్నట్లగపడుచున్నవి. కావునసై యీ రూపములు సులభముగ నర్థమగుటలేదు. ఇవి భాషయొక్క ప్రాచీనస్థితిని దెలుపుచున్నవి. ఈ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలమున తెలుఁగుపలుకుబళ్లు ప్రాచీన ద్రావిడ సాంప్రదాయముల నుండి ప్రాకృతభాషాసంసర్గసహాయముచే నూతనపరిణామమునుబొందు చున్న సంధిస్థితిలో నున్నవని చెప్పవలసి యున్నది. 'ళ' కారాంత బహువచనరూపములఁ జూడుఁడు:

'మగిదొగరజుల' 'నిట్టజుల,' 'రెండువాడిల,' 'కొండుకలు,' మొదలగు కొన్ని బహువచనాంతరూపములలో 'ల' కారమే కనఁబడుచున్నది. మఱికొన్ని 'కనడిరజుళ్' 'మహినభియుళ్' 'కొణ్ణుకళ్' మొదలగునవి 'ళ' కారాంతములై యున్నవి. కావున నీకాలపు వ్యవహారములో, ప్రాచీన ద్రావిడ బహువచనప్రత్యయము 'గళ్' అనునది కొన్ని పదముల చివర 'గళ్' గాను, మఱికొన్ని చోట్ల 'గళు' గాను, అచ్చోట 'కళ్', 'ళ్', 'కొళు', 'ళ్', 'ఁలు', 'ళ్', 'లు' అను వెక్కురూపములను బొందియున్న ట్లగ పడుచున్నది. అందు సామాన్యముగా దేశ్యపదముల చివర 'కళ్', 'కలు' లును, తత్సమపదంబుల చివర 'ళ్', 'ళు' లును గనఁబడుచున్నవి. ఇట్లు తత్సమపదముల చివర, 'ళ్' కారమాత్రమే యుండ దేశ్యపదములు 'గళ్' ప్రత్యయాంతములై యుండుటచే 'కొణ్ణుకళ్' మొదలగు పద ములలో 'ళ్' కారముమాత్రమే బహువచనసూచక ప్రత్యయమనియు, 'కొణ్ణుక' మొదలగునవే ఆనఁగా కాంతములే పదములనియొడి భావ మప్పటికే జనులమనములలో నేర్పడియున్నట్లున్నది. కావునసే 'ళ' కారము మాత్రమే తత్సమపదముల చివరఁజేర్పఁబడుచువచ్చినది. ఈ 'ళ' కార మచ్చటచ్చట 'ల' కారముగ నప్పటికే మాఱినది; కాని, 'ళ' కారమునకే యింకను, ఎక్కువ ప్రాచుర్యముకలదు. తెలుఁగులో బహువచనప్రత్యయము 'లు' గానేర్పడుచున్నకాల మిదియే యని తలంపనగును. కావున నీకాలమునసే అనుచితవిభాగము (Incorrect breaking) చే 'కొణ్ణుక, 'చిలుక' మొదలను కకారము చివరగల



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శబ్దము లేర్పడియుండునని యూహింపదగును. నన్నయకాలమున కీపరి ణామము పూర్తియైనది.

'కొణ్డుకళ్' అనుపదము ప్రాచీనభాషకుఁ జెందినదే యని చెప్పవచ్చును. ఇది కొడ—కొణ్డ—అనుపదమునకుఁ 'గళ్' ప్రత్యయము చేర్చుటవలన నేర్పడినది. *కొడ-(కొడి)-కొణ్డ- అనగాఁ లేతదనము - యౌవనము (Tenderness, tender age, youth) అని యర్థము కలదు. దీనినుండి లేతవయసుగలవాఁడు-బాలుఁడు-అను నర్థ వచ్చినది. తమిళమున 'కుటి' (గ్ర) 'కుటి'(గ్ర)వు, 'కుయ' అనురూపము ములుకూడ కలవు.'కన్నడమున 'కొడ' యను రూపముకలదు.ప్రాచీన భాషయందలి 'ఱ' కారము తెలుఁగున 'డ'కారముగా మాఱుచుండుట ప్రసిద్ధమే. (Cf. అ.కో గ్ర, తె.కోడి, కన్న కోళి). కన్నడమున సామాన్యముగా 'ళ'కారముగా మాఱుచుండును. ఈపదమున 'డ'కారముగనే నిలచిన ట్లగుపడుచున్నది. కన్నడమున నీపదము 'కొడగూసు'=చిన్ని పిల్ల—బాల (A young girl - a maiden) అనుపదములోఁ గాన వచ్చుచున్నది. తెలుఁగున"కోడె, కోడెకాడు, కోడెదూడ," అనునవి. 'కొడుకు' అనుపదమునకు సంబంధించినవే. ఈ'కోడ' అనుదానికి స్త్రీలింగద్యోతకమగు 'అళ్' చేర్పగా 'కోడలు' అయియుండును.డకార స్థానములోఁ గొన్నిపదముల దకారముకూడఁ గనఁబడుచున్నది:— 'కొదమ, కొదమ=యౌవనము తెలుపుపినది (పశుపక్ష్యాదికము) Cf కొదమపెంటి, కొదమతుమ్మెద etc ఇట్లు 'కొడ-కొణ్డ' అనుదానికి బహువచన ప్రత్యయము 'గళ్' అనునది చేర్పఁబడుటచే 'కొణ్డుగళ్'

---

* Cf "మ గ్ర వుం కు గ్ర వుం ఇళమై ప్పారుళ్"—తోల్ కప్పియం.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొడగళ్, కొడగలు, కొడకలు, కొడుకులు; కొణ్డుగల్, కొణ్డుకళ్ అను రూపము లేర్పడియుండును. తరువాత 'ళ్'—'ళు' బహువచనప్రత్యయముగా విడదీయఁబడినది. దీనినిబట్టి 'లు' అని తెలుఁగులో నిప్పుడు మనము వాడుకొనుచున్న బహువచనప్రత్యయము 'ళు', 'ళ్' అను రూపమున నున్నపుడే 'గళ్', 'కళ్' తోఁగూడిన పదమునుండి విడదీయఁబడినట్లును, తత్సమాదులగు నితరపదములనుండి బహువచన రూపము చేయుటకుగాఁ జేర్పఁబడుచున్నట్లును తెలియవచ్చుచున్నది ఇట్టిశాసన రూపములు ప్రాచీనద్రావిడప్రత్యయముగ 'గళ్' యొక్క రూపపరిణామచరిత్రను కొంత తెలుపుచున్నవి. 'కళరేని' 'కళ్గిన' అను రూపములకు 'కళ్గి' అను ధాతువు మూలము కావచ్చును. లక్ష్మీపురశాసనమందుగూడ 'కళరేని' అని 'ళ' కారరూపమే కనబడుచుండుటచే నిది వ్రాతగాని పొరపాటుగాక ఆకాలమున నిది 'ళ' కారముతోడనె యుచ్చరింపబడుచున్నట్లుగాననగు. 'శేసు' 'నరాళోక' అను పదములలోగూడ నీ ళకారమె కనబడుచున్నది. ఇట్టిప్రాచీనశాసనములలోని భాషకు తరువాతిశాసనములలోని భాషకంటె, ప్రాకృత భాషాసంసర్గ మెక్కువగా నున్నట్లగపడుచున్నదని మనము ముఖ్యముగా గమనింపఁదగియున్నది. ఇప్పటి కింకను ఈ భాషలో రచింపఁబడిన శాసనములలో పద్యములను రచించు నాచారముగాని, భాషకట్టి గౌరవస్థితిగాని వచ్చినట్లు కనఁబడదు. ఈ రాజులయొద్ద దేశభాషకవులుగాని, పండితులుగాని లేరేమో! ఈశాసనములయందు కేవలము సంస్కృతమునకాకాక, దేశభాషయను తెలుఁగునకుగూడ స్థానము దొరకుటయె యొక విశేషము.

ఈ శాసనములకు తరువాతఁ దెనుఁగున రచింపఁబడిన వానిలో మనకు లభ్యమగుచున్నవి సుమారొక నూరు నూటయేబది సంవత్సర



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములుతిరువాతివి. అవిక్రీ.శ. ౮౮౮-౯౭౨ వఱకు రాజ్యముచేసిన గుణగ విజయాదిత్యుని కాలమునాటివి. అందు అద్దంకిశాసన మొకటి. ఇది గుణగవిజయాదిత్యుని సేనానాయకుఁడగు పాండురంగఁడను నాత డాదిత్యభట్టారకునికి ధర్మ్మపురమున నిచ్చిన దానమును దెలుపుచున్నది. అద్దంకిలో నిది దొరకుటచే నద్దంకిశాసన మని చెప్పఁబడినది. ఇది ౯౫ శకాబ్దాంతిమభాగమున బయలుదేరినదని చెప్పవచ్చును. ఆనఁగా వెను కటి శాసనములకు నూరు నూటయేబది సంవత్సరముల తరువాతను, నన్నయకు పూర్వము సుమారు ౧౫౦ సంవత్సరముల ప్రాంతమునను బయలుదేరిన దనవచ్చును. ఈ శాసనము గద్యపద్యాత్మకమై యుండుటయు నాపద్యము దేశీయచ్ఛందస్సు ననుసరించిన తరువోజ యగుటయును పెద్దవిశేషము. దీనినిబట్టి నన్నయకు పూర్వము సుమారు ౧౫౦ సంవత్సరముల క్రిందటనే తెలుఁగులో పద్యరచన ప్రారంభమైన దని తలంపనగును. ఆ శాసన మిట్లున్నది.

"పట్టంబు గట్టిన ప్రథమంబు నేఁడు
బలగర్వం బొప్పగ బై లేచినేన
పట్టంబు గట్టించి ప్రభుబాణరంగు
బంచినసామంత పదుపతోబోయ
కోట్టముల్ పండ్రెండు గొని వేగినాటి
గొఱిల్చియ త్రిభువనాంకుశాణ నిల్పి
కప్పెపు దుర్గంబు గడుబయల్వేసి
కండుకు ర్చెజవాడ గావించె మెచ్చి"

"పండరంగు పరమమహేశ్వరుండు ఆదిత్యభటరనికి ఇచ్చిన భూమి ఎనుబొదివుడ్ల ఆడ్లుపట్టు నేల-దమ్మ్మపురంబున దమ్మ్మవులు వీని రక్షించినవారిక అశ్వమేధంబున ఫలంబు అగు"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇందు వెనుకటి శాసనములందువలెనే యిప్పుడు సులభముగా నర్థముకాని దేశీయపదములు కొన్నియు (పదువ, బాణ, గొట్లియ) ఎనుబోది, ఆస్లు, ఆదిత్యభట్టారనికి, అని కొంత వికృతిరూపములతో గన్పడునవి కొన్నియునున్నను, మొత్తముమీఁద గద్యపద్యములు సులభముగా నర్థ మగుచున్నవి. తత్సమపదములు విశేషముగనే చేరి భాషలో సైక్యమై కనఁబడుచున్నవి. దీర్ఘసమాసములు మాత్రము విశేషము లేవు. దేశీయపదము లధికముగా నున్నను, వెనుకటి శాసనములందువలె ప్రాకృతసంపర్క మంతగాఁ గనఁబడదు. ఈ తెలుఁగుభాషపై ప్రాకృతభాషా సంసర్గప్రభావము (Influence) బాగుగ మెట్లు మొగ్గుపట్టి, సంస్కృతభాషాప్రభావము విజృంభింపఁ జొచ్చిన కాలమునిది సూచించుచున్నది. ఇంతకుపూర్వము చాలకాలము క్రిందటనే ప్రాకృతభాషల వెనుకకుఁద్రోసి ఆర్యమతము సంస్కృతభాషయు ప్రాధాన్యమును వహింపఁ జొచ్చినవి. కాని వాని ప్రభావ మిప్పటి కీశాసనమున మనకుఁ గనఁబడినది. ఎంతకాలమునుండియో యట్టి సంసర్గసమ్మేళనము లండినఁగాని యిన్ని తత్సమపదములు భాషలోఁ జేరి కలసిపోయి యుండవు. ఈ తత్సమభాషలో ధారాళమనశైలి–అనఁగా మనకిప్పుడు సుపరిచితంబగు శైలి యేర్పడుటయేగాక శాసనములలోనె గద్యలను పద్యములను కలిపి రచించు నాచారము ప్రబలుటచే గద్యపద్యాత్మకము వాఙ్మయముకూడ బయలుదేరి యుండునని తలంపనచ్చును. ఒకవిధముగ నన్నయకాలపుశైలి, గద్యపద్యాత్మకంబగు రచనారీతి యాతనికి సుమారు రెండువందలయేండ్లు క్రిందే యేర్పడి యున్నదని యీ శాసన నిదర్శనమునుబట్టి నిశ్చయింపఁ బగును. అయితే మఱియొక విశేష మేమనఁగా నీశాసనములలోని పద్యము లన్నియు దేశీయచ్ఛందస్సునను సంబంధించినవే గాని, అనగా, సీసము తరువోజ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అక్కర మొదలగునవేగాని సంస్కృతఛందస్సునకు సంబంధించినవిగాఁ గనఁబడకుండుట. వీని నీ భాషలోనికిఁ దెచ్చినవాఁడు నన్నయయే యైయుండును. అంతకు పూర్వము కర్ణాటభాషలో నీ మార్గమును ద్రొక్కిన పంపాదికవులే వీనికి మార్గనర్మకులై యుండురనుటకును సందేహములేదు.

ఇట్లేయద్దంకిశాసనమేగాక గుణగవిజయాదిత్యుని ధర్మనరపు శాసనమును, ఈతని తరువాతివాఁడగు చాళుక్యభీముని నాటిమఱియొక శాసనమునూడ లొమ్మదవళేశబ్దమునకే యాంధ్రభాషయందు సంస్కృతభూయిష్ఠంబై గద్యపద్యాత్మకంబగు రచనారీతియు తత్సమ భాషాశైలియు నేర్పడిన వని స్పష్టపఱచుచున్నవి.

మూఁడవ విజయాదిత్యుని (గుణగవిజయాదిత్య) ధర్మనరపు శాసనము.

"విజయాదిత్య పాదపద్మభ్రమరాయమాన శ్రీ మత్కొడెయ రాజు గుణగణాభరణుండు దనకెని ఈస్వ (శ్వ) రున (కుం) గాత్తికేయుండుం బోలె చౌష్టికల (లా) విసా (శా) రదు (ణ్డ) య్న (అ) య్యపయ్యయు, సకలశాస్త్రార్థపారగులయ్న పెప (ప) ణ్డరంగులు అయ్లమపగ్గెడలుంగర (న) మ్మినపణ్డరంగును ఈభమ్మ నిర్వహ] నోద్యోగమ్మున (ప) బృహస్పతి సమానులయ్న పెగ్గెడకా (డెయ) గారి కొడుకు (బె) బెయరాజుసము (త్తుం) ణ్డని ఆత్మన్మ తంబునం బంచిన వ్రసా (దం) బని నసు స్తరా (జ్యభ్ర)ర నిరూపిత మహా మన్త్రాధిపతి (మ) (హే) శ్వరపశుపాతి దేవబ్రాహ్మణ గురుభక్తి పరాణ్డు న (శే) క్తిత్రయ సంపన్నుణ్డుమయ బెజయరాజు బెజెయేశ్వరంబుగల న (శే) నివ్వ [హ] నంబునేసి దిన (శే) నుష్ణుంబ్రాకారంబు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మటంబును నేమియించి.....బున్వా.....వ్రచ్చిన వారుదంబు
సల్పినవారు.....ది (o) జగద్యంబుల నలస (శా) స్వ (శ్వే) తంబు
.....యను ఇ (ఈ) భూమిఁగోన

ఈ శాసనము కేవల తత్సమభూయిష్ఠ గ్రాంథికశైలి "సంస్కృతభూయిష్ఠ రచన" కలదై యున్నది. పెగ్గడ, గుడ్లు, పన్నినవారు, వ్రచ్చినవారు అనుకొద్దిపదములు తెక్క చీనియందు దేశీయపదములు విశేషముగా లేవు. "పాదపద్మభ్రమరాయమాణ, సమస్తరాజ్యభరనిరూపిత మహామన్త్రాధిపతి" మొదలగు దీర్ఘసమాసము లేకాక, నెమియించి, గర్వహనంబు నేసి, అని క్రియారూపములుకూడ చాలవరకు తత్సమరూపములె. గద్య రచన, అందులో శాసనములలోని గద్యరచన, యిట్టిదై యుండుటను బట్టి, యిట్టి శైలి కాకాలమున గల ప్రాచుర్యము వ్యక్తమగుచున్నది. పద్యములు లేక, ప్రౌఢంబగు గద్యశైలిలో రచింపబడినదని ప్రత్యేకముగా నూహింప నుద్దేశముతోఁగాఁబోలు తుది నిది 'గద్యంబుల నలశాశ్వేతంబుగా నుండునట్లు రచింపబడినదని చెప్పఁబడియున్నది. దీనినిబట్టి పద్యరచన, గద్యరచనయను రచనాభేదముకూడ పాటింపబడుచున్న దనుట స్పష్టము. ఈ గుణగవిజయాదిత్యునికి సమకాలికుండై పశ్చిమచాళుక్యరాజ్యస్థానం బాక్రమించి యేలుచుండిన రాష్ట్రికూటరాజు అమోఘవర్షనామాంకితుఁడగు 'నృపతుంగుఁడు' కన్నడభాషలో నీ కాలమునసే రచించిన 'కవిరాజమార్గము' అను లక్షణగ్రంథమునఁ దనకు పూర్వమున నసేకకవులు గద్యకావ్యములను రచించినట్లుగాఁ జెప్పియున్నాఁడు.

"మిగె కన్నడ కబ్బంగళొ
ళగణిత గుణగద్యపద్య సమ్మిశ్రితమం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిగదిసువ గ్గద్యకథా
ప్రగీతియం తచ్చిరంతనాచార్యుర్కున్॥

విమలోదయ నాగార్జున
సమేతజయబంధు దుర్వినీతాదిగళీ
క్రమదొళ్ నెగళ్తెగద్యా
శ్రేయుపదసురు తాప్రతీయం కైకొండర్.

చిరంతనాచార్యులను విమలోదయాదులు గద్యాశ్రేయుపదసురు తాప్రతీతిని పొందిరని చెప్పుచున్నాడు. కాని యిందు విశేష మేమనగా వీరిచే రచింపబడిన యీ గద్యకావ్యములు "అగణితగుణ గద్యపద్యసమ్మిశ్రిత"ములుగా నుండుటయే. గద్యపద్యసమ్మిశ్రిత కావ్యములను సంస్కృతాలంకారికుల పద్ధతిని చంపూకావ్యము లనకుండగా, 'గద్యపద్య సమ్మిశ్రితమం' అని పైనిచెప్పిన గద్యకథా ప్రగీతియంనిగదిసువర్' అని యట్టివానిని గద్యలుగనే పరిగణించుట విశేషము. గద్యపద్యమిశ్రితములను కావ్యములా కాలమున గద్యలనియే చెప్పబడుచుండెడివేమో? సంస్కృతమునైన నీకాలమున కింకను చంపూకావ్యములు విశేషముగ ప్రబలినట్లు గానరాదు. చంపువులలో మొదట ప్రసిద్ధిగాంచినది భోజునిరామాయణచంపువుగనే కనబడు చున్నది. చంపూకావ్యములను సంస్కృతమున వాడుకలోనికి దెచ్చిన దాతడే యేమో యని తలంచుట కాతడు రామాయణచంపువు మొదట, నీరీతి గ్రంథరచనను సమర్థించుకొనుచున్నవాడువలెఁ జెప్పిన

"గద్యానుబంధరసమిశ్రిత పద్య నూక్తిః
హృద్యాహివాద్యకల యాకలితేవగీతిః"

అను శ్లోకమవకాశమును గలుగఁజేయుచున్నది. ఇంతపురాభూ ర్వము కావ్యభేదములలో "చంపువును" చేర్చుకొన్న సంస్కృతాలం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారికులలో మొదటివాఁడు 'దండి' కలఁడుగాని, ఈతఁడు వీని కేమి యు నుదాహరణములను బేర్కొనలేదు. ప్రాచీనచంపువులైన నేమి యు గానవచ్చుట లేదు. మఱియు దండి దక్షిణదేశీయుఁడుగాఁ గనఁ బడుచుండుటచేతను, నీతఁడు పేర్కొన్న కావ్యభేదములలో 'సంఘాత' మనునది – (భిన్నకవికృతమగు పద్యసమూహము) – ఒకటి యుండుటచేతను, ఇది ద్రావిడభాషాగ్రథితమై భిన్నకవికృత పద్యసమ చ్చయరూపంబై సంఘవాఙ్మయ మనుపేరఁ బరగుచున్న 'అగనానూఱు, పురనానూఱు, అఖుప్పొరల్, ఎట్టుత్తొగై' మొదలగు ద్రావిడ గ్రంథములను మనమున నిడికొని, దక్షిణదేశమున దేశభాషలలో ప్రచారములో నున్న కావ్యభేదములనుగూడ గ్రహించి కావ్యాదర్శ మునఁ బేర్కొనెనా యను సందేహము కలుగుచున్నది. ఇంతేగాక ద్రావిడవాఙ్మయమున మూఁడవసంఘమునకుఁ బెండెనవాఁడుగాఁ బెప్ప బడుచున్నట్టియుఁ, బ్రాచీనసంఘవాఙ్మయమును పోగుచేసి కొన్నిటి కుపోద్ఘాతపద్యములను రచించినట్టియు "పెరిందేవనార్" అను ద్రావిడకవి మహాభారతము నాప్రాచీనకాలమందే తమిళభాషలో రచించుచు గద్యపద్యమయంబుగఁ జేసినట్లు చెప్పుదురు. ఆతనిగ్రంథమంతయుఁ బూర్తిగా నిపుడు దొరుకకపోయినను, నితరగ్రంథములలో నచ్చటచ్చటదొరకు, కొన్నిభాగములనుబట్టి యిది చంపువే యని తెలియుచున్నది. కావున నిట్లు దేశభాషలలో గద్యపద్యసమ్మిశ్రితంబులగు గాన్యములనురచించుట చిరకాలమునుండియు నాచారముగ నున్నట్లున్నది. మొత్తముమీఁద నన్నయభట్టారకుఁడు చంపూ' మార్గ మాతఁడు స్వయముగాఁ దెనుఁగునఁ దెచ్చి పెట్టినదిగాక, యంతకు పూర్వమే కొన్నిఁ తెలుఁగు శాసనములయందును దేశభాషలందలి కవిత్వమునను వాడుకలోనుండిన మార్గమే యైయున్నదనుట స్పష్టము. నృప



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తుంగుఁడు తనపుఁబూర్వమే యనేకులను కవు లిట్టిరచనల గావించిరని చెప్పియుండెగదా. ఈతనితరువాతను, కన్నడవాఙ్మయమునఁ బ్రసిద్ధి బొందినవారై రత్నత్రయమని పేరుగాంచిన పంప, పొన్న, రన్నకవులు కూడ నీచంపూమార్గమునే యవలంబించిరి. కేవల చంపూమార్గమునే గాక దీర్ఘసమాసములతోఁ గూడిన సంస్కృతభూయిష్ఠరచనయు వీరు చేయఁదొడంగిరి. ఈనాటి యాంధ్రశాసనములలోను, నన్నయకు పూర్వకాలపు శాసనములలోనుగూడ దేశీయచ్ఛందమునకు సంబంధించిన పద్యములే గనబడుచున్నను, అప్పటి కన్నడశాసనములలోను, కవిరాజ మార్గము మొదలుగాగల కన్నడభాషా కావ్యములలోనుగూడ సంస్కృత వృత్తములు ధారాళముగాఁ బ్రయోగింపఁబడి యున్నవి. అనఁగా నీనాటికే దేశీయరాజుల ప్రోత్సాహముచే బయలుదేరిన కన్నడభాషా వాఙ్మయములో సంస్కృతపదములు, దీర్ఘసమాసములు సంస్కృతఛందోవృత్తములు, ఆలంకారిక సాంప్రదాయములు, మొదలగునవి ప్రవేశించుటే గాక, సంస్కృతగ్రంథముల ననుసరించి రచించు నాచారముకూడ బయలుదేరినదనుట. ఇదేకన్నడభాషాసంసర్గబలముచే ఆంధ్రవాఙ్మయమునగూడ సంక్రమించినది. కవిరాజమార్గమున నృపతుంగుడు దండికృతమగు కావ్యాదర్శమును, భామహాదుల గ్రంథములను అనుసరించియున్నాఁడు. ఆదిపంపకవియు, దనభారతమును సంస్కృతమున వ్యాసకవి రచితంబగు గ్రంథము ననుసరించియే రచించినట్లు చెప్పుకొన్నాఁడు.

"వ్యాసమునీంద్ర రుద్ర వచనామృతవార్ధిలయ నీసువెంకవి
భ్యాసనె నెంబగెబ్బు మెనగిల్ల గుణార్ణవనోప్పువన్మనో
వాసమదాగె పేఱ్ఱపెనదల్లది కబ్బమెదోమమత్థిగం
దోమమె కాణె నెంనటివమక్కెయె పేళ్వినిదావదోమమో॥



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విశేషమేమనఁగా నీతఁడు తన ప్రభువగు నరికేసరియొక్క పరాక్రమాదికమును ముఖ్యముగా నీగ్రంథముమూలమున గీర్తింపఁదలఁచిన వాఁడగుటచేతను, పరాక్రమవిషయమున భారతమున ప్రధానపురుషుఁడర్జునుఁడే యగుటచేతను, వ్యాసభారత కథను స్వీయోద్దేశమున కనుకూలమగునట్లుగా మార్చికొని తనప్రభువగు నరికేసరికి నా యర్జునునితో నభేదము నాపాదించి, యీభారతకథను 'విక్రమార్జునవిజయ'మను పేర కన్నడభాషలో రచించెను. అనఁగా పంపకవి దృష్టిలో భారత కథయందు ప్రధానమైనవిషయ మర్జునవిక్రమమన్న మాట. తద్విక్రమార్జితరాజ్యమును నాతనికే పట్టముగట్టెను. మఱికొద్దికాలమునకీయాంధ్ర భాషలో నన్నయభారతమును రచింపఁదలఁచినప్పుడు తనకుఁ బూర్వమున రచించిన యీతని గ్రంథమునుఁ జదివియుండును. కవితావైఖరి విషయమున నీతని ననుసరించియుండె ననుటకును సందేహములేదు. సంస్కృతవృత్తములను ధారాళముగా నొనఁగూర్చి రచించుటలో నీపంప భారతమే యీతనికి మార్గదర్శకంబై యుండును. సంస్కృతప్రాకృత కర్ణాటాంధ్రభాషయందు కవిరాజశేఖరుఁడైన నారాయణభట్టీతనికి స్నేహితుఁడు సహాధ్యాయుఁడునుగదా. భారతరచనయం దీతనికిఁ దోడయి యుండెనుగదా. ఈతఁడును సకలభాషావాగనుశాసనుఁడు. చాళుక్యరాజులకుఁ గులబ్రాహ్మణుఁడై యుండుటచేతను నాకాలమున నీదేశమునకుఁ గన్నడదేశముతో నెక్కుడు సంబంధ ముండుటచేతను, కన్నడభాషలో నీతఁడు బాగుగ పాండిత్యము గలిగియుండు ననుటకు సందేహములేదు. ఆంధ్రమున తొలుత నట్టి యుద్గ్రంథమును రచింపఁదలఁచినవాఁడు తనకు పూర్వము సన్నిహితభాషలలో నున్న గ్రంథములను ముఖ్యముగా పంపని భారతమును జదువక యుండఁడు. కాని భారతరచనలో నీతని యుద్దేశము వేఱయినది. ఈతని నీగ్రంథ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రచనకు ప్రోత్సహించిన ప్రభువుయొక్క యాదర్శములనువేఱు. ఈతఁడు ధర్మధురంధరుఁడు, మనుమార్గవర్తనుఁడు, సమస్తవర్ణాశ్రమ ధర్మరక్షణమహామహిముఁడు, కావ్యగీతిప్రియుఁడు. పురారాతి పదాబ్జ పూజాసక్తమతి. ఇట్టి చాళుక్యకులావతంసునిచే ననేకభాషాపండితుల సమక్షమునఁ బ్రార్థింపఁబడినవాఁడై యామహారాజు కోరిక దీర్చుటకుఁ గడంగెను. ఇట్లు నన్నయ భారతమును రచించినది యొకమహారాజుకోరిక చెల్లించుటకుఁ బండితులప్రీతికొఱకు, వైదికమతవ్యాప్తి కొఱకు నైయున్నది. "సర్వవేదశాస్త్రముల యశేషసారంబని భారత బద్ధస్పృహులగువారికి బహుయాగఫలంబు గలుగునని, గోశతంబు వేదవిప్రులకు దానము చేసినఫలంబు గలుగునని, ధర్మవేదాంత నీతిపురాణేతిహాసలక్షణములన్నియుగలిగి విశ్వజనీనమై పరగుచున్నదని తలంచి యీభారతసంహితారచనబంధురుఁడైనాఁడు. కావ్యనాటకములు పెక్కువినిన రాజు, మహాకవితార్కికవైయాకరణపౌరాణిక బృందంబుతోఁగూడిన విద్వత్సభయును, వ్యాసరచితభారతమునే, యవిరళజపహోమతత్పరుఁడు, సంహితాభ్యాసుఁడునగు నన్నపార్యుని దృష్టిపథమున నున్నవి. అట్టిరాజును, నావిద్వజ్జనమును మెప్పించుటయే యాతనిపని. స్వయముగ వైదికాధ్యయనసంపత్తి కలవాఁడగుటచే నాపని యాతని కత్యంత ప్రియమైనది. భారతమును వైదికదృష్టితోఁ జూచి దానికిఁదగినట్లు జగద్ధితమునకై రచించినాఁడు నన్నయ్య. తిక్కన యద్వైతభావదృష్టితోఁజూచి, కావ్యకళాదృష్టితో నాంధ్రావళిమోదముం బొరయుటకుగా రచించినాఁడు. ఆయాదేశములం దాయాకాలముల నాయాకవుల దృక్పథములనుబట్టి వారువారు చేసిన భారతరచన ఇట్లాయాకాలములం దాయారూపములను బొందుట తటస్థించినది. రాజ్యపరిస్థితులనుబట్టి కన్నడభావ, క్రమపరిణామ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును బొంది రాష్ట్రికూటుల ప్రోత్సాహముచే నేడెనిమిది శతాబ్దములకుఁ బూర్వమే గ్రంథరచనకుఁ దగినస్థితిలోనికి వచ్చినట్లు, ఆంధ్రభాషయు నాంధ్రశాలంకాయన, విష్ణుకుండి, చాళుక్యాది రాజుల ప్రభుత్వకాలమున నాయామార్పులకు లోనై క్రమపరిణామమును బొందుచువచ్చి యెనిమిది లేమ్మిదిశతాబ్దముల నాటికే గ్రంథరచనకుఁ దగినస్థితిలోనికి వచ్చినది. శాసనములలో గద్యపద్య రచన ప్రారంభ మైనది. చిన్నగ్రంథములును బయలుదేరి యుండును. కాని తుదకు భాషలోని వెనుకటి చిల్లరగ్రంథముల నణఁగఁద్రొక్కి వేయఁగల యుద్గ్రంథమును రచించి యీదికవి యసు విశాలకీర్తిని బడయు మహాపుణ్యము నన్నయకును, ఆట్టిగ్రంథము రచించుటకుఁ గారకుఁడై యాంధ్రభాషకు నుపకారముచేయగల పుణ్యము రాజరాజునకును దక్కినవి.

వైశాసనములోని "విజయాదిత్య పాదపద్మభ్రమరాయమాణ," "గుణగణాభరణుణ్ణు," "చౌషష్టికలావిశారదుణ్ణు," మహేశ్వరపత్తు పాతి దేవబ్రాహ్మణ గురుభక్తిపరుణ్ణు"—ఈ మొదలగు సమాసములు నన్నయ యవతారికను దలపించుచున్నవి. ఇది యొకవేళ 'సర్వసామాన్యంబగు రచనాశైలి కాక శిష్టరచనాపద్ధతియే యైనను, ఇది నన్నయకు రెండుశతాబ్దములు పూర్వమే యేర్పడి యున్నదనుట నిశ్చయము.

ఈ విజయరాజు తరువాత వచ్చిన చాళుక్యభీమని కాలపుశాసనముకూడ గద్యపద్యాత్మకంబై కొంచెము దేశ్యపదము లెక్కువగా గలిగియున్నను మొత్తమునీద వైశాలినే పోలి మతింత కావ్యపద్ధతి దలపించుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

## చాళుక్య భీమమహారాజు శాసనము

స్వస్తి సర్వలోకాశ్రేయ.....క్యభీమమహారా(జులని) జయ రాజ్య సంవత్సరంబు [దే?] నసనేష్టి ఉత్త (రా) యన స(ంక్రా)న్తి స్థితిధర్మ్మ పురమ్మున.....(స్వస్థ్య) నేకసు (ణ) గణాలంక్రిత (న) మస్తమహీమణ్డల ప్రకాశితకీర్తి శ్రీమత్పంచరంగు॥

అని గద్యమున పండరంగునినూర్చి చెప్పినపిదప నాపండరంగుని విజయములు పరాక్రమాదికము ఒక సీసపద్యములోఁ గావ్యపద్ధతిని వర్ణింపఁబడియున్నవి.

" ల+నెన్నేలు నలరామనిభునితోఁ
నెడలి (నబో) యలనడవిసొ(న్నె)
లోహాసనంబెక్కి రాహునొడిచిన
వల్లభుకొల్పున నెల్ల నెఱుంగ
కన్నరాభూపతి వెన్నాజిలోం జూచె (వె?)
సంకిలండను మేని బింకముడిచె
దండువైవచ్చిన బెడ్డనచోఅనిం
జేకొనికాచె భూ(లోకం) బెఱుంగ
కిరనపురముడహలనిరుతంబుదలొనాండు
నచలపురముసొచ్చె నచలితుణ్డు
వల్లభుణ్డుగుణకె నల్లుణు వన్చినం
బణ్డురంగచూనె పణ్డరంగు.

[నాబ] ర [గి]



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నరెయమ యెవో నాన్నిన్నల్లాతణ్ణయ్న అగ్యూపరాజుతమ్ముణ్ణు
బెజెయరాజు ఈ పురమున నీ శాసనంబు గుడినిల్పె నడియసేయ
కున్న నే.....".

వర్ణనాంశమును మధ్య నొకపద్యముగా జెప్పి యద్దానిని 'నాబ
రగి' యని తరువాతి గద్యముతో గలుపుట చంపూకావ్యపద్ధతిని
భారతకవుల రచనాపద్ధతినిం దలపించుచున్నది. 'అనేకగుణగణాలం
కృత సమస్తమహీమండల ప్రకాశితకీర్తి" అను నిట్టి దీర్ఘ సమాసము
లున్నను, సీసపద్యసుతరయు చాలవరకు దేశీయపదములతో నిండి
యున్నది. ఎడతేన, ఒడిచిన, కొల్పు, బింకముడిచె, మొదలగు ప్రాచీన
దేశ్యప్రయోగము లిప్పుడు మాఱురూపుజెందిన విందు కొన్ని గలవు.
ఇందలి సీసపద్యపాదములందు సర్వత్ర ప్రాసయతియ గనఁబడుచున్నది.
దీనికిఁ దరువాతికాలమునను నన్నయ కించుక పూర్వమునను బయలు
దేరిన "దీర్ఘాసి" శాసనములోఁగూడ నీ నియమమే పాటింపఁబడినది.
కావున నన్నయభారతమున సీసపద్యములలోఁ బాటించిన సాంప్ర
దాయ మాతనికిఁ బూర్వము 1110 సం॥ లనుండియు వచ్చుచున్న
దనుట స్పష్టము. కాని యిది యేకారణముననో నన్నయతరువాత నంత
రించిపోయినది. ఆతనితరువాతి కవు లీనియమమును పాటింపలేదు.
ఆ శాసనపద్యరచనను గమనింపుము.

దీర్ఘాసిశాసనము

" శ్రీకంఠనేణ్డులు భూపతిపైశైల, నందాబ్జభవసంఖ్యనొందవేంగి
దేశంబు గిమిడియ గోనల గిడ్రిసింగి, దేశంబు మతియొడ్డదేశ మనగ
జనిన భూపాలురనని నొచ్చె చలమత్తి, గణ్డన్డైసెగడినమణ్డలికుణ్డు
భూసురవంశుండు వాసవనిభ్భోగి, బాణపతిసౌజన్యగుణయుతుణ్డు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దీర్ఘాసిభగవతిదేవి దేవాలయ, మునముంద టంగము ఘనతరముగ
మండపమెత్తించె భండనవిజయుండు, గండగోపాలుండఖండవ్రతిక
దీనియవెట్టై నద్దేనికి నవ్వేల, చనుమనోపల్లభినజన్మేతి
దీనియవెట్టై బద్మావతియును (నా) త్రో, జీనశేషులుగలయంతపును
ముదమున.

గగనభూమిచంద్ర ఖరకరోదకశిఖి
మారుతాత్మమూర్తి మహిమమధన
యి [ష్టపూర్త] ఫలము లెల్ల కాలంబును
మెచ్చుతోడ దమకు నిచ్చుచుండు".

ఈ పద్యరచనాశైలికిని నన్నయరచనకును విశేషభేదమేమియుం గనఁబడదు. దీనినిబట్టి నన్నయకాలపు భాషాసాంప్రదాయము లెగాక యతనిచేఁ బాటింపఁబడి తరువాత తెలుఁగుకవితలో నంతరించిన దేశీయ ఛందస్సాంప్రదాయ విశేషములుకూడఁ గొన్నియాత్రనికిఁ బూర్వము నూరునూటయేబది సంవత్సరములనుండి పచ్చుచున్నవని తెలియుచున్నది.

ఇట్టివానిలో మఱియొకటి యక్కరపద్యరచన. వీనిని నన్నయ తరువాత నాతని యారణ్యపర్వభాగపూరణసందర్భమున నెఱ్ఱాప్రెగ్గడ యొకఁడు రచించినేగాని మఱియెవ్వరును రచించినట్లు కనఁబడదుకాని నన్నయకు నూరుసంవత్సరములక్రిత మాంధ్రభాషలో రచింపఁబడిన యుద్ధమల్లుని శాసనములో మాత్ర మీపద్యములు కనఁబడుచున్నవి. కన్నడభాషాకవిత్వమున నీరీతిపద్యములు విశేషముగా రచింపఁబడి యుండుటచేతను, సంస్కృతమం దిట్టివి లేకుండుటచేతను, నివి దేశీయసాంప్రదాయమునుబట్టి వచ్చినవే యని యూహింపఁదగియున్నది. కన్నడవాఙ్మయములోఁగూడ నీయక్కరపద్యము లింతపుఁబూర్వమే వాడుక



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోనికివచ్చి; తెలుఁగుభాషలోవలెనే 18 వ శతాబ్దమునకే యంతంరి చుట వాటియొక విశేషము.

యుద్ధమల్లునిశాసనము

1. స్వస్తినృపాంకుశాత్యంతవత్సల-సత్యత్రినేత్ర
విస్తరశ్రీయుద్ధ మల్లుణ్ణవద్య-విఖ్యాతకీర్తి-
ప్రస్తుతేరాజాశ్రేయుండు త్రిభువనా-భరణుఁడ్డుసకల
వస్తుసమేతుండురాచ సల్కి-భూ-వల్లభుణ్ణర్థి.

2. పరగంగ బెజవాడం గొమరస్వామికి-భక్తుఁడైపుడియు
నిరుపమమతినృపధాముఁడైత్తి చ్చె-నెగిదీర్చెమఖంబు
గొరగల్గాకొరులిస్తు విడిసిబ్రహ్మంబు-గొనియుండువారు
×రిగాక యబ్భారనాసిన్రచ్చిన-పాపంబుగొన్రు.

3. వెలయంగనిమ్మొట్టు డస్సినులినుఁ-విడిసినబ్రోల
గలతానపతులును రాజుపట్టంబు-గట్టినపతియు
నలియుఁబై య్యారల వెల్వటించిన-నశ్వమేధంబు
ఫలంబు పేక్షించినలింగంబడిసిన-పాపంబుదనుకు.

4. జననుతచేబ్రోలనుండి బెజవాడ జాత్రకువచ్చి
త్రినయనసుతుఁడొండు సోటు మెచ్చకతివిరియిన్నెలవ
యనఘుండు నేకొని యిందు బ్రత్యక్షమైయున్న నిచ్చ
గని మల్లఁడత్తించెనుడియు మఖంబునుంగా ర్తికేయునకు.

5. రమణతో బెజవాడక్కల్ల బెడంగును రతియుగాను
న్దనుతాతపుల్ల రాజు వేరడు దానుంగట్టించెం
గ్రమమున దానికి కలశమిడ్డట్లుగా మొగమాడు
నమరంగ శ్రీయుద్ధమల్లు డెత్తించె నమితతేజుండు."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పై దీర్ఘసిశాసనపు భాషకును దీనిభాషకును సంస్కృత సమాస పదముల ప్రయోగవిషయమున విశేషభేదము లేదుగాని, మొత్తము మీద దీనియందు వెనుకటిచానికంటె దేశీయతాగుణ మెక్కువగానున్నట్లున్నది. దీర్ఘసిశాసనములో తత్సమభాషయెక్కువగానున్నది. ప్రయోగింపబడిన దేశ్యములోనైనను ప్రాచీనరూపములు, క్రొత్తవిగా గనబడునవియులేవు. యుద్ధమల్లునిశాసనములో సంస్కృతదీర్ఘసమాసములు పదములు లేకపోలేదు. కాని కొన్ని ప్రాచీనపదములు గలవు. ఏనెగిదీర్చుకంబు, లింగంబడిసిన, ఒండుసోటు మెచ్చక, ఇడ్డల్లు, తివిరియన్నెలవ, వేరడు, మొగమాటువు-మొదలగు పదములం చొకవిధమున నాంధ్రదేశీయత యచ్చువడియున్నది. కావునసే దీర్ఘసిశాసన పద్యమునలె నంతసులభముగా నిది యర్థము కాకపోవుట. దీర్ఘసిశాసనము నన్నపార్యుని తత్సమభాషను విశేషముగాఁ బోలియుండ నిది నన్నెచోడ తిక్కనాదులయు, శైవకవులయు భాషను పోలియున్నదని చెప్పవచ్చును. ఆంధ్రవాఙ్మయమున మొదటిదై నిలచిన భారతమును నన్నయ తత్సమబహుళముగా-సంస్కృతబహుళముగా రచించుటచే నెప్పటికిని మార్పుజెందని సంస్కృతబహుళంబగుభాషకే మనమెక్కువగా నలవాటుపడుటచేతను, తరువాతి ప్రబంధకవులందును నీశైలినే యాదరించియుండుటచేతను, నన్నెచోడ, తిక్కనాదుల గ్రంథములలోని దేశీయభాష మన కిపుడు సులభముగ నర్థముకాని క్రొత్తభాషగాఁ గనఁబడుచున్నది. యుద్ధమల్లునికి శ౦, ౯౦, సం॥ముల పూర్వమునసే గుణగవిజయాదిత్యుని కాలమున బయలుదేరిన ధర్మవరపుశాసనములందు నన్నయకవితనుబోలిన కేవల తత్సమబహుళంబగు రచన గానవచ్చుచుండ, నాతని యీ బెజవాడశాసనము కొంతవఱకు దీర్ఘసమాసములు కలదైనను, దేశీయపదబహుళంబై యుండుటనుబట్టి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నన్నయకుపూర్వమే యీ రెండువిధములసు రచనారీతులును వాడుకలో నుండినట్లూహింపఁబడుచున్నది. నన్నయ భారతరచనకు గడంగినప్పటి పరిస్థితులు ఆతని యుద్దేశములు ఆతని సంస్కృతాదిభాషాపాండిత్యము మొదలగునని యాతనిని తత్సమబహుళంబగు సంస్కృతభూయిష్ఠరచననే చేయునట్లు ప్రోత్సహించియుండును. కావున నీతఁడు సంస్కృతపదజాలము నాంధ్రభాషయం దపారముగాఁ గలిపివేసి వైశాసనభాషలోఁ గానవచ్చిన ప్రాకృతవికారములులేని చక్కని శైలిని సూర్చికొని, భాష కపూర్వసుగ నొకరీతి మార్దవమును సంపాదించిపెట్టి, యీభాష 'Italian of the East' అను ప్రశస్తికుఁ దగినదానినిగాఁజేసెను. ఇదియె తరువాతికవులకు శిష్టకవితాపద్ధతి యైనది. నన్నయభట్టు ఆంధ్రభాషను వ్యాకరించి, వ్యాకరణము రచించినను లేకున్నను, భాషాప్రయోగవిషయమున నీతఁడు చేసిన యనుశాసనముచేతనే యాంధ్రభాషావాగనుశాసనుఁడను బిరుదమునకుఁ గగినవాఁడైనాఁడు. ఇంతకుపూర్వపుశాసనములలోనిభాష యెంతి 'గాసటబీసట'గా నున్నదో మనము చూచియే యున్నాము. ఒకదానిలోనిభాష మఱియొకదానితో సరిపోదు. క్రొత్తక్రొత్తపదములు క్రొత్తక్రొత్త రూపములతో నసేకవిధములఁ గానవచ్చుచుండును. భాష వ్యవహారమున మాత్రముండి యందు సర్వజనాదరణీయంబై ప్రామాణికత్వమును బడయఁగలిగిన వాఙ్మయము బయలుదేరని కాలమున నీస్థితిలోనె యుండును. ఏప్రాంతమున నేరూపములు వ్యవహారమందుండునో యవి యాపాంత్రముల రచింపఁబడిన శాసనములలోని కెక్కుచుట తటస్థించును. ఒక్కపదమునకె యసేకరూపములు వ్యవహారమున నున్నప్పు డొక్కశాసనమునసే యాపదమసేకరూపముల ఁగనఁ బడుచుండును. ఇందుకు వైశాసనములలో ఁగానవచ్చెడి బహువచ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాంతరూపములె ప్రబలమైన నివర్శనము. కొన్ని పదములు చివర క్ష్, మఱికొన్ని 'గహ' 'శ్', హ, లు, లతోగూడి యనేకరూపములనెట్లు గానవచ్చుచుండినవో యింతకుపూర్వము చూపియేయున్నాను. పెరు మాండ్లు, ఱేండ్లు, గుండ్లు, దేవుండ్లు ఇట్టిరూపములన్నిటికిని నన్నయ ప్రా మాణికరూపమును గల్పించియుండును. బహువచన ప్రత్యయమున కావఱుస వ్యవహారమునఁ గలిగిన వికృతరూపములన్నియుపోయి 'లఁ' అను రూపము ప్రామాణికరూపమైనది. రామణ్డు-దేవుండ్లు మొదలగు రూపములకు వర్ణసమీకరణవిధానముచే నేర్పడిన 'రాముండు' దేవుండు అనురూపములే నన్నయచే గ్రహింపఁబడి ప్రామాణికత్వమును బడసినవి. మగన్డు, 'అచ్చువాన్డు' మొదలగు రూపములనుండి గ్రహింపబడిన మగణ్డు, అచ్చువాణ్డు అనురూపములే నన్నయచే నాదరింపఁబడి వాడుకయందు స్థిరపడినవి. ప్రతము(ప్రతమరాజ్యంబున)-స్థితి-తానపతులు, పెడశిన, పదేన్డంబు, కళరు, మొదలగు వ్యావహారికరూపములు నన్నయ యాదర మును బడయకపోవుటచే ప్రామాణికత్వమును బడయక, తరువాతికాల మున వ్యవహారములోఁగూడ క్రమముగా నంతరించినవి. 'చేసిన చూసిన' యను రూపములుమాత్ర మిప్పటికిని వ్యవహారములో నున్నవి. 'సర్వాబాదపరియాయవు'-నుహానభియుళ్' మొదలగు ప్రాకృతసంస్కా రముతోఁగూడిన రూపము లాశాసనము రచింపఁబడినకాలములో వ్యవ హారమున నున్నను, తరువాతి శాసనములలోనే కనఁబడుట లేదు. అట్టి వానిని నన్నయ యాదరించనేలేదు. పదేన్డంబు, కంబురాంచెఱువు-మొదలగు పదములలోని 'బ' కారములు మకారములై తుంబు-తూము కంబుర-కమ్మర, ఈరీతిని మార్పు బొందినవి. వీంగు వీండు, వాండు, మూండు అని దీర్ఘముపైనిండు సున్నగల పదములు శాసనములలో నఱ సున్న లేక నిండుసున్నతోఁ గూడినవిగానుండ, వీని యుచ్చారణమున



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వైధిల్య మానాటికేకలుగుటచే నన్నయ పీనవల్లె యాదరించినాఁడు. కాని నింపుసున్నరూపముకూడ మిగుల ప్రచారములో నున్నదనుటకు నన్నెచోడాదు లద్దానిఁ గరువాతికాలమున గ్రహించుటయే నిదర్శనము. ఇట్లు నన్నయకుఁ బూర్వపుశాసనములభాష యొకరూపమున ప్రామాణ్యమును బడసినదికాక వ్యవహారమున భిన్నరూపములు గలదై యుండ, తనకాలమునకుఁ బలుపుష్టులచే నంగీకరింపఁబడి తనమండలమున వ్యవహరింపఁబడుచున్న భాషారూపములనే గ్రహించి నన్నపార్యుఁడొక యుద్గ్రంథమును రచించినవాఁడగుటచేతను, ఆభాషయే దేశప్రభువును భాషాభిమానియునగు రాజనరేంద్రుని యంగీకారముద్రను ఆతనికొల్వులోని సర్వవిధ పండితజనసమాదరణగౌరవములను బడసిన పనుటచేతను ఆంధ్రభాష కీతని రచనమూలముగా నొకవిధమగు ప్రామాణికత్వము సిద్ధించినది. ఈతనిగ్రంథము ప్రమాణగ్రంథమైనది. ఈతఁడు వాగనుశాసనుఁ డైనాఁడు.

అయితే యాశిష్టభాష, తత్సమరూప బహుళంబగు భాష, సంస్కృతసమూహభూయిష్ఠంబగు భాష—పండిత జనసమాదరమును బడయుచున్నను, సర్వజనసామాన్యంబుగాకుండుటచే వ్యవహారమునకుఁ గొంత దగ్గరగానుండి దేశ్యపదబహుళంబగుభాషనే గ్రహింపవలయునను వాదమొకటి తరువాతికవులలో బయలుదేరినది. దీనినే నన్నిచోడ సోమనాధులు మానుతెనుఁగనుపేరున వ్యవహరించినట్లు కనఁబడుచున్నది ఇది వీరు స్వయముగా నగల్పించినదికాక నన్నయకుఁబూర్వమునసే జనసామాన్యముచే నాదరింపఁబడుచుండి, గీతములు, గాడుగీతములు, ద్విపదలు, మట్ఱడులు, పర్వతపదములు, వెన్నెలపదములు, గద్యంబులు, పాటలు మొదలగునానేకరూపములనుండిన దేశీయకవితయం దవలంబింపఁబడిన శైలియై యుండుననుటకు సందేహము లేదు. కాని విశేషమేమనఁగా నన్నయా



SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7500
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దుల సంస్కృతబహుళంబను శైలి ప్రబలినతోడనే యీ జాను తెనుగు-కేవల దేశ్యపదభూయిష్ఠంబను శైలి యంతరించినది. ఆపాటలు, పదములు మొదలగు దేశీయకవితకు ప్రభుత్వావలంబనము, శిష్టజనాదరణము లేక పోవుటచే, పామరజన, స్త్రీజనములపాలఁబడి గ్రంథస్థము గాక కాలక్రమమున నంతరించుట కేటస్థించినది. ఇప్పటికీ కవితాశైలి కొన్ని శాసనాదులలోను, పనిపట్టి యచ్చటచ్చట రచించిన నన్నిచోడ, సోమన, తిక్కనాదుల గ్రంథములలోను మాత్రమే గానవచ్చుచున్నది. పనిపట్టి యనకేలయనఁగా, నీ నన్నిచోడాదులు దేశికవిత జాను తెనుంగున నెరచింపవలయునని తాము శాసించుచునే సంస్కృతదీర్ఘ సమాసముల తోఁగూడిన రచననుగూడ సందర్భానుకూలముగనైనను ధారాళముగా చేయుచునచ్చిరేగాని, దానిని విడనాడలేకపోయిరి. అనగా నాకాలమున కెలుఁగుభాషపై సంస్కృతభాషాప్రభావమట్టిదై యున్నదని తెలియుచున్నది. అప్పటికి దృఢంబగు సంస్కృతభాషాశ్రేయము లేక దేశి తెలుఁగుభాష స్వతంత్రముగ నిలువలేనంతటిస్థితిలోనికివచ్చినదన్నమాట. తిక్కనమాట యెటులున్నను, ఈ శైనకవులు సంస్కృతభూయిష్ఠరచనను నిరసించుచునే తాము దానిని వదలజేకపోయిరనుటనుబట్టియే, యీ సంస్కృతభాషను, సంస్కృతాలంకారికపద్ధతులను, నాకాలపు ఆంధ్రభాషాకవితలపై నెట్టిగట్టిపట్టు చిక్కినదో వ్యక్తమగుచున్నది. తిక్కనార్యుఁడీజాను తెనుంగు పేరెత్తకయే దేశ్యబహుళంబగు రచనను చేసినాఁడు.

ఇక నన్నిచోడుఁడు దేశికవిత్వపథమునవలంబించి, దీనికిఁ బ్రతికక్షులగువారిని అనఁగా "మార్గమువదలంగ మదిదలంపని" వారిని కుకవులని నిందింపవలసినవాఁడగుటనుబట్టియే, యాతనికాలమున దేశికవితావిషయమున మార్గకవుల కెట్టి నిరసనభావము కలదో మన మూ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హింపవచ్చును. ఇంతకుపూర్వము నన్నపార్యుని భారతరచనా సంద
ర్భమున సంభవించిన భయోరణముకూడ ఈ మార్గదేశిపద్ధతులకుఁ దల్ప
వాలంబకులకుసైయున్నది. ఈ రణమునంను నాచాయణభట్టు దేశి
కవితాపక్షమునే యవలంబించి, కన్నడభాషాకవిత ననుసరించి రచింపు
మని నన్నయను హెచ్చరించుచు, నాతనికిఁ దోడయి నిలచెను.
నన్నయయు కన్నడకవులవలెనే సంస్కృతబహుళంబుగ రచింపఁదొడం
గుటచే మార్గకవితాపక్షమువారితో నొకవిధమును సమాధానము కుదు
ర్చుకొని భూఁడుపాళ్లు సంస్కృతము నొకపాలు దేశ్యమును గలిపి దేశి
కవితలోనే భారతమును రచించెను. కావునఁ బ్రాజ్ఞానమునందలి
పండితసమాజమును మెప్పింపఁగలిగియుండును. వారిలో నేలము
మార్గకవితాపక్షపాతులనువా రీతని కవితయందలిఁ యక్షరరమ్యత
నాదరించి సంతృప్తిఁ బొందియుందురు. కాని తరువాతి యాంధ్ర
కవులలో పలువురు (ముఖ్యముగా ప్రబంధకవులు) ఈమార్గమునే
యవలంబించి తమకుఁ గల సంస్కృతభాషా పాండిత్యప్రకర్షను ముదిం
తగాఁ బ్రకటించుకొన యత్నింప, ముదికొంపరు, ముఖ్యముగాఁ
బ్రాచీనశైవకవులు పండితులమెప్పునకైగాక జనసామాన్యముకొఱకై
రచించినవారగుటచేఁ దమ రచనలను దేశ్యపదభూయిష్ఠంబుగఁ జేసి
ప్రాచీనాంధ్రభాషా స్వరూపమును కొంత నిలిపినవారైరి. ఇట్టి కవిత
నిజముగ తిక్కనసోమనాదులతోనే వెనుక బట్టినది. కాని తరు
వాతి కవులలో నొకవైపు సంస్కృతపు వెట్టి ముదిరినట్లుగనే, మఱి
యొకవైపున నచ్చతెనుగువెట్టియు ముదురుటచే నాపేరుతో నొకవిధ
మగు కృత్రిమభాషాకవిత్వము బయలుదేరుట తటస్థించినది. నన్నెచో
డాదుల దేశికవితలోని జానుతెనుఁగుమాత్ర మిట్టిదికాదు. జానుతెనుంగు
కవిత్వమునుగూర్చి నన్నెచోడుని భావములను దిలకింపుము.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"సరళముగాగ భావములు జానుదెనుంగున నింపు పెంపుతో
బిరిగొన వర్ణముల్ ఘటితిపేర్కొన నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మృదుమధుత్వరసంబునఁ గందళింప న
క్షరములు సూక్తు లార్యులకుఁ గర్ణరసాయనలీలఁ గ్రాలగాఁ."

ఇక్కడి భావములు సరళముగా జానుదెనుంగున నింపై యుండవలెనని చెప్పెను, గాని వర్ణములఘటితి, ప్రాణముల మృదుమధుత్వరసము, అక్షరములు, సూక్తులు నార్యులకుఁ గర్ణరసాయనంబులై యుండుట, నీమొదలసునవి యీతనిదృష్టి కవితయొక్క బాహ్యస్వరూపమునందే దనుల్కొని పండితులను మెప్పించుమార్గమునె యన్వేషించుచున్నట్లున్నది. నన్నయ యక్షరరమ్యతచేతను పలెనే యీతఁడును అక్షరములను సూక్తులను పండితులకు గర్ణరసాయనముగ రచియించి వారిమెప్పు బడయఁదలఁచినవాఁడుపలె నున్నాఁడు. ఇంతేగాక సంస్కృతాలంకారిక పద్ధతులననుసరించిరీతినుణభావరసాలంకారాదులతోను, అష్టాదశవర్ణనలతోను గూడిన ప్రౌఢకావ్యములను "ప్రబంధముల"ను పేర రచించునలవాటుకూడ నీనన్నెచోడుని కాలమునుండియే బయలుదేరినది. కావ్యలక్షణమునుగూర్చి చెప్పుచు

"మృదురీతిసూక్తు లింపొదవింప మేలిల్లు
భావమ్మలెలమి క్రీడావహముగ
మెఱుగులఁ గన్నులు మిఱుమిట్లు వోనంగఁ
గాంతిసుధాసూతి కాంతిఁ జెనయ
వర్ణన లెల్లచో వర్ణన కెక్కఁగ
రసములు దళుకొత్తి రాలువాఱి
దేశిమార్గంబుల దేశీయములుగా న
లంకారములఁ జా నలంకరింప



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాదరించి విని సదర్థాతిశయముల
బుధులు నెమ్మనమున నిధులు నిలుప
వలవదే రచింప వాకపీశ్వరునకు
నూత్నరుచిర కావ్య రత్నవీధి"

అని దేశిమార్గంబులందు దేశీయపద్ధతినే యనుసరించి జానుతె నుంగున రచింపవలెనని యాతని ముఖ్యోద్దేశమేయైనను, ఈతఁడవలం బించిన దేశీయమార్గము నాదరించి విని (దేశికావ్యముల నాదరించి వినువారే యుండరని యాతని సందేహము కాబోలు! నట్టిస్థితి యీ కాలమునందు నోపు) పండితులు నెమ్మనమున సంతసింపవలయునని తలంచినవాఁడగుటచేతనే, ఆలంకారికపద్ధతిని వర్ణనలతోడను ఆలంకా రాదులతోను సంస్కృత దీర్ఘసమాసములతోను, అపూర్వకల్పనల తోడను నింపి దీనిని ప్రకృష్టమైన బంధముగల కావ్యముగా—ప్రబం ధముగాఁ జేసినాఁడు. ఆంధ్రప్రబంధ మహావృక్షమునొక్క మూల బీజ మిదియే యని తెలుసుకొనవలసియున్నది.

"చతురోక్తుల నుతపదబహు
గతుల నలంకార భావకాంతి రసార్థో
న్నతిఁ గృతినతి రసికులు వర
సతిగతి నెఱిగింపవలదె సౌభాగ్యమునకా."

"పదబంధంబుల నగ్గలించి బుధలోబ్జభాజియై సద్గుణా
స్పదమై దుష్కవిహృత్సరోజవనముల్ భంజింపుచుఁ భూరి సౌ
మ్మదలీలన్ విలసిల్లి సత్కృతి జగన్మాన్య ప్రభావంబునఁ
బదనాగంబును బోలెఁ గ్రాలవలదా మాకెందు లే కున్నతిఁ."

××

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముదమున సత్కవికావ్యము
నదరగ విలుకాని పట్టి నమ్మును బరహృ
ద్భిదమై తల యూపింపని
యదికావ్యమె మలరిపట్టినదియుం గరమే.

"జంగమమల్లి కార్జును నిసర్గకవి స్తవనీయసూక్తియు
క్తిం గొనియాడి సత్కవితఁ గేనము లేకను రక్తయైన భా
షాంగనఁ దక్కనేలిన మహత్త్వము లోకమునం బ్రసిద్ధిగా
భంగిగ విస్తరించెదఁ బ్రబంధము సద్రసబంధురంబుగాఁ."

కావున నాంధ్రవాఙ్మయక్షేత్రమునఁ బ్రబంధబీజములఁ జల్లిన వారిలో మొట్టమొదటివాఁడిలఁడె యని తలఁపదగియున్నది; తిక్కనార్యుఁడీతని గ్రంథమునుజూచినను జూడకున్నను, తెరువాతివాఁడనుచున్నాఁడు. అయితే నన్నయ తిక్కనలనులె తెరువాతి కవులెవరు నీతనిని చేర్కొనకుండుటచే, నీతఁడా ప్రబంధశాఖకు మార్గదర్శి యని చెప్పుట కవకాశము మాత్రము కలుగుటలేదు.

ఇక నీనన్నెచోడుఁ డవలంబింపవలయుననిచెప్పిన జానుతెనుంగనుది సంస్కృతపద బాహుళ్యముతోఁ గూడిన రచనకు భిన్నమై దేశీయ పదభూయిష్ఠంబగు రచనయైనట్లు పాల్కురికి సోమనాథుని వృషాధిపశతకములోని యీక్రిందిపద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.

"బలుసాడతోలు సీరయును బాపసరుల్ గిలుపారు కన్ను వె
న్నెల తలనేదుకుత్తుకయు నిండిన వేలుపుటేరు, వల్లు పూ
సలుగల యీని లెంకవని జానుతెనుంగున విన్నవించెదఁ
వలపు మదిం దలిర్ప బసవా బసవా బసవా వృషాధిపా.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా నిట్టి జానుతెనుంగును, ద్విపదరచనను, ఆవలంబించుటకుఁ గల కారణము నిట్లు చెప్పుచున్నాఁడు.

"ఉరుతర గద్య పద్యోక్తులకంటె
సరసమై పరగిన జానుఁదెనుంగు
చర్చింపగా సర్వసామాన్య మగుట
గూర్చెద ద్విపదలు కోర్కి దైవార."

—బసవపురాణము.

" ఆరూఢ గద్య పద్యాది ప్రబంధ
పూరితి సంస్కృతభూయిష్ఠ రచన
మానుగా సర్వసామాన్యంబుగామి
జానుఁదెనుఁగు విశేషము ప్రసన్నతకు."

గద్యపద్యాది ప్రబంధపూరితి సంస్కృతభూయిష్ఠరచన సర్వసామాన్యముగాకుండుటయు జానుదెనుంగున ప్రసన్నత కలుగుటయు నిశ్చయమేగాని, పై వృషాధిపశతక పద్యములోని భావ యిట్టివలికాలపుటచ్చతెలుఁగు గ్రంథములను దలపించుచున్నది ఏలెనున్నది. జానుతెనుంగిట్టిదియని చూపుటకుమాత్రమే సోమనాథుఁడైనను ఆపద్యమును రచించినాఁడుగాని తన కావ్యములలో ధారాళముగా సంస్కృత పదములను వాడకపోలేదు. అట్లని తెలుఁగుపలుకుబళ్లను, దేశీయశైలిని విడలనూలేదు. దేశీయతకొఱకు గ్రంథమును వికృతంపుటచ్చికసనూసములతో నింపనూలేదు. నన్నయాదులవలె విశేషము సంస్కృతపదభూయిష్ఠముగను చేయలేదు. కావలసినంత సంస్కృతమును గ్రహించి తెలుఁగుపలుకుబడికిఁ దగినట్లుగా దేశీయ సంప్రదాయానుసారము చేశికవిత రచించి సామాన్యజనులకు సుబోధంబగునట్లు రచించినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇట్లు జనసామాన్యమున మతవ్యాప్తికై "లోకహితార్థంబుగ" రచించుటయే ప్రధానోద్దేశమైనను, యీతనికిఁ గావ్యకళాదృష్టియు లేకపోలేదు. తన కాలమునందలి పండితులు తనరచనలనుజూచి యేమందురో, మెత్తురో మెచ్చరో యను సంకోచమును లేకపోలేదు. సంస్కృతపద్యములను గద్యపద్యాదులను వదలి దేశీయచ్ఛందమున ద్విపదలలో కావ్యమును రచించుట శిష్టకవిజనామోదమును బడయదేమో యని, తత్సమర్థనకు దిగినాఁడు. తెలుఁగుభాష.లో కావ్యరచన మేమియను శిష్టవాదమీతనికిని గొంతయడ్డుతగలకపోలేదు. ఆవాదమును నన్నెచోడునికంట నూటిగా నెదుర్కొని సమాధానమును జెప్పఁదొడంగెను.

"కూర్చెద ద్విపదలు గొర్కిచే వాఁడఁ
దెలుఁగుమాట లనంగవలసు; వేదముల
కొలఁదియ కాఁ జూడుఁ డిల నెట్టులనిన
బాటితోమునకును బాటియౌనేనిఁ
బాటింపసోలయుఁ బాటియ కాదె.

ఆల్పాక్షరముల ననల్పార్థరచన
కల్పించుటయె కాదె కవి వివేకంబు.
అలరుచు బసవని దలఁచు తలంపు
బలుపునఁగాఁజేసి భావమ్ముమెఱిసి
యకలంక లింగ రహస్య సిద్ధాంత
సకలవేదపురాణ సమ్మతంబైన
యాతత బసవపురాతన భక్త
గీతార్థసమితియే మాతృకగాఁగఁ
బూరితంబై యొప్పు పూసలలోన
దారంబు క్రియ బురాతనభక్తవితతి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చరితలలోపల సంధిల్ల బసవ
చరితమె వర్ణింతు సత్కృతియనగ."

తెలుఁగుభాషలో సత్కృతి రచించుటేమి యని మీరనవలదు. వేదమువలె నీకవితను జూచుకొనుఁడు. ఏలయనఁగా దీర్ఘసమాసములు శబ్దాడంబరమునులేకయే యల్పాక్షరముల ననల్పార్థరచన గావించుటలోఁ గదా కవి సామర్థ్యంబు తెలియునది. ఇంతేగాక ఇది తెలుఁగున రచింపఁబడినను నిందు లింగరహస్య సిద్ధాంతసమ్మతంబులును, సకల వేదపురాణ సమ్మతంబులునైన విషయములే ప్రతిపాదింపఁబడుటం జేసి వేదములవలెనే గ్రహింపవలసినదని శివ్వసంప్రదాయకులను మెచ్చ రించుచున్నాఁడు. పురాతన భక్తగీతార్థసమితిని మాతృకగాఁ గొని రచించినట్లుగాఁ జెప్పుటచే నింతపూర్వము చాలకాలమునుండియు శైవభక్తులచరిత్రములు జాతీయ ఛందోఘణితిని రచింపఁబడిన గీతములు గను పదములుగను జనసామాన్యముచే పాడుకొనఁబడుచు వ్యాప్తి నొందియున్నవని స్పష్టమగుచున్నది. ఇట్టి వాఙ్మయ మంతయు సంస్కృతబహుళంబై సంస్కృత ఛందోఘణితి ననుసరించి రచింపఁబడిన నన్నయాదుల పురాణకవిత ప్రబలిననాటినుండియుఁ గ్రమముగా నంతరింపఁ జొచ్చినది. ఈబసవపురాణములో నల్పాక్షరముల ననల్పార్థ రచన గావించెదననిమాత్రమె చెప్పికొన్నను, పండితారాధ్యచరిత్రలో తన ప్రౌఢిని గనుపరుప యత్నించినాఁడు. నన్నచోడునిపై నెలనే యీతనిపైనను నాలంకారికసంప్రదాయముల ప్రభావ మెట్లు పని చేసెనో యిచ్చట స్పష్టమగుచున్నది.

" సత్కృతి యన నూత్నసంగతి దనరఁ
దొమ్మిదిరసములు దొలఁకాడ వాని
యిమ్మడి వర్ణన లెసఁగఁ దద్విగుణ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మను నలంకారంబులనలారవాని
ద్విగుణార్థ భావముల్ దీటుకొనంగఁ
దేటతెనుంగున ద్విపద రచింతుఁ
బాటిగాఁ దత్కథాప్రౌఢి యెట్లనిన
జాతులు మాత్రానుసంధానగణ వి
నీతులుగాగ యనియతగణ్ణి ర
నియను "ప్రాసోవా" యనియు 'యతిర్వా' య
నియుఁ జెప్పు ఛందోవినిహితోక్తిగాన
ప్రాసమైనను యతిపై వడియైన
దేసిగానిలిపి యూదిప్రాసనియతి
దప్పకుండఁగ ద్విపదలు రచియింతు
నొప్పదు ద్విపదకావ్యోక్తి నావలదు
ఆరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృతభూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబుగామి
జానుఁదెనుఁగు విశేషము ప్రసన్నతకు
అట్టునుగాక కావ్యము ప్రౌఢిఁ బేర్మి
నెట్టన రచియింప నేర్చినఁజాలు
నుపమింప గద్యపద్యోదాత్తకృతులు
ద్విపదలు సముఁ భావింప నెట్టనిన."

బసవపురాణమునఁ దెనుఁగున కవితచెప్పుటయేమి యనునాక్షేపణకు సమాధానము చెప్పుటకై యత్నించినాఁడు. ఇక్కడ ప్రౌఢకావ్యము ద్విపదలలో రచింపనగునా! అది యొప్పదు! అను వారి యాక్షేపణను పరిహరింపఁజూచుచున్నాఁడు. ఆలంకారిక నియమము



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లనన్నిటిని బాటించి ప్రౌఢముగ రచించినచో 'గద్యపద్యోదాత్త కృతులు' ద్విపదలలోనైనను రచించుట దుర్లభము కాదు. ద్విపదలు నట్టికృతులకు సముచితమే యానను అనిచెప్పి తాను పాటింపదలచిన యాలంకారిక నియమములనన్నిటి నీక్రిందివిధమున జెప్పినాడు.

" సరళత సరణి ప్రసన్నత చెన్ను
పరిణతగణపనపద్ధతి కబ్బి
శుద్ధి ప్రయోగప్రసిద్ధి గళాస
మృద్ధి నానుడి వడి మితియతియర్థపుష్టి
.....
.....
యమకంబు గమకంబు యతి గతిగార
కము పూరకము గ్రియ కాంతి విశ్రాంతి
రంగు జెడంగు మెఱుంగు సమాస
సంగతి యక్షరశయ్య సంఘటన
నిపుణత రసికత, నెటిసమాసార్థ
ముపమాన మవధాన ముత్ప్రేక్ష లక్ష్య
లక్షణవ్యక్తి యలంకారయుక్తి
దక్షత సుమతివిచక్షత యనిన
జాతుల రచనాప్రణీతులఁ గాన్య
నీతుల రీతుల నేకు లుట్టంగ
వరకవుల్ గొనియాడ వర్ణనకెక్క
నురఁజెప్పు కృతియ యుద్యత్కృతిగాక
.....
వసిగూర్చు కృతులు నా వడ్లను జెరుగు
బిసుకుచందము బిలిబిలికృతుల్ గృతులె



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అట్లుగాన యభివినుతానందితోక్తి
పటుగద్యపద్య ప్రబంధసామ్యముగ
కావ్యకళా ప్రౌఢిగల్పింతు ద్విపద
కావ్యంబు భావ్యంబుగాగ నల్లయ్య
నవికలవేదవేదాంతేతిహాస
వివిధాగమపురాణ విహితసూక్తముల
నిదమిత్థమనుచోట నివియె ప్రమాణ్య
పదములుగాగ ద్విపదలు సంధింతు
.....
దేసిగా వచియింతు ద్విపదకు వట్లుఁ
బ్రాసంబులును బొందుపడఁగఁ దావలయు
ననుచుఁ దదీయ సూక్తాత్మరపం క్తిఁ
జెనకక యింతొప్పఁ జెప్పనే యనుచు
సన్నుతిజేయుచు సత్కవు లలర
దిన్ననినూక్తుల ద్విపద రచింతు.

ఇట్లు తాను ద్విపదలనె రచించినను పటుగద్యపద్యప్రబంధ సామ్యముగ కావ్యకళాప్రౌఢిని గల్పింతుననియు, నట్టికావ్యముల కిది తీసిపోదనియు సమర్థించుకొనినాఁడు. కొంతవఱకు మతవ్యాప్తికై రచించుచున్న సోమనాధుడే తన కృతులయం దట్టి పాండిత్యప్రకర్షఁ జూప యత్నించినవాఁడైయుండ నన్నెచోడుని విషయమునఁ జెప్పెడి దేమి.

అపభ్రంశభాషయగు తెలుఁగులోను తత్సమకావ్యములు ప్రాయమూడ దను సంస్కృతభాషా పండితుల వాదమునకు జడిసిరియో, లేక తమ కావ్యములు వారి మెప్పుబడసినగాని నిలువవని తలంచిరియో తమదేశికవిత



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లో నాసంస్కృతకవితాలక్షణముల నన్నిటినిఁ జెచ్చి దింపివేసి భాషా కావ్యముల నీదేశికవులు రచించుచున్నను, ఈ భాషాకవితల కిట్టియపవాదము పెద్దన శ్రీనాథాదుల కాలమువఱకుఁగూడ పోయినట్లు కనఁబడదు. ఈ భాషలలో నసేకో త్తమగ్రంథములు రచింపఁబడిన తరువాతఁగూడ వీన్నకోట పెద్దనకాలమున నెట్టిస్థితి ప్రబలియున్నదో, తెలుఁగన్నను తెలుఁగుకవితయన్న నెట్టి యీసడింపు గలదో ఆతని యీ క్రిందిపద్యమువలనఁ దెలియుచున్నది.

"విలసద్భావరసాద్యలంకృతులచే విస్పష్టి గీర్వాణ భా
షల కబ్బంబుల కెన్ని మించితనము ల్సంధిల్లు నాచంపకై
వలియుం బ్రాసయు నంతికగ్గలములై వర్తిల్లు సత్కావ్యముం
దెలుఁగంచుం జెవిచెట్టలేమి యుడుపం దేగల్గునే మండిలన్."

భావరసాలంకారాది గీర్వాణభాషాకావ్యవిశేష లక్షణము లన్నియుఁ దెనుఁగుకావ్యములలోని కొక్కమాఱుగా దింపివేసి, తెలుఁగు భాషను, సత్కావ్యములను గీర్వాణభాషాకావ్యముల కేవిధమునను దీసిపోకుండునట్లుగా – గీర్వాణభాషాకావ్యములే యనిపించునట్లుగా రచించుటయేగాక, యింకను దేశీయలక్షణమునుండి వెలియుఁ బ్రాస యునను మఱి రెండలంకారములనుగూడఁ దొడిగి తెలుఁగుకావ్యమును రమ్యతరంబుగఁ జేసినప్పటికి, నిది తెలుఁగుభాషలో రచింపఁబడిన దన్నమాత్రముచేతనే, చెవిని చెట్టలేనివారికి మం దెచ్చటనుండి లేగలమని యడుగుచున్నాఁడు పెద్దన. కాని యీతఁడిట్టివారి దుర్మతిను కుదుర్చుటకుగా నొకమంచిమందే కనిపెట్టినాఁడు. తెలుఁగు దేశభాషయని గదా వీరు దీనిని చులకనచేయుచు దానిలో రచింపఁబడిన కావ్యములను చెవిచెట్టనొల్లక, యీ భాష మాకు తెలియును గావున దానికిక లక్షణమెందులకు పొమ్మనుచున్నారు. దీనిని సంస్కృతభాషావికార



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మను ప్రాకృతమే యనినచో దీనియందును శ్లేషసహింతురని తలంచినా బోలు. "సంస్కృభాషయుఁ బ్రాకృతాహ్వయము గాన–నిలయు దల్లక్ష్మణంబులు వరుసదెలియ"యని చెప్పి గడుసుదనముతో వారి వాదము నెదుర్కొనుటకు యత్నించినాఁడు. ఇక కావ్యలక్షణమును జెప్పుచు

"యుక్తివిశేషము కబ్బం, బుక్తివిశేషంబుగాదు యోస్యనకైనన్
యుక్తివిశేషము సాహ్యం, బుక్తివిశేషంబసాహ్య మూహింపంగన్.

కావ్య మనఁగా యుక్తివిశేషముగాని యుక్తివిశేషముకాదు. ఒక కావ్యముయొక్క గుణానగుణములు లేదా ఒక రచనయొక్క కావ్యతా గుణము.—అందు వివరింపఁబడిన భావరసాదివిశేషములను బట్టి అనంతి యర్థయుక్తినిబట్టియే నిర్ణయింపఁబడినలసినదిగాని, అది యేభాషలో రచింపఁబడినది యను దానినిబట్టి అనఁగా యుక్తివిశేషమునుబట్టి నిర్ణయింపఁబడదు. అట్లయినచో నేదో యొక్కభాషలోనే కవిత బయలుదేరవలసినదిగాని, లోకమునందలి భిన్నభాషలలో కవితయుండుట కవకాశమే లేకపోవలసివచ్చును. ఆయా కవులకుఁ గలిగిన లోకానుభవమునుబట్టియు, ప్రతిభామహిమను బట్టియు, శక్తివిశేషమునుబట్టియు, నపూర్వార్థకల్పన– లేక అర్థయుక్తివిశేషము, సాధింపఁదగిన దసుచున్నది. దానినిబట్టియే యాయాకావ్యము లుత్తమోత్తమకవిత కాదర్శభూతంబులసుచుండును కాని యుక్తివిశేషమెట్టి గొప్పకవిచేతను సాధింపఁదగినదికాదు. ఎట్టికవియైనను తనభావములను తా నెఱింగిన భాషలో రచింప దొరకొనునేగాని, యన్యభాషలో రచింపనేరడు. తెలుఁగుకవులు తెలుఁగు కవితను గీర్వాణభాషలో రచింపనలయుననుట యసందర్భమైనమాట. కావునఁ దెలుఁగున రచింపఁబడినను, అది యర్థయుక్తివిశేషము గల సత్కావ్యంబైనచో, లోకము గ్రహింపనలసినదే యను తనభావములను కావ్యలక్షణమును



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దెలుపుమిచే వెల్లడించినాఁడు. ఇట్లింతకాలమునకు నెంద రెన్ని సత్కావ్యములను దెలుఁగులో రచించినను, నన్నయ కాలనికాలమున సంభవించిన ట్లే ఆయాకవుల కాయాకాలములందు, గీర్వాణభాషలోనే గాని దేశభాషలో కవితఁ జెప్పెడి దేమి యను నపభ్రంశవాదులను పండితులతో "భూరిరణము" సంప్రాప్తించుచునేయున్న ట్లగపడుచున్నది. ఇదియే నన్నపార్యుని భారతము బయలుదేతిన తర్వాత నంతకుఁబూర్వమునఁగల జానుదెనుఁగు రచన లంతరించుటకుఁ గారణము.— సుగవిజయాదిత్యుని కాలమునసె అనఁగా తొమ్మిదవశతాబ్ది ప్రారంభమునసే పాడనూపిన యీ శిష్టకవితాశైలి ప్రాకృతజనకవితా శైలి యను జానుదెనుంగుశైలితో డీకొనుచు వచ్చివచ్చి, రాజాశ్రయముకల దసట్లచే నన్నయకాలమున జానుతెనుంగు నొకమూలకుఁ ద్రోసి విజయము గాంచినది.

ప్రధానవిషయమేమనఁగా నన్నయనాఁటికే, అంతకుఁ బూర్వమే నన్నయ భారతకవిత్వ మారీతిని రచింపఁబడుటకుఁ దగినపరిస్థితు లొక్క విధముగా సేర్పడియున్నట్లు తెలియవచ్చుచున్నదనుట. ఆ రీతి యేది, ఆ పరిస్థితు లెట్టివి యనఁగా—నారీతి గద్యపద్యాత్మకమగు చంపూ రచనారీతి, దీర్ఘసమాసజటిలంబగు సంస్కృతభూయిష్ఠ రచనారీతి, సంస్కృతాలంకారిక నియమానుసరణరీతి, సంస్కృత ఛందోనియమానుసరణరీతి, వైదికమార్గ ప్రవర్తకంబగు రీతి, పురాణగ్రంథ రచనానుకూలంబగు రీతి. ఇవియే, యీరీతివిశేషములే, యతనికిఁ బూర్వమునను, సమకాలమునను దేశీయ ఛందములలో జానుదెనుంగున రచింపఁబడి ప్రాకృతజనులలో వ్యాప్తిఁ జెందియున్న దేశీయవాఙ్మయమునుండి యాతని కవితను వేఱుపఱుచుచున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నన్నపార్యుఁడు నిజముగ సకలభాషావాగనుశాసనుఁ డనిపించు కొనఁదగిన ప్రతిభాశక్తి, విజ్ఞానసంపత్తి, పాండిత్యప్రభావము మొదలగు విశేషలక్షణములు గలవాఁడేయైనను, ఈతని కట్టి యుద్గ్రంథము రచించుటలో భాహ్యపరిస్థితులుకూడ కొంత తోడ్పడినవని నెప్పక తప్పదు. వీనిలో ముఖ్యమైనది యీతనికిఁ గలిగిన కన్నడవాఙ్మయ పరిచయము, కన్నడ దేశీయకవులతోడి స్నేహము, సహవాసము; అట్ట భాషాకవిత్వ చతురుఁడును, కన్నడకవియు నగు నారాయణభట్టు తోడ్పాటు. ఆంధ్రవాఙ్మయ సౌధనిర్మాణమునకు వలయుసామగ్రి విషయమున నన్నయ కన్నడవాఙ్మయమునకుఁ బోవలసిన యగత్యము లేదు గాని, యా కన్నడవాఙ్మయ పరిచయము తన్నిర్మాణావసరి నాతనికి సూచించియుండును. భాషాసామగ్రి సిద్ధముగనే యున్న ట్లెదిపఱకే చూచియున్నాము. ఛందస్సాముగ్రి కొంత నన్నయ సేకూర్చుకొనవలసి యున్నది. నన్నయకుపూర్వమునఁ గల శాసనములన్నియు, కీసరులు, గీతములు, ఆటవెలఁదులు, అక్కరలు, తరువోజలు, మొదలగు దేశీయ ఛందో వృత్తములతోనే, లేదా గద్యంబులతోను, గూడియుండుటను చూచియున్నాము. నన్నయకాలమువఱకు సంస్కృతవృత్తములలోఁ జేయఁబడిన యాంధ్రకవితారచన బయలుదేఱినట్లు గానరాదు. శాసనములలోనికే యొక్కినపు డాకాలమున నీ దేశీయవృత్తములలో ననేకములగు దేశికావ్యములు, లేదా పాటలు మొదలగునవి రచింపఁబడి ప్రాకృతజనులచేఁ బాడుకొనఁబడుచుండు ననుటకు సందేహము లేదు. ఇప్పటి స్త్రీలపాటలవలెనే యాకవిత శిష్టకవిత బయలుదేఱిన పిదప నంతరించినది. నన్నెచోడుఁడు పామరజనములు గొడు గీతములను పాడుకొనుచున్నట్లును, పాల్కురికిసోమన ఆతతబసవపురాతన భక్తగీతార్థసమితియే మాతృకగాఁగ తన బసవపురాణమును రచించి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నట్లును చెప్పినారుగదా. ఇట్లు గీతములేగాక ద్విపదలు, మంజరులు మొదలగువాని ననేకవిధములపాటలుగాఁ బాడుకొనుచుండిరి. ఇప్పటికిని స్త్రీలపాటలన్నియు నీ దేశీయఛందములోనే యున్నవిగాని సంస్కృత వృత్తములు వానిలోని కెక్కనేలేదు. అవి మాత్రాగణబద్ధములగుటచే నిచ్చవచ్చినచోఁ గొంచెము పాడుగించియుఁ, గుదించియు వరుస కనుగూలముగాఁ జేసి పాడుకొనుచుండెడివారు. తమిళమున నాయా 'పాట్టు'లు పాడుకొను రీతులను దెల్పుటకు 'ఓశై'లు గలవు. సామాన్యముగా దంపుళ్ళపాటలన్నియు తిరువోజలే యనుటకు విన్నకోట పెద్దనార్యుని యీ తిరువోజపద్యలక్షణమునఁ జేసిన సూచనయే నిదర్శనముగనున్నది:

తిరువోజ:—

"నలనామకంబులు నగణాంతములుగ
నాలుగంఘ్రులయందు నాలుగు నూర్చి
వలులు మూఁడెడలను వరుసతోఁ నిల్ప
వలయు మూఁడవగణ వర్ణంబు మొదల
నిలుపంగ నివ్విధి నిర్మించి విశ్వే
నృపతికి నిచ్చిన నింపుసొంపారుఁ
దలకొని తిరుఁ బ్రాలు దంపెడిచోటఁ
దరుణులచే సొంపుదనరుఁ దిరోజ."

అప్పగింతపాటలు, నలుగులపాటలు మొదలగున వనేకము లీ తిరువోజలో, ద్విపదలో, మంజరులో యయియుండును. సీసపాదభాగము లక్షణమున వీనితో సరిపోవుటగావున నివియన్నియు మొట్టమొదట నొకటేరూపముగల్గియుండికాలక్రమమున భిన్ననామములతోయత్కించిద్భేదముగలవై వ్యవహరింపఁబడుచున్నట్లున్నవి. ఈరీతి వృత్తములు,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీసములుగూడ కన్నడభాషలో లేకుండినను తమిళచ్ఛందములోని పాట్టులతో బోల్పఁదగియుండుటచేతను, ఈ దేశీయచ్ఛందమునకు సంబంధించిన పద్యములు, పాటలు మొదలగునవి మిగుల ప్రాచీనకాలమునందలి మూలద్రావిడభాషలోనుండి యీ తమిళము, తెలుఁగు, కన్నడము మొదలగు భాషలలోనికి సంక్రమించినవేగాని, అక్షరగణబద్ధములగు గీర్వాణచ్ఛందస్సంప్రదాయము ననుసరించి వచ్చినవిగాఁ గనఁబడవు. ఈసీసభేదములు, తరుణోజ, మొదలగునవి కన్నడభాషలోఁ గనఁబడకపోవుటకుఁ గారణము తెలియదు. కాని యీభాషలు మూలభాషనుండి విడిపోయినతర్వాత నాయా దేశస్థితిగతులనుబట్టియు, నాయా కవుల రచనా సౌకర్యాదులనుబట్టియు, నీ ఛందస్సంప్రదాయములు భాసాస్వరూపము మాఱిపోయినట్లే, కొంతవఱకు మాఱిపోవుట తటస్థించినది. ఇంతేగాక ప్రాచీనకాలమున జను లేదోవిధముగా పాటలను రచించి పాడుకొనియుందురు. వానిలోఁగొన్ని మిగుల వ్యాప్తిఁ జెంది సర్వజనాదరణీయములైన పిదప, కొంతకాలమునకు వాని లక్షణము నిర్ణయమై వానివలెనె మఱికొన్ని రచింపఁబడుచువచ్చియుండును. మఱికొంతకాలమైన పిదప లాక్షణికులు బయలుదేఱి లక్షణ మేర్పఱుతురు. ఈ లాక్షణికనియామకము లేర్పడినపిదప బయలుదేఱిన పాటలు పద్యములు నాలక్షణము ననుసరించి యొక్కరీతినేయుండునుగాని, మిక్కిలి ప్రాచీనమగు రచనలపఁ బోయినచో నీనియమము లంతగాఁ బాటింపఁబడినట్లు కనఁబడదు. ప్రాచీనతమిళవాఙ్మయమందలి పాటలలో నిప్పుడు యతియని మనము వాడుకొనెడి యక్షరసామ్యము (సంస్కృతమందువలె కేవల విరామము–చిహ్నము కాదు) మొనె'గుని యనఁబడునది యాయా పద్యములలో నాయా స్థలములయందు మాత్రమే కావలయునని నియతమైయుండక, ఆయాకవుల యిష్టానుసారముగా నొక్కొక



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాటలో రెండవగణము మొదటను, మఱియొక దానిలో రెండు మూడు గణముల మొదటను మఱికొన్నిటిలో నన్ని గణముల మొదటను వచ్చుచుండును. అట్లే తెఱఁగులో సీసముల విషయమున జూపుఁడు. ఎనిమిది పాదములను ప్రాసలుంచుట, ఆరుపాదములనే యుంచుట, మొదట నే వడి నిల్పినారో దానినే చివరవఱకు నిలుపుట, భిన్నపాదములందు ప్రత్యేకముగా వడి నిలుపుట మొదలగు భేదములనుబట్టి సీసభేదము లేర్పడినట్లు లాక్షణికులుచెప్పియున్నారు. ప్రాచీనకాలములో వడిగాని, ప్రాసవడిగాని నిలుపుట కవుల యిచ్ఛానుసారమైయుండును. తరువాతి లాక్షణికులు వీని నన్నిటినిపోగుచేసి విభాగించి వాని కాయా పేర్లుపెట్టినారు. ఈ త్యాగరాజు చివర నొకగీతము రచించినట్లే నదిగూడ సీసభేదమే యున్నారు. లక్షణములో యతిక్రించిన్చ్ఛేదమున్నను నడకలోను పాటగా పాడుటలో నివి యొకరీతిగానే యుపయోగపడుటంజేసి మొదటికాలములో నీ విభేదమంతగా పాటింపఁబడియుండదు. కాలక్రమమున నీ లక్షణనియమములు పెరిగినకొలఁది నీ సీసభేదములన్నియు నక్కరలవలెనే కవులచే విడనాడఁబడి యంతరించినవి. నన్నయతరువాత నివి కవులచే నాదరింపఁబడకుండుట నప్పకవియే యిట్లు చెప్పుచున్నాఁడు:

"సప్తవిధము లివియ శేబ్దాసనుండు
పంచమాశ్వాయుషక్రిలో బలెక్రిగాని
కడుమకవు లాయుసీసముల్ విడిచిపెట్టి
చెలఁగి సుసీసపద్యమే చెప్పినారు."

పండితరంగని ధర్మవరముశాసనములోను, దీర్ఘాసిశాసనమునను గూడ సీసపద్యములందు ప్రాసయతి నియమముపాటింపఁబడుటంజేసి, నన్నయపూర్వము చిరకాలమునుండి యీయలవాటాతనికాలమునకు వచ్చినదనుట స్పష్టము. కన్నడమున నీప్రాసయతి వాడుక లేదు. అక్కర



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వృత్తములు కన్నడభాషలో మిసల ప్రచారమునందున్నను, తెలుఁగు భాషలోఁగూడనున్నయపుఁబూర్వము నూఱుసంవత్సరముల కాలమందలి శాసనములలోనే గానవచ్చుటంజేసి కన్నడభాషా కవిత్రనుండియే తెలుఁగులోనికి వచ్చినవని తెలంప నవసరము లేదు. దేశీయ వృత్తములన్నియు ప్రాకృతజనుల పాటలలోనే యేవో యొకరూపమునఁ గనఁబడుచున్నవి. కాని నియమము, లక్ష్యముఁలేక పోలికనుబట్టియో, పాడుటకు వలయు సౌకర్యమునుబట్టియో, మార్పుఁ జెందుచుండుటచేఁ గాల క్రమమున నాయాభాషలలో భిన్నరూపములను జెందియుండును. వృద్ధస్త్రీలు సామాన్యముగా పాడుకొనుచుండు 'తులసిమాహాత్మ్య'మను పాట రగడభేదముగానుండుట నీక్రింది పాదములవలన మనము తెలిసికొనవచ్చును:

"శ్రీకరముగ విష్ణుపూజ చేసి వసిష్ఠమౌని మ్రొక్కి—
యీ కథంత తులసి మహిమ విస్తరింతుగా
పుత్రపౌత్రలాభవృద్ధి భూతికరము సర్వదా ప
విత్రకరము మీరు గట్టిగాను తెలియుడీ
తొల్లివచ్చు నీ పురాణ దొడ్డరా జుదయనుండు
ఎల్లజగము మెచ్చ రాజ్య మేలుచుండెనూ
ఎలమి బహుదినాలు రాజ్య మేలుచుండి సుతులు లేక
చెలమువలన తిప్పి పూజ చేయుచుండెనూ
అంతలో వసిష్ఠమౌని యచటి కేతెంచెనపుడు
చింత దీర తనావిధము చెప్పుకొనియెనూ
వృద్ధులైతె నేమిగనుక వెరపులేదు మీకు కార్య
సిద్ధియగును తులసిపూజ చేసుకొమ్మనెన్
అన్న మొదలు రాజు భూమి దున్ని లెస్సపదునుజేసి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వన్నెమీరగాను తులసివనము వేసెనూ
పాలుపెయ్యి నుంచి చెఱుపపానకమున తేసె నారి
కేళి జలముచేత కొన్ని నాళ్లు పెంచిరీ
సాధనమున షోడశోపచారములను దంపతు ల్ప
మోదమొప్ప పూజ యే-డాదిచేసిరీ
అంత ముసలితనముపోయి యింత వయసువచ్చె రాజు
కాంతగూడి మంచిసుతుల కాంచెవేడ్క-లా
భరతుడనుచు పేరు చెలగ భాగుమీర రాజ్యమేల
భరతవర్ష మతని పేర ప్రబలమాయెనూ
సరసమైన శ్రీతనర్చు—జాతసంయోగాంగునగ
పరమశోభనం బిదీ—ప్రథమపటలము

.....

.....

తులసి యింట నుంచు వార్ని తులసిపూజ చేయువార్ని
తులసియందు భక్తియుంచి మెలగువారినీ
తులసిచూసి మ్రొక్కువార్ని తులసి యనుభవించువార్ని
తెలసి నీవు (యముడు) వారికిక్కు— తిరిగిచూడకూ.

పౌండ్రకుండ సేటిదొడ్డ భాగవతులు చేసినారు
దండికీర్తనం బిదీ దాసు మనుపుడీ.

ఇప్పటి దేశీయములగు పాటల నన్నిటిని దేశీయ ఛందమునందలి జాతులలో రచింపఁబడినవిగా మనము గుర్తింపవచ్చును. ఈపాటలు సామాన్యముగాఁ గరువాతికాలముసైనను సంస్కృత వృత్తములలో రచింపఁబడకపోవుటను బట్టి దేశీయకవిత—లేదా ప్రాకృతజనకవితా ప్రవాహమంతయు దేశీయ ఛందోమార్గమునసే ప్రవహించుమన్న

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri
Jangamawadi Math, Varanasi
Acc. No. .....

దనియు, శిష్టకవితమాత్రమే సంస్కృత ఛందోమార్గము ననుసరించిన దనియు తెలియుచున్నది. అంతపూర్వము దేశీయమార్గమున ప్రవహించుచున్న తెలుఁగుకవితను సంస్కృత ఛందఃప్రవాహముతోఁ గలిసి పారించినవాఁడు నన్నపార్యుఁడే యైయున్నాఁడు. ఈ విషయమునసే కన్నడకవులను పంపాదుల గ్రంథము లీతనికి ప్రోత్సాహము కలిగించి యుండును. కన్నడవాఙ్మయమున జాతీయరచనలతోఁగూడిన కావ్యములు 'చత్తాణె', 'భెదండె' యనునవి ప్రాచీనకాలమునఁ బ్రసిద్ధము లైయున్నట్లు కవిరాజమార్గమున నృపతుంగుఁడు తెలిపియున్నాఁడు. కాని యట్టివి తరువాతికాలమున సంస్కృతఛందోమార్గము ననుసరించి రచింపఁబడిన శిష్టకవిత బయలుదేఱిన పిదప, వాఙ్మయభాషలోనలెనే యంతరించినట్లున్నది. అక్కరలు, ద్విపద, మట్ల్పది, గీతి, మంజరి ఈ మొదలగు జాతులు కన్నడాంధ్రములు రెంటిలోను గలవు. ఇఁక తెలుఁగున, సీసము, తరువోజ మొదలగు కొన్ని విశేషము గానున్నవి. ఈసీసము, తరువోజ, ఉత్సాహ మొదలగువానిలోఁ జేరు సూర్యేంద్రగణములకును, కన్నడము నందలి బ్రహ్మ విష్ణుగణములకును గూడ తమిళమున చెండేసి 'ఆశై'లతోఁగూర్పఁబడిన గణములలోఁ గొన్నింటితో సామ్యము కలుగుటచే నిట్టిగణములతోఁ గూర్పఁబడిన 'యహవల్' పాట్లు, పై తెలుఁగుపద్యభాగములతో సజాతీయముగావచ్చు ననుటకు సందేహములేదు. అట్లే చంద్రగణములలోఁ గొన్ని మూఁడేసి 'ఆశై'లతోఁగూడిన గణములతో (శీర్లతో) నేకీభవించును గావున నట్టి గణములతోఁ గూడిన యక్కరాదులుగూడ తమిళ 'పాట్టు'లతో సామ్యముగలవైను. యతి ప్రాసనియమములు సంస్కృత వృత్తములలోవానికంటె భిన్నములై ప్రాచీనములుగఁ గనఁబడుచున్నవి. తెలుగుపద్యములలో ప్రాచీనశాసనముల కాలమునుండియుఁ గానవచ్చుచున్న ప్రాసయతి యనునది సీసపద్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మువలెనే కన్నడభాషలోఁ గానరాకున్నను తమిళపాట్టులలోఁ గాన నెచ్చటంబేసి ప్రాచీనంబగు దేశీయఛందమునకు సంబంధించిన కొన్ని విశేషములు కన్నడమున నంతరించియుఁ దెలుఁగున నిలచియున్నట్లగపడుచున్నది.

ద్రావిడభాషలలోని దేశీయఛందోలక్షణములను బరికింపఁగా నివి సంస్కృతఛందోలక్షణములకుఁ గొంత భిన్నములై యున్నవని తెలియును. ప్రాచీనశాసనములలో సంస్కృతేవృత్తములు కనఁబడుట లేదు. తమిళకవితయందుఁగూడ సంస్కృతేవృత్తము లిటీవలి కాలమువఱకు చేరనేలేదు. ఆంధ్రకన్నడములందు ప్రాకృతజనులయొక్కయు స్త్రీల యొక్కయు పాటలయందు నప్పటికి నిప్పటికినిగూడ నీసంస్కృతేవృత్తములు చేరలేదు. ఇంతేగాక ప్రాచీనకాలమున శిష్టకవితే బయలుదేఱక పూర్వము కేవల దేశీయపద్యములలో రచింపఁబడిన కావ్యములున్నట్లు నిదర్శనము లగపడుచున్నవి. ఇట్లు ప్రత్యేకఛందోలక్షణములకును, పద్యములకును, పాటలకును, ఆధారభూతంబగు ప్రాచీనభాషయు, సంస్కృతప్రాకృతములకంటె భిన్నంబై యుండవలయుననుట సంభావ్యంబగుచున్నది. సంస్కృతేప్రాకృతభాషాసాంగత్యముచే నెట్లోభాష మాటిపోయి గుర్తించుటకైన వీలులేని నూతనరూపమును బడసినదో, అట్లే సంస్కృతేవృత్తములు, తచ్ఛందస్సంప్రదాయములు తత్ప్రిస్తారక్రమము మొదలగువానివలన నీప్రాచీనదేశీయచ్ఛందోమార్గము మఱుగుపడిపోయినది. ఆంధ్రకవిత్వము నీ సంస్కృతఛందోమార్గమునుబట్టి రచించిన వారిలో మొదటివాఁడు నన్నయయే యని నాయూహ.

ఇట్లోతఁడు తెలుఁగనిచోఁ బెనిచెట్టలేనిస్థితిగల కాలములో నీ యాంధ్రకవితను భావరసాద్యలంకృతులచే విప్పారునట్లుగాఁజేసి, సంస్కృతఛందోవృత్తములను భాషావిశేషములను, దేశీయఛందమతోడను తెలుఁగు నుడికారమతోడను సమ్మేళనముఁబొందించి గీర్వాణ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాషలకబ్బంబుల కెన్ని మంచితనములు గలవో యని యన్నియు నీదేశభాషా కావ్యమున కబ్బఁకేసి, వివిధమౌ ప్రాసయును విశేష లంకారములుగ నమర్చిపెట్టి సర్వజనాచరణీయంబు, ముఖ్యముగా పండిత జనాదరణీయంబు నగు నుద్గ్రంథమును రచించినవాఁ డయ్యెను.

ఇట్లు భాషాస్వరూపవిషయమున నేగాక ఛందోవిషయమునను గూడ ప్రత్యేకసామ్యము గలవిగాఁ గనఁబడుచున్న యీ ద్రావిడభాష లేకాలమున నెట్లు విడిపోయినవో నిశ్చయించి చెప్పుట కవకాశము లేకున్నను, ఈభాషలయందలి మూలధాతువులను, ఆధాతువులకు వేరు ధాతువులు, పదములు, ప్రత్యయములుచేరి భిన్నార్థములను సూచించు భిన్నపదము లేర్పడినరీతులను, ఈ ధాతువులనుండి క్రియారూపము లేర్పడిన విధానమును, విభక్తినిరూపణ విధానమును సరిపోల్చిచూచిన చో, ప్రాచీనభాషాస్వరూపము కొంత తెలుపఁగలదనియు, దానినిబట్టి యీ భాష లేస్థితిలో విడిపోయినది తెలుసుకోవచ్చుననియు లోఁచు చున్నది.

## ప్రాచీనభాషాస్వరూపము-జన్యభాషలు

ఈభాషలలోని పదములచరిత్ర నన్వేషించిచూ నవి యాయా భాషలలోఁ గాలక్రమమున నెట్టి మార్పులనుబొంది క్రొత్తక్రొత్తరూప ములను బడసినవో తెలియుటయేగాక యీ భాషారూపములనన్నిటికిని సమానమైన ప్రాచీనధాతుస్వరూపము కూడఁ బొడగట్టుచుండును. ఈ భాషలలోనిపదజాలమునకు మూలమగు ధాతువులసేకములు మూలరూప ములతోడనే వీనిలో వ్యవహారమునఁగూడఁ గానవచ్చుచుండును. ఈ ధాతువులనుండి క్రియారూపములు ప్రస్తుతము మన తద్ధర్మార్థరూప ములవంటివి భూతభవిష్యత్ కాలసూచకములై యొకధాతువునకు మతి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొకధాతువును జేర్చుటచే నేర్పడియుండినవి. ఈ భావమన్నిటిలో గూడ వర్తమానార్థక క్రియారూపము లాలస్యముగనే బయలుదేఱిన ట్లగపడుచున్నది. ధాతువులకు కు, డు, తు, ఱు, అను ప్రత్యయములు, కాలద్యోతకములై చేర్చఁబడుచు వచ్చినట్లు మొదటి ద్రావిడ వ్యాకరణకర్తయగు తోల్కప్పియార్ అనునాతఁడే చెప్పియున్నాఁడు. వీనిలో 'పు' అనునది భవిష్యదర్థమునను, 'తు' అనునది భూతార్థమునను సామాన్యముగాఁ జేర్చఁబడుచుండెడిని. తోల్కప్పియర్ నాఁటికే యీరూపములు మిగుల ప్రాచీనములగుటచే నివి యేధాతువుల యవశిష్టరూపములో తెలియక, పు, డు, తులను ప్రత్యయములని తెల్పినాఁడు. ఈ పు వర్ణాంతధాతువులు భవిష్యద్వర్తమానములకు రెండింటికి నుపయోగపడుచుండెడిని గావున, తరువాతకాలమున కన్న డాంధ్రవ్యాకరణకర్తలీ 'పు' 'ము' అంతమునే ధాతువుగా గ్రహించి ధాతుపాఠములలో పఠించినారు. భావములో వర్తమానభవిష్యదర్థముల విభేదన కావలసివచ్చిన కాలమున నీ 'ము' అంతరూపమునకు—ఇరు—ఉరు, ఉండు ఉన్న—మొదలగు సహాయధాతువులు చేర్చఁబడుటచే శైయ్గిరు—శైయ్గిండ్రు; పోగుందు; పోగుత్తు, పోవుతు, పోవుచు వెలుఁగుచున్న, ఇత్యాదిరూపములేర్పడినవి.

తోల్కప్పియార్ సంస్కృతభాషావ్యాకరణ సంప్రదాయానుసారముగా 'ము' అనుదానిని ప్రత్యయముగా విడఁదీసెనేగాని యిది యేధాతువుయొక్క యవశిష్టభాగమో పరిశీలించిన ట్లగపడదు. ద్రావిడభాషలలో నొకధాతువును మఱియొక ధాతువునకుఁ జేర్చి యర్థభేదమును సూచించుట యలవాటుగా నుండుటచే, వెళ్, తర్, తున్—మొదలగు ధాతువులకు 'అగు' 'అగు' 'అక్కు' అను ధాతువును జేర్చుటచే ప్రాచీనకాలమున వెళ్ + అగు=వెళ్గు—వెలగు—వెలుఁగు;



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తున్ + అను=తునను_తునఁను, అనురూపము లేర్పడియుండును. దీనిని బట్టి యీభావములు 'ము' వర్ణాంతరూపమునె వర్తమానభవిష్యదర్థముల వాడుకొనుచున్న కాలమునను, వర్తమానార్థకరూపము లాయాభాషలలో వేఱువేఱుగా నేర్పడియుండుటచే, నవి యేర్పడకపూర్వమునను పోయినవని చెప్పవచ్చును.

అర్థభేదమును సూచించుట కొకధాతువునకు ముతియొకధాతువు చేర్పఁబడినట్లే పదముల సంబంధమును సూచించుటకుగా నొకపదమునకు ముతియొకపదము చేర్పఁబడుచుండెడిది. వీనిసంబంధము విశేషణ విశేష్యభావరూపంబై యుండి 'వెండిచెంబు' 'పాఁలుముడి' 'తల్లిపాలు' ఇత్యాదిపదములలోవలె పూర్వపదము పరపదమునకు విశేషణ మగుచుండెడిది. ఈ సంబంధమును వ్యక్తముచేయుటకు తరువాతి కాలమున 'అత్తు' 'అదు' 'ఇన్' 'ఇల్' మొదలగు పదములు చేర్పఁబడినవి. ఇట్లు మరత్తు, మరద, అనునవి ప్రత్యయములు చేర్పఁబడుటకుఁ గాని యంగము లైనవి. 'ఇన్' కూడ చేర్పఁబడినపిదప 'మరత్తిన్' 'మురడిన్' ఊరి, కాలి, మొదలగునవి, అంగములైనవి. తరువాతి వీనిపైని వేఱువేఱుపదములు చేర్పఁబడుచురాఁగా నవి కాలక్రమమున విభక్తి ప్రత్యయములుగాఁ బరిణమింపఁబడుట తటస్థించినది.

ఇ, టి, తి_అనునవి తెలుఁగున నాపవిభక్తికప్రత్యయములుగా నిప్పటికిని దలంపఁబడుచుండుటచేతను, ఇవి పైనిచెప్పఁబడిన 'అత్తు' 'ఇన్' అనువాని మాఱురూపములే యగుటచేతను, వీనిపైఁ జేర్పఁబడు తక్కిన విభక్తిప్రత్యయము లాయాద్రావిడభాషలలో భిన్నభిన్నము లుగా నుండుటచేతను, ఈ విభక్తిప్రత్యయము లింక నేర్పడక సంబంధార్థమున 'ఇన్' 'అన్' మొదలగుపదములను వాడుకొనుచుండు కాల



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మునకె తెలుఁగు తక్కిన ద్రావిడభాషలనుండి విడివడుట తటస్థించిన దని తలంపఁదగియున్నది. అది యెప్పుడను విషయ మింకను చెప్పుట కవకాశము లేదు.

ఇట్లు ద్రావిడభాషలు విడిపోయిన తరువాత నాయాదేశకాల పరిస్థితులనుబట్టి కొంచెము ముందువెనుకలుగా నాయాభాషలలో వాఙ్మయమేర్పడినది. ఆంధ్ర కన్నడభాషలకు తమిళముకంటె వార్య భాషావాఙ్మయములతోడి సంబంధ మెక్కువగుటచే వాని నెక్కువగా పోలినవైనను, భాషాసంప్రదాయ విషయమునను, ఛందస్సంప్రదా యముల విషయమునను దేశీయతను కేవలము విడనాడలేదు. ఈభా వలలో ప్రాచీన మను దేశీయఛంద స్సంప్రదాయములు, గణాదులు సంస్కృత గణసంప్రదాయమున కనుకూలముగ నున్నంతవఱకు సరి పెట్టికొని యుపయోగపఱచుకొనఁబడినవి. వీనితో సరిపడనిచోట్ల నయ్యవి విడనాడఁబడినవి. తమిళభాషలోఁగూడ నతిప్రాచీనకవితలలో నీ సంస్కృతవృత్తము లేమియు లేవు. అది కేవల 'పాట్టు'పాటలతోఁ గూడినదై యుండెను. తరువాతి కాలమున సంస్కృతచ్ఛందస్సంప ర్కము గలిగినప్పుడైనను, సంస్కృతవృత్తములలో నాయాపాటలకు పొలిక గలవానిని దేశీయ ఛందస్సంప్రదాయానుసారముగా సరిపెట్టు కొని యాయాపాట్లులకుఁ జెందిన వృత్తములుగా గ్రహించెనేగాని, కన్నడాంధ్రములవలె సంస్కృతవృత్తములను శార్దూలమత్తేభములను పేరనున్నవాని నున్నట్లుగా గ్రహింపలేదు. ఇదియే కర్ణాటాంధ్రభా షాకవితలపై సంస్కృతభాషాకవితల ప్రభావము తమిళమునందుకంటె నెంత విశేషముగాఁ బ్రసరించినదో వ్యక్తము చేయుచున్నది.

ఇంతవఱకు నన్నయకు పూర్వమునను, సమకాలమునను గల దక్షిణదేశ భాషావాఙ్మయముల స్థితి యెట్టిదో, వానిరీతు లీతని కవితా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పద్ధతుల నెంతవఱకు నిర్ణయింపఁగలిగినవో పరిశీలించి యున్నాము. ఆంధ్రవాఙ్మయమున భారతమే మొదటిగ్రంథ మెట్లయ్యెనో, అప్పటి దేశకాలపరిస్థితులకును భారతమునకుఁ గల సంబంధ మెట్టిదో, అవి యాతని భారతావతారికలోను, గ్రంథమున నెంతవఱకు సూచింపఁబడి నవో, తరువాత తిక్కనకాలమందలి పరిస్థితులకు నాతని యవతారికా గ్రంథములకుఁ గల సంబంధ మెట్టిదో ముందు పరిశీలింతము.

---



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

## మతస్థితి-వాఙ్మయము

భారతదేశ మాంధ్రభాషలో మొదటియుద్గ్రంథమగుటకుఁ గల కారణములను దెలిసికొనవలయుననిన్నాఁటి నాకాలమునను, నంతకుఁ బూర్వమున నీదేశమునఁ గల మతస్థితిని కొంత తెలిసికొనవలసియున్నది. ఆంధ్రదేశమున నొకకాలమున ననఁగా క్రీస్తునకుఁ బూర్వము నూఁడు నాలుగునందల యేండ్లక్రితము బౌద్ధ మైన మతములు విశేషముగ వ్యాపించియున్న ట్లమరావతి, జగ్గయ్యపేట, భట్టిప్రోలు మొదలగు ప్రదేశములందు బయలుదేఱిన స్తూపములు, శాసనములు మొదలగువాని వలనఁ స్పష్టమగుచున్నది. పురాణములలో నాంధ్రరాజులకు పూర్వమే యిక్ష్వాకువంశపురాజు లీదేశమును పాలించినట్లు గనఁబడుచుండుట చేతను, ఈయిక్ష్వాకువంశపురాజుల శాసనము లనేకము లిటీవల గవర్న మెంటువారు త్రవ్వించిన జగ్గయ్యపేట, శ్రీశైలసమీపమునఁ గల సిద్ధనాగార్జునకొండ ప్రాంతములందలి బౌద్ధస్తూపములలోఁ గావచ్చుటంజేసియు నాకాలమున నీయాంధ్రదేశము పాలించినది యిక్ష్వాకులే యనియు; వారు గాఢమైన జైన బౌద్ధమతాభిమానములవా రై యుండిరనియుఁ దెలియవచ్చుచున్నది. వారికాలమునఁ నే యాంధ్రదేశమునందలి యీస్తూపములు కట్టఁబడియుండును. భట్టిప్రోలుస్తూపమున బుద్ధదేవుని యస్థికేశమాత్రోఁ గూడిన రాతిభాసలు బయలుపడుటఁగూడ నీస్తూపముల యతిప్రాచీనతను బలపఱుచుచున్నది. కర్ణాటభాషలోని 'ధర్మామృత' మను కావ్యమున క్రీస్తునకుపూర్వము ఆయిదవశతాబ్ది ప్రాంతమువాఁడును, 12వ జైనతీర్థంకరుఁడు నగు వాసుపూజ్యమునికాల



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున జరిగినదిగాఁ జెప్పఁబడిన యిక్ష్వాకువంశపురాజగు యశోధరుని దక్షిణదేశదిగ్విజయము, వెంగీదేశపాలనమును బట్టి, యిక్ష్వాకులు క్రీస్తు నకుపూర్వ మైదవశతాబ్దియందే వేంగిదేశము నేలినట్లు తెలియుచున్న దని బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తలఁచుచున్నారు. (ప్రభవ సం. ప్రవ్యాసభారతి) ఈ యిక్ష్వాకులను ఆంధ్రులు తెగలలోని వారే కావచ్చును. ఇక్ష్వాకు శాతవాహనాదినామములు సంకేతనామములను ఆంధ్రులనునది దండకారణ్యభాగమున నివసించుటం జేసి గలిగిన సామాన్యనామమునై యుండును. కావున నాంధ్రదేశమున జైనబౌద్ధమతోచ్ఛదశ యీయిక్ష్వాకుల కాలమునసే అనఁగా క్రీస్తునకు పూర్వము 4, 5 శతాబ్దములకు పూర్వమునసే యయియుండును.

ఇక్ష్వాకు తరువాత నీదేశమును పాలించి పెద్దసామ్రాజ్యమును స్థాపించిన యాంధ్రరాజుల కాలములో బౌద్ధజైనమతములే గాక బ్రాహ్మణమతముకూడ విజృంభింపసాగినట్లున్నది. ఆకాలములో జైనులు, బౌద్ధులు నెచ్చెలెచ్చటికిఁబోయి మతప్రచారమునలుప మొదలిడిరో ఆయాదేశములకు వారివెంటనే బ్రాహ్మణ మతప్రచారకులుకూడఁ బోయి స్వీయమతప్రచారమును సలుపుచువచ్చిన ట్లగపడుచున్నది. ఎట్లయినను ఆంధ్రరాజు లనేకములను బౌద్ధదేవాలయములను, గుహలను నిర్మించి వానకాలమునందు భిక్షువుల యుపాధికొఱకుగా ననేకములను గ్రామములను భూముల నిచ్చియుండుటేగాక, వీరిలో పలువురశ్వమేధ, గవామయనాది యజ్ఞములను చేసి బ్రాహ్మణులకు భూరిదక్షిణ లిచ్చియుండుటనుబట్టి యాకాలమున బ్రాహ్మణమతమునకును నెట్టియాదరము వ్యాప్తి కలదో తెలియఁగలదు. శివారాధనమును, విష్ణుభక్తియుఁగూడ ప్రబలుచునే యున్నవి. బ్రాహ్మణమతమునకును బౌద్ధ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మతమునకును విరోధము లేక దేనిచారి నదిదేశమునఁ బ్రబలుచున్నవి.* కాని యాంధ్రు లుత్తరదేశమునుండి వచ్చి యిచ్చటి దేశీయులతోఁ గలసినవా రగుటచేఁ గాఁబోలు తమభాషను వదలక ప్రాకృతభాషనే రాజభాషగాఁ జేసికొని తమశాసనములన్నిటిని ప్రాకృతమునసే రచియింపఁజేసినారు.

ఆంధ్రసామ్రాజ్య మంతరించిన పిదప, నా యాంధ్రరాజుల యొద్ద సేనానులుగాను, సామంతులుగాను నుండిన నాగవంశమువారి లోనివాఁడగు శివస్కందనాగుఁ డనువాఁడు స్వతంత్రుఁడై కృష్ణా కావేరీ మధ్యదేశమున కధిపతియైనట్లు శాసననిదర్శనములవలనఁ దెలియుచున్నది. దీనినిబట్టి దేశీయజాతులుగూడ కొంతప్రబలములై యేయుండినవనియుఁ, గావునసే యిక్ష్వాకులు మొదలగు తెగలవా రుత్తరదేశమునుండివచ్చి వీరిలో కలసిపోయి తమభాషనే రాజభాషగాఁ జేసినను, దేశభాషయను తెలుఁగు బొత్తిగా నశించిపోలేదనియుఁ దలంపవచ్చును. ఈనాగరాజుల మూలముగా నాంధ్రరాజ్యము పల్లవులకు సంక్రమించినది. ఈపల్లవులు భారద్వాజులు, పరమబ్రహ్మణ్యులు, నని శాసనములవలనఁ దెలియుచున్నది. వీరిలోఁ గొందఱు శైవమతాభిమానులును, మఱికొందరు వైష్ణవమతాభిమానులుగను గూడ గనఁబడుచున్నారు. మహేంద్రవర్మయను నాతఁడు మొదట జైనుఁడైయుండి శైవులను బాధించియు, తరువాత శైవమతమునం దభినూనము కలుగుటచే జైనుల నంతను హింసించి వారి నివాసములను నిర్మూలించినట్లు గనఁబడుచున్నది. మొత్తముమీఁద పల్లవరాజులందఱు శైవులై 'నంది'నే చిహ్నముగా గ్రహించి బ్రాహ్మణమతమునే విశేషముగ ప్రోత్స

* D.R. Bhandarkar: Dekkan of the Satavahana period. Ind. Ant. XLVII.(1918.)



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హించిరనుటకు సందేహములేదు. ఈకాలమున నీపల్లవులకు లోఁబడి వేగిజేళభాగముల నేలిన శాలంకాయనులు మొదలగువారుకూడ బ్రాహ్మణుతాభిమానులే యైయుండిరి. అయినను బౌద్ధమతముకూడ వారికాలమున నుచ్చస్థితియందే యున్నది. కాని చాళుక్యుల ప్రభుత్వ మతోపాటు బౌద్ధమతమునకు క్షీణత్వమును, బ్రాహ్మణమతమునకు ప్రాబల్యమును ప్రారంభించినవి. చాళుక్యులు మొదట నేలిన పశ్చిమ దేశమం దింతపఁబూర్వము చిరకాలమునుండియు జైనమతమునకు ప్రాబల్య మెక్కువగానుండెను. అనఁగా చంద్రగుప్తుఁడు జైనమతమును స్వీకరించి మైసూరులోని 'శ్రావణబెళగోళా'కు వచ్చిచేరినప్పటినుండియు నీకన్నడదేశము జైనమతమునకుఁ బట్టుకొమ్మయై యుండెను. తరువాత కన్నడదేశము నేలిన ప్రభువులలో పలువురు జైనమతావలంబకులే. గంగవంశపురాజులు, రాష్ట్రకూటులు, కాలచుర్యులు, హొసలరాజులును వీరందఱును జైనమతాభిమానులే యైయుండిరి. కావునననే కన్నడభాషలో నంత జైనవాఙ్మయము బయలుదేఱినది. బ్రాహ్మణమతావలంబకులగు కదంబులు, చాళుక్యులు నీ జైనమతమును సహనముతోనే చూచిరిగాని, ప్రతిఘటింపలేదు. దక్షిణ మహారాష్ట్రదేశమునఁ గూడ జైనమతము విశేషముగ వ్యాప్తిలోనున్నది. దక్షిణదేశమున మధురనేలిన పాండ్యరాజులు జైనమతావలంబకులే. కావునను ప్రాచీనకవులలో నసేకులు జైనులుండుట తటస్థించినది. కాని తరువాతి కాంచీపురాధిపతులగు పల్లవులు, ఒరయూరు తంజావూరు చోళులును వైదికమతాభిమానులగుటయేగాక జైనమతమును బ్రతిఘటింపఁజొచ్చిరి. బ్రాహ్మణమతమునకు ప్రాబల్యము కలిగినకొలఁది వైదికకర్మలకు, తత్ప్రతిపాదకనిబంధనగ్రంథములకు ప్రాధాన్యముపెచ్చి ధర్మశాస్త్రగ్రంథములనేకములు బయలుదేఱినవి.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శివాలయములు, విష్ణ్వాలయములు ప్రతిష్ఠింపఁబడఁజొచ్చినవి. పురాణములయెడ నాదరము ప్రబలినది. భిన్న దేవతల ప్రాశస్త్యమును ప్రతిపాదించు పురాణములకంటెను పంచమవేదం బనఁబరఁగిన భారతమునెడల జనులకు గౌరవము హెచ్చినది. ఇదియొక యితిహాసంబగుటయేగాక, నన్నపార్యుఁడు చెప్పినట్లుగా, సార్వజనీనంబై పరఁగుటంజేసి తక్కిన పురాణములకంటెను గూడ మొట్టమొదటినుండియు సర్వజనాదరణపాత్రంబగుట తటస్థించెను. కావునఁనే "పెరిందేవనార్" అను తమిళకవిచే నది రామాయణముకంటెను ముందే దక్షిణదేశమున తమిళభాషలో గద్య పద్యమయంబుగ రచింపఁబడినది. ఆ కాలమున తమిళభాషలో నీ భారత భాషాంతరీకరణమే యప్పటి కాదేశమున నార్యసంస్కృతమునకుఁగల ప్రాబల్యమును సూచించుచున్నది. ఇంతేగాక ఆకాలమున భారతము దేవాలయంబులఁ బురాణముగాఁ జెప్పఁబడుచుండెడిదనియు, జనులాదరముతోఁ వచ్చి వినుచుండెడివారనియు, దక్షిణదేశమున పల్లవుల కాలములో నీయాచారము ప్రబలియున్నదనియుఁ జెప్పుట కేడవ శతాబ్దియందు 'పరమేశ్వర వర్మ' యనునొక పల్లవరాజుచే నొకదేవాలయమున భారతము పురాణముగాఁ జదివించిన్నవారికి యొకయూరిలో నొకభాగము ప్రత్యేకింపఁబడినట్లుగాఁ దెలుపు తమిళభాషాశాసనమొకటి యాధారమగుచున్నది. ఇట్లు దక్షిణదేశమునఁగూడ నార్యసంస్కృతము వ్యాపించినకొలఁది, తక్కిన పురాణములకంటెను భారతమునందును, భారతపఠనమునందును నాదరము ప్రబలుచుండెను.

దక్షిణదేశమునను, కన్నడదేశమున నిట్లుండ, నాంధ్రదేశమున ఆంధ్రులనాఁడే కొంతతలయెత్తసాగిన బ్రాహ్మణసంస్కృతము తరువాత పల్లవులు మొదలగువారికాలమునఁ గ్రమముగ పెరుఁగఁజొచ్చి, చాళుక్యుల పాలనమున బాగుగవిజృంభింపసాగినది. పూర్వచాళుక్య లీదేశము నాక్ర



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మించిన కొద్దికాలమునకే, అనఁగా నేఁడవశతాబ్దమునసే, వైదికమతము నందలి కర్మప్రతిపాదకంబను భాగమును ప్రాముఖ్యములోనికిఁ దెచ్చి, యప్పటికే క్షీణింపఁదొడంగిన బౌద్ధజైనమతములను తీవ్రముగ ఖండించి తన్మతావలంబకులను హతమార్చి యాంధ్రదేశమున నామతములను నిర్మూలించుటకుఁ దోడ్పడిన కుమారిల భట్టాచార్యులను నాతఁడు వైదికమతమును, సంస్కృతభాషను తక్కినదక్షిణదేశభాగములలోకంటె దృఢముగా నెలకొనునట్లు చేయుటేగాక, వైదికమతమున కీదేశమున గట్టిపునాదులు వైచెను. దీనికి చాళుక్యరాజులు 'భగవన్నారాయణ ప్రసాదసమాసాదితవరాహలాంఛనులును, అశ్వమేధావభృథస్నానపవిత్రీకృత శరీరులునైన చాళుక్యప్రభువులు తగిన యవలంబన మొసఁగిరి. ఈ కారణముచే జైనబౌద్ధమతము లీదేశమున సంపూర్ణముగా నశించినవి. ఈ కుమారిలుని తరువాతికాలములో నద్వైతమతస్థాపనకై బయలుదేఱిన శంకరాచార్యుల పాషండమతఖండనములచే నీ మతము లీ దేశమునుండి నిశ్శేషముగా నంతరించినవి. ఇట్లు కుమారిలుఁ డాంధ్రదేశమునఁ బ్రారంభించినపని శంకరునిమూలముగాఁ దుదముట్టినది. రాజులయవలంబనంబైన లేకుండఁటచే జైనమతమునం దభిమానముకలవా రీవేఁగి దేశమును విడిచి జైనమతప్రాబల్యముగల కన్నడదేశమునకుఁ బోయి యచ్చటిరాజుల యాశ్రయమును బడసిరి. పదియవశతాబ్ది మధ్యభాగమున నుండిన పంపకవికుటుంబమువారు వెంగిమండలమునందలి వెంగియను చక్కని పట్టణమునకు సమీపమందలి (వేంగిపఱు పల్లపుప్రదేశమునందలి యని కొందఱి యభిప్రాయము) విక్రమపురాగ్రహారమున నివసించెడివారు. ఈతనితండ్రి యభిరామదేవరాయలు. ఈతని ముత్తాత మాధవసోమయాజి. ఈతఁడు యజ్ఞముచేసియుండనోపు. కాని అభిరామదేవరాయలు జైనమతమును స్వీకరించినవాఁడగుటచే నీ వెంగిమండలమున



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాషలోఁ నిలువనీఁడలేక కన్నడదేశమునకు వలసపోయినట్లు కనఁబడు చున్నది. కావున పంపయు తండ్రివలెనే పగిగ్రహించినవాఁడైనను బ్రాహ్మణమల్లద్వేషికాఁడు. కావుననే వ్యాసభారతమును గ్రహించి విక్రమార్జునవిజయ మను పేర కన్నడమున రచించినాఁడు. ఇతర కవు లనేకులు భారతమును గ్రహించి కొందఱు తమ వర్ణనా చాతుర్యమును, మఱికొందరు కథాకథనచాతుర్యమును జూపుచు రచించిరిగాని, మూలకథను పాడుచేయకుండ సమర్థతతో నీగ్రంథరచనా కార్యమును నిర్వహింపఁగలవాఁ డొక్కపంపకవియే యని పండితులం దఱు తలంచి యాతనిప్రోత్సహింపఁగా నాతఁ డీ భారతరచనకుఁ బూని కొనిన ట్లవతారికలోఁ జెప్పికొనినాఁడు. *దీనినిబట్టి యీతనికిఁబూర్వ మనేకులు భారతకథను దేశభాషలలో రచించినట్లును వానికంటె మూల కథానుసారముగాఁ దాను రచింపఁదలఁచినట్లును గానవచ్చుటచే, నా కన్నడదేశమునఁగూడ నాకాలమున భారతమున కెట్టిప్రచారము కల దో స్పష్టముగుచున్నది. భారతము తన మత్గ్రంథము కాకపోవుటచే జైనమత ప్రతిపాదకంబగు 'ఆదిపురాణమును' గూడ మూఁడునెలలలో రచించినాఁడఁట. ఈపురాణరచననుబట్టి వ్యాసుని వలెనే యీతనికిని 'పురాణకవి' యను ప్రసిద్ధికలిగినది. ప్రభు వీతనికి బహుమానముగా 'ధర్మపురం' అను నగ్రహారము నిచ్చెను. ఈ 'ధర్మపురం' బళ్లారిజిల్లా లోని 'ధర్మవరమే' కావచ్చునని రైసుదొరగా రభిప్రాయపడు

---

*కతె పిరిదాదొడం కథెయ మెయ్గిడ లీయదె మం సముస్తభా
రత మనపూర్వ్వమాగె సలె పేళ్ద కవీశ్వరరెల్ల వర్ణకం
కతెయొళ్ దొరంబడం పడెయె పేళ్వొడె పంపనె పేళ్దు మెందుపం
డితరె తనుశ్రద్ధ బిచ్చటిసె పేటి లొడర్చిదె నీప్రబంధమం

—విక్రమార్జునవిజయం I-11.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చున్నారు. ఇ ట్లీపంపకవి జైనమతాభిమానము కలవాడైనను, బ్రాహ్మణపక్షపాతియను తన ప్రభువు కోరికచే నీ భారతమును రచించినవాడయ్యెను.

ఈపంపకవికి సమకాలికుడు 'పొన్న' (పొన్నిముయ్య) యును వెంగిమండలమునకుఁ జెందినవాఁడే. వెంగిమండలములోని కమ్మె దేశములో(కమ్మరాష్ట్రము) పుంగనూరనునది యీతని నివాసస్థానము. వీనిది కౌండిన్యసగోత్రము. తండ్రి నాగమయ్య. ద్విజోన్నతుఁడు. యజ్ఞవల్క్యునితో సమానమగు వైదుష్యము ప్రజ్ఞ కలవాఁడు. కాని యీతనికి జైనమతాభిమానము కలిగినది. జైనుఁడైనాఁడు. కావునసే కన్నడదేశమునకుఁ బోయెను. ఈ పొన్నకవి కన్నడములోను, సక్కదము(సంస్కృతము)లోనుఁగూడ కవితఁ జెప్పఁగలవాఁడగుటచే "ఉభయ కవి చక్రవర్తి" యను బిరుదమును రాష్ట్రకూటరాజు 'కృష్ణ'నిచలనఁ బడసెను. ఈతఁడు 'శాంతిపురాణమును' రచించెను. ఈతని యన్న కుమార్తె యీగ్రంథము వ్రాయించిపోకుండుటకుఁగాను నామె తండ్రి మల్లప్ప యనునాతఁడు చనిపోయిన సందర్భమున నీశాంతి పురాణము నకు వేయిప్రతులు వ్రాయించి పంచిపెట్టినదట. వేంగిమండలమును విడిచి కన్నడదేశమునకుఁ బోయినవారిలో నాగవర్మ మఱియొకఁడు.

ఆంధ్రవాఙ్మయమున కవిత్రయమువలెనే, కన్నడవాఙ్మయమున రత్నత్రయమని చెప్పఁబడువారిలో మూఁడవవాఁడు 'రన్న'. ఈతఁడు 'అజితతీర్థేశ్వరచరిత్ర' మొదలగు జైన తీర్థంకర పురాణములను గొన్ని రచించినాఁడు. ప్రస్తుతము మనకు ముఖ్యమైనవిషయ మేమనఁగా, నీ రన్నకవి పంపకవి వలెనే భారతకథను గ్రహించి 'సాహసభీమవిజయ' మను పేరుతో చాళుక్యప్రభువగు సత్యాశ్రయుని (997–1008) నాయకునిగా నుద్దేశించికొని, 10 యాశ్వాసముల కావ్యముగా రచించెను.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇది రన్నకవి రచితమగు గదాయుద్ధమనియుఁ జెప్పఁబడుచుండును. ఈ సత్యాశ్రయుఁడు 11వ శతాబ్ది ప్రారంభమువఱకు నున్నవాఁడగుటచే రాజరాజనరేంద్రునికి పాతికముప్పదిసంవత్సరములు పూర్వపువాఁడై యుండును. కావున రన్నకవియు నన్నయకు పూర్వము సుమారు ముప్పదిసంవత్సరముల వెనుకటివాఁ డగును. పంపకవియు తన విక్రమార్జున విజయమును 941 లో రచించినట్లు చెప్పియుండుటచే నీతఁడు నన్నయకు సుమారు నూఱుసంవత్సరముల వెనుకటివాఁడై యుండును. కావున నన్నయకు పూర్వము కన్నడమున భారతము రచించిన కవుల లో నొకఁడు. చాదాపు సమకాలికుఁడై.ఒకఁడు నూఱేండ్లచే పూర్వుఁడు. జైనమత ప్రాబల్యముగల కన్నడదేశమునఁగూడ వ్యాసభారతమె ఆదికవి యని చెప్పఁదగినంతటి సుప్రసిద్ధకవిచే మొదట రచింపఁబడుటచే నీగ్రంథమున కాకాలమునఁగల ప్రాచుర్యము, చాళుక్యుల వైదిక మతాభిమానమునుకూడ స్పష్టముచున్నవి.

## భారతరచన-అవతారికలు

ఇట్టిపరిస్థితులలో నిప్పటికి చిరకాలమునుండి బ్రాహ్మణ మతమునకుఁ బట్టుకొమ్మయై జైనబౌద్ధమతములను నిర్మూలనము గావించిన కుమారిలునికి జన్మభూమియై యున్న వేగిదేశములో, అనఘమై, శిష్టాగ్రహార భూయిష్ఠమై, ధరణీసురోత్తమాధ్వరవిధానపుణ్య సమృద్ధమై పొలుచు వేగీదేశములో, నాయకమణింబోలు రాజమహేంద్రవరమున నప్రతిహతుఁడై యేలుచున్న చాళుక్యకులావతంసుం డగు రాజరాజనరేంద్రుఁడు, భూదేవకులాభీష్టార్పణ మహీయసుఁ, ప్రీతియుక్త, భారత శ్రవణాసక్తియు, శివపదాబ్జధ్యాన పూజా మహోత్సవమున్, సంతత దానశీలతయు, కళ్యాణసుసాంగత్యము సెల్లఁ బ్రసిద్ధము మనంబునఁ బాయక మనుమార్గవర్తనుఁడై, పరమధర్మవిదుఁడై, సమస్తవర్ణాశ్రమధర్మరక్షణ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుహోమహిమక మహి నొప్పు వంశవర్ధనుఁడను విష్ణుసర్ధనుఁడు, అవిరళ జపహోమ తత్పరుఁడు, సంహితాభ్యాసుఁడు, బ్రహ్మాండాది నానా పురాణ విజ్ఞాన నిరతుఁడు, ఉభయభాషా కావ్యరచనాభి శోభితుఁడు నగు నన్నపార్యునిఁ జూచి, పంచమవేదం బగు మహాభారతమును గాక మఱి యేగ్రంథమును దెనుఁగున రచింపమని యడుగఁగలఁడు? తక్కిన యితిహాసపురాణములు గాని, అర్థ ధర్మశాస్త్రములుగాని, కావ్యనాటక ములుగాని, ఆగమములుగాని, యాతని భావములకు, నుద్దేశములకు, నాదర్శములకుఁ దగినవిగా లేవు. కావున నిన్నిగుణములను దనలో నిమిడ్చి కొని ధర్మతత్త్వజ్ఞులకు ధర్మశాస్త్రంబని, ఆధ్యాత్మవిదులకు వేదాంత మని, నీతివిచక్షణులకు నీతిశాస్త్రంబని, కవులకు మహాకావ్య మని లాక్షణికులకు సర్వలక్షణమని, ఇతిహాసమని, సర్వపురాణ సముచ్చయ మని యిట్లు సార్వజనీన మని చెప్పఁదగిన గ్రంథము మఱియొకటి లేకుండుటచే, నీమహాభారతమందలి యభిప్రాయంబు, నభిలాషయు నాతనికిఁ బెద్దయై యుండెను. ఇంతేగాక యీతనిది చంద్రవంశము. చాళుక్యులు మొదట నేహ్రదజాతులవారో యనియు, నధికారము, రాజ్యము సంపాదించినపిదప క్షత్రియజాతిలోఁ జేరి తమ వంశములను సూర్యచంద్రవంశములతోఁ ముడివెట్టికొనినారని శాసననిదర్శనములనుబట్టి తెలియుచున్నదని శ్రీచిలుకూరి వీరభద్రరావు పంతులుగారు చెప్పి యున్నారు. డి. ఆర్. బండార్కర్ మొదలగువారుకూడ మొట్టమొట్టి వీరినివాసము సివాలిక్ పర్వతప్రాంతమున నపాదలక్షదేశమునకు ముఖ్యస్థానమగు అహిచ్ఛత్రమని తెలుపుచున్నారు. మొత్తముమీద మొదట మిశ్రజాతివారై యధికారమును బడసినపిదప క్షత్రియత్వ మును వహించి యుండురనుట సంభావ్యంబై యున్నది. కావుననే వీరికి వైదికాభిమానము హెచ్చుగానుండుటయు, నిచ్చట రాజరాజు తన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వంశమునుగూర్చి ప్రశంసాపూర్వకముగా భారతకథ తనవంశపురుషుల చరిత్రయె యని చెప్పుకొనుటయుఁ దట్టస్థించియుండును. అందులో నా తనికిఁ గావలసినది, విమలసద్గుణశోభితులగు పాండవోత్తముల చరిత్రను కృష్ణద్వైపాయనుఁడు చెప్పినట్లుగాఁ దెనుఁగునఁ బరిచించుట. ఏలయనఁగా నీదివఱకుఁ దాను విన్నకథలు బహుభావములలో బహుభంగులై యున్నవి. కన్నడమునందలి భారతికథలలో నొకటి భారతకథ పేరనున్న యర్జునునికథ, రెండవది భీముని గదాయుద్ధకథ. కాని యివి పాండవోత్తముల చరిత్రలు కావు. తమిళభారత మెట్లున్నదో తెలియకుగాని యదియు నాతఁడు వినియుండును. రాజరాజునకుఁ గలిగిన చోళసంబంధమును బట్టియైనను తమిళభాషాగ్రంథములను, కవులను నీప్రఁడుచూచియుండకపోఁడు. ఈతనితరువాత కొంతకాలమునకు రెండవరాజరాజచోళుని కాలమున నారాజ్యో 'కంబర్' అను సుప్రసిద్ధతమిళకవి యేకారణముననో విరోధించి యాంధ్రదేశమునందలి కాకతీయరాజ్యమునఁ జేరి తనకవితచే నందలి రాజును మెప్పించి, యాతనిని చోళరాజుపై దండెత్తునట్లు చేసెనని యొకకథ గలదు. కావునసే కొన్ని తెలుఁగుపదములు 'అక్కటా' 'తామర' మొదలగునవి యాతనిరామాయణమునఁ గానవచ్చుచున్నవని చెప్పుచున్నారు. దీనిని బట్టి పూర్వమున నాంధ్రరాజులకు తమిళకవితాపరిచయ మప్పుడప్పుడు కలుగుచుండె ననుటకు సందేహములేదు. చోళులదండయాత్రలు, చాళుక్యులకు నందు రాజరాజునకు వారితోఁగలిగిన సంబంధమునుబట్టి యీతఁడు తమిళభారతమును వినియుండునని తలంపవలసియున్నది. ఈతనికి భారతశ్రవణాశక్తికరం బిట్టంబుగదా. ఈతనికే గాక యాకాలమునఁ బురాణశ్రవణము, పఠనము, వైదికమతవ్యాప్తి గలిగినచోట్ల నెల్ల మిగులనాదరింపఁబడుచుండిన ట్లీదివఱకే చూచియున్నాము. తన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భారతశ్రవణాసక్తికిఁ గలకారణమునుగూడ నీతఁడు వైదికమతానుగుణముగనె తెలుపుచున్నాఁడు. అమలసువర్ణశృంగభూరమై కపిలంబగు గోశతంబు నుత్తమబహువేదవిప్రులకు దానముచేసినఫలము భారతశ్రవణమువలన సమకూరునఁట. ఈయుద్దేశమే యాకాలమున విశేషముగాఁ బ్రబలియుండుననుటకు సందియములేదు. సామాన్యముగా భారతము సంస్కృతమునఁ జదువుట, దేశభాషలలో దానియర్థము చెప్పుటయే జరుగుచుండును. కాని తెనుఁగుననే రచింపఁబడిన జనులందఱు సులభముగఁ జదువుకొని యాఫలమును బడయుదురుగదా యని యాతఁడు తలంచియుండును. ఈయవతారికలో నెచ్చటఁ జూచినను కర్మపరమగువైదికమతమే కనఁబడుచుండును. ఎంతవఱకును వర్ణాశ్రమధర్మతత్పరత, గనుమార్గవర్తిత్వము, అగ్రజన్మలకు గోదానము, అగ్రహారదానము, భూదేవకులాభితర్పణము, పురాణశ్రవణము, యాగఫలసంపాదన ప్రయత్నము మొదలగునవే. నన్నయ తాను రచించిన భాగమంతయు నీదృష్టితోడనే రచించినాఁడు. ఎక్కడచూచినను మూలమునందున్నను, లేకున్నను, వైదికకర్మలను, వైదికాచారసంపత్తినె యెక్కుడుగాఁ బొగడుచుండును. అట్టిసందర్భములు ముందుచూపఁబడును. ప్రస్తుతమితని కృత్యాదిశ్లోకమునే గ్రహింతము. ఇదియు నీతని వైదికాభిమానమునే సూచించుచు త్రిమూర్తిస్తోత్రరూపమై యున్నది. గ్రంథప్రారంభము సంస్కృతభాషలోఁ జేసినచో దరువాతి తెలుఁగు రచన కపభ్రంశతాదోషము కలుగదని గాఁబోలు మొదటసంస్కృతశ్లోకమే రచించినాఁడు. అందుఁబేర్కొనఁబడినవారు సృష్టిస్థితిలయకారకులగు త్రిమూర్తులు. వారు ప్రకృతిసహితులై శ్రీవాణీగిరిజలను వక్షోముఖాంగములందు ధరించిస్త్రీపుంసయోగోద్భవరూపమై యనాదియగు నీలోక వ్యవస్థను నడుపుచున్నవారు. వేదత్రయము వారి స్వరూపమే.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేవత లందఱును వీరిని పూజింతురు. ఇట్లు పూజారూపం బగు వైదికకర్మ మార్గము, సృష్టిస్థితిలయ కారకఁబగు మూర్తి త్రయమునే యిచ్చట ప్రాధాన్యమును వహించినవి. తరువాతనుగూడ నీతఁడు హరిహరాజ గజాననార్క మడాస్యమాతృ సరస్వతీ గిరిసుతాదిక దేవతాతతికే నమస్కృతులఁ దెలిపినాఁడు. ప్రాచీనసంప్రదాయపద్ధతిని 'ఆదిత్యం గణనాథం చ దేవీం రుద్రం చ కేశవం పంచాయతమిదం ధ్యాత్వా సర్వకార్యేషు యోజయేత్' అని పంచాయతమును స్మరించి చాళుక్యరాజుల కులదైవతంబులని గాఁబోలు వడాస్య మాతృకలకుఁ గూడ నమస్కరించినాఁడు. క్రీ. శ. 616 సం.పు సతారాదాన శాసనములో పులిణ్మపర్వతునకు నాతని పూర్వులకు 'కార్తికేయుఁడు' రణాధిదేవతయనియు, సప్తమాతృకలు కులదైవతములనియు, నీ కులమువారు వారిచే రక్షింపఁబడుచున్నారనియుఁ దెలుపఁబడియున్నది. కావునఁ నేనన్నయ వారిని గూడ స్మరించియుండఁడను. పిమ్మట పరమవివేక సారభవిభాసితములును, సద్గుణపుంజవారిజోత్కర రుచిరంబులును, సకలగమ్య సుతీర్థములును, మనోహర సుచరిత్ర పావన పయఃపరిపూర్ణములునగు సరస్సాంతర సరసీననంబులను గొనియాడి, యావెంటనే భారతస్మారరణముయొక్క యౌపమ్యమును దెచ్చి నారాయణభట్టు. సహాయముచే భారతసంహితఁ దెనుఁగున రచించుట యను మహాకార్యము నిర్వహింపఁబడిన దనుటచే, వివేకశూన్యులును, అసూయా పరత్వాదిదుర్గుణపుంజయుక్తులతోఁగూడి సత్పురుషుల కగమ్యమఁటంచు మతికొన్ని సభాంతరములయందు భారతసంహితను దెనుఁగుచేయు విషయమను వాదములు కలిగెనని యు, నట్టి సందర్భముల నారాయణభట్టు నన్నయకుఁ దోడయినిల్చి, ప్రతిపక్షుల వాదంబున నోడించి, కన్నడ భాషా వాఙ్మయ సాదృశ్యంబును దెలిపి, దానివలెనే సంస్కృతభూయిష్ఠంబుగ, సంస్కృతఛందోవృత్తమార్గమున, భావరసాద్యలంకృతులతో నొప్పారిన సంస్కృతకావ్యంబుల శరణి ననుసరించి రచించునట్లుగాఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జేసి యీకార్యభారమును నిర్వహించెనని యూహింపఁబడి యున్నది. సభాంతరములందు జరిగిన వాగ్వివాదంబున నీతనికిఁ దోడయినిల్చి యాంధ్రీకరణ కార్యవిధానము నేర్పఱిచి, యాయా సందర్భములఁ దగిన సలహా నిచ్చుచు నీగ్రంథరచనపఁ దగిన ప్రోత్సాహమును కలుగఁ జేయుటచేతనే యీకార్యమును నారాయణభట్టు నిర్వహించి యుండును. భిన్నమతములవారిని సంతోషపెట్టునలయ ననుతలంపుతోనే, ప్రసన్నకథా కవితార్థయుక్తిలోనాఁగసి కొందఱు, అది యక్కఱ లేని కేవల మపభ్రంశవాదులగు సంస్కృతపండితులు సంస్కృతకావ్యములోవలెనే యిచ్చటను గానవచ్చు దీర్ఘసమాస బాహుళ్యము, పదముల పొందిక, అత్యుదారమ్యత, ధారాశుద్ధి మృదుమధురశైలిని జూచి యీగ్రంథము నాదరింతురుగాకయని జగద్ధితముకొఱకు నన్నపార్యుఁడు తెనుఁగున భారతసంహితారచనబంధురుఁడయ్యె ననిఁ దెలియుచున్నది.

ఇట్లీకాలానుగుణముగా భారతకృతి భర్తయొక్కయు, కృతికర్తయొక్కయునుద్దేశము లేకమై యాంధ్రభాషలో నీతొలిరచన కొకవిధమగు నైదికతాగుణము నాపాదించినవి. తనభాగములో సమయమందొరకినపుడెల్ల నన్నపార్యుఁడు, అవిరళజపహోమతత్పరుఁడు సంహితాభ్యాసుఁడు నగు నన్నపార్యుడు, దీనివిశేషలక్షణములను ప్రత్యేకశ్రద్ధతో సమకూర్పకపడలిపెట్టలేదు. ఇంతేగాక తన్మతప్రోషకుండైన తనప్రభుని, నన్నాశ్రీమధర్మరక్షణ మహోమహిమక మహినొప్పు మనుమార్గుఁడగు విష్ణువర్ధనుని—నివిశేషగుణములనే యాయా సందర్భముల నాయారాజులపఁ గూడ నాపాదించి వర్ణించుచు జనమేజయునివలెనే యీ భరతవంశీయుఁడే యగు నీరాజరాజును ఆతని ప్రశస్తిని వర్ణించినవాఁడైనాఁడు. జనమేజయుఁడు నైకేంపాయను నడిగినట్లే రాజరాజును పూరుభరతేక్ష్వకురుప్రభు పాండుభూపతుల్ క్రమమున వంశకర్త



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లనఁగా మహి నొప్పిన యస్మదీయ'వంశజులయిన పాండవుల చరిత్రఁ జెప్పుమనిగదా నన్నయ నడిగినది. ఈతనికిఁ బూర్వము 100 సంవత్స రములనాఁడు పశ్చిమచాళుక్యవంశమునఁ జెందిన 'ఆరికేసరి'యు పంప కవి నిట్లే యడుగఁగా నాతఁ డా ప్రభుని పరాక్రమాది గుణములను ప్రకటించుట కనువగునట్లుగా కథను మార్చి, పరాక్రమశాలి యగు నర్జునునికిఁ బ్రాధాన్య మొసఁగి తనప్రభువు నతనితో సైక్యముచేసి నిర్ణించుచు భారతకథను నడిపినాఁడు.* మతియొకవిశేష మేమనఁగా, నాతఁడు వ్యాసభారతమునే యనుసరించి రచించుచున్నట్లు చెప్పి నను, తన ప్రధానోద్దేశము వేఱుగా నుండుటచేతను, స్వయముగఁ దాను జైనమతాభిమానము కలవాఁడై బ్రాహ్మణమతమునఁ బ్రత్యే కాదరభావము లేనివాఁ డగుటచేతను నన్నపార్యుఁ డత్యుత్సాహమును జూపిన సంవర్ధములనన్నిటిని బొత్తుగా వదలివేసినాఁడు. కేవలము పాండవులకు సంబంధించిన కథనుమాత్రమే గ్రహించి యం దర్జును నకుఁ బ్రాధాన్య మిచ్చి రచించినాఁడు. అర్జునుఁ డొక్కఁడే ద్రౌపదిని వివాహమాడుట, అర్జునునకే చివరకుఁబట్టాభిషేకమగుట యిందలి ముఖ్య విశేషములు. మొదటిపర్వములలో వీరికథకు సాక్షాత్సంబంధములేని యుపాఖ్యానములు, యయాతి, చుమ్మంతుఁడు మొదలగు పూర్వరాజుల చరిత్రలు మున్నగునవి లేవు. పంపకవియె యీగ్రంథము చివర నొక యధ్యాయములో నొక విషయసూచికను జేర్చినాఁడు. దానినిబట్టి

---

* ఎనెసందుం బీరవై రిక్షితిపగజఘటాటోప కుంభస్థలీభే
ద నసూగ్రోద్భాసిభాస్వద్భుజ పరిఘనానాయుధనర్వజ్ఞనంవై
రి నరేంద్రోద్దామదర్పోద్దళన ఘటనానం నాయకంబాడిసంద
ర్జున నోళ్ళోర్వీకథాభి త్తియనను నయదింపేటలెంచె త్తి కొండెం.

—విక్రమార్జునవిజయ 1-6.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

# ఆంధ్రభారత కవితా విమర్శనము

తెలుఁగుభారతములో నైదికపుతపోమకంబులై యున్న యెన్నివిష యములందు లేవో విదితముకాఁగలదు. ఆసూచిక యిట్లున్నది.

ఆదివంశావతార సంభవం, రంగప్రవేశం, జతుగృహదహనం హిడింబవధ, ద్రౌపదీ స్వయంవరం, నైవాహం, యుధిష్ఠిరపట్టబంధనం, ఇంద్రప్రస్థప్రవేశం, అర్జునదిగ్విజయం, ద్వారవతీప్రవేశం, సుభద్రాహరణం, సుభద్రావివాహం, ఖాండవవనదహనం, మయదర్శనం, నారదాగమనం, జరాసంధవధ, రాజసూయం, శిశుపాలవధ, ద్యూత వ్యతికరణ, వనప్రవేశం, కిమ్మీరవధ, కామ్యకవనదర్శనం, ద్వైతవన ప్రవేశం, సైంధవబంధనం, చిత్రాంగదయుద్ధం, కిరాత దూతాగమ నం, ద్రౌపదీవాక్యం, పారాశరవీక్షణం, ఇంద్రకీలాభిగమనం, ఈశ్వ రార్జునయుద్ధం, దివ్యాస్త్రలాభం, ఇంద్రలోకాలోకనం, నివాత క వచాసురవధ, కాలకేయ పౌలోమవధ, సౌగంధిక కమలాహరణం, జటాసురవధ, ద్రోణచాపమోక్షణం, ద్రోణవధ,అశ్వత్థామ కర్ణనివా దం, కర్ణాభిషేకం, సంశప్తకవధ, కర్ణసూర్యలోకప్రాప్తి, శల్యాభి షేకం, భీమదుర్యోధన గదాయుద్ధం, దుర్యోధనవధ, స్త్రీపర్వం, అర్జునాభిషేకం.

దీనినిబట్టి భారతకథారచనలో పంపకవిదృష్టికిని నన్నయదృష్టికిని చాలభేద మున్నట్లగపడుచున్నది. ఇట్లే నన్నయతిక్కనార్యుని దృష్టికిని భేదము కలదు. ఆయా కవుల దేశకాలపరిస్థితులను బట్టియు, వారివారి దృక్పథములను బట్టియు నొక్క భారత కథారచ నయే యనేకరూపములఁ బొందుచువచ్చినది. ఒకకవి యర్జునుని పరా క్రమముందుదృష్టితో భారతకథను రచించెను. మఱియొకఁడు భీమబల మందు దృష్టితో రచించెను. మఱియొకఁడు వర్ణాశ్రమధర్మరక్షకుఁడును, ధర్మమతోద్ధారకుఁడు నగు ధర్మరాజునందు ప్రత్యేక గౌరవము కల



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాఁడై పాండవోత్తములచరిత్రను వైదికదృష్టితోఁ జూచి రచించినాఁడు. మఱియొకకవి యద్వైతభావమునం దభిరుచిగలవాఁడై కావ్యకళాదృష్టితో నీభారతకథాభాగమును రచించెను. ఇంకను 18 వ శతాబ్దమున కన్నడకవియగు సాళ్వుఁడు 'సాళ్వభారతమును' జైనమతానుకూలదృష్టితో రచించినాఁడు. జైనభారతమని మఱియొకటి తరువాతి కాలమున బయలు దేఱినది. ఆంధ్రమునఁగూడ అగస్త్యుఁడొకభారతమును రచించినాఁడుగదా. ఈ కాలమున మూలానుసరణమందు ప్రత్యేకదృష్టితో శ్రీకృష్ణభారతమొకటియు రచింపఁబడుచున్నది. ఆకాలమున మనుమార్గవర్తనుఁడగు రాజు కోరికను చెల్లించుటకును, పండితులప్రీతికొఱకును, వైదికమతవ్యాప్తికొఱకును మహాభారతబద్ధనిరూపితార్థ మేర్పడునట్లుగా రచించుటయె వైదికాధ్యయన సంపత్తిగల నన్నయపని యైనది. ఆతని వైదికదృష్టికి నిదర్శనములను గొన్నింటిని పరికింతము.

1. మొట్టమొదట వేదవ్యాసుఁ డాదిమునిప రాశరాత్మజుండు విష్ణుసన్నిభుండు భారతము విశ్వజనీనమై పరఁగునట్లుగాఁజేసె ననిచెప్పుచు, నీభారతమునకును వేదములకుఁ గల సంబంధము నిట్లు చెప్పినాఁడు: "కృష్ణద్వైపాయనుండు తొల్లి వేదంబు లేకీభూతంబులై యేర్పడకున్న బుగ్యజుస్సామాథర్వణంబులుగా విభాగించి వేదవ్యసుండైనిజతపోమహత్వంబునంజేసి బ్రహ్మచే ననుజ్ఞాతుండై, యష్టాదశపురాణములును, చతుర్వేదవేదాంతాభిప్రాయంబులును, చతుర్వర్ణవర్ణానుబంధుర కథేతిహాసంబులును, చతుర్వర్ణాశ్రమ ధర్మక్రమంబులును, శ్రీకృష్ణుని మాహాత్మ్యంబును, పాండవాది భారతవీరుల గుణంబులును విమలజ్ఞానమయంబగు వాగ్దర్పణంబునందేర్పడి వెలుంగుచుండ రచించెనని చెప్పుటచే నీనన్నయదృష్టిలోఁ బ్రాధాన్యమును వహించిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయము లేవో వ్యక్తమగుచున్నవి. ఇది ముఖ్యముగా ధాత్రీసుర ప్రార్థనుట.

"అమితాఖ్యానకశాఖిలం బొలిచి నేదార్థాములచ్ఛాయమై
సుమహద్వర్ణచతుష్క-పుష్పవితతిన్ శోభిల్లి కృష్ణార్జునో
త్తమ నానాగుణకీర్తనార్థఫలమై దైవ్యాయనోచ్యానజా
త మహాభారతపారిజాత మురునన్ ధాత్రీసురప్రార్థ్యమై."

2. అగ్ని యాత్మసంహారమును గావించినపుడు

"ద్విజానామగ్నిహోత్రేషు యజ్ఞస్త్ర క్రియాసుచ
నిరోంకారవషట్కారాః స్వధాస్వాహావివర్జితాః
వినాగ్నినా ప్రజాస్సర్వాస్తత ఆస న్సుసంభితాః."

అను దానిని

"క్రతూనగ్నులెల్లను జేజరిల్లమిఁజేసి
క్రతుకృత్యములు వినిర్గతము లయ్యె
నగ్నిహోత్రములందు నౌపాసనాదిసా
యంప్రాతరాహుతు లంత నుడిగె
దేవతార్చనలందు దీపధూపాది స
ద్విఘులు వర్తిల్లక విరతిఁ బొందెఁ
బితృకార్యములఁ బితృపిండయజ్ఞక్రియ
లడఁగె విచ్ఛిన్నంబులై ధరిత్రి
నంత జనులు సంభ్రమాకారులై మహా
మునుల కడకుఁ జనిరి మునులు నమరి
వరులకడకుఁ జనిరి వారును వారును
బ్రహ్మకడకుఁ జనిరి భయము నొంది."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని మూలమునలేని యీపాసనాదికము, దేవతార్చన దీప ధూపాదులను ప్రశంసించుచు నన్యోన్యానుమతో వర్ణించినాఁడు. ప్రమ ద్వర సర్పదష్టయై మృతినొందఁగా నామెకొఱకై రురుండు దుఃఖించు సందర్భమున

"యది దత్తం తప స్తప్తం గురవో వానయా యని
సన్యగారాధితాస్తేన సంజీవతు మమ ప్రియా"

అను దానివర్థమును

"అలయక యేను దేవయజనాధ్యయనవ్రతపుణ్యకర్మముల్
సలుపుదునేని నేను గురుసద్ద్విజభక్తుఁడనేని నేన య
త్యలఘుతపస్వినేని దివిజాధిపభూసురులార మన్మనో
నిలయపు నీ ప్రమద్వరపు నిర్విషమయ్యెడు నేఁడు మీదయన్"

అని పెంచి రచించుచు నందు 'దేవయజనాదులను' ప్రశంసించినాఁడు.

8. తక్షుఁడు కశ్యపుం గ్రమ్మఱించి పరీక్షితున్నొద్దకు నాగ కుమారులం బనుపుసందర్భమున

"తత స్తాపసరూపేణ ప్రాహిణో త్స భుజంగమాన్
ఫలపత్రోదకం గృహ్య రాజ్ఞే నాగోఽథ తక్షకః
గచ్ఛధ్వం యూయ మవ్యగ్రా రాజానం కార్యవత్తయా
ఫలపత్రోదకం నాగాః ప్రతిగ్రాహయతుం నృపం."

అని తాపసరూపమునఁ బంపినట్లుండఁగా, దెలుఁగున "నాగకుమారులం బిలిచి మీరలు విప్రులరయి పరీక్షితు పాలికిం జనుం"డని చెప్పిన ట్లున్నది.

పిదప—"తే తక్షకసమాదిష్టా కథా చక్రు ర్భుజంగమాః
ఉపనిన్యు స్తథా రాజ్ఞే దర్భానంభః ఫలానిచ"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని యుండ, నన్నయ

"ద్విజవరులం గుమారుల నతిప్రియదర్శను లైనవారి బు
గ్యజుఃపదక్రమంబులు క్రియన్ గుణియించుచు వచ్చువారి న
గ్గజపురవల్లభుండు గని ప్రశ్నకు నాయఁగఁ బిల్చి మెచ్చి భా
వజసుధిగుండు నేకొనియె వారలు దెచ్చినవాని నన్నిటిన్"

అని యీ ద్విజవరులు 'బుగ్యజుఃపదక్రమంబులను గుణియించుచు వచ్చినారని' వర్ణించినాఁడు.

4. పరీక్షిన్మరణోత్తరమున జనమేజయ రాజ్యాభిషేకము.

"సౌతి రువాచ:

"తతోఽస్యపే తక్షణతేజసా హతే
ప్రయుజ్య సర్వాః పరలోకసక్రియాః
శుచిర్ద్విజో రాజపురోహిత స్తదా
తథైవ తస్య నృపస్య మంత్రిణః
నృపం శిశుం తస్య సుతం ప్రచక్రిరే
సమేత్య సర్వే పురవాసినో జనాః
నృపం య మాహు స్తమమిత్రఘాతినం
కురుప్రవీరం జనమేజయం జనాః
స బాల ఏ వార్యమతి ర్మహీపతి
స్సహైవతై ర్మంత్రిపురోహితై స్తదా
శశాస రాజ్యం కురుపుంగవాగ్రజో
యథాస్య వీరః ప్రపితామహ స్తథా."

ఇట్లు మూలమున నుండఁగా తెలుఁగున జనమేజయుని గూర్చిన స్తోత్రపాఠ మొకటి యీసందర్భమునఁ గనఁబడుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పైశ్లోకములు పూర్తిచెప్పినట్లుండ, మరల 49వ అధ్యాయములో జనమేజయుఁడడుగఁగా మంత్రులు పరీక్షిచ్చరితము నాతనికిఁదెలిపిన ట్లున్నది. ఈరెంటిని గలిపివేసి చెప్పినకథనే మరల చెప్ప నవసరములే కుండ, మంత్రులచేతనే చెప్పించినాఁడు నన్నయ. కాని యీసందర్భము లోనైనను మంత్రు లీక్రిందిపద్యముల యర్థమును జెప్పినట్లు లేదు.

"శ్రుత్వా తు నరశార్దూల విధత్స్వ యదనంతరం"

అని మాత్రమే చెప్పియున్నారు. కాని నన్నయ యెట్లుపెంచి నాఁడో చూడుఁడు:

"అట్లు భవజ్జనకుండు పరలోకగతుండైనఁ బురోహితపురస్స రానేకభూసురవరులు యథావిధిం బరలోకక్రియలు నిర్వర్తించి రంత

"ఆయుష్మంతుఁడవై ల
క్ష్మీయుతబాల్యంబునంద మీయన్వయ రా
జ్యాయత్తమహీభారం
బాయతభుజ నీవు దాల్చి తభిషిక్తుఁడవై.

"పెంచితి ధర్మమూర్ధమునఁ బ్రీతియొనర్చితి ధారుణీప్రజల్
మంచి తనేకయాగముల మానుగ దక్షిణ లిచ్చి విప్రులన్ |
నించితి సజ్జనస్తుతుల నిర్మల మైనయశంబు దిక్కులన్
సంచితగుణ్య సర్వగుణసంపద నెవ్వరు నీ సమానులే.

"కా దన కిట్టిపాటి యపకారము దక్షుకుఁడేకవిప్రసం
బోధనఁ జేసి చేసె నృపపుంగవ నీవు నసేకభూసురా
పాదిత సర్పయాగమున భస్మముచేయుము తక్షకాదికా
కోదర సంహతిన్ హుత వహోగ్రశిఖాచయంబులన్.

"అనిన జనమేజయుండు కోపోద్దీపితచిత్తుండయి సర్పయాగంబు సేయ సమకట్టె."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూలములో మంత్రులు 'విశ్వస్వాయదనంతరం' అని చెప్పిరేగాని, "ఏకవిప్రసంబోధన", "అనేక భూసురాపాదితసర్పయాగము" ఇత్యాది భూసుర ప్రశంస లేనేలేదు. పై రెండుపద్యములలోని సంబోధనయు లేదు. నన్నయ యిచ్చటఁదన ప్రభువగు రాజరాజుకూడజనమేజయుఁనివలె భారతవంశీయుఁడే గావున, నాతనిని గీర్తించు నెపమున మూలమున లేకున్నను జనమేజయుని ప్రశస్తినిచ్చట వర్ణించినవాఁడువలెఁగనఁబడుచున్నాఁడు. పై యుత్పలమాలలోని ప్రశంసావాక్యాది యవతారికలోని 'నిజమహీమండల ప్రజఁబ్రీతిఁజెందుచు', 'విప్రకులమునెల్లఁబ్రోచుచుఁ', 'నగ్రజన్ములకు ననుగ్రహమునఁ జాటుకర మహోగ్రహారంబు లిచ్చుచు', 'బహుయాగఫలంబు పరమార్థ మిలఁ' ఇత్యాది రాజరాజు ప్రశస్తి వాక్యములనే దలపించుచున్నది. దీనిని బట్టి పంపకవివలెఁ బ్రత్యేకముగాఁ జెప్పకున్నను, తనప్రభువునే యుత్తమనాయకునిగా మనంబున నిడికొని యాతని 'వర్ణాశ్రమ ధర్మరక్షణ మహోమహిమాది గుణముల'నే ఆయాసందర్భముల నాయారాజుల కాపాదించి కీర్తించుచుండిన ట్లగపడుచున్నది. మూలములో లేక యింతకుఁబూర్వ మితఁడు రాజనరేంద్రునిగూర్చి చేసిన గుణప్రశంసయే యీ జనమేజయునిగూర్చి చేసిన ట్లుండుటయే దీనికి నిదర్శనము. ఇంక నిట్టివి గలవు.

5. తనను వివాహమాడమని యడిగిన దేవయానికి యయాతి యిట్లనుచున్నాఁడు:

"వి ద్ధ్యేనసి భద్రం తే న త్వా మర్హోస్మి భామిని
అవివాహ్యోహి రాజానో దేవయాని పితు స్తవ
వ్యస్తి విప్రాసరాప్తార్షి పురాణ్యపి హి కోపితాఃం."

కాని నన్నయ తెలుఁగులోఁ దన కాదర్శపురుషుండగు నాయకుని గుణకీర్తనంబున కీసందర్భము నెట్లుపయోగపఱచుకొనినాఁడో చూపుఁడు. తెలుఁగులో యయాతి ధర్మబద్ధుఁడు, ధర్మరక్షకుఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"క్షత్రియకన్యకల బ్రాహ్మణులు వివాహంబగుదురుగాక, యధర్మోత్తరంబుగా క్షత్రియులు బ్రాహ్మణకన్యకల వివాహం బగుదురే నీపలుకులు ధర్మవిరుద్ధంబులు. మఱియు సర్వవర్ణాశ్రమధర్మంబులు సంకరంబులుగాకుండ రక్షించుచున్న యేన యిట్టి యధర్మంబున కొడంబడితినేని జగత్ప్రశ్నోత్తి విపరీతంబగు" అని చెప్పినాఁడు. క్రింద గీటుగీచిన భాగమునంబలి యర్థమునకు సరియైన భాగము మూలమున లేదు సరిగదా, ఆందలి యయాతి స్వధర్మరక్షణముకంటె విప్రశాప మున కెక్కుడు భయపడినట్లు తెలియుచున్నది. నన్నయ యాతని ధర్మపరత్వము, ధర్మరక్షకత్వమునుగూడ సాధించినాఁడు. తన వైదిక ధర్మపరత్వమును ప్రకటించినాఁడు.

6. జనమేజయుఁడు సేయు సర్పయాగమునకు, ఆస్తీకుఁడు "వాసుకిప్రముఖుల నెల్ల నాశ్వాసించి సకలవేదవేదాంగపారగులయిన విప్రవరులతోడం జనుదెంచి స్వస్తివచనపూర్వకంబుగా జనమేజయు నిట్లు స్తుతించెనని తెలుఁగునఁ గలదు.

"రజనీనాథకులైకభూషణుఁడవై రాజర్షివై ధారుణీ
ప్రజనెల్లన్ గయతోడ ధర్మచరితం బాలించుచుం దొంటి ధ
ర్మజు నాభాను భగీరథున్ దశరథున్ మాంధాతృరాముర్ఘు
విజయుం బోలితి సద్గుణంబుల జగద్విఖ్యాత పారిక్షితా."

సంస్కృతమున—

"తత స్స వాసుకే ర్ఘోర మపనీయ మనోజ్వరం
ఆధాయ చాత్మనోంగేషు జగామ త్వరితో భృశం
జనమేజయస్య తం యజ్ఞం సర్వై స్సముదితై ర్గుణైః."

అని యాతఁడు త్వరితముగాఁ బోయిన ట్లగపడుచున్న దేగాని "సకల వేదవేదాంగపారగులయిన విప్రవరులతోడం జని"న ట్లగపడదు. ఈవిశే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మణము నన్నయ స్వయముగాఁ జేర్చినదే. తరువాతి సంభోగనపద్య మునఁ గూడ నన్నయ సొంతకల్పన కొంత కలదు.

7. దుష్యంతుఁడు కణ్వుని యాశ్రమమును ప్రవేశించు సంద ర్భమునఁ జేయఁబడిన యాశ్రమవర్ణనము మూలముననే విశేషముగాఁ జేయఁబడినను, అది ముఖ్యముగాఁ ప్రకృతి సౌందర్యమును వర్ణించు నదిగా నున్నది. కాని నన్నయ తనకభిమతమగు విషయములనే యేరి కొని యిచ్చట పొందుపఱిచినాఁడు.

"ఇట్లు హృదయసుఖావహంబగుచున్న యవ్వనంబులో నరిగి యరిగి యనవరతమహాద్విజపఠ్యమాన పదక్రమవేదధ్వనులును, నవిచ్ఛిన్న హూయమానాగ్నిహోత్ర స్వాహాశబ్దంబులును, నానేకమునిగణప్రణీత వచన విషయవిభాగ వినిర్ణయ న్యాయనిపుణవిద్వత్సంభాషణ ఘో షంబులును, ప్రతిపక్షదుర్వి భేద విచార్యమాణప్రమాణ వేదార్థమీమాం సకగోష్ఠీవివాదనాదంబులునుం జేసి ప్రేయుచున్న.....కణ్వమహా ముని యాశ్రమంబు" గని,

"శ్రవణసుఖంబుగా సామగానంబులు
సదివెసఁ జుకముల చదువు దగిలి
కదలక వినుచుండు కరులయు గరికర
శీతలచ్ఛాయఁ దచ్ఛీకరంబు
కణముల చల్లని గాడ్పాసపడి దానిఁ
బొంది సుఖంబున్న సింహములయు
భూసురప్రవరులు భూతబలుల్ పెట్టి
పెట్టు నీవారాన్న పిండతతులు
కడఁగి భక్షింప నొక్కటఁ గలసి యాడు
చున్న యెలుకలపిల్లుల యొండుసహజ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వైరిస త్త్వంబులయు సహవాస మపుడు .
సూచి మునిశ్రేష్ఠ కెంతయుఁ జోద్య మంచె."

పదక్రమములతోఁ గూడిన వేదపఠనము మొదలగు విశేషణములే గాక మూలమునలేని యర్థముగల యీసీసపద్యమును బుష్యాక్రమవర్ణనాసంపర్భమున మిగుల చమత్కారముగా పొందుపఱిచినాఁడునన్నయ.

8. అంగారపర్ణుఁడు పురోహితవరణాయోగ్యతను గూర్చి యర్జునున కుపదేశించుటలో మూలమునకే

"అనగ్ను యోఽ నాహుశ్రేయో నచ విప్రపురస్కృతాః
యూయం తతో ఽర్షితాస్థ మయాఽవై పాండునందనాః
తస్మా త్తాపత్య యతిక్రంచిన్నృణాం శ్రేయఇహేప్సితం
తస్మిన్ కర్మణి యోక్తవ్యా దాన్తాత్మానః పురోహితాః
వేదే మఙ్గే నిరతాః శుచయః సత్యవాదినః
సంరాత్మానః కృతాత్మానః స్యుర్నృపాణాం పురోహితాః
జయస్య నియతోరాజ్ఞ స్వర్గశ్చ తదనంతరం
యస్య స్యా ద్ధర్మవి ద్వాగ్మీ పురోధాః శీలవాన్శుచిః
పురోహితం ప్రకుర్వీత రాజా గుణసమన్వితం."

అని పురోహితుని గుణములనుగూర్చి విశేషముగాఁ జెప్పఁబడియున్నది. ఈసందర్భమును నన్నయ యుత్సాహపూరితుఁడై రచించుటలో నాశ్చర్యములేదు. తిక్కనకు యుద్ధాదివర్ణనాసందర్భమున వలెనన్నయకు వైదిక ధార్మిక వివయవర్ణనాసందర్భమున నుత్సాహము పెరుగునట్లుగానవచ్చెడిని.

"అనవద్యవేదవేదాంగ విశారదు
జపహోమయజ్ఞప్రశస్తు సత్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచను విప్రోత్తము వర్ణచతుష్టయ
సాధనసఖు సదాచారు సూరి
నేప్యుఁ బురోహితుఁ జేసినభూపతి
యేలు నుర్వీతలంబెల్ల నిందుఁ
బరలోకమునఁ బుణ్యపురులలోకంబులు
వడియు జయస్వర్గఫలము సూవె
రాజ్యమదియు నుర్వరాసురనిరహితుఁ
డయిన పతికిఁ గేవలాభిజాత్య
శౌర్యమహిమవడయ సుపూజనీయ్యు, తా
పత్య నిత్యసత్యభాషణుండ.

"మీరు ధర్మవిదులరు వేదవేదాంగపారగుండయిన భారద్వాజు శిష్యుల రథిలలోకహితులరుం గావునం బురోహితరహితులై యుండఁ దగదు. మఱియుఁ గామప్రవృత్తుండయ్యును మహీపతి మహీసుర వరపురస్సరుం డనునేని నెల్లయుద్ధంబుల శత్రులం జయించు.

"వేదము వేదియుం గలుగు విప్రవరేణ్యుఁ డగణ్యపుణ్యసం
పాది పురోహితుండయినఁ బాపము వొందునె భూపతిం బ్రతా
పోదయ కాన మీదగునుణోన్నతికిం దగుధర్మశీత్వసం
వేదిఁ బురస్కరింపుఁడు పవిత్రచరిత్రు మహీసురోత్తమున్."

అని తెలుఁగునఁ గలదు. ఇచ్చట సమయానుకూలముగా "జప హోమయజ్ఞ ప్రశస్తసత్యవచను విప్రోత్తము" మొదలగు విశేషణము లచే మూలమును పెంచినాఁడు. ఇది తననుగూర్చి మొదటఁ దెల్పఁ బడిన జపహోమతత్పరు, సంహితాభ్యాసు, నిత్యసత్యవచను, ఇత్యాది విశేషణములను దలఁపించుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

9. వెంగీదేశ విభవమును గూర్చిన వర్ణనము మూలములో లేకున్నను స్వీయదేశాభిమానముచే నన్నయ రచించినాఁడు. మూలములో

"స కళింగా నతిక్రమ్య వేగా నాయతగానిచ
మహేంద్రపర్వతం దృష్ట్వా తాపసై రుపశోభితం
గోదావర్యాం తతఃస్నాత్వా తా మతిత్య్య మహాబలః
కావేరీం తాం సమాసాద్య సంగమే సాగరస్యచ."

అని గోదావరీప్రశంసమాత్రమే కలదు. "కతిపయ బ్రాహ్మణ సహితుండై పార్థుం డరిగి పూర్వసముద్రతీరంబున పురుషోత్తమదేవునకు నమస్కరించి మహేంద్రపర్వతంబు సూచుచు"

"దక్షిణగంగనాఁ దద్దయు నొప్పిన
గోదావరియు జగదాదియైన
భీమేశ్వరంబును బెడఁగగుచున్న శ్రీ
పర్వతంబును జూచి యుర్విలోన
ననఘుమై శిష్టాగ్రహారభూయిష్ఠమై
ధరణీసురోత్తమాధ్వరవిధాన
పుణ్యసమృద్ధమై పొలుచు వేగీదేశ
విభవంబుఁ జూచుచు విభుఁడు దక్షి
ణాంబురాశితీరంబున కరిగి దురిత
హారియైన కావేరిమహాసముద్ర
సంగమంబున భూసురేశ్వరుల కభిమ
తార్థదానంబుఁ జేసి కృతార్థుఁ డగుచు."

"ధరణీసురోత్తమాధ్వరవిధాన పుణ్యసమృద్ధ" మని చెప్పటచే నాకాలమున వైదికాచారప్రీతి యీదేశమున నెంత విశేషముగాఁ గలదో స్పష్టమగుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

10. "పలుదెఱంగుల పిండివంటలుఁ బప్పుకూడును నేతిగం
డలు గుడంబు దధిప్రపూర్ణఘటంబులుం గొనివచ్చి యీ
నలఘు సత్త్వుఁడు మారుతాత్మజుఁ డన్నిటన్ గతభేదుఁడై
బలము గల్గి కడంగె నప్పుడు బ్రాహ్మణార్థము నేయఁగాఁ."

"ఇట్లు భీమసేనుం డిష్టాన్నభోజనంబునం దృప్తుండయి."

భీముఁడు చేసిన యిష్టాన్నభోజనము "బ్రాహ్మణార్థ"మనుట (బ్రాహ్మణుని ప్రయోజనముకొఱకు అని) అర్థమైనను ఇట్టి విశేషప్రయోగములుగూడ నీతని వైదికతాప్రవణంబును దృష్టినే వ్యక్తము చేయుచున్నవి.

ఇట్లు నన్నయ్యకుఁ బూర్వమునను, సమకాలమునను గల పరిస్థితులాతని యవతారికలో నెంతవఱకు సూచితములైనవో భారతరచనయం దాతని దృక్పథంబెట్టిదో పరిశీలించియున్నాము. ఇఁక నన్నయ తరువాతికాలపు పరిస్థితులు, నన్నయచే నసంపూర్తిగ విడువఁబడిన భారతరచన, మరల తిక్కనార్యునికాలమువఱకు నెవ్వరిచేతను జేపట్టఁబడకుండుటకుఁగల కారణములను, తిక్కనకాలస్థితి యాతని యవతారికయం దెంతవఱకు సూచింపఁబడినది తెలిసికొనవలసియున్నది.

నన్నపార్యుఁడు భారతాంధ్రీకరణవిషయకమగు సభ్యంతరముల నన్నిటిని దాఁటి నారాయణభట్టు సహాయముచేతను, రాజావలంబనము చేతను భారతిభారతీసముద్రముఁ దటియంగ నీఁదమొదలుపెట్టెనేగాని తాను దుదిముట్ట నీఁది యవలిపారమును బొందలేకపోయెను. నుతతఁడు సూచించినట్లుగా నెట్లో "విధాతృన"కే అనఁగా తిరువాత సుమారు 200 యేండ్లకువచ్చిన "కవిబ్రహ్మ"కే యెట్లో సాధ్యమైనదిగాని యితరులకు అగస్త్యాదులకుఁగూడ దానిం దరింప సాధ్యము కాలేదు. ఇది



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యిట్లగుటకు నాయా దేశకాలపరిస్థితులుగూడ నెంతేవఱకుఁ గారణములై యుండినవో పరిశీలింతము.

## నన్నయ తరువాతి కాలస్థితి

చాళుక్యకులాలంకారుఁడగు రాజనరేంద్రుని తరువాత నాతని వలె నంత శ్రద్ధతో నీయుద్యమమును ప్రోత్సహించెడివారు లేకయుండుదురు. ఆకారణముచే నీయాంధ్రీకరణోద్యమమునకుఁ బ్రతిస్పర్ధులై నిలిచి యింతకుఁబూర్వమే 'భూరరణము' సల్పిన వారి వాదబలమే మరల ప్రబలము కాఁ జొచ్చియుండును. ఒక ప్రభువు తన యనుచరులలోఁ గొందఱికిష్టములేని కార్యమును బలవెట్టి తనయధికారబలముచేఁ గొనసాగించికొనినను, ఆతఁడు గతించిన వెంటనే ప్రతికక్షులలోనివారు తరువాతిప్రభువును దమపక్షమునకుఁ ద్రిప్పికొనయత్నించి వెనుకటి కార్యమునకు విఘాతము కలిగించుటకు యత్నించుచుందురు. రాజనరేంద్రుని యనంతరము నాతని యాస్థానమున నట్టి ప్రయత్నములు జరిగియుండును. ఇది యిట్లుండ రాజనరేంద్రుని పిదప నాతనికుమారుఁడగు మొదటికులోత్తుంగచోడదేవుఁడు క్రీ. శ. 1063 మొదలుకొని 1112వ సంవత్సరమువఱకుఁ బరిపాలనముచేసెను. వీనికిఁ బూర్వము రెండు తరములనాఁడే వీరికిచోళులతోడి సంబంధ మేర్పడినది. అప్పటి రాజేంద్రచోళుని పేరు చోళరాజుల కూఁతుళ్లనే వివాహమాడుచు వచ్చుటచేసి యీ చాళుక్యులకు వేఁగిదేశమునందుకంటె చోళదేశముపై నభిమానము హెచ్చుకాఁజొచ్చెను. రాజరాజు తనమేనమామయగు రాజేంద్రచోళుని కుమార్తెను అమ్మంగదేవిని వివాహమయ్యెను. ఈతని కుమారుఁడును చోళకన్యక యగు మధురాంతకదేవిని బెండ్లియాడి చోళదేశముమీఁదనే యధికారముగలవాఁడై యద్దానిని జయించినపిదప రాజధాని నచ్చటికి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మార్చికొనెను. అప్పటినుండియు నీ వేఁగిదేశ మచ్చటిరాజులచే నియమింపఁబడిన పాలకుల యధికారమునకు నిలయమయ్యెను. పూర్వ చాళుక్యులకు పశ్చిమచాళుక్యులకు జరిగిన యుద్ధములలో నీవేఁగిదేశము కొంతకాలమునకు పశ్చిమ చాళుక్యుల వశమైనట్లున్నది. ఆటు పిమ్మట కాకతీయరాజులవశ మైనది. మొత్తముమీఁద రాజనరేంద్రుని తరువాత నచిరకాలములోనే యీ వేఁగిదేశమున సారస్వతాభివృద్ధికిఁ దగిన రాజకీయవాతావరణము, శాంతియు, స్థిరప్రభుత్వమును లేకుండెను. 12వ శతాబ్దమున నీదేశము భిన్నమతకల్లోలములకుఁ దావలంబమైనది. ఒక వైపున రామానుజుని వైష్ణవమతము విజృంభించి వీరవైష్ణవమై తెక్కిన మతముల నణఁగఁద్రొక్కి యత్మించుచుండెను. మఱియొకవైపున వీర శైవమతము బయలుదేఱి జైన బౌద్ధమతములతోపాటు వైదికమతము నకుఁ గూడఁ బ్రతిస్పర్ధియై తద్వ్యాపనమును ప్రతిఘటింపఁజొచ్చెను. పండ్రెండవ శతాబ్ది మధ్యభాగమున మూఁడవతైలపుఁడను చాళుక్య రాజునకు సేనాపతియైయుండిన బిజ్జలుఁడు ఆతనిపై నెదురు దిరిగి చాళుక్యరాజ్యము నాక్రమించికొని తాను జైనమతాభిమానియైనను, వీరశైవమతమగు లింగాయతమతమును బయలుదేఱదీసిన బసవేశ్వరునికి మంత్రిపదవినిచ్చి యాతని సైన్యాధ్యక్షునిగను, ధనాగారాధ్యక్షునిగను నియమించుటయు, నీయధికారముతో నీకఁడు తన మతవ్యాప్తికై రాజ్యమండలి ధనాధికారముల నుపయోగించుటచే, బిజ్జలునికి నీతనికిఁ గలిగిన వైమత్యము కారణముగా దేశ మొక భయంకరమగు మత యుద్ధమున మునుంగవలసివచ్చెను. ఇట్టి మతకల్లోలములతో నిండి శాంతిలేని యీ కాలమున వైదికమతమున కవలంబనము తగ్గుటచేతను, రాజరాజు తరువాతికాలమునందలి రాజనరేంద్రపాలకుల కీవాఙ్మయమున నంత యాదరము లేకుండుటచేతను, నన్నయ మొదలుపెట్టిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్యాసభారతాంధ్రీకరణమును తుదముట్టించువారు లేకపోయిరి. రాజా నలంబనము, మనశ్శాంతి, చిత్తస్థైర్యము, భాషాపాటవము, పాండిత్యము, మతాభిమానము, మిత్రులప్రోత్సాహము మొదలగునవెన్నియో సమకూడుటచే నన్నయ యద్దాని నిర్వహింపఁగలిగెను. చాళుక్యుల యధికారబలము, నీదేశమువై నాదరము సన్నగిలుట, అన్యమతములు దేశమునఁ బ్రబలి మతనైమ్మ్యములు పెరుఁగుట, సామ్రాజ్యాధికారుల దుర్బలత్వముచేఁ జిన్నచిన్న మండలాధికారులు దేశము నాక్రమించుకొనవలయునని చేసెడి ప్రయత్నములుమూలమున దేశ మల్లకల్లోలముగా నుండుట, ఈ మొదలగు కారణములచే 11 వ శతాబ్దిమధ్యభాగమునుండి 12 వ శతాబ్ద్యంతిమభాగమువఱకు దేశస్థితి సారస్వతాభివృద్ధి కనువై యుండలేదు. మనమెఱింగిన యూకాలమునాఁటి కవులై నను వేఁగిదేశమునందలివారుగాక దక్షిణదేశమందలివారో లేక కాకతీయరాజ్యప్రాంతపువారో యయియున్నారు. పలువురు రాజులో, మండలాధిపతులో లేక వారి మంత్రులో యై యున్నారు. నన్నెచోడుఁడు కావేరీతీరమందలి యొరయూరు రాజధానిగాఁగల చోళమండలాధిపతియై యున్నాఁడు. ఈతఁడు శైవమతాభినివేశము కలవాఁడై మల్లికార్జునుని గురువుగాఁబడసి గురువునే సర్వేశ్వరునిగా భావించి యట్టి యభేదబుద్ధితోఁ కుమారసంభవమును రచించినవాఁడగుటచే తరువాతికాలమున పాల్కురికి సోమనాథాదులచే వృద్ధినొందింపఁబడిన యాంధ్రదేశమందలి శైవవాఙ్మయశాఖ కీతఁడు మొదటివాఁడుగాఁ గనఁబడుచున్నాఁడు. ఈతఁడు నన్నయకుఁ దరువాతివాఁడే యైనను వీరశైవుఁడగుటచే నీతనికివైదికమతమందుఁగాని, తద్వ్యాప్తికొఱకుఁగాఁ బ్రారంభింపఁబడిన భారతాంధ్రీకరణమునఁ గాని యాదరము లేకపోయి యుండును.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇక నన్నయతిక్కనల మధ్యకాలమున నున్న వారిలోఁ బ్రసిద్ధ పురుషుఁడని చెప్పఁదగినవాఁడు మంత్రి భాస్కరుఁడు. తిక్కనాదులీతనిని బ్రసిద్ధకవిగాఁ జెప్పినను, రామాయణ కర్తయని చెప్పకపోవుటచే, రామాయణకర్తృత్వ మీతనియం దారోపించుట విషయమున భిన్నాభిప్రాయములు కలవు. అయిననట్టి ప్రసిద్ధకవియనువాఁడు నన్నయ మొదలుపెట్టి మధ్యను నిలిపివేసిన భారతామ్నాయమునే గైకొని తెనిఁగింపక, యద్దానిని తన మనుమనికి నిలిపివేయఁదలఁచినవాఁడువలెఁ దాను రామాయణమును జేపట్టుటకుఁ గారణమేమై యుండును? రాజరాజు గతించిన పిదప నన్నయ భారతము రచించెనను ప్రసిద్ధియేగాని యాతని గ్రంథమునకు దేశమునఁ బ్రచారము లేకయుండవచ్చును. కావున నాంధ్రీకృత భారతము నీతఁడు చూచియుండకపోవచ్చును. ఇంతేకాక మంత్రిభాస్కరుని కుమారుఁడగు తిక్కభూపాలుఁడు వైష్ణవమతావలంబకుఁడై పాకనాము, కమ్మనాడు మొదలగు దేశములలో వైష్ణవమతవ్యాప్తికిఁ దోడ్పడుచు, కాంచీపురమునందలి వరద రాజస్వామియం దత్యంతభక్తిగలవాఁడై యనేక విష్ణ్వాలయములను నెలకొల్పినట్లు తెలియుచుండుటచే, తండ్రియగు మంత్రి భాస్కరుఁడును గొంతవఱకు వైష్ణవసుతాభిమానము కలవాఁడైయుండెనని తలంపఁదగును. ఆ కారణముచే నీతఁడు వైదికమతవ్యాప్తికిఁ దోడ్పడుభారతమును విడిచి, వైష్ణవసుతోద్బోధకమగు రామాయణము నాంధ్రీకరింపఁ దొడంగియుండును. తిక్కభూపాలుఁడైనను వైష్ణవమతమునం దభిమానముకలవాఁడై యున్నను, తిక్కనమతములందు ద్వేషబుద్ధిలేక పరసుత సహనము కలవాఁడై యుండెను. కవితిక్కన యన్నలో హరిహరులకు భేదమే లేదని తలంచుటచే నద్వైతభావమే కలవాఁడై, మరల నన్నయ భారతమును చేపట్టి తెనిఁగింప దొరకొనెను. దేశమున నూతనమత



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కర్తలు బయలుదేఱి నూతనమతములను వ్యాపింపఁజేయుచున్న కాలమున వారి బోధనలచే నాకర్షింపఁబడినవారిలో నొక్క-కుటుంబమునసే కొందఱి కొకమతమందును, మఱికొందఱికి మఱియొక మతమునందును ప్రీతి విశేషమై యుండవచ్చును. కావునసే మంత్రిభాస్కరుఁడును, తిక్కభూపాలుఁడును వైష్ణవమతమునం దభిమానము కలవారైయుండ, తిక్కనసోమయాజి ప్రాచీనంబగు వైదికమతమందే తాత్పర్యము గలవాఁడై యున్నచో నాకాలమున నది యొకవింతకాదు. ఇట్లు భారతము పూర్తికాకుండ రామాయణాంధ్రీకరణము ప్రారంభింపఁబడుటకు దేశస్థితి, మతభేదములుసే కారణములుగా గ్రహింపఁదగియున్నవి.

ఆకాలములో భారతమును వదలి రామాయణమును జేపట్టిన వారిలో కోనబుద్ధభూవిభుఁడు, ఆతనికొడుకులనుకాచవిభుఁడు, విట్ఠలరాజు ననువారలుగూడఁ గాననచ్చుచున్నారు. వీరు రామాయణమును గద్యపద్యాత్మకంబుగఁగాక ద్విపదకావ్యముగ రచించినారు. కోనబుద్ధరెడ్డి తండ్రి విట్ఠలధరణీశుఁడని ద్విపదరామాయణమునసే గనఁబడుచున్నది. ఈ విట్ఠలనాయఁడు రుద్రమదేవికాలములో కాకతీయసామ్రాజ్యమునం దొకభాగమున కాధిపత్యము వహించిన కోన గన్నారెడ్డికి సోదరుఁడై యాతనియొద్ద సేనాపతిగానుండెను. ఈతనియన్న శైవమతాభిమానము కలవాఁడైయుండ, నీతఁడు తనపేరునపుఁ దగినట్లుగా వైష్ణవమతాభిమానము కలవాఁడువలెఁ గనఁబడుచున్నాఁడు. ఈ కారణముచేఁగావలయు నీతనిపుత్రుఁడగు బుద్ధారెడ్డికూడ వైష్ణవమతాభిమానము కలవాఁడై రామాయణమును దేశీయచందమున-ద్విపదగాఁరచించి తనతండ్రి కంకితమొనర్చుట తటస్థించినది. కాకతీయ రాజ్యము మొదట జైనమతమునకు పిదప వీరశైవమునకు నవలంబనంబైయుండెనేగాని వైష్ణవమతమున కంతగాఁ బోటిచ్చిన ట్లగపడదు కాని మొదటిప్రతాప



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రుద్రునికాలమున సురుమల్లికార్జునపండితారాధ్యుల శిష్యుడైన సోమనాథుడు బసవపురాణము, పండితారాధ్య చరిత్రము, మొదలగు గ్రంథముల రచించి, వైష్ణవమునకు, వైదికమతమునకు విరుద్ధంబగు వీరశైవమును సామాన్యజనుల కందుకు సుబోధంబగుటకుఁగాను సంస్కృతవృత్తంబులను వదలి దేశీయంబగు ద్విపదలో జనులెరుంగగ రచించి బోధించినవాఁడగుటంజేసి, యద్దానికి పోటీగా నించుక తరువాతి కాలమున కొంతవైష్ణవాభినివేశముగల బుద్ధరాజు రామాయణమును ద్విపదగా రచించియుండును.

బుద్ధభూవిభుఁడు రచించిన రామాయణమునకు రంగనాథరామాయణమను పేరువచ్చుటకు రంగనాథుఁడను నాతఁడొక్కఁడాగ్రంథమునకు ప్రతివ్రాసికొని దానిపైఁ దనపేరు వ్రాసికొనియుండుటయు, ప్రాచీనపుతాటియాకు ప్రతులు కొన్నింటిపైఁ గనఁబడు నీతని పేరునుబట్టి యది రంగనాథుని రామాయణమని యవిమర్శంబుగ నొక ప్రతీతి దేశమున వ్యాపించుటయునే కారణమైయుండునేమో యని యిటీవలఁ గనుగొనఁబడిన తంజావూరు సరస్వతీ మహల్‌లోని రంగనాథ రామాయణము యొక్క ప్రాచీనములైన తాటియాకు వ్రాతప్రతులనుబట్టి యూహింపఁదగియున్నది. ఇట్లు ప్రసిద్ధులై, పేరుప్రతిష్ఠలుగల కవులఁదమతాభినివేశమునకు లొంగినవారై యేదో యొకవిధముగ వైదికమతమం దాదరము లేనివారే యగుటచే నన్నయ తరువాత సుమారు రెండువందల యేండ్లవఱకు భారతాంధ్రీకరణము పూర్తియగుట తటస్థింపలేదు.

ఈమధ్యకాలమున మిగిలిపోయిన ప్రసిద్ధకవులలో నధర్వణుఁడొక్కఁడున్నాఁడు. ఈతఁడు తిక్కనకుఁ గొంచెము పూర్వుఁడో సమకాలికుఁడో యని చెప్పఁదగియున్నాఁడు. నన్నయ తరువాత నన్నయ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యంతవాఁ డీతఁడని లోకప్రసిద్ధిగలుగుటచే నీతఁడు ద్వితీయాచార్యుఁ డని చెప్పఁబడుచున్నాఁడు. ఈప్రసిద్ధికిఁ దగినకారణమును లేకపో లేదు. వీలయిన నన్నయతరువాత నాతఁడు మొదలుపెట్టిన యుద్యమమును లేదా గ్రంథమును కొనసాగింపవలయునని తలఁచి కృషిసల్పిన వారిలో తిక్కనకుఁ బూర్వమితఁడొక్కఁడే కనఁబడుచున్నాఁడు. భారతమున నన్నయ రచించిన మొదటి మూఁడుపర్వములుగాక తరువాతి విరాటోద్యోగ భీష్మపర్వము లీతఁడు రచించిన ట్లగపడుటచే నన్నయయుద్దేశమును గొనసాగింపఁ బూనుకొనినవాఁడువలెనున్నాఁడు. ఈతని పుట్టుక పూర్వోత్తరములనుగూర్చి తెలిసికొనుట కాధార మేమియు లేదుగాని యీతఁడు జైనుఁడైయుండునని మాత్రము కొందఱు తలంచుచున్నారు. ఈతఁడు త్రిలింగ శబ్దానుశాసనమను మఱియొక లక్షణగ్రంథమును రచించియుండుటచేఁ గారికావళి యిటీవలి కాలమున మఱియొకరిచే రచింపఁబడిన గ్రంథముగాఁ దలంపఁబడుచున్నది. వీనిలో నేదియునుగూడ, కొంచెమించుమించుగా సమకాలమున రచింపఁబడినదగుటచేతనో, కేతన దృష్టిపథమునఁ గూడఁ బడినట్లు కనఁబడదు. ఈతఁడు రచించిన భారతమైనను జైనమతానుకూలముగ రచింపఁబడుటచేతనో యేమో, విశేషప్రచారములేక యుండినట్లున్నది. ఇంతలో నద్వైతమతానుకూలముగఁ దిక్కనసోమయాజి రచించి భారతభాగము పైకివచ్చుటచే దాని కాదరములేక కాలక్రమమున రూపుమాసిపోయి యుండును. మొత్తముమీఁద నన్నయ యాంధ్రీకరింప మొదలుపెట్టిన భారతమును బూర్తిచేయవలయునను తలంపాతని తిరువాత సుమారు రెండువందల యేండ్లవఱకు నెవ్వరికిఁ గలిగినట్లు కనఁబడదు. మఱియొక విశేషమేమనఁగా సీ పదుమూఁడవ శతాబ్ది మధ్యకాలమున భారతాంధ్రీకరణవిషయమున తలం పొక్క-



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనకేగాక మఱియొక యథర్వణునికిఁగూడఁ గలుగుటచే నద్దాని కప్పు డనువగుపరిస్థితు లేర్పడియుండునని యూహింపఁ దగియున్నది. దేశములో బయలుదేఱిన భిన్నమతముల పరస్పరవైమ్యుము, స్పర్ధ, కొంతవఱకు తగ్గి యద్వైతమతమునందుఁ గొంతయభిమానమేర్పడు కాలమునచ్చినది. నుతసాంఘికస్థితి మాఱిపోవుటకుఁ బ్రారంభించినది. పౌరాణికమతము మరలఁ దలయెత్త మొదలుపెట్టినది. న్యాయధర్మ శాస్త్ర విషయకములను నిబంధనగ్రంథము లనేకములు వ్రాయఁబడఁ జొచ్చినవి. కావునసే విజ్ఞానేశ్వరీయమను ధర్మశాస్త్ర గ్రంథమును కేతన యాంధ్రమున రచించుట తటస్థించినది. ఇట్టికాలమునసే తిక్కన సోమయాజి నన్నయ వదలివేసిన వ్యాసభారతమును మరలఁ జేపట్టి యాంధ్రమున రచించుటయు సంభవించినది.

నన్నయతరువాత రెండువందల సంవత్సరములవఱకు భారతరచన నెవ్వరునుజేపట్టకుండుటకాతనిచే రచింపఁబడినభాగమైనను ప్రచారమున లేకుండుటయు మఱియొక కారణ మనుచున్నది. కావునసే నన్నయను గూర్చిగాని యాతని భారతమునుగూర్చి గాని యాతని తరువాత తిక్కనకాలమువఱకు నెవ్వరును బ్రశంసించినవా రగపడరు. చూచిన వారు, చదివినవారులేరు. తిక్కనయైనను బ్రథమమునఁ దాను రచించిన నిర్వచనోత్తర రామాయణమున నన్నయప్రశంస యేమియుఁ జేసిన వాఁడు కాఁడు. ఆంధ్రభామ కాదికవియని, ఆంధ్రభాషావాగనుశాస నుఁడని తరువాత నంత ప్రసిద్ధిగాంచిన నన్నయపేరైన నెత్తలేదు.

"హరిహరపద్మజర్భవులను నాదికవీంద్రుల నూత్నసత్కవీశ్వరు లను భక్తిఁగొల్చి" యున్నాఁడు. ఆయాదికవులలో (వాల్మీక్యాదులలో) గాని, నూత్నసత్కవీశ్వరులలో గాని నన్నయ కూడ నుండెనో లేదో చెప్పలేము. ఆకాలమున నన్నయరచించిన భారతభాగము విశేష



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముగఁ బ్రచారములోనుండి, యంచఱచేఁ జనువఁబడుచు నాంధ్రావళికి మోదమొసంగూర్చుచునే యున్నచో, తిక్కన తాను స్వయముగా నద్దానిం జదువుటచేతనే కవితావిలాస పిస్తరమహనీయుఁడై నెగడినచో, నాయాదికవియగు నన్నయ నామమునైన నొకసారి తన మొదటిగ్రంథమున స్మరింపకుండునా? ఉత్తరరామాయణరచనకుఁ బూర్వము భారత భాగమును జదివియున్నచోఁ గొఱవడియున్న యీ పంచమవేదమును ముందు పూర్తిచేయఁ గడంగక రామాయణము సేలచేపట్టునా? ఇంకనా తఁడు యజ్ఞము చేయలేదనిగాని, కవితాసామర్థ్యము చిక్కలేదనిగాని చెప్పుట యుక్తిసహితముగా గనఁబడదు. ఆల్లెయైనను, ఉత్తరరామాయణమున నాతనిఁ జేర్చుకొనకుండుటకుఁ గారణ మగపడదు. ఇఁకఁ దాను భారతరచనకుఁ గడంగినపుడైనను నన్నయ భారతమును స్వయముగాఁ జదివి యాతని కవితాపద్ధతులందును, రచనావిశేషములందును, నత్యంతాదరము కలవాఁడువలె నా భారతరచననుగూర్చి కాని, తద్రచయితెయొక్కగొప్పతనమునుగూర్చి గాని యేమియుఁ జెప్పక, భారతమును మాత్రము విశేషముగాఁ బొగడుచు,

"ఆచరణీయసారవివిధార్థగతిస్ఫురణంబు గల్గి య
స్తోదకపర్వనిర్వహణ సంభృతమై పెనుపొందు"

యుండునని పద్యమున రెండుపాదములలో భారతగ్రంథ ప్రశంసయే చేసి,

"అం దాదిదొడంగి మూఁడుకృతు లాంధ్రకవిత్వవిశారదుండు వి
ద్యాదయితుం డొనర్చె మహితాత్ముఁడు నన్నయభట్టు దక్షతన్."

ఆ భారతమున మూఁడుపర్వములు ఆంధ్రకవిత్వ విశారదుండగు నన్నయ భట్టు ఆంధ్రభాషలో రచించెను అని మాత్రమే చెప్పినాఁడు. విద్యా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దయితుండు, 'మహితాత్ముఁడు' అనునవి నన్నయనుగూర్చిన విశేషణములు గానియాతనికృతిని గూర్చినవి గావు. ఆ కృతియందు, నా కవితయందును విశేషాదరమును వ్యక్తపఱుచుటలేదు. ఆంధ్రమున మొదటనుద్గ్రంథమును రచించినవానిని ఆంధ్రకవిత్వ విశారదుండనుటలో విశేషములేదు. తాను రచింపంబూనిన గ్రంథభాగమునుగూర్చి మొట్లు చెప్పుకొనినాఁడో చూడుఁడు:

"హృనయహ్లాది చతుర్థ మూర్జితకథోపేతంబు నానారసా
భ్యుదయోల్లాసి విరాటపర్వ మట యుద్యోగాదులంగూడఁగా
బదుసేనింటిఁ దెనుంగుబాస జనసంప్రార్థ్యంబులై పెంపునఁ
దుదిమట్టన్ రచియించుటొప్పు బుధసంతోషంబు నిండారఁగన్."

"కావున భారతామృతము కర్ణపుటంబుల నారఁగ్రోలి యాంధ్రావళి మోదముం బొరయునట్లుగ" రచింపఁబూనినాఁడు. నన్నయభాగమునూడఁ జదివి యాంధ్రావళి యిట్టి యానందమును బొందుచున్నచోదానినిగూర్చి యించుకైనఁ జెప్పఁడాఁ? నన్నయభాగమును జదివి తానట్టియానందమును బొందితిననియైన జెప్పఁడా. ఏమియుఁ జెప్పలేదు. తనకు వైదికమార్గమునందుఁ గల యభిమానమునుగూర్చి, తనకుఁ బ్రత్యక్షమైన యిష్టదైవత మెవ్వనిచెప్పినట్లుగా, నిట్లు తెల్పినాఁడు.

"వైదికమార్గనిష్ఠ మనువర్తనముం దగ నిర్వహించుచు
న్నేదము లేని భక్తి నతినిర్మలవృత్తిగఁ జేయుచుండ మ
త్పాదనిరంతర స్మరణ తత్పరభావము కల్మి నాత్మ స
మ్మోదముఁబొందఁ గావ్యరసముం గొనియాడుచునుండు దెప్పునన్."

ఇట్లో వైదికమార్గమునందలి ప్రీతియు, పంచమవేదంబగు భారతము మూలముగా నా మతమునందలి ధర్మైకతత్పరతను వ్యాకింపఁజేయు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుద్దేశమును, చాళుక్యప్రభువు లొనర్చిన మహాకార్యమునందలి గౌరవమును, వారి ప్రోత్సాహమున భారతాంధ్రీకరణకార్యమునకుఁ బూనిన నన్నయయందలి భక్తియుఁ గారణములుగాఁ దా నొనర్చిన మూఁడుకృతులను వదలి తిక్కన తికిక్కన పర్వముల నాంధ్రమున రచింపఁబూనిన ట్లూహింపఁదగియున్నది. అంతేకాని నన్నయ రచించిన భాగమును సంపాదించి, మాచి చదివి యానందించి, దానిమూలమున నే కవితావిలాసవిస్తర మహనీయుఁడై మిగిలిన భాగమును బూరించినట్లు తోఁచదు.

## ఆరణ్యపర్వశేషపూరణప్రశంస

తిక్కన నన్నయ వ్రాసిన గ్రంథభాగమును జూచినాఁడన్నచో నన్నయ మూఁడుకృతులు సంపూర్ణముగా వ్రాసియుండిన -భాధలేదుగాని, యట్లుగానిచో, రాజ్యతంత్ర మవలీలగ నడిపి పరదేశములకేగి రాజులను మెప్పించి పరమతముల ఖండించి దిగ్విజయముగాంచి యత్యంతమేధావంతుఁడును, ధైర్యస్థైర్యములు గలవాఁడు ననిపేరుగాంచిన తిక్కన యరణ్యపర్వభాగమును బూర్తిచేసినచో నృత్యువువాతఁ బడుదునేమో యను భయముచేఁ బిఱికిపందవలె వెనుదీసినాఁడని చెప్పవలసివచ్చును. తిక్కన నన్నయభారతమున మూఁడుకృతులు సంపూర్ణముగా నుండుటనుజూచి నాలవకృతి ప్రారంభించినాఁడన్నచో రాజమహేంద్రవరమునఁగల మూలప్రతి నీతఁడెట్లో విశేషప్రయత్నముచేసి సంపాదించి ప్రత్యంతరము వ్రాయించకపుండఁ దిరిగి పంపినాఁడనియో, లేదా, యే గణపతిదేవుని యాస్థానమునకుఁ బోవు సమయమునలో రాజమహేంద్రవరమునకుఁ బోయి యాప్రతిని జూచి వచ్చినాఁడనియో చెప్పవలెను. కాని దేశమున నసేకప్రతులున్నవనియు, నా ప్రతులన్ని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టిలో మూడుకృతులు సంపూర్ణముగా నున్నవనియుఁ జెప్పినచో తిక్కన తరువాత నేఁబది యఱువది సంవత్సరములలో నెట్టాప్రెగ్గడ చూచుసరికే దేశమునఁగల ప్రతులన్నటిలో నొక్కభాగము మాత్రమే మహాత్తుగా శిథిలమైనదనుట విశ్వాసపాత్ర మెంతమాత్రముగాదు. ఎట్టాప్రెగ్గడకు దొరకిన ప్రతిలోఁ గొంతభాగము పోయియుండెననినచో, నన్నయ్య వ్రాసిన భాగము తరువాతనైన దొరకవలసినదే గదా. దీనినిబట్టి నన్నయ యరణ్యపర్వము పూర్తిగాకుండ వ్రాసి చనిపోఁగా, నాతని తరువాత నాగ్రంథము నాదరించి ప్రత్యంతరములను వ్రాయించి వ్యాప్తిలోనికిఁ దెచ్చువారు లేకుండుటచే, తిక్కన యీ భారతప్రతిని జూడనేలేదనిగాని, దేశమున దానికి ప్రచారములేకుండుటచే, నొక్కఁ డే ప్రతియుండఁగా నద్దాని నెట్లో తిక్కన చూచి, యందు మూఁడు కృతులు సంపూర్ణముగా నుంటచే నాలవపర్వమును మొదలుపెట్టి పూర్తిచేయఁగాఁ, గొంతకాలమున కాప్రతియందలి చివరభాగము శిథిలమైపోఁగా నెట్టాప్రెగ్గడ దానిని బూరించెననికాని, లేదా, తిక్కన యసంపూర్ణగ్రంథమునే చూచినను మతిభ్రమణ భయముచే నాభాగమును బూర్తిచేయక ఐదలివేసెననికాని, మూఁడువిధములుగా మనము తలంపవసియున్నది. ఇందు మూఁడవదానికంటె రెండవది, రెండవదానికంటె మొదటిది సంభావ్యంబై బలవత్తరముగా నున్నట్లు తోఁపక పోదు. ఏది యెట్లున్నను, ఆరణ్యపర్వమును నన్నయ సంపూర్ణముగా రచించెననియు, మూఁడుపర్వములు దేశమున బాగుగా ప్రచారములో నుండఁగా, తిక్కన యొకప్రతిని జూచి నాలవపర్వము మొదలుపెట్టిభారతమునంతను పూర్తిచేసెననియు, నాతని తరువాత నలుబదియేండ్లకు నరణ్యపర్వమునఁదుదిభాగమునుమాత్ర మచ్చటచ్చట క్రిమిచ్ఛన్నమై శిథిలముకాఁగా నెట్టాప్రెగ్గడ నన్నయపేరఁ బెట్టి యాశిథిలభాగము నచ్చటచ్చట



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పోయిన వర్ణనములను, పదములను, పాదములను స్వయముగా నతికి తద్ర
చనయకా నారణ్యపర్వశేషమును పూరించెవనియుఁ జెప్పుటమాత్ర
ము సమంజసముగాఁ గనఁబడదు. నన్నయభావములు, పదగుంఫన
ములు, వాక్యవైఖరి, అక్కర వృత్తప్రయోగము, మొదలగు రచనా
రీతులెన్నియేని యీభాగమునఁ గనఁబడుచున్నవి గావున నీభాగము
కూడ నన్నయ రచించినదే; వర్ణపద పాదముల పూరణము మాత్రమే
యెట్టాఁపెట్టగడచేసిన పూరణమనుటయు నెంతమాత్రము యుక్తియుక్త
ము కాదు. ఏలయన నెట్టాఁపెట్టగడయే "తద్రచనయకా" పూరించితి
నని వ్రాసికొనినాఁడు. ఒకపర్వములో చివర కొద్దిభాగము మాత్రమే
కొఱవడి యుండుటచేతను, తక్కిన పర్వములన్నియు తిక్కనార్యుఁడు
రచించియుండుటచేతను, ఆ స్వల్పభాగముకూడ నన్నయపేరనే యుం
డుట యుక్తమని తలంచి యాతని రచనయే యనుకరించి పూర్తిచేయు
టకు యత్నించి, యట్లేచేసితినని చెప్పుకొనియున్నాఁడు. ఇప్పుడు
మనము చూడవలసిన దేమనఁగా నీయనుకరణ ప్రయత్నములో "తద్ర
చనయకా"—నన్నయరచనయే యని చూపించుటలో నీతఁ డెంతవఱకు
నెగ్గినాఁడు? ఎక్కడ నే భేదము లేక నన్నయ యేదృష్టితో భారత
రచనను మొదలుపెట్టి రచించినాఁడో, ఆదృష్టితోడనే తానును రచిం
చుచు, నన్నయ రచనా పద్ధతినంతను దెచ్చి యీభాగమున నిలిపి
నాఁడా, లేక కాలక్రమమున భాషలోఁగలుగుచుండెడి మార్పులు,
తిక్కన రచించిన తక్కిన భారతభాగమును జదువుకొనుటవలనఁ గలిగిన
కవితాసంస్కారము నీతని యరణ్యపర్వశేషరచనలో నేమైనఁ బొడ
సూపుచున్నవా యని మనమించుక పరిశీలించినచో, నిది నన్నయరచన
యగునా, ఈతఁడు చేసినది శిథిలగ్రంథపూరణమా లేక యనుకరణ
పద్ధతిమీఁదఁ జేయఁబడిన స్వతంత్రరచనయా యను విషయము నిర్ధా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రణచేయుట కవకాశము కలుగును. అటుపైని ఈ యరణ్యపర్వభాగ పూరణము తిక్కనయకాఁ జేయుటకుఁ గారణము, నన్నయ దు స్వభావదుర్విపాకము కాగణముగా నాతనికిఁ గలిగినచని తరువాతివారు బయలుదేఱదీసిన మతిభ్రమణరూపకథామూలకము భయమా? లేక నన్నయతిక్కనలు తలపెట్టి పూర్తిగావించిన యుద్యమముందలి భక్తి యా యను విషయమూహూడ తేలఁగలదు.

ఈసందర్భమున నన్నయ భారతభాగమును (అనఁగా మొదటి రెండుపర్వములు – మూఁడవపర్వము 4-ఆ. వఱకు) తరువాతి యెఱ్ఱాప్రెగ్గడ రచించిన యరణ్యపర్వశేషభాగముతోఁ బోల్చిచూడవలసిన యావశ్యకత యేర్పడుచున్నది. ప్రస్తుత మరణ్యపర్వశేషభాగములోని యక్కరపద్యములను నన్నయ భారతభాగములోని వానితోఁ బోల్చి పరిశీలించినచో నది యేతద్విషయనిర్ణయమునఁ గొంతవఱకుఁ దోడ్పడఁ గలదని తోఁచును. నన్నయతరువాత నక్కరవృత్తము లాంధ్రకవితలో నంతరించినవి. తిక్కనార్యుఁడుగాని నన్నెచోడాదులుగాని వాడి యున్నట్లగపడదు. ఎఱ్ఱాప్రెగ్గడయైనను తన యితరగ్రంథములలో వాడలేదు. నన్నయ రచించినట్లే తానును "తిక్కనయకా" రచింపఁ బూనినాఁడు గనుక ఈవృత్తములను వాడినాఁడు. అక్కరపద్యములు కనఁబడుటన్నవి గావునసే యిదినన్నయకవితయే యనినచో నీపద్యముల లక్షణ మొక్కతీరునసే యుండవలయునుగదా. కాని వీనిలో లక్షణభేదము కొంత గానవచ్చుచున్నది. నన్నయ మధ్యాక్కరలలోఁ బ్రతిపాదమునను నాల్గనగణము తరువాత యతి పాటించినాఁడు. కాని యెఱ్ఱాప్రెగ్గడ మూఁడవగణము తరువాతనే యతి పాటించినాఁడు. తెలుఁగు లాక్షణికు లందఱు నీపద్యమునకు లక్షణము చెప్పుటలో నన్నయ రచించిన పద్యముల లక్షణమును గ్రహించి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెప్పక, యెట్లాపెద్దన రచించిన పద్యముల లక్షణమునే గ్రహించి, అనఁగా ప్రతిపాదమునను రెండింద్రగణములు నొకసూర్యగణము గలిగి మూఁడవగణము తరువాతనే యతి యని యిట్లు మధ్యాక్కరకు లక్షణము చెప్పియున్నారు:

" ఓజతో నిద్దరింద్రులును
నొక్కయాదిత్యుండు మఱియు
రాజితంబుగ నిద్దఱమర
రాజులు నొక్క సూర్యుండు."

—ఆనంకుడు.

" మనుపుగాఁ బ్రాసంబుఁగూర్చి
మూఁటిపై విరమంబు నిల్పి
చన నింద్రయుగళంబుమీఁద
జలజాప్తు నొక్కనిఁ జేర్చి
యినుమడించిన నాఱుగణము
లెనసిన నొక్కపాదంబు.
దనర వక్కాశించి నంతేఁ
దను నిట్లు మధ్యాక్కరంబు."

—అప్పకవి.

మొదటి రెండున్నరపర్వములలోని యక్కరపద్యముల లక్షణమును గ్రహించిచెప్పక, తుదిపర్వములలోని పద్యలక్షణమునే, యీ పద్యలక్షణముగా లాక్షణికులు గ్రహించుటచే, నప్పటికే యిప్పటి వలెనే మొదటిభాగములోని నన్నయ మధ్యాక్కరలకు లక్షణము సరిగా తుమురక చిక్కమకగానుండుట తటస్థించినదని చెప్పవలసియున్నది. యుద్ధమల్లుని శాసనములోని యక్కరలలో నాలవగణము తరువాతనే యతి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనఁబడుచుండుటనుబట్టి నన్నయ యీ ప్రాచీన సంప్రదాయమునే యనలంబించియుండుననుటకు సందేహము లేదు. నన్నయభాగము లోనిపద్యములలో లక్షణము సరిగాఁ గిట్టకుండుటకుఁ గారణ మీపద్య ములు దేశీయములై మాత్రాగణబద్ధములై, యంతకు పూర్వము దేశీ యులచేఁ బాటలలో నుపయోగించుకొనఁబడినవై యుండుటచే నా పాటల కనుకూలముగా నొకమాత్ర హెచ్చించుటయు, నొకటి తగ్గించు టయు సంభవించుచు నియతమైన లక్షణము లేకుండుటయేయై యుం డును. కన్నడభాషలోని యక్కరపృత్తముల లక్షణము విషయమునఁ గూడ నీచిక్కు గలుగుచునేయున్నది. ప్రాతప్రతులలోని పాఠభేద ములుకూడ నీచిక్కుకు మఱియొక కారణమైయుండును. ఎట్లాప్రెగ్గడ యు నరణ్యపర్వశేషమున నక్కరలను రచించినను లక్షణము విషయ మున మాత్రము నన్నయ ననుసరింపక, తన ప్రత్యేకతను, స్వాతంత్ర్యమును జూపియున్నాఁడు. యతిస్థానమును మార్చినాఁడు. నన్నయయె యీభాగమునందలి పద్యములలో యతిస్థానమును మార్చి రచించినాఁడనుట పొసఁగదుగదా. ఆరణ్యపర్వములో నొక్క యాశ్వాసమునసే-4 వ యాశ్వాసమున-పూర్వభాగములోని పద్యము లొకరీతిని, ఉత్తర భాగములోనివి మఱొకరీతిని గనఁబడుచు నీకవిత్వము భిన్నకవి కర్తృకమని వ్యక్తము చేయుచున్నవి.

4 వ ఆ. పూర్వభాగమున, రెండు మధ్యాక్కరలు గలవు.

"ఏనేఁడు లగుదెంచె నర్జునుఁ డరిగి
యింతట్టికేతెంచుఁ
బూని దివ్యాస్త్రముల్ పడసి యమ్మహా
భుజుభూరిసత్వ....." —ఆరణ్య. 4-శి.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" పదివేల గజములు బలము గలవాఁడు పౌలస్త్యుతోడఁ
గదనంబుఁ జేసి యనేకయత్న రాక్షసుల నిర్జించి."

—ఆరణ్య 4—105.

ఎట్టాప్రెగ్గడ కవిత్వములో—4 వ ఆశ్వాసమునండే,

" అసదృశతేజుఁడు బ్రాహ్మణానీక సహితుఁడై కడఁగి
ఏసుమతియందు నధర్మనర్తులై యున్న ప్లేచ్ఛులను."

—ఆరణ్య. 4—312.

ఇట్లొక్కయాశ్వాసమునసే, యొక్కపద్యమును రచించువిషయమునసే యిట్టి భేదము గనఁబడుటంజేసి పూర్వభాగమును రచించినాతఁడే యుత్తరభాగమును రచించియుండలే దనుటకుఁ బ్రబలకారణము కనఁబడుచున్నది.

ఇది ఛందోవిషయకమైన భేదము. ఇఁక భాషాభావసామగ్రీవిషయమునను, కథావస్తు ప్రకరణరీతులను నన్నయకవితకును, నారణ్యపర్వశేషకవితకును గలవ్యత్యాసము నారయుచుమునాక. ఆరణ్యపర్వశేషమును నన్నయరచనవలెనే గనఁబడునట్లు చేయుట కనేకప్రయత్నములనుచేసి—అనఁగా నాతఁడు ప్రయోగించిన యక్కరవృత్తములను ప్రయోగించియు, నాతని పద్యములఁబోలిన పద్యములను "రయవిశాలతురంగమతరంగ ములన్" ఇత్యాదులను రచించియు, నన్నయను స్వాభావికములను పదబంధములను, దీర్ఘసమాసములను "అఖిలజలధి వేలావలయితంబు" ఇత్యాదులను వాడుకొనియు, నాతనివలెనే తిక్కనకంటె నెక్కనపాలుగా సంస్కృతపదములను గలిపి తత్సమబహుళంబగు భాషలో రచించియు—తద్రచనయని స్థూలదృష్టితోఁ జదివినవా రనుకొనునట్లు చేసినను, తిక్కనార్యుని భాష



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తమను విశేషమగు శ్రద్ధతో, సత్యంతాదరముతో, విమర్శనావృష్టి తోఁ జదివికొని యాతని కవితావిశేషలక్షణములను నుర్తించి యున్నవాఁడనుటచే, నన్నయ రచించినట్లే రచింపవలెనని మొదలు పెట్టి, యట్లే రచించితి నని తలంచి, పైకి వ్యక్తముచేసినను, తిక్కనార్యుని కవితాప్రభావ మీతనికిఁ దెలియకుండఁగనే యీతని కవితలోఁ బ్రవేశించి, యీతనికవితను నన్నయకవితనుండి వేఱుపఱుచుచునే యున్నది. ఇట్లాంధ్రవాఙ్మయమున సుప్రసిద్ధులై ప్రమాణ కవులను కవిత్రయమువారిలో మూఁడవవాఁడను నీయెఱ్ఱాప్రెగ్గడ కవితారచనయందు మొదటి యిద్దఱుకవులయొక్క విశేషలక్షణములే యొక్కచోఁ గలిసి యతిహృద్యంబను పమ్మేళనమును బొంది యాతని కవిత కసమానంబను రామణీయకత్వము నాపాదించినవి. షేక్స్పియర్ మహాకవినిగూర్చి డ్రైడన్ (Dryden) చెప్పినట్లుగా* నన్నయ తిక్కనల యంశములే గలిసి యీతనియందుఁ గానవచ్చుచున్నవి.

## ఆరణ్య పర్వశేషమునందలి తిక్కన యనుకరణములు

నన్నపార్యుని కవితయందుకంటె నెఱ్ఱాప్రెగ్గడ కవితలో దేశీయపదప్రయోగము కొంతయొక్కువగాఁ గనఁబడుటయేగాక వర్ణనాంశములందుఁగూడ నీతఁడు తిక్కనార్యుని యనుకరింప యత్నించె ననుటకీక్రింది సముద్రవర్ణనమే నిదర్శనము:

" గరుసులు గడవంగఁ గదలి యల్లల్లన
యొత్తుచు నెడసుల నుత్తరించి

---

* The force of Nature could no further go
To make a third, she joined the other two.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేడుకఁ జేతులు విచ్చి యూడెను నట్లు
లోలోర్మిపంక్తులఁ గ్రాలిక్రాలి
ప్రచురహాసనూత్న పరిచుచాన్పున
నురుఫేనరోచులఁ దెరలు గవిసి
యురువడి వర్ధిల్లు చున్న జలంబుచేఁ
బొంగారి దెస లెల్ల మ్రింగికొనుచుఁ
బ్రబలవిలయకాలపటురయబహుళ సం
మీరసంక్షు ర్ణిత వార మగుచు
నుగ్రభంగిగాఁ బయోనిధు లొక్కటఁ
బెల్లు రేఁగి జగము లెల్ల ముంచె."

ఇది విరాటపర్వమున తిక్కన సోమయాజి కీమోవృకు వర్ణనపద్యము బోలియున్నది. చూడుఁడు:

" నెగసినకొన లేచి నింగి యంతంతికు
నవులఁ ద్రోవఁగఁ దనరారుదాని
జాఁగినశాఖ లాశాచక్రముల కొలం
దులు బారవెట్టంగఁ బొలుచుదానిఁ
గవటు లొండొంటితోఁ గదియుచు నెడములు
మ్రింగి ప్రబ్బుగ సొంపు మిగులుదాని
లోనిజొంపము పవలును బెనుచీకటి
నొదవించి పొదలంగ నొప్పుదానిఁ
గనియెఁ బెనుమాన వివిధనర్తనకళా ని
వర్తిఁ గాక మూకారవస్ఫూర్తి జాత
భీతిపరిసరవర్తి నాభీలభుజగ
చండమూర్తి కీమాతరు చక్రవర్తి."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొదటి నాలుగుపాదములలోఁ బిన్నచిన్న యస్ర తెనుఁగుపదములలో దానిస్వరూపముఁ జక్కఁగా వర్ణించి, తుది గీతములో దాని భయంకరాకారమును నొకపెద్ద సంస్కృతసమాసములో భీకరముగా వర్ణించుట పైరెండుపద్యములపు సమానము. దెసలెల్ల క్రమింపుట, ఆశాచక్రముల కొలందులు బారవెట్టుట అను సమానభావములుకూడ నెట్టిన తిక్కన ననుకరించుటను వ్యక్తముచేయును. ఇట్టిసంపర్భముల నన్నయశైలి కేవల సంస్కృతజటిలంబై మహోదధిగాంభీర్యమునే దలపించుచుండును.

"అలఘుఘణీంద్రలోక కుహరాంతరదీప్తముశిస్ఫురత్ప్రభా
వలి గలదాని, శీర్ష్వదుపవాసమహావ్రతశీతపీడితా
చలమునిసౌఖ్యహేతువిలసద్బడబాగ్నిశిఖావయంబులక్
వెలిఁగెడుదానిఁ గాంచి రరవిందసనిభానన లమ్మహోదధిక్."

ఆరణ్యపర్వశేషములోఁ గొన్నిపట్ల సంభావణాశైలి తిక్కన సంభావణాశైలిని బోలి సయుక్తికంబై, జాతీయయుక్తంబై, నన్నయ రచనకంటె రమ్యతరముగాఁ గనఁబడును. ఆరణ్యపర్వము 4-ఆశ్వాసమునందలి యత్రిగౌతమసంవాదమున తిక్కనశైలి యనుకరణము గాన నగును. వామదేవుని శిష్యుఁడు కీల్యుని గుఱ్ఱముల నడుగుట:

"ఇమ్ము నరేశ్వర మాతుర
గమ్ములఁ నీకార్య మయ్యెఁ గాదే కడు లో
భమ్ము నను నొడ్లసామ్ములు
రమ్మన్నను నచ్చుఁ నే యెరవు సత మగునే."

"అనవుడు కీలుఁ డిట్లనియెం
జను నినుఁ బుత్తేఱ నతఁడు సాలుదు వీవుం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గొనిపోవఁ దురంగంబులఁ
జను మీదుర్మార్గులను సైపవు మాసక్త. "

... ... ... ... ...

" అనిన విని యేటిమాటలు
వినువారలు నవ్వ రకట విప్రులధనముల్
గోని వేఱ యొంటి నిచ్చెద
ననుఁ టిది యేనాఁటి చంద మని మని పలికెక్త."

—ఆరణ్య. 4-352.

" వినుఁడీ సర్వజనంబులుం గడఁగి యీవిప్రుక్ దురాలాపు దు
ర్జనునిం దున్మెద నస్మదీయకమహాచాపోగ్రనిర్ముక్త బా
ణనిపాతచ్ఛిదురాంగర క్తజలశోణశ్రోణినంసి క్షుధాగా
గనుఁడీ యీదురితాత్ము నంచు నతిశీఘ్రప్రాప్తకోదండుఁడై."

ఇందలి సంబోధనములలోని స్వాభావికత్వగుణము (realistic touch) గమనింపఁదగి యున్నది.

"శర మురిఁ బోయూటయును ద
క్కరయుగ్మము బాణకార్ముకంబులతోఁ జె
చ్చెర సంస్తంభము నొందుడు
నరనాథుఁడు విస్మయావనత మానసుఁడై."

"పుల్లవడి చలము గోపము
పొల్లవడి చనంగఁ గొంతప్రొద్దు మొగమునన్
వెల్లఁదనము గదుర నిలిచి
యెల్లజనులు వినఁగ మఱియు నిట్లని పలికెన్."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఆడితిఁ జెక్కుమాట లవియన్నియు వమ్మయిపోయె నస్త్రసం
తాడనశక్తి గీడ్పడియెఁ దథ్యము బ్రాహ్మణశక్తి యొక్కఁ డే
నోడుదు వాసుదేవునకు నో జనసంఘములార సజ్జనా
గ్రేమడితెక్కి నిమ్మని నమిత్రనిహూచను నాశ్రయించెదన్."

పైపద్యములలో స్తంభము నొందిన నరనాథుని విస్మయానన్యమనస్కత్వము, నాసమయమునందలి యాతనిమనోవృత్తులయందలి క్రమపరిణామము (gradual development) వానికిని బాహ్యాకారమునకును గల సాంధిక్యము ఎంత చక్కగా నిర్ణింపఁబడియున్నదో చూడుఁడు. ఇట్టివర్ణనలు తిక్కనసొమ్ము. నన్నయభాగమున నిట్టిమనోవృత్తులవినిరణము గానరాదు. ఎట్లాప్రెగ్గడ తిక్కన ననుసరించి రచించెననుటలో సందేహము లేదు. తుదిపద్యములోని యాతని పలుకు లెంత యుదాత్తములై సందర్భానుకూలములై నాటకగుణయుక్తములై యున్నవి. (Speech how dramatic!)

ఆరణ్యపర్వ మైనవయాశ్వాసమున నింద్రుఁడు ధనుర్ధరస్వామితోఁ బలికిన యీ క్రిందిపద్యమునందలి రచనావైఖరి విరాటపర్వములోని యుత్తరునివాక్యములతోఁ బోల్పఁదగియున్నది:

"అనునెడ నింద్రుఁ డిట్లనియె నట్లయినం గడుమెచ్చ దేవ నీ
యనిమిషనాయకత్వమున శత్రుల దక్షిణ కుక్షిఁ జొచ్చి యా
మునిసుతుఁ బ్రాణగోమ్మ నీదుకరుణ దొసఁగెల్లను తీతియుండెదన్
ఘనతరశౌర్యసాహసుఁడవు గావున నర్హుఁడ వింద్రలక్ష్మికిన్."

—ఆరణ్య. 5-226.

విరాటపర్వమునందలి యుత్తరుని మాటలు:

"మనము కలంకదేశ రిపుమర్దనవిక్రమ యొక్క తేరు నీ
ఘనభుజశక్తిప్రాపున నఖండిత శౌర్యమహోన్నతుండ నై



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యని మొనసారథిశ్వము మహత్త్వము వైరులు మెచ్చఁజాపెడ
నసుఁబనిగొమ్మ లెమ్మ కురునాథు నదల్పు మరల్పు గోవుల.”

సత్యద్రౌపదీ సంవాదముగూడ సంభాషణాశైలిలో రచింపఁ బడుటయే గాక యిందలి జాతీయము, మనోవృత్తివివరణరీతులు తిక్కనశైలినే యనుకరించిన ట్లున్నవి.

(ఆరణ్య. 5–291):

“నీనును నీవలన నిజము
గా నిది యంతయును నెఱిఁగి కమలదళాక్షుం
బూని వశగతునిఁ జేసి య
నూనస్నేహానుభోగయుక్తిఁ దలిర్తుఁ.”

“అని యడిగిన మది నించుక
గినుక వొడము నడఁచుకొనుచు కృష్ణ మృదులహా
సిని యనుచు కృష్ణభామినిఁ
గనుకొని యిట్లనియె నిర్వికారాకృతి యై.”

మదిని బొడమిన కినుక నడఁచికొనుట (మనోవృత్తిగోపనము), మృదులహాసిని యనుట, తుదకు నిర్వికారాకృతియై పలుకుట—ఇట్లు మనోవృత్తుల గమనవైఖరిని విశదీకరించునట్టియు (psychological descriptions or descriptions of mental attitudes and conflicts), నాటకాభినయమును నూఁచించునట్టియు వర్ణనల నత్యద్భు తముగాఁ జేయుటలోని ప్రాగల్భ్య మొక్కతిక్కనకె చెల్లినది. తిక్కన ననుసరించి, యాతఁ డసమానచాతుర్యముతో చిత్రించిన ద్రౌపదీ పాత్రమయొక్క తత్త్వమును బాగుగాఁ దెలిసికొనినవాఁడు గనుకనే యెఱ్ఱాప్రెగ్గడ యీ సందర్భమును తిక్కనవలె రచింపఁగలిగినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నన్నయయే యైనచో నిట్లు రచింపలేకపోయియుండును. అప్పుడు ద్రౌపది యేమి పలికినదో ఆ పలుకులు తిక్కన చిత్రించిన యామె స్వభావమున కెంత దగియున్నవో పరికింపుడు:

"నను నిట్లు దుష్టవనితా
జనము నటులుగాఁ దలంపఁజనునే నీకున్
మన సొప్పదు పురుషోత్తము
వనితవు గాఁదగవు నీవు వనరుహనయనా.

"అని మేలంపుజంపంబున దాని వివేకవిహీనత యొయ్యుకపడ నాడి పాంచాలి మఱియు నిట్లనియె".

ఈ మేలంపు జంపంబునఁ నతిగంభీరముగా తిట్టినట్లు గాకుండ, పొగడినట్లు గాకుండ నతిగడుసుంచనముతోఁ బలికించుట తిక్కన వైఖరియే గాని నన్నయది కాదు. అట్లు తాను పతుల యెడలఁ బ్రవర్తించురీతి నంతను వివరముగాఁ జెప్పి తుదకు

"ఇట్టి నిర్ఘృణముల నెపుడుఁ బాండవులపఁ
దగిలి ప్రియము నేయఁ దగితి గాని
మనువ నీవు చెప్పు మందులు మాయలు
నింద్రజాలములఁను నే నెఱుంగ."

అని యన్నది. ఈ వాక్యములలోని జాతీయము, భాషాశక్తి (force of language), జిగి యొట్టిదో పరికింపుడు.

ఈ సందర్భమున నీ ద్రౌపదీ చిత్రమును విరాటపర్వమున కీచక వధానంతరము సుధేష్ణను జూడంజను ద్రౌపదీస్వరూపచిత్రముతోఁ బోల్చి చూడఁదగియున్నది. ఆమె "అంతఃపురము సొచ్చి సహోదర మరణశోకాతుర యగు కైకేయికడకుం జనునప్పుడు—



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ముదమున నెలమి సొంపొదవి నెమ్మొగమునఁ
దోఁపంగ వచ్చినఁ ద్రోచి త్రోచి
లలి నుల్లసిల్లుచు లలితలోచనదీప్తి
లహరి నుంకించిన నాఁగి యాఁగి
సంతసంబున బాలికము లగుచెమ్మోలఁ
దొడరవచ్చిన చేయ కుడిగి యుడిగి
మనమున నుబ్బుమై మాట నాలుకకు రా
గడగిన నాడక కడపి కడపి
ధీరయై యిట్లు సమ్మదపూరమునకు
గరువతన మనుబలితంపుఁ గట్ట వెట్టి
వెలఁది యెఱుఁగనియది వోలె వికృతి లేక
యల్ల నెప్పటియట్టుల యరుగుటయును."

ఇం దామెమనమునఁ బుట్టు భావములనుఁ బైకిఁ గనఁబడనీకుం డుటకుఁగాఁ జేసిన ప్రయత్నమును వర్ణించుచు, భావసంఘర్షణము నతి క్రమించి భావగోపనము చేయుటలో నామె చూపిన ధీరత్వము నెంత చక్కఁగా తిక్కన వర్ణించినాఁడో చూడుఁడు. నాటకరంగమునం దెట్లో యట్లే యీ సంసర్భమున ద్రౌపదీపాత్ర మభినయింపవలసిన విషయమం తయు నీసీసపద్యములో వర్ణించిచెప్పి యాపాత్రమును మనమునో నేత్రము నెదుటఁ దెచ్చి పెట్టినాఁడు. ఈపద్యమందలి భావమును రంగమున నభిన యించి చూపుటకు నాటకాభినయమునం దారితేరిన దిట్టరులకుఁ గాని సాధ్యమును నని తోఁచదు. ఆంధ్రనాటకరంగమునఁ బ్రసిద్ధులగు వా రీతిక్కన రచించిన ద్రౌపదీపాత్రమును గనునించి యాతఁడు సూచించినరీతి భావచ్ఛాయలను గనఁబఱుచుచు, నాపాత్రము నభిన యించినచో నతిరమ్యముగ నుండఁగలదని తోఁచుచున్నది. పై సత్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భామతోడి సంవాదసందర్భమును రచించుటలో నెత్తాప్రెగ్గడ యీ తిక్కన ననుకరించె ననుటలో సందేహము లేదు!

తగినసందర్భము దొరకినను నన్నయపార్యుఁ డీసునోనృత్తులను వర్ణింపక కథాగమనికయంను మాత్రమే గౌరవమును జూపి విడిచివేసిన ఘట్టముల నొకటి రెండింటిని జూపెదను. మనమునఁ బొడము విరుద్ధ భావముల సంఘర్షమును జూపి తాత్కాలికమనోవృత్తులను జక్కగా వివరించుట కనువగు సందర్భ మొకటి యారణ్యపర్వమునఁ బ్రథమాశ్వాసమున నర్జునుఁడు పాశుపతాస్త్ర సంపాదనకై తపంబు నేయఁబోవున పుడొకటి తటస్థించినది. అర్జునుని యస్త్రసంపాదనోద్యోగమునకు సంతసము, తాత్కాలికమగు వియోగమునకు దుఃఖము ఎట్లు వారివారి మనోవృత్తులను త్రిప్పినవో మాపుట కనకాశము కలదు. కాని నన్నయ యెట్లు రచించినాఁడో చూడుఁడు:

"దివ్యాస్త్రములాభార్థంబుగా నగ్గజుచే నానుజ్ఞాతుండై, విధి హోమసంతర్పిత పీతిహోత్రుండును, బ్రాహ్మణకృత స్వస్త్యయనుండును నై, ధామ్యాది మహీసురవరులను, బ్రాతృవరులను వీడ్కొని తపంబున కరుగ సమకట్టిన.....,ఆతని గాండీవహస్తు నక్షయ బాణతూణీరయుగళు నుత్తుంగభుజునిఁ జూచి సాంగి యంత ర్హితభూత ములును, బ్రాహ్మణప్రవరులుఁ బార్థునిమనమునఁ దలఁచిన యర్థంబు చడయ కిష్టసంసిద్ధి యయ్యెడు, సర్వవిఘ్నములు శాంతిఁ బొందెడుమని సంతసంబునఁ బల్కిరి."

అర్జునుఁ డేఁగునపుడు సోదరు లొక్కమాటయైనను పలుకలేదు. ఆతఁడు తలపెట్టిన యుద్యమమునకు సంతోషముగాని, వియోగమునకుఁ బరితాపముగాని యేమియు వెలిఁబుచ్చియుండలేదు. జాగరూకుఁడవై



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తపంబు సలుపుమని హెచ్చరింపనైనలేదు. ఈతనిఁ జూచి పాంగి పలికినది అంతర్హితభూతములను, బ్రాహ్మణప్రవరులను మాత్రమే. ఇట్లు నైదికకర్మలను గూర్చియు, నైదికాచారములఁగూర్చియు వర్ణింపవలసిన పట్ల నన్నయభట్టు చూపెడు జాగరూకత, ఈ త్సాహము ముఖ్యముగా గమనింపఁదగి యున్నది. ఇట్లు భూతములు, బ్రాహ్మణులు పలికిన పిదప,

"...అంతఁ దరుణి పాంచాలి భీభత్సు
కడకు నరుగుదెంచి కమలనేత్ర
ఆరిజయార్థ మరుగు నాతనియుత్సాహ
మెఱిఁగి యిట్లు లనియె నింపుమనన."

అంతేగాని యిచ్చట ద్రౌపదీమనోవృత్తులనైనను సూచించినాఁడు కాఁడు నన్నయ.

"అవనూనాసహ మసనీ
యవసుత్రీయకులంబు నం దిం కిటఁ బు
ట్టువు గాకుండెడు తత్త్వము
మవు బ్రాహ్మణకులమునంచ యయ్యెడు నాకున్."

"అరికృత దుష్పరాభవమవార్ణవమున్నల మమ్మ నందఱిం
గరుణ సముద్ధరింపుము జగన్నుత యన్యులు పూనఁ గాని యీ
భరము వహింపఁ బూనిన యపారగుణాన్వితు నిన్ను దిక్కులుక్
దరణియు సోముఁడుఁ నభముధాత్రియుఁ గాప్పనుగాచుచుండెడున్."

అని యొకదీవన మాత్ర మిచ్చి యాపాంచాలరాజపుత్రి దనస్నేహలాలసవిలోలాపాంగవిలోకనంబులం బార్థుఁ బరిగృహీతపాణేయుం జేసి తద్వియోగతరళంబైన హృదయం బెట్టకేనియు నొక్కింత దిట్టచేసి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొని యుండెను. అని నన్నయ యుచితంబుగనే చెప్పినాఁడు. కాని తిక్కన యైనచో నీసందర్భమున నాయెమ్మ హృదయము వియోగతరళం బైనదియో, దాని నాయెమ్మ యెట్టకేనియుఁ గెట్లాకొంత దిట్టచేసికొనియుండినదియు విపులముగా వర్ణించి, యప్పటి యాయెమ్మస్వరూపమును మాటలచే చిత్రించి మనకనులయెదుటఁ బెట్టియుండెడివాఁడు. నన్నయకు కథ జరుగుటయే గానలసినది గాని యీకావ్యకళాసౌందర్యమును బెంపొందించు విషయమున విశేషాదరము, తత్పరతయు లేదు. ఆతని దృష్టి పథము వేఱు. తిక్కనార్యునిదృష్టిపథము వేరు. ఎట్లాగైనఁజేసి నీవిషయమునఁ దిక్కననే యెక్కుడుగా ననుసరించినాఁడనుట స్పష్టము.

మఱియొక సందర్భమును గమనింతము: ద్రౌపది సౌగంధిక పుష్పంబులం దెచ్చి యిమ్మని భీమునడుగుట:

"గంధమాదన పుణ్యతీర్థావలోకనపరులయి పాండవులు ధౌమ్య రోమశ్రభృతి కతిపయబ్రాహ్మణులతోఁ జని యష్టమదివసంబున

"విమలస్ఫాటిక హాటక
రమణీయదరీనిరంతర శ్వేతనగేం
ద్రము మాల్యవంతమును ను
త్తమచరితులు సూచు చరిగి లద్విపినమునక."

"చలదళిశుకపుంస్కోకిల
కలరవముఖరితలతాంత కల్పఫలాళీ
లలితేమహీరుహాళా
మిళితోద్దేశముల విక్షమించుచు లీలక."

చక్కని మృదుమధురపద గుంఫితములను సంస్కృతసమాసములతో ధారాళములు, సరళములునను విచిత్రంపు నడకలతోఁగూడిన వర్ణనా


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నై పుణ్యమును జెప్పవలసివచ్చినప్పు డది నన్నపార్థుని సామ్మని చెప్ప వలసిన దె. అతిమృసులంబగు పూలపాన్పుపైఁ బండుకొనఁజెట్టి బోఁకట్టి నట్లే యుండును.

"అం దొక్కనాఁ డశ్వేరథ యను పుణ్యనదివలన మారుతాసీతం బులై తనుమంవటం బజిన పంచవర్ణ సురభికుసుమంబులం జూచి యం దఱు విస్మయం బందిరి. అంత నేకతంబున నొక్క శశికాంతశిలాతలం బుపై నున్న భీమసేనునకు ద్రుపదరాజపుత్రి యిట్లనియె."

ఆ సురభికుసుమంబు లంచఱకు విస్మయము కలుగఁజేసినవని చెప్పినాఁడే గాని వానిని దెచ్చి యిమ్మని యడుగఁబోవుచున్న ద్రౌపది మనము నవి యెట్లాకర్షించెనో, వానిని జూచినతోడనే యామె మనో వృత్తు లెట్లయ్యెనో యనుదానిని నన్నయ యేమియు వివరించియుండ లేదు. తన కవి కావలయునని భీమునితోఁ జెప్పనపుడైనను ఆమె వానిని గూర్చిన యాదరాశ్చర్యసంభ్రమముల నేమియు వెలిఁబుచ్చియుండలేదు. నస్తుస్థితిని మాత్రము చెప్పుచు,

"ప్రకటముగఁ దొంటి సొగం
ధిక కనకాబ్జములకంటె దివ్యసుగంధా
ధికకుసుమము లివి దద్దయు
సుకుమారము లిట్టివానిఁ జూచి యెఱుంగక."

"ఇక్కుసుమంబులు నాకుఁ దెచ్చి మనఃప్రియంబుఁ జేయు మనిన విని భీముండు తక్షణంబ చనె" నని చెప్పినాఁడు. ఇదియంతయు కొలు పుపెట్టిన బొమ్మలనో, మాజిక్ లాంతరు భూతయద్దముగుండా చూచిన యొక దృశ్యమువలెనో యున్నదే గాని సినీమాలోనో, నాటకరంగ ముననో భావస్ఫోరకమగు నభినయరూపచలనముతోఁ గూడిన వ్యక్తి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri.

లను జూచినట్లు కనఁబడుటలేదు. తిక్కన రచించిన పాత్రలవలె నైతే న్యము గలిగి మనకు గోచరించుచు ననుభవమునకు వచ్చుచున్నట్లు లేదు. తిక్కనపాత్రలతోఁ బోల్చిచూచినపుడే యీన్యూనత్వాసము కనఁబడునని చెప్పుటయే గాని, నన్నపార్యునిపాత్రలు సహజముగ హృద్యములు కావని చెప్పుట కెవ్వఁడును సాహసింపఁజేరఁడు. సినీమాయొక్కయు, రంగభూమియొక్కయు సహాయ మక్కఱలేకయే, కేవల మొక్క శ్రవణేంద్రియ సాహాయ్యమున నే, మన కనులయెదుట నాటకమాడించు శక్తి తిక్కనార్యునికే గలదు.

సభాపర్వమున ద్రౌపది సభకుఁ దోడ్కొనిరాఁబడినపుడైనను, ఆమె మనోవృత్తులను, నాకారేంగితములను నన్నయ యేమియు వర్ణించి చూపలేదు. కేవలము కథ చెప్పినట్లున్న దే గాని యాదృశ్యము మన మనోదృష్టి నాకర్షించుటలేదు.

"దుర్యోధనుండు దుశ్శాసనుం బిలిచి ప్రాతిగామిపృథాకోదరునకు వెఱచు, నీవు వోయి ద్రౌపదిం దోడ్కొని రమ్మని పనిచిన,

"నిర్దయాక్షుఁ బాపనిరతు దుశ్శాసనుఁ
బనుచు బెఱఁగి కృష్ణ పంకజాక్షి
గడు భియంబు నొంది గాంధారియొద్దకు
నరిగెఁ గడు వడంకి యతిరయమున."

కడుభీయము నొంది, వడంకి గాంధారియొద్దకు నరిగెనని మాత్రము చెప్పి నాఁడు నన్నయ. ఆక్కడి కది స్వాభావికంబై రమ్యంబుగనే యున్నది. కాని భారతకథ కంతకును ఆయువుపట్టువంటి యీద్రౌపదీమానభంగ కథాసందర్భరచన తిక్కన చేతులలోఁ బడియున్నచో నెంతరమ్యతరంబుగాఁ జేసి మనకనులయెదుటఁ బెట్టెడివాఁడో యని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాత్ర మనిపించును. ద్రౌపదిం బట్టుకొనుటకుఁగా కీచకుఁడు నెనుకఁ దగిలినప్పటి కథాసందర్భమున తిక్కన యొట్టిచాతుర్యమును జూపినాఁడో పరికింపుఁడు. వెంటఁ దగిలినవానిని మరలిచూచుట—భయభ్రాంతయగుట—ఇదియంతయుఁ జూచిన సభలోని భీముని కోపాటోపము—ధర్మజుఁడు వారించిన విధము—ఈయన్నదమ్ముల చేష్టితములఁ జూచుచు నల్లన లేచి యొంతయుఁ దైన్యముతో విరటుసభ కేఁగుట—అచ్చట నెలుంగు చలింపఁ బలికినరీతి—భీమునికోపాటోపము, ద్రౌపది దైన్యస్థితి—యివి యన్నియు నా కథాసందర్భము నంతను కన్నులపఁ గట్టినట్లు చేయును. అజ్ఞాతవాసమున నున్నపుడే వారిస్థితి యిట్లు తిక్కన వర్ణించిచూపినాఁడు. అంతకంటె భయసంభ్రమములను, రోష దైన్యములను బురికొల్పఁగలిగిన యీ సందర్భ మేదో దూరపుకథ విన్నట్లే యున్నది గాని యది ప్రత్యక్షమై యొదుటఁ గనఁబడిన ట్లుండకుండుటకు భారతరచనలో నన్న పార్యుని దృష్టిపథము వే ఱగుటయే కారణము గాని వేఱు కాదు.

మనోగత భావ వికారములను వెలిఁబుచ్చు సూచనలు చేయుట నన్నయ రచనాశక్తి— యైనట్లు కనఁబడదు. కథాభాగమును బట్టి కథ చెప్పినట్లుగనె (narration) నటింపక, యందలిపాత్రల సంభాషణాదికము మూలమునను, ఆ మాటలాడు సమయముల వారివారి మనోగత భావములను వెలిఁబుచ్చుచున్నట్లు సూచించుచుండుటచేతను తిక్కనరచన నాటకలక్షణములు కలదగుచున్నది. ఇట్టి లక్షణము లరణ్యపర్వశేషమునఁ గానవచ్చుచుండుటచే నిది తిక్కన ననుసరించి యొట్టాత్రెచ్చడ రచించినదే యని చెప్పఁదగును. నన్నయ కిట్టి పద్ధతుల యం దాదరము లేకుండె ననుట కీక్రింది నిదర్శనమే చాలును:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాండవుల కష్టములను గూర్చి విని ధృతరాష్ట్రుడు దుఃఖించుట— ఇది ఆదిపర్వము 6-వ యాశ్వాసమున వచ్చును. పాండవులు లక్క-యింటఁ బడి చచ్చిరనియు, నిట్టి దారుణంబగు కృత్యంబునకుఁ గార-ణము దుర్యోధనుని కృత్యంబనియు నెఱింగి, వారణావతమ్మున నా రెల్ల-శోకించి కుంతీపాండవుల పంచత్వంబు ధృతరాష్ట్రునకుం జెప్పి పుత్తెంచిన,

"బాధిత శత్రువర్గ లగుపాండుకుమారుల దుఃఖవార్త ను
ర్వ్యగ్రము లైన సౌబలదినాధిపసూనులయొద్ద నప్డు దు
ర్యోధనుఁ డాది గాఁగ సుతు లున్న సభన్ విని దుఃఖితాత్ముఁడై
యా ధృతరాష్ట్రుఁ డా వఱచిన ట్లఱచెన్ వివిధప్రలాపుఁడై."

ఇట్లు పాండవుల మరణవార్త విని దుఃఖితాత్ముఁడై యావఱ-చిన ట్లఱచె నని యొకయుపమానముతో నా ధృతరాష్ట్రుని దుఃఖ-మిట్టిదని తెలిపినాఁడు నన్నయ. ఈ యుపమానము విశేష భావగర్భిత-మును; నీతని దుఃఖమును చక్కఁగ వ్యక్తముచేయునది కానచ్చును. కాని తిక్కనాదులరచనలలోని నాటకకళారీతి (dramatic element), కళాసౌందర్యము (artistic beauty) ఇందు కలదని మాత్రము చెప్పుట కవకాశము లేదు.

"మఱియు గాంధారిం దొట్టిదేవీజనుల యాక్రందనధ్వను లంతఃపురంబున నెగసె. భీష్మాదికరుణవృద్ధులును విప్రులుం బౌరులును శోకాక్రాంతు లైరి. విదురుండు పాండవుల కుళీలగమనం బెఱింగియు నెఱుం-గనివాఁడ పోలె నందఱుం గలసి దుఃఖితుం డయినట్లుండె. అంత ధృతరాష్ట్రుండు గొడుకులుం దానును గుంతీపాండవుల కుచకదానంబు నేసి-యగ్ని సంస్కారాది పరలోకక్రియలు నేయింప గంగాతీరమునకుఁ-దనువారి బ్రాహ్మణుల నపారధనంబులతోఁ బుచ్చిన"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనియుం జెప్పఁబడియున్నది.

ఈ సందర్భమున సంస్కృతమూలమునకు నన్నయ తెలుఁగునకుఁ గూడ కొంత భేదము కనఁబడుచున్నది. కుంభఘోణపు సంస్కృతముద్రిత ప్రతిలో పాండవుల నాశనమును గూర్చి విన్న పిదప వీరందఱు నింతకుఁ దెగు-డుగనే ప్రలాపించిన ట్లున్నది. అందు ముఖ్యముగా భీష్ముని విలాపము ఇరువదిశ్లోకములలోఁ జెప్పఁబడియున్నది. ఆతఁడు పాండవుల గుణవర్ణనము చేయుచు, దైవగతికి చింతించుచు విశేషముగ వాపోవుచుండ తుదకు విగురుఁడు పాండవులఁ గూర్చిన నిజమైన వార్తను భీష్మునికిఁ దెల్పి యాతని నూరడించుటయేగాక వారి కుదక దానమును గూడఁ జేయవలసిని చెప్పినట్లు కనఁబడుచున్నది. సంస్కృత మూలములో నీభాగము ప్రక్షిప్తమై యాతనికాలమున నాతఁడు గ్రహించినప్రతిలో లేకుండెనని నిశ్చయింప గలిగిన నేమోగాని, లేనిచో, నన్నయ మూలములో భీష్ముఁడు విలాపమునంతను "శోకాక్రాంతుఁడై"యనుమాటతో నెనురఁగొట్టివేయుటను జూడఁగా నాతనికి రసోచితముగా నీమానసికవృత్తివర్ణనమును జేయుటయుం దంత శ్రద్ధ, యుత్సాహము లేదని తలంపవలసి వచ్చుచున్నది. మూలమున లేకున్నను సందర్భము దొరకినచోఁ దాను స్వయముగ నాయాపాత్రల మనోవృత్తులను వర్ణింపఁజూచువాఁడు తిక్కన. ఇట్టిగొన్ని సందర్భములలో నెత్తాత్రైగ్గడయు తిక్కన చూపినదారినే పోయినవాఁడు గాని నన్నయ మార్గమునే యవలంబించినవాఁడు కాఁడు. ఆరణ్యపర్వశేషము నన్నయ కృతమే యైనచో, నిం దాఱవ యాశ్వాసమున పాండవుల యరణ్యవాస కష్టములను గూర్చి వినిన ధృతరాష్ట్రుఁడు పై సందర్భమునకంటె వేఱువిధముగా వర్ణింపఁబడుటకుఁగల కారణమిఁ గానము. ఆరణ్యవాసమున నున్న కాంతేయులం జూచివచ్చిన బ్రాహ్మణుఁడొకఁడు, ఆపాం-



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డవు లేవురు ననవరత శీతవాతాతప కర్శితాంగులై బహు దుఃఖసాగ రమున మునింగి యున్నవారని చెప్పినంతమాత్రమునసే, దానిని విని నై చిత్యవీర్యుండు "విన్నన్నహృదయుండై కన్నీరు దొరుగం గొండొక సేపు వలుకకుండి పదంపడి నిట్టూర్పు నిగిడించి గద్గదకంఠం డగుచు నిట్లనియె" నఁట. ఆదిపర్వమునఁ బాండవులు చనిపోవుటను విన్న పుడే 'దుఃఖితాత్ముఁడయ్యె' నని యొక విశేషణముతో నాతనిస్థితి తెలుపఁ బడియుండఁ, నిచ్చట నెట్లు సందర్భానుకూలమై యాంతరంగికభావద్యో తకంబై స్వాభావికంబగు(realistic, graphic,)వర్ణనముచేయఁబడెనో గమనింపుఁడు. "ఆ వఱిచిన ట్లఱిచెఁ" అనునొకయుపమానమే నన్నయ భావగంభీర్యమును నూఁచించునని చెప్పవచ్చునుగాని, యీసందర్భము నందువలె నాధృతరాష్ట్రుని యప్పటిస్వరూపము, నాదృశ్యమంతయును మనకనులయెదుటఁ బెట్టఁబడినదని చెప్పుట కవకాశము లేదు. పాండవులు చనిపోయిరని విన్న పుడే దుఃఖించెనని మాత్రము చెప్పి యూరకున్న నన్నయ, యిచ్చట వారి వనవాసక్లేశములను విన్నంత మాత్రమున గద్గదకంఠుండగుచు వాపోయెనని చెప్పి యతని దుఃఖమును సూచించుటకు 15,20 పద్యములవఱకు రచించెననుటయు యుక్తియుక్తముగాఁ గనఁబడదు. ధృతరాష్ట్రుఁ డొకవేళ నిచ్చట దొంగయేడుపేడ్చెననుకొన్నను, ఆతని పలుకులు పాండవులస్థితినిగూర్చియు, స్వభావగుణములను గూర్చియు నాతని కాసమయమునఁ గలిగినభావము లెంత సందర్భానుకూలములైయున్నవో గమనింపుఁడు.

"నాచేసినకీడునఁ గడు
నీచుండగు నాతనూజు నేరమి నిమ్మై
నోచెల్ల పార్థులకుఁ బు
ణ్యాచారుల కెందు లేని యాపద వచ్చెఁ."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"అన్నయుఁదమ్ములుఁ సతియు నా ర్తిమెయిం బహుదుఃఖమున్నలై
యున్న తెఱంగు నూచి విజయుండు యుధిష్ఠిరవాక్యబద్ధుఁడై
సన్నుతుఁ డుగ్రపన్నగము చాడ్పున రోఁజుచుఁ గ్రోధళోకవే
గోన్నతి నాత్మ నే మనుచునుండునో నాసుతుతప్పు లెన్నుచున్."

"అనుపమతేజుఁ డున్న తభుజాగ్రుఁ డుదగ్రుఁడు వైరినిగ్రహుం
డనఘుఁడు వాయుసూనుఁడు నిజాగ్రజుచేసినసత్యపాశబం
ధనమునఁ జిక్కి తత్సమయతత్పరుఁడై యట ఘోరదుఃఖవే
దనములు సైఁచెఁగాని మది దద్దయుఁ గ్రోధమయంబు వానికిన్."

"శకునికైతవము దుశ్శాసనుచేసిన
దుష్కర్మమును గర్ణు తులువతనము
దుర్యోధనుని దైనదుర్ణయంబును జిత్త
మునఁ గిరిశ్యములో లె నలఁప
దావాగ్ని తెఱఁగున దటికొని క్రోధంబు
వనవాస మనియెడి వాయుగతుల
నంతకంతకుఁ బేర్చి యవయవంబులసెల్ల
మండంగ నెప్పుడు మధ్యముండు
మొగముజేవుటింప ముడిపెడు బొమలతో
నవుడు గఱచుచును భయంకరముగ
నున్నరూపు వాయసుండు నామది వాఁడ
మిత్తి నాదుపుత్రమిత్రిశతికి."

"అర్జునానిలప్రేరితెం బగుచుఁ బేర్చి
వాయుతేనయదవాగ్ని దుర్వారభంగిఁ
గర్ణసైబలసహితముగా మదీయ
పుత్రశతకాననము వెసఁ బొదుపుకొన్నె."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇట్లు పాండవుల వనవాసక్లేశమునకై తనదుఃఖమునెగాక, వారివారి స్వభావములను, వారివలనఁ దమకుఁ గలుగు భయమును చక్కగా వ్యక్తముచేసినాఁడు. భీమునిస్వభావ మతిరమ్యముగా, సంవర్ధనుకూలముగా వర్ణింపఁజేసినాఁడు. ఎట్లాపెగ్గడ తిక్కనరీతుల ననుకరించిన వాఁడు గనుకనే యిచ్చట నీదుఃఖవర్ణన నింతగా పెంచినాఁడు.

వైదికోత్తముఁడగు నన్నయభట్టారకునితో నతుకక రసోచితముగా తరువాతి ప్రబంధకవుల ధోరణికి మార్గదర్శకంబులైన గడుసుపోకడలీయరణ్యపర్వశేషమున నచ్చటచ్చటఁ గలవు. పరీక్షితుఁడను నొక రాజు మృగయారతుఁడై పోయి వనంబున నొకపువ్వుఁబోఁడిం గనియె.

"కని యంతఁ గదిసి యాకా
మిని యొప్పులఁ జూడ్కిఁ దనుల మీఱినతమకం
బున ననిమిషలోచనుఁడై
జననాథుఁడు మదన బాణసంహతిఁ బూలెక్క."

"అదియు నతిసుందరంబైన తదీయ మూర్తివిభవంబునకు మెచ్చి సాభిప్రాయంబుగా నవలోకించె నంతనమ్మహీకాంతుం డక్కాంత కిట్లనియె.

"ఎవ్వరిదాన వంబుజపత్రనేత్ర యేకతమిట్టు లేల నీ
విప్పనభూమియందుఁ జరియించెదు నావుడుఁ దండ్రిపంపునం
దివ్వనభూమియందుఁ జరియించెద సవ్వరుగోరుకన్య నే
నెవ్వరిదానఁ గావలయు నేర్పడఁ బెప్పుము రాజనందనా.

"అనిన దాని ప్రగల్భవచనంబులకు నధికవిలోలుండై భూపాలుండు దనయభిలాషం బెటింగించిన."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పై ప్రగల్భవచనముల ఛాయలే ప్రబంధరాజంబగు మనుచరిత్ర లోని

"ఎవ్వతె వీవు భీతహరిణేక్షణ యొంటి జరించె దోటలే కివ్వన భూమి"

అనుపద్యములో పెద్దనార్యునిచే ననుకరింపఁబడినవి. మార్కండేయుండు ధర్మజునకు బ్రాహ్మణప్రభావంబుఁ జెప్పుట యనుఘట్టము లోని వీపద్యములు. ఇది నన్నయయే వ్రాసినచో నిట్టి ప్రగల్భవచన ములతోఁగాక ధర్మయుతములు, వైదికాచారబోధకములునైన వాక్య ములతోఁ గూడియుండెడిదేమో యీఘట్టము. ఇదియంతయు కేసన కథాకథనపద్ధతిని (narrative style) గాక సంభావనాశైలిలో రచింపఁబడిన దగుటచే తిక్కనార్యునిశైలి ననుసరించిన యెట్టి ప్రౌఢకవిత్వ మనుటకు సందేహము లేదు.

యుద్ధవర్ణనావిషయమునను నీ యారణ్యపర్వశేషము తిక్కన రచనల ననుసరించునదై యున్నది. "తండ్రిచే పీడొక్కలుపఁబడిన యింద్రజిత్తు సత్వరుండై యరదంబెక్కి పురంబు వెలువడి కరతలంబత్తి లక్ష్మణునిం బిలుచుట" "మచ్చరము మీఱ నొండొరుఁ జిచ్చుఱ పిడుగు లనుబోని శితవిశిఖములం జెచ్చెర నొంచుట," నెఱకులనొంచి బాణమయ నీరధి ముంచుట, శరము లుచ్చి పోరుట, అట్లు దలపడియవ్వీరు లిరువురు నాభీలశార్దూలయుగళంబుకరణి నతిఘోరయుద్ధంబు సేయుచుండ నిశాచరవనచరబలంబులు రణం బుడిగి వెఱఁగుపడి వారిపోరు సూచుచుం డుట, తిక్కనసామాన్య యుద్ధక్రమవర్ణనము, నిరయన్నియు తిక్కన రచనల ననుసరించి రచించినవే. నన్నయ భాగములో నీరీతివర్ణనలు గానరావు. కర్ణార్జునుల ద్వంద్వయుద్ధ మొక్కపద్యములో వర్ణించి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాడు నన్నయ. ద్రౌపదీస్వయంవర సందర్భమునను, ద్రుపదు నర్జునుడు పట్టి తెచ్చినప్పుడును గూడ నన్నయ యుద్ధవర్ణనము విశేషముగా జేయలేదు. కాని యారణ్యపర్వమున నైదవయాశ్వాసముందలి కుమారస్వామి మహిషాసురునితోడ జేసిన యుద్ధము నెట్టాట్లెక్కడ తిక్కనవలెనే యతివిపులముగా వర్ణించినాడు.

సీసపద్యరచనలోని తూగు (ballance), సమాంతరరచనారీతి (parallel structure) యెట్టాట్లెక్కడ తిక్కనను బూచియే నేర్చి కొనియుండును.

" ఎవ్వనివాకిట నిభమదపంకంబు
రాజభూషణరజోరాజి నడఁగు
నెవ్వనిచారిత్ర మెల్లలోకములకు
నోజయై వినయంబు నోఁపు గఱపు
నెవ్వనికడకంట నివ్వటిల్లెడు చూడ్కి
మానితసంపద లీనుచుండు
నెవ్వనిగుణలత్ర లేదువారాసుల
కడపటికొండపై గలయఁబ్రాఁకు
నతఁడు భూరిప్రతాప మహాప్రదీప
మూరవిఘటితగర్వాంధకారవైరి
వీరకోటీరమణిఘృణివేష్టితాంఘ్రి
తలుఁగు కేవలమర్త్యుఁడే ధర్మసుతుఁడు."

విరాట. 2 ఆ. 181.

" కమనీయ కమలినీకల్లోల వీథులఁ
గదలురాయంచలగతులయొప్పు
బహుపుష్పపల్లవ ప్రకరచిత్రితము లై
తనరారు తరులతాతతుల సొంపు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మకరందరసపాన మదవిలోలంబులై
క్రాలెడి యెలఁదేటి గములయులివు
పరిపక్వమంజులఫలరసోద్ధతములై
పలుకు రాచిలుకల పటురవంబు
ప్రియుఁడు వేఱువేఱ ప్రీతిమైఁ జూపుచు
చెప్పుచును జనంగఁ జిసురుఁబోడి
గనుచు వినుచు నిర్వికారసల్లాపంబు
లార నతనితెఱఁగు నరయుచుండె.

ఆరణ్య. 7 ఆ. 213 ప.

ఆరణ్యపర్వశేషమునందలి కొన్ని పద్యములకును తిక్కనార్యుని పద్యములకును గలఘోషికలు:—

"ఇట్లు వైశ్వానరుండు మునిపత్నులయందుఁ దగిలినడెందంబు మగిడింపనేరక వారలం గదియ నప్పళించి గార్హపత్యకుండంబునం దావేశించి,

"అతివలు దన్నుఁ జేరుటకు నాసపడుం బొరిఁ జేరుచోట నా
యతవిలసచ్ఛిఖాగ్రముల నల్లన వారల నంటుఁ గాతుకం
బతిశయమై తదంగలత లాచటఁ గాఁగిటఁ జేర్చుగోరు కం
పితధృతియై కలంగఁబడుఁ బెల్లగు రాగరసంబు ముంపఁగాఁ."

విరాటపర్వమునఁ గీచకుఁడు ద్రౌపదినిఁ జూచి,

"అనియని యుగ్గడించు ధృతి యల్లలనాడినఁ దల్లడించుఁ బై
కొను తల పోరగించు మదిఁ గోర్కులు చేర్చిన నప్పళించు నె
ట్టన తెగ నగ్గలించు, నచటఁ జనులఁ బరికించు, బుద్ధిమా
లినవెస నెంతయుం గళవళించు మనోజవికారమున్నఁదాఁ."

విరాట. 2-82.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" ఆయతబాహు లుగ్రబలు లార్యులు పార్థులు నారిభూరిశౌ
ర్యాయుధనై పుణ్యక్రియలయందు పదాఱవపాలుఁ బోలఁ డీ
వాయపురజ్జులాఁ డధిప వారల చందముపీనిచందమున్
నీయెడనిక్కమై తెలిసెనే ఖనరేంద్రులపోరిలోపలన్."

ఆర. 6-63.

" ఒకటనై నను వారియం దొక్కఁడైన
చిదురపాలును బోలండు సిగ్గు లేక
పాండవుల గెల్తు నేనని పలుకుచుండు
పీనిరజ్జులు దులువలు విండ్రు తగిలి."

ఉద్యో. 2-159.

సైంధవుపంపున గోటికాస్యుండు ద్రౌపదిని సంబోధించుట:

" పాలతి నీదు, జీవితేశ్వరుఁడను సుఖజీవితాత్మఁ
డెవ్వఁ డబల నీనామమై యింపు మిగులు
కేబ్ద మెయ్యది నాకు నిజంబు చెపుమ."

ఆరణ్య. 6-151.

కీచకుఁడు ద్రౌపదినిగూర్చి—

" దీనిజన్మంబునఁ దేజంబు నొందిన
యింతియుఁ బతియును నెవ్వరొక్కొ-
దీనినామాకృతి గా నోచిఁ బడిసిన
యింపగువర్ణంబు లెవ్వియొక్కొ-..."

విరా. 2-30.

సీత రామునితో—

" పడఁతి మెల్లన మతికొంతనడికిఁ దెలిసి
యలసమూర్తియై కనుదోయి నశ్రు లురులఁ


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గేలు ముకుళించి పసుమతీపాలఁ జూచి
ఎలుఁగు పత్తుకఁ దనులంగ నిట్టు లనియె."

ఆరణ్య. 7-159.

ఆర్జునుఁ డభిమన్యువధానంతరము దుఃఖించుట:

" అని యలంతమైఁ బలుమాట లాడుచుండి
తలఁచి మతీయును ధర్మనందనుని యాన
నంబు వీక్షించి నిర్జరనాథతనయుఁ
డెలుఁగుపత్తుకఁదనులంగ నిట్టులనియె."

ద్రోణ. 2-252

సావిత్ర్యుపాఖ్యానము—సావిత్రి తండ్రియొద్దకు వచ్చుట:

" నెచ్చెలులు దన్నుఁ గొలువఁగ
బచ్చవిలుతుకలిమి యొల్లఁ బద్మాసనయై
యచ్చుపడినట్లు మెఱయును
నచ్చటి కేతెంచె భూవరాత్మజ సెమ్మిన్."

"ఇట్లు వచ్చి సభీజనంబుల నంతంత నిలిపి మెలపుతోడిసాలపుననమ్మగువ లీలామధురంబుగఁ దండ్రికి దండప్రణామంబు సేసిన నాతఁ డత్తన్వి గుచ్చియెత్తి నిజాంకతలంబున నునిచికొని సముచితోపలాలనకేళీపరనోఁ డయ్యె."

ఆరణ్య. 7-126.

"...ఉత్తర సనుదెంచె నలరులిలుతుపువ్వుటమ్మనోలె.
వచ్చి కొలువు సొచ్చి నెచ్చెలిపిండు నం
తంతి నిలువఁ బనిచి యల్లనల్లఁ
గదిసి ప్రౌఢవనితకైవడి ముద్దియ
ముద్దు పుట్టఁదనపు ప్రొపుక్కటయును."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" తిగిచి కవుంగలించి జగతీవిభుఁ డక్కమలాయతాక్షి నె
మ్మొగము మొగంబునం గదియ మోపు గరాంగుళులం గపోల
మింపుగఁ బుడుకుక్ ..."

విరాట. 1-245.

"కుండలంబు లిమ్మని యడిగిన యింద్రునకు గర్ణుండిట్లనియె.

" అలసవిలాసలాలసరసాన్వితలైన నితంబినీజనుల్
వలసిన భూరివిస్ఫురిత వస్తుసమగ్రములైన గ్రామముల్
వలసిన నుల్ల సన్మణిసువర్ణవిభూషణగోధనావళుల్
వలసిన గోరు మిచ్చెద ధ్రువంబుగ నావుడు నాతఁ డిట్లనుక్:"

ఆరణ్య. 7-359.

" వలను శోభిల్ల నెవ్వాఁడైన వీఁడె య
ర్జునుఁ డని నా కిష్ట మూహించెనేని
పసదనం బే నిచ్చుభంగి యందఱకును
వివరించి చెప్పెద వినుఁడు మీరు
సాగడంగఁ దగురథ్యములతోడి సౌవర్ణ
రథములు వలసినరయము లావుఁ
బొలుపును గలుగుకాంభోజహయంబుల
వలసినఁ బేర్చుసత్త్వంబునందుఁ
బరిణతములగు సుందరకరివరముల
నలసినను చారులావణ్యవతుల వలసి
నను మహాగ్రామములు వలసినను గోర్కి-
క్కక్కు- డమ్మెటిమగని కే నిచ్చువాఁడ."

కర్ణ. 2-80.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనార్యుడు చేసిన జాతీయప్రయోగములు కొన్ని యీ వ్యాపర్వశేషమునఁ గానవచ్చుచున్నవి. ఇవి నన్నయభాగమునఁ గాన వచ్చుట లేదు.

" రాధేయుం డొకచీతికిం గొనఁడు దేవవ్రాతమున్ బోరులకి ."

విరా. 4-ఆ.

" కమలవరప్రదత్తవరగర్వితుఁడై మముఁ జీతికిం గొనం
డమితపరాక్రముండు ధనుజాధిపుఁ డీతఁడు."

ఆరణ్య. 5-286.

" ఆతూపు దప్పిన గాసియైతి."

శల్య.

" ఇవ్విధంబున నతం డేటు దప్పిన జోహారువెట్టుటయు."

ఆర. 4-862.

"ఈ దేవదేవు కరుణం
గా దే కురునాథ నిర్వికారుఁడనై నిఁ
ఖేదుఁడనై యుండుదు."

ఆరణ్య. 4-284.

"కా దేని గాండివ జ్యా
నాదము సురదుందుభిప్రణాదంబును నిఁ
ఖేదుఁడనై వించునధిక
మోదంబున నిత్యసౌఖ్యముం గైకొందున్."

ద్రోణ. 1-35.

"అమ్మగువకూఁతురు సుశోభన యనునది దానిచేత నసేకులు చేలుపడిరి. నీ వెంతవాఁడ వనిన" ఆరణ్య. 4-887.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తానఁటె మాంసము దినదఁటె
యీ నక్కయు బేలుపెట్టె నిన్నాళులు"

శాంతి

"తొడరి చరాచర ప్రతతితో జగమంతయు వార్ధిదొట్టిన
ప్పుడు" [తొట్టు=ఆక్రమించు.]

ఆరణ్య. 4–240.

"జగములెల్ల తొట్టి నిండారువెన్నెల నిట్ట వొడిచె."

నిర్వచ. రా.

ఇట్లీకవితాలక్షణములు, భాషాప్రయోగములు తిక్కనార్యుని రచనాపద్ధతి ననుసరించియుండుటచేతను, నివి వన్నయ రచనలో విశేషముగఁ గాన రాకుండుటచేతను, తిక్కన తరువాతికాలమువాఁడై యాతని కవిత ననుకరించి రచింపఁదగినవాఁడను నెట్టాప్రెగ్గడ 'తద్రచనయుకా' పూరించిన యారణ్యపర్వ శేషభాగములోఁ గనఁబడుచుండుటచేతను, నీయారణ్యపర్వ శేషము నన్నయరచనయొక్క శిథిలభాగపూరణము గాక కేవలనూతనరచనయేయని–శిష్టభాగపూరణమే యని, స్పష్టముచున్నది. ఎట్టాప్రెగ్గడ ఆరణ్యపర్వమం దవశిష్టభాగమునే పూరించియుండుటచేతను, తిక్కనార్యుఁ డనతారికలో వ్యాసభారతమష్టాదశపర్వనిర్వహణసంభృతమై యుండ అందు మూఁడుకృతు లాంధ్ర కవిత్వవిశారదుండు–నన్నయ భట్టారంపతానువిరాటపర్వమట యుద్యోగాదులంగూడఁగా పదునేనింటిని "తుదిమొట్టిక దెనుఁగున రచియించుటొప్పు"నని తెలుఁగున భారత మీపదేనుపర్వములతోఁ దుదిమొట్టునని యే స్పష్టముగాఁ జెప్పి, తనరచనతో భారతము సంపూర్ణమగు నని యెంచుటయే గాని యాంధ్రభారతరచన యింకను తొలఁపడియుండునని యాతఁడు తలంచిన ట్లగపడకపోవుటచేతను,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాతనికాలమునకు మూఁడుపర్వములు సంపూర్ణముగా నున్నవనిగాని, లేదా నన్నయభాగము నాతఁడు చూడకయే రచించెననిగాని చెప్పక తప్పకున్నది. నన్నయభాగములోని కొన్నిపద్యములనుమాత్ర మాతఁడు వినియుండవచ్చును. మూఁడవపర్వములోని భాగము కొంతవఱకియున్నఁ గాని, అట్లున్నదని యాతఁ డెఱింగి యున్నఁడుగాని, తుదిముట్టింతునని చెప్పియుఁ, దరువాతనైన నాశేషమును బూరింప దొరఁకొనకపుండునా. ఈ తుదిముట్టింతు నన్నది 15 పర్వములే యని చెప్పుటకేమో, ఆది యు ప్రాసఁగను. ఈపద్యములలోని క్రియలకు ప్రధానకర్త పై పద్యము లోని "భారతాఖ్యమసు లేఖ్యంబైన యామ్నాయము" అనునది "ఆది యసు" అని యాభారతగ్రంథమునే యనువదించి, అందులో 18 పర్వ ములున్నవి, అందు మూఁడు కృతులు నన్నయ రచించెను—తిక్కన 15 మ రచించి తాను తుదిముట్టింతునని స్పష్టముగాఁ జెప్పియున్నాఁడు. కావున తిక్కన తరువాత నలఁబది యేఁబదేండ్లలో నీభాగము శిథిలమై పోయిన దనుటకంటె తిక్కన యీ పర్వములను జూడలేదనుటయే యుక్తముగాఁ గనఁబడుచున్నది.

నన్నయ రచించిన భారతమును తిక్కనార్యుఁడు చూచినను జూడకున్నను, మొత్తముమీఁద నాతఁడు ప్రారంభించిన భారతాంధ్రీ కరణోద్యమమును కొనసాగించి తుదముట్టింపవలయునని మాత్ర మాత నికి దృఢసంకల్పము గలిగినది. మొదటి మూఁడుపర్వములు రాజమ హేంద్రవర రాజ్యస్థానకవి యగు నాంధ్రకవిత్వ విశారదుం డొనర్చెనని విన్నాఁడు. ఈ పర్వములు ముఖ్యముగా ఆది యారణ్యపర్వములు విశే షముగ నుపాఖ్యానములతోఁ గూడియున్నవి. పాండవులనుగూర్చిన కథ స్వల్పమే. అదియునువారిసుఖములను, కష్టములనుగూర్చి తెలుపుటకేగాని పాండవుల యభ్యుదయమును దెలుపునది కాదు. పాండవుల యభ్యుదయ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిన్నములు విరాటపర్వమునుండియే గనఁబడుచున్నవి. ఈతరువాతి పర్వములలోఁ జాలవఱకు కథ యంతయు పాండవవీరులకు సంబంధించినదే; ఉపాఖ్యానములును చాలతక్కువ. పాండవులీపర్వాంతమునఁ దమ వనవాసాజ్ఞాతవాసాది క్లేశములనుండి విముక్తిఁ బొంది బయలువడిరి. ఈ కారణము చేతనేగావలయు, విరాటపర్వపఠనము శ్రేయోదాయకమని తలంపఁబడుచు వచ్చినది. భారతపఠనము గూడ నీ పర్వముతోడనే ప్రారంభింపఁబడు నాచారమును బలిసినది. ఇంతేగాక తిక్కనకవితోద్దేశములకు మొదటి మూఁడుపర్వములకంటెను గూడ నీతరువాతి కథ యెంత తగియున్నదో యాతఁడు గ్రహించినవాఁడు గనుకనే, దానిని

"హృదయాహ్లాది చతుర్థ మూర్జి తకథోపేతంబు నానారసా
భ్యుదయోల్లాసి విరాటపర్వ మట యుద్యోగాదులం గూడఁగా
బదునేనింటిఁ దెనుంగుబాన జనసంప్రార్థ్యంబులై పెంపునన్
దుదిముట్టన్ రచియించుటొప్పు బుధసంతోషంబునిండారఁగన్.

అని యింతగాఁ బ్రశంసించినాఁడు. హృదయాహ్లాదిత్వము, ఊర్జితకథోపేతత్వము, నానారసాభ్యుదయోల్లాసిత్వము అను విశేషణములే భారతరచనాసందర్భమున నీతనిదృక్పథమును మనకు సూచించుచున్నవి. ఈతనిది ముఖ్యముగా గావ్యకళాదృష్టి, రసమయమగు దృష్టియేగాని, నన్నపార్యుని సంహితా రచనాదృష్టి- యాగఫలసంపాదనాదృష్టి- వైదికమతధర్మరక్షణదృష్టియు-మాత్రము గాదు. కావుననే నన్నపార్యుఁడు "జగద్ధితముగ" రచించిన మొదటి మూఁడుపర్వములజోలికిఁ బోవక, "బుధసంతోషంబు నిండార", "భారతామృతము కర్ణ పుటంబుల నారఁగ్రోలి యాంధ్రావళి మోదముంబొరయునట్లు" గనుమిగిలిన పదునేనింటిని దెనుంగుబాసను రచించినాఁడు. ఈతఁడు తలంచిన ట్లీభారతమాంధ్రావళికి


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మోదముగూర్చియుండును. ఇది విశేషముగాఁ జదువఁబడుచుండుటం
బేసియే, నన్నయ రచితంబగు మొదటి భాగమునుగూర్చి జనులలోఁ
గౌతూహలము పెరుఁగుటయు, నదియుఁ బైకి దీయఁబడి ప్రచారములో
నికి వచ్చుటయుఁ దటస్థించియుండును. తిక్కనకు సమకాలికులు,
గొంచెము తరువాతివారు నగు కేతన, మంచన, మారనలు నన్నయభట్టును
స్మరించియున్నారు.

అందు మారన

"సారకథాసుధారస మజస్రము నాగళపూరితంబుగా
నారఁగఁగ్రోలుచుఁ జనులు హర్ష రసాంబుధిఁ దేలునట్లుగా
భారతసంహిత న్మను త్రిపర్వము లెవ్వఁ డొనర్చె నట్టి వి
ద్యారమణీయు నంధ్రకవితాగురు నన్నయభట్టుఁ గొల్చెదఁ."

అని భారతసారకథాసుధారసము నాగళపూరితంబుగా జనులు గ్రోలు
నట్లుగా రచించెననియే వ్రాసియున్నాఁడు గాని, యీతఁడు తిక్కన
వ్రాతనుబట్టియే వ్రాసియుండకపోయినచో, మార్కండేయపురాణ
మును దెనిఁగింపఁజేపట్టిన యీతఁడు నన్నయయరణ్యపర్వశేషము నేల
పూరింపక విడిచియుండెనో తెలియదు. నన్నయరచిత భాగము నీతఁడు
చూచియే యుండె నన్నచో నంచలిశేషమును రచింపకుండుటకు
భయకారణముతక్క వేఱుకారణము కనఁబడదు. కేతన దశకుమార
చరితమునను నన్నయను స్మరింపనైనలేదు. ఎట్లాగైనఁగడకు గొంచెము
ముందుకాలమువాఁడగు విన్నకోటపెద్దనగూడఁ దెనుఁగుకవిత్వ మన్నఁ
జెవిఁజెట్టలేకుండి రని చెప్పుటనుబట్టి రాజమహేంద్రవరపండితులు
నన్నయగ్రంథమును వ్యాప్తిలోనికి రాసుండఁ జేసిరేమో యని సందేహిం
చుట కవకాశము లేకపోలేదు. ఎట్లాగైనఁగడకాలమున నాంధ్రదేశ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాలపుత్తైన కొండపేటి ప్రభువుల ప్రాపును బడసి రామాయణమును రచించి, భారతమున పుత్తరభాగమను హరినంశేమును రచించుసందర్భమున నీనన్నయ రచితభాగమును బయటపుఁ దీయించి, యది కొఱవడియుండుటనుజూచి యద్దానిని బూరింపఁగడఁగెనని తోఁచుచున్నది.

## తిక్కన యద్వైతభావము:

తిక్కనార్యునకు భారతరచనాకాతుకము, దానిని దుదిముట్టింప వలయు ననుతలంపు కలుగుటపుఁ బూర్వమాత్రఁ డెట్టి భావముతో దీనిని గ్రహించి రచింప దొరఁకొనెనో మన మించుక విచారించినచో, నొక్కభారతమునఁ నన్నయతిక్కనల రచనలలో భేదము కలుగుటపుఁ గల కారణమును సుస్థిరపఁగలుగుదుము. తిక్కన భారతము రచించునాఁటి కాతనికి రచనావిషయమున (నన్నయపువలెఁ కేవల పురాణకథారచనదృష్టి గాక) కావ్యకళాదృష్టి యెట్లు ప్రబలినదో యట్లే భారత గ్రంథప్రతిపాదితార్థ విషయమున నద్వైతదృష్టియుఁ బ్రబలినది. నన్నయపువలెనే తిక్కనకు నీభారత మామ్నాయంబే. "నన్నయ మహాభారతసంహితారచనబంధురుఁడు" కాఁగా, తిక్కనార్యుఁడు "పూజ్యమూర్తి యగు భారతసంహితఁ జెప్పఁగనటచేఁ" దనపుట్టువు కృతార్థతను బొందినదని తలంచియున్నాఁడు. కాని యీ సంహితను నన్నపార్యుఁడు కేవలము కర్మపరంబగు వైదికదృష్టితోఁ జూచియుండ, తిక్కనార్యుఁడు దీనిని భిన్నమత సమన్వయపరంబగు నద్వైతదృష్టితోఁ జూచియున్నాఁడు. తిక్కనయు మొదట నన్నయవలెనే వైదికమతమందలి కర్మమార్గమునఁ బ్రవిశేషాభిమానము కలవాఁడై యుండెను. "వైదికమార్గనిష్ఠ మగువర్తనముం దగ నిర్వహించుచుండెను." యజ్ఞయాగాదులను జేయుచుండెను. ఉత్తరరామాయణమున నాతఁడు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'హరిహరపద్మగర్భుల' నేభక్తితోఁ గొలిచియున్నాఁడు. ఆకాలపు శిష్టాచారము ననుసరించి గ్రంథాదిని సంస్కృతశ్లోకమునే రచించి సంస్కృతభాషాభిమానమునే వెల్లడించినాఁడు. కాలక్రమమున లోకానుభవము కలిగినకొలఁది, నాకాలమునఁ బ్రబలిన మతవైమ్యములు, కొట్లాటలు చూచినకొలఁది, "భేదములేని భక్తి యాతని మదిని నిర్మలమైత్తిగఁ జేయుచుండె", నాతని కద్వైతభావమున రుచి యేర్పడినది. హరిహరనాథుఁ డిద్వైవమగుట తటస్థించినది. భారతరచనకుఁ బూర్వమునే యీతఁడు రచించినదిగా నీతని స్వప్నవృత్తాంతమునఁ దండ్రిచేఁ జెప్పఁబడిన

"కిమస్థిమాలాం కిము కాస్తుభంవా
పరిష్క్రియాయాం బహు మన్యసే కిం,
కిం కాలకూటఃకిమువా యశోదా
స్తన్యం తవ స్వాదు పద ప్రభో మే."

అను శ్లోకము నీమధ్యకాలమునే రచించియుండును. దేవకీనందనశతకము నీకాలమునఁ రచించియుండును. తిక్కన యద్వైతభావమున నొకవిశేషము కలదు. అది కేవలవాదముకొఱకైనదియు, మాటలతోడనే కడుపునిండించునదియుఁగాక, సక్రమసాధనతోఁగూడి యాతనికి సంపూర్ణముగా ననుభవములోనికి వచ్చిన యద్వైతభావము. ఇది కర్మమార్గముతోఁ బ్రారంభించి క్రమముగా భక్తిమార్గమునుబట్టి యేకాంతభక్తి మూలముగా నేర్పడిన జ్ఞానాతిశయముచేఁ గుదిరిన యద్వైతభావము. ఇట్టికక్ష్యల నన్నిటి ననుభవించి సాధనచే దాఁటి పరమప్రాప్యమును బొందినవాఁడు గనుకనే తిక్కనార్యునియం దిన్నివిశేషగుణములు కనఁబడుచున్నవి. లోక్యమునకుఁ బరమలోక్యము. వైదికము



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నకు నైదికము. క్రతువులఁజేసి సోమయాజి యైనాఁడు. నన్నయ జప హోమతత్పరుఁడే గాని క్రతువులవఱకు వెళ్లనేలేదు. రాజకీయముగఁ బనప్రభువు కోలుపోయిన రాజ్యమును దనప్రజ్ఞచే సాధించిపెట్టిన సమర్థుఁడు. ప్రతివాదిభయంకరుఁడై గణపతిదేవుని యాస్థానమున నైన పండితుల నోడించిన ప్రతిభాశాలి. రాజ్యతంత్రజ్ఞత, నీతికుశలత, సమస్త సాంగ్రామికవిషయానుభవము, మొదలగు నానియం దాతని యాధిక్యము నకు భారతమే ప్రబలనిదర్శనము. ఇన్నిగుణము లొక్కనియందు కేంద్రీకృతములగుట మఱియొకచోటఁ గానము. ఇంతేకాదు. వీనినన్నిం టిని మించిన యద్వైతభావము, బ్రహ్మజ్ఞానము, సర్వవిషయసమన్వయబుద్ధి కలిగి, యొకవైపున నద్వైతానుభవానందమును గ్రోలుచు, మఱియొకవైపున కావ్యరసముం గొనియాడుచుండెను. ఈవిషయము లన్నియు తిక్కనార్యుని గ్రంథముల యవతారికలను సవిచారంబుగఁ బదువుచేతనే మనకు స్పష్టం బగుచున్నవి. ఉత్తరరామాయణావతారికాంశములను భారతావతారికాంశములతోఁ బోల్చినప్పుఁడాతని కళాప్రతిభలయందును, మతభావములయందును గలిగిన సక్రమపరిణామ ములయొక్క చిహ్నములు, కక్ష్యలు (stages in the development of his mind and art) మనము సుస్థిరపఁగలుగుదుము.

తిక్కన యవతారికలు:

సామాన్యముగా విశేషప్రఖ్యాతిగాంచిన మహాకవులయొక్క యు లోకవిత, వారికిఁ బూర్వమునఁగల కవిశిఖామణుల కవితా సంప్రదాయమునే యనుసరించి రచింపఁబడినదై యుండినను, కాలక్రమమున వారికి లోకానుభవము కలిగినకొలఁది, వారిబుద్ధియుఁ, బరిపక్వతను బొంది, లోకతత్వమును, జీవితసమస్యలను నవగాహనచేసికొనుటచే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వారిప్రతిభ వికాసమును బొందుటయు, నప్పుడు వారు ప్రాఁతపుంజలను వదలి స్వీయభావములను, ఆత్మవ్యక్తిత్వమును, ప్రతిభావిశేషమును వెల్లడించుచు క్రొత్తమార్గములను రచించి తమ చాతుర్యమును వెలయించు తురనుట సారస్వతచరిత్రముల నించుక పరిశీలించినవారికిఁ దెలియని విషయము కాదు. ఒకకవి తనకాలమునఁ బ్రబలిన కవితాసామగ్రిని, సంప్రదాయములను నెట్లుపయోగించుకొని, వాని నతిక్రమించి స్వీయకళాచాతుర్యము నెట్లు చూపినాఁ డనుదానిని బట్టియే యాతని మహత్త్వము ప్రకటితమగుచుండును. షేక్స్పియర్, కాళిదాసాదుల పూర్వోత్తరకాలకవితా రచనలనుబట్టి వారి కళాప్రతిభల సక్రమాభివృద్ధిని గూర్చియు, భావముల పరిణామమును గూర్చియు నసేషులు సాహిత్యవిమర్శకు లనేకవిధములఁ నిరూపించియే యున్నారుగదా. తిక్కనార్యుని కళాచాతుర్యము, ప్రతిభామహత్త్వము మొదలగువాని క్రమాభివృద్ధిని, భావముల పరిణామమును ఆతనిరచనలే వెల్లడింపఁగల వనుటలో సందేహము లేదు. భారతరచనాకాలమునకు రామాయణరచనాకాలమునకంటె తిక్కన కవితాకళయం దత్యంతకాళిమ, స్వభావయం దభిమానము, మనోధైర్యము, ఆత్మస్వాతంత్ర్యము, నిర్మలభక్తి, ఆద్వైతభావము బాగుగఁ గుదురుపడినవని చెప్పఁదగియున్నది. స్వీయభాషాభిమానమే భారతప్రారంభాదిమంగళశ్లోకమునాంధ్రభాషలో రచింపఁజేసియుండును. ఇంతేగాక యీపద్యము తిక్కనార్యుని నిరూఢాద్వైతభావమును వేనోళ్ల నుద్ఘోషించుచున్నది. నన్నయ భారతరచనను ప్రారంభించిన కాలపుఁబరిస్థితులకును, తిక్కన దానిని మరలఁ జేపట్టి తుదముట్టింపఁగడంగినకాలపు పరిస్థితులకును భేదము కలదు. వేదబాహ్యములగు మతములు ప్రబలినకాలమున వైదికమతాధిక్యమును వ్యక్తము చేయుటయే నన్నయకుఁ బ్రధానకార్యంబైనది. కావున నీమతమునఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రధానదేవతలను బ్రహ్మ విష్ణు మహేశ్వరు లనుమూర్తిత్రయమే లోకస్థితికి ముఖ్యకారణమనియు, వీరు వేదస్వరూపులే యనియుఁ జెప్పుచు వైదికమతాధిక్యము నుద్ఘోషించువాఁడువోలె 'తే వేదత్రయమూర్తయఃʼ 'సంపూజితాఽవస్సురైఃʼ, అని మూర్తిత్రయమును స్తోత్రము చేసినాఁడు. తిక్కనకాలమునకు స్థితిగతులు మాఱినవి. త్రిమూర్తులలో నొకరిని కొందఱును, మఱియొకరిని కొందఱు పట్టుకొని 'మాదేవుఁడు గొప్ప, మాదేవుఁడు గొప్పʼ యని కొట్టుకొనుచు రాజుల నాశ్రయించి తమతను మతములలోనికి వారిని ద్రిప్పికొని, వారి యధికార బలము మూలముగాఁ దమమతమునఁ జేరనివారిని హింసింప మొదలు పెట్టిరి. తిక్కన యీమూర్తిత్రయభేదకల్పనము, తత్పూజావిధానము మూలముగా దేశమునఁ గలిగిన యల్లకల్లోలమును జూచి, శైవులు, వైష్ణవులును గూడి నా శ్రుతిస్మృతులనే యాధారముగాఁ జేసికొని, వాని కర్థభేదమును గల్పించి, స్వస్వమతానుకూలములగు వాక్యములను గనఁబఱుచుచు వాదించుచుండుటను గ్రహించి, యిట్టి విభేదములను బోఁగొట్టి సర్వమతములకు సమన్వయమును గల్పించున దొక్కయద్వైతభావమే యని నిశ్చయించి, పంచమవేదం బనఁబరఁగు భారతమును దత్ప్రతిపాదకంబే యని యెంచి, నన్నయ విడిచిన భాగమును దెనిఁగింప మొదలిడి, ఆదినే

'శ్రీయన గౌరినాఁ బరఁగు చెల్వకుఁ జిత్తము పల్లవింప భ
ద్రాయితమూర్తియై హరిహరంబను రూపముఁ దాల్చి 'విష్ణురూ
పాయ నమ శ్శివాయ' యని పల్కెడుభక్తజనంబు వైదిక
ధ్యాయిత కిచ్చ మెచ్చుపరతత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్.'

అను మంగళపద్యమునసే "హరిహరులకు భేదములేదు, వీరి నట్టిభేదదృష్టితోఁ జూచి కొలుచుచు జనులు పరస్పరద్వేషమును బెంచుకొనుట


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముక్తిసాధనము గాజాలదు. విష్ణురూపుండే శివుఁడని తలంచి యద్వైత బుద్ధితో నాపరతత్త్వమును ధ్యానించు భక్తజనులే యాపరమేశ్వరుని మెప్పు వడయుదురు-అను నీగంభీరార్థమును సూచించువాఁడువోలె నీ పద్యమునుమూలముగా పరతత్త్వప్రశంస చేసియున్నాఁడు. ఆతత్త్వము హరిహరరూపమున్నాఁడు. అది భద్రాయితమూర్తి. శ్రీయన గౌరినాఁ బరఁగు చెల్వకు చిత్తము పల్లవింపఁజేయునది. పుమ్కరపలాశవన్నిర్మి ప్తుఁడగు పురుషుఁడు ప్రకృతిచిత్తమును పల్లవింపఁజేసినపుడే శ్రీయని, గౌరియని,హరియని,హరుఁడని భేదము బయలుదేతి సృష్టిక్రమము నడచు చుండును. మూలపురుషుం డొక్కఁడె గావున నాతని భిన్నస్వరూప ములనె పట్టుకొని మతభేదములను గల్పించుకొని దేశమును క్షోభపెట్ట వలసిన యవసరములేదు. "విష్ణురూపాయ నమశ్శివాయ" యని యిద్ద తీకి నభేదమును గుర్తించి, యాపరతత్త్వమును గొల్చిన ముక్తిని బొందు దురని సూచించినాఁడు. ఆపరతత్వమునె తానును గొలిచినాఁడు. తా నిప్పుడుకావ్యసృష్టి చేయఁదలఁచినవాఁడగుటచే "సకలబ్రహ్మ"ప్రార్థన మునేచేసినాఁడు. దానిఫలముగా నాతఁడు కవిత్వతత్వనిరతిశేయానుభా వానందభరితాంతఃకరణుఁడైనాఁడు. అనఁగానద్వైతభావనిరూఢితో పాటు ఆతనికిఁ గవిత్వతత్వనిరతిశేయానుభావానందము కాలక్రమమునఁ గలిగినది. నిర్వచనోత్తరరామాయణము రచించిన కాలమున కాతనికి "కవితావిలాసములే" కనఁబడినవి గాని కవితాతత్త్వము బోధపడినట్లు లేదు. ఆదికవులను, నూత్నసత్కవీశ్వరులను గొల్చునాచారము నతిక్ర మింపలేదు. వారికృపచేతనే తాను 'కవితావిలాసవిస్తరమహనీయుఁడ' నైతినని చెప్పినాఁడు. కాని భారతరచనాకాలమున కీతనికిఁ గవితావిలా సములేగాక, కవితాతత్వమే బోధపడినది. దానివలనఁ గలుగు నానం దమునకుఁ బరవశుఁడై భారతరచనకుం గడంగెను. కావున నాతనికి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోచరించిన కవితాతత్త్వస్వరూప మాతనిభారతమునఁ బొడకట్టకమానదు. బాగుగ పరిశీలించినచో నుత్తమ కవితా ప్రధానలక్షణంబులగు రసావిష్కరణము, తత్తద్రసాభ్యుచితరచనాకౌశలము, ప్రౌఢత్వము, స్వభావోన్మీలనాశక్తి, ఉచితానుచిత పరిజ్ఞానము, నీమొదలగు నుత్తమ గుణంబుల నసమానచాతుర్యముతో వెలయించుటంజేసి భారతరచనాకాలమున కాతనియంతఃకరణ మెట్టినుత్పరిపాకమును బొందినదో తెలియఁగలదు.

ఈతని భారతమున కళాసౌందర్యము, నద్వైతభావమును చక్కని సమ్మేళనమును బొందినవి. నన్నపార్యుఁడు కేవల కర్మ పరమగు వైదికమతదృష్టితోఁ గొంతభాగమును రచించినను, ఈభారతమును కృష్ణద్వైపాయనుఁడు అద్వైతార్థబోధకం బగునటులనే రచియించియున్నాఁడు గాని మతవైషమ్యములను పెంచుటకుఁ గాదు. వేదములలోను, స్మృతులలోను వివాదాస్పదము లగు తావులయం దీ పంచమవేదముసమన్వయమార్గమును దెలుపును. ధర్మార్థకామమోక్షములకు సూటిమార్గమును జూపును.

" వేదములకు నఖిలస్మృతి
వాదములకు బహుపురాణ వర్గంబులకుఁ
వాదైన చోటులను దా
మూదల ధర్మార్థకామమోక్షస్థితికిఁ."

అని తిక్కనార్యుఁ డీభారతమునొక్క 'ధర్మాద్వైతస్థితి'ని వ్యక్తము చేసినాఁడు. ఇట్టి భారతమును భవ్యకవితావేశుండు, విజ్ఞానసంపద్విఖ్యాతుఁడు నగు కృష్ణద్వైపాయనుఁ డీ యద్వైతభావముతోనే రచించినాఁడు. దాని నీతఁడు ప్రబంధమండలిగాఁ దెనుఁగున రచింపఁబూని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాఁడు. ఆవేశమే (inspiration) కవితకుఁ గారణమని సూచించుచుఁ, దానట్టి కవితావేశముచేతనే యీ గ్రంథరచనకుఁ బూనితి నని చెప్పు వాఁడువలె నాయావేశఫలమును దనగ్రంథమునసే స్పష్టపఱిచినాఁడు.

## తిక్కనకవితావేశము:

అట్టి కవితావేశసమయమునసే యీతనికి స్వప్నముకూడఁ గలిగినది. కవితావేశమునకు భక్త్యావేశముకూడ తోడుపడి యుండును. తాను చేయఁదలఁచిన మహాకార్యమునకుఁ దగిన పూర్వరంగమును గల్పించికొనినాఁడు తిక్కన. ఇష్టదేవతను సాక్షాత్కరింపఁజేసికొని నాఁడు. మనల నీలోకమునుండి మఱియొక స్వప్నలోకమునకుఁ దాత్తుగా నెత్తుకొనిపోయినాఁడు. నన్నయ వైదికమార్గమునకు భక్తిమార్గమును గూడఁగలిపి రెంటికి సమ్మేళనము చేసి, యద్వైతానందాంబుధిలోను, దానితోపాటు కావ్యరసాంబుధిలోను మనలను ముంచియెత్తినాఁడు. ఈ స్వప్నవృత్తాంతమునందు తానుకవితావేశుఁడై భారతరచనాకాతుకమున మన మలరియుండు సమయమున సంభవించిన యనన్యసామాన్యకారణంబను పరమధర్మప్రకారంబట. ఈరెంటికి సమ్మేళనముచేసి యొక యద్భుత సన్నివేశమును (romantic situation) కల్పించినాఁడు తిక్కన. దీనిమూలమున స్వీయచరిత్రయం దనేకవిషయములను వ్యక్తముచేసినాఁడు. మొదటి దత్యంతపితృభక్తి. తరువాత నాతని వినయసౌశీల్యములు. జ్ఞానవైరాగ్యములు, వివేకము ఆదృశ్యము నెంత వ్యక్తమను నట్లుగా మనకనులయెదుటఁ బెట్టినాఁడో చూడుఁడు.

ఆ సర్వేశ్వరుండు సన్నిధిచేయుటయు, "ఏనును భక్తిమయం బగు సాష్టాంగ దండ ప్రణామం బాచరించి కొండొకదొలంగి వినయావనతుండనై లలాటోపరిభాగంబున నంజలిపుటంబు ఘటించి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నయనంబులు న వయవంబులును ప్రమదబాష్పసలిల విలులితంబులును బులకపటలపరికలితంబులుంగా నంతంత నిలిచిన" నద్దేవుం డను కంపాతిశయంబునఁ దన దక్షిణశ్రేత్రంబున సుధారోచియకా నాతనివింతలేక చూచెనఁట. పరమేశ్వరుం డాశ్రితసులభుండు గావు నను, నీతిఁడు పరమభక్తుం డగుటవలనను, కిమస్థిమూలా మిత్యాదిశ్లోకము లచే నిదివఱకు స్తుతింపఁబడి వానిని గాఢాచరంబున నాదరించియున్న వాఁ డగుటచేతను, తన కీదేవుఁడు చిరపరిచితుఁడే యని సూచించుచున్న ట్లున్నాఁడు. పిదప నాహరిహరనాథుఁడే యీతనివై దికమూర్ధన్యమగు వర్తనమును, భేదములేని భక్తిని, నిర్మలమైన జ్ఞానమును బ్రబోధించి, యీతనియందు కర్మయోగభక్తియోగజ్ఞానయోగముల కెట్లు చక్కని పొందిక కుదిరియున్నదో తెలిపియున్నాఁడు. దీనివలన తిక్కనార్యుని మతి మెట్టి క్రమపరిణామము నొందినదో తెలియవచ్చుచున్నది. (His religion a thing of gradual growth). పంచమవేదంబగు భారతము జనుల కారాధ్యంబగుటచే దానిని దెనుఁగించుట భవ్యపురుషార్థ తరుపక్వఫల మగునని పెద్దలు పలుకుచుండిరి. అట్టి దానికిఁ దానె కృతిపతిత్వ మర్థించి వచ్చినట్లు చెప్పినాఁడు. వేదములనువలెనే యీ పంచమవేదమును గూడ నప్రభంశభాష యగు తెనుఁగున రచించుట కూడదను ఛాందసుల వాదబలముచే, నన్నయ రాజాదరణముచేఁ బ్రారంభించి కొంత రచించి విడువఁగా, నా మిగిలినభాగమును మఱి వ్వరు చేపట్టక భారతాంధ్రీకరణకార్యము నిలిచిపోఁగా, నీ కాలమున తిక్కన మరల దానిని చేపట్టి సర్వసుతసమన్వయమును, చతుర్వర్గ సమన్వయమును గూడ దీనిచే సాధింపఁజెంచి, హరిహరనాథుఁడే దీనికృతిపతిత్వ మర్థించి వచ్చినాఁ డనుటచేఁ దన కాపరతత్త్వమునఁగల భక్త్యావేశమును వెల్లడించుటే గాక, తనకాలమున నీ యుద్యమమును ప్రతి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘటింప యత్నించు ఛాందసుల నోళ్లు కట్టివేయుటకు యత్నించిన వాడువలె గనఁబడుచున్నాఁడు. పరమేశ్వరుని యంగీకారమే దీనికిఁ గలదని ఘోషించినవాడువలె నున్నాఁడు. ఆ దేవుఁడు ప్రత్యక్షమైనపు డీతఁడు చూపిన భయభక్తులు, వినయవివేకము లీతనియేకాంతభక్తిని, ఆత్మజ్ఞానసంపన్నత్వమును జాటుచున్నవి. ఆశ్రితులకుఁ బరమేశ్వరుండత్యంతసులభుండని బుధులవలన వినియుండుటంజేసి తాను బాలస్వభావుఁడైనను నట్టిమహనీయమహిమ దొరకొనుటయుఁ గలుగునకాకయని తలంచినాఁడు. తాను జేయంబోవు విన్నపమునకు ముందుగా కొమ్మనామాత్యు నానన బాలోకించి యాతనియనుమతిని బడసి పితృభక్తి వెల్లడించినాఁడు. బాలస్వభావుఁడనే యని చెప్పుకొనుచున్నను ఎట్టిమహత్తరంబైన విన్నపము చేసినాఁడో చూడుఁడు:

"భూరి భవత్కారుణ్య
క్షీరాంబుధి నాదు తుచ్ఛచిత్తంబును వి
స్తారమహితముగ నుంచితి
వారయ నచ్చెరువు గాదె యఖిలాండపతీ.

"ఇంతకు సేర్చు నీకు నొకయింతితిలోన నుదీయవాణి న
త్యంతవిభూతిఁ జెం పెసఁగునట్టి నినుం గొనియాడుచేత దా
నెంతయుఁ బెద్ద నీకరుణ నిట్లు పదస్థుఁడ నైతి నింక జ
న్మాంతరదుఃఖముల్ దొలఁగునట్లుగఁ జేసి సుఖాత్ముఁ జేయవే."

ఇట్లా యఖిలాండపతి యెదుట సాక్షాత్కరించిన సందర్భమునఁ దన యకించనత్వమును జక్కగా వెల్లడిచేసినవాఁడైనను అప్పుడు కోరినవర మీతఁడు మహాజ్ఞాని యనియే తెలుపుచున్నది. ఇట్టి యకించనునకు, తుచ్ఛచిత్తునకు, బాలస్వభావున కట్టిమహనీయమగు కోరిక



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోరుట తనునాఁ ఆతఁడు కోరఁగలఁడా-యను ప్రశ్న కాతఁడే సమాధానము చెప్పుచున్నాఁడు. ఉపలాలితుండను డింభుండు దనకొలంది యెఱుంగక మహోపదార్థంబు వేఁడువిధంబున తాను బ్రహ్మానందస్థితినే గోరినాఁడఁట. దీనిబలనసే యీతనికొలంది మన కెఱుకపడుచున్నది. ఎట్టి యెఱుకగలవాఁడో వ్యక్తమగుచున్నది. తిక్కనార్యుఁడు మహాజ్ఞాని, ముముక్షువు. ఇట్లు జనన మరణాదులైన సంసారదుఃఖములకు నగపడకుండునట్టి జ్ఞానతేజములు గాంచి—అట్టి జ్ఞానసూర్యోదయంబగుటఁ తోడనే—మేలొక్కనినాఁడఁట. ఆజ్ఞానసూర్యుని వెలుఁగులో నట్టిపదమును గాంచి, పుణ్యచరిత్రుఁడై, తన భారతసంహితారూపం బను కావ్యకవిత్వసువిభూతికి నా పరమేశ్వరుని బట్టముగట్ట సిద్ధపడినాఁడు. తానొక మహాభక్తుఁడు గావున నీమహత్కార్యమునే భక్తకోటికినరణీయుండయ్యెను. ఈతని వినయసంపద, భక్త్యావేశము ఆత్మస్వరూపజ్ఞానముచేఁ గలిగినవేగాని తెచ్చిపెట్టుకొనినవిగాఁ గనఁబడవు.

"ఏపట్టునఁ బూజ్యమూర్తియగు భారతసంహిత," "జనాభ్యర్చితమై" యున్నది గావున నా, భారతామృతము కర్ణపుటంబుల నారఁగ్రోలి యాంధ్రావళి మోదముం బొరయునట్లుగ మహాకవిత్వదీక్షావిధిని బొంది పద్యములను గద్యములను కృతులు రచింతునని ప్రతిజ్ఞ చేసినాఁడు. ఈతఁడిచ్చటఁ జేయఁబూనినది కేవలము భారతాంధ్రీకరణమాత్రముకాదు. ఒక్కకృతియుఁ గాదు. కృతులు. భారతసంహితను కృతులుగా రచింపఁదొడంగెను. ఈ విషయ మింతపూర్వమే చెప్పియున్నాఁడు. "ఈ ప్రబంధమండలి కధినాథునిగా నేపురుషునిఁ బేర్కొనువాఁడను" అని మొదట నాలోచించినాఁడు. కావున భారతరూపమున నీతఁడు రచింపఁదలఁచికొనినది ప్రబంధమండలిగాని యొక్కకృతిమాత్రము కాదనుట స్పష్టమగుచున్నది. మొత్తముమీఁది



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సాత్యవతేయ సంస్మృతిక్ర శ్రీవిభవాస్పదంబయిన చిత్తముతోడ ధర్మా
ద్వైతస్థితిని భారతసంహితను దెనుంగుబాన రచించు చున్నను,
అందలి యేఘట్టమున కాఘట్టము నొకప్రబంధముగాఁ జేయఁదలంచి
నట్లు కనఁబడుచున్నది. విరాటపర్వ మొకప్రత్యేకప్రబంధమే యని
యూ, నిందలిలక్షణములే తరువాతి ప్రబంధకవులకు మార్గదర్శకములైన
పనియూ మన మించుక పరిశీలనాదృష్టితోఁ జూచిన గోచర మగును.
"హృదయాహ్లాది చతుర్థ మూర్జితకథాపేతింబు నానారసాభ్యుదయో
ల్లాసి" యని ప్రశంసించియే యున్నాఁడుగదా. ఏకథమట్టు కాకథలో
నొకవిధమున నైక్యైక్యము (unity of plot), పూర్వోత్తరసంబర్భము,
నాయకపాత్రల స్వభావసంభావనాదికమం దౌచిత్యము, నీ మొదలగు
గుణములను పాటించుచు రచించెనేగాని మూలగ్రంథమునందలి యసం
దర్భములను దొలఁగింపక, భాషాంతరీకరణమును ముద్దేశముతో మూలాను
సారముగ మాత్రమే యీతఁడు రచించియుండలేదు. కర్ణపర్వము
చివరకూడ నీ ప్రబంధపదమునే యీతఁడు వాడియున్నాఁడు. కీచక
వధ మొదలుగాఁగల రసవంతేచ్ఛులైన యీయాఘట్టములకు రచనాకౌశల
మునుబట్టిప్రబంధములనియే పేరుపెట్టఁదలఁచినట్లు కనఁబడుచున్నది.
ఇట్టి ప్రబంధమండలి నపారకృపాపరతంత్రపృథ్వీశ్వరుఁడైన దేవదేవు
నకుఁ బ్రీతిగ నిచ్చుటంజేసి యివి పుణ్యప్రబంధంబు లైనవి. ఇది
యంతయు ననన్యసామాన్య కారణంబగు పరమధర్మప్రకారం బైనది.
ఈభారతరచనావిషయము నెట్టి పూజ్యభావమున, నెట్టి భక్త్యావేశ
మును, ఎట్టి కవితావేశమున, ఎట్టి జ్ఞానసంపత్తిని, ఎట్టి ధర్మపరత్వ
మును, ఎట్టి యద్వైతభావనిరూఢత్వమును, ఎట్టి ముముక్షుత్వమును,
ఎట్టి వైదికమార్గనిష్ఠమగు వర్తనమును, ఎట్టి మాతృభాషాభిమానమును,
ఈ యవతారికామూలమున వ్యక్తముచేసినాఁడో పరికింపుఁడు. ఇట్టి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మహాపురుషుఁడాంధ్రదేశమున మఱియొకఁడు బయలుదేఱ లేదనుట యతిశయోక్తి కానేరదు. ఆంధ్రవాఙ్మయమున నిట్టి మహనీయగుణ సంపన్నుఁడగు కవి మఱియొక్కఁడు లేఁడనుట సాహసముకాదు. ఆంధ్రభాషాసతిని స్వస్వరూపమున నిలిపి యుద్ధరించిన వారిలో నీతఁడగ్రగణ్యుఁడని చెప్పవలసియున్నది. ఈతనిమూలమున నాంధ్రవాఙ్మయము, ఆంధ్రభాష, ఆంధ్రదేశము, ఆంధ్రజనము—నేయేల, ఆంధ్రత్వమునునదే ధన్యత్వమును బొందుచున్నది. ఆంధ్రజాతీయ లక్షణములనతిరమ్యముగా సందర్భానుకూలముగాఁబొందుపఱుచుచు నీభారత సంహితను ప్రబంధమండలిగా మార్చివేసినాఁడు. ఇట్టి యీ పుణ్యప్రబంధములను, "అప్రతిమకావ్యకవిత్వ మహావిభూతికిఁ" బట్టముకట్టి, కృతినాథునిగాఁ జేసిన యాదేవునిసన్నిధిని బ్రణేసించుటంజేసి యది తిక్కనకొక్కయారాధనవిశేషం బైనది. కావునసే నామాగ్రన చెప్పినట్లుగా మధ్యంతపదములతో నా హరిహరనాథునిఁ బూజించినాఁడు. అనఁగా దీని నొక యారాధనవిశేషంబుగా తిక్కనార్యుఁడు తలంచుటచే మధ్యంతపదము లావశ్యకములై నవనుట. ఈయాచారమే గతానుగతికంబుగ నవలంబింపఁబడి యాంధ్రప్రబంధలక్షణమున కొకవిశేష లక్షణముగాఁ బరిణమించినది. తిక్కనకుఁ బూర్వమున మధ్యంతములను వాడినవాఁడను నన్నెచోడుఁడును కృతిపతియగు తనగురువునకును, పరమేశ్వరుఁడగు మల్లికార్జునునకు నభేదవృత్తి గల్పించుకొని, యా పరమేశ్వరుని కథలనే యాతని యెదుట విన్నవించుచు నాతని నారాధింపఁ దలంచినవాఁడగుటచేతనే, యాతనికిని మధ్యంతములును, సంబుద్ధ్యంతములు నావశ్యకములైనవి. కాని యాతఁ డావిషయమును బాగుగా వ్యక్తపఱుపలేదు. తిక్కనార్యుఁడాయాకథాసందర్భముల నాయాపాత్రల మనోవృత్తులను, ఇంగితాకారములను, గూఢోద్దేశములను నెట్లు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సువ్యక్తముగఁ జేయుచు రచించుచుండునో యట్లే యిచ్చట తనభావము లను, ఉద్దేశములను గూడ సువ్యక్తముచేయక విడువలేదు. ఆరాధన విశేషము గావున మధ్యంతము లావశ్యకములైనచో, సంబుద్ధ్యంతము లెందుకో చెప్పుచున్నాఁడు. తాను విన్నపంబుసేయు తెఱంగుగా నాదేవు నంతస్సన్నిధిం గలిగించుకొని 'యమ్మహాకావ్యంబు నర్థంబు సంగతంబునేయు'నఁట. ఈ మహాకావ్యరచనా సందర్భమున వారివార నాథుఁ డీతని కెప్పుడు ప్రత్యక్షుఁడైయుండుననియే తలంపఁదగియున్నది. ఈతఁ డీరచనాసందర్భమునకే కాదు, కేతన చెప్పినట్లుగా, 'చిత్తని ర్వ్యసితశివుఁ డెప్పఁడనిన వీడను నాలుకకుఁ దొడవైనవాఁడు' గదా. ఆదేవుని సంబోధించి "యిమ్మహాకావ్యం"బు సర్థంబు సంగతంబుచేసె దనని చెప్పినాఁడు. 'భారతసంహిత' తాను రచింపఁబూను సందర్భ మునకు 'మహాకావ్య' మైనది! సంహితార్థము వేదప్రతిపాదితాంశము— దీనియందు సంగతంబైయుండినను, తిక్కనార్యుఁడు దీనిని మహాకా వ్యముగనే యొంచియున్నాఁడు. కావునసే మొట్టమొదట "భవ్యకవితా వేశుండు కృష్ణద్వైపాయనుఁ డుర్వీలోకహితనిష్ఠంబూని ధర్మద్వైత స్థితి లేఖ్యంబైన యామ్నాయమును రచించె"నని చెప్పినాఁడు. వేద ములు అలేఖ్యములు, శ్రుతులు. కాని యిది లేఖ్యంబైన యామ్నా యము. భవ్యకవితావేశముచే రచింపఁబడిన మహాకావ్యము. అ కావ్యము నాతఁడు యథామూలముగఁ దెనుఁగున రచింపఁదలఁచు కొనెనా? లేదు. అందలి యర్థమును మాత్రము సంగతంబు చేసెన నన్నాఁడు. కావున నిది భాషాంతరీకరణమును తిలంపుతో విమర్శింపఁ బూనుట యుక్తముకాదు. ఈ మహాకావ్యమునందలి యర్థమును సంగ తముచేయు సందర్భములలోనే యాతనిప్రతిభావిశేషముచే నది ప్రబంధమండలిగా మాఱినది. వ్యాసభారతము నీతఁడు ముక్కుకు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముక్కఁగాఁ దెచ్చి తెనుఁగునఁజెట్ట దలంచుకొనలేదు. దాని యర్థము మాత్రము సంగతంబుఁ జేయుచుఁ దన కవితాచాతుర్యమును జూపఁదలంచినాఁడు. కావునఁ జే మూలమునను సరించి రంచిపఁబడినదేయైనను ఈ భారతి మొకవిధముగ స్వతంత్రగ్రంథమువంటి దేయై, యాంధ్రవాఙ్మయ లక్ష్మి కమూల్యాలంకారంబై, తరువాతివాఙ్మయమున కంతపు మార్గదర్శకంబై వెలుఁగొందుచున్నది.

తిక్కనార్యుఁడు మహాకవిత్వదీక్షావిధి నొంది యీభారతకృతులను గద్యములను, పద్యములనే రచింతునన్నాఁడు గాని యాతని తొలి రచనయగు నుత్తరరామాయణమువలె నిర్వచనముగా రచింపవొరఁకొనలేదు. అచ్చట నిర్వచనముగా రచించుట యొకగొప్ప విషయముగాఁ దెప్పకొనెను గాని కాలక్రమమున నాతనిబుద్ధి, కళాప్రతిభలను వికాసమును బొందినపిదప నిట్టిస్వల్పనియమములను వాటించుట యొకగొప్పతనముగాఁ దలంచినట్లు కనఁబడదు. ఉత్తరరామాయణ రచనాకాలమున నీశఁడింకను కవితావిలాసములలోనే చిక్కుకొనియుండి యానందించుచు ప్రగల్భములఁ గొట్టుకొనుచుండెనేగాని, ఆశీఁడు భారతరచనాకాలమునందువలె కవిత్వతత్త్వ నిరతిశయానుభవానందభరితాంశఃకరణుఁడు కాలేదని యింతిపూర్వమే గమనించి యున్నాము. ఈ కవిత్వతత్త్వ స్వరూపముబోధపడినంతనే బాహ్యాడంబరములు, బాహ్యానియమములును నీతనికి వెగటైతోఁచినవి. రామాయణమందలి యవతారికా విషయముల నీభారతావతారికావిషయములతోఁ బోల్చిచూచినచో తిక్కనార్యుని యనుభవపరిపాకము, బుద్ధిపరిణతి, కళాప్రతిభలకుఁగలిగిన నూతనవికాసము స్పష్టమగును. అచ్చట నాతఁ డింకను బాహ్యాచారములకే చిక్కియుండెను. కవిత్వరచనలో చూపవలసిన చాతుర్యమును దానిలక్షణమునుగూర్చి చెప్పటలోఁ గనఁబఱిచినాఁడు. మాడుఁడు:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"భూరి వివేకచిత్తులకుఁ బోలు ననం దలఁపన్, దళంబులన్
సొరభి మిచ్చు గంధవహసంచయమునం బ్రకటంబు చేసి యిం
పారెడు పల్కులం బడయు నప్పలుకు ల్సరిగ్రుచ్చునట్లుగాఁ
జేరుప నేరఁగావలయుఁ జేసెద నేఁ గృతి యన్నవారికిన్."

అని సుకవిలక్షణమును జెప్పి "కుకవుల్ ధర దుర్విటులట్ల చూడఁగన్" అని కుకవినింద చేసినాఁడు. పిమ్మట,

"తెలుఁగు కవిత్వము చెప్పం
దలఁచిన కవి యార్థమునకుఁ దగియుండెడు మా
టలు గొని వలులుంబ్రాసం
బులు నిలుపక యొగిని బులిమి పుచ్చట చదువే.

"అలనాడ సంస్కృత శబ్దము
తెలుఁగు బడి విశేషణంబు తేటపడంగాఁ
బలుకునెడ లింగ వచనం
బులు భేదింపమికి మెచ్చుబుధజనము కృతిన్."

అని తెలుఁగుకవిత్వ మెట్లుండవలయునో సూచించినాఁడు. ఎట్టిపదము లెట్లుపయోగింపవలయునో తెలిపినాఁడు. పిమ్మట తనకావ్యము సరస కవులను మెప్పింపవలయునట:

"ఎట్టికవికైనఁ దనకృతి యింపుఁ జెంపఁ
జాలుఁ గావునఁ గావ్యంబు సరసులైన
కవులచెవులకు సెక్కినఁగాని నమ్మఁ
డెందుఁ బరిణతి గలుగు కవీశ్వరుండు."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని యిట్లు సత్కవీంద్రమార్గమును దెలుపుటచేఁ దా నాయాదోషము లను బరిహరించి గుణముల నాదరించియే కవితచెప్పుచున్నా నని సూచించినవాఁడైనను, తనకావ్య మితరుల మెప్పును బడయునా లేదా, యను సందేహము మాత్రము

"ఆపరితోషా ద్విదుషాం న సాధు మన్యే ప్రయోగవిజ్ఞానం,
బలవదపి శిక్షితానా మాత్మ న్యప్రత్యయం చేతః."

అని చెప్పిన కాళిదాసునికి వలెనే యీతనికిని కలుగకపోలేదు. తిక్కన భారతము రచించునాఁటి కీకృతినిబంధనలన్నిటిని బాటింపవలయు ననెడిభావము నతిక్రమించినాఁడు. ఇతరులు తనకవిత్వమును జూచి యేమందురో యను సందేహావస్థను దాఁటిపోయినాఁడు. ఆత్మవిశ్వాసము కుదిరినది. "అమలోదాత్తసునీత నేనుభయకావ్యప్రౌఢి పాటించుశిల్పమునం బారగుడన్ గలాఁడిదుఁడ" అను నాత్మశ్లాఘాపరంబులను వాక్యంబులను మాని,

"భారతసంహితఁ జెప్పఁగంటి నా పుట్టుకృతార్థతం బొదవె"
"నా నేర్చినభంగిఁ జెప్పి వరణీయుఁడ నయ్యెద భక్తకోటికిన్;"
"బాలస్వభావుఁడ"; "నాదు తుచ్ఛచిత్తమున" అని యిట్లతినయాన తుఁడై పలికినాఁడు. కాని "రచించు టొప్పు బుధసంతోషంబు నిండారఁగన్"; "ఆంధ్రాళి మోదముం బొరయ" అనియు మహాకవిత్వదీక్షను బొంది కృతులఁ జెప్పెడుననియుఁ జెప్పుటచే నాడంబరములేని యాత్మవిశ్వాసమును గూడ వెంటనే వ్యక్తముచేయుచున్నాఁడు. ఇక్కడ 'మహాకవిత్వదీక్షావిధిఁ బొంది పద్యముల గద్యములక్ రచియించెఁ గృతుల్' అన్నదానికిని, తొలిగ్రంథమునఁ జెప్పిన యీ పద్యములందలి భావమునకు నెంత వ్యత్యాస మున్నదో పరికింపుఁడు:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"జాత్యము గామి నొప్పియనసంస్కృత మెయ్యెడఁ బొన్పుఁవాక్యసాం
గత్యము సేయుచో నయిన గద్యము తోడుగఁ జెప్పి పెట్ట దా
ర్ఢత్యము దోఁపఁ బ్రాసము ప్రకారము వేఱసనక్షరంబులక్
శ్రుత్యనురూప మంచు నిడ సూరుల కివ్విధ మింపు సెంపదే.

" వచనము లేకయు వర్ణన
రచియింపఁగఁ గొంత వచ్చుఁ బ్రౌఢులకుఁ గథా
ప్రచయముఁ బద్యము లన పాం
దుచితఁబుగఁ జెప్పు టార్యు లొప్పిద మనరే."

ఈ రామాయణమున నీతఁడు సుకవిస్తుతి, కుకవినింద మొదలసవానిమూలముగా వ్యక్తముచేసిన కవితాలక్షణమును బరిశీలించి చూచినచో నీకనిదృష్టి యప్పటి కింకను కవితాసతియొక్క బాహ్యస్వరూపముచేతను, బాహ్యవిలాసములచేతనే యాకృష్టంబయియుండిన దని స్పష్టమగును. కవితనుగూర్చి చెప్పుచు, నెంత చెప్పినను పలుకులను సరిగ్రుచ్చినట్లుగాఁజేర్చుట, ప్రాఁతవడ్డమాటలను బయోగింపకుండుట, అర్థమునకుఁ దగియెడు మాటలను గ్రహించుట, పలుకులను ప్రాసములను నిలుపక పులిమిపుచ్చుట, గద్యముఁ గను రచింపకుండుట, జాత్యముగామి సంస్కృతము సెచ్చటఁ బొనుపకుండుట, ఈరీతిగా కవితకు బాహ్యశరీరంబగు శబ్దములలక్షణమునుగూర్చియె ప్రసంగించెనుగాని, కావ్యాత్మగుణములనుగూర్చి యేమియు చెప్పినవాఁడుకాఁడు. భారతమున నీబాహ్యాచారములనన్నిటిని, అనఁగా కుకవినింద, సుకవిస్తుతి, కవితాలక్షణప్రతిపాదనము మొదలగువానిని పదలివేసి, స్వప్నవృత్తాంతకథనమూలముగ మహాద్భుతము, నత్యంతపావనంబునగు నొకవిచిత్రసన్నివేశమును గల్పించి, కాళిదాసు శాకుంతలమున వాయుపథమున మారీచాశ్రమ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనకుఁ గొంపోయినట్లే, ఊర్ధ్వలోకమునకుఁ గొనిపోయినాఁడు. అక్కడ హరిహరనాథునియం దద్వైతస్వరూపమును గోచరింపఁ జేసినట్లే యీ యవతారికయందే, కవిత్వలక్షణ మిట్టిది యని చెప్పక, కవితాతత్త్వస్వరూపమునే చూపినాఁడు. ఈ యవతారిక యందలి స్వప్నవృత్తాంతమును మన కన్నులముందర జరుగుచున్నట్లుగా నెంత రమ్యముగా వర్ణించిచూపినాఁడో అట్లే యీ గ్రంథమునందుఁ గూడ నెచ్చటనో జరుగు ప్రతివిషయమును గూడ నప్రతిమానంబగు తన ప్రతిభాశక్తిచే మన కన్నులముందర జరుగుచున్నదానివలెనే చేయును. అతి స్వాభావికముగ వర్ణించుచుండును. ఈ స్వాభావికత, లేదా ప్రత్యక్షత (realism), అనునదే తిక్కనార్యుని కవితామహత్త్వమునకు మూలకారణ మని చెప్పవలసియున్నది. అనన్యసామాన్య మగు నీ విశేషగుణమే తిక్కనార్యుని విచిత్రవర్ణనాపుణ్యము, మనోవృత్తివివరణశక్తి, సయుక్తికపాత్రోచిత సంభాషణాయోజనచతురత, కథావస్తుసంఘటనాపుణ్యము, అప్రతిమానంబగు రసపోషణశక్తి, ఆంధ్రభాషాజాతీయప్రయోగనైపుణి, యీ మొదలగు విశేషగుణముల కన్నిటికిని మూలాధారంబై యున్నది. తరువాతిప్రబంధకవులకు మార్గదర్శకుఁడే యైనను, వారివలె నత్యంతాతిశయోక్తులకును, కృత్రిమభావములకును, సాంకేతిక (conventional) నిఃసుమములకును లోఁబడక, తనకవితయం దంతటను స్వాభావికత్వగుణమునే వెలయించినాఁడు. ఆఖ్యానమన్నియు నీయవతారికాపఠనమువలననే మనకు గోచరించుచున్నవి. ఇఁక తరువాతి భారతకథారచనయం దెట్లుగా విస్తరింపఁబడియున్నవో పరిశీలించి తెలిసికొందము గాక.

---



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

## 3

## భారతాంధ్రీకరణము—తిక్కన

ఒక భాషలోనుండి మఱియొక భాషలోనికిఁ బరివర్తింపఁబడిన గ్రంథములను గూర్చి మనము విమర్శింపఁ బూనుకొనినపు డా మూల గ్రంథముయొక్క స్థితిగతులను గూర్చికూడ కొంత తెలిసికొనవలసిన యావశ్యకత కలుగుచుండును. ఏలయనఁగా నా మూలగ్రంథముతో నీ భాషాంతరీకృత గ్రంథమును సరిపోల్చి చూచినఁగాని, యది మూల మునకు సరియగు భాషాంతరీకరణ మగునో, కాదో, అందలి కవి యభి ప్రాయములు, రసభావములు నీ భాషలోని కెట్లెంతవఱకుఁ దేఁబడి నవో, ఇందు మార్పులేమైనఁ జేయఁబడినవో, అట్లయిన నవ్వానికిఁ గలకారణం బెద్దియో, మూలమును మక్కికిమక్కిగా భాషాంతరీకరిం చెనా, లేక యందలి కథామాత్రమును గ్రహించి స్వతంత్ర గ్రంథ ముగా రచింపఁగడంగెనా, మూలముకంటె నెంచుటయుఁ గుదించు టయుఁ గలిగెనేని దానివలన గ్రంథప్రాశస్త్యము తఱిఁగెనా, లేక పెరిఁ గెనా, కవిచేసిన మార్పులవలనఁగాని, యాతని భాషాంతరీకరణపద్ధతివలనఁ గాని, యాకవియొక్క ప్రతిభ, స్వాతంత్ర్యము, శక్తి యెచ్చట నే విధ ముగా నెంతవఱకుఁ గనఁబడుచున్నది అను నీమొదలగు విషయములను క నుఁగొనుట కవకాశ ముండదు. ఆడుగడుగునకు నిది మూలగ్రంథమునందలి భావమేనా, లేక భాషాంతరకర్త తెచ్చిపెట్టినదా యను సందేహము కలుగుచునే యుండును. కావున తిక్కనాదుల ప్రతిభావిశేషము,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కవితాకళాచాతుర్యమును దెలిసికొనవలె నన్నచో మూలగ్రంథముతో సన్నిహితముగఁ బోల్చి చూడవలసిన యావశ్యకత కలుగుచున్నది.

ఆంధ్రవాఙ్మయమందు, అందు ముఖ్యముగా మొదటి యుగము నందు, బయలుదేఁతిన గ్రంథములన్నియు భాషాంతరీకృతములే. ఈ వాఙ్మయమునందు సుప్రసిద్ధులగు కవు లీభాషాంతరీకరణముమూల ముగాఁ బ్రసిద్ధులైనవారే. ఆంధ్రభాషా వాగనుశాసనులు, ఆంధ్ర కవి బ్రహ్మలే సంస్కృతభావమునుండి యెరవు దెచ్చిన యర్థముతో స్వీయ భాషాకన్య నలంకరింపఁజొచ్చిరి. అట్లైనను వీరు కవిబ్రహ్మలనియు, నజ్ఞానకల్పులనియునే నుతింపఁబడుచువచ్చిరి. వీరాడినమాట, పాడిన పాట, వ్రాసినవ్రాఁతను మీఱి వేఱొక్కటి చెప్పరాదను నియమము గూడ బయలుదేఱినది. ఆంధ్రభాషాసతికి భారతకవులు పెట్టిన యట్టి యలంకారము మఱి యెవ్వరును బెట్టలేకపోయి రనునది యెల్లయెడల నంగీకరింపఁబడిన విషయమే. ఇది యిట్లనుటకుఁ గారణమేమి యని విచారించుచో, నాదికవులు, ముఖ్యముగా తిక్కనాదులు, మూలమున సంస్కృతగ్రంథమందలి కథను మక్కికుమక్కిగా నెరవు దెచ్చి లేలఁగులోఁ బెట్టి యాంధ్రభాషాకన్య కారవుసొమ్ములు గూర్చినవారు గాక, యా సంస్కృత మూలఖనినుండి త్రవ్వి యెత్తిన బంగారమును దెచ్చికొని, యాత్మీయప్రతిభా మహాసముద్రమున నుద్భవిల్లిన యమూల్య భావరత్నములతోఁ బొదిగి యప్రతిమాన శోభావిరాజమానంబులును, ననిదంపూర్వములు నగు దివ్యాభరణముల నొనర్చి యామె కలంకరించినవారని తెలియఁగలదు. కావున నీ భావముఁ బ్రథమాలంకారమగు భారతమునందలి రచనారామణీయకత్వమును పరిశీలించునపుడు, దీనికి మూలములోని బంగారమువలనఁ గలిగినశోభ యెట్టిదో,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అందుఁ బొదిగిన రత్నరాజముల యొక్కయు, నా కుందనపు పనిచేసిన భాషారచనాకారుని నిర్మాణనైపుణ్యము యొక్కయు దివ్యకాంతు లెట్టివో తెలిసికొనఁగలిగినచో, వీని సమ్మేళనములనఁ గలిగిన మహా వైభవముగదా యిదియని మనము మహానందమును బొందుదుము. కుంద నపు పనివాని పనివానితనమును బయలుపడును. ఆంధ్రభారతరచనా కారుల నిర్మాణనైపుణ్యమును తెలుసుకొనవలెనన్నచో, నేడొయొకటి రెండుషట్పములలోని రెండుమూడు మూలశ్లోకములను గ్రహించి వానిని వీ రెట్లు భాషాంతరీకరించిరని పరిశీలించుచు, నక్కడ నొక పదమున్న నీతఁ డొక పెద్దసమాసమును వేసి పెంచినాఁడు; లేదా మతియొక చోట సుదించినాఁడని చెప్పి, మొత్తముమీఁదనిది మూలమునకు సరిగాఁ జేయఁబడినదికాదు – అని తేల్చినంతమాత్రమున నుపయోగ ముండదు. ఈ కవులకు మూలమునకు సరిగా భాషాంతరీకరించు నుద్దే శమే లేనపుడు, మూలమునందలి వ్యాసునిభావమును సరిగఁ దెప్పిన వాఁడుకాఁ డీకవి యని నిందించుటలో నర్థ మేమున్నదిఁ? విసుర్కొని చ్కృష్టము మాటేనఁ గాని యీ కవితయందలి విశేషగుణములు బయలుపడవు. ఒకషట్పమునైనను సంపూర్ణముగా మూలముతో క్రమముగా సరిపోల్చిచూచినఁగాని, కవిచాతుర్యమును గనిపెట్టలేము. ఒకచో నీ భాషాంతరీకర్త మూలములోని కథాంశములను వెనుకనున్న దానిని ముందు, ముందు దానిని వెనుకగా గ్రహించి కథావస్తువు నం దైక్య గుణమును (unity) సంపాదించుటకై యత్నింపవచ్చును. మూలమున నీరసషట్పముల నతిరమ్యముగాఁ బ్రబర్శింపవచ్చును. మధ్య మధ్య నతికిన భావగర్భితములను పద్యములచేతను, ఆకార వర్ణనలచేతను ఒకదృశ్యమును మనకండ్లయెదుట నడచుచున్నదానినిగాఁ జేయ వచ్చును. ఆయా కథాపురుషుల మనోవృత్తులను, భావవైఖరులను వర్ణిం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుచు పాత్రౌచిత్యమును బాటించి సంభాషణావైఖరులను మార్చుచు, భావోద్బోధకంబులగు విశేషణములను జేర్చుచు, ఆకారేంగితాదులను సూచించుచు, మూలమునందలి పాత్రలను నూతనజీవముతోఁ బ్రకాశించునట్లు ప్రదర్శించి, స్వభావోన్మీలనము విచిత్రముగా మూలమున కంటె గుణవత్తరముగా (effectively) నొనర్పవచ్చును. అక్కడక్కడ సందర్భానుసారముగా నూతనములగు ప్రకృతివర్ణనలను, భావచ్ఛాయ వర్ణనలను, శీలపోషకవర్ణనలను, అవస్థాబోధకములగు వర్ణనలను, మనోవృత్తిప్రకాశకంబులగు వర్ణనలను (that reveal mental attitudes) జేర్చి కావ్యమునకు నూతనశోభ నాపాదింప వచ్చును. ఇట్టి సూక్ష్మవిషయములను గనిపెట్టి యీ కవుల ప్రతిభావిశేషమును, ప్రత్యేక వ్యక్తిత్వమును భాషాంతరీకృత గ్రంథములనుండి విడఁదీసి చూపవలెనన్నచో, మూలముతోఁ బోల్చిచూచినఁగాని సాధ్యము కాదనుట స్పష్టము.

ఇట్లు మూలముతోఁ బోల్చిచూచుట యావశ్యకమైనపు డీమూలగ్రంథప్రతులనేకరీతుల భిన్నపాఠములు కలవై యుండుటచే నేప్రతి నన్నయాదులు గ్రహించిరో తెలిసికొనుటయు నావశ్యకంబే యగుచున్నది. ప్రాచీనప్రతులను సరిపోల్చిచూచి యందు బహుసంఖ్యాకములగు వానిలోఁ గనఁబడినపాఠము ప్రాచీనపాఠముగను, ప్రమాణముగను గ్రహింపఁదగియున్నది. బహుసంఖ్యాకములగు ప్రాచీనప్రతులలోని పాఠమునకును వీరిభాషాంతరీకరణమునకును భేదము కనఁబడినపుడు కూడ నది వీరుచేసినమార్పో, కాక వీరికాలమున వీరికిదొరకిన మూలప్రతిలో వీరి భాషాంతరీకరణమున కాధారములగు శ్లోకము లేవైనను న్నవేమో యను సందేహమును కలుగక మానదు. కావున భారతము యొక్క పరిశుద్ధమగు మూలగ్రంథపాఠ మేదైయుండును అను సమస్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొకటి నిర్ధారణచేయఁబడనలసి యుండఁగా, నన్నయతిక్కనాదు లేమూలప్రతి ననుసరించి రచించినారు అను నుటయొక విషయ మాంధ్రభారతి విమర్శకులు విచారింపవలసి వచ్చుచున్నది. అనఁగా నిప్పుడు మనకు లభించుచున్న సంస్కృత భారతప్రతులలో నేది నన్నయతిక్కనాదులు వారికాలమున గ్రహించినదానికి దగ్గఱగా నుండును అని ప్రశ్న. ఏలయన, నన్నయతిక్క నలనాఁటి వ్రాతప్రతి యేదియును మనకాలమున దొరకునని తలంచుట కవకాశము లేదు. ఇప్పుడు లభ్యమగుచున్న లిఖితప్రతులలో ప్రాచీనతమం బగునవి 500 సంవత్సరములక్రిందట నాగరాక్షరములలో వ్రాయఁబడిన వొకటి రెండు మాత్రము కలవు. తెలుఁగులిపిలో వ్రాయఁబడిన ప్రతులలో నంత ప్రాచీనములగునవి యున్నట్లు కనఁబడదు. ఈ మధ్య పూనాలోని భండార్కర్ పరిశోధనాలయము వారు దేశమున లభ్యములగు ప్రాచీన భారతప్రతుల నన్నిటిని సరిపోల్చిచూచి, భారతమొక్క మూల పాఠం బేదియో నిర్ణయించి ప్రకటింపవలయునని యఖండప్రయత్నము నలఁపుచున్నారు. వీరు ప్రకటించిన విరాటపర్వమునుబట్టి చూడఁగా నీ భారతప్రతులలోను త్తర దేశమునందలి ప్రతులకును, దక్షిణ దేశమునందలి ప్రతులకును పాఠములలో విశేషవ్యత్యాసము కనఁబడుచుండుటచే, నీ భారతమున నుత్తర దేశపాఠము, దక్షిణ దేశపాఠమునని యీనాఁడు రెండు పాఠము లేర్పడుచున్నట్లగపడుచున్నది. ఒక్క విరాటపర్వవిషయమున జూడఁగా నుత్తర దేశప్రతులలో 72 అధ్యాయములు, 2,272 శ్లోకములనుండ, దక్షిణ దేశప్రతులలో 78 అధ్యాయములు, 3,494 శ్లోకములును గలవు. ఇం దేది ప్రాచీనమూలగ్రంథమునకు దగ్గఱగా నుండునో, ఏది తిక్కనార్యునిచే గ్రహింపఁబడినదో నిశ్చయించుటకూడ చిక్కైన విషయమే. చిరకాలమునుండి పవిత్రగ్రంథముగాఁ దలంపఁబడుచుండిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యీ భారతమువంటి గ్రంథములో, నాయా కాలములందు, దేశమున మతవిప్లవములు సంభవించినపుడు, కొందఱు తమతము మతాభిప్రాయములకు భారతసంహితయం దున్న వన్నిచో గౌరవము కలుగ నెనుద్దేశముతో స్వీయమతానుకూలమగు గ్రంథమును కొంత చేర్చినఁ జేర్చి యుందురు గాని, సామాన్యముగా నున్నదానిని దీసివేయుట సంభవించునని తోఁచదు. కావునఁ జేసి భాగవతము కాలక్రమమునఁ బెరుఁగుచు బెరుఁగుచువచ్చి మహాభారతమగుట తటస్థించినదని పలువురు విమర్శకుల మతమైయున్నది. ఇట్లు వెనుకటికాలమునకుఁ బోయినకొలఁది భారతముయొక్క మూలస్వరూపము మనకు దగ్గఱగుచుండును. ఇందుకు నిదర్శనముగా క్రీ॥ 500 సంవత్సరములనాఁటివని చెప్పఁబడిన ఈ త్రిహిందూదేశమునందలి వ్రాతప్రతులలోని యధ్యాయసంఖ్య, శ్లోకసంఖ్య దక్షిణదేశప్రతులలోనివానికంటె తక్కువగాఁ గనఁబడుచున్నది. తక్కువ సంఖ్య గల యధ్యాయములు కల ప్రతులే ప్రాచీనములనుటకు మఱియొకనిదర్శన మేమనఁగా, నాదిపర్వమునందలి పర్వసంగ్రహపర్వమునందుఁ దెలుపఁబడిన సంఖ్యల కీసంఖ్యలే చేరువగా నుండుట. చూడుఁడు. ఆదిపర్వమున పర్వసంగ్రహ పర్వమునందు ప్రతిపర్వమునందలి యధ్యాయసంఖ్య, శ్లోకసంఖ్య తెలుపఁబడియున్నవి. అందు విరాట పర్వమున 67 అధ్యాయములును, 2,050 శ్లోకములును మాత్రమే యున్నట్లు తెలుపఁబడినది. విరాటపర్వమునుగూర్చి పర్వసంగ్రహపర్వమున నిట్లు గలదు:—

" తతః పరం నిబోధేదం వైరాటం పర్వవిస్తరం
విరాటనగరే గత్వా శ్మశానే విపులాం శమీం
దృష్ట్వా సన్నిదధుస్తత్ర పాండవా వ్యాయుధా న్యుత
యత్ర ప్రవిశ్య నగరం ఛద్మనా న్యవసంస్తతే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాంచాలీం ప్రార్థయానస్య కామోపహతచేతసః
దుష్టాత్మనో వధో యత్ర కీచకస్య పృతోదరాత్.

... ... ... ... ...
... ... ... ... ...

చతుర్థ మేత ద్విపులం వైరాటం పర్వవర్ణితం
అత్రాపి పరిసంఖ్యాతా అధ్యాయాః పరమర్షిణా
సప్తషష్టి రథో పూర్ణా శ్లోకానా మపి మే శ్రుణు
శ్లోకానాం ద్వే సహస్రేతు శ్లోకాః పంచాశ దేవతు."

ఈ యధ్యాయ శ్లోకసంఖ్య యుత్తరదేశ దక్షిణదేశ ప్రతు లన్నిటిలోనుగూడ నాదిపర్వమున నొక్కరీతినే యుండెనుగాని, యీ ప్రతులయందు ప్రక్షిప్తములుగా జేర్పఁబడిన యధ్యాయ ముల సంఖ్యను జేర్చి యీ యాదిపర్వములోని సంఖ్యలను తదనుసార ముగా నెవరు దిద్దియుండలేదు. ప్రక్షిప్తభాగములను జేర్చినవా రేకారణ ముచేతనో పర్వసంగ్రహపర్వమునందలి యధ్యాయసంఖ్యజోలికి పో లేదు. వాని నున్నట్లే యుంచిరి. ఈపర్వసంగ్రహపర్వము కుమారిలభట్టు కాలమునాఁటికి, అనఁగా నేడవశతాబ్దమున కిట్లే మార్పులు లేక యున్న దని నమ్మఁట కాధారముకలదని బ్యూహలర్ పండితుఁడును, క్రీస్తుశకము 500 సంవత్సరముల కింకను పూర్వపుదే యైయుండునని హాప్‌కిన్స్ పండితుఁడు నాంతరంగిక నిదర్శనములనుబట్టి తేల్చియుండుటచే, భార తమునందలి యధ్యాయ శ్లోకసంఖ్య లాకాలమున నిట్లే యున్నవని నమ్మఁ దగియున్నది. * దీనినిబట్టి 6 అధ్యాయములు మాత్రమే ఎక్కువగా గల ఉత్తరదేశపు నాగరీగ్రంథపాఠమే పదునొకండధ్యాయములు, 1,444 శ్లోకములు హెచ్చుగాఁ గనఁబడుచున్న దక్షిణదేశప్రతుల పాఠ

* Hopkin's Great Epic: p. 398.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముకంటె పర్వసంగ్రహపర్వమున సూచింపఁబడిన ప్రాచీనపాఠమునకు దగ్గఱగా నుండునని తలంపవచ్చును. మఱియు ను త్తరదేశపు నాగరీ ప్రతులలోని యధ్యాయములలో ననవసర విభాగము కనఁబడుచున్నది. సుశర్మ భీమునిచేఁ బట్టువడి యుధిష్ఠిరునియాజ్ఞ చే విడువఁబడెనను సంద ర్భమున, పట్టువడుటతో నొకయధ్యాయము ముగిసి, ధర్మజుని యాజ్ఞ చే విడువఁబడి భిన్నుఁడై వెడలిపోయె ననునది మఱియొక యధ్యాయమునఁ జెప్పఁబడినది. ఈ విషయమంతయు నొక్క యధ్యా యమం దుండుటయే సముంజసముగదా. ఇట్లే ఉ త్తరార్జునుల సంభా ణము, ఆర్జునుఁడు త్తరునికి ధైర్యముచెప్పి సారథిగాఁ జేసికొనుట యను విషయముకూడ నొక్కయధ్యాయమునఁ జెప్పఁదగినది, రెండధ్యాయ ములఁ జెప్పఁబడినది. ఇట్లే మఱికొన్ని సందర్భములలోను నీయధ్యాయ ములు విభాగముచేయఁబడక, యొకే అధ్యాయముగానే కొన్ని వ్రాత ప్రతులలోఁగూడ కనఁబడుటయేగాక, ప్రాచీనతమంబు లనుకొనుచున్న వ్రాతప్రతు లొకటి రెండిటిలో నీపర్వసంగ్రహపర్వములోఁ జెప్ప బడినరీతిని 67 అధ్యాయములే యుండుటచే నీప్రతులే మూలభారత గ్రంథమునకు దగ్గఱగా నున్నవని నిర్ధారణచేయుట కవకాశము కలుగు చున్నది. విశేష మేమనఁగా, ను త్తరదేశపాఠములోఁ బ్రక్షి ప్తశ్లోక ములు సుమారు 2:0 మాత్రమే చేరఁగా, దక్షిణదేశపాఠములో ప్రక్షి ప్తభాగములు విశేషముగా ననఁగా సుమారు 1,400 శ్లోకములవఱకుఁ జేరిన ట్లగపడుచున్నది. కావున దక్షిణదేశపాఠములో ను త్తరదేశపాఠ ములో కంటె ప్రక్షిప్తభాగము విశేషుంబై యున్నట్లు తేలినది. ఇక దక్షిణదేశపాఠమునసే ప్రక్షిప్తభాగములు విశేషం బగుటకుఁ గారణం బేమో, యివి యేకాలమునఁ జేరియుండునో యను విషయము విచారణీయ మనుచున్నది. తిక్కన విరాటపర్వము ఉ త్తరదక్షిణ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాఠములకు భేదము గలిగినచోట్ల చాలవఱకు దక్షిణదేశపాఠముతోడనే పొందికగలదిగాఁ గనఁబడుచున్నది. మఱియు నీతఁడు దక్షిణదేశమునం దలివాఁడే గావున నీ ప్రాంతములందలి ప్రతులనే యనుసరించి రచించి యుండుననియు తలంపవచ్చును. కాని కావ్యకళాదృష్టితో నీతఁడనేక సందర్భముల మూలకథను, అందలి పాత్రలస్వభావమును సంపర్కాను కూలముగ మార్చి మూలమునందుకంటె రమ్యతరంబుగా రచించుట చేతను, నిట్లీతఁడు కావ్యకళాదృష్టితోఁ జేసినమార్పులాయా సందర్భముల నతిరమ్యములై యుండుటచేతను, నతని మార్పుల ననుసరించి ప్రాచీన పాఠమునకుఁ గొన్ని ప్రక్షిప్తభాగము లిటీవలికాలమున దక్షిణదేశప్రతులలోఁ జేర్పఁబడినవా యను సందేహము కలుగకపోదు. తిక్కనరచన యిప్పటి దక్షిణదేశపాఠమ ననుసరించినట్లే యుండినను, కొన్ని సందర్భములలో మాత్ర ముత్తరదేశపాఠమునకు దగ్గఱగా నున్నట్లు కనఁబడుచున్నది. ఉత్తరదేశప్రతులలోని పాఠముతో భేదించిన కొన్ని సందర్భములలో దక్షిణదేశపాఠమునకును, తిక్కనరచనకును దగ్గఱసంబంధమే కనఁబడుచున్నను, ఇచ్చటి మూలగ్రంథము పూర్వోత్తరసంబంధము లేక చికమకలుగా నుండును. ప్రాచీనపాఠమతో నతుకని నూతన శ్లోకములు కొన్ని మధ్య చేర్పఁబడినట్లు గానవచ్చెడిని. ఈ కారణము లచే, తిక్కనకు లభించిన మూలప్రతి కేవల మిప్పుడు మనకు లభించుచున్న దక్షిణదేశపాఠముతోఁ గూడినదే కాచనియు, నది యిప్పటి యుత్తరదేశపాఠమునకు కొంత దగ్గఱగా నుండెననియు, తిక్కన తరువాతికాలమునఁగూడ మూలగ్రంథములోఁ గొన్ని ప్రక్షిప్తభాగములు చేరెననియు, నందులోఁ గొన్నియైనను తిక్కనార్యుని రచన ననుసరించి చేర్పఁబడినవై యుండుననియు నూహించుట కవకాశము కలుగుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనార్యునకు లభించిన మూలగ్రంథప్రతి యిప్పుడు దక్షిణదేశపాఠముగా గ్రహింపఁబడుచుండిన పాఠముగలది మాత్రమే కాదను టకు నొకటి రెండు నిదర్శనముల నీ విరాటపర్వమునుండి చూపవచ్చును. అందు పాండవులు నిరటుని కొల్వు ప్రవేశించుటకు పూర్వము వేమ యోజనసందర్భమునఁ జేసినట్లుగాఁ గనఁబడుచున్న దుర్గాస్తుతి యొకటి:

"విరాటనగరం రమ్యం గచ్ఛ మానోయుధిష్ఠిర!,
అస్తువన్ మనసా దేవీం దుర్గాం త్రిభువనేశ్వరీం."

ఇత్యాది దుర్గాస్తోత్ర రూపం బగు 85 శ్లోకములు గల యధ్యాయ మొకటి కొద్ది యుత్తరదేశ ప్రతులందును, దక్షిణదేశ ప్రతు లలో నెక్కింటి యందును, కుంభఘోణాది ముద్రితప్రతులందును గానవచ్చుచున్నది. కాని యిది యాంధ్రభారతమునందుఁ లేక పోవుట తటస్థించుటచే నిది భాషాంతరీకరణకారుఁడు స్వతంత్రించి తెనిఁగించుట మానెనా, లేక యిది యాతఁడు గ్రహించిన మూలగ్రం థమున లేకుండెనా యను సందేహము కలుగకపోదు. కాని యీ దుర్గాస్తోత్రాధ్యాయము దక్షిణదేశప్రతులు కొన్నింటిలోను, ఉత్తరదేశ ప్రతులలో ముఖ్యముగా నతిప్రాచీనములని తలంపఁబడిన వానిలోను లేకుండుటచేతను, క్షేమేంద్రుని 'భారతమంజరి' యందుఁ గాని (IV-26-31), అమరచంద్రుని బాలభారతమందుఁగాని (IV-1-17) దీని ప్రశంస యేమియు లేకుండుటచేతను, ఆకాలమున కిది యింకను మూల గ్రంథమునఁ జేరలేదని తలంపవలసియున్నది. జావాద్వీపమున నాద్వీప భాషలో రచింపఁబడిన భారతకథలోఁ గూడ నీ దుర్గాస్తోత్ర ప్రశంస యేమియు లేదు. ఇది పదియవ శతాబ్దమునాఁటిదిగా నిర్ణయింపఁబడు టంజేసి, నుమారు పదియవ శతాబ్దమువఱకు భారతములో నీ దుర్గాస్తో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాధ్యాయము చేర లేదని నిశ్చయింపవచ్చును. తిక్కనకాలమునకుఁగూడ నిది మూలప్రతులలోఁ జేరకపోవుటచేతనే యాతఁడు దానివిషయ మాంధ్రభారతమున స్మరింపకయుండును. కాని యిప్పుడు మనకు లభ్యమగుచున్న వ్రాతప్రతులను బట్టిగాని, దక్షిణదేశప్రతుల పాఠము ననుసరించి ముద్రించినట్లుగాఁ దెలుపఁబడిన కుంభఘోణపు ముద్రిత ప్రతిని బట్టిగాని తిక్కనభారతమును సరిపోల్చిచూచినచో, నాంధ్ర మున దుర్గాస్తవము లేకుండుటకు తిక్కనార్యుని యుచితజ్ఞతయో, లేక యాతనికి దుర్గాపూజావిషయమునఁ గల యనాదరమో కారణమని చెప్పనలసియుండెడిది. దీనినిబట్టి యాంధ్రభారతమును సంస్కృతమూల ముతోఁ బోల్చిచూచి యాంధ్రభారతకవుల చాతుర్యమును, వారి ప్రత్యేకవ్యక్తిత్వమును బయటికిఁ దీసి చూపవలె నన్నచో, కేవలము కుంభఘోణప్రతివంటి ముద్రితప్రతులపై నాధారపడుట యుక్తముగా నట్లు వ్యక్తమగుచున్నది. అయితే ఈ ముద్రితగ్రంథము దుర్గాస్తవము మొదలగు నొకటి రెండు సంధిగ్ధములలో మాత్రమే యుత్తరదేశ ప్రతుల ననుసరించినను విశేషముగా దక్షిణదేశప్రతుల పాఠమునే గ్రహించినట్లు చెప్పఁబడి యుండుటచే నింకను జాగరూకతతో మాత్రము పరిశీలింపవలసియున్నది. ఇట్లు తిక్కన దుర్గాస్తవరూపము ప్రక్షిప్తపాఠము లేని భారతమూలగ్రంథమునే గ్రహించి యాంధ్రమున రచించెనని చెప్పుట కవకాశము లేకపోలేదు. ఈ యధ్యాయము 14 వ శతాబ్దపుచైన యుత్తరదేశపు వ్రాతప్రతిలోఁగూడ లేకపోవుటచే, నంతకంటె నర్వాచీనకాలమునఁ జేర్పఁబడియుండునని తలంపవలసి యున్నది.

భారతవ్యాఖ్యానములు కూడ నీ మూలగ్రంథనిర్ణయము విషయ మునఁ గొంత తోడ్పడుచున్నవి. భారతవ్యాఖ్యానకర్తలు గ్రహించిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూలగ్రంథమును బట్టియు, వారిపూర్వాపర్యమునుబట్టియుఁ జూచి నచో, అర్వాచీన వ్యాఖ్యానకారునికిఁ దెలిసిన కొన్నియధికపాఠములు ప్రాచీన వ్యాఖ్యాతలకుఁ దెలిసిన ట్లగపడుటలేదు. ఈ వ్యాఖ్యానము లలో నీలకంఠీయము విశేషప్రాచుర్యము కలదైయుండుటే గాక తక్కిన వానికంటె అర్వాచీనమగుటచే దుర్గాస్తవాధ్యాయము దీనియందు వ్యాఖ్యాతంబైయుండ, తక్కిన వ్యాఖ్యానకర్తల కీయధ్యాయము విషయమే తెలియకుండిన ట్లగపడుటచేతను, ఇది యిటీవలికాలమునఁ జేరుపఁబడినదే యనియు, నర్జునమిశ్రుని కాలమున కింకను మూలమునఁ జేరలేదనియు నూహింపఁదగియున్నది.

కీచకుఁడు సుధేష్ణామందిరమున ద్రౌపదిని జూచి యీమె యెవరని సుదేష్ణ నడిగి తెలుసుకొనుటకు యత్నింపక పూర్వమే ద్రౌపదితోఁ గొంత దీర్ఘసంభాషణము జరిపినట్లుగా సుమారిరువదిశ్లోకములు గల యధికపాఠము కొన్ని యుత్తరదేశప్రతులలోను, చాలవఱకు దక్షిణదేశ ప్రతులలోను గూడఁ గనఁబడుచున్నది. కాని యుత్తరపాఠశ్లోకముల కును, దక్షిణపాఠశ్లోకములకును మాత్రము కొంతభేదము కలదు. అట్లే యుత్తరగోగ్రహణ సందర్భమున నర్జునుని పరాక్రమమును వర్ణించుచు నింతకంటె నధికశ్లోకములతోఁగూడిన యధికపాఠము మఱియొకటి కూడఁ గానవచ్చుచున్నది. ఈ రెంటికినిగూడ నీలకంఠీయ వ్యాఖ్యా నము కలదు. అర్జునమిశ్రుని వ్యాఖ్యానములో మొదటిదాని ప్రశం సయే కలదు గాని రెండవదానినిగూర్చి లేదు. విషమపదవివరణ మును మఱియొక ప్రాచీనవ్యాఖ్యానములో నీ రెంటినిగూర్చియును గూడ నేమియు ప్రశంసింపఁబడలేదు. అర్జునమిశ్రుఁడు విషమపదవివరణము నచ్చటచ్చట వనువదించియుండుటచే (quote) నీతఁడా వ్యాఖ్యానము కంటె నర్వాచీనుఁడనియు, నీలకంఠుఁడర్జునమిశ్రు ననువదించుటచే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీతసికంటె నాతఁ డర్వాచీను డనియు తేలుచున్నది. ఇట్లతిప్రాచీన వ్యాఖ్యానమున నీయధికపాఠముల ప్రశంసయే లేకుండుటచే నివి తరువాతికాలపు ప్రక్షిప్తభాగములే యని నిశ్చయింపఁదగియున్నది.

ఇఁక నీ ప్రక్షిప్తభాగములకును తిక్కనార్యుని తెనిఁగింపునకును గల సంబంధమును విచారింతము. కీచకసుదేష్ణాసంవాదాధ్యాయమున కథాసన్నివేశమునఁ దక్షిణపాఠమునకు నుత్తరపాఠమునకు భేద మగపడుచున్నది. ఈ భేదసందర్భమున తిక్కన తెలుఁగు రచన ఉత్తరదేశమునందలి ప్రతులలో ప్రాచీనప్రతులని చెప్పఁబడిన వానియందలి పాఠమునకు, ఆనఁగా బందార్కరు పరిశోధనాలయమువారు ప్రాచీన మూలపాఠముగా గ్రహించిన పాఠమునకే, సరిపోవుచున్నట్లున్నది. అందిట్లు గలదు:—

"తథా చరన్తీం పాంచాలీం సుదేష్ణాయా నివేశనే,
సేనాపతి ర్విరాటస్య దదర్శ జలజాననాం.

తాం దృష్ట్వా దేవగర్భాభాం చరన్తీం దేవతా మివ,
కీచకః కామయామాస కామబాణప్రపీడితః.

స తు కామాగ్నిసంతప్తః సుదేష్ణా మభితోగతః,
ప్రహస న్నివ సేనానీ రిదం వచన మబ్రవీత్.

కేయం పురా జాతు మయేహ దృష్టా,
కా దేవరూపా హృదయంగమా శుభా."

సుదేష్ణయింటిలో ద్రౌపదిని జూచి కామమోహితుఁడై కీచకుఁడిట్లా సుదేష్ణ నడిగి, యామె యేమియు నుత్తరము చెప్పకుండుటచేఁ గాఁబోలు,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"గతః సుదేష్ణా మభిమ త్స్యై కీచకః
తత స్సమభ్యేత్య నరాధిపాత్మజాం,
ఉవాచ కృష్ణా మభిసాంత్వయం స్తదా-"

సుదేష్ణయొద్దనుండి ద్రౌపదియొద్దకుఁ బోయి. యామెతో సాంత్వ నవచనములు పలుకఁదొడంగెను. ఇట్లు కీచకుఁడు ద్రౌపదితో మాట్లాడిన సందర్భమునసే, 'కాత్వం కస్యాసి కల్యాణి కుతోవా త్వం వరాననే' అనునది మొదలుగాఁగల 21 శ్లోకముల యధికపాఠము కనఁబడుచున్నది. ద్రౌపదీకీచకుల సంవాదరూపమును నీ శ్లోకము లీ సందర్భమును బట్టి ప్రక్షిప్తములుగా నెన్నవలసిన పనియే లేదు గాని, ప్రాచీనములను నుత్తరదేశప్రతులలోను, దక్షిణదేశప్రతులలోనుగూడ నివి బొత్తుగాఁ గానరాకుండుటయు, నీ సందర్భమున వేఱుశ్లోకములు మఱికొన్ని దక్షిణదేశప్రతులలోఁ గానవచ్చుటయును దట్టస్థించుచున్నవియు నివియుఁగూడ సందర్భానుసారముగాఁ దరువాతఁ జేర్పఁబడినవే యని తలంపవలసివచ్చుచున్నది. ఉత్తరదేశపాఠమున నిట్లుండఁగా, దక్షిణదేశప్రతులలోను, ఆందు నొక మద్రాసు తెలుఁగుప్రతిలోను గూడ కీచకుఁడు ముందు సుదేష్ణయొద్దకుఁ బోయి యామెను ద్రౌపదిని గూర్చి యడుగఁగయె, సరాసరి ద్రౌపదియొద్దకే పోయి యామెనే నీ వెవరని యడిగి యామెతో దీర్ఘసంభాషణము సలిపినట్లున్నది. అంతే గాక, కీచకుఁడు ప్రవాసమునుండి యప్పుడె తిరిగివచ్చినట్లుకూడ చెప్పఁబడినది. ఇది యుత్తరదేశ ప్రతులలో లేదు.

"తస్మిన్ వర్షే గతప్రాయే ప్రవాసా దాగత స్తదా
కీచకో నామ మాత్స్యస్య భ్యాలో నిత్యం భృశం ప్రియః.

* * * * * *



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తథా చరంతీం పాంచాలీం సుదేష్ణాయా నివేశనే

* * * * * *

కీచకః కామయామాస కామబాణ ప్రపీడితః
స తాం సైరంధ్రివేషేణ వసంతీం రాజవేశ్మని
ఉపగమ్యానవద్యాంగీం పాంచాలీమిద మబ్రవీత్
కాసి త్వం చారుసర్వాంగి శ్యామా దేవి కృశోదరి
మన్యేత్వాం దేవలోకాచ్చ చ్యుతాంతారాం యదృచ్ఛయా.

* * * * * *

దాస స్తవాహం పృథులోచనే
వశానుగో వారణశేలగామిని,
కందర్పబాణాభిహతో స్మ్యనిందితే
ఋగో వసంతే స్విన పుష్పమూర్ఛితః."

* * * * * *
* * * * * *

అహం హి కాంతే త్వదధీనజీవితః
త్వయావియుక్తో న చిరం జిజీవిషే"

ఇట్లు 15 శ్లోకములు గల యధికపాఠ మున్నది. ఇందు కీచకుడు మొదట సుదేష్ణయొద్దకుఁ బోవుట, ఆమె నడుగుట, ఆమె నభినంత్రించి ద్రౌపదియొద్దకు పోవుట—ఈ విషయ మేమియు నిందు గానరాదు. కాని తిక్కన తెలుఁగురచన యొట్లున్నదో, ఎంతరమ్యతరంబుగనున్నదో, ఆ సందర్భమున నాయాపాత్రల స్వభావపోషణ మెంతచక్కఁగాఁ జేసినాఁడో, ఆ గ్రంథము నామూలాగ్రముగఁ జదివి యానందింపవలసినదే. ఇక్కడ ముఖ్యవిషయ మేమనఁగా, తిక్కనరచన యూత్తరదేశ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతులచే సూచింపఁబడిన ప్రాచీనమూలగ్రంథమునకే చేరునఁగా నుండి నది గాని దక్షిణదేశప్రతులపాఠమున కేమియు సంబంధింపకున్నది. ఏలయనఁగా, కీచకుఁడు "తనయప్పసుదేష్ణకు మ్రొక్కఁబని వాఁడిదేవి కనతి మ్రాఁబున నున్న ద్రుపదరాజనందనం గనుంగొని" అని సుదే ష్ణకు మ్రొక్కుటకుఁగా నామె మందిరమునకుఁ బోయెననియు, నాసం దర్భమున నామెయొద్దనున్న ద్రౌపదిని జూచెననియు తిక్కన చెప్పినాఁడు. కీచకుఁడు సుదేష్ణను మ్రొక్కుటకుఁగా నామెయొద్దకుఁ బోయెనని చెప్పుటలోఁ గల యుద్దేశకల్పనము (motive) తిక్కన తెచ్చిపెట్టినదె గాని యుత్తరదేశపాఠములోఁగాని, దక్షిణపాఠమునఁ గాని లేనేలేదు. "తథా చర్తవ్యం పాంచాలీం సుదేష్ణాయా నిశేషేణ" అనిమాత్రమె ప్రాచీనప్రతులలో నున్నది. తిక్కన మూలములలో లేని యీయుద్దేశకల్పన మెందులకుఁ జేసినాఁడని విచారించినచో, నింతకాల మునుండి—అనఁగా సుమారు 10,11 నెలలనుండి ద్రౌపది సుదేష్ణయింట నుండఁగా నీతఁ డింతకాలమునుండి చూడక, యిఁక పాండవులయజ్ఞాత వాసకాల మొకపక్షము దినములుమాత్రమే కొఱవడియుండు సమయ ముననే యీతఁడెట్లు చూచుట తటస్థించినది. అను సందేహమును బాపుటకే యై యుండునని మన మూహింపవచ్చును. ఏలయనఁగా, తఱచుగా నీమెను చూచుటకు వచ్చుచున్నవాఁ డైనచో ద్రౌపది నిది వఱకే చూచియుండును. అట్లుగాక యీమెను చూచి చిరకాలమై యుండును కనుకనే ఇంతకాలమునుండియు నీతఁడు బహుశః ఊరలేక యుండును, యప్పం జూచి యామెకు మ్రొక్కిపోనఁగా వచ్చినాఁడు—అనఁగా నీతఁడింతకాలమునుండి ప్రవాసమునం దుండెను—అని తిక్కన సూచనమాత్రము చేసినాడు. అట్లు గానిచో, నీతఁ డీదిన మున ప్రత్యేకముగా మ్రొక్కఁబనులలో విశేషము కనఁబడదు. దీనిని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జూచియే గావలయు, దక్షిణదేశప్రతులు కొన్నింటిలో "తస్మిన్ ఏవే గతప్రాయే ప్రవాసాదాగతస్తదా" అని యాతఁడు ప్రవాసమునుండి వచ్చినాఁడని స్పష్టముగాఁ జెప్పఁబడియున్నది కాని, తిక్కన కల్పించిన "మొక్కఁజను" నుద్దేశమును గూర్చి చెప్పఁబడలేదు. ఉత్తరదేశప్రతులలో లేనేలేని యీ ప్రవాసవిషయము తిక్కనచేసిన సూచనను బట్టియే దక్షిణదేశప్రతులలోఁ జేర్పఁబడియుండును. తిక్కన యీ సూచనను చేయుటకు వేఱు కారణముకూడ కలదు. ఉత్తరదేశప్రతులతో విరటుఁడు జీమూతుఁడెను మల్లునితో మొదట కీచకుని పోరించినట్లును, కీచకుఁ డోడిపోఁగా తరువాత భీముఁడు వానితో పోరి చంపివేసినట్లును జెప్పఁబడినది. తిక్కన మల్లునితోఁ గీచకుని పోరించుట యుక్తము కాదని తలంచి, విరటుని యాస్థానములోని మల్లు లెవ్వరు నాతనితోఁ బోర నొల్లకుండుటచే విరటుని యుత్సాహము సన్నగిలు చుండుటనుఁ జూచి ధర్మజుఁడు భీమునిగూర్చి తెలుపఁగా, విరటుఁడాతనిఁ బిలిపించి మల్లునితోఁ బోరించినట్లు చెప్పినాఁడు. మూలములో నున్న రీతిగా కీచకుఁడు పోరకుండుటకుఁ గారణముగా నాతఁ డాసమయమున నూరలేఁడనియు, కావునఁ బయింతకాలము నుండియు సుదేష్ణమందిరమున కాతఁడు రాలేదనియు, నిప్పుడూరినుండివచ్చినాఁడు గనుకనే సుదేష్ణకు మొక్కఁజనువాఁడై యామెమందిరమునకుఁ బోవుటతటస్థించినదనియు తెలియఁజేయుచున్నాఁడు. ఇట్లీయుద్దేశకల్పనముచే తిక్కనార్యుఁడు రెండర్థములను సాధించినవాఁడైనాఁడు.

పిదప కందర్పదర్పగోచరుండగు కీచకుండు.....దాని దెసం దగిలినదృష్టి యెట్లకేనిం దిగిచికొని వచ్చి యద్దేవిం బ్రణమిల్లెను. అప్పుడామె చిరకాలమై తనను జూడవచ్చినవాఁడగుటచే నాతమ్మి నాదరించి కాంచనపీఠంబు వెట్టించి ప్రేమతో సంభావించుచుండ,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీతఁడు పాంచాలిం జూపి యీమె యెవరని యడుగఁగా, నాసుదేష్ణయు నీతని వైఖరి గనిపెట్టి కీచకుని మాటలు గీటునం బుచ్చి యొండుపలుకులు జరిపినట్లుగా తిక్కన విణ్ణించినాఁడు. ఇది యెంత సందర్భాను సారముగను, స్వభావపోషకంబుగ నున్నదో గమనింపుఁడు. ఉత్తర దేశప్రతులలోనైనను,

"గత స్సుధేష్ణా మభిమన్త్ర్య కీచకః"

అనియె గలదు గాని యీమె యొండుపలుకుల జరుపుట యనునది లేదు. దక్షిణదేశప్రతులలో నీతఁడు సుధేష్ణయొద్దకుఁ బోయి నట్లే లేదు.

"స తాం సైరంధ్రివేషేణవస న్తీం రాజవేశ్మని,
ఉపగ మ్యానవద్యాంగీం పాంచాలీ మిద మబ్రవీత్"

అనియె కలదు. దీనినిబట్టి తిక్కన ఉత్తరదేశప్రతుల పాఠ ముసే యనుసరించి, యీసందర్భమును మూలమునకంటె రమ్యతరం బుగా రచించినట్లు స్పష్టమగుచున్నది. అనఁగా నీతనికాలమున నీతఁడు గ్రహించినప్రతి యిప్పుడు మన ముత్తరదేశపాఠ మనుకొను చున్న దానికే దగ్గఱగా నుండియుండునని తోఁచుచున్నదనుట. ఇంకను దక్షిణదేశప్రతులలోఁ గనఁబడుచు నుత్తరదేశప్రతులలోఁ గానరాని కీచకోత్పత్తిప్రకరణ మొకటి తిక్కన బొత్తిగా వదలివేసినాఁడు. ఇదియు బహుశః తిక్కనకాలమునకు మూలగ్రంథములోఁ బేరియుండ లేదేమో. ధర్మరాజాదులు వ్యూహము పన్నుకొని విరటునికి సహా యులై సుశర్మతోఁ బోరినట్లుగా దక్షిణోత్తరదేశప్రతులలోఁ గొన్నిటి లో నుండ, తిక్కన దాని ననుసరింపక, ధర్మరాజాదులు మతియొక చోట యుద్ధము చేయుచున్నట్లును, విరటుఁడు సుశర్మచే పట్టుపడిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పిమ్మట ధర్మజుఁడు భీమునికద్దానిఁ జూపి విరటుని విడిపింపుమని చెప్పి పంపినట్లును రచించినాఁడు. ఇది ప్రాచీన మూలపాఠము ననుసరించి యుండుటచే తిక్కన దానినే యనుసరించినట్లు కనఁబడుచున్నది.

వీనినిబట్టి చూడఁగా తిక్కనఁనాఁటి మూలగ్రంథప్రతియు త్తర దేశ ప్రతులలో ప్రాచీనములను వానికిఁ జేరువగా నుండుననియు, తిక్కనకాలమునకు పిదపనుఁగూడ ననేకవిధములను ప్రక్షిప్తభాగములు చేరియుండుననియు నూహింపఁదగియున్నది. ఉత్తరదేశపు ప్రతులలో కంటె దక్షిణదేశప్రతులలో, ముఖ్యముగా తెలుఁగుప్రతులలోఁగూడ ప్రక్షిప్తభాగములు విశేషముగాఁ జేరియుండుటకు కావ్యశాస్త్రదృష్టితో (from artistic point of view) తిక్కనార్యుఁడచ్చటచ్చట చేసిన మార్పులు కూడ కొంతకారణమై యుండుననియు నూహింపఁదగి యున్నది. మూలగ్రంథమునకును తిక్కన తెలుఁగు రచనకును గల సామ్యమును, భేదమును గూర్చి మఱికొంత విచారించుటకు పూర్వము విరాటపర్వమును మొత్తముగా గ్రహించి యందలి కథాసంవిధాన విషయమున తిక్కనార్యుఁడు మూలమున కెట్లు మెఱుఁగువెట్టెనో యించుక పరిశీలింతము.

## విరాటపర్వ కథ - అందలివస్తైక్యము

విరాటపర్వము తెనుఁగున నైదాశ్వాసముల గ్రంథముగా తిక్కన రచించినాఁడు. పర్వసంగ్రహపర్వమునఁగూడ నైదుపర్వములే చెప్పఁబడియున్నవి. కాని కథాసంవిధానములోని యేర్పాటులలో కొంతభేదమున్నది. ఆదిపర్వమున నీపర్వములను గూర్చి యిట్లు చెప్పఁబడియున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఆరణేయం తతః పర్వ వైరాటం తదనంతరం,
పాండవానాం ప్రవేశశ్చ సమయస్య చ పాలనం.
కీచకానాం వధః పర్వ పర్వగో గ్రహణం తతః,
అభిమన్యోశ్చ వైరాట్యాః పర్వ వైవాహికం స్మృతం."

ఇది యిట్లుండ వనపర్వములోని తుది యధ్యాయము కొన్ని దక్షిణ దేశపు ప్రాంతప్రతులలోను, కొన్ని ముద్రితప్రతులలోను గూడ విరాట పర్వమునకు ముందు, అనగా నీ పర్వములో మొదటి యధ్యాయముగా జేర్పఁబడియున్నది. పర్వసంగ్రహపర్వము దీనిని వనపర్వభాగముగనే చెప్పియుండుటచే (I-2-202) వనపర్వము చివరనే యుండవలసినది గాన లూడర్స్ (Luders)పండితుఁడు మొదలగు కొంద ఱిది ప్రక్షిప్తమై యుండునని తలంచియున్నారు. కాని యిందలి విషయములు ధర్మ దేవతాసమాగమము, వరదానము మొదలగునవి తరువాతికథ కత్యంతావశ్యకము లగుటచే నిది తరువాతి కాలమునఁ జేర్పఁబడియుండక వన పర్వాంతర్భాగంబై యుండు ననుటకు సందేహము లేదు. ఇది దక్షిణదేశ ప్రతులలో విరాటపర్వాదిని జేర్పఁబడుటకుఁ దగిన కారణము కనఁబడుటలేదు. కాని తిక్కన తనరచన నీ పర్వముతోడనే ప్రారంభించి నాఁడు గావున నగణ్యపర్వవిషయ మించుక యిందు తడవియుండును. క్రొత్తగా నొక గ్రంథమున్యాయమునఁ బ్రారంభించి రచింప మొదలిడిన వానికిఁ బూర్వవిషయమునుగూర్చి కొంత చెప్పుట స్వాభావికము. ఇట్లు పూర్వోత్తర సందర్భములను గలుపుటపఁగా తిక్కన యరణ్యపర్వవిషయమును గొంత యిచ్చటఁ దలపెట్టియుండ, దీనిని జూచి దక్షిణదేశ ప్రతులలో నాయారణేయపర్వభాగమును విరాటపర్వాదిని తరువాత నెవరైనఁ జేర్చియుందురాయని సందేహము. ఇంక పూర్వపర్వ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములందలి కథమును దనగ్రంథమునకు నెక్కుడనైన భేదము కలిగిన కలుగ వచ్చుననియు, భారతకథ జగత్ప్రసిద్ధమైనది గావున నింతకంటె పూర్వ పర్వార్థయుక్తి సేయునెడలఁ దానేమియు యత్నము చేయఁదలంచు కొనలేదనియు, నాయాకథాసందర్భమును బట్టియు, ఔచిత్యమును బట్టియు, కావ్యకళాదృష్టితోఁ జూచినపు డావశ్యకములని తనకుఁ దోఁచిన మార్పుల నొనర్చి యాయా సందర్భములకు "వలసినట్లు చెప్ప వలసియుండు"ననియు ముందే తనరచనావిధానక్రమమును మన కెఱుక పఱిచియున్నాఁడు.

"కథ జగత్ప్రసిద్ధిగావున పూర్వప
ర్వార్థయుక్తి సేయునట్టి యెడల
యత్న మించుకంత యైనను వలవదు
వలసినట్లు చెప్ప వచ్చియుండు."

దీనికిఁ దగినట్లుగనే హృదయోల్లాది, యూర్జితకథోపేతంబునగు నీ నాలవపర్వము నొకప్రబంధముగాఁ జేయుటకై యింపలి యైదా శ్వాసములకథలో వస్తైక్యము సెట్లు సాధించినాఁడో చూడుఁడు. మూలములో మొదటిది పాండవప్రవేశపర్వము. రెండవది సమయపాల నపర్వము, మూఁడవది కీచకవధ పర్వముగాఁ జెప్పబడినది. కాని తిక్కన కీచకుని వధను రెండవయాశ్వాసమునసే చేర్చి మందు మల్లునితోడి యుద్ధమును మూలముగా భీముని మల్లయుద్ధచాతుర్యమును మనకు వర్ణించి రుచిమాపి, రాఁబోవు కీచకసంహార మంత రహస్యప్రకా రముగ జరుపుట యీతనికి సుసాధ్యమేయని మన మనుకొనునట్లు చేసి నాఁడు. మొత్తముమీఁద నీరెండవ యాశ్వాసము భీముని పరాక్రమ మును వర్ణించు నాశ్వాసము. ఇందు భీముఁడే నాయకుఁడు. ఈ విషయ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును మనకుఁ దెలుపఁ దెంచిననాఁడువలెనే తిక్కన యీ యాశ్వాసాంత మున కీచకవధానంతరము ద్రౌపదిచే నాతని నిట్లు స్తుతింపఁజేసినాఁడు : తిలకింపుఁడు—

" చూడఁ దఁపోయ మెచ్చ సంస్తుతియొనర్ప
నాతరంబె నీయు త్తమనాయకత్వ
మెటేఁగి నినుఁగొనియాడ నే నెంతదాన
మహితవిస్మయానంపనిర్మగ్న నైతి."

ఇట్లీకీచకవధ ఘట్టమునకు భీముని నాయకునిఁగాఁ జేసి శృంగార వీరరసముల కంగాంగిభావము కల్పించి యనేకవిధములను నూతిన వర్ణ నలఁజేర్చి యీకథ నొకచక్కని ప్రబంధముగా రచించినాఁడు. మూల మున నుపకీచకులవధ కూడ కీచకవధపర్వమునసె చేరియుండ తిక్కన యద్దానిని మూఁడవయాశ్వాసమునఁ జేర్చుట యీరెండవయాశ్వాసమున వ్యస్తైక్యమును గూర్చుటకే యైయుండును. మూఁడవ యాశ్వాసము కీచ కునివధ కారణముగాఁ గలిగిన సన్నిహితఫలములను, నసన్నిహితఫలము లను గూర్చి తెలుపుచున్నది. ఆ విషయమునే, సూచ్యార్థసూచనగా, నుత్తరాంకార్థమును పూర్వాంకమునసే సూచించురీతిని—సూచించుచు జనమేజయునిచే నిట్లడిగించినాఁడు:—

" అనిన విని కీచకుఁడు చ
చ్చిన పిమ్మటఁ బుట్టునవ్విశేషము లెల్ల
వినువేడ్కఁ గొను మనఁ దలకెడు
ననఘా యేర్పడఁగఁ జెప్పుననుటయుఁ బ్రీతిఁ."

దీనినిబట్టి మూఁడవ యాశ్వాసమున కీచకవధ కారణముగాఁ బుట్టిన విశేషము లేవో వర్ణింపఁబడినవని తెలియుచున్నది. మొదట



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుపకీచకులవధ కీచకవధమూలమునఁ గలిగినదేగదా. ఇక్కడ మఱి యొక విశేష మేమనఁగా, కీచకుఁ డర్ధరాత్రమునఁ జంపఁబడఁగా నుపకీచకులు మొదలగువా రందఱు తెల్ల వారినపిదప వచ్చిచూచి యాతనికి దహన సంస్కారము చేయఁదలంచి, ద్రౌపదినిగూడ నాతనితోఁ దుదముట్టింప నీడ్చికొనిపోయిరనియు, నా ప్రాతఃకాలసమయమునఁ బీముఁ డుపకీచకుల వధ గావించె ననియు నుండఁగా, తిక్కనార్యుఁ డద్దాని మార్చి యుపకీచకుల వధయుఁ దెల్ల వారక పూర్వమే, చీఁకటిలోనే జరిగినట్లుగా వర్ణించినవాఁ డైనను, ఈ యుపకీచకవధవృత్తాంతమును తరువాతి యాశ్వాసమునకుఁ ద్రోసివేయుట కీచకుని వధ కారణముగాఁ బుట్టిన విషయముల నన్నిటి నొక్కయాశ్వాసమునఁ జెప్పి కథాగమనమున నొకవిధమగు క్రమమును సూచించుటకే యని తలంపవలయును. మూఁడవ యాశ్వాసమున నీకీచకవధ వృత్తాంతభాగమునకును గోగ్రహణవృత్తాంతభాగమునకు నెట్లు సంధి, పొందికఁ గూర్చినాఁడో పరికింపుఁడు. సంస్కృతమూలమునను ప్రాచీనమని తలంపఁబడుచున్న యుత్తరదేశప్రతుల పాఠమున నీ పొందిక కనఁబడదు. కీచకవధ వృత్తాంతము దేశముల వ్యాపింపఁగా దుర్యోధనునిచారు లావార్త నాతనికిఁ దెలిపిరనిమాత్రమే ప్రాచీనమూలపాఠమునఁ గలదు. దానిపై కీచకుని మరణమునలన విరటునికిఁ గలిగిన నిస్సహాయత్వమును దెలిసికొని సుశర్మ యాతనివలన నింతకుఁ బూర్వము తాను బొందిన పరాభవములకుఁగాను పగఁ దీర్చుకొనఁదలంచినవాఁడై, తాను విరటుని పై నెత్తిపోవుదునని చెప్పఁగాఁ దుర్యోధనుఁ డంగీకరించిన ట్లున్నది. ఇట్లుత్తరదేశప్రతులలో గోగ్రహణప్రయత్నమునకు సుశర్మయే కారకుఁ డగుచున్నాఁడు. కాని, దీనిమూలమున దుర్యోధనుఁడు పాండవుల నన్వేషించి బయలుపఱుప నుద్దేశించిన ప్లేంతమాత్రమును గనఁబడదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాండవులకథను గోగ్రహణకథను సన్నిహిత సంబంధ మెక్కడ కల్పింపఁబడలేదు. కాని తిక్కన యీ సందర్భము నెంత చక్కగాఁ జేయవచ్చునో గుర్తించినాఁడు. దుర్యోధనుఁడు కీచకవధ వృత్తాంతమును విని యందొక గూఢార్థమును గ్రహించినట్లుగాఁ దెలిపినాఁడుఁ

గీ. "ఇవ్విధంబునఁ దమతమయెఱుఁగుతెఱఁగు
లందఱును జెప్ప విని కురునందనుండు
దగ విచారించి కార్యంబు తెగువఁ గాంచి
యెలమి వారలఁ గనుఁగొని యిట్టు లనియె.

గీ. "సింహబలుఁడు భీమసేనుండు కేల్యుండు
మాలధరుఁడు సమానబలమువార
లొండొరులను గెలుచు నుత్సాహమును గల
రుద్ధతులును బాహుయుద్ధపరులు.

క. "ఈ నలువుర భుజశక్తుల
తో నెనయఁగఁ జాలునట్టి దోర్బల మెందుం
గానము గావున వీరల
లోనన యొండొరుల కని గెలుపు సమకూరుఁగా.

ఉ. "తిక్కనవార లాతనికి దవ్వుఁ జోటులవారు వాయుజుం
డొక్కఁడ యింక సింహబలునుద్ధతి మాన్చిన మాన్చువాఁ డతం
డక్కడ నిల్చెఁ గావలయు నాసతి ద్రౌపది గాఁగ నోపు వే
ఱొక్కరుఁ డాజిఁ గీచకుల నోర్వఁగఁజాలమి మీ రెఱుంగరే.

క. "గంధర్వులను నెపంబున
నంధతమస గూఢవృత్తి ననిలసుతుఁడు గ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ర్వాంధ మతి యైన సూతుస
బాంధవముగఁ జంపెఁ గాక పరులకు వశమే.

వ. "పితామహుఁ డుపదేశించిన లక్షణంబు లద్దేశంబునం గలిగి యుండు నని విందు. పాండవులు ప్రచ్ఛన్నవేషులై విరటుప్రోల వసియించినవారు గావలయు."

నని యిట్లు పాండవులు విరటుప్రోల నుండుటను దుర్యోధనుఁడే నిశ్చయించి, విరటుం డెప్పుడు ప్రతిభటుండయి భంగించు మండుఁ గావున నతనిపయి నెత్తిపోయిన ధర్మతనయుండును, దమ్ములు నడ్డపడం బఱ తెంతురనియు, నయ్యవసరంబున సమయభంగంబు సెప్పి వారలం గ్రమ్మిఱి బండ్రెండు సంవత్సరంబులు నవవాసంబు సలుపఁ బుచ్చ వచ్చుననియు, మత్స పతి సమస్తవస్తువులును జూఱకొనవచ్చుననియు, నెల్లభంగుల నప్పటి కదియె కార్యంబని దుర్యోధనుఁడే కార్యనిశ్చయము చేసినట్లు చెప్పఁబడియున్నది. ఈ యూహ, కార్యనిశ్చయము దుర్యోధనుఁడు చేసినట్లు ప్రాచీనమూలప్రతులలో గాని, యుత్తరదేశప్రతులలోఁగాని లేదు. దక్షిణదేశ ప్రతులలో మాత్రమే కలదు. ఈ దక్షిణదేశప్రతులలోనైనను, "పితామహుం డుపదేశించినలక్షణము" ఇత్యాది తిక్కన వచనములోని యర్థము, అనఁగా దుర్యోధనుని యూహను సూచించుభాగ మొక్క తెలుఁగుప్రతులలోనే గానవచ్చుచున్నది. తిక్కన దక్షిణదేశప్రతులలోఁ గూడ లేదు. దీనినిబట్టి యీ ప్రక్షిప్తభాగములు క్రమక్రమముగాఁ జేర్పఁబడుచువచ్చిన ట్లూహింపఁదగి యున్నది. తిక్కన రచన ననుసరించియే దక్షిణదేశప్రతులలో దుర్యోధనుఁ డీయూహ చేసినట్లుగా నున్న భాగ మొక కాలమునఁ జేర్పఁబడఁగా, మఱికొంతకాలమునకు తిక్కనభాగములో మఱియొకవిషయము విడిచి పెట్టఁబడియుండుటను జూచి తెలుఁగుప్రతిలో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పితామహేన యే చోక్తాః దేశస్యచ జనస్యచ,
గుణాస్తే మత్స్యరాష్ట్రేషు బహుశోపి మయా శ్రుతాః.

విరాటనగరే రమ్యే పాండవా ఛన్నచారిణః,
నివసన్తి పురే రమ్యే తత్ర యాత్రా విధీయతాం."

అను శ్లోకములు కూడ నెవరిచేతనో చేర్పఁబడినవి. అట్లు గానిచో నొక్క-తెలుఁగుప్రతిలో మాత్రమే యీ శ్లోకములు కనఁబడుచు తక్కిన దక్షిణదేశప్రతులలోఁ గానరాకుండుటకుఁ గారణ మగపడదు. తెలుఁగుమూలప్రతిలో నున్నదానికే తిక్కన భాషాంతరీకరణము చేసినాఁడన్నచో, తిక్కనకాలమునకే మూలప్రతిలో నీ భాగ మిట్లే యుండియుండవలసినదిగదా. అట్లే యైనచో నుత్తరదేశప్రతులలో నొక్కదానిలోనైన వీనినిపోలిన శ్లోకములు గానరాకుండుటే గాక, దక్షిణదేశప్రతులలోఁ గూడ నిన్నిభిన్నపాఠము లేర్పడుటకుఁ గారణ మగపడదు.

ఇట్లుపకీచకుల వధయు, పాండవుల యునికినిగూర్చి దుర్యోధనునియూహయు, విరటునిపై నెత్తిపోవువిషయమున నిశ్చయమును, దానిమూలముగా జరిగినదక్షిణగోగ్రహణము, నివియన్నియు రెండవ యాశ్వాసమున "కీచకుఁడు చచ్చిన పిమ్మటఁ బుట్టిన విశేషము లే"యనుచున్నవి. మూఁడవ యాశ్వాసమునఁగూడ మొదట నుపకీచకులఁ జంపిన వాఁడును తుదకు దక్షిణగోగ్రహణ సందర్భమున శత్రువుచేఁ జిక్కిన విరటుని విడిపించి సుశర్మను ప్రాణావశిష్టునిగఁ జేసినవాఁడు నగు భీముఁడే ప్రధాననాయకుఁడనుచున్నాఁడు. భీమునిచేఁ జిక్కిన సుశర్మను సపరివారంబుగా విడిపించి యుధిష్ఠిరుఁడు విరటాదులతోఁగూడి యాయుద్ధరంగమును జూచుచు చంద్రికాసుందరంబగు నొక్కశైలత



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్థలమున నారాత్రి పుచ్చెనని చెప్పుచు నాదినచర్యతో నాయాశ్వాస మును తిక్కన ముగించినాడు. మూడవయాశ్వాస మిట్లు భీముడు నాయకుడుగా గలదై దక్షిణగోగ్రహణముతో ముగియుచున్నది. ఆతీయు నజ్ఞాతవాసమున జరిగిన భీముని కీచకవధనుబట్టి దుర్యోధ నుడు చేసిన యూహామూలముగా, నై దాశ్వాసములుగల యీపర్వ మునందలి మొదటి రెండాశ్వాసములకును, అర్జునుడు నాయకుడుగా గలిగిన తుదిరెండాశ్వాములకును నీమూడవయాశ్వాస మొకవిధమగు సంధిని గూర్చు కొలికి (link) వలె నున్నది. అంత జనమేజయుడు మఱి నాటి వృత్తాంతమును జెప్పుచునుటయు, నామఱి నాటి నూర్యోద యకాలమునసే జరిగిన వృత్తాంతముతో నాల్గవయాశ్వాసము ప్రారంభిం పబడినది. ఇందు త్తరగోగ్రహణమే ముఖ్యాంశము. అర్జునుడు నాయ కుడు. ఉత్తరగోగ్రహణము, అర్జునునిచే వానిమోక్షణమును మాత్ర మే వర్ణించి గోగ్రహణకథాకథన మాత్రముచే నీయాశ్వాసమున వైచిత్ర్య మును సాధించినాడు. యుద్ధప్రారంభము మాత్రము సూచింపబడినది. దేవతలు, పాండురాజు అర్జునుని యుద్ధమును జూచువేడుకతో వచ్చి యాకసమున నిలిచియున్నట్లు వర్ణింపబడినది. ఇట్లు సన్నాహమం తయు నిందుఁ జేయబడినను యుద్ధముమాత్ర మైదవయాశ్వాసమున వర్ణింపబడినది. ఈ దేవతల యాగమన ముత్తరదేశీయప్రతుల పాఠ ములోఁగాని, దక్షిణదేశీపాఠములోఁగాని యిచ్చట లేదు. కొంతయుద్ధము జరిగినపిదప, అనఁగా నర్జునుఁడు కర్ణ, ద్రోణ, ద్రోణపుత్ర, కృపాదు లతోఁ జేసినయుద్ధ మైనపిదప, భీష్మునితో యుద్ధము చేయఁబోవు సంద ర్భమున జరిగినట్లుగా నొకప్రత్యేకాధ్యాయములో వర్ణింపబడినది. అచ్చట భీష్మునితో నర్జునుఁడుచేయు యుద్ధమును జూచుటకే దేవతలం దఱు వచ్చినట్లు చెప్పఁబడినది. కాని తిక్కనార్యుఁడు యుద్ధప్రారం భమునకుఁ బూర్వమునసే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" అరుదుగ నిట్టు లొక్కనికి నంతబలంబునకుం మహోగ్రసం
గర మగుడుం మనం బతులకాతుక మొంది కనుంగొనక సురే
శ్వరుఁడు సుదర్శనం బనఁ బ్రశేంసకు నెక్కువిమాన మెక్కి యం
బరగతి వచ్చె దేవమునిపంక్తులు సిద్ధగణంబుఁ గొల్వఁగాఁ."

అని దేవతలయాగమనమును గూర్చి చెప్పుటయే గాక, స్వర్గమున నున్న రాజులను, చక్రవర్తులనుగూడ వచ్చిరనియు, నందు

" పాండుమహీపాలుం డా
ఖండలు చేరువున పెద్దగద్దియ నమరీ
మండలి పీఠోపులిఁదఁగ
నుండి కనుంగొనుచునుండె నుజ్వలభంగిన్."

అని పాండురాజుకూడ వచ్చి కనుంగొను చున్నట్లుగాఁ దెలిపి యున్నాఁడు. ఈ పాండురాజాగమన ము త్తరదేశప్రతులపాఠమునసే గాక దక్షిణదేశప్రతులలోఁగూడ కానరాదు. కాని ప్రాచ్యలిఖితపు స్తకాలయమున బ్రౌన్ దొరగారిచే సంపాదితమగు తెలుఁగు లిపిలోనున్న సంస్కృత భారతప్రతిలో మాత్రము కనఁబడుచున్నది. ఇది తిక్కనార్యుని రచననుబట్టి చేర్పఁబడియుండు ననుటకు సందేహము కనఁబడదు. పసులు పట్టువడుటచే నర్జునునకు కారవసేనతోఁ గలిగిన యుద్ధము, దానిఫలితముగా నర్జుననివిజయము, పాండవులు బయలుపడుట, దానిఫలితముగా సుత్తరావివాహము, నివి యన్నియు నైదవయాశ్వాసమున వర్ణింపఁబడినవి. ఇట్లీపర్వమును వివాహముతో మంగళాంతముగఁ జేయుచు, తిక్కనామాత్యుఁ డీపర్వమునందలి పాండవుల యజ్ఞాత వాసకథ నైదాశ్వాసములుగ విభాగించి మూలమునకంటె రమ్యతరం బగునటుల పూర్వోత్తరసందర్భానుకూలముగ సమకూర్చి రచించుటలోఁ దనయసమానకళాచాతుర్యమును జూపియున్నాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విదాశ్వాసముల యీ ప్రబంధమునందలి కథకంతకును (సామాన్యముగా భారతకథకంతకునువలె) ద్రౌపదియే — ఆమె కజ్ఞాతవాస సమయమునఁ గలిగిన పరాభవంబె—మూలకారణం బగుటచే, నావిషయమును మొట్టమొదటనే సూచ్యార్థసూచనగా సూచించువాఁడు వోలె,

" మహిత సముజ్వలాకృతులు మానధనుల్ జనమాన్యులంగనా
సహితముగాఁగ నేమిగతి సవ్యగుపాయ నిగూఢవృత్తిమై
యహితుల కప్రభేద్యమగు నాపదుమూఁడగునేఁడు మత్పితా
మహులు చరించి రంతయుఁ బ్రమంబున నాకెఱుఁగంగఁ జెప్పుమా.

అని జనమేజయుఁ డడిగినట్లు చెప్పినాఁడు.

ఇంతే గాక యీ పద్యమునం దీ విరాటపర్వ ప్రబంధముచే సాధింపవలసియున్న "పాండవు లజ్ఞాతవాసదీక్ష నెట్లు గడపి, తమ మాటను నెగ్గించుకొనియుందురు" అను సమస్యగూడ సూచింపఁబడియున్నది. పాండవు లొకరు నిద్దరు కారు, ఐదుగురు. వీరు సామాన్యులు కారు, మహితసముజ్వలాకృతులు. వీరి యాకారము, తేజస్సును బట్టియె చూచినవా రెవరైన వారిని గుర్తింపవచ్చును. మఱియు నెట్లో రహస్యముగ నెవ్వరియొద్దనో చేరి కాలము గడపుకొందు రనుట కైనను వీరు మానధనులు, జనమాన్యులు. మఱియు వీరంగ నాసహితులు గూడనై యుండిరి. ఐదుగురు పురుషులు, నొకస్త్రీయుఁ గలసియుండినచో వీ రెట్టిమాయోపేమముల నున్నను, ఇట్టి విపరీతసంబంధము పాండవులకుఁ దక్కఁ నితరులకు లేదు గావున, వీరి రహస్యము బయలువడకుండ నుండుట సాధ్యము కాదు. కావున సహితుల కప్రభేద్యమగు నాపదుమూఁడగునేఁడు గడచుట మిక్కిలి దుష్కరమగుటచే దుర్ఘటమైన యీ యజ్ఞాతవాసము నెట్లు గడిపి బయలు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వడిరి యనునదే యీ పర్వమునందలి ముఖ్యవిషయము. ఆ సమస్యనే యీపద్యమున తిక్కనార్యుఁడు సూచించినాఁడు. ఇందలి చిక్కులకు ద్రౌపదియే ముఖ్యకారణంబనియు సూచించినాఁడు. పాండవులను గూర్చిన యీ విశేషణములు గానిఁ వారి రంగనాసహితులగుట గాని యుత్తరదేశప్రతులలో లేవు. అందు

"కథం విరాటనగరే మమ పూర్వపితామహాః,
అజ్ఞాతవాస మువితాఃదుర్యోధనభయార్దితాఃఁ."

అని మాత్రమే కలదు. అక్కడ దుర్యోధనునివలనైన భయమే జనమేజయుని బాధించినట్లు కనఁబడుచున్నది గాని, "మహితసమజ్వలాకృతులు మానధనులు, జనమాన్యులు" నగు పాండవులు బయలుపడకుండఁగా నజ్ఞాతవాసకాలము నెట్లు గడపియుందురా యను సందేహము కలిగినట్లు లేదు. కొన్ని దక్షిణదేశప్రతులలో ద్రౌపదీప్రశంసమాత్రము కలదు. దుష్టులవలన నీమె కెట్టి బాధయు లేకుండ, వీరల నీ యజ్ఞాతవాసకాలమున బయలుపెట్టి మరల నరణ్యవాసమునకుఁ బంపునుద్దేశముతో దుర్యోధనుఁడు చేయుప్రయత్నములచే నెట్టిబాధయుఁ బొరయకుండ, నెట్లహితుల కప్రభేద్యముగ నీ పదునూఁడగు నేఁడు చరించిరి అని ప్రశ్న. దానికి వెంటనే ప్రత్యుత్తరముగాఁ బండ్రెండవయేఁటి కడపటఁ "దమకు ధర్మదేవతా సమాగమం బయినఁ దత్ప్రసాదంబున నజ్ఞాతవాసంబునకు భంగంబు గాకుండ వరంబు వడసి"అని తెలుపుచు తిక్కన యరణ్యవాసాంతమున జరిగిన కథ నించుక తడవినాఁడు. ఇట్లీ ప్రశ్న మూలముగా ముందుకథను సూచించుచు, వెనుకటికథనుగూర్చి యించుక జ్ఞాపకముచేయుట కవకాశము కల్పించుకొనినాఁడు. ఈ తిక్కన రచననుబట్టియే దక్షిణదేశప్రతులలో నంగనాసహితేత్యాది విశేషణము లెక్కియుండవచ్చును.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ విరాటపర్వమున ద్రౌపదీపరాభవమునకు తిక్కన ప్రాధాన్యము నిచ్చినాఁడనుట నిశ్చేయము. కన్నడభాషారచితంబగు పంపకవి కన్నడ భారతమునఁ గీచకునిగూర్చిన వృత్తాంతమే లేదు. భీముఁడు మల్లయుద్ధములో దుర్యోధనుని మల్లుఁడగు విశిఖర్షరుఁ డనువానిని జంపుటచే దుర్యోధనునికి పాండవావాసమును గూర్చి యనుమానము కలిగినట్లుగాఁ జెప్పఁబడియున్నది. కాని యీ కీచకవధ ఘట్టమును సందర్భానుసారములగు మార్పులతో నత్యంతరమ్యముగాఁ జేసి యొక ప్రబంధముగా రచించినాఁడు తిక్కన. కావున దక్షిణదేశప్రతులలోఁ జేరిన ప్రక్షిప్తభాగములకు తిక్కన రచనలే మూలములై యుండవచ్చునని తోఁచుచున్నది. తిక్కన యేమి చెప్పినను, దేనిని వర్ణించినను, పూర్వోత్తర సందర్భము, పాందిక, ఔచిత్యమును పాటింపకచేయఁడు. ఉత్తరదక్షిణదేశప్రతుల పాఠములు భేదించినచోట దక్షిణదేశప్రతులలో తిక్కనరచనలను చోలిన భాగములు కనుపట్టు స్థలములం దిట్టిపాందిక, పూర్వోత్తర సందర్భము లేక మూలము తికమకగా నున్నట్లగపడుచున్నది. ఇందుకుఁ గథానుసారముగాఁ గొన్ని సందర్భములను పరిశీలింతము.

## పాండవ ప్రవేశము

యుధిష్ఠరుఁడు విరాటనగరమున, దాను ప్రవర్తించు రీతిని గూర్చి తెలుపుచు

"కంకో నామ ద్విజో భూత్వా
మత్సాక్షిః ప్రియదేవినఃl"

అని ద్విజుఁడనై ప్రవేశింతు ననట్లు బందార్కరు పరిశోధనాలయముచా రాదరించిన పాఠమునఁ గలదు. ఇం దెచ్చటనుఁడు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీతఁడు యతిగాఁ గాని, పరివ్రాజకుఁడుగాఁ గాని కనఁబడఁడు. కాని దక్షిణదేశప్రతులలో

" సభాస్తారో భవిష్యామి విరాటస్యేతి మే మతిః
(తస్య రాజ్ఞో మహాత్మనఃపాఠాంతరము)
కంకో నామ బ్రువాణోహం మతాక్షః సాధుజీవితా
వైడూర్యాక్ష కాచనా ద్దాన్తాక్ స్ఫాటికాక్ రాజతానపి"

* * * * * *
* * * * * *

దేవిష్యామి యథాకామం సుహృద్రో భవిష్యతి."

అని యుత్తరదేశప్రతులతో పోలికగల నాలుగైదు శ్లోకముల తరువాత మరల

"కంకో నామ్నా పరివ్రాట్చ విరాటస్య సభాసదః
జ్యోతిషే కుశలశ్చాసే నిమిత్తే చాత్మకాళలే
బ్రాహ్మే వేదే చ యాధీతే వేదాఙ్గేషు చ సర్వశః
ధర్మకామార్థమోక్షేషు నీతిశాస్త్రేషు పారగః
పృష్టోహం కథయిష్యామి రాజ్ఞః ప్రియతమం వచః
విరాటనగరే ఛన్న ఏవం యుక్తఃసదా ఏనే."

అని మఱి నాలుగు శ్లోకములు కలవు. ఇవి యుత్తరదేశప్రతులలోఁ గాని, బందార్కరు పరిశోధనాలయపు పాఠమునఁగాని లేవు. మొదట నొకసారి 'కంకోనామ, ద్విజోభూత్వా' అని ఉత్తరదేశప్రతులలోనున్న ప్రాచీనతరంబగు పాఠమునకు మరల 'కంకోనామ పరివ్రాట్చ' ఇత్యాదిశ్లోకములను కేర్చినవారు వైదానిని 'కంకోనామ బ్రువాణోహం' అని దిద్దినట్లు కనఁబడుచున్నది. ఈ రెండవసారి చేర్పు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడినట్లుగాఁ గనఁబడుచున్న శ్లోకార్థము తిక్కనార్యుఁడు "సన్యాసి వేషమున రాజన్యునిగని" అని రచించిన భాగమతో పరిపోవుచున్నది. ద్విజుఁడుగానైన ధర్మజుని తిక్కనయే సన్యాసిగా ముందు చేసినాఁడో, లేక అంతకు పూర్వమే యాతఁడు పరివ్రాట్టైనాఁడో నిశ్చయించుట కష్టమే యైనను, సంస్కృతమూలము కొన్నిచోట్ల పూర్వోత్తరసందర్భము లేక చెప్పినదే మరల చెప్పినట్లుండుటచే, ధర్మజుఁడు మొదటనే అనఁగా తెలుఁగుభారతమున సన్యాసియై, పిదపనే కొన్ని సంస్కృత ప్రతులలోఁ బరివ్రాట్టుగ నయ్యెనేమో యని సందేహము కలుగుచున్నది. పిదప వేమయొజన విమయ ముత్తరదేశపాఠములో నేమియును లేదు. అస్త్రములను శమీవృక్షమునఁ బెట్టిన పిదప,

"ఆ జగ్మ రన్యగరాభ్యాం పార్థాః శత్రునిబర్హణాః,
జయో జయన్తో విజయో జయత్సేనో జయద్బలః,
ఇతి గుహ్యాని నామాని తేషాం చక్రే యుధిష్ఠిరః."

అనిమాత్రమే కలదు. దక్షిణదేశప్రతులలో కృతాంజలియై ధర్మదేవతను స్తుతించినపిదప,

"స వై ద్విజాతి స్తరుణః త్రిదండభృత్
కమండలూష్మీషధరో వ్యజాయత,
సురక్తమాంబ్యవరాంబరః శిఖీ
పవిత్రపాణి ర్దదృశే త చాద్భుతం".
"తతో విరాటం ప్రథమం యుధిష్ఠిరో
దదర్శ దూరా త్ససమృద్ధతేజసం."

అని యిట్లు ధర్మజునకు పరివ్రాజకరూపం బలవడినట్టును, విరాటుని దూరముననుండి సభలో నున్నవానిగా నాతఁడు చూచెననియు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెప్పఁబడినపిదప సభావర్ణనము రెండు మూఁడు శ్లోకములలోఁ జేయఁ బడినది. కాని తిక్కన సులభముగా తేల్చివేసినాఁడు. పాండవాగ్రజు నకు నున్నయునికిన సన్న్యాసిరూపం బలవడి ధాతుపటదండకమం డలుకలితమూర్తి యయ్యె ననిచెప్పినాఁడు. ఇంతే కాక, "వారివారి కర్యైవేషంబుల కనుగుణంబులగు నాభరణాదులు సన్నిహితంబు లగు టకు సంతసిల్లి యెల్ల వారిం గలయం గనుంగొని క్రమంబున నొంటిమైఁ జనుదెంచని నియోగించి, దైవయోగంబున విరాటుండు వెడలివచ్చి బయలికొలువు విచ్చటంబేసి తదాస్థానంబు చేరంబోయె" ననియు రచిం చుటచే తిక్కనవారి విషయము మూలములో లేనిదానిని సందర్భో చితముగా గ్రహించి విరటుని దర్శన మంత సులభముగా నగుటకుఁ గారణముం బేర్కొనినవాఁ డైనాఁడు. ఇట్టి స్వల్పవిషయములను సంద ర్భానుకూలముగ నా యా పాత్రల యల్పకృత్యములను (minute actions), హావభావాదులనుగూడ వర్ణించుచుండుటచేతనే తిక్కన కవితకు స్వాభావికతాగుణము విశేషముగా నబ్బినది. తిక్కన పాండ వులకు వారివారివేషములకుఁ దగిన యాభరణాదులు సన్నిహితము లగు టను గూర్చి మూలములో నేమియు లేదు. కావునఁ నే స్వభావసందర్భా నుకూలముగ తిక్కనచేసినమార్పులను జూచి, ప్రాచీనప్రతుల పాఠము నకు విశేషభేదనుగపడకుండునట్లుగా నచ్చటచ్చట కొన్నికొన్ని శ్లోక ములనుమాత్రమే తరువాతివా రెవరో చేర్చియుందురని తలంపవలసి వచ్చుచున్నది. విరటుని సభకు ప్రవేశించినపు డాతఁడు

"న చ ద్విజోయం భవితా నరోత్తమః
పతిః పృథివ్యా ఇతి మే మనోగతం."

అని యన్నట్లు ప్రాచీనపాఠము. దక్షిణదేశప్రతులపాఠములలో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"న తేన వూర్వం జయతాం భవా నిహ
ద్విజాతి నోక్తో ఒభిముఖః కృతాంజలిః."

అని ద్విజాతి యనికలదు. పిదప ధర్మజుడు తననుగూర్చి చెప్పు నప్పుడుకూడ

"ద్విజో ప్రతేనాస్మి నచ స్వభావతః ప్రభో
కంకోహి నామ్నా విషయం తనాగతః
ప్రతీ ద్విజాతిః స్వకృతేన కర్మణా."

అనిద్విజాతిః యని మాత్రమే చెప్పుకొనిన ట్లున్నది. తిక్కన

" ద్విజుడఁ గురువిషయజాతుడ
సుజనప్రియుఁడైన ధర్మసుతసఖుఁడఁ బరి
ప్రజనాక్షేమకలితుండ మ
నుజవల్లభయోగ్య బహువినోదకరుండఁ."

అని మొదట తానున్నించినదాని కనుకూలముగా నాతని సన్యాసి రూపమును గూర్చి నోక్కిచెప్పుచున్న వాడువలె నున్నాడు. సంస్కృ తము దక్షిణపాఠములో మొదట కంకోనామ 'పరివ్రాట్' అని యున్నను, తరువాత దానినిగూర్చి చెప్పఁబడలేదు.

సత్యమును పలుకుట విషయములో

"శతంచ శీలంచ కులంచ శేంసమే,
సత్యప్రతిజ్ఞా హి భవంతి సాధవః."

అని దక్షిణదేశ్రపతులలోఁ గలదు. బం. పరి. వారిప్రతిలో సత్యము పలుకుటనుగూర్చి యేమియు లేదు. తిక్కన యెంత గడుసుదనముగా పలికించినాఁడో చూడుఁడు: అన్నరపవరాగ్రణి కయ్యతిముఖ్యుఁ డిట్లనియెనట:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఉన్నయూపు పలుకు నన్నరు లెక్కఁడఁ
గలరు తోఁచినట్లు పలుకు పలుక
నైనచంద మయ్యె నంతియ కా కంత
పట్టి చూడఁగలరె యెట్టివారు."

అని మందహాసంబు చేయుచు, మఱియు

" నానావిధ భూతమయము
మే నతిసంచలము మనము మెయికొని నిక్కం
బేనరునకు చెల్లింపం
గా నగు సత్యంబు నడపు క్రమ మట్లుండెఁగా."

కొన్ని దక్షిణదేశప్రతులలో గానవచ్చు

ఏవం బ్రువాణం తమువాచ పార్థివం
యుధిష్ఠిరో ధర్మ నువేక్ష్య చాసకృత్,
సత్యం వచ: కో న్వి హా వక్తు ముత్సహేత్—"

ఇత్యాదివాక్యములు తిక్కన యనుసరించినప్రతిలో నున్న వేమో యని యనుకున్నను, తిక్కనరచన గుణవత్తరముగా నున్న దనుటకు సందేహము లేదు. "అని మందహాసంబునేయుచు";"అనుచు మత్స్యమహీవల్లభు నవలోకించి" ఇత్యాద్యభినయసూచనలచే సంభాషణకు స్వాభావికత్వగుణము (realistic nature) నాపాదించినాఁడు. భీమనకుల సహదేవులు తాము ప్రవర్తించు రీతిని దెలుపు సందర్భమున నుత్తరదేశపాఠమునఁనే గాక దక్షిణదేశపాఠమునఁగూడ కనఁబడని, వారవలంబింపఁదలఁచిన వృత్తులకు సంబంధించిన కృత్యములను గూర్చి తిక్కన విశేషముగా వర్ణించి యావృత్తులఁగూర్చి తనకుఁ గల విశేషజ్ఞానమును ప్రకటించినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇక ద్రౌపదివిషయమున ప్రత్యేకశ్రద్ధను వహించినవాఁడన వచ్చును. ధర్మజునిచే "నిది గడు ముద్దరాలు" అను పద్యమున సౌశీల్యము మృదుపుగఁ బలికించినాఁడు. అప్పుడా తని చిత్తమున వెనుబాటంతయును భాయు వెరపుకలిమి యెల్లను దెలియునట్లుగా "నుచిత్రమగు భంగిని" పలికినదఁట ద్రౌపది:

"సైరంధ్రీవేషంబున
జేరుగు నంతఃపురంబు చెంతకు నన్నా
భూరమణు దేవి యెంతయు
గారనమునఁ బిలువ నంపఁగాఁ గందుఁ దగన్.

"కని కొలువు చేసికొని మా
లినిగాఁ జని సాధ్వి యిది మలీమసవృత్తం
బునఁగాంతఁ బోవ దెన్నఁడు
నను ద్రోకఁ దనంబు దోచునట్లు చరింతున్.

"గరువపుఁ బనులు నేర్చి చేయుదు నందున్."

అని యిట్టి "ద్రోకదనము – గరువపుఁబనులు" అను మాటలచేతనే ద్రౌపదీశీలమున కొకవిధమున ప్రత్యగౌరవమును తెచ్చిపెట్టినాఁడు తిక్కన. భూరమణుదేవి తనను గారనమునఁ బిలువనంపినఁ గాని యామె యొద్దకుఁ దాను బోవఁటట. ఈవిషయము లేమియు నిచ్చటఁ గాని, యామె సుదేష్ణ యిలుచేరినపుడు గాని బం. పరి. వా రాదరించిన పాఠము లో చెప్పఁబడలేదు. యుధిష్ఠిరుఁ డిచ్చట భార్యనుగూర్చి ప్రశేసించుట లో నెట్లు చెప్పనో చూడుఁడు:

"ఇయం తు నః ప్రియా భార్యా ప్రాణేభ్యోఽపి గరీయసీ,
నూతేవ పరిపాల్యాచ పూజ్యా జ్యేష్ఠేన చ స్వసా.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నహి కించి ద్విజానాతి కర్మ కర్తుం యథాస్త్రియ:,
సుపుమారా సుబాలాచ రాజపుత్రీ యశోస్వినీ."

"మాల్యాన్ గంధా నలంకారాన్ వస్త్రాణి వివిధానిచ,
సీతా స్వేవహి జానాతి యతో జాతాహి భామినీ."

మూలమున ధర్మజుడు భార్యను గూర్చి పల్కుచు తల్లితో సామ్యమును దెచ్చుటయందలి యౌచిత్యము విచారణీయము. ఈపంక్తియున పుల్యగంధాదులను తిక్కన తలపెట్టలేదు. కాని యామె చెప్పు నుత్తరములో నింపలిసూనను గ్రహించి కాఁబోలు, "కలపంబు లల్లినవగంధంబులుగఁ గూర్చి" యను నొకనీసపద్యమున నతిరమ్యముగా నామెచేఁ బలికించినాఁడు పిదప ధర్మజుఁడు

"యథా న దుర్హృదఃపాపా భవంతి సుఖినఃపునఃక,
పుర్యాస్తథా త్వం కల్యాణి లక్ష్మీయేయు ర్నతే యథా."

అని చెప్పఁగా ద్రౌపది బదులు పలికినట్లే లేదు బం. పరి. వారి పాఠములో. కాని తిక్కన "యాజ్ఞసేని యనాదర మందస్మిత సుందర వదనారవింద యయి,

"ఆరయ నెందును గౌరవ
భారం బెడలంగనీక పాతివ్రత్యా
చారము మై వర్తింతురు
సైరంధ్రీజాతివారు సౌజన్యమునన్"

అని తన గరువతనమునకుఁ దగినట్లుగా,— నీతఁడు తనవిషయమై పాపభయమును శంకించి యిట్లు పలుక నవసరమే లేదన్నట్లుగా బదులు చెప్పినది. ఈ గరువతనమునకుఁ దగినట్లుగాఁ దనంతట తానే పోయి సుదే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ్మను కొలుచుటకు బదులు "భూరమణాదేవి యెంతయుగారవమునఁ బిలువనంపఁగాఁ" బోవుదునని యిచ్చట పలికించిన చానికి సరిగా నుండు న ట్లామె ద్రుపదపురము సొచ్చి పౌగజనంబులు దన్ను మురుకొని యిచ్చుచుండ రాజమందిరము చక్కటి కరుగుసమయంబున సుదేష్ణ తజ్జాలకములనుండి చూచి కుతూహలంబున

"ఎక్కడనుండి యొక్కడకు నేఁగెడినో యిది యొక్కకాంత రూ
పెక్కడు పెంపు సొంపు మన కేర్పడుచున్నది చా వినీశ్రయై
ప్రుక్కచు నీచభామినులచొప్పున బల్కెడుఁ బారులుం గడున్
వెక్కస మంది చూచెదరు వేగమ తోడ్కొని రండు నెమ్మితోన్."

"ఆని పలికి పనుపఁ బ్రౌఢాం
గన లిరువురు పోయి ద్రుపదకన్యకతో ని
ట్లనిరి విరటసుహృ నినుం
బనపాలికిఁ బిలుపఁ బంపె దయఁ బెంపెసఁగన్."

"ఆనవుడు

"శ్రనతలసీర యరసి య
వ్వనితారత్నంబు వినయవైభవము సతీ
త్రను వొందిన చందంబునఁ
జనియెం గేకయసుతానుచారికలఁబడిన్."

ఆని వెనుక తాను చెప్పినరీతినే సుదేష్ణచే పిలిపించుకొనియే యచ్చ టకుఁ జనినట్లుగా తిక్కన చూపినాఁడు. ఇంతే గాక, "తాను జొచ్చినకతన మత్స్యవతీతనింట నిమ్మెయిఁ గ్రొత్తయొప్పెసకమె సఁగు నట్లుగా నీసుదేష్ణయొద్దకుఁ బేరఁగా నామె



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"కనుఁగొని గారవంబును మొగంబున కేలఁ బురఃప్రసారముం
బనువున నమ్రభావమును దంతనుఁజేతుల సామినిర్గమం
బును దమలోఁ గడల్కొనఁగ భూరితరాదరరేఖ నిందు ర
మ్మనవుడు నంతనంత ద్రుపదాత్మజ నేరి వినీతి నిచ్చె"నట.

ఈమె ప్రవేశదినముదోఁచు లన బాహ్యప్రవర్తనము (deportment) చేతనే యొట్టిగౌరవము, నాదరము సుదేష్ణనలననుండి తాను పడయుదునని చెప్పినదో, అట్టి గౌరవాదరములను సాందుటలేఁ గాక, సుదేష్ణయాసమయమున 'నాపాదస్తకము తద్రూపము వీక్షించుచు' నెట్టి నివ్వెఱపాటుఁ జెందినదో చక్కఁగ వర్ణించినాఁడు. ఈ భాగము చదివినంతనే యాద్రౌపది గంభీరప్రవర్తనము, సుదేష్ణ నివ్వెఱపాటు గల యాచిత్ర మంతయుఁ గన్నులకుఁ గట్టినట్లుగా నుండును. మూలములో బం. పరిశోధనాలయమువారి పాఠములో

"సైరంధ్ర్యో రక్షితా లోకే భుజిష్యాః సన్తి భూభృతామ్,
సైవ మన్యాః స్త్రియః సన్తి ఇతి లోకస్య నిశ్చయః,
యుధిష్ఠిరస్య గేహేఽస్మి ద్రౌపద్యాః పరిచారికా,
సుదేష్ణాం ప్రత్యుపస్థాస్యే రాజభార్యాం యశస్వినీమ్
సా రక్షిష్యతి మాం ప్రాప్తాం మా కేఽ భూద్దుఃఖ మీదృశమ్."

అని మొదట ద్రౌపది చెప్పినట్లును, తరువాత సుదేష్ణ

"సా సమీక్ష్య తథారూపా మనాథా మేకవాససాం,
సమాహూయాబ్రవీద్భద్రే కా త్వం కిం చ చికీర్షసి."

అనాథయగు నామెను జూచి సుదేష్ణ తానే పిలిచిన దనియు మాత్రమే కలదు. తిక్కన ద్రౌపదియొక్క గరువతనమునకు – నీమూల మునందలి 'యనాథ' యగుద్రౌపదికి— నాదృశ్యమునకు నీకథనమునకు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సెంప్రవ్యాత్యాస మున్నదో పరికింపుఁడు. ప్రాచీనప్రతులలో నంతమాత్ర మే యుండఁగా, మొదట ద్రౌపది తాను పిలిపించునట్లుగాఁ జేసికొని పోయెదనని చెప్పినదానికి సమానార్థము గలభాగము దక్షిణదేశప్రతుల పాఠములోఁగూడ లేకయే యుండ, ఇక్కడమాత్రము ప్రాచీనప్రతులలో లేనట్టియు, తిక్కనభాగమునకు పరిపోవునట్టియు శ్లోకములఁ జెంపు చేర్పఁబడినవి.

విరాటభార్యా తాం దేవీం కారుణ్యా జ్ఞాతసంభ్రమా,
సంప్రేషయ త్సనిష్ఠా స్త్రియో వృద్ధాశ్చ తత్పరాః;
అపనీయ తత స్స్వర్వా అనయస్వ మిసైవ తాం."

ప్రాచీన ప్రతులలో నీవిషయము లేకుండుటచే నిది ప్రక్షిప్త మనక తప్పదు. తిక్కనను జూచి రచింపఁబడిన దైనను గావలయుఁ లేదా యిచ్చట యిట్లుండుటఁ జూచి తిక్కన ద్రౌపదిశీలమును సుగుణ త్తరముగాఁ జేయఁదలఁచినవాఁడు గావున దీనికిఁ దగినట్లుగా మొదట కూడ ధర్మజునితోఁ బలికించినాఁడని రైనను జెప్పవలసి యుండును. తిక్కన తెలుఁగు రచనలోవలె పూర్వోత్తరసందర్భములకు సంస్కృత మూలములో సాందికమాత్రము లేదనుట స్పష్టము. తిక్కన ద్రౌపదీ సుదేష్ణల శీలములను పనిపట్టి యాయాసందర్భముల కనుకూలమను నట్లుగా పోషించుచు వచ్చి, మూలమునందుకంటె నతిరమ్యముగాఁ జిత్రించినాఁడు. మూలమునందలి ద్రౌపదికి తిక్కన ద్రౌపదియొక్క గరువతనంబుగాని, యందలి సుదేష్ణకు తిక్కనసుదేష్ణకుఁ గలశౌశ్యము, గడుసుదనము గాని లేవు. నీవెవ్వరవని సుదేష్ణ యడిగినపుడు ద్రౌపది బదులుచెప్పినరీతి గమనింపుఁడు. వెనుక ధర్మజుఁడు 'ఉన్నరూపు పలుకు నన్నరు లెవ్వరు-అంత-పట్టి చూడఁ గలరె యొట్టివారు' అని చమత్కారముగాఁ బలుకుచు,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ద్యూతక్రీడకుఁ గొండొక
నేతుం గపటమున నొవ్వనిజనంబులు నా
చేతిధన మెల్లఁగొని చరి
భూతి యొనర్చిన విరక్తి పాడమి వెడలితిన్."

అని వాస్తవార్థమే యెట్లు బయటపెట్టెనో, అట్లే ద్రౌపదియు నిచటఁ దనచమత్కార గూఢభాషణముచేఁ దనయున్నరీతి నంతియు బయలు వెట్టినది.

"నేను సైరంధ్రీజాతి సంభూత నభిధానంబునమాలిని. పురుషపంచకసనాథనై యుండుదు. నొక్కకారణంబున నుద్ధతులగు విరోధులచేతం బతులనన్నిధిం దలపట్టి యీడ్వంబడి వనంబున కరిగి వ్రతంబుమై నల్లభసహితంబుగా వన్యాహారంబులం గాలంబు గడపుచు బ్రహ్మచర్యంబు నడిపితి. నిటమీఁద నియమాచరణంబునకు నొక్కసంవత్సరంబు గొఱంత గలదు. నీవు ధర్మవర్తినివని వినుటంజేసి నాసేర్చుపనులవెంట నీకడ నిలువందలంచి యిందు వచ్చితి" నని పలికినది. ఏది కుల మేది నామము—అని సుదేష్ణయడిగినదానికి సమాధాన మిది. అప్పుడు సుదేష్ణ నీవు సురగరుడఖచరవిద్యాధరతరుణులలో నొక్కతెవై యుంచువు, బొంకక చెప్పు మనుటయు, దరహసితముతో పాంచాలి "నాకుఁ బ్రాణంబు ప్రాణమై నన్నుఁ జన్నుకాఁగఁ బ్రోవించి యాదేవి గాఁగవించు"నని చెప్పినది. ఉత్తరదేశప్రతులలో నీసంభాషణక్రమ మిట్లులేదు. మొదటనే

"కా త్వం బ్రూహి యథా భద్రే నాసి దాసీ కథంచన,
యక్షీవా యదివా దేవీ గంధర్వీ యది వాప్సరాః,"

అని యడుగఁగా,

"నాస్మి దేవీ న గన్ధర్వీ నాసురీ నచ రాక్షసీ,
సైరంధ్రీతు భుజిష్యామి సత్య మేత ద్బ్రవీమి తే.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆరాధయన్ సత్యభామాం కృష్ణస్య మహిషీం ప్రియామ్,
కృష్ణాంచ భార్యాం పాండూనాం కురూణా మేకసుందరీమ్.

మాలినీత్యేవ మే నామ స్వయం దేవీ చకార సా,
సానా మభ్యాగతా దేవి సుదేష్ణే త్వన్ని వేశనమ్."

అనిమాత్రమే చెప్పిన ట్లున్నది. దక్షిణ దేశప్రతులలో గూడ నీసంభాషణక్రమ మేమియు మారకయున్నదిగాని, "నాస్తి దేవీ వ గన్ధర్వీ" యనుపద్యము తరువాతనే,

"సైరంధ్రీనామ మేజాతి ర్వన్యమూలఫలాశినా,
పతీనాం ప్రేష్యమాణానాం కస్మింశ్చి త్కారణాంతరే
కేశపాశే పరామృష్టా సాహం త్రస్తా వనం గతా"

-అని పైన తిక్కనార్యుని రచనలోని భాగమంధలి యర్థమంతయుఁ జెప్పఁబడినది. పిదప

"మాలినీత్యేవ మే నామ స్వయం దేవీ చకార సా"

-అనుపాదము తరువాత నాకుఁ బ్రాణంబు ప్రాణమె యన్నదానికి సమముగా

"కృష్ణా కమలపత్రాక్షీ సా మే ప్రాణసమా సఖీ"

అను పాదమున్న, తరువాత

న చాహం చిర మిచ్ఛామి క్వచి ద్వస్తుం శుభానసే,
వ్రతిం కిలైతి దస్మాకం కులధర్మోయ మిత్యుత.
... ... ... ... ...
... ... ... ... ...
శ్రుణోమి తవ సౌశీల్యం భర్తు ర్మత్సరభాషిణి

అగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాహాత్మ్యంచ తతః శ్రుత్వా బ్రాహ్మణానాం సమీపతః
త్వా ముపస్థాతు మిచ్ఛామి తత శ్చాహ మిహాగతా"

అను సైచారుశ్లోకములు కలవు. దీనినిబట్టి మూలపాఠములోని శ్లోకములమధ్య నచ్చటచ్చట సందర్భానుకూలముగా తిక్కనార్యుని రచనలోని యర్థముకూడ గ్రహించి పూనుగఁబడినట్లు కనఁబడుచున్నది. తెలుఁగురచనలోని సంభావనాక్రమమునకును మూలమునందలి దానికిని విశేష భేదము కలదు. తిక్కన రచించిన సంభావనములలో నొకవిధమును సక్రమతి, ప్రశ్నోత్తరసందర్భము, శీలానుగుణంబు లగు హావభావాదుల సూచనలు, ఉద్దేశానుక్రమంబను రచనావిధానము (systematic arrangement of ideas with a motive behind it) మొదలగు విశేషగుణంబులు మూలములో లేనివి గాన నమ్మచుండును. ఈ ద్రౌపదీసుదేష్ణల సంభావణమే యిందుకు నిదర్శనముగా గ్రహింపవచ్చును. ద్రౌపదిని చూచినతోడనే సుదేష్ణకుఁ దెలియకుండఁగనే మొగంబున గౌరవంబును, గేల పురఃప్రసారముం, దనువున నమ్రభావమును, దంతమరీచులసామి నిర్గమంబును దమలోఁ గడలొక్కనివి. అప్పుడత్యంత కుతూహల మడరఁగా నీ కుల మేది, నామ మెయ్యది యని యామె ద్రౌపదిని ప్రశ్నించినది. ద్రౌపదియుఁ దాను సైరంధ్రీజాతి సంభూతనని చెప్పి, తనవృత్తాంతమంతయుఁ దా నేకారణములచే నచ్చటికి వచ్చినదియు తెలిపినది. ఆవిషయము సుదేష్ణనమ్మలేక సురకన్యవో, గంధర్వవిద్యాధర కన్యలలో నొక్కతెవో బొంకక చెప్పుమన్నది. ద్రౌపది "దరహసితము చొమునను దొడవుగాఁగ" తాను సత్యభామా పాంచాలులయొద్ద పరిచారికగా నుందునని చెప్పి, 'యిట్లు సైవజాతి యను సందియము వాయంగఁ బలికిన'దట్లు. తిక్కన ఎక్కడికక్కడ సంభావణక్రమమందలి యుద్దేశముల నెట్లు నూచించుచుండునో గమనిం-



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుఁడు. తాను పరిచారికనని చెప్పినంతమాత్రముచేఁ దన్ను సామాన్యపరిచారికగాఁ దలంపవలదనియు, పరిచారికాధర్మములకెల్లఁ జాలి వర్తించినను, పాంచాలి తొల్లి "నన్నుఁ దన్నకా భావించి గారవించినదే" గాని నీచపుపనులకుఁ జొనుపలేదనియు, నన్నే

"నీవును

"నీచము లయ్యెడు పనులకు
నాచాలమి యెటిఁగి మన్ననకుఁ బాత్రముగా
నీచిత్తంబునఁ గైకొని
యాచారము దప్పకుండ నరయుము నన్నున్."

అని తాను పరిచారిక గదాయని సుదేష్ణ యొకవేళ నీచపుఁ బనులకుఁ బంపుసేమోయని ముందుగనే పందేహించిన దానిఁబోలెఁ దా నెట్టి నీచపుఁబనులను జేయుదానను కానని స్పష్టముగాఁ జెప్పినది. ఈవిషయము సంస్కృతములో నెచ్చటను గానరాదు. నీచపుఁబనులుగాక యికనెట్టిపనులను చేయఁదలంచినదో "మతీయును" నిట్లు చెప్పినది:—

"కలపములు గూర్ప బహువిధ
తిలకంబులు వెట్ట నింత తెరువునఁ బలుపు
వ్వులు గట్టఁ గట్టి యొప్పుగఁ
దల ముడువఁగ సరులు గ్రువ్వఁ దద్దయు నేర్తున్."

ఇట్లిచ్చట తిక్కన పొడిమాటలతోడనే పలికించినాఁడు గాని వెనుక ధర్మజునితోఁ బలికినట్లుగా పెద్ద సీసపద్యములోఁ బలికింపలేదు. అచ్చట "తను దా నవరించు చొప్పెఱుంగదు, తగ నొడ్లనుం గొలువఁగా వెర వెమ్మొయిఁ గల్గు నక్కటా" యని చింతించిన ధర్మజుని చిత్తంబున వెనుబాటంతయుఁ బాపుటకుఁగా నంతగాఁ దనకా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పనులఁగల ప్రావీణ్యమును వర్ణించి "మత్స్యరాజమహిషి మనమున మక్కువ నెలకొనంగ నిట్లు మెలఁగనేర్తు" నని పలికినది. ఇచ్చట నీచ ములను పనులను చాఁజేయనని చెప్పిన పిదపఁ దా నెట్టిపనులఁ జేయు నో తెలుపుటయే ముఖ్యవిషయము. అంత కీచకరాజనందన ప్రభూ తాశ్చర్యయై "నే నెమ్మోయినయినం బనిగొందుఁ గాని నీరూపము చూచి మా నృపతి యువ్విళ్లూరుఁ గావున

"దుర్భర యగునినుఁ గర్కటి
గర్భము ధరియించునట్లు గైకొని నాకై
నిర్భర విధ్వంస దశా
విర్భావముఁ దెచ్చికొనుట నెరవై యున్నే."

అని తనకుఁగల భయమును వెలిపుచ్చినది. అప్పుడు ద్రౌపది "నీవు తలఁచినట్ల కా దేర్పడ వినుము." అని తనపతుల వెరవు లావును గుర్చి చెప్పుచు,

"నీచమతి నన్ను నెవ్వఁడు
చూచిన నారాత్రిలోనఁ జూతురు దెగఁ దా
రాచపలు హరిహరాదులు
గాచిన బలవిక్రమము లభర్వములై నన్."

అని ముందు రెండవయశ్వాసమున జరుగఁబోవు కీచకవధను సూచించినదివోలె, హరిహరాదు లడ్డంబైనను ఆరాత్రిలోనఁ దెగఁ జూతురని వ్యక్తముచేసినది. ఈ సంభాషణలోను, అందు ద్రౌపదిచేఁ బలికించిన మాటలలోను తిక్కన రెండవయశ్వాసమున జరుగనున్న కథాంశములను నాటకమునకాస్యముచేవలె మొదటి యశ్వాసాంత మునసే సూచింపఁదలఁచినవాఁడనుటకు సందేహము లేదు. మొదట ధర్మ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జానితో "గరుసంపుఁబనులను నేర్చి చేయుము నందున్" అని చెప్పిన దానికిఁ దగినట్లుగా 'నీచము లగుపనులను నే చేయనని' యిచ్చట సుదేష్ణతోఁ బలికించి ముం దామె ద్రౌపదిని కల్లుదేరఁబంపు సందర్భమును నూచించుచు, నటుల నీమాటలనే ముదలకించుచు

"...నీకడన సంతతముఁ బహుమానపాత్రమై
తత్పరతఁ జరించి యుచితంపుఁబనుల్ దగఁ జేయఁ గాక చు
మ్యత్పరివారయోగ్య పరిచారముమైఁ జనునట్టి దానవే."

"ఎవ్వరేని యింటి కెడ్డియే నొకటికి
నన్నుఁ బంపఁ దనుచు నాఁడ నిన్నుఁ
గొలుచునెడ ననుజ్ఞ గొనని నీచములను
పనుల కేను జాల ననికి చెప్పి."

అని పలికించినాఁడు. మూలమునఁ 'దాను దుష్యత్పరివార యోగ్య'మను నిట్టి యనుచితకృత్యమునఁ బ్రవర్తింప నొల్లకుండుట కంటె కీచకుని వలనఁ దనకుఁ గలిగెడి యవమానమును గూర్చి విశేషముగ భయ పడినట్లుగాఁ గానవచ్చుచున్నది.

"త్వమేవ దేవి జానాసి యథా స నిరపత్రపః,
కీచకశ్చ సుకేశాంతే మూఢో మదనదర్పితః,
సో ఽవమంస్యతి మాం దృష్ట్వా నయూన్యే తత్ర శోభనే."

బం. పరి. వారి పాఠమున నింతమాత్రమే యుండఁగా దక్షిణదేశ పాఠమున

"కథం ను వై తత్ర గతాం మర్షయే న్మా మబాంధవామ్,
కీచక స్యాలయం దేవి న యామి భయకంపితా,
యద్య దన్యచ్చ మే కర్మ కరోమి చ సుదుష్కరమ్."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని మతికొన్ని శ్లోకము లాసె భయమునే సూచించుచుఁ బలికినట్లుగాఁ దెలుపునవి కలవు. తిక్కనరచనలో కీచకునిగూర్చిన ప్రశంస వ్యక్తముగాఁ జేయఁబడనే లేదు. తనగౌరవమునకుఁ దగనియట్టి పని యందు లెన్న నియోగించుట కూడదను విషయమునె నొక్కిచెప్పుచు నట్టికార్యములను జేయుసందర్భమున నేదైన నొక యాపద కలుగ వచ్చుననియు, దాన నింపుట్టుననియు, నట్టియాపద పుట్టకయుండఁ గాచు టొప్పనియు కీచకుని పేరెత్తకయే మిసల గడుసుదనముతో వాదించి, తుదకు సుదేష్ణకూడ నీమె వాదమును "విని యనుచితమున కనయము శంకించు"నట్లుగాఁ జేసినది. ఇట్లే సుదేష్ణ యనుచితకృత్య మునఁ—లేదా, నీచపుబనులఁ—బంపుట విషయమే కాక, కీచకవధను గూడ హరిహరాదు లడ్డంబైన నా చపలుని రాత్రిలోనఁ దెగఁ జాతురనియు

"బంధుశతంబులు శౌర్యను
దాంధములై శక్తిసంపదాభీలతమై
సింధుర సదృశత నున్నను
సంధులు సంధు లెడలించి చంపుదు రతనిన్."

అను వానిచే సూచించినది. ప్రాచీన ప్రతులలోను, బం. పరి. వా రాదరించిన పాఠమునను

"మోహి మాం పురుషో గృధ్యే ద్యధాన్యాఃప్రాకృతాఃస్త్రియః;
తామేవ సతతో రాత్రిం ప్రవిశే దపరాం తనుమ్."

అని మాత్రమే యున్నది. కాని దక్షిణదేశ ప్రతులలో తిక్కన రచన కనుగుణంబుగా నై శ్లోకము తరువాత



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"యస్యాపి హి శతం పూర్ణం గాంధవానాం భవేదపి,
సహస్రం వా విశాలాక్షి కోటి ర్వాపి సహస్రికా.

దుష్టచిత్తశ్చ మాం బ్రూయా న్న స జీవే త్తవాగ్రతః
యోహి మాం పురుషో గృధ్యే ద్యధాన్యాః ప్రాకృతా స్త్రియః.

తామేవ స లతో రాత్రిం ప్రవిశే దపరాం తనుమ్
న చాప్యహం చాలయితుం శక్యా కేనచి దజ్జనే."

అని యుండుటయే గాక యింతకుపూర్వమే

"యశ్చ నుశ్లీలవాక్ మర్త్యో మాం స్పృశే ద్దుష్టచేతసా,
సతామేవ నిశాం శీఘ్రం శేయీత ముసలై ర్హతః."

అను మఱికొన్ని శ్లోకములును గలవు.

ఇట్లు చెప్పినచో మరల చెప్పుచు సంభాషణ క్రమమంతను, భావములందు నొకదారి తెన్ను లేక యుండుటచే ప్రాచీనమూలప్రతినే యనుసరించి తిక్కన తనకుఁ దోఁచినరీతిని పూర్వోత్తరసందర్భములకు పొందికగూర్చుకొనుచు రచింపఁగా దీనినిబట్టి మధ్యమధ్య క్షేత్తశ్లోకములు గొన్ని మూలపాఠమునఁ జేర్పఁబడిన వా యని సందేహము.

ఇట్లీద్రౌపదీవాక్యములు ప్రథమాశ్వాసముతుదిని వచ్చుటచే, వెంటనే రెండవయాశ్వాసమున జరుగఁబోవు కథకు సూచకములై యుండునట్లుగా తిక్కన రచించినాఁడని గదా తలంచియున్నాము. ఇది యిట్లే యైనచో తిక్కనయే కావ్యకళాదృష్టిలో నీ ద్రౌపదీప్రవేశమునుగూడ నంతమునఁ జెట్టినాఁడని తలంపనలసియున్నది. ఏల యనఁగా పాండవప్రవేశక్రమమున నుత్తరదేశ పాఠమునకును, దక్షిణదేశపాఠమునకును గొంత భేద మగపడుచున్నది. ఉత్తరదేశ ప్రతులలో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధర్మజుఁడు, భీముఁడు, ద్రౌపది, సహదేవుఁడు, అర్జునుఁడు, నకులుఁడు అను నీక్రమమున—ననఁగా ద్రౌపది నకుల అర్జున సహదేవులకు పూర్వమునే విరటునికొల్వునఁ బ్రవేశించినట్లున్నది. మొదట యుధిష్ఠిరుఁడు ఎవరెవ రెట్లు మెలంగుదురని యడుగుటలోనిక్రమము మాత్రము భీముఁడు అర్జునుఁడు, నకులుఁడు, సహదేవుఁడు, ద్రౌపది అను నీరీతినే యున్నది. కాని విరటుని యాస్థానమునఁ బ్రవేశించిన క్రమము క్షేమేంద్రుని భారతమంజరిలోఁ గూడ నీయుత్తరదేశప్రతుల పాఠములలో నున్నట్లే యున్నది. జావాద్వీపమునందలి విరాటపర్వములోని క్రమ మించుక భేదించినను, ద్రౌపదిమాత్రము చిట్టచివర ప్రవేశించినట్లు లేదు. అనఁగా యుధిష్ఠిర భీమార్జునుల ప్రవేశము తరువాత ద్రౌపదీ ప్రవేశము కలదు. అట్టిపైన సహదేవుఁడు, నకులుఁడు ప్రవేశించినట్లున్నది. ఉత్తరదేశప్రతులలో నకుల సహదేవులకు మధ్యగా నర్జునుఁడు ప్రవేశించినట్లుండ, దీనిలో యుధిష్ఠిర భీములకుఁ దరువాతనే ప్రవేశించినట్లున్నది మొత్తముమీఁద నీగ్రంథములన్నిటిలోను ద్రౌపదిమాత్రము చివర ప్రవేశించినట్లు లేదు. ఒక దక్షిణదేశ ప్రతులపాఠమునసే పాండవులు జ్యేష్ఠానుక్రమముగాఁ బ్రవేశించినట్లును, చివరకు ద్రౌపది ప్రవేశించినట్లును కనఁబడుచున్నది. ఉత్తరదేశప్రతులపాఠములో పురుషులందఱు నైదుగురు నొకరివెంబడి నొకరు ప్రవేశించిరని చెప్పుటలోఁ గల విసుగుదలను (monotony) పోఁగొట్టుటకు ద్రౌపది మధ్య వెట్టఁబడినదనియు, నకుల సహదేవు లిద్దఱి యాకారములలోను, మాటలలోను గల సాదృశ్యము కనఁబడకుండఁ జేయుటకుఁగా నర్జునుఁడు వారిద్దఱికి మధ్యప్రవేశించినట్లుగాఁ జెప్పఁబడినదనియుఁ గొందఱువిమర్శకులు తలంచియున్నారు. వరుస నైదుగురు పాండవులు జ్యేష్ఠానుక్రమంబుగను, చివరకు ద్రౌపదియుఁ బ్రవేశించిరని చెప్పినచో, వీరు పంచపాండవులు,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్రౌపదియునని విరటాదులు గుర్తుపట్టుదురేమో యని సందేహముచే
ని ట్లానర్పఁబడినదని చెప్పిన చెప్పవచ్చును గాని, నిజముగా వీరు గుర్తు
పట్టఁబడకుండుటకుఁ గారణము ధర్మదేవతయొక్క వర మే కాకపోయి
నచో, వీరు క్రమము మార్చుకొని వచ్చినను, వీరు చెప్పినమాటలను
బట్టి—ముఖ్యముగా వీరందఱు తాము ధర్మజుని కొలువులోనివారమని
చెప్పుకొనిన దానినిబట్టి—వీరే పాంచవులు, ద్రౌపదియు నైయుండు
రేమోయని విరటాదులు తప్పక సందేహింపవలసినదే. ఎంత ధర్మదేవత
వర మున్నను, తాము బయలుపడుదుమేమోయను భయము వారి కుం
డక తప్పదు గావున వా రట్లు చేసియుండురని సమాధానము చెప్పుకొన
వలసి యున్నది. ఇంక దక్షిణదేశప్రతులలో యథాక్రమంబుగఁ బ్రవేశిం
చినట్లుండుటనుగూర్చి ప్రతివిమర్శయమునను స్త్రీలకంటె పురుషులు ము
దునడచుట స్వాభావికముగాన నట్లు మార్పఁబడినదని కొందఱు విమర్శ
కులు తలంచుచున్నారు. ఇంతేగాక బ్రాహ్మణమతోజ్జృంభణమునకు
నీదక్షిణదేశప్రతులలోని మార్పునకు నేమేని సంబంధ ముండునని తలం
చినచో వీ రెట్లు ప్రవేశించినను ధర్మదేవతయొక్క వర మమోఘము
గావున, నుర్తింపఁబడుదుమను భయము వీరికి కలుగలేదని సూచించు
టకే జ్యేష్ఠానుక్రమముగఁ బ్రవేశించినట్లు చెప్పఁబడినదని తలంపవ
చ్చును. కాని జావాద్వీపములోని విరాటపర్వమునందలి క్రమమునకు,
నుత్తరదేశప్రతులలోని క్రమమునకు విశేషభేదము లేకుండుటచే
సుమారు 10వ శతాబ్దమునఁగూడ నీపాఠ మిట్లే యుండెనని యు, తిక్క
కాలమునఁగూడ నిట్లే యుండఁగా, తిక్క నార్యుఁడే కావ్యకళాసౌం
దర్యసంపాదనదృష్టితో ద్రౌపది చిఱకుమార్చఁగా తరువాత దక్షిణదేశ
ప్రతులలో నీక్రమమే యనుపరింపఁబడినచా యను సందేహము కలుగు
చున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రెండవ యాశ్వాసమందలికథ యంతయుఁ జాలవఱకు ద్రౌపదికి సంబంధించినదే కావున నచ్చటి కథాప్రవృత్తికి వలయుమార్గముల నన్నిటి నీప్రథమాశ్వాసాంతమునఁ జూచింపఁదలఁచియు, ద్రౌపదీస్వభావతేత్వమును ముందుగనే తనకు బాసగ నెఱుకపఱుపఁదలంచియు, మూలములో (నుత్తరదేశపాఠములో) నున్న దానికంటె నెక్కువగా విశేషాంశములను జేర్చి యీయుపద్యములలో తిక్కన ద్రౌపదిచే పలికించినాఁడు. ఎన్నిపర్యాయములైనను సుదేష్ణ తనను గౌరవముగ చూడవలయుననియు, పరపురుషులు దనకడం డేఁజూడ వెఱతురనియు, తాను మిగుల మహిమకలదాననియుఁ దెలియఁజెప్పుటకై యత్నించినట్లు కనఁబడుచున్నది. సుదేష్ణ తనభర్త యీమెకొఱకై యువ్విళ్లూరునని చెప్పినదానికి సమాధానముగా "కావున పురుషులు నాకడం డేఁజూడ వెఱతురదియునుం గాక" యని తననుగూర్చి యింక నిట్లు చెప్పుకొనం దొడఁగినది:—

"నాచిత్తము దాదృశులకు
గోచరమే యస్మదీయ కులజవసంర
క్షాచారమహిమ యట్టిది
. యే చెప్పకు తద్విధాతిహీనవచనముల్."

"మనమున నూఱడిల్లు మనుమానము మానుము నన్ను నేలు మే
పనులు నుదాత్తనాగరికభంగుల నీమది కెక్కునట్లు నే
ర్పును భయభక్తులున్ మెఱయ రాపుగఁజేసెదఁ దజ్ఞులైన స
జ్జనులు నుతింప వర్తనము సాధులు వృద్ధులు మెచ్చ నల్వెదన్.

"ననుఁగుచ్చితంపుఁ బనులకుఁ
బనుపక యెంగిలికి లోనుపఱుపక తనుమ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్ననతోడ నరయువారల
కనురాగము నెఱపి కొలుతు రస్మత్ప్రభులన్."

ఈమెను గుఱ్ఱితంపుబసుల సుదేష్ణపంపుటయే రెండవయాశ్వాస కథకును, తదువాతికథకును గూడ కారణమైనదనుట వ్యక్తమే. కావున తిక్కనయే కావ్యకళాదృష్టితో నీమార్పుచేసి ద్రౌపదిశీలము నద్భుతముగా పోషించి కథాప్రవృత్తిమార్గమును సూచించి పురాణకథా కథనమున నాటకరీతులను జూపినవాడని తలంపఁదగియున్నది.

ప్రథమాశ్వాసమున నుత్తరదక్షిణ దేశపాఠములు భేదించిన సందర్భములను మఱికొన్నిటిని గ్రహించి యచ్చట తిక్కనార్యుని లెలుఁగు రచనరీతిని పరిశీలింతము. విరాటనగరమున కనతిదూరంబగు కాంతారమున పథిశ్రేమంబుచే నడువలేని ద్రౌపది యారాత్రి యచటనే నివసింతమని చెప్పుచు,

"వ్యక్తం పురో విరాటస్య రాజధానీ భవిష్యతి,
వసామేహోపరాం రాత్రిం బలవాన్ మే పరిశ్రమః."

అని యన్నట్లు త్తరదేశ పాఠమునఁ గలదు. దక్షిణదేశ పాఠమునను గూడ నీశ్లోకమూత్రమే కలదు. కాని తిక్కనార్యుఁడు "బలవాన్ మే పరిశ్రమః" యనుదాని నాధారముగాఁ జేసికొని ద్రౌపది సాకుమార్యాదిగుణముల నెంతచక్కగా వ్యక్తము చేసినాఁడో చూడుఁడు:

"పథిశ్రేమంబు నూని యాజ్ఞసేని యిట్లనియె:—

"డప్పి జనించె శ్రేసలపుటంబులు పాక్కఁదొడంగె గోళ్లలోఁ
జిప్పిలఁజొచ్చె నెత్తురులు చిత్తము నాకుఁ గడున్ వళంబు గా
దప్పర మిచ్చటచ్చటను నాసల వచ్చితి నెంతదవ్వొకో ...
యిప్పటిభంగి నొక్కడుగు నేఁగెడిదానికి నోర్వ నెమ్మెయిన్."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"అనవుడు తనమదిఁ గరుణయు ఖేదంబును బిరిగొనుచుండ ధర్మ పుత్రుఁడు నకులుని జూచి ద్రుపదాధిపనందనదెస నాతనికిఁ జూపి కడు దవ్వు నేఁ డప్పరము సొత్తమని తలఁచి తిమి నడచితిమి. ఇది వడ గొనియె. మోచితెమ్ము కొంతద"వ్వని పలికినాఁడు. ఇచ్చట ద్రౌపది స్థితినే గాక యామె యవస్థను జూచిన ధర్మజుని మనోవృత్తి యెట్టిదో వర్ణించుచు, "ద్రౌపది దెస నాతనిం జూపుచు" నని యాయాపాత్రల యభినయమును గూడ నూహించుచుండుటచే, నాటకమునవలె నాదృశ్యమునంతను మనకండ్లకు గట్టినాఁడు. మూలమున నీవర్ణన మేమియు లేదు. మఱియొక విశేష మేమనఁగా నుత్తరదేశప్రతులపాఠములో ధర్మజుఁడు మొట్టమొదటనే యర్జునునితోఁ జెప్పినట్లు, నాతఁడామె నెత్తుకొని వచ్చినట్లుగా నున్నది.

"యుధిష్ఠిర ఉవాచ:

"ధనంజయ సముద్యమ్య ద్రౌపదీం వహ భారత,
రాజధాన్యాం నివర్త్యామో విముక్తాశ్చ వనా దితః."

"వైశంపాయన ఉవాచ:

"తా మాదా యార్జున స్తూర్ణం ద్రౌపదీం గజరా డివ..."

... ... ... ... ... ...

కాని దక్షిణదేశప్రతులలో నీతఁడు మొదట చిన్నవాఁడని కాఁబోలును, నకులునితోఁ జెప్పినట్లును, నకులుఁడు

"పూర్వాహ్ణే మృగయాం కృత్వా మయా విద్ధా మృగా వనే
... ... ... ... ... ...
సోహం ఘర్మాభితప్తో వై నైసా మాదాతు మర్హసి."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని పలుకఁగా,

"సహదేవ త్వ మాదాయ ముహూర్తం ద్రౌపదీం వయ"

యని చెప్పుటయు నాతఁడును

"అహమప్యస్మి తృషిత శ్చుభయా పరిపీడితశ్చ"

యని చెప్పినపిదప,

"ఏహి వీర విశాలాక్షి వీరసింహ ఇవార్జున

ఇమాం కమలపత్రాక్షీం ద్రౌపదీం ద్రుపదాత్మజాం

పరిగృహ్య ముహూర్తం త్వాం బాహుభ్యాం సకలం వ్రజ"

యని చెప్పఁగా,

"గురో ర్వచన మాజ్ఞాయ సంప్రహృష్టో జితేంద్రియః"

అర్జునుఁడు గురువచనమును దెలిసికొని, ద్రౌపదిని బాహువులతోఁ బట్టుకొని—"బాహుభ్యాం పరిగృహ్యైనం"—నగరసమీపమునకుఁ దీసికొని వచ్చినట్లుగాఁ జెప్పఁబడియున్నది.

ఇక్కడ తిక్కన మిగుల చమత్కారముగా రచించి ధర్మజుని యింగితజ్ఞతను వ్యక్తపఱిచినాఁడు. తాను ద్రౌపదిని మోచి తెమ్మని చెప్పినవెంటనే నకులసహదేవులు గ్రక్కునఁ జనుచేరమిం జూచి వీరు డస్సిరని గ్రహించి వెంటనే యర్జునుం జూచి, "యిమ్మదిరాక్షి డస్సె; నిక్కముగ నేమును డస్సితిమి. కావున నీ వెమ్మెయినైన దీని భరియించి పురంబునసమీపభూమికిం దెమ్మని" చెప్పఁగా నాతండు నామెను మోచికొనివచ్చి యామె నొక్క శీతలసికతాతలంబున దించెనని చెప్పినాఁడు. మూలములోపలె నకులసహదేవులును దాము నలయుటకుఁ గారణము మృగయ యాక పురము ప్రవేశించుటకుఁగాఁ దటిమినడచుటయే యనుకారణమును వ్యక్తముచేసినాఁడు. ధర్మజుఁడు వారు (మూలములోపలె



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తమ యళ కృతను చెలుపకపూర్వమే) వెంటనే పనిపూనకుండుటనుబ
ట్టియే తనవలెనే వారు నలసియుందురని గ్రహించి, "నిక్కముగ నేనును
డస్సితిమి" యని చెప్పుటచే వారందఱు నొక్కస్థితిలోనే యున్నట్లు
సూచించుచు, తిక్కన యీసందర్భమున కొంతిస్వాభావికత్వము నాపా
దించినాడో గమనింపుడు. మూలము చదివినచో నాసమయమున వారి
వారియనుభవము, స్థితి యెట్టిదో మనకు గోచరమే కాదు. మార్గాయాస
మున (మృగయచేఁగాదు) వీరే యింత డస్సియుండఁగా ద్రౌపది పైని
చెప్పినరీతిగా నొక్కయడుగు నేఁగెడుదానికి నోర్వకుండుటలో నాశ్చ
ర్యము లేదు.

## శమీవృక్షముపై నాయుధ నిక్షేపణము

ఇఁక నూరిబయటఁ బేరి యచ్చట శమీతరువుపై పేరి యాయు
ధములను పెట్టు సందర్భమునఁగూడ తిక్కనార్యుని రచనాశైలి పుణ్యము
గాననగును. ఉత్తరదక్షిణ పాఠములకుఁ గలభేదమును గమనింపఁ
దగియున్నది. ఉత్తరదేశప్రతుల పాఠములో ధర్మజుఁడు తమ్ముల
యాయుధముల ప్రభావమును, వారి కృత్యములను బ్రశంసించి యా
యాయుధముల నొక్కచోఁ బెట్టించి తానును పెట్టినపిమ్మట

"తా మపారుహ్య నకులో ధనూం ష్యభ్యాదధ త్స్వయం
యాని తస్యాఽకాశాని దృశ్యరూపా ణ్యనున్యత
తత్ర తాని దృఢైః పాశైః సుగాఢం పర్యబన్ధత
శరీరం మృతక స్యైకం సమాదాయ న్యబన్ధత."

అని యాయుధముల నా శమీతరువుపైఁబెట్టి భద్రముగా వానిని
కట్టు పనియంతయు నకులుఁడే చేసినట్లున్నది. పిదప శవమిచ్చట కట్టఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడియున్న దని తలంచి జనులు దూరమునుండియే మరలిపోవుదురని తలంచుచు,

"ఆశీతికోతవ శ్వేయం మాతా న ఇతి వాదినః
కులధర్మోయ మస్మాకం పూర్వై రాచరితోపిచ
సమాసజానా వృష్ణేస్మి న్నితి వై వ్యాహరంతి తే
ఆ గోపాలా విపాలేభ్యః ఆచక్షీయుః పరంతపాః."

అని యది నూటయెనుబది యేండ్లుగల తను జనని కళేబరమని యచ్చటి గోపాలావిపాలురతోఁ జెప్పుచు పోయిరని యున్నది. దక్షిణ దేశ ప్రతులు కొన్నిటిలో

"తతో యుధిష్ఠిరో రాజా సహదేవ మువాచహ
ఆరు హ్యేమాం శమీం వీర నిశ్చక్ష్వ హాయుధాని నః
ఇదం గోమృగ మభ్యాశే గతసత్వ మచేతనమ్
ఏత దుత్కృత్య వై వీర ధనూంషి పరివేష్టయ.
.....
శమీ మారుహ్య త్వరితో ధనూంషి పరివేష్టయత్
తతః పరమదూరస్థ మంధవృత్తి కళేబరమ్
తచ్చానీయ ధనుర్మధ్యే నిబబంధుశ్చ పాండవాః.

అథాబ్రవీ న్మహారాజో ధర్మాత్మా స యుధిష్ఠిరః,
యాని తత్ర విశాలాని రూఢమూలాని మన్యసే
తేషు మపరి బధ్నీహి ఇదం విగ్రహకళేబరమ్
త చ్ఛ్రుత్వా సహదేవస్తు పర్యబధ్నత తచ్ఛవమ్."

అని యిట్లు యుధిష్ఠిరాజ్ఞచే సహదేవుఁడే మొదట నొకమాఘాయుధములను బెట్టి గోచర్మముతోఁ జుట్టి మనుష్యకళేబరముతోఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గట్టెననియు, మఱియొకమాఱు వేఱొక విప్రకళేబరము దొరకగా దానినికూడ నాయుధములపైఁ జేర్చి కట్టెననియు, నీరెండుపనులను సహదేవుఁడే చేసినట్లును చెప్పఁబడినది. పిదప ధర్మజుఁడు శుచియై దేవత లందఱకు నమస్కరించి, వారినిగూర్చి

"నేయం భీమే ప్రదాతవ్య మయం క్రుద్ధో వృకోదరః
అపూర్ణకాలే ప్రహరే తోక్మిధసంజాత మత్సరః
పునఃప్రవేశో న స్యాత్తు వనవాసాయ సర్వదా
సమయే పరిపూర్ణేతు ధార్తరాష్ట్రాన్నిహన్మహే."

ఇట్లు ప్రార్థించిన ట్లున్నది. తిక్కన తెలుఁగురచనలో నెట్లున్నదో చూడుఁడు. ఇక్కడ కేమీవృక్షము నెక్కి దానిపై నాయుధములను బెట్టినది నకులుఁడును కాదు, సహదేవుఁడును కాదు; ధర్మజుఁడే. ఆతఁడే పెట్టుటకుఁ గారణమునుగూడఁ దెలిపియున్నాఁడు తిక్కన. ఆ యాయుధములను మహోరగంబులఁ బెట్టి కట్టుచందంబున బంధించి వానిం గొనుచు నయ్యుజాతశత్రుండు ధర్మదేవతా దత్తవరుండగుటంజేసి నిశ్శంకంబైన యంతఃకరణంబుతోడ కేమీవృక్ష సమారోహణం బాచరించి, దేవతాపితృస్తుతు లొనరించి దివియు భువియుఁ జూచి ప్రార్థించి యొక్కవిపులశాఖ వాని వ్రేలఁగట్టెను. అట్లు గట్టి—యాచెట్టుపైననుండియే—తదీయాధిదైవతంబుల నుద్దేశించి నమస్కరించి,

"నరునకు నాకును దక్కఁగ
నొరులకు మీ రూపు చూప కున్నతవిమవి
స్మరిత భుజంగాగ్ని భయం
కరమూర్తులు దాల్చియుండఁగా నలయుఁజుఁడీ.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"భీముఁడు ధార్తరాష్ట్రకులభీషణరోషుఁడు చిత్త మెప్పు డె
ల్లె ముదమెత్తునో యతని యాగ్రహవృత్తికి లోను గాక మీ
రే మెయిసైన వంచన వహించి తొలంగుట మత్సమీహితం
బేమఱకుండఁగావలయు నివ్విన మాబ్దములోన నాతనిన్."

అని వేఁడికొని వృత్తుంబు డిగ్గి దానికిఁ బ్రదక్షిణంబుగా వచ్చి ప్రణమిల్లి భీమసేనుని దెస మరలి చూచి పైనఁ దాఁ జెప్పిన మాటల కాతఁ డేమనుకొనునో యని గాఁబోలును, సాంత్వవచనసమేతంబుగా నతనిం గౌగిటం జేర్చికొని యనునయించెనఁట.

ఉత్తరదేశపాఠములోను, కుంభఘోణపత్రి మొదలను కొన్ని దక్షిణదేశప్రతులలోను నకులుఁడు, సహదేవుఁడు వరుసగా శమీవృక్షము నెక్కి యాయుధముల నచ్చట పెట్టినట్లుగాఁ గనఁబడున్న ట్లింతకుముం దే చూచియున్నాము. కాని తెలుఁగులో మాత్రము ధర్మజుఁడే చెట్టెక్కి యాయుధముల నచ్చటఁ బెట్టిన ట్లున్నది. తనకు, నర్జునునకే గాని భీమునకిఁ గనఁబడకుండుఁడని ప్రార్థించి తరువాత భీము ననునయిం పఁబూనెనని, ధర్మజుఁడే ధర్మదేవతవలని వరమును బడసినవాఁ డగుటచే నాతఁడే యీ యాయుధముల నాచెట్టుపైని బెట్టినాఁడని దీని కొక కారణమునుగూడ చూపినాఁడు తిక్కన. దీనిని చూచియే గావలయు, దక్షిణదేశప్రతులు పెక్కింటిలో పూర్వోత్తర సందర్భము సరిగా కుదురని క్రొత్త శ్లోకములు కొన్ని తిక్కనరచనతో సమానార్థము గలవి మధ్య చేర్పఁబడిన ట్లగపడుచున్నది.

"విషాణాన్ తూరధారాంశ్చ ధనుర్భి ర్నిదధుస్సహ."

ఈ పాదము తరువాత కుంభఘోణ ప్రతిలో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"అథాబ్రవీ ద్ధర్మరాజః సహదేవం పరన్తపః,
ఆరు హ్యేమాం శిమాం వీర నిధత్స్వే హాయుధాని నః."

అని ధర్మజుఁడు సహదేవునితోఁ జెప్పిన ట్లుండఁగా, మఱికొన్ని తెలుఁగు ప్రతులలో ధర్మజుఁడే చెట్టెక్కిన ట్లగపడుచున్నది. వీనిలో నీ మొదటి పాదమునకు బదులుగా

"తాని సర్వాణి సన్నహ్య వాసోభిః పరివేష్ట్యచ,
ఆరుహ్య యావ దేతాని నిధాతుం విహగై ర్వృతామ్."

అను రెండు పాదములును, వానితరువాత

"శిమాం ఆరుహ్య మహతీం నిక్షేప స్వాయుధాని నః."

అని శ్లోకమున రెండవ పాదముతోఁ బోల్పఁదగిన పద్యపాదమును గలవు. "నిక్షేప స్వాయుధాని నః" అను వాక్యము వేఱు వేఱు ప్రతులలో వేఱు వేఱుగా నున్నది. "నిక్షిపాద్యాయుధానినః", "నిక్షేపాన్యాయుధాని నః" అను పాఠాంతరములు కలవు. ఎట్లైనను "ఆరుహ్య నిక్షిప" అని చెప్పిన దెవరో వ్యక్తము గాలేదు. ఉత్తరదేశ పాఠమునను, కుంభఘోణ ప్రతియందును ధర్మజుఁడు నకులునితోనో, సహదేవునితోనో చెప్పిన ట్లున్నది గనుక అందలి శ్లోక పాదములే యిందు చేరియుండును. తరువాత

"వైశంపాయన ఉవాచ

"తాన్యాయుధా న్యుపాదాయ కుంతీపుత్రో యుధిష్ఠిరః
స వచః పురుష వ్యాఘ్రుః ప్రోవాచ మధురాక్షరమ్."

ఈ చెప్పుట చెట్టెక్కియో, క్రింద నుండియో చెప్పఁబడియుండ లేదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుధిష్ఠిరుఁ:

"బ్రహ్మాణ మింద్రం వరదం కుబేరం వరుణానిలౌ,

... ... ... ... ...

"సర్వాయుధానీహ మమానుజానాం
న్యస్యా మ్యహం దేవసమీపతో వై.

"ఏమన్యా సోమఁగూన్యస్త న్సూర్యసోమానిలాంతికే,
మహ్యం పార్థాయ వాదేయం పూర్ణే పర్షేత్రయోదశే;
నైవ భీమాయ దాతవ్యం అయం క్రుద్ధో వృకోదరుఁ.

... ... ... ... ...

అమర్షా న్నిత్య సంక్రుద్ధుఁ ధృతరాష్ట్రి సుతాఁ క్రతి
అపూర్ణకాలే ప్రహరేత్ క్రోధసంరక్తలోచనుఁ
సమయే పరిపూర్ణేతు ధార్తరాష్ట్రిఁ నిహన్మహే.

"వైశంపాయన ఉవాచుఁ:

"సోఽవతీర్య మహాప్రాజ్ఞుఁ పాండవ స్సత్యవిక్రముఁ,
భీమం కంఠే పరిష్వజ్య చానునీయ నరాధిపుఁ;
దైవతేభ్యో నమస్కృత్య శేమాం కృత్వా ప్రదక్షిణమ్."

ఇట్లు ధర్మజుఁడె చెట్టునుండి దిగినట్లు చెప్పఁబడినది గాని ధర్మజుఁడు "ఆరుహ్య నిక్షిప స్వాయుధాని నుఁ" అని ఎవరినో గూర్చి చెప్పినట్లున్నదే గాని యాతఁడు స్వయముగాఁ జెట్టెక్కినట్లు పైశ్లోకములలోఁ జెప్పఁబడియుండలేదు. ఇది యంతయు రెండు పాఠములలోని శ్లోకములను గుచ్చెత్తుటవలనఁ గలిగినచిక్కుగాఁ గనఁబడు చున్నది. ఇంతే గాక ప్రాచ్యలిఖిత పుస్తకాలయమునందు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బ్రౌ॰దొరగారిచే సంపాదించి పెట్టఁబడిన తెలుఁగక్షరముల ప్రతిలో మటియొక విశేషము కలదు. కుంభఘోణప్రతిలో పాండవులు పట్ట ణము వైపునకుఁ బోవుచు నచ్చటి గోపాలావిపాలురతో నది నూట యెనుబది సంవత్సరముల తమతల్లి కళేబరమని చెప్పుచు నగరమును బ్రవేశించిరని మాత్రమే చెప్పఁబడియుండఁగా, బ్రౌ॰దొరగారి ప్రతిలో

"త మేవ మూచు ర్ధర్మజ్ఞా కులధర్మో న ఈదృశః"

అన్నదాని తరువాతనే (తిక్కన రచన కనుకూలముగా)

"అథాబ్రవీ ద్ధర్మరాజా.....పరంతప,
ఇదం నో మృగ మభ్యాశే గతసత్వ మచేతనమ్;
ఏత దుత్కృత్య వై వీర ధనూంషి పరివేష్టయ.

"వైశంపాయనః

"ఏవ ముక్తో మహాబాహుః సహదేవో యథోక్తవత్,
శేమీ మారుహ్య త్వరితో ధనూంషి పరివేష్టయత్;
పునఃపునశ్చ సంవేష్ట్య కృత్వా సుకృతకారిణః,
అథాపర మహారణ్యం ఉంఛవృత్తి కళేబరమ్;
తచ్చాసీయ ధనుర్మధ్యే వినిబధ్యంత పాండవాః,
అథాబ్రవీ న్మహారాజో ధర్మాత్మా స యుధిష్ఠిరః;
రజ్జుభి స్సంవృతం ప్రాజ్ఞ వినిబధ్నీహి పాండవ."

అని యీ పని యంతయు ధర్మజుఁడు సహదేవునిచేఁ జేయించి నట్లు చెప్పు శ్లోకములు కలవు. ఈ శ్లోకములు కుంభఘోణప్రతిలో సహదేవుఁడు తా నాయుధములను వృక్షముపైఁ బెట్టుటకు పూర్వమే చేసినట్లుగాఁ జెప్పుచు నింతకుపూర్వమే చేర్పఁబడినవి. అనఁగాఁ దెలుఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుప్రతులలో ధర్మజుఁడే చెప్పెక్కి- యాయుధములను దానిపైఁ బెట్టి దేవతలను ప్రార్థించినట్లును, ఆపైని శేవాచులను సమాదేవుఁడు వానిపైఁ గట్టినట్లు నున్నను, తిక్కనరచనయందువలె నానుపూర్వికనఁబడక యుండ,నుంభ్భూణప్రతి ధర్మజుఁడు చెప్పెక్కి- పెట్టినట్లు చెప్పక క్రింద నుండియే దేవతలను స్తోత్రముమాత్రము చేసెనని తెలుపుచున్నది. తిక్కన శ్లోకము లాయాసందర్భములలో నద్దివేయఁబడినవై యున్నవి. తిక్కన యానుపూర్వి బ్రౌన్‌దొరగారి తెలుఁగుప్రతిలో మాత్రమే కనఁబడు చున్నది.

దీనిని బట్టి తిక్కన రచన దక్షిణదేశప్రతులపాఠములో నెట్టి చిక్కుల కల్పించినదో స్పష్టమగుచున్నది. ఉత్తరపాఠములో లేని విషయములలోఁ గొన్నియైనను తిక్కన ననుసరించి రచింపఁబడిన ట్లూహింపఁదగియున్నది.

## బృహన్నల సారథిగాఁ గుదురుకొనుట

బృహన్నల యుత్తరునిసారథిగాఁ గుదురుకొను మఱియొక సందర్భము పరిశీలింతము.

ఉత్తరుఁడు సారథికొఱకై వెదకు కొనుచు,

"పశ్యధ్వం సారథిం శీఘ్రం మమ యుక్తం ప్రయాస్యతః.

... ... ... ... ... ...

సంలభేయం యది త్వన్యం హయయానవిదం నరమ్.

... ... ... ... ... ...

పశ్యేయు రద్య మే వీర్యం కురవ స్తే సమాగతాః

కింను పార్థోఽర్జునః సాక్షా దయ మస్మాక ప్రబాధతే."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని యుత్తరుడు ప్రగల్భములు పలుకుచు నర్జునుని పేరెత్తుట ద్రౌపది విని, సహింపక,

"తస్య తద్వచనం శ్రుత్వా భామతీ స్మ పునఃపునః;
నామర్షయత పాంచాలీ భీభత్సోః పరికీర్తనమ్;
అథైన ముపసంగమ్య స్త్రీమధ్యా తాం యశస్వినీ,
ప్రీడమానేవ కేనాపి రిదం వచన మబ్రవీత్;
యోఽసౌ బృహద్వారణాభో యువాసు ప్రియదర్శనః,
బృహన్నల ఇతి ఖ్యాతః పార్థ స్యాసీ త్స సారథిః."

అని బృహన్నల వెనుక పార్థునకు సారథిగా నుండెను గావున నాతని సారథిగాఁ బడసినచో కౌరవులను సులభముగా జయింపఁగల వని ద్రౌపదియే చెప్పిన ట్లుత్తరదేశపాఠమునఁ గలదు. మటికొన్ని యుత్తరదేశ ముద్రితప్రతులలోను, దక్షిణదేశప్రతులలోను గూడ నుత్తరుని మాటల నర్జునుఁడే విని యుత్తరకుఁ జెప్పించి తనను సారథిగా నుత్తరుఁడు గ్రహించునట్లు చేయుమని ద్రౌపదిని ప్రేరేపించిన ట్లున్నది.

"శ్రుత్వా త దరుణో వాక్యం రాజ్ఞః పుత్రస్య భామతీ,
అతీతసమయే కాలే ప్రియాం భార్యా మనిందితామ్;
... ... ... ... ...
ఉవాచ రహసి ప్రీతః కృష్ణాం సర్వార్థకోవిదః,
ఉత్తరాం బ్రూహి కల్యాణి శీఘ్రం మద్వచనా దిమమ్;
అయం వై పాండవ స్యాసీత్ సారథిః సంగతో దృఢమ్."

కుంభఘోణప్రతిలో నుత్తరదేశపాఠశ్లోకములతో నీ వైఁ జెప్పఁబడిన శ్లోకములు గుచ్చియొత్తఁబడినవి.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తస్య తద్వచనం శ్రుత్వా స్త్రీషు చాత్మప్రశంసనమ్,
నామర్ష యత పాంచాలీ బీభత్సోః పరికీర్తనమ్."

అనుశ్లోకము తరువాత మరల అర్జునుఁ డాయుత్తరుని మాటలు విని ద్రౌపదితోఁ బలికె ననికూడఁ జెప్పఁబడినది.

"శ్రుత్వా తదర్జునో వాక్య ముత్తరేణ ప్రభాషితమ్."

ఇక తెలుఁగుప్రతిలోను, మఱికొన్ని దక్షిణదేశప్రతులలోను

"అథైన ముపసంగమ్య పార్థం పార్థప్రియా సతీ,
ఉత్తరస్య వచ స్సర్వం యథా తథ్య మథాబ్రవీత్;
తచ్ఛ్రుత్వా చార్జునో వాక్యం ద్రౌపద్యాః పరికీర్తితమ్."
... ... ... ... ...

ఇట్లు ద్రౌపది యుత్తరుఁడు పలికిన పలుకులు చెప్పఁగా విని యర్జునుఁడు వనవాసకాలమగుటను నిరూపించి తననుగూర్చి యుత్తరచే నుత్తరునితోఁ జెప్పింపుమని పలికినాఁడు. ఇదియంతయు తిక్కనరచనకు సరిపోవుచున్నది చూడుఁడు:

"అనునప్పుడు తత్ప్రదేశంబున నునికించేసి,

"విని ద్రుపదధరణిపతినం
దన సామ్రాజ్యావసాతిరశేవ్యాదయ యై
చని తద్వృత్తాంతము నా
తనిపలుకులు చెప్పె నింద్రతనయునితోడన్.

"అతం డజ్ఞాతవాసవత్సరం బతీతం బగుట నిరూపించి పాంచాలి కిట్లనియె. నీవు పోయి వారలతో నిట్లనుము..."

ద్రౌపది తనంతట తానే యర్జునునితో సంప్రతింపకయే బృహన్నల సారథ్యము చేయఁగలఁడని చెప్పుట యంతయుచితముగ లేదని.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తలంచి తిక్కన యిచ్చట మార్చియుండును. అజ్ఞాతవాసకాలము పూర్తి యైనదని యీమెకును దెలిసియే యుండుటచే నీయవకాశమును బోసీ యక బృహన్నలకు వెంటనే తెలియఁజేసినది. ఆతఁడు నజ్ఞాత వాసవత్సరం బతీతంబగుట నిరూపించి యీమెను వారలతోఁ దనను గూర్చి చెప్పుమన్నాఁడు. కాని ద్రౌపది సరాసరి యుత్తరునియొద్దికే పోయి చెప్పక యుత్తరయొద్దకుఁ బోయి యీమెచేఁ జెప్పింపఁదలఁచు టలోఁ దనతెలివితేటలను గనుపఱిచినది. ఆమె యుత్తరతోఁ జెప్పుట నెంతస్వాభావికముగా రమణీయముగా నుచితభంగి రచియించినాఁడో తిక్కన చూడుఁడు:

"జనపతినందనుండు దగు సారథి నారయుచున్నవాఁ డెటిం
గిన పని చెప్పఁగావలయుఁ గ్రీడి మనంబున మెచ్చునట్టి నే
ర్పును భుజశక్తియుం గలిగి రూఢికి నెక్కిన సూతవృత్తిమై
నని సడిసన్న యేడ్తెఱ బృహన్నలకుం గల దంబుజాననా.

"అర్జునునకు ఖాండవ దహనాదులైన
విక్రమములు నా బృహన్నల వెరవులావు
గాదె జయ మొనర్పించె లోకంబు లెఱుఁగ
నువిద దీని నెటింగింత ముత్తరునకు."

అని మన మిద్దఱము పోయి యెటిఁగింతము రమ్మని తీసికొని పోయినది. "ఎటిఁగినపని చెప్పఁగావలయు" ననుటలో ద్రౌపది యొక్క గడునుఁదనము వెల్లడియైనది. "నాకు తెలిసిన పనిగదా చెప్ప కుండిన బాగుండదేమో యని చెప్పుచున్నా నే గాని మఱియొకటి కాదు" అని అర్జునునికి తనకుఁ గల సంబంధ మేమాత్రము స్ఫురింపకుండునట్లు చూచుకొన్నది. ఆ తెఱంగు సముచితంబుగ నెటిఁగించుటయు నుత్త



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రుఁడు "అకట సైరంధ్రి నన్ను నిట్లాలిగొనఁగ నేల...బృహన్నలసారథియైన దీని నవ్వరే" యని పలుకఁగా నాతనికిఁ దగినసమాధానముగా

"కారవసేన గాదు త్రిజగంబుల నొక్కట నెత్తి వచ్చినం
దేరు బృహన్నలావళిగతిం జరియించిన గెల్వవచ్చుఁ ద
ద్వీరగుణంబుసొంపు పృథివీవరనందన మున్నెఱుంగుదున్
గారణజన్మమై తనువి కారము వచ్చినఁ బెంపు దప్పనే."

అని పలికి యాతని నెట్లో యొడఁబఱిచినది.

ఉత్తర పోయి బృహన్నల నన్న సారథ్యమునకై వేడుటలో

"సైరంధ్రి రాఖ్యాతి బృహన్నలే తా వీం
సుశిక్షితా సంగ్రహణే రథాశ్వయోఃఽ,
ఆహం ధరిష్యామి న మేత్ర సంశయో
మయావృతా తత్ర నచే ద్గమిష్యసి."

నీవు వెళ్లకపోయినచో నేను చచ్చిపోవుదునని, సంస్కృత మూలమున కుంభీనసప్రతిలోకలదు. కాని తిక్కన యెంత ముద్దుగాఁ బలికించినాఁడో చూడుఁడు:

"నీ వొడంబడక తక్కుట నాపలని వాత్సల్యంబుఁ గొఱంత పఱుచుట. యెల్ల విధంబులం దెత్తునని పూనివచ్చితి నీవును నాపలుకులు కుఱుచనేయక నీ వెంపునుం బ్రకటంబుగా రథంబు గడప నియ్యకొనుము." అనిన నమ్మోదితపలుకులు ముద్దుచేసి,

"భవదీయ ప్రార్థనచేఁ
దివిరి పరమదుష్కరములఁ దీర్చియయిన ను
త్సవ మొనరించెద సార
థ్యవిధం బొకఁ డనఁగ నేల యంబుజవదనా."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యని తన ప్రభావమును ప్రకటించి ముందు తాను సాధింపఁబోవు పరమ దుష్కర కార్యమును సూచించినవాఁడుకూడ నైనాఁడు. ఇట్లే తిక్కన యొచ్చటి కచ్చట నాయాపాత్రల సంభాషణలు వారి వారి గుణశీలములకుఁ దగియుండి ధ్వనితోఁగూడినవై ఉత్తరకథార్థమును సూచించునవిగాఁ జేయుచుండును.

## విరటునికొల్వు-భీముఁడు

ఈ పై పద్యముచే నాలుగై దాశ్వాసములందలి కథయు, నందర్జునుఁడు నాయకుఁ డగుటయు సూచింపఁబడినట్లే, మొదటి యాశ్వాసమునంతమున ద్రౌపది పలుకులమూలముగాఁ దరువాతి యాశ్వాసమున జరుగఁబోవు కీచకవధ వృత్తాంతము, భీముని నాయకత్వము గూడ సూచింపఁబడినవి. ఇంతేకు పూర్వమే విరటుని కొల్వు ప్రవేశించిన సందర్భమున భీముఁడు పల్కిన

"తలమును లావు విద్య మెయి దర్పముఁ బేర్చి పెనంగు జెట్టి మ
ల్లుల వియుతున్ వడిన్ గడియలోనన చూడ్కికి నేడ్కనేయుదున్."

అను పల్కుల మూలముగా నా కీచకవధకు ముందు జరుగఁబోవు మల్ల యుద్ధప్రదర్శనముగూడ సూచిత మైనది. ఇట్లీయాశ్వాసమునసే గాక కీచకవధను తరువాత ఫలితముగా సంభవించిన దక్షిణగోగ్రహణకథకుఁ గూడ భీముఁడే నాయకుఁ డగుటచే రెండుమూఁడాశ్వాసములకు నీతఁడే నాయకుఁడు. ఈతనిని కేవలము నాయకునిగఁ జేయుటయే గాక, ద్రౌపది చెప్పినట్లుగా నుత్తమ నాయకత్వ గుణము లాతనియం దాపాదించినాఁడు తిక్కన. కావునసే మూలమునందలి పాత్రకును, తిక్కన పాత్రలకును గొంత భేద మగపడుచుండును. తత్తత్కాత్రో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్మీలనమునకుఁ దగినట్లుగా మూలమున లేనివిషయములను గొన్ని యాతఁడు చేర్పవలసి వచ్చుచుండును. "పెట్టి మల్లుఁను విఱుచు" విషయము మూలమునఁ గానరాదు.

"నియుద్ధ శీలోస్మి సదాహి పార్థివ
గజాంశ్చ సింహాంశ్చ సమేయివా నహమ్."

అని మాత్రమే కలదు. ఆతని యుత్తుంగనాయకత్వమునుగూర్చియు నేమి లేదు. విరటుని కొల్వులోఁ బ్రవేశించుసందర్భమున నీతని యాకారము సెట్లు వర్ణించి యాతనిచే తిక్కన యెట్లు పలికించినాఁడో చూతముఁడు:

"మాప లెల్లను దన రూపంబు చూచికి
వ్రేఁగైన నత్యంత విస్మయంబుఁ
బొందుచుండ సమీరణపుత్రుఁ డగ్ర
జుండు పోయిన దెసఁ దప్ప నొండువలన
సముదవారణపతి గమనమున మత్స్య
ధరణిపల్లి భుసభ చేర నరుగుటయును."

తిక్కన భీమని గమనమును వర్ణించినప్పు డెల్లను దానిని సముదవారణపతి గమనముతోడనే పోల్చుచుండును. తరువాత మల్లుని తోడి యుద్ధమునకుఁగా భీముఁడు మల్లరంగమునఁ బ్రవేశించునపుడు కూడ నాతఁడు "మెత్తన యియ్యకొని గర్జించి గజాలస్యంబున నంగణంబు చొచ్చి" నట్లుగా వర్ణించినాఁడు. ఆక్కడ మూలములో "శార్దూల శిథిలం చరక్" అని యున్నది. మల్లయుద్ధరంగములోనికి మల్లులు వచ్చుటను గజాలస్యగమనముతోడను పోల్చుటయే యుక్తతరంబను విషయ మాంధ్రదేశమున కుస్తీ పందెములకు వస్తాదులు నడచు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రీతిని చూచినవారికిఁ దోఁచకఁబోదు. తిక్కన శతకాలమున నాంధ్ర దేశమున విశేషముగాఁ బ్రబలియున్న యీ పుస్తీ పందెములను మన మున నిడికొనియే భీముని మల్లయుద్ధవర్ణనను రచించినాఁ డనుటలో సందేహము లేదు. భీము నొక పెద్దపుస్తాదుగా నుద్దేశించియే యాతని నాయుధసంపర్కముల తిక్కన నర్ణించినట్లు కనఁబడుచున్నది. అయితే యిక్కడ బం. పరి. వారి పాఠములో, ననఁగా నుత్తరదేశప్రతుల పాఠ ములో

"ఉపాయయౌ సింహ విలాసవిక్రమః"

యనియు, పిదప విరటుఁ డీతనిఁ జూచి,

"సింహోన్నతాం సోఽయ మతీవ రూపవాన్,
ప్రదృశ్యతే కోను నరర్షభో యువా"

అని పలికినట్లుండఁగా, దక్షిణదేశప్రతులలో మొదట

"వృకోదరో దృశ్యత సింహవిక్రమః"

అనియే యున్నను, తదువాత నుత్తరదేశపాఠములలో లేని ప్రక్షిప్త శ్లోకములలో నొకదానియందు

"సభాగతో వారణయూథపోపమః"

అను విశేషణ ముండుటచే నిది తిక్కనరచనను జూచి రచించిన దేమో యను సందేహము కలుగుచున్నది.

భీముఁడు ధరణివల్లభుని సభను ప్రవేశించినరీతియే గాక యా సమయమునందలి యీతని రూపు రేఖలు, గమనవైఖరి చూచినవారి కిట్టిభావములు కలుగునో వర్ణించి చూపినాఁడు.

"ఉలుకును వెక్కసపాటును
దలకొను నెమ్మనముతోడ ధాత్రీరమణుం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డలఘుభుజ విపుల వక్ష
స్థల రేఖా కాంతిఁ బరవళిత్వముఁ బొందెఁ."

ఆతని పైవేషంబు చూచిన ఉలుకు, వెక్కసపాటును, విపులవక్షస్థల రేఖఁ జూచిన పరవళిత్వము గలిగె ననులలో తిక్కన ఎంత తూఁచినట్లు వర్ణించినాఁడో చూడుఁడు. అట్లు భీముఁడు మనుజేంద్రుకడకుఁ బోయి జయశబ్దయుక్తంబుగ, వినయంబున మ్రొక్కి నిభృతుఁడై విన్నవించె నఁట. భీముని రూక్షత్వ దర్పములతోపా టాతని వినయసంపదను వ్యక్తీకరించుటకు తిక్కన ప్రత్యేకశ్రద్ధ వహించినట్లు కనఁబడు చున్నది. వెనుక భీముఁడు ధర్మజునితోఁ దాను మెలంగుగీతిని జెప్పు నపుడుకూడ "గర గరగా గూడుఁ గూర నరేంద్రుని చిత్తమునకు వచ్చిన యాచందమున నొనర్చి నేర్చి మెలఁగుదుఁ గరము వినీతి మెఱయ" యని పలికినాఁడు. 'నిభృతుఁడై' యను విశేషణమే యాతని వినీ తత్వమును బహిర్గతము చేసి కార్యరూపమునఁ గనఁబఱుచుచున్నది. ఇఁక నాతఁడు విన్నవించినరీతిలో వినయము లేకపోలేదు గాని దర్పము, ననాగరకుని సరళత్వముతో (simplicity) గూడిన రూక్ష త్వము (rudeness) వంటి రూక్షత్వము వెంత చక్కగాఁ గనఁబఱిచి నాఁడో చూడుఁడు. ఇచ్చట భీమునినోట శార్దూలవ్యాత్తమును బెట్టిన తిక్కనార్యుని యౌచిత్యగ్రహణము నేమని కొనియాడివలసినది!

"దేవా, నాలవజాతివాఁడ నిను నర్థిం గొల్వఁగా వచ్చితిఁ
నేవాదత్కుత యొండు మై నెఱుఁగ నీ చిత్తంబునఁ మెచ్చున
ట్లే వండం గడు నేర్తు బానసమునం దిచ్ఛోటనే గాదు న
న్నే వీటన్ మిగులంగ నెవ్వఁడును లేఁ డెబ్బంగులం జూచినఁ."

ఆభావములు, వానిని నిర్భయముగా తిక్కనయె చెప్పినట్లు "నిరర్గళాలాపముల" నున్న దున్నట్లు చెప్పినరీతి, వానిని శార్దూల



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వృత్తమునఁ జదువుటచేఁ గలిగిన యొకవిధమగు గాంభీర్యము, అన్నియుఁ భీముని స్వభావమునకుఁ దగినట్లే యున్నవి. ఇంకను నాతని నైఖరి అభినయమును జూడుఁడు. మత్స్యభూరమణుం డెట్లు నిను శూద్రుఁగాఁ దలఁపఁగవచ్చు ధరణీభరణక్షమమూర్తి వీవు నీకుఁ దగిన యానను నాసనాదుల నిచ్చెద గజవ్రజముం బరికింపుమని పలికినమాఁదట

"...మొఱుకుచందం
బున మోమడ్డము గదల్చి భూవిభుఁడు సభా
జనులు విన ననిలసుతుఁ డి
ట్లనియెన్ బ్రహ్మట నిరర్గళాలాపములన్."

మొఱుకుచందమున మో మడ్డముగఁ గదల్చుట యెంత స్వాభావిక వర్ణనమై యున్నది. ఆతని పలుకు లెంత నిరర్గళములై యున్నవో చూడుఁడు:

"నా కవియెల్ల నేల నరనాథులకుం బ్రియమొందునట్లుగాఁ
బాకముసేయ నేర్తు జనపాలక, ధర్మసుతుండు పెద్దయుం
జేకొనియుండు ... ... ... ... ... ...
"ఎలసిన నేలు మేను బలవంతుఁడ గా నెనుపోతు దంతి బె
బ్బులి మృగనాథునిం దొడరి పోరుదు శూరత యుల్లసిల్లఁగాఁ
దలమును లావు విద్య మెయి దర్పముఁ జేర్చి పెనంగు బెట్టిమ
ల్లుల విఱుతున్ వడిన్ గడియలోనన చూడ్కికి వేడ్కసేయుదున్."
"కొలువుగొను మొల్లకుండుట
గలిగినఁ బొమ్మనుట యంతకంటెను మే లే
వలసినకడ కేఁగెద నీ
తల పెయ్యది యానతిమ్ము ధరణీనాథా"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ భావములుగాని, యీరీతిని పలుకుటగాని ప్రాచీనోత్తర దేశపాతమున లేదు. దక్షిణదేశపుప్రతులలో మాత్రమే గానవచ్చు చున్నది. పిదప నతని యీ నిరర్గళాలాపములఁ జూచి విరటుఁడు వెను కకుతగ్గి "మూర్ఖుం ఛందానురోధేన"యనుసామెత ననుసరించి కాఁబోలఁ,

"ఇమ్మహనీయ రూపమున నేడ్తెఱ గన్గొని నీకు వేడ్క యో
గ్య మ్మగుభంగిఁ జెప్పితిమి గాని నరోత్తము, యొండుగాదు నీ
వెమ్మెయినైన నిల్చుటయె యిష్టము"

అని "సానునయంబుగాఁ బలికె"నఁట. భీముఁడును మామున నూరడిల్లి యుండెను.

అట్లు భీమునిఁ బలికించి తక్కిన వారండఱను "దమతమవర్తిల్లు నెడల సకలజనములకు హృదయానురంజన మొనర్చి తొల్మిపుయి లోట, యడవుల, తగవు, మెలపు నెఱిఁగెఱిఁగినను బాటింప నేర్పు గలిగి" యుండిరఁట. పాండవుల యజ్ఞాత వాసకాల ప్రవర్తనమును గూర్చి యెట్టి సముచితంబులగు విశేషణములతో వర్ణించినాఁడో చూడుఁడు:

"ఉన్నతతి వివిధదేశో
త్పన్నులు నద్భుత విధాయి బలవిక్రమసం
పన్నులు నగు మల్లులు విభ
వోన్నతుఁ డగు విరటుపాల నుద్భటవృత్తిన్.

"తమలోన మాటలాడెడు
సమయంబున నొక్కఁ డుఁడు విశాలోరస్కుం
డమితబలుఁడు పంచానన
సమభీమణ మూర్తి యధిక సంరంభమునన్."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆని మల్లుని రాకను గూర్చి చెప్పుట కుపక్రమించినాఁడు తిక్కన. కాని మూలమున

"అథ మాసే చతుర్థేతు బ్రాహ్మణాః సుమహోత్సవాః,
ఆసీ త్సమృద్ధో మత్స్యేషు పురుషాణాం సమంతతః;
తత్ర మల్లాః సమాపేతు ర్నానా దిగ్భ్య స్సమాగతాః.
... ... ... ... ... ...
ఆసక్పల్లబలాస్తే రంగే పార్థివసన్నిధా
తేషా మేకో మహా నాసీ త్సర్వమల్లాన్ సమాహ్వయన్."

ఆని పాండవులు విరటుని కొల్వు ప్రవేశించిన నాల్గవ మాసమున నొక బ్రహ్మోత్సవమునకు మల్లులంచఱు విరటుని పట్టణమును జేరిరని యున్నది. దక్షిణదేశపాఠములలో నిది "శంకరస్య మహోత్సవః" శంకర మహోత్సవమని యున్నది. తిక్కనార్యుఁ డీమహోత్సవ విషయమే తలపెట్టలేదు. ఈ శంకరోత్సవము గాని బ్రహ్మోత్సవము గాని తెలుఁగుదేశములలో జరుపునాచారము లేకుండుటచేఁ గాఁబోలు తిక్కన దీనిని వదలివేసినాఁడు. ఇంతేగాక యేదోయొక యుత్సవ సందర్భమున నూరిలో మల్లులు చేరిరనియు, వారిలో నొకరితో విరటుఁడు భీమునిఁ బోరించెననియుఁ జెప్పుట విరటుని "వైభవోన్నత్య మలకుఁ" దగినది కాదని తలంచియుఁగూడ నాయుత్సవ విషయమును జాఱనిడిచి మహావైభవోన్నతుఁ డగు విరటుఁడు వివిధ దేశములందలి మల్లులను రప్పించి వారికి మిడిమాన్యములనిచ్చి వారొనర్చు మల్ల విద్యా ప్రదర్శనములను జూచి వేడుకగలవాఁడై యుండెనని నూహించినాఁడు. గొప్పసంస్థానములయందు రాజులు మల్లుల నాదరించుట సుప్రసిద్ధమే. మనుమభూపాలుఁడు గూడ నట్లు చేసియుండు నని తలంపవచ్చును. కావుననే తిక్కనార్యునకు మల్లయుద్ధ వినోదములం దాదరము,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దానికి సంబంధించిన వేచీలను గూర్చిన సన్నిహితజ్ఞానము కలిగి యుండును.

ఆ ట్లాయహోత్సవసందర్భమున వచ్చిన మల్లులలో నొకడు ప్రగల్భములు వలుకుచున్నఁ జూచి భయకంపితులై యచ్చట మల్లులందఱు నోరూ మెదపకయుండ, విరటుఁడు కోపముతో మీ మాన్యములను, వేతనములను తీసివేయుదునని బెదరించి నట్లును, ధర్మజుఁ డడిచూచి భీముని గూర్చి తెలిపినట్లును దక్షిణదేశ ప్రతులలోఁ గలదు.

"విరాటో పీత్థ్యు తాక మల్లాక త్రస్తాక వాక్య మువాచహ
ఆనేన సహ మల్లేన కో యోద్ధుం శక్తిమా న్నరః,
ఇత్యుక్తా స్తే విరాటేన సర్వే మల్లా విశాంపతే;
తూష్ణీ మాసక తతో రాజా క్రోధా విష్ట ఉవాచహ.
గ్రామాశ్చ వేతనాన్యేషాం మల్లానాం హరయా మ్యహమ్;
తతో యుధిష్ఠిరోఽవాదీత్ శ్రుత్వా మత్స్యపతే ర్వచః"

తిక్కన యీ విషయముంతయు నదలి వైభవోన్నతుఁడను టచే విరటుని గొప్పతనము సూచించినాఁడు. మాన్యములిచ్చి మరల తీసికొందునని బెదిరించునట్టి సులభ కోపుఁడును, లఘుహృదయుఁడును కాఁడని సూచించుటకే యీవిషయమును వదలి వేయు విశేషణములను వేసినాఁడు. విరటున కీ మల్లయుద్ధముల నేర్పాటుచేసి వేడుకచూచు నలవాటు కలదనియు, నిత్తెఱంగున భీముఁడిలనికి వేడ్కసలుపుచుండుటే గాక చక్కని మల్లులు లేనితఱి నంతిపురంబులలోఁ గూడ నింతులు చూచుటకుఁగా న య్యవనీకాంతుండు శార్దూల శుండాలాదులతోఁ బోరించుచుండెడి వాఁడనియుఁ దెలిపి యున్నాఁడు. విరటుని కీదియంతయు వేడుకయే. భీముఁడును దాను వేడుకకే వెనఁగుచున్నట్లు స్పష్టముగాఁ జెప్పినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"అధిప ధర్మజుపాల నున్నప్పు డతని
వేడుకకుఁ దగఁ బెనఁగెదు వింతలైన
జెట్టిచుల్లులతో నిప్పు డట్టువోలె
నీదు వేడ్కకుఁ బెనఁగుదు నేర్చినట్లు"

అని ధర్మతనయు కనుసన్నగనుంగొని, మెత్తన యియ్యకొనియెనఁట. మూలములో భీముఁ డీసందర్భమున నెట్లు ప్రవర్తించినాఁడో చూడుఁడు:

"నరేన్ద్రి తే ప్రభావేన శ్రియా శక్త్యాచ శాసనాత్,
అనేన సహ మల్లేన యోద్ధుం రాజేన్ద్రి కిష్వయామ్,
మహాదేవస్య భక్త్యాచ తం మల్లం పాతయా మ్యహమ్."

"ఓరాజా, నీ ప్రభావముచేతను, శక్తి శాసనములచేతను ఈ మల్లునితోఁ బోరుటకు శక్తిగలవాఁడ నగుచున్నాను. మహాదేవుని యందలి భక్తిచేత నీతినిని పడఁగొట్టఁగలను" అని యీ మూలమునఁ గలదు. రాజు శాసనమువలననే యీతఁడు పెనఁగుచున్నట్లున్నది. భీమునిగూర్చి రాజునకుఁ జెప్పుటలోఁ గూడ నెంతచమత్కారముగ రచించినాఁడో చూడుఁడు. విరటునియొద్దనుండు మల్లులు తమలో మాటలాడుకొనుచుండెడుసమయమున "నొక్కరుఁడు విశాలోర స్కుఁ డమితబలుఁడు పంచానన సము భీషణమూర్తి యధికసంరంభ మున" నానరపతి యెదుట నిల్చి మ్రొక్కి భుజాస్ఫాలనంబుచేసి,

"నేల నాలుగు చెఱఁగుల నృపులకొలువు
లందు నేను వర్తించితి నవనినాథ
యగ్గలించి నాయెదుర బాహప్పళించి
కడఁగఁజాలెడు మల్లులఁ గాన నెంతు"

అని చెప్పినాఁడఁట. ఈ విషయము మూలమున లేదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఆగతం మల్ల రాజం మాం కృష్ణేన పృథివీమండలే;
సింహవ్యాఘ్ర గణైస్సార్థం క్రీడంతం విద్ధి భూపతే"

అనిమాత్రమే యన్నట్లున్నది. "నేల నాలుగు చెఱగుల నృపుల కొలువులందు నేను వర్తించితి" నని యీమల్లునిచే పలికించుటలో తిక్కన యాసందర్భమున నెన్ని విశేషగుణములను సాధించినాడో చూడుడు. ఆ జాతీయ ప్రయోగమువలన నామల్లుని దర్పము నౌద్ధత్యము నెంత సులభముగానో మన మనముల కెక్కునట్లు చేసినాడు. ఈతడు డాగంతుకముగ నేయుత్సవసమయమునకో విరటుని పట్టణము చేరినవాడు కాక, ప్రసిద్ధులగు రాజుల కొలువులన్నిటిని జూచుకొనుచు, నచ్చటి ప్రసిద్ధమల్లుల నోడించుచు దిగ్విజయమునకై బయలు దేఱినవాడు. అట్టివాడు గనుకనే విరటునియొద్దనున్న మల్లులందఱు జంకినారు.

"...వాని సమదాకృతియుం బటువాక్యస్ఫూర్తియుం
గని విని మల్లులెల్ల భయకంపితమూర్తులు దాల్చి మాఱువే
ల్కను గనువిచ్చి చూడను మొగం బెగయింపను జాలకున్నవారు."

అప్పుడా జనపతి వేడ్క ప్రోడుపడుచందముగాంచి యుధిష్ఠిరుండు భీముని విషయమును రాజున కెఱింగించెనని చెప్పుచు ధర్మజుడే విషయమున తాను కలుగఁజేసికొనుటకుఁ గారణమును దెలిపినాడు. ఇక్కడకూడఁ జనపతివేడ్క ప్రోడుపడుట యని చెప్పుచు నిదియంతయు వేడుకకొఱకు జరిగినదనియే నూహించుచున్నాడు. మల్లుల యీక్తస్థితి మనకన్నులయెదుట రూపొందునట్లుగా (picturesque) వర్ణించినాడు. పల్కను, జూడను, మొగమెత్తుటకైనఁ జాలకుండిరఁట. జనపతివేడ్క ప్రోడుపడుచందముఁ జూచియే యుధిష్ఠిరుఁ డాశ్చర్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హారమునఁ బ్రసక్తి కల్పించుకొనె ననునుద్దేశము (motive) మూలమున లేదు. మూలపాఠమునుండ నిచ్చట రెండు విధములుగా నున్నది. ఉత్తరదేశప్రతుల పాఠములో ధర్మజుఁడు సలహా చెప్పుట యను విషయమే లేదు సరిగదా, మల్లులందఱు ముఖములు తేలవేయఁగా విరటుఁ డప్పుడు సూతుని వానితోఁ బోరించెననియు, సూతుఁ డశక్తుఁడ గుటను జూచి నూదునిచే పిడప పోరించెనని మాత్రమే కలదు.

"యదా సర్వే విమనస స్తే మల్లా హతచేతసఃఁ,
అథ సూతేన తం మల్లం యోధయామాస మత్స్యరాట్;
కీచకో ఽపి యదా మల్లం న విశేషయతే బలాత్,
తదా నూదేన తం మల్లం యోధయామాస మత్స్యరాట్;
నోద్యమాన స్తథా భీమో దుఃఖైనై వాకరో న్మతిమ్,
నహి శక్త స్స దాక్షిణ్యాత్ ప్రత్యాఖ్యాతుం నరాధిపమ్."

ఇచ్చట నీపాత్రలఁ గూర్చిగాని, వారిచర్యలనుగూర్చిగాని మన కెట్టి యుత్సాహమును కలుగుటలేదు. అవి కొయ్య బొమ్మలవలె నుండెనేకాని వానియందు జీవకళ, చైతన్యమున గపడదు. ఇక దక్షిణ దేశ పాఠమునందలి కథ యింతికంటె తిక్కన కథకు దగ్గఱగా నున్నది. ఇందు మల్లయుద్ధరంగమునకు కీచకుఁడు రాసేరాఁడు, వాని ప్రశే మసయే లేదు. రాజానెదుటకు వచ్చిన భీముని యాకారము మనకు మూల ములో నేమియుఁ గనఁబడదు. తిక్కన మనకు చక్కగాఁ జూపినాఁడు.

"...అతఁడు భయభక్తులతోఁ
జనుదెంచి నుల్లవర్గముఁ
గని మై వెఱుగంగ నిలిచె కౌతూహలియై."


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాజునొద్దకు వచ్చినపుడు భయభక్తులతో వచ్చినిలిచినను. మల్లలను జూచినతోడనే వారితోఁ బెనఁగవలయు నన్నెడికాతూహలముతోపాటూతని మెయియుఁ బెఱిగినదఁట. భీముని శీలముపట్ల నీ యభినయసూచన యెంత సముచితంబైనదో గమనింపుఁడు. కాని రా జామల్లముఖ్యుం జూపి యిఱినితోడి కయ్యంబునకు సన్నద్ధుండవు కమ్మని చెప్పినను ధర్మతనయుని కనుసన్న గనుంగొననిది మాఅవలుక లేదు. పలికినపుడైనను సంస్కృతమునందువలె "తంమల్లం పాతయా మ్యహం" "మల్లేన యోద్ధుం కేమ్నయాం" అని చెప్పక "ధర్మజునిపాలను వింతలైన బెట్టి మల్లులతోఁ బెనఁగుచుందును. ఇప్పుడట్లువోలె నీదువేడ్కకుఁ బెనఁగెద నేర్చినట్లు" అని వినయము దోఁపఁ బలికినాఁడు. "అని మెత్తన యియ్యకొనినాఁడు." సామాన్యముగా భీముఁ డెవ్వరిమాటలను లక్ష్యపెట్టక సమయము సందర్భమును లేక ప్రతిపనికిని తనశరీరబలంబుపైనే యాధారపడు మోటమొద్దు నంటివాఁడను సామాన్యాభిప్రాయముఁ బోఁగొట్టి, యాతని శరీరబలమును, పట్టుదలను యుక్తాయుక్తవిచక్షణ లేక ప్రయోగించువాఁడు కాఁడని చూపుటకే తిక్కన యత్నించుచున్నట్లున్నవాఁడు. వాని సహజగుణములను జూపుచునే వినయాదిగుణములను మఱికొన్నిటి సాపాదించి భీముని శీలము నించుక సంస్కరింపఁదలచి (tone down) నట్లు కనఁబడుచున్నాఁడు. కావునసే భీముఁ డన్నగారి కను సంజ్ఞ గైకొనినది మాటలాడనైనలేదు. "భవదాజ్ఞా దృఢబంధ సంయమిత శుంభద్వేగమై" యున్న దొక యర్జునద్విపమే కాదు, ఈ భీమశార్దూలముకూడ నట్టిదే యని సూచింపఁదలఁచిన ట్లున్నాఁడు. అట్లు 'మెత్తన' యియ్యకొనినను, వెంటనే గర్జించి, గజాలస్యంబున నంగణంబు సొచ్చి, భూపాలునిముంగట భుజాస్ఫాలనంబు చేసి,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొక్క, మురలినాఁడట. ఈ కృత్యములన్నియు మనకు నిత్యపరిచిత ములగు మల్లయుద్ధ సంప్రదాయములఁ గెట్లు తగినట్లున్నవో చూడుఁడు. ఈ మల్లయుద్ధమునంత నొక నాటకరంగమునందువలె మనకన్నుల యెదుటఁ జెట్టుచున్నాఁడు తిక్కన మల్లులు కుస్తీకిఁ బోవునప్పటి యాటోపంబుతోఁగూడిన వికాభపు నడకను "గజాలస్యంబున" అను పద మెంత చక్కఁగా వ్యక్తము చేయుచున్నది. ఈతఁడు రాజునకు మొక్క మురలునప్పటి కారెండవ మల్లుఁ డంతకుమున్నె కృత పరికర బంధుండై యచ్చట నుండుటచే నాతని కెదురుపడినాఁడు. అప్పుడు వారిద్దఱు పరస్పరమూర్తుల నవలోకించుకొనుట, యుద్ధరంగంబుమున్ను ఫాలప్రదేశంబున ధరియించి శరీరంబులపైఁ జల్లుకొనుట—(ఈ సందర్భమున

"యోద్ధుం వ్యవస్థితో వీరః రేణుం సంస్పృశ్య హస్తయోః"

అని యొకపద్యపాదము మాత్రము దక్షిణదేశప్రతుల పాఠములోకలదు), రెండుచేతుల మునివ్రేళ్లను గొండొక పుచ్చికొని యొండొరులదెసకు వైచికొనుట, యున్నతంబులగు నపసవ్యకరంబుల నాకుంచిత సవ్య బాహుతలంబు లప్పళించు చప్పుళ్లు గలసి యొక్కరుండు మల్లసఱిచిన చందంబున వీతెంచుట, పిదప వింతతొనకంబుల నిలిచి కదియుట, యీమొదలగు కృత్యంబులవర్ణన నొక్కమాఱు చదివినంతనే భీమ మల్లులయుద్ధసన్నాహం బంతయు నాట్యరంగంబునవలె నెదుట కనఁబడుచునే యుండును. మూలమున చేతులకు మట్టి రాచుకొనుట తప్ప మఱేమియులేదు. ఆంధ్రదేశాచారములనే తిక్కన యిచ్చట వర్ణించినాఁడని చెప్పవచ్చును. ఈ మల్లయుద్ధాచారములనే గాదు, వారు పట్టినపట్టునుసూడ వర్ణించినాఁడు; గాని యవి యీ కాలమున విశేషము ప్రచారములో లేమంచుటచే నాయాపదము



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లెట్టి వేచీలను దెలుపునో తెలుసుకొనుటకు వీలులేకపోవుటచే నన్నిటికిఁగూడ "మల్ల బంధ విశేషములె" యని యర్థము చెప్పుకొన వలసి వచ్చినది. మొన్న మొన్నటి వఱకు మన దేశపు స్త్రీలు ధరించు నగల పేర్లు, పిల్లల యాటల పేర్లు ఇప్పటి నాగరక స్త్రీపురుషులకుఁ దెలియుట కవకాశము లేనంతటి స్థితి యేర్పడుచుండఁగా, నవనాగ రకతా ప్రవాహ మింతవేగముగ మనలను మించివేయుచుండఁగా, తిక్కనవాఁటి వస్తాదులు చూపిన మల్లబంధవిశేషములు సాండో డం దెల్సు మొదలగునవి ప్రబలిన మనకాలమున సులభముగ నర్థమగుట యెట్లు తటస్థించును? కావున తిక్కన రచించిన "ఉపకీచకుల్ దన కొదవినతోరహత్తముఁ జూపి ప్రేయక సముదవృత్తి" అనుసీస పద్యములోని మల్లయుద్ధ వర్ణనను, నందలి యుపకీచకులు, తోరహత్తము, సీసానఁబట్టుట మొదలగు బంధ విశేషములను చదువుకొని సంతోషింపవలసిన స్థితి కలుగుచున్నది. ఇట్టి మల్ల బంధములఁ జూపి యనేకగతుల రోజులు మెఱయుచు విరాటునకు వినోదంబు సలిపి —(ఈతని వినోదముకొఱకే భీముఁ డీమల్ల బంధములను—వేచీలను—చూపినది అని తిక్కన మరల జ్ఞాపకము చేయుచున్నాఁడు)—తుద కాతని కచ్చఁబట్టి కాల్లుచేతులు ప్రేలాడఁచుండఁ బైకెత్తి ముక్కున నోటను నెత్తురు గ్రక్కుకొనునట్లు విసరి నేలఁబడవైచి వీపునమండి వెట్టి గూరుచుండెను. అపు డాచుల్లుఁడు పెలుపతి—విహ్వలతఁ బొంది—తాళంబీయ మదిఁదలఁచియుఁ వీలులేకపోవుటచే నేలను చేతులతోఁ గొట్టసాగెనఁట. "ధరణి తలంబు గరతలంబులప్పళించె." తాళంబిచ్చుట యనునది 'మల్ల బంధ విశేషం" బనియే శబ్దరత్నాకర మునఁ జెప్పఁబడినను, ప్రస్తుత సందర్భమునుబట్టి, బోర్లఁబడవేసి వీఁపున మండివెట్టి పైని గూరుచున్న వానిని క్రిందఁబడి యున్నవాఁడు ముం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దరిభాగమునఁ గొంత పైకిలేచి శనచేతులు రెంటితోఁ బైన కూరు చున్నవానిని తాళముపేసినట్లు పట్టుకొన యత్నించుటయే తాళం బిచ్చుట యను దానియర్థము గానోపునని తలంపనచ్చును. వాఁడట్లు చేయ— తాళంబీయ— చేకఁగాక ధరణితలముఁ గరతలంబుల నప్ప లించుటయే తానాయుద్ధమున నోడితినని యంగీకారమును దెలుపు చిహ్నముకాఁబోలును. తిక్కనకాలమున ఈ కాలమున "పీటీసున్న" చేయుటయే, అనఁగా వెలికిలఁబడునట్లు చేయుటయే దానికి చిహ్న ముగా గ్రహింపఁబడుచువచ్చిన ట్లున్నది. అట్లు వాఁడు నేల నప్పళిం చుటతోడనే వాఁడోడెననియు, భీముఁడు గెలిచెననియుఁ దెలిసికొనిన యాకొలువులోనివా రార్భటియు నా భీముఁడు వానిని విడిచివేసె నఁట. ఆకొలువులోనివా రీపుస్తీపందెమును జూచుచు గెలుపోటములను నిశ్చయించుటలో నెంత కౌతూహలాయత్తచిత్తులై యుండినట్లు తిక్కన చూపినాఁడో చూడుఁడు. ఇదియంతయు తిక్కనార్యుఁడు స్వయముగాఁ దెచ్చిపెట్టినదే. మూలములో వీరి యుద్ధము గుద్దు కొనుట, తన్నుకొనుట, మొదలగువానితోఁ గూడియున్న దేగాని, వేడుకగాఁ జూచుటకుఁ దగిన పేచీలతోఁ గూడి యుండలేదు. ఇంతేగాక యామల్లుఁడు భీమునిచేతులో హతుఁడై గతజీవుం డగుటచే తిక్కనార్యుఁడుద్దేశించిన వేడుకకే యవకాశము లేకపోయినది. కాని దీనిని చూచియే విరటుఁడు సంతోషించినట్లు మూలములోఁ గలదు.

"ఉత్క్షేపణే క్షేపణే చ పార్శ్వ పేమణమేవచ,
కిలై ర్వ్యజనిపాతైశ్చ రాగోద్యోతైశ్చ కర్కశైఃr
బాహుబంధై స్తథాక్షేపైఃr పాదబంధై స్తథైవచ,
ప్రకర్షణా పకర్షాభ్యాం అభ్యాకర్ష వికర్షణైఃr
ఆకర్షణా మథాన్యోన్యం జానుభి శ్చాభి జఘ్నతుఃr."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"భ్రామయిత్వా శతగుణం గతసత్వ మచేతనమ్
ప్రత్యపింషక్ మహాబాహుః మల్లం భువి వృకోదరః
తస్మిక్ వినిహతేమల్లే జీమూతే లోకవిశ్రుతే
విరాటః పరమం హర్ష మగచ్ఛ ద్బాంధవై స్సహ"

రాజు దీనిని జూచి సంతసించి బహువిత్తమునుగూడ నిచ్చి నాఁడఁట. ఈసందర్భమున నుత్తరాది పాఠములలో లేని విశేషమొకటి దక్షిణపాఠములోఁ గలదు. అది యేమనఁగా నచ్చటి జనులు (తిక్కన రచనలోవలె నక్కొలు వార్చుటకు బదులుగా) పలువురి ట్లోహింస యొనర్చుట మల్లధర్మము కాదని పలికిరనియు, వారట్లు పలుకఁగా భీముఁడు "నేను వల్లవుఁడను గాని మల్లుఁడనుకాను. మల్లధర్మమేమో నాకుఁ దెలియ"దని బసులు చెప్పిపోయిన ట్లున్నది.

"న హ్యేత ద్యుద్ధ ధర్మోఽయం ఇతి సర్వే బ్రువంతి తే,
మల్లానామితి తచ్ఛ్రుత్వా భీమ స్తం వల్లవో స్మ్యహమ్;
న మల్లో మల్ల ధర్మజ్ఞో రాజ్ఞ ప్రీతికరో బ్రవీత్,
తచ్ఛ్రుత్వా వచనం తథ్య మితి సర్వే బ్రువంతి తే."

తిక్కనలో వలెనే మల్లసంప్రదాయ కృత్యముల నీ మల్ల వీరు లిద్దఱు చేసినట్లుగా వర్ణించి నేను మల్లుఁడను కానని పలికించుటచే నెట్టి పూర్వోత్తర విరోధ మేర్పడుచున్నదో గమనింపుఁడు. మూల శ్లోకము లట్లె యుండఁగా, మధ్య మధ్య తిక్కనరచనను జూచియో, వర్ణనను గుణవత్తరముగఁ జేయవలెననియో, తమ తమ యిష్టము వచ్చి నట్లు పలువురు పలు శ్లోకములను మధ్య మధ్య చేర్చుచు వచ్చిరను టకు సందేహము లేదు. ఈ పైశ్లోకములు దక్షిణదేశప్రతు లన్నిటిలోఁ గూడఁ గానరావు. కొన్ని తెలుఁగు ప్రతులలోనే కలవు. కావ్యకళా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దృష్టితో రచింపఁదొడఁగిన తిక్కన కీహింసాకృత్య మసహ్యముగాఁ దోఁచుటచే దీని నంత నొక వినోదార్థమైన మల్లయుద్ధప్రవర్ణనముగా మార్చివేసి, భీముని వినయసంపన్ను నిగను, తన బలసామర్థ్యములచే నితరుల కానందమును, వినోదమును గూర్చఁగలిగిన వానిగాను జేసిచూపినాఁడు. విరటుని శీలముకూడ కళంకరహితమై, యాతని యౌదార్య గౌరవాతిరేకముతోఁ గూడిన విభవోన్నతి ప్రకటితమైనది. ఈ మూలమున తిక్కన కాంధ్రదేశమందలి మల్లయుద్ధవినోదములను గూర్చిన సంప్రదాయములను, విశేషములను శాశ్వతంబగు వాఙ్మయరూపమునఁ జిత్రించి పెట్టుటకు మంచియవకాశము దొరకినది. ఇట్టి జగద్విఖ్యాతుఁడగు మల్లు నవలీలగ నెత్తివైచి ప్రాణావశిష్టుఁగఁ జేసి విడిచిన భీమునికి కీచకునివధ దుస్సాధ్య మెంతమాత్రము కాదను భావము చదువరులకుఁ గలుగఁజేయుచు నిచ్చట తిక్కన భీముని మల్లయుద్ధ నైపుణ్యమును రుచిచూపినాఁడు.

ఇట్లే యసాధారణ కృత్యములను జూచి యెవరైన వీరినిగూర్చి సందేహింపలేదా యను ప్రశ్నను వారించుచు, తిక్కన ముందే జాగ్రత్తపడి,

"పెఱవారలు దమమెలఁగెడు
తెఱఁగుల దొరఁకొన్న వింతతెఱవులనేర్పుల్
మెఱయుచు బతిచిత్తముఁ గొన
నొఱపు గలిగి మాన్యవృత్తి నుండుసురు దగన్."

అనిచెప్పి మూలములో లేకున్నను తా నొకసమాధానము కల్పించి పెట్టినాఁడు. దీని మూలమున ముందు జరుగనున్న కథార్థమునుఁ గూడ సూచించినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పెఱవారలు దమ మెలఁగెడు తెఱఁగుల దొరకొన్నచో వింత తెరవుల నవలంబించి, యత్యంతసై పుణ్యముతో బయలువడకుండ రాజు చిత్తమున కనుకూలముగా నీపాండవులు దమ గౌరవమునకుఁ దగినట్లు ప్రవర్తించుటలో మిగుల జాగరూకులై యుండిరఁట. దీనివలన కీచకుని వలనఁ గలిగిన యవరోధమునుండి తాము బయలువడకుండఁ దప్పించు కొనుటకై యవలంబించిన వింత తెరవును, నేర్పును, దుర్యోధనుఁడు తమసంగతినిఁ దెలిసికొనుటకుఁగాఁ జేసిన ప్రయత్నమునఁ దాము బయలువడకుండ రాజునకు సహాయముచేసి యాతని చిత్తమును గొన్నరీతియు, తుదకు విరాటుఁడు పాచికతోఁ గొట్టినపుడు గూడ తాము బయలువడక యాతని కపకారము గాని తెరవున వింత నేర్పులమెఱసి తుద కాతనిచిత్తము గొన్నరీతియు నీ మొదలగు వాని నీపద్యముచే తిక్కన సూచించువాఁడువలె నున్నాఁడు.

కీచకవధఘట్టమునందు తిక్కనార్యుఁడు చూపినరచనా కౌశలమును, మూలమునుండి యీతనిరచన భేదించిన సందర్భములను పరిశీలింతము.

## కీచకవధ ఘట్టము

తిక్కనార్యుఁడు కీచకవధఘట్టమును గేవల మొక ప్రబంధముగా రచింపఁదలఁచినవాఁడై, "ఇట్లు పాండవులు పాంచాలీసహితంబుగా విరాటనగరంబున వర్తించుచు" అనిచెప్పి తిక్కన పాంచాలీసహితులైన పాండవుల వర్తనమును గూర్చియే మరల నిచ్చట నెత్తినాఁడు. పాండవులు పాంచాలీసహితులై యుండుటచే వారికిఁగలిగిన చిక్కులనైపునకు మనమనముల నాకర్షించుటకును, ఆచిక్కులను వారెట్టి వింత తెఱవులమెఱసి దాఁటినది సూచింపఁదలఁచినవాఁడువలె నీవిశేషణమును



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేసిన ట్లున్నాఁడు. ఇట్లు జాగరూకులై ఏర్పించుచుఁ గతిపయదివసం బులు గొంతగా నేఁడుకాలంబు గడపిన సమయంబున నొక్కనాఁడు సింహబలుండు తనయప్ప సుదేష్ణకు మ్రొక్కఁజనువాఁ డద్దేవి కనతి దూరంబుననున్న ద్రౌపదిని గాంచుట తటస్థించినదని చెప్పినాఁడు. ఇందలి కాలవిషయమున ప్రాచీనప్రతులలో బం. పరి. వా రాదరించిన పాఠములో పదినెలలుమాత్రమే గడచినవని యున్నది.

"ఏవం వసత్సు పార్థేషు మత్స్యస్య నగరే తదా,
మహారథేషు చ్ఛన్నేషు మాసా దశ సమభ్యయుఃl
యాజ్ఞసేనీ సుదేష్ణాంతు ఋశ్యశృంగస్త్రీ విశాంపతే,
అవస త్పరిచారార్థా సుదుఃఖం జనమేజయ."

దక్షిణదేశపు ప్రతులలోను, కొన్ని యుత్తరదేశప్రతులలోను

"తస్మిన్ వర్షే గతప్రాయే కీచకస్తు మహాబలఃl"

అనియు, తెలుఁగుప్రతిలో

"మాసాశ్చైకాద శాత్యయుఃl"

అనియు, బ్రౌన్‌దొరగారి తెలుఁగుప్రతిలో మాత్రము

"పశ్చాత్తు ద్వాదశేమాసే వీర్యోన్మత్తో మహాబలఃl
తస్మిన్ వర్షే గతప్రాయే ప్రవాసా దాగత స్తదా;
కీచకో నామ మత్స్యస్య శ్యాలో నిత్యం భృశం ప్రియం."

అనియుఁ గానవచ్చుచున్నది. ఈతెలుఁగుప్రతిలో మొదట 'పశ్చాత్తు ద్వాదశేమాసే' అని చెప్పి మరల 'తస్మిన్ వర్షే గతప్రాయే' అని చెప్పుటచే నీరెండుపాదములు నొక్కసారి రచింపఁబడలేదేమో యనుసం దేహమున కవకాశమున్నను, మొత్తముమీఁద నిదియే తిక్కనరచనకు దగ్గ ఱగా నున్నట్లు కనఁబడుచున్నది. ఉత్తరదేశ పాఠములోని "మాసా దశ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సముద్యయుఁ" అను కాలనూచనకు ముందర్గంథముతో పొందిక కనఁబడుట లేదు. వీలయునఁగా, కీచకవధయైన మఱునాఁడే ద్రౌపది సుదేష్ణ యొద్దకుఁ బోయినపుడు "రాజు గంధర్వులవలని పరాభవమువలన భయపడుచున్నాఁడు. కావున నీ వెచటికేనిం బోవుఁ"డని పలుకఁగా, ద్రౌపది

"త్రయోదశాహ మాత్రంతు రాజా రక్షతు భామిని,
కృతకృత్యా భవిష్యంతి గన్ధర్వా స్తే న సంశయఃi
తతో మా మపసేష్యంతి కరిష్యంతి తవ ప్రియమ్,
ధ్రువంహి శ్రేయసా రాజా యోక్ష్యతే సహ బాన్ధవైఃi"

అని ఇఁక పదునూఁడుదినములు గడువు పెట్టినట్లు కనఁబడుచున్నది. అనఁగా కీచకవధ జరిగిన నాఁటికి పాండవుల యజ్ఞాతవాసకాలమిఁక పదునాలుగు దినములు మాత్రము శేషించియున్నట్లు తెలియుచున్నది. వధకుఁ బూర్వదినమునాఁడే కీచకుఁడు సుదేష్ణయింట ద్రౌపదిని జూచి మోహించుట, యాదినమునాఁడే సుదేష్ణ ద్రౌపదిని కల్లుదేరఁ గీచకునింటికిఁ బంపుట, ద్రౌపదీపరాభవము మొదలగునవి జరిగినవి. ఆరాత్రియే ద్రౌపది భీమునొద్దకుఁ బోయి తన పరాభవమునుగూర్చి తెలిపి మఱునాఁడు కీచకుని సంకేతస్థలమునకు రమ్మని చెప్పఁగా నారాత్రి వాఁడచ్చటికి వచ్చుటయు, వధింపఁబడుటయు జరిగినవి.

ఉపకీచకులు కీచకుని కగ్నియిచ్చుట, యుపకీచకులవధ, ద్రౌపదీమోక్షణమే కాక విరటుఁడు దీనినంతను విని భార్యతో ద్రౌపదిని బొమ్మని చెప్పుమనుటయుఁ గూడ నారాత్రియె జరిగినట్లు తిక్కన తెలిపియున్నాఁడు. పిదపనే ప్రభాతం బయినది.

మఱునాఁడు ప్రాతఃకాలమున ద్రౌపది సుదేష్ణను జూడఁబోయినప్పుడే యామె "మాపురము రాష్ట్రంబు వెడలిపొమ్మొండినఁ" అని చెప్పుటయు, ద్రౌపది



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ముందటియట్ల యింక పదుమూఁడుదినంబుల మాత్రకుం భవ
న్మందిరవాస మియ్యకొనినం గడచేఱు మదీయవాంఛ"

యని బదులుచెప్పినట్లును తిక్కన రచించినాఁడు. దీనికి వెనుకటి దినమునఁగాక నా ముందు దినమునసే కీచకుఁడు ద్రౌపదినిజూచుట తటస్థించినది గావున నజ్ఞాతవాసము 15 దినముల కంతెమసు ననఁగా ద్రౌపది కీచకునికంటఁ బడిన ట్లగుచున్నది. దీనినిబట్టి చూడఁగా బండార్కరు పరిశోధనాలయమువా రావరించిన పాఠములోనే "మాసా దళే సమభ్యేయుఃు" అని అజ్ఞాతవాసకాల మింకను రెండు నెలలున్నట్లు సూచించియు, "త్రయోదశాహమాత్రంతు రాజారక్షతు భామిని" యని ద్రౌపది పలికినట్లుగాఁ జెప్పఁబడుటచే పూర్వోత్తర సందర్భ మేమియు కుదురుట లేదు. తెలుఁగులో కతిపయదివసంబులు కొఱంతగా నొకయేఁడు గడచినట్లు చెప్పుటయేకాక, ద్రౌపదిని కీచకుఁడు చూచునప్పటికి మిగిలియున్న యా కతిపయదినములు పదునేనే యైనట్లు సూచించుచు, దానికిఁ దగినట్లుగా నచ్చటచ్చట కాలస్థితిని సందర్భానుకూలముగా తిక్కనార్యుఁడు వర్ణించుటంజేసి, యీహార్పు తిక్కనార్యుఁడే చేసియుండెనని నమ్మఁదగియున్నది. 'ఇవ్వే గత్రప్రాయే' యన్న పాఠము తిక్కన తెలుఁగును జూచి రచింపఁబడి యుండవచ్చును.

ఇట్లు కీచకుఁడు ద్రౌపదిని జూచినాఁటికి వీరి యజ్ఞాతవాసము 15 దినము లుండునని ద్రౌపది పెట్టిన గడువునుబట్టి నిశ్చయించినాముగదా. అనఁగా కీచకుఁడు ద్రౌపదిని చూచినాఁటినుండియు క్షత్రగోగ్రహణసంచర్భమున నర్జునుఁడజ్ఞాతవాసదీక్ష వదలి బయలుపడిన నాఁటికి 15 దినము లైనవనుట. ఉత్తరగోగ్రహణము, అర్జునుఁడు బయలుపడుట, దుర్యోధనాదుల సందేహమును దీర్చుటకుఁగా ద్రోణుని ప్రార్థనపైని భీష్ముఁడజ్ఞాతవాసవత్సర వ్యాప్తిని నిష్కర్షచేసి "ఎ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూఁడు హాయనములు దప్పక నిన్నటితోడన నిండె"నని చెప్పుట, యివి యన్నియు తెలుఁగు భారతము ప్రకారము నొక బహుళ నవమి నాఁడు జరిగినట్లు కనఁబడుచున్నవి. వీల యనఁగా, దుర్యోధనుఁడే

"బహుళాష్టమి యీతఁడు స
న్నహనముతో బసులఁ బట్ట నవమిని మన గో
గ్రహణ మని నిశ్చయించి"

యున్నట్లు చెప్పఁబడినది. మూలములోను త్తరదేశ పాఠమున

"ఆవత్తగాఃసుశర్మా వై ఘుర్మపక్షస్య సప్తమీమ్,
అపరం దివసం సర్వే రాజన్ సంభూయ కౌరవాఃస;
అష్టమ్యాం త్వనుగృహ్ణంత గోధనాని సహస్రశః"

అని సుశర్మ దక్షిణగోగ్రహణము ఘర్మపక్షమున సప్తమి దినమునను, కౌరవుల యుత్తరగోగ్రహణ మష్టమినాఁడును జరిగిన ట్లున్నది. ఈ శ్లోకములు దక్షిణదేశ పాఠములో

"ఆవత్తగాఃసుశర్మాథ కృష్ణపక్షస్య చాష్టమీమ్,
అపరే దివసే సర్వే రాజన్సంభూయ కౌరవాఃస;
నవమ్యాం తే న్యగృహ్ణంత గోధనాని సహస్రశః."

అని మార్పఁబడి యున్నవి. అక్కడ "ఘర్మపక్షస్య సప్తమీం" అని యుండఁగా నిచ్చట "కృష్ణపక్షస్య చాష్టమీం" అని యున్నది. ఘర్మపక్షము మనఁగా నిదాఘము: ఆషాఢమని యర్జునమిశ్రుని వ్యాఖ్యానము వలనఁ దెలియుచున్నది. కాని గ్రీష్మఋతువునందలి సప్తమి దినమైనచో ఏపక్షమందో వ్యక్తముగాలేదు. అక్కడ సప్తమి, అష్టమి అని యుండఁగా, దక్షిణదేశపాఠములో కృష్ణపక్షమందలి అష్టమి, నవమి యని కనఁబడుటకుఁ గారణము కూడ తెలియవచ్చుట లేదు. కాని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనార్యుఁడు మాత్రము కృష్ణపక్షమునందలి అష్టమి నవములనే గ్రహించి తదనుగుణంబుగా కాలనూచనలను జేసి యున్నాఁడు. అర్జునుని విజయము, ఆతఁడు తిక్కన పాండవులతోడి బయలు వడుటయు దశమిదినమున జరుగుట సంభవించినట్లుగా నూచించుటకొఱకే తిక్కన యుత్తరదేశ పాఠము నందలి సప్తమ్యష్టములను, అష్టమినవములుగా మార్చి యుండును. విజయునకు విజయము సముకూర్చిన దశమి గనుకనే,—లేదా విజయుఁడు విజయముతో శోభిల్లి బయలువడిన దశమి గనుకనే, విజయదశమి యనునది జాతీయోత్సవ దినము (national festival) గాఁ బరిగణింపఁబడుచువచ్చినది. నవమినాఁడు శమీపూజచేసి ఆయుధములచేకొని విజయమునుబడసి, దశమినాఁడు మత్స్యరాజ సింహాసనము నాక్రమించి ఆర్జునుఁడు, పాండవులును కొలువుదీర్చియుండుటచేనదియొక సంప్రదాయముగ గ్రహింపఁబడి యీనాఁటికిని ఆయుధపూజ, శమీపూజ, సింహాసనారోహణము (దర్బారు) మొదలగు లాంఛనములు విజయ దశమి దినమున దేశీయప్రభువులచే జరుపఁబడుచున్నట్లగపడుచున్నది. విజయునకు విజయము నిచ్చిన శమీవృక్షమే (విజయం దదాతీతి-విజయదా-శమీ) విజయదశమినాఁడు రాజులకుఁ బూజార్హంబై యున్నది. ఈజాతీయ సంప్రదాయమును నూచించుటకొఱకే తిక్కన దినములను ముందుకు జరిపియుండును. అయితే ఈమార్పు దక్షిణదేశప్రతులలో తిక్కనకు పూర్వమే చేయఁబడియుండవచ్చునని రాదా? అంటే, దక్షిణదేశ ప్రతులలోని పాఠ మొక్కరీతి నుండి, పూర్వోత్తర సందర్భము క్రమముగా నుండినట్లు నమ్మే యనవచ్చును. కాని యట్లు కనఁబడదు. ఈప్రతులలో నుత్తరదేశప్రతులలో వలె "ఆపత్తగాఁ సుశర్మ్మవై"—సుశర్మ్మ గోవులను గ్రహించెను—అని వైశంపాయనుఁడు చెప్పి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నట్లుగా భూతక్రియయే యున్నను, తరువాత శ్లోకములలో "నవమ్యాం త్వనుగృహ్ణంతు," "నవమ్యాం తత్ర గృహ్ణంతు," "నవమ్యాం త్వను గృహ్ణీత" అని భిన్నపాఠములు కలవు. "అనుగృహ్ణంతు" అనునది విధ్యర్థమును (లోట్) క్రియారూపముగా నుండుటచేతను, పైని 'ఆదత్త' అని భూతార్థక్రియ యుండుట చేతను, ఇవి యెవరు చెప్పిన మాటలో వ్యక్తముగుట లేదు. పైశ్లోకములకు క్రిందిశ్లోకములకు పొందిక కనఁబడదు. కావునఁ దొకవేళ తెలుఁగను భారతములో దుర్యోధనుఁడే కార్యనిశ్చయమునుచేసి 'నవమిని మనగోగ్రహణ' మని చెప్పినట్లుగా నున్న దానిని జూచి, పై 'ఆదత్త' అనుక్రియను పాటింపక, తెలుఁగునకు సరియగు గ్రంథమును, విధ్యర్థక్రియతోఁగూడినదాని నెవరైనఁ జేర్చి యుందురేమో యని తలంపవలసి వచ్చుచున్నది.

ఇట్లు 15 దినములమాత్రమే యవశిష్టంబై యున్న కాలమున రాజునకు శ్యాలుఁడు, ప్రియుఁడు, సేనాపతియునగు కీచకుఁడు జలజేక్షణను జూచెనని యున్నది, మూలమున. ఈవిశేషణములు కీచకునకు విరటునితోఁగల సంబంధమును మాత్రము సూచించుచున్నవిగాని కీచకుని స్వభావము నేమియు విశదీకరించునవిగా లేవు. కాని తిక్కనార్యుఁడు ప్రప్రథమునసే "మత్స్యపతిమఱియు దండనాథుండును" అను మూలములోని విశేషణములను గ్రహించియు, నింక "రూపాభిమానియు, నానాభరణ ధరణ శీలుండును, దుర్విదగ్ధుండును, బలగర్వితుండును నగు సింహబలుండు" అని క్రొత్తవిశేషణములచే నాతనిస్వభావమంతయు ముందే 'పూసగ్రుచ్చినట్లు మనకు వివరించి తెల్పినాఁడు.

ఈ విశేషణములచేతనే యీతనిఁగూర్చినకథ యెట్లుండునో సూచించుచు,ముందాతనికృత్యము లీవిశేషణముల కెట్లు సార్థకపఱచునో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్యక్తీకరించును. అప్పకవి మొక్కంజనిన కీచకుఁ డామె కనతిదూరమున నున్న ద్రౌపదిని జూచినాఁడు. మూలములో ద్రౌపదిని సుదేష్ణయింటిలో నెచ్చటనో తిరుగుచుండఁగాఁ జూచినట్లు చెప్పఁబడియున్నది: "తథా చరంతీం పాంచాలీం సుదేష్ణాయా నివేశనే". చూచి యామెతో వెంటనే సంభాషించినట్లున్నది. తిక్కన దానినిమార్చి సుదేష్ణయొద్దనుండఁగానే చూచినాఁడనిచెప్పి యాసందర్భమున కొకవిధమగు రూపకత్వయోగ్యత (dramatic turn) ను కల్పించినాఁడనవచ్చును. ఇట్లామెకు మొక్కంబోవు సందర్భమున నామె కనతిదూరమున నున్న ద్రౌపదిని జూచిన కీచకుని యాంతరంగికభావములను, మానసికవృత్తులను, హృదయావేగమును నత్యద్భుతముగాఁ బదిపండ్రెండు పద్యములలో వర్ణించినాఁడు తిక్కన. కీచకుఁడు పైకొక్కమాటయైన ననలేదు. ద్రౌపదీకీచకులచే పైకొక్క పలుకైనఁ బలికింపక వారి యింగితాకారచేష్టాదులను మాత్రము వర్ణించుచు నవి యొండొరులపై నెట్లు తమతమ ప్రభావముల నెఱపి వారివారి మనోవృత్తులను మార్చుచు వచ్చినవో వ్యక్తముచేయుచు నొక కొంతనేపు మాటలులేని యతి రమ్యంబగు సినీమాచిత్రమును మనకండ్లకు గట్టి కేవలభావ భావాదివర్ణనముచేతనే కథ నడిపించినాఁడు. ఇట్టి యత్యద్భుతంబగు మానసికవృత్తి వివరణము, చిత్రకల్పనము నాంధ్రవాఙ్మయమున మఱియెచ్చటను గానము. ఈవిషయమున నీతఁడొక్కఁడు షేక్స్పియర్ కాళిదాసాదిమహాకవులఁగూడఁదలదన్నుచున్నాఁడాయని పించును. తిక్కనాద్యనికవితలోని ముఖ్యమైన విశేషగుణ మీమానసికవృత్తి వివరణమనునదే. ఆంధ్రకవులలో నెవ్వరు నీతనితో నీగుణమునఁ బోల్పఁదగినవారు కనఁబడరు. తిక్కనలోని యీ విశేషలక్షణము నాంధ్రకవితావిమర్శకులవశ్యము గమనింపఁదగియున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రబంధకవులవలె తిక్కన 'నన్నయ' జూడుడు, నాకవితను జూడుడు అని పైకి రాడు. ఏదో భారతకథను జెప్పుకొని వెళ్లిపోవుచున్నాడనిపించునేగాని, సందర్భముతోను, ఔచిత్యముతోను అవసరముండినను లేకున్నను, ఆహా! ఈ పద్య మెంత బాగుగా రచించినాడు అని యనిపించునట్లు చేయడు. ఆతని కవితాచాతుర్య మంతయు కళాగోపనముండే యున్నదని చెప్పవలసి యున్నది (His art lies in concealing art).

"గగనకల్లోలినీ కల్లోలమాలికాహల్లీసకంబుల నవగుళించి–"

"తపనీయపండైకధవళాతపత్రితోద్దండతేజఃకీర్తిమండలుండు–"

ఇత్యాది శ్రీనాథాదుల పద్యములవలెనే సందర్భ మక్కఱలేకయ పద్య మెంత బాగుగా నున్నదని సంతోషించు నట్లాతడు చేయడు. తిక్కనార్యుని కవితాకళ భానము క్రింద మఱుగువడియే యుండును గాని నన్ను చూడుమని పైకి రాదు. పై సందర్భమున తిక్కనచేసిన మానసికవృత్తుల వర్ణనయంతయు మూలములో నేమియులేదు. అంతయు స్వకల్పితమే.

ద్రౌపదిని జూచినతోడనే కలిగిన యాతనిస్థితి నెంతస్వాభావికముగా వర్ణించినాడో చూడుడు:

"అక్కజమైన చెల్వమున నాత్మఁప్రవేగయి పొల్చుసాళ్తిపై
నొక్కుమహూర్తకాగ్రమ్మఱుపనేరక యూరక నిల్చెఁగాముచే
జిక్కిననెమ్మనంబు గడుఁ జేష్టవడుమానము చేష్టితంబులఁ
దక్కిన యంగముం దలఁపుధైర్యము నైయశఁ డప్పు డయ్యెడన్."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కీచకుఁడు సహజముగా రూపాభిమాని. రూపవతులగు స్త్రీల నసేకులు నీతఁ డెఱుంగును. తలవనితలంపుగా నిట్టియపూర్వసౌందర్య భాజనంబగు నీమెను చూచుట యాతనియాత్మకు ప్రేగయినది. అట్టి యాశ్చర్యకారణమునఁ దనులుకొనినచూపును మరల్పలేక యప్లే నిశ్చే ష్టుఁడై నిలిచిపోయినాఁడు. మనస్సు మన్మథాధీనమైనది. ఆట్లగుటచే చిత్తైర్య్నశ్యముచెడినది. కావున ధైర్యము చలించినది. శ్లథితము నిశ్చే ష్టతయే.. ఆత్యాశ్చర్యకరమైనస్త్రీసౌందర్యమును హఠాత్తుగాఁ జూచిన వానిస్థితి వానిచిత్తవికారమునందలి యంతరువులు (stages) కీచకునికిఁ దగినట్లుగా నింతచక్కఁగా నిర్ణించుట సామాన్యకవులకు సులభసాధ్య ముకాదు. ఇదియంతయు నామెను జూచినతోడనే గలిగినస్థితి. పిదప వానిశ్చేష్టత కొంత వదలునప్పటి కాసింహబలుఁడు తనహృదయము ద్రౌపదీరూపమును నురిచగిలి మిగుల పరితాపపడుచుఁ గాముఁడను బల్లిదపువేటకాని బారిఁబడినట్లుగాఁ దెలిసికొనెను. ఇది రెండవస్థితి (stage). అప్పు డాసింహబలుఁడు తలరి—సంభ్రమించి నిజాంతర్గతంబున నిట్లు చింతింప మొదలుపెట్టినాఁడు. ఆతని మనోవృత్తులయొక్క క్రమాంతరములను (stages) ఎట్లు తిక్కన వర్ణించుచున్నాఁడో గమ నింపుఁడు: ఈతఁడు రూపాభిమాని యనిగదా చెప్పఁబడియె. తాను రూపవంతుఁడనని—తనరూపమందేవిశేషాభిమానముకలవాఁడగుటయే కాక, ఇతరులరూపసంపదయందు నీతని కభిమానదృష్టి కలదు. కావున ద్రౌపది రూపమే కీచకుని నింతగా మొదటనే యాకర్షించినది. ఆరూప మునుగూర్చియే యింకను దలంచుచున్నాఁడు.

"ఎందును నిట్టిరూపు నరు లెవ్వరుఁ గాంచిరె యేన కాదు సం
క్రందననూతికిక్ దగిలి కన్గొనఁజాలదె."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వెయ్యికళ్లుకలవాడైనను తిగిలి కన్గొనపలసినదే. తనలెక్క-యేమి యని యాతని భావము.

"... ... ... ... ... ... ఇందిరా
నందనువాజ్ఞ యేచి భువనంబులఁ బ్రబ్బెదె, యిత్తలోదరిం
జెందనగఁ గాన్పు గాదె ఫలసిద్ధి పురాతనపుణ్యవృద్ధికిఁ".

ఇట్లామె రూపాతిశయము నొకసారి వర్ణించికొనినాఁడు. ఇంకను దనివితీరలేదు. ఆశ్చర్యాతిశేకము చల్లారలేదు. దేవతలంటను గూడ నీతనివలెనే యీమెముందు లొంగిపోవలసినవారే.

"ఇయ్యింతిప్రాపున నయ్యనంగుఁడు పార్వ
తీశుఁనైనను దక్క- నేలకున్నె,
యిన్నాతిచెలువంబు గన్న శచీప్రియుం
డైనను గనుకని నలయకున్నె
యిత్తన్వి కానలేమి కాదిరిపన్నిదము భా
షావిభుతోనైనఁ జఱవరాదె
యిత్తలోదరి జీవితేశున కిందిరా
పతినైన మెచ్చక పలుకఁజనదె
కుసుమబాణుని బాణముల్ గూడ నైదు
కరఁగి నేరిమివాటించి కరువుగట్టి
పోసి చేసి చైతన్యపంపుటముఁ దగ భు
టించిరో కాక యిట్టిచేడియయుఁ గలరె."

ఇట్లు దేవతలను, ప్రాచీనైతిహాసికపురుషులను సాటికిఁదెచ్చుచు, నీమెను జూచినచో వారును దనవలెనే ప్రవర్తింపకుందురా యని తన ప్రవర్తనను సమర్థించుకొనువాఁడువలె పలికినాఁడు. ఇట్లే యింకను



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నతిశేయోక్తులతోఁ గూడిన భావములను, ఉత్ప్రేక్షోపమాద్యలంకారములతోఁ గూర్చి సమాంతరములను (periodic structure) వాక్యరచనగల పద్యములలో వర్ణించి మూలమున లేని యీ యాంతరంగిక శృంగారభావాతిశేయమును వెలిపుచ్చినాఁడు తిక్కన. ఇట్టి వర్ణనలయందే యాంధ్రప్రబంధ మహావృక్షమూలబీజం బగపడుచున్నదని చెప్పవచ్చును. ఏ పద్యము నెత్తుగీతిలోని భావముయొక్కయు, వాక్యరచనయొక్కయు ఛాయయే పెద్దనార్యుని

"నేరఁజేటియసత్ దెచ్చి నీరజా ప్తు
సానఁబెట్టినరాపాడి చల్లి మెదిపి
పదను సుధ నిడి చేసెనో పద్మభవుఁడు
వీనిఁ గాసున్నఁ గలదె యీమేనికాంతి."

అనుపద్యమునఁ గనఁబడుచున్నది గదా! ఇంద్రాదిదేవతలమాట యటుండ నీమెరూపము చూచిన మన్మథునికే విరహతాపము కలుగకమానఁబట్ట.

"ఈనెలఁతఁ గన్న మన్మథుఁ
డైనఁ జిగురు గొడుగు పువ్వుటమ్ములు సాదలుఁ
లోనుగ సెజ్జలు నేయం
దా నియమింపండె విరహతాపము పేర్మిఁ

ఇంతేఅఱ కామెరూపాతిశేయమును గూర్చి మనంబునఁ దలపోసినాఁడు. అక్కడి కావిమయమైనది. కావునసే తిక్కన 'అని వెండియు' ననుదానితో విషయభేదమును, లేదా భావభేదమును సూచించుచున్నాఁడు. ఇప్పటికి సంభ్రమాశ్చర్యములు కొంత యుపశమించినవి. ఇఁక నామెస్థితిగతులను గూర్చినవిచారణ. ఆమెను తాను పొందఁగాంచు

తిక్కన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తెలిసిను, అందులఁ దనకు సాయపడువారు, వీనినిగూర్చి భావింపఁ దొడంగెను.

"దీనిజన్మంబునఁ జేజంబు నొందిన
యింతియుఁ బతియును నెవ్వరొక్కొ." మొ.

ఇట్లొక్కొ, ఒక్కొ యని వితర్క-సూచనాపద్ధతిని జేసిన పద్య రచనయు ప్రబంధరీతికి దారిచూపినది. తరువాతి ప్రబంధకవులు దీనిని విశేషముగా ననుసరించిరి. ఇదియదియునేల? ఈ శృంగారఘట్టములోని రచనాచ్ఛాయ లన్నియు తరువాతిప్రబంధములఁ గనఁబడుచునే యుండును. కాని కొన్నిచోట్ల వీనియందలి యౌచిత్యసంగ్రహణము మాత్రము కానరాకుండును. పిదప మనోజవికారమున్నఁజెయున్న యాతని యాంతరంగికచేష్టలను, హృదయావేగమును, మనమునందలి త్రొక్కుడుపాటును, ఎట్లు వ్యక్తముచేసినాఁడో చూడుఁడు:

"ఆని యని యొగ్గడించు ధృతి యల్లలనాడిన తల్లడించుఁ బై
కొను తలఁ బోరగించు మదిఁ గోర్కులు పేర్చిన నప్పళించు నె
ట్టన తెగ నగ్గలించు నచటఁ జనులం బరికించు బుద్ధిమా
లిన వెన నెంతయుం గళవళించు మనోజవికారమున్నఁజై."

"ఆనియని యేమేమో చెప్పుచు నుగ్గడించు"—'ఆనియని' యనుటచే నాతని కెంతచెప్పినను ఇంకను జెప్పవలె ననియె యున్నట్లు కవి సూచించుచున్నాఁడు. ధైర్యము చలించుటచే మనమును చలించును. పైకి పొంగివచ్చు భావమును—ఆమెను చేపట్టవలెనన్నెడి భావమును—తొలఁగించి వేయుచున్నాఁడు. కాని మనమున నామెవిషయమున కోర్కెలు పెచ్చుపెరుఁగఁగా నూటలారుచున్నాఁడు. కోర్కెపెచ్చుపెరుఁగుటచే నిఁక నాఁగలేక చివరకు సాహసించి తనకోర్కెను కార్యరూప



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును బొందించుటకు సిద్ధపడి యుత్సహించును. కాని యాంతరంగిక మను కోర్కెను బాహ్యంబగు కార్యరూపమును బొందించెడి సమయ మున నచ్చట నితరజనులుండుటను బరికించినాఁడు. ఇదియెంత స్వాభా విక మైనదో పరికింపుఁడు. ఎట్టి దుర్మార్గుఁడైనను తాను జేయుదుష్కా ర్యమున కేదో యొకమఱుఁగును జూచుకొనునేగాని యితరులు చూచు చుండ బహిరంగముగాఁ జేయనొల్లఁడు గదా. ఆంతరంగికములగు కోర్కెలను బాహ్యవిషయము లేమియు నడ్డుపెట్టఁజాలవు. కాని యవి క్రియారూపమును దాల్చినపుడు మాత్రము బాహ్యప్రపంచ పరి స్థితులతో వానికి సంబంధము కలుగకమానదు. కావున నవి తమనుగుణ ముగ మార్పుచెందవలసి నచ్చుచుండును. కీచకుని ద్రౌపదివిషయమున కోర్కెలు బలవంతపుఁబఱఁగా సాహసించి వానిని క్రియారూపమును బొందింపఁదలఁచెను గాని అవి క్రియారూపమును బొందు సమయము నకు బాహ్యప్రపంచమర్యాదతో వానికి సంఘర్షణము ప్రాప్తించినది. ఆంతరంగిక భావప్రపంచ మర్యాదకును, బాహ్యప్రపంచమర్యాదకును పొందిక లేకుండుట తటస్థించినది. ఆ విషయ మాతనికిఁ దెలియఁబచ్చి నంతనే—అనఁగాఁ "దెగనగ్గలించియు", సాహసింప యత్నించియు నచటిజనులం బరికించినంతనే, బాహ్యప్రపంచమర్యాదకు విరుద్ధంబుగఁ బ్రవర్తించుచుంటిమనుభావము పొడముటతోడనే—ఈసంఘర్షణము మూలమునఁ దానుతలఁచిన కార్యమునుకాకపోవుటచే బుద్ధిమాలినది; నశించి నది; చెడిపోయినది. ఇంతకాలమునుండియుఁ బనిచేయుచున్నది యాతని మనస్సు; అమనోరథముపై నెక్కి యింద్రియము లనుహయంబులు తీసి కొనిపోయినట్లెల్ల పోయినాఁడు. వెల్లి వెల్లి యది బాహ్యప్రపంచమను పెద్దరాతికిఁ టక్కునఁగొట్టుకొన్నది. ఆకారణముచే రథము బోర్లఁబడి బుద్ధి క్రిందపడి చెడిపోయినది. ఇంక నీరథికుఁడు మనోవికారమస్సఁడై



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యేమిచేయుటకును దోచక 'కళవళించె'నట. ఈపద మాతనిస్థితి నెంత చక్కఁగా స్ఫురింపఁజేయుచున్నది. ఈపద్యమున తిక్కన మానవునో వ్యాపారలక్షణములను గూర్చి (workings of the human mind) చూపిన జ్ఞాన మప్రతిమానము, నతిగంభీరమునై యొన్నది. ద్రౌపదీరూప మోహితుండగు కీచకుని మనోవ్యాపారములందలి భిన్నకక్ష్యలను (stages of his mental attitude), వాని క్రమపరిణామమును (progression of those stages), దానిలన సహజముగఁ గలుగు ఫలితమును సువ్యక్తముచేసినాఁడు. కేవలబాహ్యచేష్టలను గూర్చిన వర్ణనలు, లేక కృత్రిమభావములతోఁగూడిన వర్ణనలనే గాని, యిట్టి యాంతరంగికభావచేష్టలను వివరించి మనోవృత్తుల నిట్లు విప్పిచూపఁగలవర్ణనల నాంధ్రకవితలో విశేషముగాఁ గానము. ఈ పద్యమునందలి ప్రతిపదము నర్థగాంభీర్యము కలదై తూఁచిన ట్లర్థస్థానమున నమరుర్చఁబడియున్నది. ఆయా భావభేదములను సూచించుట కెట్టి సముచితపదపరికరమును సమకూర్చినాఁడో చూడుఁడు. "ఉగ్గడించు, తల్లడించు, ఓరగించు, అప్పళించు, తెగనగ్గలించు, పరికించు, కళవళించు." 'తెగనగ్గలించు' అన్నప్పుడు 'తెగ'అనునది తెగ్రాల్వు, తెగ వేయు, తెగఁబడు, మొదలగుపదబంధములలోఁ గానవచ్చుచున్నను, ఇందలి మూలార్థ మిప్పుడు గమనింపఁబడుట లేదు. ఇట్లే యింక నసేకప్రదేశముల నీయవోకవి సూక్ష్మతరంబు లగు భావభేదములను, భావచ్ఛాయలను సూచించుట కుఁగాఁ బ్రయోగించు దేశ్యపదజాలమును బరికించినచో నీభావయం దెట్టి పదపరికర మాకాలమున వెలసియుండెడిదో తెలియఁగలదు.

అట్లు కీచకుఁడు నిజాంతర్గతంబున ద్రౌపది రూపమునుగూర్చి తలపోయఁగా తలపోయఁగా నాతనిబుద్ధి చెడినదని గదా చెప్పినాఁడు. ఈసూచన భావగర్భితముగాని కేవల తాత్కాలికావస్థను సూచించు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నది మాత్రము కాదు. దీనిఫలితమును ముందు రెండుపద్యములలో సూచించుచున్నాడు:

"మాసినచందముఁ దనుఁ గని
రోసినడెందంబుఁగల తరుణి నెఱుఁగఁడ బి
ట్టేసిన మదనునిచే ధృతి
వాసిన బెగడొందు సింహబలుఁ డట్టియెడన్."

బుద్ధి మాలినవాఁ డగుటచేతనే యా ద్రౌపదియొక్క మాసిన చందమునుగాని, ఈతని వికారచేష్టల నపుడే గ్రహించి తనయేవగింపు సూచించుచు నాతనిఁ జూచి రోసిన డెందముగలదైయున్న యాతరుణి వైఖరిని (ముఖవికారాదులను, చేష్టలను) బట్టి యామె యభిప్రాయమునుగాని, తెలిసికొన లేకపోయినాఁడఁట. ఇక్కడ తిక్కన యాంతరంగికభావములకు బాహ్యాకారమునకును గల సంబంధమునే గాక, యొకరి యింగితాకారములు మఱియొకరిపై నెట్లు పనిచేయుచున్నవో (reflective action) చూపుచున్నాఁడు. కీచకుని మనోవికారములు ద్రౌపదిమనమునఁ బ్రతిఫలించి యామెను రోసిన డెందముకల దానినిగాఁ జేసినట్లు వర్ణించుచున్నాఁడు. నాటకరంగమున మనకనుల యెదుట నభినయించు పాత్రలలో నొకపాత్రయొక్క యాకారేంగిత చేష్టాదులితరపాత్రల మనోవృత్తులపై నెట్లు పనిచేయుచున్నవో వారి వారిముఖలక్షణాదులనుబట్టి మనమెట్లు గ్రహింపఁగలుగుదుమో, ఆట్లే తన వర్ణనా నైపుణ్యముచేతను, భావద్యోతకములగు విశేషణ పదసంయోజనముచేతను మాత్రమే, తిక్కనార్యుఁడు నాటకరంగమనందువలె నాయాపాత్రలను వారివారి మనోవృత్తులతో, ముఖలక్షణములతో, ఆకారచేష్టాదులతో మన కనులయెదుటఁ బెట్టి గ్రహింపఁజేయుచున్నాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తనుగనిరోసినడెంద" మనుటచే ద్రౌపది యాతని వికారముల నన్నిటిని గనిపెట్టుచున్నదనియు, వానిని జూడ నామె కేవగింపు పుట్టినదనియు, ఆహృద్గతమును భావమును ముఖవైఖరిచే వెల్లడిచేయు చునే యున్నదనియు తిక్కన తెలుపుచున్నాడు. కాని కీచకుఁ డిప్పుడద్దానిఁ దెలిసికొనుస్థితిలో లేఁడు. బుద్ధి మాలినవాఁడు, వివేకవిదూరుఁడు నైనాఁడు కావున నామె చూపిన యేవగింపుభావమునే

"మదనవికృతియుగాఁ దనుదిఁ దలంచి
రాగసాగరపూరనిర్మగ్నుఁ డయ్యె"ను.

ఇంతకు పూర్వము నిజాంతర్గతంబున నామెనుగూర్చి తలపోసినంతవఱకు మనోవికారమున్నవాఁడు మాత్ర మయ్యెను. కాని 'బుద్ధిమాలిన' పిదప మఱియొక్క మెట్టెక్కినాఁడు. (లేదా దిగినాఁడని యనుటయే సమంజసము). రాగసాగరపూర నిర్మగ్నుఁడైనాఁడఁట. ఇది యాతని మానసికావస్థయందు రెండవయంతరము (2nd stage of his mental state). ఇప్పుడాతని నెట్లు వర్ణించినాఁడో చూడుఁడు. నరాధముఁడఁట. వివేకవిదూరుఁడు నరాధముఁడే యగుఁ గదా! రోసినడెందముగల ద్రౌపది యొక్క హృదయాంతరాళంబున మెలఁగు భావములు ఎట్లు బహిర్గతములైనవో, బాహ్యాకారచేష్టాదులం దెట్లు ప్రతిఫలించినవో, యీ క్రిందిపద్యమున వర్ణించినాఁడు:—

"చెలువక నను జూచె పీడని యెదఁ గలు
షించిన నొండొండ చెమట నొడమ—"

"పాల్తిపైనెక్కొనుచూడ్కి గ్రమ్మిఉపసేరక యూరకనిల్చె" నని వర్ణించినదానికిఁ దగినట్లుగా నిచ్చట దాని ప్రతిఫలక్రియ (reflective action) వర్ణింపఁబడినది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ననుచితకృత్యంబు లాచరించు విధాత్రి
బలిమికి నివ్వెఱపాటు దోఁప
నిచ్చట దిక్కు లే రెవ్వరు నా కను
భయమున మేనఁ గంపంబు వుట్టఁ
జేయంగ నేమి యుపాయంబు లేమి నా
ననమున వెల్లఁదనంబు గదుర
నున్నపాంచాలిఁ గనుఁగొని యన్నరాధ
ముఁడు వివేకవిదూరుఁడై ముదితుఁడగుచు
మదనవికృతియగాఁ దనమదిఁ దలంచి
రాగసాగరపూరనిర్మగ్నుఁడయ్యె."

ఇచ్చట హృదయము నందలి కలఁతకు—శరీరమున చెమట, విధికృతంబును, తన యశక్తతను నలఁచినపుడు నివ్వెఱపాటు, దిక్కు లేరను భయముచేఁ గంపము, ఏమిచేయుటకుఁ దోఁచనియప్పుడు తెల్లఁబోవుట, అను నీయూర్ధ్వంతరబాహ్యావృత్తులకుఁగల పొందిక వెలిపుచ్చుచు సెంతయు రమ్యముగా వర్ణించినాఁడు. మనోజనికారమన్నఁ డగు కీచకుని యొక్కయు, భయకంపిత యగు ద్రౌపదియొక్కయు రసానుగుణంబగు మానసికవృత్తి వివరణ మనన్యసామాన్యంబని చెప్పవలసినదే. ద్రౌపదికి భయకారణమున బయలువెడలిన స్వేదప్రళయవైవర్ణ్యవేపథులను సాత్వికభావములను శృంగారరసప్రేరితములగు మదనవికారములని తలంచుట కీచకుని కిపుసుప్రాప్తించిన వివేకవిదూరత్వమునొక్కఫలమే. అట్లు తలఁచి యాతఁడు రాగసాగరపూరనిర్మగ్నుఁడైనాఁడు. వెంటనే యించుకసేపు తన్మయత్వమును బొందినాఁడు. తావునసే అయ్యవసరమున


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పాలఁతుకకాంతి యింత పోలికోవఁగనీ కైసలారఁ దార ని
శ్చలతఁ గడంగి క్రొలికొనఁజాలుట, కీచక ముఖ్య లోచనం
బులు నయనంప్రధానమును పూర్వనఁ స్థితి దప్పకుండఁగా
నెలమి వహించెఁ దక్కుఁగల యింద్రియవర్గము ధిక్కరించుచుక."

ఇది యించుక తరువాతి ప్రబంధకవుల వర్ణనరీతినే యున్న ట్లగపడి నను, వాని యందువలెఁ గృత్రిమ భావముల నతికేమో క్తిచే వర్ణించు నది గాక, ఎంతసముచితమై సందర్భానుకూలమై వస్తుస్థితిని వర్ణించునై యున్నదో గమనింపుఁడు. ఆతని తన్మయత్వ మెంతచక్కఁగా వర్ణింపఁ బడినదఁ! కీచకునిలోచనంబు లామె తనుకాంతిని నిశ్శేషముగాఁ గ్రోలఁ దలంచి తత్కార్యమునందఁ గాఢముగనిమగ్నములగుటచే నిశ్చలత్వమును బొందినవి. ప్రస్తుతస్థితిలో నితరావయవములేమియు నా రాగరసమును గ్రోలు వ్యాపారమున వ్యగ్రములగుట కవకాశము లేకుండుటచే, సర్వేం ద్రియములకు నయనము ప్రధానముగావున వానికార్యములనన్నిటిని నయనములే చక్కఁబెట్టుచున్నవఁట. సర్వేంద్రియముల మూలమునఁ గలుగు ననుభవమును నయనముల మూలమునసే యనుభవింపఁదొడంగె నని యెంతయు గంభీరముగాఁ దెలుపుచున్నాఁడు. ఆసమయమునఁ దన యప్పయ్యఁ, బిజనములును దననఁ, దనచేమ్మలను జూచుచున్నారను సంకోచమైన నాతనికిఁ గలుగలేదు ఆకాంతిఁ గ్రోలినకొలఁదిని కరం బొప్పని తమక మాతని చిత్తము గప్పివేసి యాతనికి కుతంత పరితాప మును గలుగఁజేసినది. మనోవికారముల క్రమాభివృద్ధి (development) నెంతరమ్యముగా వర్ణించుచున్నాఁడో చూడుఁడు. మొదట మనోజవికారమున్నఁడు, పిదప రాగసాగరపూరనిర్మగ్నుఁడు, ఆనం తరము తమకము మనమును గప్పివేయఁగాఁ బ్రతిభ్రుఁడు, ఆవెనుక బెగ్గలం బంతకంతకు నగ్గలింప నొదవుచెమటతోఁ జిత్తంబు చెదరిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాఁడు సై, తుదకు సెందుమెలఁగఁ దలఁపేది యా సింహబలుఁడు అనం గుపట్టి యూడెడు జంత్రంబుపగిది నుండెను. మొదట నా "పాలఁతుక కాంతినేరూపాళిమానియగు నాతఁడు నిశ్చలముగాఁ గ్రోలినను, తమకము పెచ్చినకొలఁది ఆనిశ్చలత చెదరి, యాతనిసృష్టి యామె ప్రత్యేక శరీరావయవములమీఁదికి వ్యాపించినది. అప్పుడు

"తన్వంగి మన్వంపుఁ దనులత సెసఁగెడు
నునుగాంతి వెల్లువ మునుఁగఁ బాఁతె"ను;
"కిసలయహస్త కెంగేల నేపారు క్రొ
మ్మించు లేయెండ మిగులఁ బర్వె"ను;
"కమలాస్య ముద్దుమొగంబు లేమెఱుఁగుల
మొత్తంబడరి చుట్టు ముట్టికొనియె;"
"ధవళాక్షి తొంగలిరెఱుచు రెప్పలచెన్ను
కప్పను చీఁకటి కవియుఁ దేర."

వీనిని జూచినకొలఁది శృంగారంబంతకంతకు నగ్గలించినది. దానిఫలముగాఁ జెమటపట్టినది. ఆతని యప్పటిస్థితి మనకు గోచరింపఁ జేయుటకుఁ గాఁ బెట్టి నూత్నచిత్రయములను గూడ విడువక సూచించుచున్నాఁడు. రాగసాగర నిమగ్నుఁడు, వివేక విదూరుఁడు, బుద్ధిహీనవాఁడు సైనను, కీచకునిదృష్టి సెచ్చట ప్రసరించునట్లు చేసినాఁడో తిక్కన చూడుఁడు. ఆతన్వంగితనులత, కిసలయహస్త కెంగేలు, కమలాస్య ముద్దుమొగము, ధవళాక్షితొంగలిరెప్పలు అని భావగంభీరములగు విశేషణములతో ప్రధానావయవములను, బాహ్యదృష్టికిఁ గనఁబడెడు ముఖ్యావయవములను మాత్రమే నిర్ణించెనుగాని తరువాతి ప్రబంధకవుల వలె నఖశిఖపర్యంతము వివస్త్రయగు స్త్రీని వర్ణించినట్లు వర్ణించలేదు. తిక్కనార్యుని శృంగారవర్ణనలలోని విశేషము లతిగంభీరములు; నతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రమణీయములు. కీచకుడుచేయు శృంగారవర్ణనములోనైన నెచ్చట నసభ్యశృంగారపు సొక్కైకనను గానరాదు. ఎన్నిసారులు వర్ణించినను, కనుగవ, తనులత, ముద్దుమొగము, పటితలములు, మృదుకరములు వీనినే వర్ణించుచుండును. పరిశృలనస్త్రీలను వారల యవయవములలో భాహ్య దృష్టికిఁ గనఁబడు నవయవము లివియేగదా. ప్రబంధకవు లాంతరంగిక దృష్టి, లేదా మనోదృష్టితో వాటికట్టిన యుడుపులలోపలఁ దూఁటి నూఁగారు, వపులు, ఊరువులు, బాహువులు మొదలగు వానిని వర్ణించుచుండురు. శృంగారమనునది యవయవముల యొప్పులోనేకాక, వానివలనఁ బైకిప్రసరించు కాంతి విశేషము, లావణ్యతేజము నందును, వానివలన వ్యక్తము చేయఁబడునాంతరంగిక గుణసంపదయందునే యున్నదని భూషించువాఁడు నలెనే, తనులతకాంతి, కెంగేలనేపారు క్రొమ్మించు, మొగంబులేమెఱుఁగులమొత్తము, తెప్పలచెన్ను, వీనినే ప్రశంసించినాఁడు. కీచకునివంటి వివేకవిమర్శకుఁడు—కీచకాధముఁడుగూడ, నీయవయవముల మూలమున వ్యక్తమగురేఖ, గరువతనము, చెన్ను మొదలగువానినే ప్రశంసించునట్లు చేసినాఁడు తిక్కన. తిక్కనార్యుని శృంగారవర్ణన లపూర్వములు, ననన్యసామాన్యములు ననుటకు సందేహములేదు.

ఇట్లింతవఱకు ద్రౌపదీకీచకులచే నొక్కపలుకైన పలికించక వారియింగితాకారచేష్టాదులను మాత్రము వర్ణించుచు నవియొండొరుల మనోవృత్తుల నెట్లు మార్చుచున్నవో సినీమాచిత్రమునవలెఁ జూపుచు నొకవిధమగు మూగనాటకమును బ్రదర్శించినాఁడు. ద్రౌపదీ కీచకులను గూర్చిన యీమనోవృత్తివర్ణనముతోయు తిక్కనార్యునిచేఁ గల్పితమైనది మూలమున నేమియుఁ గానరాదు.

"తాం దృష్ట్వా దేవగర్భాభాం చరన్తీం దేవతామివ,
కీచకః కామయామాస కామబాణేన పీడితః."

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'తాం దృష్ట్వా' అనుదాననిబట్టి ఎట్లుచూచినాఁడో, కీచకుఁడు చూచి యెట్లనినాఁడో చెప్పుటకు తిక్కన 12 పద్యముల గ్రంథమును పెంచినాఁడు. వైశ్లోకము తరువాత కీచకుఁడు సుదేష్ణయొద్దకుఁబోయి యామెను గూర్చి యడుగకయే, ద్రౌపదియొద్దకే పోయి పలికినట్లు దక్షిణదేశప్రతులలో నీక్రింది శ్లోకములు కనఁబడుచున్నవి:—

"సతాం సైంధ్రివేషేణ నసంతీం రాజవేశ్మని,
ఉపగమ్యానవద్యాంగీం పాంచాలీమిద మబ్రవీత్;
కాసి త్వం చారుసర్వాంగి శ్యామావేదికృశోదరి."

బ్రౌన్‌దొరగారి తెలుఁగుప్రతిలో మాత్ర మీ శ్లోకములతరువాత నిట్లు కలదు:—

"వైశంపాయనఃఉవాచ

తదాతు దృష్ట్వా చలతీం చ కీచకః
తతస్సమభ్యేత్య నరాధిపాత్మజామ్,
ఉవాచ కృష్ణాం మధిసాంత్వయం స్తదా
మృగేంద్రకన్యా మివ జంబుకో వనే.

కీచకఃఉవాచ

న త్వం పురా జాతుచయేహ దృష్టా
రాష్ట్రో విగాటస్య నివేశనే శుభా,
... ... ... ... ...
... ... ... ... ...
దాసస్తవాహం పృథుతామ్రలోచనే
వశానుగో వారణహేలభామిని." మొ.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉత్తరదేశ పాఠమునను, కుంభిఘోణ మద్రిత్రపతిలోను (ఈ విషయమున నిదియు త్తరదేశపాఠము ననుసరించినట్లున్నది)—

"సతు కామాగ్ని సంతప్తస్సుదేష్ణా మభితోగతః,
ప్రహసన్నివ సేనానీ రిదం వచన మబ్రవీత్,
నేయం పురా జాతు మయేహ దృష్టా
రాజ్ఞో విరాటస్య నివేశనే శుభా,
... ... ... ...
కా దేవరూపా హృదయంగమా శుభా"

అను శ్లోకముల తరువాత

"గత స్సుదేష్ణా మభిమన్త్ర్య కీచకః
తత స్సుభ్రోత్య నరాధిపాత్మజామ్,
ఉవాచ కృష్ణా మభిసాన్త్వయం స్తదా,
మృగేంద్రకన్యామివ జంబుకో వనే."

అను శ్లోకము కలదు. ఈ సందర్భమున తిక్కన రచనలో మొదట కీచకుడు సుదేష్ణకు మొక్కంజనువాడై యా మెయొద్దకుం జని, ద్రౌపదినిగూర్చియడుగ నామె యీతని పలుకులను గీటునఁబుచ్చిన పిదప ద్రౌపది ననునయించినట్లుగా నుండుటచే నుత్తరదేశపాఠమునే యనుసరించినట్లున్నదని యిదివఱకె మఱియొకసందర్భమునఁ దెలుపఁ బడియున్నది గదా. అట్లు కందర్పశరగోచరుండైన కీచకుండు, భావప్రపంచమును వీడి బాహ్యప్రపంచమునఁ బడి యుత్కృష్టమలి కలరూపు నిజసహోదరివలనం దెలియందలంచి, దానిదెసం దగిలినదృష్టి యెట్టకేనియుం దిగిచికొని, చని యద్దేనికిం బ్రణమిల్లి నాఁడు. ఆమెయు భ్రాతృప్రేమ విశేషముగాఁ గలదియగుటచేతను, నింతకాలమునుండి


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యీతఁ డూరలేక యిప్పుడే వచ్చినవాఁడగుటచేతను, నత్యాదరముతో "కాంచనపీఠమువెట్టఁగఁబంచి ప్రియముచూఱికి ముసుఁగువడ" నాతనిని సంభావించినది.

ఆమె యిట్లీతనియొడఁ జూపినప్రేమయు, చనవు నే ప్రౌఢవనిత యమున నాతఁడు సంకోచింపక సంపూర్ణముగా నడుగుటయు మఱింత యవకాశము నిచ్చినవి. ఆచనవు నండగాఁజేసికొనినాఁడు గనుకనే యీమియు కుశలప్రశ్నచేయకయే, యీతఁడప్పుడు బాంచాలిఁజూపి వేగపడి యామె కులము చరిత్రమునడిగి, "దీనిపై నెయ్యముకల్మి యేకొలఁది నీమది కింతయు నాకు నెఱుంగఁజెప్పుమా" యని యాతురముతో నడిగినాఁడు. ఇచ్చట తిక్కన సంస్కృతమునందువలెఁ గీచకుఁడు ముందే బయలువడునట్లు చేయక మాటలలోనైనను గొంత నిగ్రహమవలంబించునట్లు చేసినాఁడు.

"రూపేణ చోన్మాదయతీవ మాం భృశం—
దృఢంహి కామస్య కరోతి మాం వశే,
నచాన్య దత్రౌమధ మద్య సే మతం—
అహోను మే స్యా త్పరిచారికా శుభా."

అను మూలమునందలి వానిపల్కులను వదలివేసి, సుదేష్ణను మూలములో కన్న గడుసుదానిఁగాఁ జేయఁదలంచినవాఁడు గావున, నాతని ప్రసంగధోరణిని బట్టియు, నింతసేపటినుండియు ద్రౌపదిని తేరబారి చూచుచుండుటను బట్టియు, నయ్యంగన "యీతఁ డనంగశరదళిత హృదయుఁడయ్యెనకట, యీతని చిత్తవృత్తి మరలుప ననురూపంబగు నుపాయమది యెయ్యదియో" యని తలంపసాగినదని తెలిపి, అపుడే యామె ముందు సంగతి నాలోచింపఁ గడంగినట్లు సూచించినాఁడు. తిక్కన మొదటనే యీతఁడు దుర్వినీతుఁడు, బలగర్వితుఁడు నని చెప్పియే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యున్నాడు. పట్టినపట్టు విడలువాడుకాడని యప్పుడే తెలియును. కావున దీనినుండి మరల్చుమోపాయమేమా యని చింతింపసాగినది. తాత్కాలికముగా నొకయుపాయమును బన్నినది. అప్పటి కాతని మాటలు గీటుసంబుచ్చి వినీవిననట్లు నటించి యొండు పలుకులు జరిపినవట. సుదేష్ణ సెంతెగడుసరిగను, ప్రౌఢగను సూచించి నాడో తిక్కన గమనింపుడు. ఇట్లిప్పటికి సుదేష్ణ యెట్లో గడుసు దనముచే దప్పించుకొన్నది. ఈకీచకుడును "సత్వహీనుండు" గావున;— మనోనిగ్రహము లేనివాడగుటచే, హృదయావేగము నరికట్టుటకుఁ దగిన బలములేని వాడగుటచేఁ, దనయప్ప యుద్దేశమేమో కనుఁగొనుటకైన నిరీక్షింపక, క్రమ్మఱి, ద్రౌపదియొద్దకే పరుగెత్తినాడు. అచ్చట 'నత్తైనాముచు' నామెతోఁ బలికినాడట. ఈ 'అత్తైనాముచు'ననుపద మా సందర్భమున నాతఁడు సంకోచభావముతో పలుకఁజూచుచు నాచుట్టు పట్ల తిరుగుచుండుటను ఎంతయో చక్కగా మన కనులయెదుటఁ బెట్టు చున్నది. ఇట్టి చిన్ని చిన్ని పదములను సముచితానుకూలముగఁ బ్రయో గించుటచేతనే తిక్కనార్యుఁడు పాత్రల స్వభావోన్మీలనమును, ఆయా కథావస్థల (situations in the story) దృశ్యోత్వమును సాధించుచున్నాడు.

ద్రౌపదీకీచకుల సంభాషణక్రమమునఁ గూడ మూలములోని దానికిని, తెలుఁగునందలి దానికిని విశేషవ్యత్యాసము కలదు. అందలి యత్యుక్తులు, అనుచితవాక్యములు "దాసస్తవాహం పృథుతామ్రలోచనే" యను దాసోహములు నిందేమియు లేవు. బందార్కరు పరిశోధనాలయమువా రాదరించినప్రతిలో కీచకుఁడేమియు నత్యుక్తులకు దిగనేలేదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఇదంచ రూపం ప్రథమంచ లే వయః
నిరర్థకం కేవల మద్య భామిని"

అని రెండు పొడిమాటలను మాత్రమే చెప్పినట్లున్నది. తక్కిన యుత్తర దక్షిణదేశ ప్రతులలో ననేకశ్లోకములు చేర్చబడినవి. కాని తిక్కన రచనకును వానికి నెట్టిపోలికయుఁ గనఁబడదు.

కీచకుఁడట్లు ద్రౌపదియొద్దకే పోయి తనయప్పలనఁ దెలిసికొనఁ దలఁచిన విషయమునుగూర్చియే ప్రశ్నించినాఁడు.

"ఇవ్వసుమతి నేపాలఁతుల
కివ్విధమునఁ జెలువు గలదె యెన్నంబును నీ
వెవ్వరి తెనయవు నీపతి
యెవ్వఁడు పేరేమి చెప్పు మిందునిభాస్యా."

రూపాభిమాని గావున 'నామె చెలువమును' గూర్చియే ప్రశంసించినాఁడు. నీపతి యెవ్వరు, నీవెవ్వరితెనయవని యడిగినాఁడు. మూలములో నిలె

"మన్యే త్వాం దేవలోకాచ్చ్యుతాం తారాం యదృచ్ఛయా,
అభూషితాపి జ్వలసే కా త్వం సౌదామనీ యథా"

యని యత్యుక్తులకు నలంకారములకు దిగలేదు. మఱియు నామె తాను చెప్పుమాటలను వినుచున్నదా లేదా యను విషయమునే గమనింపక వరుసగా 15,20 శ్లోకములు చదువ మొదలుపెట్టలేదు. తిక్కనార్యుఁ డెప్పటికప్పుడు నాటకములోవలెనే యొకరు మాటలాడుచుండ వీరిమాటలు వినువారి మనోవృత్తుల నెప్పెప్పుడు మార్చుచున్నవో, వా రేమని తలంచుచుండిరో యను విషయమును వెంటనే కనఁబఱచుచుండును. కీచకుఁడు ప్రశ్నింపఁగా ద్రౌపది ప్రత్యుత్తర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాయలేదు. కాని వినకేలేదా? కాదు. వినియు వినమిగా భావించి నిర్వికారయై యూరకున్నచటి. ఆతఁ డడిగినప్రశ్నల కప్పటిస్థితిలో నామె కుత్తరమిచ్చుట కవకాశములేదు. ఇంతేగాక యాతని వైఖరి నంతను గనిపెట్టినదిగావున, ధీరయగు నామె యుత్తరంబీయక యాతని మాటలను లక్ష్యపెట్టని దానివలె నిర్వికారయై యూండుటచేతనే యాతనిని జంకింపఁదలఁచినది. కాని యామె నిర్వికారయగుటచేతనే కీచకుని చాపల్యమును హెచ్చినది. కావున నా చపలుఁడు వెండియుఁ బలుకసాగెను. చపలుఁడను విశేషణ మీసందర్భమున నాతని కెంత సముచితంబై యున్నదో పరికింపుఁడు. ఆతనిపలుకులు, నాచాపల్యము నెంతచక్కగా సూచించుచు నామె సౌందర్యమునుగూడ వర్ణించునవై యున్నవో చూడుఁడు.—

" తెలిగన్నగవ కాంతి పాలుపార నించుక
గను విచ్చి చూచినఁ గాదె యబల
చెలువంపు నెమ్మోము నెలమి సొం పినుమడి
గా నల్ల నవ్వినఁ గాదె యింతి
దంతమౌక్తికరుచి దలకొన మఱుమాట
పలికినఁ గాదె యుత్పలదళాక్షి
యుల్లంబుసరసత నెల్లంబుగా లీలఁ
గైకొన్నఁ గాదె పంకరుహవదన
అనుచుఁ జూచుఁ జేరు నమ్మ్యగ్ధ పలుకులు
వినఁగఁగోరుఁ గేలు దనదుకేలఁ
గీలుకొలుపఁ దలఁచు గీచకాధముఁడు ని
జానురక్తిఁ దెలుప నిప్పళించు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ సీసపద్యములోని మొదటి నాలుగుపాదములలో పాంచాలి తానుపల్కిన పల్కులను వినుమిగా భావించి నిర్వికారయైయుండుటను దెలిసికొనిన కీచకుఁడు, లేదా—తెనుజూచి మోహమును బెందుటచే నర్థాంగీకార మానమును వహించినదని భావించిన కీచకుఁడు—విలాసచేష్టల నేమైన చేయవలదేయని ప్రార్థించినట్లుగా నామె సౌందర్య వర్ణనము చేసినాఁడు. ఆభావగర్భితములగువి శేషణములు, ఆభావములయంతరిసక్రమత ఆయాంతరంగిక భావములపను, బాహ్యకృత్యములపను గనపఱిచిన భాండికయును ప్రత్యేకముగా గమనింపఁదగియున్నవి. నీవు అబలవైనచో గన్నువిప్పిచూచిన చాలుఁగదా యని ప్రశ్నించి యామె చూచునేమో యని తా నామెవంక తేటిపాఱఁజూచును. కొంచెము ప్రౌఢవైనచో నించుక చిఱునవ్వైన నవ్వరాదా యని కొంచెము నగ్గఱపుఁ జేరును. ధీరవేయైనచో మఱుమాట పలుకఁగూడదా యని ప్రశ్నించి పలుకునేమో యని వినఁగోరుట నభినయించును. ఇంకను సరసురాలవైనచో హృదయమునందలి యాసరసత్వమును బయలుపఱుచు శృంగారవిలాసముల నేమైనఁ జూపుచు నాకయిఁగొనరాదా యని పలికి యామె కేలు తనదుకేలఁ గీలుకొలుపఁదలఁచు. ఇంకను నామె యేమియు నుత్తరంబీయకపోవుటచే తానె సాహసించి నిజానురక్తిని వెల్ఁబోసుకొనినుబలాటపడుచున్నాఁడు. ఎవరు? సాహసింపఁదలఁచిన 'కీచకాధముఁడు'. ఎట్టియభిప్రాయగర్భితమగు విశేషణముచే నాతనిని బేర్కొన్నాఁడో తిక్కన! పరాంగనపైఁ దనమాఱిక్రొవ్వుటయేగాక, కేలు దనకేలఁ గీలుకొలిపి, నిజానురక్తిఁ దెలుప సాహసించినవాఁడు గనుకనె 'కీచకాధముఁడని' యాతనిని బేర్కొన్నాఁడు. నిజానురక్తిని దెలుపఁదలఁచినవాఁడయ్యును తమకము వొచ్చుటచేఁ గలిగినయావేగమున నామె చలింపకుండుటలో నయ్యంగన హృద్గతాభిప్రా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యమేమో యూహింప వెరవునూలిననాఁడై, తాను చేయఁదలఁచిన పనినిగూడ చేయలేక, చెప్పఁదలఁచిన మాట చెప్పలేక, యొడలు కంపింప, నెన్నిరీతుల నారసిన నామె మనము పట్టువడకుండుటను, నామె యనాదరమునె చూపుచు నిర్వికారయయి యుండుటను గాంచి తుద క్లాట్లో

"చెలువ యింక నొక్కించుకసేపు నీ వ
నాదరంబున నెప్పటియట్ల యున్న
మన్మథుఁడు సమయించిన మగుడ నన్నుఁ
బడెయవచ్చునె యెన్నియుపాయములను"

అని డొంకతిరుగుమూగా నెట్లో మొండిచేతిని బయలువెట్టినాఁడు. దీని లోఁగూడ నాతని రూపాభిమానిత్వము, దుర్విదగ్ధత్వము కనఁబఱచి నాఁడు.

ఇట్లు కీచకుఁడు తనయభిలాషను దేటపడం బలుకుచుచే నింత సేపు నిర్వికారయై తననుగాన ట్లూరకుండిన ద్రౌపది కలుషించినది. ఈ పరిభవవికారం బామెకు దుర్వారంబే యైనది. కాని యావికార ము పైకిదోఁపకుండఁ దన్నుఁదాన యుపశమించుకొనినది. అంత నప్పటి స్థితినిగూర్చియుఁ, దానప్పుడు చేయఁదగిన కార్యమును గూర్చియు నాలోచించుకొనఁ దొడంగినది. కాని తొందరపడలేదు. ఎట్టి శాంతచిత్తత్వము — సంసిద్ధత్వము (preparedness); కష్టముల యందు, పనిమారి వచ్చినపుడు తాను జేయవలసిన దానినిగూర్చి యాలోచన, ధైర్యస్థైర్యములు, నేర్పరితనము—ఎట్టిగుణములను తిక్క న యీ ద్రౌపదియందు నూహించినాఁడో చూడుఁడు. "వీఁడు దురభి మానియై యున్నవాఁడు. వేగిరపాటు పలనుగాదు; నేరుపుతోడన తప్పిం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుకొనవలయు"నని తలంచినది. కీచకుఁడు రూపాభిమాని. "మన్మథుఁడు సమయించిన మగుడ నన్నుఁబడయవచ్చునె" యను నాతని దురభిమాన పూరితములగు వచనములకుఁ బ్రత్యుత్తరముగా "నీరూపమునకుఁ దగినట్లుగానారూపము లేదు. నాబోలికి రాకు"మనిచెప్పివారింపఁజూచినది.

"నాయున్న బామునఁ నలఁపవ
యీయెడ లీచీక యిట్టి యేనపుఁజందం
బోయన్న! మదనవికృతిం
జేయుననుట యెంతయును నిషిద్ధముగాదే."

"ఓయన్న" యని సంబోధించినది. నీవు నాఁడుపుట్టుపులతోడఁ బుట్టినావుగదాయని యసూనయించినది: తన హీనరూపమును, నేనపుసందమునే గాక, హీనవంశాభిజాతత్వమును, సతీత్వమునుగూడఁ దెలిపి, "యిట్టి నన్ను డుగఁదగునే" యని తగవుతోఁ బ్రతిమాలుకొనినట్లుపలికినది. ఈసందర్భమున నాఁడుఁ బుట్టుపులతోడ నీవునుబుట్టినావు అనుతెనుఁగు నానుడి (బహుశః అనతిమాత్రమునన్న నుదేహ్మను జూపుచు) యెట్టి సమయమున నెంత యర్థవంతముగా, నెంత గుణోత్తరముగా (effective) తిక్కనద్రౌపదిచేఁ బ్రయోగింపఁ జేసినాఁడో గమనింపుఁడు.

ఇట్లు ద్రౌపది తన యుద్దేశమును "పీడఁగఁబల్కి"న"ది. ఇంతనేపటి నుండియు ద్రౌపది మాటలాడకపోవుటచే 'నయ్యంగన యింగితం బూహింప వెరవుమాలి' "కామిస్వతాంపళ్యతి" యన్నట్లుగా నున్నాఁడు కీచకుఁడు. ఈమాట లతని సంశయమును విడఁగొట్టి కొంచెము మేల్కొల్పినవి. తనరూపమును జూచి ద్రౌపది తనను మోహింపకుండునా యనుసంశయ మిప్పటికి కొంచెము తగ్గినది. కావున "మన్మథుఁడు సమయించిన మగుడ నన్నుఁ బడయవచ్చునే? యన్న వాఁడు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గారవంపుఁ బలుకులలోనికి దిగి యా మెసౌందర్యమును వర్ణించుచు నా మె తనసుగూర్చి చెప్పుకొనిన మాటలను బ్రత్యాఖ్యానము చేయువల యుననిత్తలంచినాఁడు.ఆ మెసౌందర్యమును వర్ణింపమొదలు పెట్టినాఁడు.

"నెత్తమ్మిరేకుల మెత్తఁదనముఁ దెచ్చి
యచ్చునఁ బెట్టిన ట్లంద మొంది
చక్రవాకంబుల చంచంబు గొనివచ్చి
కుప్పలుచేసిన ట్లొప్పు మెఱసి
చంపురు నునుగాంతి కందేర్చి కూర్చి బా
గునకుఁ దెచ్చినయట్లు కొమరుమిగిలి
యలికులంబుల కప్పు గలయంత్రయూను బుచ్చి
నారుపోసినభంగి నునక మెక్కి
యంఘ్రితలములు కుచములు నాననంబు
కచభరంబును నిట్లున్న రుచిరమూ ర్తి
యనుపమానభోగములకు నాస్పదంబు
గాదె యీత్రిప్పలేటికి కమలవదన."

ఇక్కడ ద్రౌపదీసౌందర్యమును కీచకునిచే వర్ణింపఁజేసినరీతిని బట్టి తిక్కన ప్రబంధముల శృంగారవర్ణనపద్ధతికి చారితీసినవాఁడై నాఁడు. ఇక్కడ విశేషమేమనఁగా నిదిరాగరసమున్నఁడైన కీచ కుఁడు చేసినదిగాని తిక్కన స్వయముగాఁజేసినది కాదు. కీచకుఁడైనను ద్రౌపది తన యేవపుచందంబు మదనవికృతిం జేయునా యని పలికిన దానికిఁ బ్రత్యుత్తరమునిచ్చు సందర్భమునఁ జెప్పినది. ఆట్టి స్థితిలో కీచకుఁడైనను నఖశిఖపర్యంతము నా మె యవయవ వర్ణ నకు దిగక, వైకి ప్రధానముగాఁ గనఁబడుచు నా మె సౌందర్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూర్తిని స్ఫురింపజేయు నంగములనే వర్ణించినాఁడు. కీచకునికిని తిక్కనార్యునకి వలెనే యంగనా సౌందర్య వర్ణనవిషయమున 'నా రుచిరమూర్తి' యొక్క లావణ్య స్ఫురణమునందే దృష్టిగాని, ప్రత్యేకావయవములయం దంతవిశేషముగా లేదు. కీచకుఁడు తన రూపమందెగాక యితరులయొక్కయు సుందరరూపసామాన్యమం దభిమానము కలవాఁడనుట కీవర్ణనమునం దామె రుచిరమూర్తి నాతఁడు ప్రశంసించుటయే తార్కాణము. తిక్కన తాను మొదట వేసిన విశేషణములను సార్థకములుగాఁ జేయుటలో నెట్టి జాగరూకత నహించునో గమనింపుఁడు. ఇట్లామెరుచిరమూర్తిని వర్ణించి నేరుపుతో స్వాధీనముచేసికొనవలెనని ద్రౌపదియు క్రులకు సమాధానము చెప్పుచున్నాఁడిక్కడ కీచకుఁడు. కాని సంస్కృతమునందునలె నుపన్యాసమును జేయలేదు.

"ఈయొడ లీచీర యిట్టియేవపుచందంబని" పలికినదానికి బదులుగా నామెసౌందర్యమును వర్ణించి, నేరుపుతో తప్పించుకొనుటకుఁ బలికినదని గ్రహించినవాఁడువలెనే "యీ త్రిప్పలేటికి కమలవదన" యని బదులు చెప్పినాఁడు. "హీనవంశాభిజాతి"ను, "పతివ్రతనన్నడుగఁదగునే" యను నీరెండు విషయములకును రెండు త్తరము లీక్రింది పద్యమునఁ జెప్పుచున్నాఁడు. తిక్కన సంభాషణను యుక్తిప్రత్యుక్తిరూపముగా నడిపించునేగాని సబబు సంపర్కము లేకుండ మాట్లాడించఁ డనుటకుఁగా నిది యింతగాఁ దెలుపఁబడుచున్నది.

"నీవు దుర్జాతి గామికి నీవ సాక్షి
పరసతీ సంగమున వచ్చు పాపమునకు
నోర్తుఁ గాని సైరింపఁగా నోపఁ బన్న
విలుతు తూపుల తాఁకున కలరుఁబోఁడి."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంతకుఁ బూర్వము కేవలము తన యభిలాషను మాత్రము దెలిపినాఁడు. ఇప్పుడు మఱియొక మెట్టెక్కిన దీక్షని సంభావణక్రమము. పాప చింతలేక యెట్టిసాహసమునకైన సిద్ధపడున ట్లగపడుచున్నాఁడు. నేర్పుతోఁ దప్పించుకొనుట కవకాశమిచ్చునట్లు కనఁబడలేదు. కావున నీమారు ద్రౌపదికి భాగుగఁ గోపము గదిరినది. వీఁడు నీచుఁడు గావున జంకించినగాని పోడని తలంచినది. ఆస్థితిలో కీచకుని జంకించుటకును, ద్రౌపదికి గదిరిన కోపమును వెలిపుచ్చుటకును తిక్కన యెట్టి గంభీర మన శైలిని, దానికిఁదగిన వృత్తము నవలంబించినాఁడో చూడుఁడు. శార్దూలవృత్తమును వాడినాఁడు.

"దుర్వారోద్యమ బాహువిక్రమ రసాస్తోక ప్రతాపస్ఫుర
ద్గర్వాంధప్రతివీర నిర్మథన విద్యాపారగుల్, మత్పతుల్
గీర్వాణాకృతు లేవు రిప్డు నిను దోర్లీలఁ వెసం గిట్టి గం
ధర్వుల్ మానము ప్రాణమున్ గొనుట తథ్యం బెమ్మెయిఁ గీచకా!"

'కీచకా' యని సంబోధించినది. 'ఓయన్న' యనుసమయము దాటి నది గడా యిపుడు. అత్యంతగంభీరము, భయంకరమునగు 'దుర్వా రోద్యమే'త్యాద్యతి దీర్ఘసమాసముతో పాటు మత్పతుల్, గీర్వాణా కృతుల్, గంధర్వుల్, అను నీహలంతపదములన్నియు నెదుటి వానిని జంకించి యదల్చివేయుటకుఁ దగినవియై యున్నవి. అవసరము కలిగినఁ గాని, తిక్కన ప్రౌఢసంస్కృత దీర్ఘసమాసములను వాడఁడు. ఈసం దర్భమున నీపద్యమునఁ ద్రౌపదిచేఁ బలికించి దాని కంపెను గంభీరం బగు నామెస్వభావమును వెల్లడిచేసినాఁడు. మఱియు నామె చెప్ప దలఁచిన విషయము నంత నొక్కపద్యమునఁ యిమిడ్చినాఁడు. ఆసం గ్రహ నైపుణ్యము (brevity of expression) బరికింపుఁడు. ఇట్టి సమాసములనే కాక యీశార్దూలవృత్తము శైలము తిక్కన చాల ఆరు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దుగనే వాడినట్లున్నాడు. తిక్కన కవితే యం దాయావృత్తముల వాడుకను గూర్చి ప్రత్యేకముగాఁ బరిశీలింపవలసియున్నది. ఏయేవృత్తములం దేయే వృత్తములను వాడి రసము నెట్లు పోషింపవలయునో తిక్కనకు బాగుగాఁ దెలియును ఉదాత్తత, గాంభీర్యము, మొదలగు గుణములు కావలసినచోట నీశార్దూలవృత్తము నీతఁడు ప్రయోగించుచున్నట్లు తెలియవచ్చుచున్నది.

సంస్కృత మూలమున ద్రౌపది పలికిన పలుకులకును, తిక్కన రచనకును విశేషభేదము కలదు. అక్కడ ద్రౌపది ధర్మాధర్మవిచారణతోఁ గూడిన యొక ధర్మోపన్యాస మిచ్చినది.

"స్వేషు దారేషు మేధావీ కురుతే యత్నముత్తమమ్;
స్వదారనిరతో హ్యేష నరో భద్రాణి పశ్యతి.
స్వదారేషు రతిర్ధర్మో మృతస్యాపి నసంశయః;
అధర్మ మయశశ్చాపి ప్రాప్నుయాచ్చే మహద్భయమ్.

ఇట్లుచెప్పుచుఁ బోయి

"కామవేగోద్ధతాంగేన గంధర్వాః పతయో మమ;
తే త్వాం నిహన్యుః కుపితా స్సానుబంధ మమర్షిణః
దుర్లభా మభిమన్యానో మాం వీరై రభిరక్షితామ్;
పతిమ్య స్యవశేస్తూర్ణం పక్వం తాశఫలం యథా.

"గంధర్వాఃపతయోమమ_తేత్వాంనిహన్యుఃఁ" అను దానికిగాను తిక్కనార్యుఁ డీదుర్వారోద్యమేత్యాది పద్యమును రచించినాఁడు. ఈ సందర్భమున సామాన్యముగా పురాణాదులయందుఁ గాననగు నుపమాద్యలంకారములతోఁ గూడిన పద్యము లనేకములు దక్షిణదేశోత్తరదేశపాఠములలోఁ గలవు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"త్వం కాలపాశం ప్రవిముచ్యకంశే
ప్రవేష్టు మిచ్ఛ న్నథమ్రవేశమ్;
హుతాశనం ప్రజ్వలితం మహాపి నే
నిదాఘమధ్యాహ్న ఇవాతురస్త్వయమ్.
"త్వం తారకాణా మధిపం యథాశిశుః;
తథాహి మాం ప్రార్థయసే సుదుర్లభామ్"

కాని తిక్కనార్యుడు వీనిజోలికిఁ బోలేదు. ప్రాచీనమూలపాఠమని బం. పరి. వారు గ్రహించినపాఠములో ద్రౌపది సంభాషణముతేయు 9 శ్లోకములలో మాత్రమే మిసల సంగ్రహముగా నున్నది. తుదిశ్లోకము లలంకార సహితములైనవియు కొన్నిగలవు. తిక్కనార్యుఁ డీ పాఠమునే యాదరించినాఁడనుకొన్నను, అంచలి

"త్వంకాలరాత్రీ మివ కశ్చి దాతురః
బలా దివ ప్రార్థయ సేఽద్య కీచక!
కిమాతరం క్లేశయతో యథా శిశుః
చన్ద్రం జిఘృక్షున్నివ మాం జిఘృక్షసి."

ఇత్యాది శ్లోకములలోని యుపమానముల నేమియు గ్రహింపనేలేదు. అలంకారముల నాదరించుట కేవల స్వాభావిక రచనాశీలుఁడగు (realistic style) తిక్కనార్యున కిష్టమే లేనట్లు స్పష్టమగుచున్నది. అందు ముఖ్యముగా సంభాషణసందర్భమున వాదప్రతివాద యుక్తి ప్రత్యుక్తి కల్పనారీతినే (argumentative style) యవలంబించును గాని అలంకారభూయిష్ఠ మగు భాషతో నాయాపాత్రలచే మాట్లాడింప యత్నింపఁడు. మూలములో కవితా సౌందర్యమును బెంపొందించుటద్దేశముతో గొన్నిటిని, భారతము పంచమ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేవంబై ధర్మబోధకగ్రంథముగాఁ వలంపఁబడుటచే, ధర్మబోధకము లగు శ్లోకములను గొన్నిటిని, సమయము దొరకినపుడెల్ల నాయాపాత్ర లచేఁ బలికించుచుండుట నాచారమైన ట్లున్నది. అట్లే యిచ్చట ద్రౌ పదిచే పరదారాభిమర్శనము పాపమని బోధించు నొకయుపన్యాస మిప్పించినారు. కాని తిక్కనార్యుఁ డీభారతమును కేవలధర్మబోధకం బగు గ్రంథముగఁజేయుట కెప్పుడును బ్రయత్నింపలేదు. సందర్భాను కూలముగా నీతిబోధ యావశ్యకమైనపుడు, ధామ్యాదుల నీతిబోధనలవలె చక్కగా రచియించుటేకాని సమయము దొరకినపుడెల్ల ధర్మబోధకుఁ గడంగఁడు. ఆతనిదృష్టి యెల్లపుడును రసపోషణమందును, ఔచిత్య మొత్తొగరూడిన శీలభావపోషణమునందును, ఆయాపాత్రల మానసిక వృత్తి వివరణమునందును, కథాప్రవృత్తికి స్వాభావికత్వగుణ సంపాద నమునందును (make the movement of the story realistic) కావ్యకళా సౌందర్యమునందునే, నిశితవ్యగ్రంబై (keen) యొప్పుచుం డును కావునటే యాతఁడు మూలములోని యలంకారముల జోలికిపోనే లేదు.

అట్లు ద్రౌపది పరుషవాక్యములతో కీచకుని జంకించి యావ లకుఁ బంపివేయవలయునని తలఁచి యతిభీకరంబుగఁ దన పతుల ప్రతా పమును వర్ణించినది. కాని సింహబలుఁడు కేవలము రూపాభిమానియే గాఁడు. స్వబల గర్వితుఁడు గూడనై యున్నాఁడు. తిక్కన ముందుగనే యాతని స్వభావగుణములను సూచించి, యాగుణముల నీతని సంభావన మునను, చర్యలలోను గనుపఱుపకుండునా! సంస్కృతమూలములో నీ సంభావనక్రమమే లేదు. మూలములో నొక్కసారియే తన యభి లాషను దెలుపుచు నొకగొప్ప కామోపన్యాసమును జేసినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దానికిఁదగిన ధర్మోపన్యాసమును ద్రౌపది చేసినది. అంత

"ప్రత్యాఖ్యాతశ్చ పాంచాల్యా కీచకః కామమోహితః,
ప్రవిశ్య రాజభవనం భగిన్యా అగ్రతస్థితః."

ప్రత్యాఖ్యాతుఁడై అక్క యొద్దకుఁ బోయినాఁడు. ఇదియే మొదటి సారి పోవుట. ఈయుపన్యాస భాగమునంతను తిక్కన నాటక భాగముగ మార్చి వీరిసంభాషణ సెంతరస్యముగ నడిపించినాఁడో గమనింపుఁడు. ద్రౌపది జంకించిననుఁ బలగర్వితుఁడగు కీచకుఁడు జంకువాఁడు కాఁడు.

"అనుఁడు నతఁ డిట్టులనియె నా యలఘుబాహు
బలముఁ జెనయంగ భవదీయ పశుల కారు
మూఁడులోకంబులందు సెవ్వాఁడు లేమి
నిక్కఁ-బంబింత నమ్ముము నీరజాక్షి

ద్రౌపదియొక్క ఈయభిప్రాయముకూడ గీచకునియొద్ద పనికిరా లేదు; కావున నిక సహింపలేని స్థితి వచ్చినది. ద్రౌపదికి ఇది నాల్గవస్థితి—మొదట నిర్వికార; పిదప కలుషించియు నుపశమించుకొనిన నేర్పరి; పిదప కుపితయై జంకింపఁజలఁచినది. చివరకు 'సైరణదక్కి' ధిక్కరించుచు రావణాదుల సాదృశ్యమును జూపి యందనిమ్రాఁకుల పండ్లు గోయఁజలఁచుట హితవుగాదని తూలనాడి పామ్మన్నది. "వివేకవిహీనా"యని సంబోధించినది. ఇది యెంత సాభిప్రాయ సంబోధనమో గమనింపుఁడు. వివేకవిహీనుఁడు గనుకనే తాత్కాలికప్రియమును బడయఁగోరి యందనిమ్రాకుల పండ్లుగోయఁజలఁచి హితవును—ఆత్యంతికసుఖమును గలుగఁజేయు మాటలను జెవినిబెట్టకున్నాఁడు. ఈసంబోధనలలోఁ గూడ తిక్కనార్యుఁ డెట్లు సంభాషణక్రమమునకుఁ దగిన యౌచిత్య



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును బాటించినాఁడో చూడుఁడు. మొదట మాటలాడనేలేదు తరు వాత 'ఓయన్న' యని యనునయించినది. పిదప 'కీచకా' యని యని జంకించెనది. చివరకు 'వివేకవిహీనా' యని ధిక్కరించి తిట్టినది.

ఇటుధిక్కరించిన యింతి "పలుకులయందలి యర్థమును గాన నేరక" నెవ్వగ మనమునఁ బిరిగొన, జిన్నఁబోయిన మొగముతో నాసీం హబలుఁడు తన యప్పకడకు మసుడ జనియెను. మూలములో "భగిన్యా అగ్రతస్థితః" అని మాత్రముండగా 'మసుడ' యని తిక్కన యెంతయు జాగరూకతతో రచించినాఁడు.

"సతు మూర్ధ్నాఽంజలిం కృత్వా భగిన్యా శ్చరణా వుభౌ;
సమ్మోహాభిహత స్తూర్ణం వాతోద్ధూత ఇవార్ణవః
సప్రోవాచసు దుఃఖార్తో భగినం నిశ్వసన్ ముహుఃు."

మూలములో కీచకుఁడు సుదేష్ణ కిప్పుడే మ్రొక్కినట్లున్నది. ఈపాదముల మీఁదఁబడి మ్రొక్కుట నింకను తిక్కన వెనుకకుఁ బెట్టినాఁడు. ఈమధ్య వీరిద్దఱికిని గలసంభాషణము నతిరమ్యముగ జెంచినాఁడు. సుదేష్ణశీల మును మూలమునందు కంపె కొంతమార్చి విచిత్రముగఁ బోషించి నాఁడు. ఆమె తుదకుఁదమ్మునికిఁ దోడ్పడ నిశ్చయించికొని యకృత్యం బున కొడఁబడుటకుబూర్వ మామె వానినివారించుటకై చేసేనయత్న ములను వివరించి కథనంతిని క్రమపద్ధతిని నడుపుకొనుచువచ్చి తుద కొకయుచ్చస్థానము నెక్కించి (he gradually worked up the story to a climax) యప్పుడు కీచకుఁడు సుదేష్ణపాదములపైఁ బడి నట్లు తెలిపినాఁడు.

కీచకుఁడు మదనాగ్ని జ్వాలలు,దనుకఁగ నిట్టూర్పు గాడ్పు దండడి నిసుడ నాసుదేష్ణయొద్దకుఁ బోయినను, నింతకుఁ బూర్వ మాతఁడుద్రాప



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దినిగూర్చి యడిగినపుడే యీతని సంగతి గ్రహించి యీతని చిత్త వృత్తి మరలుప ననుయాపంబగు నుపాయముఁ గావలేనిదగుటచే, నిప్పుడు నేమిటయు మార్గముదోచకుండుటచేఁ గాఁబోలు తననుగానట్లూరుకొనినది. కాని యూరార్పదొరకొనలేదు. పైగా తప్పించుకొన దలఁచిన దానివలె నావలపఁబోయిననట. మూలములోవలె "సప్రోవాచసుదుఃఖార్తా" అని కీచకుఁడు వెళ్లినతోడనే యా మెకు నమస్కరించి తన సంగతి చెప్పుకొనుట కవకాశ మిచ్చట కలుగలేదు. సుదేష్ణ విషయమునఁ గొంతయభినయము సూచించినాఁడు తిక్కన. ఇదియుఁ నిచ్చటి యా మెశీలమునకుఁ దగియేయున్నది. తమ్మునియొడల మిగుల సోదర ప్రేమ కలదేయైనను తానీవిషయమున భోక్యముకలుగఁజేసికొనకుండ తప్పించుకొనఁ జూచుటవలననే యీమె గడుసుదనము ప్రౌఢత్వమును వెల్లడియగుచున్నవి. కాని కీచకుఁ డేమిచేయఁగలఁడు. ఆమెవెంటఁ బడినాఁడు. ఇప్పుడాద్రౌపది యా మెయొద్ద లేచన్న సంగతి తెలిసియు "ఏనప్పుడు నీకుంజూపి యన్వయనామధేయంబు లడిగిన యప్పాలఁతివలనం జిక్కి చిత్తం బుత్తలపడుచున్నది. యటమీఁద నీవయొఱుంగుదు. అయ్యింతి యింతసేపు నీచేరువనుండి యిప్పు డెటమెలఁగె" నని యేమియు నెఱుఁగనట్లు—తానామెచే ప్రత్యాఖ్యాతుఁడగుటను గోపనము చేసి—యా మెనడిగినాఁడు. మూలములో నీసుప్తభాషణం బేమియు లేదు.

"యథాసుదేష్ణ సైరంధ్ర్యా సంగచ్ఛేయం సకామయా;
తథా శీఘ్రం కురుష్వాద్య మహీక ప్రాణాక ప్రయాసిమమ్.
యదీయ మనవద్యాంగి న మామద్యాధికాంక్షతే;
చేతసాభిప్రసన్నేన గతోఽస్మి యమసాదనమ్.
తమువాచ పరిష్వజ్య సుదేష్ణాభ్రాతరం ప్రియమ్;
భ్రాతుర్జీవితరక్షార్థం సమాశ్వాస్యాసిలేఖ్యయా."

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అప్పుడు సుదేష్ణ వెంటనే (బందార్కర్ పరిశోధనాలయము వారు ప్రచురించిన మూలపాఠములో) యిట్లు బదులుపలికినట్లున్నది.

"స్వమర్థ మభిసంధాయ తస్యార్థ మభిచింత్యచ;
ఉద్వేగంచైవ కృష్ణాయాః సుదేష్ణా మాతమబ్రవీత్.
పర్వరీణం సముద్దిశ్య సురామన్నంచ కారయ;
తతైర్నాం ప్రేషయిష్యామి సురాహారేతవాంతికం."

ఇక్కడ సుదేష్ణ కీచకునికిఁ దోడ్పడుటలోఁగల యుద్దేశమును (motive) రెండుముక్కలలో తెలుపఁబడి యున్నది. 'భ్రాతుర్జీవితరక్షార్థమ్' తమ్ముని జీవితమును రక్షించుట-ముఖ్యమైనది. తరువాత 'స్వమర్థం' అనఁగా తనభర్త యీమెను మోహించు నేమో యనుభయమును దొలఁగించుకొనుట రెండవది. కృష్ణయొక్క యుద్వేగమునుగూర్చి కూడ చింతించినదట. ఏలనో?

తెలుఁగులోనూడ భ్రాతృజీవితరక్షణమే ముఖ్యోద్దేశమైనట్లు తిక్కనయు సూచించినాడు. దానికిఁ దగినట్లుగా వీరిసంభాషణాదికమును పెంచి యీమె యా తెఱఁ తలపెట్టినకృత్యమున సహాయము చేయుటకుఁ దగినదే యనిపించుటకు యత్నించినట్లగపడుచున్నాఁడు. ఇక దక్షిణదేశప్రతుల పాఠములఁజూచినచో నందు సుదేష్ణశీలమును తిక్కన పోషించినట్లుగా లేదు. అందామె శీలమును గొంతవఱకుఁ గాపాడి సమర్థించుటకై ప్రయత్నము చేయఁబడిన ట్లగపడుచున్నది. తమ్మునికార్యమున చివరకు విధిలేక తోడ్పడినను, నిజముగా నామె ద్రౌపది కపకారము చేయఁదలఁచుకొన లేదన్నట్లుగా కీచకునితో వాదించినట్లు సూచింపఁబడినది. ఈవాదములోనే, అనఁగాఁ దన తమ్ముని యీయకృత్యము నుండి వారించుట కీమె యవలంబించిన రీతి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోనే, తిక్కన సుదేష్ణను, దక్షిణదేశప్రతులలోని సుదేష్ణను స్వభావములోఁగల తారతమ్యము వ్యక్తమగుచున్నది. తిక్కన యీమెను కీచకునికిఁదగిన యప్పగాఁ జేసినాఁడు. దక్షిణదేశప్రతులలో నట్లులేకుండుటచే తిక్కన యుత్తరదేశప్రతులను బట్టి ప్రాచీనపాఠముగాఁ గనఁబడుచున్న మూలమును బట్టియే రచించి సంవర్ధనానుకూలముగాఁ దన కల్పనాచాతుర్యమును వెలయించినాఁడని యూహింపఁ దగియున్నది. దక్షిణదేశ ప్రతులలో కీచకునికి బ్రత్యుత్తరముగా సుదేష్ణ యేమనునో చూడుఁడు:

"శరణాగతేయం సుశ్రోణీ మయా జత్తాభయాచ సా;
శుభాచారా చ భద్రంతే నైనాం వక్తుమిహోత్సహే.
నైవాచ కేన్య వ్యస్యేన స్పృష్టం దుష్టేన చేతసా;
గంధర్వాః కిలపంచైనాం రక్షంతిచ మహాబలాః."

ఆమె శుభాచార; ఆమెకు నే నభయమిచ్చితిని గావున నేనామెతో నేమియు చెప్పనన్నది. చెప్పక యామె నేమైన కాపాడఁగలిగెనా? లేదు. తిక్కనయొక్క సుదేష్ణ మాయలాడి, గడుసరి, జంతె.లో పల నొకవిధముగానుండి పైకి వేఱువిధమునఁ గనఁబడుచుండును. ఇప్పుడు ప్రత్యాఖ్యాతుఁడై తనయొద్దకువచ్చిన తమ్ముని వేగిరపాటు చూచి పైకేమియుననక, యాతనిస్థితిగతులన్నియు గమనించుచునే యుండెఁగావున శిరఃకంపంబు చేసినిజాంతర్గతంబున నిట్లు తలంచెను.

"రాగరసమున్నఁడయ్యె సైరంధ్రిఁజూచి
యకట వీనికి నేమి యపాయ మగునో
పలదు తగదన్న నుడిగెడువాఁడుగాఁడు
మాయదైవము యేనేమి నేయుదాన"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని చింతించి వీనికిఁదగిన తెఱంగున వారించిచూచెదగాక యని యూహించినది. శిరఃకంపంబుజేసి నిజాంతర్గతంబున అని సమయానుకూలములు (apt), స్వాభావికములు, భావ్యోక్తి ప్రదర్శకములునగు తిక్కనార్యుని యభినయ సూచనలను (realistic and psychological touches) పరికింపుఁడు. సుదేష్ణ మనోవృత్తు లెట్లు ప్రసరించుచున్నవో గమనింపుఁడు. దక్షిణదేశపాఠములో వలె 'పాపము ద్రౌపది శీలరక్షాగత శుభాచార, నేనా మెకభయమిచ్చినాను, ఆమెకు చిక్కకలుగకుండ నీతినెట్లువారింతుననికా దీమె యోచించినది. ద్రౌపదిని జూచి రాగరసమున్నఁడయ్యెనే. ఆమెను గంధర్వులు రక్షింతురని చెప్పినది. వీఁడు వలదన్న నుడిగెడు వాఁడు కాఁడు-దుర్విదగ్ధుఁడు" కావున తనతమ్మున కెట్టి యపాయము గలుగునోగదా యని చింతించుచున్నదే కాని, ద్రౌపదిని గూర్చి యీమె కేమియుఁ జింతయే లేదు. "మాయదైవము నేనేమిచేయుదాన" అని తిక్కన విసిరిన తెలుఁగుపలుకుబడి యెంత సమయానుకూలముగ స్వాభావికముగ నున్నది! వినను "వానికిఁదగిన తెఱంగున" వారించి చూచెదను గాక యని తలంచినది. దక్షిణదేశపాఠములో వారించినరీతిని వారింపలేదు. తిక్కన యీమెను ౞చిత్తౌన్నత్యము కలదానినిగాఁ జేయఁదలంపలేదు. ఒకవిధమగు నైచ్యగుణము నాపాదింపఁదలఁచినాఁడు. కావున కీచకుని స్థితికిఁదగినట్లుగనే వారింపఁ జూచినది. తమ్మునికిఁదగిన యప్పయే యని చెప్పఁదలచియున్నది. ఆ తగినరీతి యెట్లో చూడుఁడు:

" లలితేంబులను మట్టియల చప్పు డింపార
నంచకైవడి నడ నల్లవచ్చి
యెడమేని నెత్తావి సుడియంగఁ బయ్యెద
సగము దూలించి పై మగుడఁ దిగిచి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సోలెఁడు సెలదీఁగ లీలఁ గ్రాలుచు వింత
చెలువంబుఁ దలకొనఁ జేరి నిలిచి
తెలిగన్నుఁగవకు సెచ్చెలియైన లేఁతన
వ్వాలయంగ సరసంపుఁ బలుకు వలికి
మెఱయు రాఁగంపుఁజెయ్వుల మెయికొనంగ
సెడకు సొగయించు మాటల సెలమిమిగుల
నిన్ను ననురక్తిఁగొలుచు నన్నెలఁత లుండ
నీరసాకార సైరంధ్రిఁ గోరఁదగునె.

ఎచ్చటను బరుషాక్షరములులేక మెత్తని యచ్చఁదెనుఁగుపదముల మృదులంబగు కూర్పుచే నమర్చి భావానుసరణంబగు ధ్వని కలుగునట్లుచేసి, తమ్ముని స్థితికిఁదగునట్లుగా—మదనోద్రిక్త మనస్కుఁడగు తమ్ముని మనసున కెక్కునట్లుగా—జెప్పటలో సుదేష్ణాచాతుర్యమునేగాక యప్రతిమానంబగు శన కవితాచాతుర్యమును గూడ తిక్కనార్యుఁడు వెల్లడించినాఁడు. పోలికచే (by comparison or contrast) సైరంధ్రియొక్క నీరసాకారమును స్ఫురింపఁజేయుటకే సుదేష్ణయాతనిననురక్తిం గొలుచు నెలఁతలరాగంపుఁజెయ్వులను సొగయించుమాటలను వర్ణించి చెప్పినది. నిజమేకాని కులీనయగు స్త్రీ, యుదాత్తచిత్తయగువనిత తమ్మునితో నిట్లు పలుకుననుట మాత్రము సంభావ్యముగాఁ గనఁబడదు. కావునసే యీసెలఁతల శృంగారవర్ణన, ఇకముందు చేయఁబోవు జారపాందునుగూర్చిన వర్ణననీమెచేఁజేయించిన తిక్కనార్యుఁడిట్టి సుచనల చేతనే (indirect touches) సుదేష్ణ యంత యుదాత్తచిత్తయున్న తస్వభావ కాదని సూచించుచున్నవాఁడువలె సున్నాఁడు. ఆమెశీలమునకు సైచ్యము నాపాదింపఁ దలఁచియే యిట్లు చేయుచున్నాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇప్పటి స్థితిలో కీచకుని కీమాట లేమియు రుచింప లేదు. అప్పలుకుల దెస ననాదరంబునేయుచు 'నీరసాకారయని యామె చెప్పినదానిని ప్రత్యాఖ్యానము చేయుటకుఁగా ద్రౌపదిసౌందర్యమును వర్ణింప మొదలు పెట్టినాఁడు. ద్రౌపది సౌందర్యవర్ణనమున కెట్టి సంబంధమును కల్పించి కొనినాఁడో తిక్కన గమనింపుఁడు. అంతేకాని సమయము దొరకినదిగ దాయని గంటలకొలఁది యవయవవర్ణనను సాగింపఁజేసినవాఁడు కాఁడు తిక్కన. ఆవర్ణనలో నైనను తిక్కనవర్ణనకును, ప్రబంధవర్ణనలకును గల తారతమ్యము కనఁబడుచునే యుండును. ఇది మదనాగ్ని జ్వాలల వేఁ చున్న కీచకునిచేఁ జేయించిన వర్ణన. అయిన నెంతయుదాత్తగుణశోభి తంబై యున్నది. మన్మథోద్రేకముకలవాఁడు చేసిన స్త్రీవర్ణనయైనను, ఎచ్చటనైన నీచభావనూచనలకైన (indications of low sensuality) నవకాశమిచ్చినాఁడా! సౌందర్య వర్ణనమునకుఁగా నీతఁడు గ్రహిం చిన రీతియే (aspect of beauty) వేఱు. ఆసౌందర్య స్వరూప నిరూపణపద్ధతియే క్రొత్తదిగా నుండును. రూపాభిమానిగదా కీచ కుఁడు—ఇఁక నాతని పలుకులనే గమనింతము

"నాకొలువువార కార
న్నా కేశుం గొలుచు నంగనలలో నైనక్
లేకునికి నాకుఁ దెల్లం
బాకొమ్మకు నీడు వోల్ప నరయ్యెడు సుదతుల్"

"గండుమీలకుఁ బుట్టి కామబాణములలోఁ
గలసి యాడెడునట్టి కన్నుఁగవయు
బిసకాండముల శిక్షఁజెరిఁగి లేఁదీఁగల
మెచ్చకయున్నట్టి మృదుకరములు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిగురులతో సంధినేసి యంబుజముల
పైపైనెత్తి చనునట్టి పదతలములు
గలకంఠముల చేతఁ గఱచిన విద్యపీ
ణలకిచ్చునట్టి తిన్ననియొలుంగు
నత్తెఱంగున రేఖయు నవ్విభంబు
గరువచందంబు నమ్మొయి కలికితనము
నట్టిచెన్నును సైరంధ్రి యందెగాక
కలవె యొరులకు నెఱుఁగక పలికి తబల!

ఆమెకన్నుఁగవ కరములు, పదతలములఁ, ఎలుంగు వీనినిమాత్రమే గ్రహించి యామెయాకారమును సౌందర్య స్వరూపమునే వర్ణించినాఁడు. సౌందర్య వర్ణనములో నెలుంగును దాని మాధుర్యమును వర్ణించిన యాంధ్రకవులు చాల తక్కువగా నున్నట్లు కనఁబడును. ఆ సౌందర్య మూర్తియొక్కయు, రేఖ, గరువచందము, కలికితనము, చెన్నునుమాత్రమే, యొంచి ప్రశంసించినాఁడు. ఈరీతి వర్ణనయునపురూపమే. ఆమె సౌందర్యము నాతఁడు భావనాదృష్టితోఁ జూచి, యామె మూర్తియొక్క లావణ్యతేజమును గని యానందించుచున్నట్లు కనఁబడునేగాని, బాహ్య చర్మ చక్షువులతోఁ జూచి వర్ణించుచున్నవాఁడు పలెఁ గానరాఁడు. మఱియు నా యా పదప్రయోగము సంజ్ఞలియాచిత్యమును, దానివలనధ్వనించు భావగరిమను బరికింపుఁడు. కన్నుఁగవ కామబాణములతోఁ గలసియాడునఁట. పదతలములు పైపైనెత్తి చనునఁట, ఎలుంగు వీణియలకు విద్యనిచ్చునఁట. ఇంతేకాక ద్రౌపది యొక్క సౌందర్యస్వరూపమునొక్క భిన్నచ్ఛాయల నెట్లు కనఁబరచినాఁడో! మొదట నామెరేఖ (general features) అవయవ సూక్ష్మ ముఖలక్షణముల నెన్నినాఁడు. పిదప గరువతనము (dignified



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

bearing) పిదప కలికితనము (prettiness), చెన్ను (shining beauty) తిక్కనద్రౌపదిలో నిది యొక విశేషమైన ముఖ్యలక్షణము. దీనిని కీచకునిచేతను గూడ గుర్తింపఁజేసినాఁడు. ఈ సౌందర్య భావచ్ఛాయలను కీచకునిచే గమనింపఁజేయుటచేతనే వాని దుర్విదగ్ధతను సార్థకపఱచుచున్న వాఁడువలె నున్నాఁడు. వీని లక్షణములను గుర్తించుటలో వీనికి మంచి నైదగ్ధ్యమే కలదుగాని యది దుర్వినియోగము చేయఁబడినది. వీనిని కనుఁగొన లేకపోయినదని తలంచినాఁడు గనుకనే సుదేష్ణను 'అబల' యని కీచకుఁడు సంబోధించినాఁడు. "కావున నా యెలనాఁగ నేమి యుపాయంబునైన నన్నుం జేర్పవై తేని కందర్ప దర్పంబున నలందురి వందుదు నన్నాఁడు. కాని 'ప్రాణానయాసిమం' "గతోఽస్మియమసాదనం" అని మూలములోని యత్యుక్తులను తిక్కన మాతనిచేఁ బలికింప లేదు. అప్పుడు సుదేష్ణ యవలంబించిన యుక్తి మార్గమేమియు నుపయోగకారి కాకుండుటచే, నిఁక నీతిమార్గము నవలంబించి ధర్మబోధ చేయఁగడంగినది. పరపతీసంగమమునఁ గల దోషములను జూపి వారింపఁ దలఁచినది. ధర్మమార్గమునఁ జెప్పఁబడెడి దోషముల కాతఁడు లక్ష్యము చేయఁడేమోయని, దీనిఁబలన నాతఁడు బడయఁదలఁచిన సౌఖ్యము సౌఖ్యముకాదని రెండవయుక్తిగాఁ జెప్పినది. సుదేష్ణశీలమునకుఁ గొంత నైచ్యము నాపాదింపఁ దలఁచియే తిక్కన యీమెచే జారపాందును గూర్చి యట్లు పలికించెఁగాని కులాంగన సహజంబగు సంకోచమును సిగ్గును (modesty) వీడి తమ్మునితో నైన నిట్లు పలుకునాయని సందేహము కలుగకమానదు.

అన్నిటికంటె ముఖ్యమగు యుక్తి—ముఖ్యముగా సుదేష్ణ మనమున భయమునుగొల్పి బాధించుచున్న కారణము—మఱియొకటి కలదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అది ద్రౌపది బలవిక్రమసంపన్నులగు గంధర్వులను పతులను గలిగి యుండుట.

"వారలఁదలఁచిన నాచిత్తము, దలఁకెడు నదియేల
నీకుఁ దమ్ముఁడ చెపుమా"

అని యింత నేపటినుండియో జెప్పిన యుక్తుల (arguments) వలనఁ జేలిన ప్రధానోద్దేశమును (central idea) క్రోడీకరించి (sum up) ఫలితార్థమును దేల్చి యనునయ పూర్వకముగా బ్రతిమాలుకొనినది. ఈ యుక్తికల్పనము సంభావణక్రమము నంతయు తిక్కనదే. చిట్టచివరకు బాగుగనచ్చెడి చక్కని లోకోక్తివంటి వాక్యముతో బ్రతిమాలుచు వానిమనస్సును మరల్పయత్నించినది.

"కానితెరువునఁ బోయినఁ గలుగునయ్య
బ్రదుకు, చవి యెంతయైన నపథ్యములకు
వేడ్క చేయుదురయ్య వివేకు లెవ్వి
ధమున నాబుద్ధి వినవయ్య తమక ముడిగి.

ఇక్కడఁగూడ నీతని బ్రతుకు కెట్టిభంగము కలుగునో యనియె యీమె భయము. కాని యీమాటలు వానికి సహింపరానివై నవి. తక్కిన యుక్తులకన్నిటికిని బదులు చెప్పుటకు వీలులేకపోవుట చేతను, దాను బలగర్వితుఁడగుటచేతను దన కనువైన గంధర్వులను గూర్చిన విషయమును మాత్రము గ్రహించి, వారివలన నామెకుఁ గలిగిన భీతిని బాపయత్నించినాఁడు. ఇప్పు డాతనివై ఖరిని తిక్కన "యిట్లని పలికె సుదేష్ణతోడ నతఁడు దుర్ధర్షుఁడై" యని యెంతచక్కఁగా వర్ణించి నాఁడో చూడుఁడు. ఈ యూహ్యత్వ మీతని ప్రతివాక్యమునను నిండి వెల్లివిరియుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"వనితా! యే నొక పల్కు పల్కెదఁ జతుర్వారాశిమధ్యంబునఁ
ఘనబాహాబల మొప్ప నన్ను నెదురంగా నొక్కఁడుం లేమి యె
వ్వనికిం చెల్లముగాదె దానిమగలం వజ్రాహతింగూలు శై
లనికాయంబన మద్భుజాసమదలీలఁ గీటడంగించెదఁ."

ఈపద్యప్రారంభమున 'వనితా' యని యప్పనుగూర్చి చేసిన సంబోధనమునందే యీతని యౌద్ధత్యము వ్యక్తమగుచున్నది. తక్కిన పద్యమున నాతని బలగర్వమును స్పష్టముగుచున్నది. కీచకునియొద్ద యుదాత్తతతోఁ గూడిన గాంభీర్యము లేకపోవుటచేఁ గాబోలు నీసందర్భమున తిక్కన శార్దూలవృత్తమును ప్రయోగింపలేదు. ఇఁక తరువాతిపద్యమున నీతని యౌద్ధత్యము మఱింత వెల్లి విరిసినది. ఇక్కడ నౌద్ధత్యమునకుఁ దోడుగ దనయక్కయం దాతనికిఁ గల చనవునుగూడ నాధారము చేసికొని తన యభీష్టమును నెరవేర్చి, తనకు సహాయము చేసితీరవలయునని పంతముపట్టి బలవంతపెట్టుచున్నవాఁడు వలెఁగ, బ్రతిమాలుచున్నవాఁడు వలెను గూడ పలుకుచున్నాఁడు. నీబుద్ధులు నాకక్కరలేదు. నాపని మాత్రము కొనసాగింపుమని సారాంశము తేల్చినాఁడు.

"బుద్ధులు చెప్పఁబెల్ల నట నోవిడు మెమ్మెయినైన సౌఖ్యసం
సిద్ధి యొనర్పు నాకు నెడనేసినఁ దాపము రూపమాపు నా
వృద్ధియకోరుదేని నవివేకివి నీవని నన్నుఁ బల్కసం
బద్ధములైన వాక్యములు పల్కక వే పిలిపింపు కోమలిఁ."

ఆతిక్కనార్యుని స్వభావోన్మీలనచాతుర్యము, సందర్భానుకూలమును శక్తివంతము (forcible language) నగు పాత్రోచిత భాషా యోజనశక్తి బరికింపుఁడు. మూలములో నీసందర్భమున కీచకుఁడు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుఁడు స్త్రీ స్వభావమునుగూర్చి చెప్పుచు దన యప్పతోడనే యొట్టి యసభ్యములను పలుకులను బలికియున్నాఁడో చూడుఁడు:

"నన శ్వ మనుజానాఞి స్త్రీణాం గుహ్య మను త్తమమ్,
పుత్రంవా కిల పౌత్రంవా భ్రాతరంవా మనస్వినమ్;
రహసీహ నరం దృష్ట్వా నానాగంధవిభూషితమ్,
యోని ముస్వాద్య తే స్త్రీణాం పతీనామపి చ ప్రుతమ్;
నూం నిష్కీర్ష్యానులిప్తాంగం సర్వాభరణభూషితమ్,
నశ మేమ్యతి సైరంధ్రీ మన్మథే నాభిపీడితా."

తిక్కనపాత్రల శీలము, భావ, యుక్తికల్పన మొదలగువానికిని దక్షిణ దేశపాఠమునందలి వానికిని గలభేదమును జూపుటకే యీపద్యము లుదాహరింపఁబడినవి.

"ఇట్లసంబద్ధములైన వాక్యములు పల్కక వే పిలిపింపు కోమలిన్"
అని తన చిరనూభిప్రాయమును దెలిపి యంతటితో నూరకుండలేదు.

"అనుచు దైన్యంబు నొందెడు నాననంబు
తోడ దిగ్గన లేచి యత్తోయజాక్షి
చరణపీఠంబుకడఁ జక్కఁ జాగి మ్రొక్కి."

మూలములో వలె నింతకుఁ బూర్వమే కీచకుఁ డీమెకు మ్రొక్కినట్లుగాఁ జేయుక తిక్కన వీరిసంభాషణ మను క్రమముగాఁ జెంచుకొని వచ్చి తుదినాటి యేనో పలికినపిమ్మటనే, తిక్క మొగముపేసికొని దైన్యంబుతో నవుతో నప్పుడు బలవంతపెట్టుచు నింక నామెకు మారుమాటాడుట కనకాశేమియు నివ్వక దిగ్గన లేచి యామె కాళ్లపైఁ బడునట్లు చేసినాఁడు. సుదేష్ణ యీకార్యమున కొడఁబడుటకు ముఖ్యకారణము భ్రాతృప్రేమయని చూపుటయే తిక్కన యుద్దేశము. కావునన్నే వీ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సహజప్రేమను గూర్చి మొదటినుండియు నాతడు సూచించుచునే వచ్చినాడు. కీచకుడు ద్రౌపదిని లేచి పిచ్చి మొక్కినంటలో తిక్కన చేసిన నాటకాభినయ సూచనము (sign of dramatic action) ఆకథారంగము నంతె పెట్లు మనకన్నులఁ గట్టునటుల చూపుచున్నదో గమనింపుఁడు. ఆతఁ డట్లు మొక్కులతోడనే సుదేష్ణ చిన్నఁబోయి నదఁట. పిదప నిట్లు కార్యనిశ్చేయము చేసినది:

"ఆపల వచ్చు నాపదల కన్నిటి కోర్చి లతాంగిఁ గూర్చి గా
కీవెసమాటలక్ మరలఁ డెన్ని విగంబులఁ జూపి చెప్పినక్
గావలఁడైన వీఁడు దనకార్యము వట్టునె, వీని కెమ్మెయిక్
జావు నిజంబు మన్మథుని శాతశరంబులనైన నక్కటా

ఇక్కడ సుదేష్ణ యాంతరంగికోద్దేశములను (motives for future action) కవి బయలుపెట్టినాఁడు. మూలమున నిట్టికార్యాలోచనము, కార్యవిమర్శనము, నిశ్చేయము, నేమియు లేవు. పైఁగా మూలములో వీడు పు మొదలు పెట్టినటఁట. ఆ సుదేష్ణ తెనుఁగువారి సుదేష్ణవలె గడుసరి కాదు. మొదట నీవిమయమున జోక్యమే కలుగఁజేసికొనని చెప్పి నది ("నైనాం వక్తు మిహోత్సహే".) కాని కీచకుఁడు బలవంత పెట్టులచే

"ఏవ ముక్తా సుదేష్ణాతు శోకేనాభిప్రపీడితా,
ఆహో దుఃఖ మహో కృచ్ఛ మహో పాపమితిస్మహ.
ప్రారుద ద్భృశదుఃఖార్తా విపాకం తస్య వీక్ష్య సా,
పాతాశేషు పతత్యేవ విలపన్ బడబాముఖే;
అకర్తవ్యే హి మాం పాపే నియుంక్తసి నరాధమ."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొంత యేమి పేడిచినపిచపు (ఆకర్తవ్యమున నియోగించుచున్నంబులపు 'నరాశనా' యని తిట్టినది)

"వినితార్థా కరిష్యామి తుష్టో భవ కులక్షయే,
గచ్ఛ శీఘ్రమితస్త్వంహి స్వమేవభవనం శుభమ్"

అని యప్లే చేసెన నింటికిఁ బొమ్మనిచెప్పి పంపివేసినది.

మొత్తముమీఁద కథయొక్కటియే యైనను—జగత్ప్రసిద్ధమైన్నదే యైనను—ఆయాపాత్రల యుద్దేశములను, స్వభావములను, కృత్యములను వ్యక్తపఱచి ప్రదర్శించుటలో (Presentation), తిక్కన యవలంబించుమార్గము వేఱుగా నుండును; స్వతంత్రమైనదిగా నుండును; రమ్యతరంబై యుండును. సుదేష్ణకుఁ గల భ్రాతృప్రేమయు, నాతని కామెయందుఁ గల చనవును తిక్కన రమ్యతరంబుగఁ బోషించి యీకథానందర్భమున కొక క్రొత్త రుచి కల్పించినాఁడు. వీఁడెన్ని మాటలను జెప్పినను వినువాఁడు కాఁడు. మన్మథుని శాతశరంబులసైన వీఁడు చావనలసినవాఁడె యని విచారముచే సందేహము లేకయే నిశ్చయించినది. ఈకారణముచే నీతఁడు చావకుండఁ దా నెట్లైనఁ గాపాడినచో, నావల నెచ్చు నాపనల విషయమై తగువాతఁ జూచుకొందముగాక యని తలఁచినట్లున్నది. ఈతఁడు చాటుకొనిన పరాక్రమాతిశయమును బట్టి యొకవేళ నాగంధర్వుల నీతఁడే చంపివేసి ద్రౌపదిని దక్కించుకొనకూడదా యనియుఁ దలంచియుండును. అనునిట్టి యామె యాంతరంగిక భావముల నీమాటలలో తిక్కన ధ్వనింపఁజేయుచున్నాఁడు.

ఇట్లు తలపోసి చరణపీఠంబు కడఁ జాఁగియున్నతమ్మని నల్లనెత్తి యాతని యంచలి ప్రేముచేతను, జాలిచేతను క్రమ్మికొనివచ్చి క్రొంచెకు జాఱిపోవుచున్న కన్నీళ్లను కనుఁగవలో మ్రింగికొనుచు నామె



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధీరత్వమునకు లోపము రాకుండ నాపివేసినది. సంస్కృతమునందలి సుదేష్ణ 'ప్రారుదత్ భృశేదుఃఖార్తా' మిగుల దుఃఖించిన ట్లున్నది. ఎందుకనిఁ "విపాకం తస్య వీక్ష్య" - ఆతని విపాకమును జూచి యీతఁడు ఘోరనరకమునఁ బడనున్నాఁడని తెలఁచి—అనఁగా నీతని లోకాంతరాపత్తిని గూర్చియై యున్నది. కాని యీమె కిక్కడ దుఃఖమునకుఁ గారణ మొకవేళ గంధర్వ లీతని జంపుదురేమో యని. గంధర్వులతి క్తిని గూర్చి తనకుఁగల భీతిని వెల్లడించి వారింపనెంచినను, ఆతఁడు పెద్దానిని లక్ష్యపెట్టువాఁడు కాఁడని. ఇట్టిస్థితిలో నాతఁడు దైన్యముతోఁ దనకాళ్లపైఁ బడుటను జూచి, ప్రేమానురాగములతోఁ గూడిన యీమె హృదయము కరఁగి జాలిచే కన్నీళ్లు వచ్చినవి. వాని నాఁపుకొని, దీనుఁడైయున్న యాతిని నిట్లు హెచ్చరించి ధైర్యము పలికినది:

"ఇంత దలర నేల యొమ్మెయినైనను
గొమ్మ నలవరించి కూర్చుటరుదె
యుమ్మలంబు చక్కఁ యాగఁటఁగోడ నీ
వేగు మిసలవలవ దింక నిచట."

తమ్మునికిఁ బ్రాణభయ మేనాఁ గలుగునేమో యని సంకోచించుచుండెనే గాని, కొమ్మ నలవరించి కూర్చుట సుదేష్ణ కొక గొప్ప పని కాదు. ఆచాతుర్య మామెయొద్దఁ గలదు. కావున నిప్పుడు కార్యభారమంతయుఁ దనపై వైచికొని యాతిని నూరడించి యింటికిఁ బొమ్మన్నది. ఆమె యూరడించు వైఖరిని (tone) గమనింపుఁడు. ఎంత యాత్మవిశ్వాసము ఉత్సాహము చూపుచున్నదో. అనంతర కర్తవ్యమును గూడఁ దెలిపినది:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఆసవమునకని నీగు ని
వాసమునకు దినములో నవశ్యంబును నే
నాసుచతిం బుత్తెంతు ని
జాసక్తి ఫలింప సలుపు మభిమతకేళిన్."

మూలములోనున్న 'సురా మన్నం చకారయ'—సుర, అన్నము, మధు మాంసాదులన్నిటిని తిక్కన నెలిపెట్టినాడు. ద్రౌపదిని లోబఱచు కొనుటను గూర్చియు మూలమున లేకపోగనకంటె భిన్నముగనే యున్నది.

"తత్ర సంప్రేషితా మేనాం విజనే నిరవగ్రహే,
సాంత్వయేథా యథాన్యాయం యది సామ సహిష్యతి;
సమ్యక్కృతే మిదం సర్వం శేష మత్రానుచింతయ."

ద్రౌపది లోబడుట సుసాధ్యము కాదను సూచన యిందుఁ గలదు. తెలుఁగు సులో సుదేష్ణ "నిజాసక్తిఫలింప సలుపు మభిమతకేళిన్" అని యాతని కోరిక సులభముగా నెఱవేఱునని చెప్పఁగడంగి నట్లున్నది. మఱియుఁ గీచకుని యాసక్తి యీమె సంప్రార్థనంగీకారమును బడసినదిగా నూహించుచున్నట్లున్నది.

తిక్కన రచనలోని సుదేష్ణయొక్క గడుసుఁదనము చాతుర్యమును ద్రౌపదిని కీచకునింటికిఁ బంపు సందర్భమున మఱింత బాగుగఁ గనఁబడును. తమ్మునిసమాధానపఱచి పంపి,సిదపఁ బాంచాలిని రావించి సుదేష్ణ 'తృష్ణ భావించుచు' పలికినది. ఏమి యాతిక్కనార్యుని రూపసంపాదనసొంపు (picturesque description)! ఈయభినయ సూచనచే ముందు చెప్పఁబోవు మాటల కొట్టి యాచిత్యము, కల్పించినాఁడో చూడుఁడు. 'భావించుచు' అనుపద మెంతగంభీరమైనది. తృష్ణ కలిగిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట్లుగాఁ దలంచుకొని యాలోనితలంపున కనుగుణంబులగు ముఖజభ్రు, చేష్టాదులచే (facial expression and actions) దానిని వెలిపుచుచు—అనఁగా నిజముగా లేకున్నను, ఆమెకు తృష్ణగలిగినదని యాకారచేష్టాదుల చేతనే చూచువారు తెలిసికొనులాగున నభినయించుచు—ద్రౌపదితో నెంతి యనునయపూర్వకముగా, నెంతస్నేహభావముతోఁ చనవుతోఁ బలుకుచున్నదో చూడుఁడు:

"ఒదవెడు తృష్ణ పెల్లిచమున
వదనము వెలునట్లు నట్టె వాసితరాజ
న్మదిరారస మానఁగ నా
హృదయంబున వేడ్క— యొసకమెసఁగెడు తరుణీ.

"కీచకుని యింట నెప్పుడు
వాచవియగు బహువిధముల వారుణి గలుగన్
వే చని యనటికిఁ గొనిర
మ్మా చూతిము గాని నీగమనవేగంబున్."

ఇచ్చటఁ దనకు తృషాతిశయముచేఁ గలిగిన యాశ్చర్యకతయే ప్రధానకారణముగాఁ గనఁబఱచుచు బంపఁదలఁచినదేగాని, మూలములో వలె తన యధికారము, బలవంతము, పట్టుదలయునే కారణముగాఁ గనపఱుపలేదు. తనకుఁ గలిగిన బాధను తొలఁగింపుమని వేఁడికొనినట్లుగాఁ జెప్పుటచే ద్రౌపది యామెను ప్రతిఘటింప నోరెత్తలేకుండఁజేసినది. నిజముగ నప్రధానమగు నీవిషయమునకుఁ బ్రాధాన్యము కలుగఁజేసి-తనకుఁ గలిగినదన్న తృష్ణను, దానిమూలమునసైన వేగిరపాటును, మాటుగాఁజేసి, ద్రౌపదిని సీఁకునింటికిఁ బంపుటయను విషయమును కప్పిపుచ్చినది. "వేచని కొనిరమ్మా చూతిము గాని నీగమనవేగంబున్"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని (నిత్యవ్యవహారమునఁ బ్రయోగించెడి జాతీయము నెంతకో క్తికుశల ముగ తిక్కన ప్రయోగించినాఁడో చూడుఁడు.) ఆమె యంతఃపురా తురముతో, అంతఃచనవుతో, నంతఃప్రశంసాపూర్వకముగ, నంతర్భాధప డుచు, వేగిరపడుచు చెప్పిన ట్లుండుటచే, ద్రౌపది కీవిషయమువఁ బ్రవ ర్తించుటా, మానుటా యనునివిషయమును సూచ్యి యాలోచించుటకైన నెడ మీయఁకుండఁ జేయనలయునని తలంచినట్లున్నది. తనవాక్చాతుర్య ముచే సుదేష్ణ యిచ్చట కల్పించిన గమనవేగపరీక్షకై పునఃప ద్రౌపది దృష్టి నాకర్షించుటచే నామెయుఁ గీచకునింటికిఁ బోవుటలోఁ గల భయ ము మాటునఁ దాఁగిపోవలసినదే! మూలములోఁ సుదేష్ణవాక్యముల కీయొడుపు అందము లేనేలేదు.

"తితి సైన్ధ్రి మాహూయ సుదేష్ణా వాక్య మబ్రవీత్,
గచ్ఛ సైరంధ్రి మత్ప్రీత్యా కీచకస్య నివేశనమ్;
సురా మానయ సుశ్రోణి తృషి తాహం విలాసిని."

అని మాత్రమే యున్నది. తాత్పర్యార్థం బొక్కఁబోయినను మూలశ్లో కిమూలకును, తిక్కనార్యుని పద్యమూలకును భావప్రదర్శన చాతుర్య మునను (skill in the method of imaginative presentation) దానివలనఁ గలిగిన మనోజ్ఞత్వమునను (impressiveness) ఎంతోవ్య త్యాసముగపడుచున్నది.

"అనవుడు" ఆమెమాటలను విన్నద్రౌపది విమనస్థితి యెట్లు వర్ణించినాఁడో చూడుఁడు:

"ఉల్లము ఝల్లడిల్లఁ దనువుద్దత ఘర్మజలంబుఁ దాల్చుచుఁ
డిల్లపడంగ నా కిది గడింది విచారము పుట్టె నందుఁ బో
నోల్ల ననంగరా దచటి కూరక పోవఁగరాదు సేర్పు సం
ధిల్లఁగఁ దీనిఁ బాపికొను దీమస మెట్టిదియొక్కొ దైవమా."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుదేష్ణ యతిగడుసుదనముతోఁ దెచ్చిపెట్టిన విషమస్థితికిఁ దల్లడిల్లిన చైనను సుదేష్ణకంటె నెక్కుడు సహజధైర్య గాంభీర్యములు కలది గావున ద్రౌపది నేర్పుతోఁ నీసంకటమును బాపుకొను మార్గము నారయ సమకట్టినది. మూలములో నిటులుగా వెంటనే

"అబ్రవీత్ శోక సంతప్తా నాహం తత్ర వ్రజామి వై"

అని నే నచ్చటికిఁ బోవనని కేవలము భీరువులాసన చెప్పినట్లున్నది. తిక్కన యిచ్చట నొక సంకటస్థితి (conflict) ని దెచ్చిపెట్టి, ద్రౌపది యీసంకటమున నెట్టిసేర్పుతోఁ బ్రవర్తించినదో, యీమె నిర్వహించిన పని తన గౌరవస్థితికిఁ దగినది కాదని స్నేహపూర్వకముగనే—కీచకునివలనఁ దనకుఁ గల భయమును గూర్చి యెత్తకయే—సతురగంభీరములగు వాక్కులచే నాత్మగౌరవమును నిలుపుకొనుటఁ కెట్లుయత్నించినదో చూపినాఁడు. తాను సప్రథవృత్తితో బహుమానపాత్రమై, బహుమాన తత్పరతఁజరింపుచుఁ దనయోగ్యతకుఁ దగినపనులఁ జేయుటకుఁ గానుండెనేగాని, దుష్కృత్పరివార యోగ్యపరిచారము చేయుటకుఁ గావని చెప్పి దానికిఁ దగినవారిని పంపుమని కోరినది. అని యింక ననునయపూర్వకముగానే

"అతివ తగునమ్మ నీగృహా
మతి నిర్మల చరిత్ర భరిత మని యీ యొడమ
త్పతుల యసన్నిధినై నను
మతి నూఱడి యున్న చోట మన్ననఁ దప్పన్."

నీయిల్లు నిర్మలచరితభరితమని తలంచి నీయండఁ జేరినట్టి సాధువుల కేయపాయమును రాకుండఁ గాపాడవలెఁ గాని, వారి కేదైన నపాయము కలిగినచో నీకు నింద కలుగదా యని తనకొఱకే గాక, యీమెహితవును గోరి చెప్పినట్లుగా పలికినది. అట్లు హితవు గఱపి, "మొదటనే నీచములను



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పనులకు నేఁ జాలకునికిఁ జెప్పికదా ప్రవేశించితిని. నన్నట్టిపనులకుఁ బనుపఁదగునా"యని వెనుకఁ దాను చెప్పినమాటలను జ్ఞాపకముచేసి యొత్తి సొడ్డిచినది.

"యెవ్వరేని యింటి కెద్దియేఁ గొకటికి
నన్నుఁబంపఁ దగునె నాఁడ నిన్ను
గొలుచునెడ నసుజ్ఞ గొనని నీచములకు
పనుల కేను జాలకునికిఁ జెప్పి

ఇట్టి సందర్భములలో తిక్కనార్యుఁడు వెనుకటి పదములనే సరిగానువదించుచుండును. వెనుక నిట్లే పలికినది.

"నీచములయ్యెడు పనులకు
నాచాలమి యెటఁగి మన్ననకుఁ బాత్రముగా
నీచిత్తంబున గైకొని
యాచారము దప్పకుండ నరయుమనన్నన్."

సుదేష్ణతో ద్రౌపది చెప్పినమాటలు, ఆమె వాదము కేవలము వ్యర్థముకాలేదు. వీనిని విని సుదేష్ణ తానట్లు ద్రౌపదిని నియోగించుటయందలి యసుచితమున కనయము శంకించినదఁట. కాని తాను చేయున దనుచితకార్యమే యని తెలిసికొనియుఁ దమ్మునియందలిప్రేమచే

"...లతాంగి మదిం ద
మ్ముని బలవంతఁ దలఁచియి
ట్లనియెం బాంచాలితోడ సాదరవృత్తిన్."

ఇప్పుడైనను సుదేష్ణకుఁ గోపము వచ్చినట్లు తిక్కన నూహింపలేదు. మూలములో (దక్షిణదేశపాఠములో)



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఏవ ముక్తాతు పాంచాల్యా దైవయోగేన కైకయీ,
తాం విరాటస్య మహిషీ కృష్ణా భూయోఽన్వశాసత;
కీచకంచైవ గచ్ఛ త్వం బలాత్కారేణ చోదితా,
నాస్తి మేఽన్యా త్వయా తుల్యా సా త్వం శీఘ్రతరం వ్రజ."
అవశ్యం త్వేవ గన్తవ్యం కిమర్థంవా విచక్షసి,
ఉక్త్వా చైనాం బలాచ్చైవ వినియుజ్య ప్రభుశ్చైత్రం"

అని కోపముతో బలత్కారముగా బంపినట్లున్నది. బం. పరి. వారి పాఠములోమాత్ర మిదేమియు లేదు.

"సుదేష్ణోవాచ"

"నైవ త్వాం జాతు హింస్యాల్ల ఇత స్సంప్రేషితాం మయా,
ఇత్యస్యాఃప్రదదౌ కాంస్యం సోపదానం హిరణ్మయమ్."

అని మాత్రమే యున్నది. ఇక్కడమాత్ర కోపము తెచ్చిపోని బలవంతముచే పంపినట్లు లేదు. తెలుగు భారతములోని సుదేష్ణ 'సావరవృత్తితో' ద్రౌపదిని 'సఖీ'యని సంబోధించి యొట్లింకను చనకార్యమును సాధించుకొనుటకు యత్నించుచున్నట్లు మాత్రముండదు. "ఇంత పలర నేల యెమ్మెయిన్నైనను గొమ్మ నలవరించి కూర్చు టరుదె" యని యిదివఱకే యామె నెట్లో యొప్పించి పంపించుట దనకు సుసాధ్యమేయనియు, దన కట్టి నైపుణ్యము కలదనియుఁ జెప్పనే చెప్పినది. కావునఁ దా నిష్పాడనుచిత్తమునకు శంకించియు బుద్ధిపూర్వకముగఁ బేయుచున్నదే గావున, తనకార్యము నెట్లయినను సాధించుకొనుట కనునయమార్గమునే యవలంబించినది. ద్రౌపది స్థితి నెఱిఁగినదైనను తమ్మునియెడల ప్రేమాతిశయమున ననుచితకార్యమునకైన వెనదీయు లేదు. తిక్కన మొదటి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుండియు సుదేష్ణను విశేషముగ భాగ్యప్రసాదకులదానినిగా సూచించుచు నామె నతి ప్రజ్ఞావంతురాలను ధూర్తగా (a clever and talented rogue) జేసినాడను. చూడుడు, ద్రౌపది కిమెచెప్పిన ప్రత్యుత్తరమునందే యిది స్పష్టము:

"అక్కట నేను నేర్పడి యాసెడి యాసవ మర్థిజేర నొం
డొక్కనికృష్టఁ బంచుటకు నోపక చెప్పిన దీని నీవు గో
సెక్కఁగఁ జేసి నిన్ను నతిహీనవిధాననియుక్తఁ జేతగా
నిక్కను యుమ్మలించి తిది సెయ్యమతియ్యము కల్మిరే సఖీ."

తనను సమర్థించుకొనుటే గాక మరల ద్రౌపదిపైననే నేరము మోపుచున్నది. నీయందలి గౌరవముచేతనే నిన్నీపనికి నియోగించినది. ఈమాత్రము దానికి గల్లంతుచేయుట స్నేహధర్మమా యని స్నేహభావము నూతగాఁగొని వాదింపఁ దొడంగినది. ఎవ్వరేనియింటి కొద్దియే నొకటికిఁ బంపఁదగునా యని ద్రౌపది యనఁగా, అడిలాఁతియిల్లగునఁగని వా రెవరు, నీగౌరవము పెంపుమగూర్చి యందఱితోను నెల్లప్పుడు చెప్పుచునే యుందురుగదా యని యన్నింటికి నన్ని ప్రతియుక్తులుఁ బన్ని బదులుచెప్పి, యింక నసేకభంగుల్ప్రార్థించి సాదరముగను, స్నేహముగనే దనకార్యమును సాధించుకొన యత్నించినది. ద్రౌపది యుక్తులేమియు నామె యొద్ద పనికివచ్చినవి కావు. ఆమెకుఁ జిత్తంబున "నింక పెద్ద పెనంగఁ జనదీయమతోడ" ననువిచారము పుట్టెను. విధిలేక, ఆమెతో వాదింపలేక, కాపనుటకు సందులేక ద్రౌపది కీచకునింటికిఁబోవ స్వయముగా నంగీకరింపవలసి వచ్చినది. మన మురియాడుచుండ ననుమానముతోడనే యామె దనయంగీకారమును దెలిపిన వెంటనే సుదేష్ణ తాను సామముచేతనే గెలిచితిని గదా యని హర్ష



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముచేసుప్పొంగుచు' కాంచనచమకముఁ జెచ్చి యందిచ్చినది. మూలము. లోని నిర్జీవంబగు కథకును అత్యంత మనోజ్ఞంబగు నీదృశ్యోంబునకు నెంత భేదము కలదో పరికింపుఁడు.

ద్రౌపది నెట్లయినఁ దమ్మునింటికిఁ బంపుటకుఁ గాఁ బన్నిన పన్నుగడలు, ఎత్తిన యెత్తులు, చేసిన దొంగప్రార్థనలు, ప్రతిమాలుటలు. నట్లుండ, పిదప కీచకునిచే త్రోపులఁబడి, విరటుని సభికులఁ బోయి, యందును దనమొఱ యాలకించు వారిఁ గానక తిరిగి తనయింటికి వచ్చిన ద్రౌపది నోదార్చుటలో నామెచూపిన శాత్యమును (roguery) బరికింపుఁడు. తిరిగివచ్చు ద్రౌపదియే తనచి త్తంబున సుదేష్ణను గూర్చియు, నామె చర్యలనుగూర్చియుఁ దలపోయుచు, నామె 'జంతె'యని పలుకుచు నామె స్వభావమును జక్కఁగా వివరించినది.

"న న్నిటు లాదురాత్మ సదనంబునకుం జను మన్న జంతకే
బన్నము లన్నియుం దెలియఁ బల్కఁదగాక" యని తలంచి యామె యొద్ద కార్తయై పోయినది. ఆర్తయై పోవునప్పటి యామె రీతిని, పిదప సుదేష్ణ బూటకములను నెంత స్వాభావికముగా, సందర్భానుకూలముగా వర్ణించి యాపాత్రలను చిత్రీకరము చేయుచున్నాఁడో చూడుఁడు:

"కన్నుల బాష్పపూరములు గ్రమ్మఁగ మోమున దైన్య మొందఁగా
నన్నలినాక్షి తోట్రిలుచు నంగము దూల సుదేష్ణపాలికిన్"
జనుటయు, నప్పుడు పరమధూర్తయగు నాసుదేష్ణయు
"చనిన నయ్యెలనాఁగయు సంభ్రమంబు
దెచ్చికొని తా నెఱుంగని తెఱఁగు దాల్చి
శాత్యమున నుమ్మలించి పాంచాలితోడ
నెలుఁగు వేఱొకభంగిగా నిట్టు లనియె."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇచ్చట పాత్రోచితముగ ఘనుహర్చిన చిత్రోన్మీలనసామగ్రి కంత కును మూలమున "విరాటస్య నుహిషీ శాక్ష్యమాస్థితా" యని యొక్క మాటమాత్రమే యున్నది.

దక్షిణదేశపాఠములో పాంశు కుంఠితసర్వాంగియై యాసభనుండి వెడలి పోయినవని చెప్పఁబడి యున్నదే గాని, తెలుఁగులోవలె సుదేష్ణ యామె నిట్లు వర్ణించినట్లు లేదు. ఎలుఁగు వేత్రోకభంగిగాఁ జేసి తన కామెయెడల గల యత్యంతాదరమును దెలుపుచున్నదివలెనే సుదే ష్ణయే యిట్లు వర్ణించుట యూఁజంత' కెంతయుఁ దగియేయున్నది. ఈవర్ణ ననును సుదేష్ణచే బేయించుటలో తిక్కన యెట్టికళాచాతుర్యమును జూపినాఁడో గమనింపుఁడు. ఇచ్చటఁగూడ 'నామె చెన్నుతొయుఁగు ట'ను, వదనముచిన్నఁబోవుట, కనుగవ విన్ననగుట, కురు లొప్పుగందుట లనే వర్ణించినాఁడు.

"ధరణీపరాగంబు వొరసి ధూసరితమై
చేడియ నీ మేను చెన్నుఁ దలఁగెఁ
జిత్తంబు తలపోతఁ జేడ్పాటు సాదవినఁ
జెలువ నీసైమ్మోము చిన్నఁబోయెఁ
గన్నీరు నట్టోడి కాంతి యెంతెయుఁ గుంది
వెలఁది నీకనుగవ విన్ననయ్యె
ప్రస్వేదమునఁ దోఁగి ఫాలంబుతో నంటి
యుగ్మలి నీ కురు లొప్పు గంచె."

మోము చిన్నఁబోవుటకు "జిత్తంబుతలపోతఁ జేడ్పాటు సాదవుట" కారణముగాఁ జెప్పుచు, నాంతరంగిక వృత్తులకును బాహ్యాకారమునకును గల పొందికను జూపినాఁడు. ఆమెయనోవ్యథ యామె యాకారము



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నందు, ముఖవైఖరియందును బ్రతిబింబించుండెనని సూచించినాఁడు. ఇచ్చట సుదేష్ణచే జేయించిన ద్రౌపది యాకారవర్ణనమునకుఁ దగినట్లుగనే, సింహబలునిచే భంగపాటుపడి దైన్యంబు నొంది విరటుని సభ కేఁగుచుండిన ద్రౌపదిని తిక్కన యెట్లు వర్ణించినాఁడో చూడుఁడు. అచ్చటను నామె మేదినీదేవుతోఁ గూడిన మేను. ఇచ్చటి ముఖమునకు బదులుగా, వేడిగాఁప్పనిసుడ్చు నాసిక, అశ్రుకణములతోఁగూడిన కన్నుగవ, నెమ్మొగమున నెరసిన కుసుములు—ఈనాలుగింటిచే వర్ణించియామె దైన్యస్వరూపమును మనకన్నులయెదుట పెట్టినాఁడు. ఎట్టి లలితములు, హృద్యములు నగు నుపమానములతో వర్ణించినాఁడో చూడుఁడు. తిక్కనకు చెందిన సౌందర్యమును వర్ణించులలో నత్యాసక్తియున్నట్లగపడును. మఱియుఁ దానట్లన్నట్ల వర్ణించి; యారూపమట్లే యున్నది గదా, చూచినారా, సుదేష్ణకుఁగూడ నట్లే కనఁబడినది, యని మనకుఁ దెలుపువాఁడుఁబోలె, నామెచే నారూపము నట్లే వర్ణింపఁజేసినాఁడు. పూర్వోత్తరసందర్భములలో నాతఁడు కల్పించుసౌందర్య, ఆ సౌందర్యను జూపులలోఁబహించు జాగరూకతయాతనిపరిణతకళాసౌభాగ్యమును నేనోళ్ల చాటుచుండును. ఆవర్ణననుగూడ నిటట్లు పొందుపఱుపక తీరదు:

"ఎలదీఁగఁ గప్పిన లలితపరాగంబు
క్రియ మేన మేదినీరేణు కొప్పఁ
జంపకంబున నవసౌరభం బెసఁగెడు
కరణి నాసిక వేడి గాఁప్పనిగుడఁ
దోయజదళముల తుది మించు దొరఁగెడు
గతిఁ గన్నుఁగవ నశ్రుకణము లురల
నిందుబింబమునీఁది కందు చందంబునఁ
గురులు నెమ్మొగమున నెరసియుండ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సర్వజనమ్మన్యయైన పాంచాలి సింహ
బలునిచే నిర్విఘ్నంబున భంగపాటు

చనకు నచ్చిన సౌఖ్యమూ ధైర్య మొండి
యర్జునుని సభఁ జేర నరుగుటయును."

ఇట్లొచ్చటి యథాస్థితినిర్ణింపఁబడి యుండఁగా, మఱొకింతసేపటికి, అనఁగా నీమె విరటుని సభనుండి బయలువెడలి నడిచి సుదేష్ణయొద్దకుఁ బోవునప్పటి కీమె యీకార మేస్థితిలోనికి వచ్చియుండునో, నచ్చియున్నదో, నక్కఁగ నిర్ణింపఁబడినది. మొదట మేన మేదినీరేణువును, నాసిక గాఢ్పులు నిసుడుచు, కన్నులఁగననుండి యశ్రులురలుచు; పురులు చెదరియు నుండఁగా, సుదేష్ణ చూచునప్పటి కాస్థితి వలనఁ గలిగిన శ్లేష్మకముగా — లేదా, అట్టిస్థితిలో నామె యొండలో నడిచి వచ్చుటవలని శ్లేష్మకముగా — భూసంరక్తమైన మేను చెన్నుదటఁగినది. మోము చిన్నఁబోయినది. అప్పుడు కన్నులనుండి యశ్రువులు కారుచుండ నిప్పుడా కన్నీటి కాలువలచే కనుఁగవ విన్నపైనది. అప్పుడు చెదరియున్న పురులు ఇప్పుడు చెసటచే ఫాలంబుతో నంటికొని పోవుటచే నొప్పుగంధయున్నవి. ఇట్లీ పూర్వోత్తరసంచర్భములపఁ బొందికఁ గల్పించుటలో నీ తిక్క-నార్యుని శక్తి యనితరసాధారణంబు. ఉత్తరను గూర్చిన సౌందర్యవర్ణనములోఁగూడ, మొదట బృహన్నలయొద్ద విద్యుఁగఱచుటపఁగా నొప్పఁజెప్పఁబడిన కాలమునందలి యామె కలికితనమునపను సుమారొక సంవత్సరము గడచినపిదప బృహన్నలను సారథిగాఁ గైకొనుమని చెప్పుటకై యీమె పోవుసందర్భమున వర్ణించిన యామె శ్రేష్ఠలావణ్యస్థితికిని భేదము చూపి, కాలగతిని బట్టి యామె యవయవనూత్నకాంతియందు, లావణ్యమునందు నెట్టిమార్పులు గలిగినవో నూచించినాఁడు. లోఁతునపు దిగినకొలఁది నీ తిక్క-నార్యుని కళాసౌందర్య వాచాశిలో నూతన రత్నములు దొరపుచునే యుండునట్లు తోఁచుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అట్లు రహస్యమొద్దకు వేసిన ద్రౌపది సైన్యస్వగోపమును వర్ణించి,

"నీదికారణమున నెవ్వ రెచ్చోటి నీ
కేమి కీడొనర్చి రెట్టిపాటి
సాహసికులో వారిం జంపుదు నొప్పును
భంగపఱతు నిముసములోపుం జెఱుపు."

అని పలికినది. ఈపలుకులలోని యంత్యనియతి నూనె తెచ్చికోలుసంభ్రమమునకును, కార్యమునకు నెంత తగియున్నవో చూడుఁడు. పిమ్మట ద్రౌపది చెప్పిన ప్రత్యుత్తరమును, సుదేష్ణయొడబాటును బరికించిన నీమె స్వభావ మింకను వ్యక్తము కాఁ గలదు. ద్రౌపది నీ నెఱిఁగియు నెఱుంగని భావించిన నింక నేమని పలుకఁగలదాన నైనను వినుమని వెనుక జరిగిన వంటయు సూక్ష్మముగ నొక్క-పద్యములోఁ దెలిపినది:

"నను నీ వప్పుడు సూతపుందిరమున న్మజ్జంబుఁ జెమ్మన్నఁ బో
యిన నాతం డటనీతి నేనినను జే యీ- చేసు మత్సైన్యనీ
రుని యాస్థానము దిక్కు- వేచిననఁ నచ్చోఁ దీనకోపంబుఁ-
వెనుకం గూడఁగముట్టి పట్టికొని రమ్మం బల్కు- లింకేటికిఁ-."

ఈపద్యం బెట్లు పరుగులిడుచు వినక్షిప్త కథాంశమును క్లుప్తముగా (concisely), సరళముగా(Simply), సున్నక్తముగనట్లుగా(clearly), మనమున నాటునట్లుగా (impressively) చెప్పుచున్నదో గమనింపుఁడు. పిదప సుదేష్ణ యొడబాటు స్వభావమునకుఁ దగియే యున్నది. ఆక్షణమునసే కీచకుని పండిత్రుఁ జేసి యీమె కాశ్లాఘ సొనర్చినట్లు. ఈ యసత్యసంవాదిని భూస్థి- యొట్టిదో పాంచుసుత వల్లభుఁడు తెలియును. కావున దాని "నాలమచేసి" లగినట్లే సమాధానము చెప్పినది:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"నీ వింత యలుగ నేటికి
నావంతయుఁ బౌరజన మనఃఖేదము నొ
క్కొ–నంత ద్రిక్కఁ–కుండఁ గ
లానంతులు మత్పతులు గలరు పగఁ దీర్పఁ."

నీ వేమియు కోపగింప నక్క–అలేదు. కీచకుని దండింప నక్క–అయు లేదు. నాపతులే యాపని చేయఁగల రన్నది. నీవు పూనుకొనినను నావంత దీరు ననుట నిశ్చేయము లేదు గాని వారు నామనఃఖేదము నావంత ద్రిక్క–కుండఁ దీర్చెద రన్నది. తనవంతనే గాఁదట: పౌరజనమనఃఖేద మునుగూడ నొక్కొ–నంతయుఁ ద్రిక్క–కుండఁ దీర్తురని చెప్పినది. దీనిని బట్టి ద్రౌపదిని ఎలెనే పురస్త్రీలను గూడ బాధించుచుండుటచే గాఁబోలు, పౌరజనులకుఁగూడ గీచకుఁ డత్యంతకంటకుఁ డై యుండె ననియు, నింతకాలము నుండియుఁ బలగర్వితుఁడు, దండనాథుఁడు నై, రాజనకు మఱంది యగుటచే పౌరుఁ లేమియుఁ జేయ లేక యాతని బాధ లను సహించుచుండిరనియు తిక్కన సూచించినవా ఁ డైనాఁడు. ద్రౌపది విరటుని యెదుటఁబడి మొఱవెట్టినప్పుడే

"విరటుఁ డుల్లమున నక్క–టికం బొలయంగ నంగనం
గనుఁగొని కీచకుం గినియఁగాఁదనుసత్వము లేమిఁబేసి సాం
త్వనములు పల్కి– రోషభరితస్థితిఁ గంపితయూ రిత్తియై యా
తనిమదికుందువాపి"

యెట్లో యాతని నావలకుఁ బంపివేసిన వా డయ్యెను. అట్లంద ఱుఁ జూడఁగా నచట నమ్మోయి నాద్రౌపది ననిందితశీల నాకీచకుం డెందును సెట్టి యంగనల నెవ్వరుఁ జేయని యట్లు చేయఁగా, విరటుఁడు గాని, తత్సభవారు గాని యేమియు ననలేకపోయి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నప్ప కితర సామాన్య పౌరజనుల స్థితినిగూర్చి చెప్పెడి దేమున్నది? దీనివలన విరటుఁ డెంతపఱకుఁ గీచకుని బాహుబలముపై నాధార పడియుండెనో వ్యక్తమగుచున్నది. ఇక్కడ తిక్కన కీచకవధను గూర్చిన కథలో నొకక్రొత్త విషయమును బ్రవేశపెట్టినాఁడు. నూతనోద్దేశ (motive) కల్పనము చేసినాఁడు. ఈ ద్రౌపది చెప్పిన మాటలచే కీచకుఁడొక్క ద్రౌపదినెగాక, ఇంతకుఁ బూర్వ మనేకులగు పౌరజనులను గూడ బాధలు పెట్టుచు పౌరజనకంటకుఁడు గూడ నైయున్నాఁడని తెలియుచుండుటచే, నీ కీచకవధకు సన్నిహితకారణము ద్రౌపదియే యైనను, దీనిమూలమున నా పౌరజనుల కందఱకు నత్యంతోపకారము మనుచున్నట్లు వ్యక్తమైనది. దీనిమూలముగా భీముని కృత్యమున కొకవిధమగు ఘనత కూడ కలుగుచున్నది. తము కుపకారకులైన బ్రాహ్మణ కుటుంబమునకుఁ బ్రత్యుపకారము చేయుటయే సన్నిహితకారణముగా, బకాసురునిఁ జంపి యేకచక్ర పురవాసుల కందఱికి మహోపకారముం జేసినట్లే, యిచ్చటను ద్రౌపదీ పరాభవ పరిమార్జనము కారణముగా విరాటపౌరుల కుపకారము చేసినవాఁ డైనాఁడు. ఒక్కమాటచే తిక్కన యెట్టి మహద్విశేషమును సాధించినాఁడో చూడుఁడు. మూలములో నేమూలను గూడ పౌరజనులను గూర్చిన సూచనయే గానరాదు.

ద్రౌపది యట్లు నిర్లక్ష్యముగా బదులు చెప్పుటతోడనే సుదేష్ణయుఁ, దత్పరిజనములును వగఁబొంది యామె కెన్ని సాంత్వనములనో చెప్పిరి. కాని యామె నోదార్పలేకపోయిరి. ఎన్ని చెప్పిన నామె మజ్జనభోజనంబులకుఁ బొరలేదు. దీనికిఁ గారణముగా మూలములో కీచకుని వధార్థమై వ్రతదీక్షను బూనినదని యున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"సుదేష్ణా మేవ ముక్త్వాతు సైరంధ్రీ దుఃఖమోహితా,
కీచకస్య వధార్థాయ వ్రతదీక్షా ముపాగమత్;
అభ్యర్థితాచ నారీభి ర్మానితాచ సుదేష్ణయా,
నన స్నాతి నచాశ్నాతి న పాంసూ న్పరిమార్జతి."

తిక్కన యీకారణమును బహిరంగముగ వ్యక్తముచేయకయే ద్రౌపది యపకృత యగుటచే స్త్రీసహజం బగు కోపమును పీడక మజ్జన భోజనాదులను గూడ మానివేసిన దని మాత్రమే చెప్పినాడు. అలుకచేత "అలిగినదై" తిండిమానిన దన్నట్లు నూహించినాడు. ద్రౌపది యిట్లుండుటచే నీమె మాటలు నిజమే యగును గాబోలు ననితలంచి సుదేష్ణ చేయునది లేక నివ్వెఱగందియుండెనట. తిక్కన యంగనలై తే గీచకుని నీచత్వంబుఁ దలంచి యిట్టి దుర్మార్గునకు చేటుఁవాటిల్ల వలసిన దే యని యెంచి, యద్దాని కొఅ కెదురుచూచుచున్న వారు పలె "వానిచేటున కొడంబడిరి."

ఇక్కడ మూలములో దక్షిణదేశ్రపతులలోఁ గీచకుని పాదఘాతమును బడియు దుఃఖార్తయగు ద్రౌపది యాతని నెందులకు శపింప లేదని జనమేజయుఁ డడిగినట్లును, దానికి బదులుగా కీచకుని పూర్వవృత్తాంతమును జెప్పినట్లును "కీచకోత్పత్తి కథన"మను నొక ప్రత్యేకాధ్యాయము కనఁబడుచున్నది. ఉత్తరదేశ్రపతుల పాఠమునను బం. పరివారి ముద్రితప్రతిలోను నిది యేమియు లేదు. తిక్కనకాలమునకుఁ గూడ మూలమున నిది చేరియుండలేదేమో. లేదా ద్రౌపదిని శాపానుగ్రహసమర్థయను నతిలోక వనితగాఁ గాక (superhuman) సామాన్య మానవస్త్రీగానే తిక్కన చిత్రింపఁ దల చినాఁడుఁ గావున దీని నంతను వదలివేసినాఁడని తలంచినను తలంపవచ్చును.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనార్యునిచేఁ గేవలము మానవప్రకృతిగలదిగనే చిత్రింపఁ బడిన యీద్రౌపది పరిభవానల సంతప్తయై నిజశేయనస్థానంబునకుం జని, తల్పంబుపై మేను వైచి, యపాంగంబులం దొరఁగు కన్నీరు చెవుల కొలంకులునిండ నెవ్వగలు నివ్వటిలం దలపోసినది. ఈసందర్భమున తల్పంబుపై మేను బడవైచుట యనున దెంత స్వాభావికము! ఎంత యుచితమునై యున్నది! అనఁగాఁ దనశరీరమే తనకు భారమై, ఆబరువును క్రిందఁబడవైచినట్లుగా—అనుద్దేశ పూర్వకముగ (mechanically) తల్పముపైఁ బడవేసినదే గాని చింతాభరముచే నిజముగా నిద్రయేమాత్రము పోలేదని యీయొక్క మాటచేతనే సూచించినాఁడు. ఒక్కమాట చేతనే తిక్కనార్యుఁ డెట్టివిశేషమును సాధించి, రచనలో నెట్టి సంగ్రహ నైపుణ్యమును (economy of art) వ్యక్తపఱచినా డో చూపుఁడు.

ఆసమయమున సింహబలునిఁ జంపఁగలవాఁడెవఁడని యాలోచన.

"ప్రబలుం డారయ నాసిం
హబలుం డాతని జయింప ననిలతనయు భా
హుబలంబ చూడఁదగు దై
వబలంబును నీత్రనికి నవశ్యము గల్గున్."

ఇట్లేమె తలపోఁతకుఁ బగినట్లుగనే తరువాత కీచకవధను గూర్చి విన్న దుర్యోధనుఁడుచేసిన యూహకును దీనికిఁగల భావసాదృశ్య రామణీయకమును గమనింపుఁడు:

"సింహబలుఁడు భీమసేనుండు శల్యుండు
వాలధరుఁడు సమానబలము వారు."
"తక్కిన వారలాతనికి దవ్వులచోటులవారు వాయుజుం
డొక్కఁడ యింక సింహబలు నుద్ధతి మాన్పిన మాన్పువాఁడు."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇట్లూహించి రాత్రిసమయంబగుట సమస్తజనంబులు క్రమంబున నిద్రింపందొడంగినం ధానును బయలుదేఱి, మహానస గృహంబునకుం జని, సుప్తుండైన భీముని మేలుకొలుపుటకుఁగాఁ జేసిన "మంచసం భామణ" రూపంబగు సంబోధనమును అందామె భీము నెత్తిపొడిచిన విధమును గనునింపుఁడు:

"నన్ను పరాభవించి సదనంబునకుం జని కీచకుండు మున్నన్న లెఱింగి దప్పక సుఖోచిత శయ్యను నిద్రసేయ నీ
కన్ను మొసఁపు నూఱటకుఁ గారణ మెయ్యది భీమసేన మీ
యన్న పరాక్రమంబు వల దన్న నొకో దయ మాలి తక్కటా."

ఆశ్వలియుందలి ధారాశత (flow), సభలో నతిక్రుద్ధుఁడై విరటునిఁ గూడఁ జావఁగొట్టెద నన్నవాఁడు తనసతికిఁ గలిగిన పరాభవము మాటయే మఱచినట్లుగా సుఖనిద్రఁ జెంచుచున్నందులకుఁగా ద్రౌపది చేసినయెత్తిపొడుపు, వెంటనే, యది భీమని స్వభావమువై దోషారోపణము (reflect) కాకుండునట్లుగా, దానికిఁ గారణము ధర్మజుని నెత్తిపైఁబెట్టి నట్లతిదీనముగాఁ బల్కుట యెంతయు రమ్యముగా నున్నది. ఇట్లు సంబోధించు ద్రౌపది పాణిస్పర్శనమున మేలుకాంచి నాఁడు భీముఁడు. అది యర్ధరాత్రంబనియు, నచ్చట మహానసంబగుటచేఁ గాఁబోలు దీపము లేకుండెననియు వీరిసంభాషణాదికము చేతనే యెంతచక్కగాఁ జెప్పకయే చెప్పినట్లు నూహించినాఁడు. తిక్కనమూల ములో పాణిస్పర్శనము గాక పరిష్వంగమే జరిగినట్లు చెప్పఁబడి యున్నది.

"సా తం మహానసే ప్రాప్య భీమసేనం శుచిస్మితా,
ఉపతస్థౌ తదా పాంచాలీ వాసితేవ మహోత్సవమ్;



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పర్యవ్యజతే పాంచాలీ సా భీమం పాండునందనమ్,
సింహం సుప్తం వనే దుర్గే మృగరాజవధూ రివ;
భీమసేనం సమాశ్లిష్య హస్తినీవ మహాగజమ్."

అభ్యభాషత."

ఇక్కడ వెలుఁగైన లేనియప్పు డీయర్ధరాత్రమున శుచిస్మితను జూచు వా రెవ్వరు? భీముఁడు నిద్రించుచుండెను. శుచిస్మితత్వము వలనఁ గలుగు ఫల మేమియుఁ గనఁబడదు. చీకటి కనుకనే తిక్కనఁ ద్రౌపది స్మితము చేఁ గాక "కంతధ్వనిచేతను," పిదప "పాణిస్పర్శనము చేతను" మేలుకొల్పి నది. తిక్కన రచన దేశకాలస్థితుల కత్యంత సముచితంబై యుండు టను గమనింపుఁడు. మూలమున నామాట్లాడిన రీతియు,

"ఉత్తిష్ఠోత్తిష్ఠ కిం శేషే భీమసేన యథామృతః"

అని తనభర్తను 'యథామృతః' అని పలుకుట అంతప్రశంసనీయముగఁ గానరాదు. భీమునకు కొంచెము కునుకు పట్టినది. కంతధ్వని వినఁబడ లేదు. కాని పాణిస్పర్శనము గలుగుటతోడనే మేల్కాంచె. అట్లు మేలుకాంచిన భీముఁ డిది యెవ్వ రని యడిగినాఁడు. చీకటిలో నా వచ్చిన దెవరో యాతనికిఁ దెలియ లేదు. ద్రౌపది 'నే'నని బదులు చెప్పి నది. అప్పు డామె యెలుఁగును బట్టి యామెను గుర్తుపట్టినాఁడు. అంత యర్ధరాత్రమున చీఁకటిలో నామె వచ్చుటకుఁ గలకారణము నూహించి నాఁడు. "కీచకుని దురాచరణంబు నాకుఁ బ్రకటించి వాని నిర్జింప నియోగించుననై యరుగుదెంచెఁ గావలయు" అని సరిగనే యూహచేసి నాఁడు. ఈమాత్రము భీమునకుఁ దెలియదా? ఊహింపలేఁడా? మధ్యా హ్నమో, సాయంకాలమో జరిగిన విషయమునే బొత్తుగా మఱచి పోయియుండెననుట కేవల మసంభావ్యము. అట్లనుట భీముని కేవలము



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాట మొద్దుగా జేయుటయే కాని మఱియొకటి కాదు. తిక్కన భీముని యూహాపోహలు, వినయవిధేయతలు, గౌరవమర్యాదలు కూడ కల వానినిగా జేసెనే కాని కేవలము మొండిసాహసము, బండధైర్యము మాత్రమే కలవానినిగా జేయలేదు. ఇట్లిచ్చట నీతడు ద్రౌపదివచ్చిన కార్యము నూహించిన ట్లుండగా, మూలమున ద్రౌపదికి జరిగిన పరాభవ మును గూర్చి యేమియు నెఱుగనివానివలె పలుకును.

"అథాబ్రవీ ద్రాజపుత్రీం కౌరవ్యో మహిషీం ప్రియామ్,
కేనా స్యర్థేన సంప్రాప్తా త్వరి లేవ మమాంతికమ్;
న తే ప్రకృతిమా స్వర్ణః కృశా పాండుర్చ లక్ష్యసే,
సుఖంవా యదివా దుఃఖం శుభంవా యదివా శుభమ్;
యథావ త్సర్వ మాచక్ష్వ శ్రుత్వా జ్ఞాస్యామహం పరం,
అహమేవహి తే కృష్ణే విశ్వాస్యః సర్వవస్తుషు;
అహ మాపత్సు చాపి త్వాం మోక్ష్యామ్యా న్యసంశయమ్,
శీఘ్రు ముక్త్వా యథాకామం యయి స్తే కామం వివక్షితమ్;
గచ్ఛస్వ కేయనాయైవ పురా త్వన్యో ఽవబుధ్యతే."

సుఖమో దుఃఖమో, శుభమో అశుభమో, నీవు చెప్పదలచినదేమో శీఘ్రముగా నెప్పి యెవరు చూడకుండ తిరిగిపొమ్మని చెప్పినాడు. ఈతనివలెనే నేని న్నాపదలనుండి తప్పించెడివాడను. నీకు విశ్వాస్యుడను' అని తిక్కన భీముడు ప్రగల్భములు కొట్టుకొనలేదు. ఇదివఱలో నీనకునిచేఁ దన్నువడి రాజసభకుఁ బరివిడివచ్చినపు డట్లామె పరాభవింపఁబడుటనే చూచి భీముడు క్రోధోద్దీపితుఁ డయ్యెనే గాని యంతకుఁ బూర్వమున జరిగినకథ యంతయు నాతనికి సంపూర్ణముగా దెలిసి యుండలేదు. విరటుఁడు గూడ దానిపూర్వోత్తర సందర్భములను



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గూర్చి యేమియు నడిగి యుండలేదు. ద్రౌపదిస్థితికి నుల్లమున నక్క-టికంబు మాత్రమే పొంది, సాంత్వవచనములఁ గీచకుని మదికుందు వాపి యింటికిఁ బంపివేసినాఁడు. ద్రౌపదీకీచకులకుఁ గలిగిన తగవు విషయమై వారికిఁ గాని, యీ భీమునికి గాని యేమియు తెలియలేదు. కావున నంతకుఁ బూర్వమున జరిగినకథ యంతయు నామెచేతనే చెప్పింపఁదలఁచినాఁడు. "అత్తెఱఁ గిత్తెఱఁ గప దాన చెప్ప వింపు ననికిలఁ చి"యే,యింతప్రొద్దలయిచ్చోట కేఁగుదేరఁ గారణం బేమియన్,యడిగినాఁడు. ఆతఁ డీప్రశ్న యెందుకు వేసినాఁడో ముందుగనే గ్రహించి దానికిఁ దగినట్లే ప్రత్యుత్తర మిచ్చినది ద్రౌపది:

"ఎఱిఁగి యెఱిఁగి న న్నడుగనేమిటి కప్పు డెఱిఁగి యిఁకను
న్మఱచుటఁగల్గెనే నది వినం బని లేఁదటు గాక యున్న రూ
పెఱిఁగియు నేన చెప్ప విన నిట్టము గల్గుట చాల లెస్స య
త్తెఱఁ గెఱిఁగించెదఁ వినుము తెల్లముగా మొదలింటనుండియున్."

అని వెనుకటి వృత్తాంత మంతయుఁ దాను కీచకునిఁగోపించి పలికిన దుర్వా రోద్యమేత్యాది పలుకులనే యనువదించి చెప్పినది. సుదేష్ణచేఁ గీచక నివాసంబునకుఁ బోవ నిర్బంధింపఁబడినపుడు "మనంబున నన్నెవ్వరికి నేమి చేయవచ్చు నని మీలావు నచ్చి నూతునింటికి సురకుం బోయితి" నని పలికి భీమునిఁ బ్రబ్బుఁ జేసినది. భీమునికిఁ గోపముఁ బుట్టించుటకుఁగా నాసభయందు ధర్మజుని ప్రవర్తనను ఖండించినది. కాని భీముఁడు అవమానమును సహింపలేనివాఁడును,మహోగ్రకోపవివశుండునై యున్నను, యుక్తాయుక్త విచక్షణము లేనివాఁడు కాఁడు. కావునఁనే "యప్పుడు ధర్మజుఁడు ధైర్యహేమాచలుఁడై యమ్మెయి వారణనేయకున్న నే నీచత మత్స్యనిభునిం బరివారము నుగ్గుచేసిన" సమయభంగంబై యనర్థములకుఁ గారణము కాదా యని ద్రౌపదిని మందలించినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సత్యాగ్రహ నిష్ఠుండగు యుధిష్ఠిరుండు పాగడ్తకుం దగువాఁడు గాని దూఱువడ నర్హుండు గాఁడని స్పష్టముగాఁ జెప్పినాఁడు. 'కీచకుని చంపు మనుటకుఁ గదా యిట్లు నీవు పలుకుచుండుట; దానికొఱకై ధర్మజుని దూఱవలయునా? నే నాపని నవలీలగఁ జేసి నీనుండోభీష్ముని నెఱవేర్తు' ననన్నాఁడు. భీముని స్వభావమున నెట్టి రమ్యతరచ్ఛాయలను గనుపఱచి నాఁడో తిక్కన చూడుఁడు. కాని తనయం దొకప్పుడు విచక్షణలేని భావోద్రేకము (passionate nature) గలుగుచుండుననియుఁ, నది నీనపుఁబనులకైన నెనుదీయనీయ దనియుఁ గూచించువాఁడువలెనే, "నే నీ చత" అని తనయందు సైచ్యము నారోపించుకొనఁ గడంగినాఁడు. అనఁగా దనయందుఁగల లోపమును (weakness) గూడ భీముఁ డెఱిఁగియే యున్నాఁడని చూపుటయే తిక్కనార్యుని యుద్దేశముగాఁ గనఁబడుచున్నది. విరటుని సభలో నుండి యీవల ద్రౌపదికిఁ గలిగిన పరాభవమును జూచినప్పుడీతనికి సహజముగఁ గలిగిన కోపోద్రేకమును, అప్పటి యాతని చేష్టలను ధర్మజుఁడు వారింపకపోయినచో తమ కెట్టిముప్పు వాటిల్లెడిదో యని భీముఁడు తరువాత నాలోచించుకొని పశ్చాత్తాపమును బొందినట్లు కనఁబఱచినాఁడు తిక్కన. ఆసమయమున భీముని కోపాటోపమును, నాతని భయంకరాకారమును నెంతసముచితముగ వర్ణించియప్పటి యాతని భయంకరరూపమును మనకు స్ఫురింపఁ జేయుట కెట్టి భాషాసామగ్రిని ప్రోవుచేసినాఁడో తిక్కనచూడుఁడు:

"కనుఁగొని కోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల నంగము
ల్దనరఁగ సాంద్ర ఘర్మసలిలంబులు గ్రమ్మ నితాంత దంతకీ
డన రటదాస్యరంగ వికటభ్రుకుటీ చటులప్రవృత్తన
ర్తన ఘటనాప్రకార భయదస్ఫురణా పరిణద్ధమూర్తియై."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆతనియాకారము నెంతచక్కఁగానో చిత్రించి, యొక పటుదీర్ఘసమాసముచే నాతని పండ్లు కొఱుకుట గూడ మనచెవులలో గింగురుమనునట్లుగాఁజేసి యాతనిమూర్తిని మనకండ్లయెదుటఁ బెట్టినాఁడు. ఇది కేవల మాతని బాహ్యచేష్టల వర్ణన. దీనివలన వ్యక్తముచేయఁబడిన యాతని భావము లెట్టివో, అప్పుడాతనిమూర్తి చూచినవారి కెట్టి భయంకరభావములను స్ఫురింపఁజేసెనో తెలుపుచు నాతని యాకారము నిట్లు వర్ణించినాఁడు:

"నేలయు నింగియుఁ దాళమ్ములు గావించి
యేపున రేఁగి వాయించియాడఁ
గులపర్వతంబులు గూర్చి యొండొంటితోఁ
దాఁకంగ వీఁకమైఁ దన్నియాడ
నేడు సాగరములు నిక్కడక్కఁ డఁ బెట్టి
పలుచని రొంపి మై నలఁదికొనఁగ
దిక్కులు నాలుగు నొక్కచోటికిఁ దెచ్చి
పిసికి పిండలు చేసి పిడిచికొనఁగ
మిగిలి బ్రహ్మాండభాండంబు పగులఁ బ్రేయ
నప్పళించుచుఁ బ్రళయకాలానలమున
గండరించిన రూపంబు కరణి భీముఁ
డతిభయంకరాకారత నతిశయిల్లె."

అట్టి భీముని భయంకరాకారమును మనకు స్ఫురింపఁజేయుటకుఁగా నెట్టి యుపమానమును దెచ్చినాఁడు! ఈకోపము నంతను ధర్మజుఁడు 'నయనంబులనే వారింపఁగలిగె' ననుటచే భీముని కాతనియందుఁగల గౌరవభావ మెట్టిదో స్పష్టమగుచున్నది. ద్రౌపదియు నీయన్నదమ్ముల చేష్ట



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లను జూచుచునే యున్నది. కావునసే యీతని మేలుకొలుపుచు "మీ యన్న పరాక్రమంబు వలచన్నవో? దయమాలి తక్కటా"యని యొత్తిపాడిచినది. ఆతఁడప్పుడు వలదనుటయే కేమముయ్యో గాని లేని చోఁదన కప్పుడు సహజముగఁ గలిగిన యొడలు తెలియని కోపావేశమున సమయభంగము కావించినచో నెట్టి యనర్థము కలిగెడిదో యని భీముఁడు బాగుగా తరువాత నాలోచించుకొని పశ్చాత్తప్తుఁడయ్యెను గావునసే యయ్యుధిష్ఠిరుండు పాగడ్తకుఁదగు గాని చూఱుపడ నర్హుండు గాఁడని ద్రౌపదిని మందలించినాఁడు. కీచకుని చంపుట యొంతపని గాని, యొవ్వరు నెఱుంగకుండునట్టి తెఱంగు మాత్రము దలపోయ వలసి యున్నదని హెచ్చరించినాఁడు. భీముని నెంత జాగరూకత, యుక్తాయుక్తవివేచనము కలవానిఁగా చిత్రించినాఁడో చూడుఁడు. ఆవేశము వచ్చినపు డొడలు తెలియని యావేశ మైనను యుక్తాయుక్త పర్యాలోచనము మాత్రము లేకపోలేదు భీముని సహజావేశభావము, యుద్ధప్రియత్వము మొదలగు లక్షణముల నాయాసందర్భముల నెంతరమ్యముగా తిక్కన కవి బఱచునో గమనింపుఁడు. మల్లుని చూచినతోడనే 'యీతనిమై వెరిగిన'దని వర్ణించినాఁడు గదా. ఇప్పు డెవ్వరు నెఱుఁగని తెఱంగున కీచకునిఁ బరిమార్పనలయునని ద్రౌపదితోఁ జెప్పుచు, ద్రౌపది తనపడినపాట్లను, పాండవు లనుభవించుచున్న యీ దురవస్థను విపులముగ వర్ణించి, "దొరఁగెడు నక్షుల మునిఁగినమోమతని వక్షమునఁ జేర్చిన" సమయమున నాతఁడు 'నంబుజానన నెమ్మోగ నల్లఁదుడిచి యనునయించి తక్కరములు దన మొగంబు గదియఁజేర్చుచు నిట్టూర్పు గాడ్పు నిగుడ చింతాక్రాంతుండై యుండి'

"ఆక్కట మోసపోయి యడియాసలఁ బాపకయున్న దాన మున్నొక్కసునిక దురంతదురితోక్కట భాధలపెట్టి యున్న నా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కెక్కఁడిదుఃఖశాంతి కడు నేదుట యొమ్మెయిఁ గల్గనేర్చు మీ
ముక్కున నూర్పు గల్గ నొకమూర్ఖునిచేఁ బడితిఁ సభాస్థలిఁ."

"వానిఁ దెగఁ జూడవై తేని వాయుపుత్ర
నీవు గనుఁగొన నురినైన నీరనైన
నగ్నినైన విషంబునైన నేను
మేను దొఱఁగుదు నెట్టు నీయానసుమ్ము."

అని భానుగా స్త్రీ స్వభావసహజం బగునటుల చెప్పి పురియొక్కించిన మీఁదటఁగూడ భీముఁడు చిఱునవ్వు నవ్వి, "కీచకునిఁ జంపుట కిమ్మెయి మట్టఁ బల్కఁగా వలయునె"

"ఎల్లి యొల్లవిధంబుల నెంచు జొచ్చె
నేని నాధర్మతనయుండు దానవచ్చి
యడ్డపడెనేని నీవ పెంపారుకరుణ
గాచితేని నాచేఁబడుఁ గీచకుండు."

అనిప్రతిజ్ఞచేసియు, "దుర్యోధనాది దుష్టలోకంబు నధోలోకంబున కనుచునంతకు మదీయాంతరంగంబు చింతాభరభగ్నంబును, నవమాన పంకమగ్నంబును, గోపోద్విగ్నంబునునై వేగిరపడుచున్నది" యని తన కోపోద్రేకమును, వేగిరపాటును దెలిపియు, వెంటనే ధార్తరాష్ట్రుల కుం గాలావసానం బైనయట్లు సమయకాలావసానంబయ్యెఁ; నజ్ఞాతవాసం బనకుం జొచ్చిపదునొకండునెలలు సని పండ్రెండవనెల వర్తిల్లుచున్నది. దీనికొఅంత దీఱిన నీదువంతయు దీఱు నూఱడిల్లియుండు" నుని యామె నూఱడించి, సమయభంగము కాకుండఁ గీచకుని వధించు విధానమున కామె చేయఁదగిన యుపాయమును నొడఁబడుట భావించికొని, వానికి నర్తనశాల సంకేతప్రదేశంబుగాఁ జెప్పి యొంటిమై జనుదేర నియమింపు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టను గఱపి, యా సౌబసునిం దెగఁజూచి నీకుం జూపి నీచి త్తంబు వడసె దనని మెచ్చరించి, "వేసచున్న ది గావున జనులు మేలుకాంచి మన లం గాంచిరేని వంచన బయలువడినం గార్యంబు దప్పు"నని యెంతయో జాగరూకతతో నామెను బంపివేసినట్టి భీముఁడు, పిదప "రాత్రిసమ యంబున నయ్యెడకుఁ గీచకుఁ డొంటిమెయిం జనుదెంచువాఁడె చనె" నని ద్రౌపది తెలియం జెప్పినప్పు డెట్లు 'పరమాహ్లాదంబు నొంది' కీచకు నితో నొకపట్టుపట్టి వానిని వధింపఁగల యవకాశము దొరకినదిగదా యని యుబ్బిపోయి మైమఱచెనో గమనింపుఁడు. అప్పటి యాతని యుత్సాహంపుఁ బలుకుల వినుఁడు:

"క్రోధం బప్రతికారమై హృదయమున్ గుందింప నత్యంతచిం
తాధూతాత్ముఁడ నైన నాకుఁ బరమోత్సాహంబు సంధిల్లు దు
స్సాహంబైన విరుద్ధకార్య మిటులా సన్నంబుగా సంఘటిం
తే ధర్మాత్మజుఁ డాత్మ మెచ్చఁ బగ సాధింపంగఁ దా నల్పమే.

అని పలికియు వెఱవక సంకేతించిన తెఱఁగున నచ్చటి కరుగునో యరు గఁడో, మతికొందఱను దెచ్చునో యని కొండొక విచారింపకపో లేదు. ఇంతవఱకు నాతఁడు మిగుల శాంతచి త్తతతో (considerate) పర్యాలోచించుచుండె. కాని ద్రౌపది యాశంక పలదని చెప్పినతో డనే, నాట్యశాల కపక్యేము నచ్చు కీచకునితోఁ దనకుఁ గలుగనున్న సం గరమును దలఁచుకొనినంతనే, భీముని సహజస్వభావము పైకుబికినట్లుగా తిక్క-న యెంతెరమ్యముగాఁ జూపినాఁడో పరికింపుఁడు:

"బలియుం డా సౌబసుండు భావభవపర్వభ్రాంతుఁడై వచ్చి ని
శ్చల సర్వాంగత నున్న నన్నరసి నీచంపంబు గాకున్న నా
కులతం బొందెడు నప్పు మండపము సంక్షోభింపఁగా నేకుఁ గ
ట్టలుకక్ బెబ్బులి గోల నేచినటు లుగ్రాకార మేపారఁగాఁ."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కీచకునిఁ దాఁకు సంచర్మము నంతను నాతఁడు మనమున భావించుకొను సం
దర్భములలో నా భావనాశక్తిచే నెట్లొచ్చుకొని పోఁబడి భీముఁడు తన
హద్దును మీఱుచున్నాఁడో గనునింపుఁడు: "మండపము సంక్షోభింపఁ
గా నేయు"నట.

ఈసనుయములో వంచన బయలుపడునేమోయను భావము,
భయము మఱుఁగవడి పోయి నట్లున్నది. ఇంకను నాతని భావనాబలము
(imagination) ఎట్లు పలికించుచున్నదో చూడుఁడు:

"ఎతేఁగి పిఱుసనిన వెనఁ బై
పుబుపుడు సాళువము గాకి నొడిసిన భంగిక్;
వెఱచఱవం బొదుపుదుఁ బటి
పటి నేయుము నీదు పూన్కి— పారం బెయిదక్.

"నాదు బాహుబలమునకు మాఱుకొనఁ జాలు
భుజబలంబు గలిగి పోక చిక్కి—
వెనఁగి నన్నుఁ గొంత కినియింప నోపెడు
చండమైన వినుము సరసిజాక్షి!

"ఆననీచక్రము సంచలింపఁగ దివం బల్లాడ నాశాచయం
బవధూతంబుగ గోత్రశైలనికరం బాకంపముం బొంద
ర్ణవముల్ ఘూర్ణన మొందఁ గ్రోధము గృతార్థత్వంబు నొందించి చి
త్రవధప్రౌఢి వహించి నూతునకు రౌద్రం బేర్పడం జూపెదక్."

అని తనక్రోధస్వరూపమును, రౌద్రాకారమును బయలువెట్టినాఁడు:
అనఁగా భీముఁడు తన నిజస్వరూపము నిచ్చట బయలువెట్టినాఁడనుట.
కావునే పాంచాలి సంచలితస్వాంత యైనది. ఇట్టి యీతని తీవ్ర
క్రోధంబును ప్రసాధనంబునకు బాధకం బగునని నెమ్మదిగ బోధింపఁదలం
చినది. దీనివలనఁ గలుగు ననర్థముల నెట్లుగుదిసుచ్చి చెప్పినదో చూడుఁడు!



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఒవ్వనివాఁడు నవ్వ మహిమోషధి ధర్మసుతుండు దీనికిఁ
నెవ్వగఁ బొంద భూజనులు నింద యొనర్పఁగ నేఁ డొనర్చునీ
చివ్వకు సీపు నల్క మెయిఁ జేసిన యాపని గూఢవృత్తికిఁ
దవ్వగునేని నియ్యభిమతం బొడఁగూడియు నిష్కలం బగున్.

"కావున నించన బాహిఁగ
బోనక యుండఁగ ఘనరిపుం బరిమార్పఁ
గావచ్చునేని యట్టిద
నావల పటు గాక తక్కినను వెలదుసుమీ."

ఈమనరహస్యము బయలువడకుండ నీ వాతనిఁ జంపలేకపోయినచో నీవా పనిఁ నే తలపెట్టకుసుమీ యని గట్టిగా నుందలించినది. భీముఁడును దన స్వభావమును, అంచలిలోపమును (weakness) దాను బాగుగా నెఱిం గియే యున్నాఁడు. కావునఁ నే దాని నతిక్రమించుటకుఁ జేతనైన ప్రయ త్నముల నన్నిటిని జేసి కార్యభంగము, సమయభంగము కాకుండ కాల ము గడపుకొని వచ్చుచున్నాఁడు. తన స్వభావమునుగూర్చియే తా నేమి చెప్పుకొన్నాఁడో చూడుఁడు:

"మదమునఁ గీచకాగ్రజుఁడు మార్కొని నిల్చిన నేను భీకమై
గదిసితి నేని యప్పుడు ప్రకాశరహస్యవిభేదబుద్ధి నా
కొదవునె యైన నేఁ దలఁచి యోషిదభంగి నిగూఢవృత్తిమై
బదిలము గల్గి తిన్నని యుపాయమునం దెగఁజాతు నాతనిన్."

మల్లునిఁ జూచినంతనే మై పొంగినట్లుగనే, కీచకునిఁ జూచి కదిసిన యప్పుడు ప్రకాశరహస్యవిభేదబుద్ధి యాతని కొదవదనుట నిశ్చేయము. కాని యోషినంతవఱకుఁ బదిలముగానే ప్రవర్తించెదనని చెప్పినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భీముని సహజగుణములు, నీయజ్ఞాతవాస సమయమున నాతఁడు వైకి రాకుండ నణఁచిపెట్టి వినఁగఁదిగుణంబు లవలంబించి ప్రవర్తించుచున్నరీతిని, వ్యక్తముచేసి భీముని గుణశీలములను బోషించుటలో నెట్టిచాతుర్యమును తిక్కన చూపినాఁడో గ్రహింపుఁడు. మొత్తము మీఁద ద్రౌపది సహాయముతో సైకృష్ణ్యమును మిక్కిలి పదిలముగఁజేసాధించి యభీష్టసిద్ధిని బడసినాఁడేగాని భావోద్రేకమును బెచ్చుపెరుఁగనిచ్చి యప్రమత్తుఁడై మెలంగలేదు. సమయభంగమగునని భీముఁడు గొంకుచునే చప్పుడు చేయని గూఢవిమర్దనప్రహారములతోఁ దనమల్ల యుద్ధనైపుణంబును నెఱపి వికృతిపుఁ జావు సంపి తన కసిని సంపూర్ణముగాఁ దీర్చికొనినాఁడు.

అయితే ద్రౌపదియు నాతనిస్వభావమును బాగుగా నెఱింగినది గనుకనే మిగుల జాగరూకతతో మెలంగుచు నాతని వెంటనంటి కనిపెట్టుచునే యున్నది. తాను కీచకునితో సంకేతనియమము చేసిన నాఁటి రాత్రి 'జార చోరజనంబుల మనంబు లలర' చంద్రాస్తమయం బయిన పిదప,

"వెనుమిట్టిది పల్లంబిది
యనకుండఁగ నోలమును బయలు నొక్కటిగాఁ
గను విచ్చుటయును మోడ్చుట
యును సరిగాఁ దమము పర్వె నుర్వీం దోడ్తొక్క."

ఆకృష్ణోదరి వృకోదరుని కడకుం జని సమయమయ్యెనని పొచ్చరించినదఁట. ఇచ్చట సూర్యోస్తమయాది వర్ణనమును సందర్భోచితముగా తిక్కన యెంతమనోజ్ఞముగ సందర్భమున కతుకునట్లుగాఁ జేసినాఁడో చూడుఁడు. సూర్యాస్తమయమును వర్ణించి పిదప క్రమక్రముగా రాత్రి యెట్లు ముదిరినదో ప్రబంధధోరణి నతిరమ్యముగా స్వాభావికముగా వర్ణించినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"చుక్కలు తోడుతోడఁ దలమాపఁబోడంగ మనోభవుండు వి
ల్లెక్కిడి చక్రవాకముల యిక్కలు రోయగఁజొచ్చె నేల కిం
పెక్కుచువచ్చె దీవియల యేడ్తెఱ సోయగ మందె సంచడల్
దక్కిఁ బుగంబువీథుల మదం బొలసెక్ విటచిత్తవృత్తులక్."

ఇచ్చట చంద్రోదయమును గాని, చంద్రికను గాని ప్రత్యేకముగా వర్ణింపలేదు. నేల కెంపెక్కుచు వచ్చెనన్నాఁడు. కాని చంద్రోదయ మంతకుఁ బూర్వమే, దినభాగమునసే యైయుండెనని సూచించుచు, 'హారచోరజనంబులు మనంబు ललरं జంద్రాస్త మయంబయ్యెఁ' నని మాత్రము చెప్పియున్నాఁడు. అనఁగాఁ గొంతరాత్రి, దాదాపుసగము రాత్రి యయినపిదపఁ జంద్రాస్తమయమయ్యెనని తెలుపుటచే నవి శుక్ల పక్షపు రాత్రులనియు, బహుశః అష్టమి నవములలో నొకదినము కావచ్చు ననియు సూచించినాఁడు. అట్టి శుక్లపక్షపు టర్ధరాత్రమున గాఢత మంబు పర్వినపిదప ద్రౌపది వృకోదరునికడకుం జని యప్పుడా తఁడు దలపెట్టిన కార్యమునకుఁ దగినసమయం బయ్యెనని హెచ్చరిం చినది. ఇచ్చట కాలసూచన నెంతరమ్యముగాఁ జేసినాఁడో గమనిం పుఁడు. ఆతఁడును బెండ్లికి పిలిచినయట్లు వికచహృదయుఁడై తలసీర యాయితెము చేసికొనెఁట. ద్రౌపదినలె గనఁబడుటకును, దనయాకార మును గోపనము చేసికొనుటకును దలచీర యాయితము జేసికొనెనని చెప్ప టచే తిక్కనార్యుఁ డిట్టినూత్నవిషయములను గూర్చి చెప్పటలో గూడ నెంత జాగరూకత వహించునో తెలియుచున్నది. ఈ నాట్య శాలకుఁ బోవుట పెండ్లికిఁ బోవునట్లే యున్నను, భీముఁడు తనభావోద్రే కమును బయలుపఱుపక, పార్థి కొనివచ్చు నాయుత్సాహము నడంచి కొని జాగరూకుఁడై ప్రవర్తించినట్లు తెలిపినాఁడు.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"గమనము వీఁక నేఁ జొక వికారము పుట్టక సంగరోత్సవో
ద్యమరభసాతిరేకము బయల్పడు టించుక లేక రోమసం
భ్రమ మొకయింతయైనఁ బరభావనిరూఢ్యము గాక ద్రౌపదీ
రమణుఁడు వారియొ విక్రమధురంధరతం దగ నాట్యశాలకున్."

చని, దానం ప్రవేశించుటలో భీముని జాగరూకతను బరికింపుఁడు. "శకలకులఁ బిఱిందిచెపయుం గలయం బరికించి", యడట నెవ్వరు పర పురుషులుగాని, కావలివారుగాని లేకుండఁజూచి మఱి ప్రవేశించినాఁడు. ఎట్లు? "తన యఖండిత బాహాబలగర్వము యచ్చట ముంగలిగా, మద మత్తభద్రగజసదృశగతిన్". ఆతని బాహాబలగర్వమే యాతనికి ముందు నడచి దారి చూపుచుండెనఁట. బాహుయుద్ధమునకు సన్నద్ధుఁడైయున్న భీమునినడకను తిక్కన యెపుడును మత్తగజమునడకతోడనే పోల్చి చుండును. మల్లయుద్ధసంపర్కమున గర్జించియు గజాలస్యంబున నంగ ణంబు సొచ్చెను.

ఇఁక నిక్కడ మరల కీచకునియవస్థను బరికింతము. ద్రౌపది తనతో మాటలాడి సంకేత మేర్పఱచినది మొదలుకొని కీచకుఁడును ద్రౌపది చేసిన సంకేతకాలమునకై వేచియుండి, కందర్పగోచరుండై యా వామాక్షిరుచిరలావణ్యంబును, తెన్వంగిరూపును, కంబుకంధర చెన్నును, ఆయంగనసౌకుమార్యంబును, భామిని సహజవిభ్రమములను, ఆపడఁతి చెయ్యాలును, మానిని గరువంపుమాటలపొందు, ఆబ్జముఖి యిన్నదనమునె మనమున మాటి మాటికి నూహించుచు,

"తలరు నలందురుం నవయుఁ దాపభరంబున వెచ్చ నూర్చు మే
నలయఁగ నొల్లఁబోవు వెగడందుఁ గలంసుఁ బరిభ్రమించుఁ గో


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దలపము వల్లడం బుడరి ధైర్యము మూలిన చెగ్గడిల్లు వి
చ్చలవిడిం బేర్చి నెవ్వగల సంపడిడెందము గంది చేడ్పడుఁ."

ఇచ్చట కీచకుని పరితాపమును సూచించుటకు నాతని మానసిక వృత్తు లెన్ని రీతులుగా వర్ణింపఁబడినవో పరికింపుఁడు. ఇట్లు మన్మథతాప తప్తుఁడైన కీచకుఁడు మనోవేదనాపనోదనార్థంబు మందిరారామ భూమికిం జనియెనఁట. ఇచ్చట తిక్కన యుద్యానవనవిహార శిరోపచార సూర్యాస్తమయాది ప్రబంధరీతి వర్ణనల కవకాశము కల్పించికొని తెరువాతి తెలుఁగు ప్రబంధములకు మార్గదర్శి యయ్యెను. ఆయుద్యానవనమున శిరోపచారంబులఁ బ్రొద్దు గడపి, "ద్రుంకింపరానిప్రొద్దరసి యరసి", యెట్లో సూర్యాస్తమయంబగుటయుఁ గైసేసికొని, పరిజనముల నించించి యేకాంతముగఁ గూరుచుండి ద్రౌపదినిగూర్చి కీచకుఁడు భావింపఁదొడంగిన రీతిని గమనింపుఁడు. ఆ ద్రౌపదినిగూర్చి వేసిన విశేషణపదములయొక్క భావగాంభీర్యమును, ఔచిత్యమును, సార్థకతను పరికింపుఁడు. ఆ ద్రౌపదీ సౌందర్యస్వరూపము కీచకుని భావనాదృష్టిలోఁ బడినట్లు వర్ణించుపట్లు తిక్కనచూపిన యాసక్రమతేను గుర్తింపుఁడు. ఆవామాక్షీరుచిరలావణ్యంబే యాతనిభావదృష్టికి మొట్టమొదట నానినది. లావణ్యస్ఫురణమున కక్షీయుగ్మమును స్థానముగాఁ జేసిన తిక్కనార్యుని యౌచిత్యపరిజ్ఞాన గాంభీర్యము మానింపరుగాక. "దాని కళ్లలో నున్నది లక్ష్మి" అని గదా మనవారు చెప్పుచుందురు. పిదప చిత్తమున నిలిచినది యా తన్వంగి రూపము. రూపు అంగము నాక్రమించునదే గదా. పిదప నాకంబుకంధర యొక్క యవయవసౌష్ఠవమునే దీపించు చెన్నుఁ దలపోసినాఁడు. మృద్వంగములు గల యాయంగన సౌకుమార్యమును దలంచుకొనెను. స్వీయకాంతినిలాసములచే నొప్పు భామిని సహజవిభ్రమముల నెనఁగీలించెను. సుకుమారచేష్టలుగల యా


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పడఁతి చెయ్యాలను మదిఁ బట్టుకొలిపెను మానవతియు, నాత్మగౌరవమును గాపాడుకొనుటయందు పట్టుపలగల యామానిని గరువంపుమాట పొందుటమాటలపొందు, వానియందు వ్యక్తమగుచుండెడి యామె గరువతనమును గూర్చి యూహచేసెను. ద్రౌపదియొడల మానినియను విశేషణమును, ఆమె మాటలయొడల గరువంపుఁ బలుకులనుచు శేషణము నెంతేసముచితములైయున్నవి: ఈమె 'మానినీత్వమునఁ, గరువంపుఁ బలుకుల పొందు' నీమె ధర్మజునితోను, సుదేష్ణలోను జేసిన సంభాషణమునబట్టి మన మూహించియే యున్నాము గదా. కీచకుఁడు గూడ నామె "గరువంపుమాటపొందే యూహించి" నట్లుగాఁ దెలుపుచున్నాఁడు తిక్కన. పిదప నాతఁ డాదళితాబ్జముఖియొక్క మోము తిన్నఁదనమును మెచ్చికొనఁజొచ్చెనఁట.

ఇచ్చట కీచకుని భావనాప్రపంచమున నాద్రౌపది సౌందర్యస్వరూపము మొట్టమొదట ననిర్వాచ్యము, నవ్యక్తము (hazy) నను లావణ్యరూపమునఁ బొడఁగట్టి, చెన్ను, సొంపుమాగ్యము, విభ్రమములయూపమును బొంది, పిదప చెయ్యాలఁ, మాటపాంగులలోనికి దిగి, తుదకామె ముఖకాంతిలో లీనమై యాతని మనోనేత్రమునఁ సువ్యక్తరూపమునఁ బొడకట్టినది. అప్పుడాతనికోర్కులు చిట్టుముట్లాడఁ దొడంగినవి. కావున నుల్లము వెడఁగుపడి వశముతప్పినది. చింతపడితనముచేనంత గదిరినది. లేదా, "చిత్తజుని కోల వడిగొని చిక్కనుపు" అను పాఠమును బట్టి మన్మథాగ్ని బాధింపఁజొచ్చినది.

ఈసమయమున ద్రౌపదిచేసిన సంకేతము తలంపునకు వచ్చి యాతనికిఁ గొంత యూఁట కలిగించినది. సంకేతము ననుసరించి వచ్చునా రాదాయని వితర్కము. 'అశ్లేల రాకతక్కును, నన్ బెట్టి యచట



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చానికి ఘన మెట్టు నిలుచు!' అని ధైర్యము.రూపాభిమానిగదా కీచకుఁడు: తనరూపమును జూచి యొట్టివాఁడైన లొంగుదురని యాతని నిశ్చయము. కాని యా మెమాట నిలుపునో నిలుపదోయని మరల సందేహించును. ఈవితర్కములో నాతని యూఁగులాటను, నురియాటను నీక్రింది పద్యమున చక్కఁగా వర్ణించినాఁడు తిక్కన:

" అనుచు సంచలించు నడియాస క్రమ్మఱఁ
బాసఁదలఁచి ధృతికిఁ బట్టువెట్టు
పురుని కోహటించి యురియాడుఁ దుదిముట్టఁ
గాన నిశ్చయించుఁ గలఁగుఁ దేఱు. "

పిదప నాతఁడు భావనాప్రపంచమున సృజించిన ద్రౌపదియొ ట్లాతని వంచించినది వర్ణించునపుడుకూడ తిక్కనార్యుఁడవలంబించిన సక్రమిత (orderly method) గమనింపఁదగియున్నది. మొదట నామె పాడ నూపినట్లయినది. పిదప మెలఁగినట్లయినది. కడసినట్లయినది. ఒడఁబడ్డట్లయినది. తుదకు లలిత విభిన్న విహారములకు ఎలసిపాలసినట్లయినది. కాని యెదుకఁగా రిత్తబయలే గాననచ్చుటచే విహ్వలించినాఁడు. ఈమనోవేదనాపనోదనంబునకై మందిరారామభూమికిం జనినాఁడు. కీచకుఁడా వనమున పరితాపముచే నొక్కఁడయెడనైనఁ గాలూఁదక కలయం గ్రమ్మరుచు, నందలి పక్షీ మిథునముల శృంగార చేష్టలను జూచి చూచి చిడిముడిపడు, క్రాఁపడు, వెడఁగుపడు, వెనుంబడు, తల్లడపడు, దురంతచింత బారికి నగపడు. వలవంతచేఁ బరితప్తుండగు కీచకునిచిత్త వృత్తులభిన్నచ్ఛాయ లెంత సూక్ష్మముగ వర్ణింపఁబడినవో! — ఎట్టి సదపరికరము సమకూర్చఁబడినదో పరికింపుఁడు. అట్లు పక్షీమిథునముల శృంగారచేష్టలను జూచి తపించి తుదకు భావరతంబుల శిరోపచారం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బులఁ బ్రొద్దు గడపెనఁట. కీచకుని భావరతముల వర్ణనము కొంచెము శ్రుతిమీఁతనే యున్నది; కాని, తిక్కనార్యుఁ డీసందర్భము నతి జాగరూకత తోడనే నిర్వహించెను. ఈపలుకులు కీచకుని చేతనే పలికించినాఁడు గాని తాను చెప్పలేదు. అందులో కీచకుని స్థితి క్రమముగా వర్ణించుకొని పచ్చి యిప్పు డీస్థితిలోనికి వచ్చినాఁడో యిట్లు చెప్పుచున్నాఁడు:

"ఆ ఇందీవరనయన నాత్మ నిడి వేఱ్ఱి మెయిన్
డెందముచన విచ్చలవిడిఁ
గందర్పుఁడు వెట్టిఁ జేయఁగా నిట్లనియెన్"

అనఁగా వెట్టిప్రేలాపనలోనికి — ఉన్మత్త ప్రలాపములలోనికి దిగినాఁడని ముందుగనే చెప్పుచు నాసందర్భమున నాతని మనోరథంబులను, భావరతంబుల నాతనినోటనే పలికించినాఁడు.

కీచకుఁ డట్లు భావరతంబులను, శిరోపచారములను బ్రొద్దెంత గడపినను, ఆదినమున నాలని కది "గ్రుంకింపరానిప్రొద్దై"నది. ఆ దిన మాతని కెట్లు సాగి నిలిచినది యొకచిన్న గీతపద్యము నందలి క్రియాపదముల ద్వియుక్తిచే సముయానుకూలముగ స్ఫురింపఁజేసి తిక్కన భావధ్వనులకు రచనయం దెట్టి పాండిత్య గల్పించినాఁడో పరికింపుఁడు (sound echoing the sense)—

" అనుచుఁ గ్రుంకింపరాని ప్రొద్దరసి యరసి
శిరపర్యంకమున మేను చేర్చి చేర్చి
వంతఁ దలపోసి తలపోసి వనరి వనరి
మిగుల వందిరి వందిరి పొగిలి పొగిలి."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భీమునికోపాటోప మన్నా సందర్భమున నిట్టి పొందికను గమనించియే యున్నాము. ఎట్లో సూర్యాస్తమయం బగుటయు, నాతఁడు కైసేసి కొని మననికారోల్లాసంబున మేనుపొంగ,

"సింగం బున్న సుహోని కేతమునఁపున్ శీఘ్రంబునన్ వచ్చు మా
తంగంబున్ బురడించుచు"

వారంగాగారమును జేరనచ్చెను. భీమసింహము వెదురొక్కనుటకుఁ గా కీచకమాతంగఁబు వచ్చెననుటలోఁ గల సాదృశ్యే వ్యంగ్య వైభవము గమనింపఁదగియున్నది. భీముకీచకుల రంగాగార ప్రవేశమును వర్ణించిన రీతియు వ్యంగ్యశోభితమే యై యున్నది. భీముఁడు తన యఖండిత బాహాబల గర్వము యచ్చట ముంగలిగాఁ బ్రవేశించెనని గదా వర్ణించినాఁడు. కీచకుఁడో, కేవల "సుహంకృతి ముంగలిగాఁగ" మండపాభ్యంతరభూమిఁ

జొచ్చెనఁట. భీముఁడు" "నిశ్చింతుండై సతికేలు పట్టుకొని" చొచ్చినట్లే కీచకుఁడును "శంకయాపంతయు లేక" చొచ్చినాఁడు. కాని కారణము మాత్రము వేరు. కీచకుఁడును బలగర్వితుఁడనియే కదా మొదట తిక్కనార్యుఁడు చెప్పియున్నాఁడు. ఇప్పుడాతని "బాహుబలగర్వసంతమసము" స్వాంతమును గప్పివేసినది. అహంకృతిమాత్రము ముంగలియై దారిచూపినది. కావునసే శంక యాపంతయు లేక ప్రవేశించినాఁడు కీచకుఁడు. భీముని స్వాంతము సంతమసాంధముకాదు. కావుననే జాగరూకుఁడై యాప్రదేశము నిర్జనమై యున్నదో లేదో యని, కీచకుఁడొకవేళ ముందుగనే వచ్చి బయట తారాడుచున్నాఁడేమోయని కలకులుఁ బిటీంది దెసయుఁ గలయం బరికించి, తమస్సుచే దురభివేశంబై,

"ధ్వాంతాకారితకృష్ణకుట్టిమ ఘన స్తంభావళీరూపమున్
ప్రాంతాదిప్రభాగబోధరహిత ప్రాగ్ద్వారముంగాతర
స్వాంతత్రాసకరంబు"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నైన యాలోనఁ గీచకునికంటె ముందుగాఁ దానే ప్రవేశించెను. కీచకుఁడు వచ్చునా రాఁడా యనుసందియ మీతనికి లేదు. ద్రౌపదిచేసిన సంకేతబలము, కీచకుని రాగాంగత్వము తప్పక వానిం దోడితెచ్చునని యూతఁడు నిశ్చయించెను. బయటఁ గీచకుని రాకను వేచియుండ నావశ్యకతయు లేదు. ద్రౌపది లోన సెజ్జఁ జేరియుండునని యేకీచకుఁడు తలంచును గాని బయట వేచియుండు నని తలంపఁడుగదా. మూలమున నిట్లే గలదు:

"భీమోఽథ ప్రథమం గత్వా రాత్రౌ భగ్నా ఉపావిశత్."

కాని సతికేలు పట్టుకొని పోయినట్లు మాత్రము లేదు. ఇదివఱలో భీముఁడీన ర్తనాగారమును మాచెనో లేదో, ఇప్పుడది ప్రాంతాది ప్రవిభాగ బోధరహితమై యున్నది. కావున చిరపరిచితయై యున్న ద్రౌపది లోనికిఁ దీసికొనిపోయి సెజ్జను గనుపఱచఁగా, నాతఁడద్దానిఁ జేతితో నరసి కనుఁగొని దాని కనతిదూరంబునం బాంచాలి నోసరిల నునిచి తానా శయనంబున కీచకుని రాకను వేచియుండెనంట సముచితంబై యున్నది. ఇంతలోగాక కీచకుఁడు సంకేతంబున కొడంబడినాఁడని విని భీముఁడుప్పొంగి "అవనీచక్రమునంచలింపగ....." నూతనపు రౌద్రం బేర్పడం జూపెదనని చెప్పటచేఁ బాంచాలి సంచలితస్వాంతయైనది. అప్పుడు ద్రౌపది "వంచన బాహిరపోవక యుండంగ రిపుం బరిమార్ప వలయుఁగాని యటుగాక తప్పిన వలదుసుమీ" యని మంసలించినను, అతఁడు నేను వీరుఁడై గదిసితినేనియప్పుడు ప్రకాశ రహస్య విభేదబుద్ధి నా కొదవునె, యైన నాయోపినభంగి చేసెదనని బదులు పలికియున్నాఁడు. మూలమున నింతకంటె తీవ్రముగా తెగఁబడి చెప్పినాఁడు కాని తిక్కన సమయానుకూలముగ నాతనిశీలమును వ్యక్తముచేయుట కెంతి కావలయునో అంతవఱకే గ్రహించినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" తం గచ్ఛారే ప్రకాశే వా బోధయిష్యామి కీచకమ్,
అథ యో త్వాన్యమి మత్స్యాంస్తే హంస్యే చుత్వానపి ధ్రువమ్;
తతో దుర్యోధనం హత్వా ప్రతిపత్స్యే వసుంధరామ్."

భీముఁడు గీచకుని వధించుటలో రహస్యనిభేదకూర్గము ననలంబింప కుండఁ జూచుటకే ద్రౌపది యాతని వెంటఁ దగిలి లోనఁబ్రవేశించి యనతిదూరమున నోసరిలి కనిపెట్టియున్నది. కీచకుఁడును ద్రౌపది తనకు ముందుగనే వచ్చి యుండునని తెలించిన వాఁడువలెనే మండపాభ్యంతర భూమిఁ జొచ్చి, తటాలునం జని యా గీచకటిలో తడుముకొనుచు నారసి, సెజ్జఁ గాంచి యది రిక్తశయ్య గాఁ గనుఁగొనుటను దెలిసికొని కేలు సాఁచెను. చీఁకటిలోఁ గీచకునితెడుములాట నెంతయుఁ జక్కఁగా నూహించినాఁడు తిక్కన.

అప్పుడు భీముఁడు కోపవేగమునఁ గంపమునొందు నిజాంగకంబు లను దన ధృతి పెంపున నచలితంబుగఁ జేసెనఁట. భీముఁడు భావోద్రేకము నెట్లడంచుకొన్నట్లు తిక్కన వ్యక్తముచేయుచున్నాడో చూడుఁడు. మఱియు నీచలనమును గుర్తించినచో మొదటనే కీచకుఁడనుమానము పడుట కవకాశము కలదు. అట్టి యనుమానకారణము లేకుండఁ జేసినట్లు సూచించినాఁడు. తద్వచనముచొప్ప, తదీయచేష్టలను గను మతితో 'నవికార నిగూఢ నిజప్రకారుఁడై' భీముఁడుండెనఁట. పిదప కేలు సాఁచి కీచకుఁడు దన "రూపాభిమానిత్వమ్"ను వెల్లడించుకొనుచుఁ దనలావణ్యమును, రూపమును, విలాసములను, దనవివేకమును గొని యాడుకొనుచుండఁ, భీముఁడు నుచితనిగూఢభంగులను భావణముల్ దనప్రియము వినిపించుటకై యాతనితో నిట్లనియె. సందర్భమునకుఁ దగినట్లుగా భీమునిలో భీకరంబగు కొంత హాస్యరస ప్రాదుర్భావము (grim humour) న కవకాశము కల్పించి పలికించినాఁడు తిక్కన:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" ఇట్టివాఁడవు గావున నీవు నిన్నుఁ
బొగడికొనఁ దగునకట నా పోల్కి-యాఁడు
దాని వెతకియు నెయ్యెడనైన నీపు
బతుకువచ్చునె యొఱుఁగక పలికి తి ల్లి.

" నాయొడలు నేర్చివప్పుడ
నీయొడ లెట్లగునో దాని నీ వెఱిఁగెదు న
న్నేయబలలతోడిదిగాఁ
జేయఁదలంచితివి తప్పు సేసితి గంజే.

" నను ముట్టి నీవు వెండియు
వనితలసంగతికిఁ బోవువాఁడవె యైనం
దను వేఁ బడసిన ఫలమే
కనియెవ విదె చిత్తభవ వికారము లెల్లన్ "

మూలమున రెండు శ్లోకములలో సూచింపఁబడిన యీకీచక భీము సంవాదరీతిని తిక్క-న రమ్యతరఁబుగా రచియించినాఁడు. మూలమున

" ఆకస్మా న్మాం ప్రశంసంతి సర్వా గృహగతాః స్త్రియః,
సువాసా దర్శనీయశ్చ నాన్యోస్తి త్వాదృశః పుమాన్.

భీమసేన ఉవాచ

దిష్ట్యా త్వం దర్శనీయోసి దిష్ట్యాత్మానం ప్రశంససి,
ఈదృశశ్చ త్వయా స్పర్శో దృష్టపూర్వో న కర్హిచిత్."

అని కలదు. తిక్క-న దీనినే పెంచి రచించినాఁడు. 'అనవుడు మన మున, నిస్సీయనుట' 'ఉచితనిగూఢభంగులను భావనములో దన ప్రియ వినుపించుట' అనునుద్దేశ (motive) కల్పనము తిక్క-నార్యుఁ డాచార్యో



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును స్వాభావికముగా (realistic) జేయుటకొఱకు స్వయముగా జేర్చినవే. ఇంతే గాక భీముఁడు రంగాగారమును జేయుట, కీచకుఁ డచటికిఁ జనుట మొదలుగాఁగల విషయములను తిక్కనార్యుఁడు ప్రబంధరీతిఁ జెంచిరచించినాఁడనుటకు మూలములో నావిషయమంతయు రెండుశ్లోకములలో సులభముగాఁ జెప్పివేయుటను బట్టియే తెలియఁగలదు.

"భీమోఽథ ప్రథమం గత్వా రాత్రౌ ఛన్న ఉపావిశత్,
మృగహారీ ఇ వాదృశ్యో క్రుద్ధ స్తత్ర వినిశ్వసన్;
కీచకశ్చాప్యలంకృత్య యథాకామ మపాక్రమత్,
తాం సేలాం నర్తనాగారం పాంచాలీ సంగమేప్సయా."

ద్రౌపది సమయం బగుటను దెలుపుట, భీముఁ డామెను జూచి "నాతోనవెనుక నల్ల నంతంతే నరుసుదె"మ్మని చెప్పి, తాను తలసీర యొయిత్తము సేసికొని ముందు నడచుట, రంగాగార మధ్యప్రదేశంబున విరాటనందన లీలాపర్యంకం బరసి కని దాని కనతిదూరంబునం బాంచాలి నోసరిలనుంచుట, తన నిగూఢభావణంబులు ప్రియకు వినిపించుటయివన్నియు తిక్కనార్యుఁడు స్వయముగాఁ దెచ్చిపెట్టినవే. వీని మూలముగా నాయర్ధరాత్రమున చీకటిలో జరిగిన విషయమంతయు మనకవిలీల దృగ్గోచరము చేసినాఁడు. పిదప వారియుద్ధమునుగూర్చి

"అన్యోన్య జయ సంరంభా త్పరస్పర జయైషిణోఃౕ,
వాలిసుగ్రీవయో ర్భ్రాతృోఃౕ పురా వానరసింహయోఃౕ;
ఊభావపి ప్రకాశేతే ప్రవృద్ధా కృష్ణభావివ,
అభిపత్యాథ బాహుభ్యాం ప్రత్యగృహ్ణా దమర్షణఃౕ;
మాతంగ ఇవ మాతంగం ప్రభిన్నకరటాముఖమ్"

అని యిట్లు వర్ణించుచు,



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తయో ర్భుజనిష్పేషా దుభయో ర్బలినో స్తదా,
శబ్దః సమభవ ద్ఘోరో వేణు స్ఫోట సమో యుధి."

అని వారియుద్ధమువలన ఘోరమైన శబ్దము బయలుదేఁతనియు,

"స్పర్ధ మానౌ బలోన్మత్తౌ తౌ వృథౌ సూతపాండవౌ,
నిశీథే పర్యకర్షేతాం బలినావివ నిర్జనే;
తత స్తస్మభవన్మ్రక్ష్మం ప్రాకంపత ముహుర్ముహుఃు,
బలవచ్చాపి సంక్రుద్ధా వన్యోన్యం తా వనర్జతామ్."

ఆభవనమంతయు కంపించినదనియు మూలమున గానవచ్చుచున్నది. ఇంత శబ్దము, గందరగోళము నయినప్పు డచ్చటి పాలకు లేమి చేయుచున్నారో చెప్పలేదు: తిక్కన యీచిక్కును తప్పించుటకే చక్కని హేతుకల్పనము చేసినాఁడు.

"తన యగపా టొరు లెఱుఁగుదు
రని నూతుఁడు, సమయభంగ మగునని భీముం
డును గొంకుచుఁ జప్పుడు నే
యని గూఢ విమర్దన ప్రహారములఁ దగఁ."

మల్లయుద్ధనై పుణంబు మెఱయుం గడంగి పోరిరని చెప్పియున్నాఁడు. తుదకు "కీచకు ధరణీస్థలిం జవిపి చక్రటిముద్దగఁ జేసెఁ దుష్టుఁడై"—భీముఁడు 'తుష్టుఁడై' యట్టి వికృతపుఁ జావు సంపెనని చెప్పినాఁడు. అంతటితో పోనీయక ద్రౌపదికిఁ జూపినాఁడఁట. మూలమునను

"తం సంమథిత సర్వాంగం మాంసపిండోపమం కృతమ్,
కృష్ణాయై దర్శయామాస భీమసేనో మహాబలః"

అని యున్నది. ఆ గాఢాంధకారములో నాతఁ డెట్లు చూపినాఁడో, యామె యెట్లు చూచినదో యని మనకు సందేహము కలుగవచ్చును.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాని తిక్కన గూఢయత్నమున నసలముం గొనివచ్చి యామె కాతనిని జూపినట్లు చెప్పుచు, నావెలుఁగున నాసందర్భములో నా ద్రౌపదీ చిత్రమును, ఆమె మనోవృత్తులను, ఆద్భుతాకారచేష్టాదికమును మనముగూడ చూచి యబ్బుర పడునట్లుగాఁ జేసినాఁడు. ఇట్లన లముఁదెచ్చి చూపులలో నాతని యుద్దేశమునుగూడ వ్యక్తముచేసి నాఁడు. ఇంతసేపటినుండియు వీరు యుద్ధము చేయుచుండుటయే ద్రౌపదికిఁ దెలియును గాని చీఁకటిలో వా రెట్లు క్రిందుమీఁదు పడు చున్నది, భీముఁడు కీచకు నెట్టిచావు చంపుచున్నది ద్రౌపదికిఁ దెలి యుట కవకాశము లేదు. కావున భీమునికిఁ దాను కీచకుని జంపి తిని నన్నిక మున్నను కీచకుని కొకవేళ ప్రాణ మింక నున్న దేమో యని ద్రౌపది శంకించి మనమున నూరట, ధైర్యము పొందకపోవచ్చును. చీఁకటిలోఁ జూచినంతమాత్రమున వాఁడు క్రింపఁబడి మూర్ఛపోయి యున్నట్లు తెలిసికొనవచ్చునే గాని వాఁడు సంపూర్ణముగా విగత ప్రాణుఁ డైనట్లు నిశ్చయించుట కవకాశ ముండదు. భీముఁడు చెప్పి నను ద్రౌపది కింకను సందేహము మనమునఁ బొడమపవచ్చును. ఇట్టి చిక్కులు లేకుండఁగా భీముఁడు చేసినాఁడు.

"తన కడిమి కలిమి నచ్చియు
మనమునఁ దలఁ కడర సూతుమరణంబు గనుం
గొనుటకుఁ దల్లడపడు ప్రియ
వనిత కతనిచావు చెప్పి పడిఁ దన్మాత్రఁ.

"అనలము గూఢ యత్నమున నయ్యెడకుం గొనివచ్చి దానిఁ జ
య్యనఁదెలుగొందఁజేయుటయు, నచ్చెరువుఁ బ్రియంబునఁ
జెనఁగొనఁగాఁ గనుంగొనియె భీతమృగేక్షణ భీము డాయఁగాఁ
జని కడు నక్కజంబయిన చందమునం బడియున్న పీనుఁగున్."


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ దృశ్యమునంతను, అనఁగా, అచ్చెరువున్, భయమున్ ప్రియంబును బెనఁగొనఁగా నాకీచకునిం జూచు భీతమృగేక్షణ స్వరూపమును మన కనులయెదుటఁ బెట్టుటకే తిక్కన ఆ భీమునిచే వెలుఁగు తెప్పించినాఁడో యన్నట్లు కనఁబడుచున్నది. ఆ సమయమున నామె కాశ్చర్యము, భయము, ప్రియమును గలిగినవఁట. ఇట్టి సందర్భములలో సామాన్యముగా మనోవృత్తులను వివరించుపట్ల తిక్కనార్యుఁడు మూఁడేసి విశేషణములను బొందుపఱచుచుండుట యాతని కలవాటుగా నున్నట్లున్నది. 'భీతమృగేక్షణ' యను ద్రౌపదికిఁ జేర్చిన విశేషణ మెంత సందర్భానుకూలమై యున్నది. భీతమృగేక్షణములతోఁ జూచినదఁట. ఆమె మనోవృత్తులనే గాక స్త్రీ సహజములగు నామె చేష్టల నెంతయమృతముగా వర్ణించి యావెలుఁగునఁ జూపుచున్నాఁడో చూడుఁడు. ఆమె యా కీచకుని, భయముచే 'భీము డాయఁగాఁజని', మాచినదఁట. స్త్రీలు సహజభీరువులఁగదా!

"మాచుచు చేరి వ్రేల్మిడుచుచుం దల యూఁచి విమణ్ణ చిత్తయై
యాచపలాక్షి ముక్కుపయి నంగుళిముం గదియించి దీనికై
కీచక యింత నేసితి సుభిక్ష్యముఁ బొందుదుగాక యింక న
ట్లేచిన నిట్లు గా కుడుగునే యనుచుఁ వెఱఁ గంచుచుండఁగన్."

చూచినతోడనే కోపముచే వ్రేల్మిడిచినదఁట. తమకు గిట్టనివారిపై వ్రేల్మిడుచుట స్త్రీల కెంత సహజకృత్యమో, తిక్కన యెంత జాగరూకతతో నద్దానిని నూచించినాఁడో గమనింపుఁడు. కాని యాతనిచూపు దలంచినంతనే జాలి కలిగినది. పాపము! అని తలయూఁచినది. విమణ్ణ చిత్తయైనది. ఎంతపని జరిగినది యని యాశ్చర్యము. ముక్కుపై నంగుళము ఘటించినదఁట. తనను బాధపెట్టినంతలోఁ దగినశాస్తి యయిన


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దని సంతృప్తి. ఇట్టికార్యము సాధ్యమైనందుల కాశ్చర్యము. ఎట్టిదృశ్యమును మనకనులయెదుటఁ బెట్టినాఁడో గమనింపుఁడు. ఆద్రౌపదిచేష్టలు, ఆమాటలు నెంత స్త్రీజనసహజములై యొప్పుచున్నవి!! ద్రౌపది యాతని చాపుసూర్చి తృప్తి పొందినదని తెలిసికొనినతోడనే

"పూనిక నెఱపితి సతి యన
మానము పరితాపభరము మాన్పితినని లో
నే ననిమదిఁబొంగెడు పవ
మానసుతుం డిట్టు లనియె మానినితోడన్."

భీముఁడు తనసాధించిన కార్యముపట్ల గర్వాతిరేకమును, మదిఁ బొంగెడు సంతోషాతిశయమును దెలుపు పలుకు లెంత ధారాళములై, వేగవంతములై (racy style), సరళములై (simple), ఉత్సాహపూరితములై, సందర్భానుసూలములై యున్నవో ఫరికింపుఁడు. భీమునిచే శార్దూలవృత్తమునఁ బలికించినాఁడు తిక్కన:

"చింతాశల్యము వాసెనే భుజబలోత్సేకంబు నీ కెక్కనే
శాంతిం బొందెనె రోషపావకుఁడు దుశ్చారిత్రునిం జూచితే
సంతోషించితె యిట్లు గాక బ్రదుకన్ శక్యంబె దుర్వృత్తి నీ
చెంతం జేరిన యట్టివీరులకు నాచేతం బయోజాననా."

భీమునిమాటలకుఁ దగినట్టులనే భీమునిశీలమునందలి విశేషగుణముల నన్నిటి నెన్నుచు, నాతని యుత్తమనాయకత్వమును స్థిరపఱచుచు ద్రౌపదిచే స్తోత్రము చేయించినాఁడు తిక్కన. ద్రౌపదికిఁగల సమయస్ఫూర్తి గుణముకూడ వెల్లడిచేసినాఁడు. ఏయేసందర్భములఁ దనభర్తల నెట్లుగా ననునయించి, ప్రశంసించి వారియానుకూల్యమును బొందవలయునో యాసెకు బాగుగాఁ దెలియును. వారి మనస్తత్త్వమును గని


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పెట్టి తదనుగుణంబుగ వర్తించుచది గావున నే నైమసురుపతులతో నిర్వహించుకొనుచు వచ్చినదని సూచించుమన్నాడు. భీముని కేవల బాహుబల సంపన్నుండనుమాటమొద్దుపలెఁ గాక యుత్తమనాయకునిగఁ బరిచింపవలె ననుతిక్కనార్యుని యాశయమే యిట్లు డీ ద్రౌపది పలికినపలుపలుకులమున వ్యక్తము చేసినట్లూహింపఁ దగియున్నది.

"కొలువులోపల నిన్ను కోప మ్మొత్తినఁ
దలఁకక నిలిచిన ధైర్యమహిమ
నేఁడుఁ జనుదెంచి నిర్వికారతఁ బ్రజ
కన్నులు గప్పిన గౌరవంబు
సమవారిలోన నొక్కనినైనఁ బిల్వ కు
త్సాహంబు నేసిన సాహసంబు
లోకదుర్జయుఁడను నీకీచకునని వే
ల్మిడి యాపు మాపిన కడిమి సొంపు
మాఱఁ దలపోయ మెచ్చె సంస్తుతి యొనర్ప
నాతరంబ నీయుత్తమనాయకత్వ
మెఱిఁగి నినుఁ గొనియాడ నే నెంతదాన
మహితవిస్మయానందనిర్మగ్న నైతి."

అని ఇట్లు తిక్కనార్యుఁడు భీముని యుత్తమనాయకత్వమును ద్రౌపదిమూలముగా మన కెఱిఁగించి సునుమూఁడ నామెతోపాటే తని ప్రవర్తననుగూర్చి విస్మయానందమున్నల మగునట్లు చేసినాఁడు.

ఈ కీచకవధఘట్టమును ప్రబంధమునకు భీమునుత్తమనాయకునిగాఁ జేసినట్లు సూచించినాఁడు. ఈకీచకుఁడు చచ్చిన పిమ్మటఁ బుట్టువిశ్వాసమును మఱియొక యాశ్వాసమునఁ జెప్పఁదలఁచినాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భీముని విక్రమప్రదర్శనము, ద్రౌపదీపరాభవము, కీచకవధను మాత్రమే ప్రధానవస్తువుగాఁ జేసికొని యీయాశ్వాసమున వ్యాసైక్యమును నను కూర్చికొని సూర్యోదయ సూర్యాస్తమయాదివర్ణనలను, ఉద్యానవన విహార, శైత్యోపచారాదులతోఁ గూడినశృంగార వర్ణనములను, మల్ల యుద్ధాదుల వర్ణనములనుఁ జేర్చి; "చింతాశల్యము వాసెనే"యని తుద కాశ్వాసాంతమున నభీష్టార్థసిద్ధిని వ్యక్తముచేసి, యీఘట్టము నొకవిధ మను నాటకముగను, ప్రబంధముగను గూడఁ జేసినాఁడు తిక్క నార్యుఁడు.

## కీచక వధానంతర విశేషములు

ద్రౌపది యట్లు చేసిన స్తోత్రపాతము కర్ణరసాయనంబగుటయు భీముఁ డికనచ్చట తడయంజనదని ద్రౌపదితోఁ జెప్పి చయ్యన నేగి శరీరప్రక్షాళనంబు నేసికొని మహానసమందిరమున శయ్యాతలంబునఁ గూర్చుండెను. భీముఁ డిచ్చటఁ గనఁబఱిచిన జాగరూకతను బరికింపుఁడు. ఎవరైన వత్తురేమో యనిగాని, కావలివారు మేల్కాంతురేమో యనిగాని సందేహించి వెడలిపోయియుండును. ఇంతలేకాక వెంటనే ద్రౌపది కావలివారినిఁ బిలిచి యీవిషయమును వారి కెఱిఁగించుట కవకాశమును గల్పించినాఁడు. మూలములో బం. పరి. వారిపాతంబున మఱునాఁ డుదయమున నుపకీచకులందఱుఁ జేరి కీచకుని దహనసంస్కారము జేసిన ట్లున్నది.

"తతఃకల్యం సమాగమ్య సర్వే తే తత్ర బాంధవాఃరురుదుఃకీచకం దృష్ట్వా పరివార్య సమంతతః."

మఱికొన్ని యుత్తర దక్షిణదేశప్రతులలో 'కల్యే' అనుదానికి బదులుగా 'కాలే' అని గలదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాని యిచ్చట ద్రౌపది "యింతకుం భీముఁడు వంటయింటికిం బోవునని నిశ్చయించి" నర్తనశాల వెలువడి కాపలివారలం బిలిచి శాశ్వ ఆరాత్రియే వారికిఁ గీచకుని మరణవార్త చెప్పినట్లును, ఆకలకలము విని కీచక వ్రజంబప్పుడే చేరినట్లును తిక్కనరచనలోఁ గలదు. ద్రౌపది భీముఁడు మహానసము విశ్లేషణకు వేచినపిదప వారలఁ బిలచిన దను విషయము దక్షిణప్రతులలో నున్నదిగాని యుత్తర దేశ పాఠమున లేదు.

"వారు సంభ్రమించి పడిఁ గోలదివియలు
గొనుచు నులివ్రుమ్మినులఁ గూడఁ బాటి
నృత్తశాలఁ జొచ్చి రత్తఱి నాకల
కల మెటింగి కీచకవ్రజంబు."

భీముఁడు వంటలవాఁ డగుటచే 'ననలముఁ గొనివచ్చి చయ్యన వెలుఁగొందఁజేసె'నని చెప్పినాఁడు. ఇపుడు కాపలివారలు కోలదివియలు గొనుచువచ్చుట యెంత యుచితముగా నున్నదో చూడుఁడు. వారులివ్రుమ్మినులఁగూడఁ బాఱుటయు నాకలకలంబు విని కీచకులుఁగూడ 'నత్తఱి' నారాత్రియే "కడువెస వచ్చి" యనేక విధములఁ బలవించుచుండ, బంధుజనంబులను గూడంబారి

దుర్జయం
"బైనబలంబు గానితెరువై తన కిత్తఱిఁ దోడుగాని యా
కీ[illegible]ని మనంబుఁ గీడుపరికించుసె, క్రొవ్వినఁ జేటుదప్పనే."

అని నిందింపసాగిరి. ఈ నింద మూలమున దక్షిణదేశప్రతులలోఁ గూడ లేదు. అంతలో నొక్క యుపకీచకుండు నిజ సహోదరులం బాచి, 'మన మెంత పనవి పిలిచిన వినకేర్చుసె సింహబలుఁడు, వేగమ యితనిం గొని పోవఁగవలయుం గాక" యని చెప్పఁగా నూతులు దాని


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్కియ్యకొని తమయన్నపు నగ్నియిచ్చువారైరి. ప్రాతఃకాలమువఱకు వేచియుండక యారాత్రియే 'వేగమ' కొనిపోవుట యనునది తిక్కనామ్యుఁడు స్వయముగాఁ దెచ్చిపెట్టిన మార్పుగాఁ గనఁబడుచున్నది. దీని మూలముగా నుపకీచకులను మఱునాఁటి యుదయమునఁ గాక యారాత్రి చీఁకటిలోఁ జంపినట్లుగాఁ జేసి యీ సందర్భమున కొక విధమగు సుసంభవత్వము (Probability) నాపాదించినాఁడు. పట్టపగలే యిందఱు కీచకు లొక్క మానవుని—అందును విరటునియొద్ద వంటల వాఁడుగా నుండఁ దా మెఱిఁగియున్న వానిని జూచి యానవాలుపట్టలేక గంధర్వుఁడని భయపడి పాఱి, వానిచే హతులయి రనుట కంటె, రాత్రికాలమునఁ గటికిచీఁకటిలో నాతని స్వరూపమును గుర్తింపలేక పోవుటచే, దవ్వుదవ్వులన యుదగ్రరూపకలితుఁడైన భీముఁ గనుఁగొని నడమక నిలిచి,

"ఇదె గంధర్వులు వచ్చి ముట్టికొని రిం కెట్లొకొ—యుంచుం భయం
బొదవం బల్లములంగ డాఁగియు సమీపోర్వీజముల్ ప్రాకియుం
దెవరం బాఱియు నీరు చొచ్చియును నిశ్చేష్టం బవద్వంద్వముల్
గుదివడ్డం బెగడొందియుం భరిత సంక్షోభాత్ములై రత్తఱిన్.

అని చెప్పుటయె యుక్తతరంబై యున్నది. భీతులైన నూతులు ద్రుపదనూతిసమేతము గాఁగ నగ్రజప్రేతిము వైచి పాఱుటచే, వారిని సమయించినపిదప కీచకక్రోధుండై వచ్చి భీముఁడే "పాంచాలీ బంధమోక్షంబు" గావించినవాఁ డయ్యె. భీముఁడు ద్రౌపది కొఱకుఁగాఁ దమను వెంట నంటుచున్నాఁడని తలంచి కీచకు లామెను వదలి పారిపోయిరి.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"విముచ్య ద్రౌపదీం తూర్ణం ప్రాద్రవన్నగరం ప్రతి,
భీమః, తతః ఆశ్వాసయత్ కృష్ణాం ప్రతిముచ్య విశాంపతే."

అని యుత్తరపాఠమున సందిగ్ధముగా నుండ దక్షిణపాఠములో "ప్రతిముచ్యచ బంధనాత్" అని స్పష్టముగా భీముఁడే బంధనమునుండి విడిపించినట్లు కనఁబడుచున్నది. భీమునిచేతనే బంధమోక్షణము చేయించుటకు తిక్కనకళాచాతుర్యమే మూలము కావచ్చును. ఇంక నిశ్చింతంబునం జనుమని ద్రౌపదిని వీడ్కొలిపి తానును వేఱొక్కమార్గమున మహానసగృహమున కరుగుదెంచె.

"అంతం గుంతీ నందన
కాంతాచింతామహాంధకారముతో న
త్యంతంబు మచ్చరించెనో
సంతమసంబనఁ ప్రభాతసమయంబయ్యెన్."

ప్రభాతవర్ణనమును జేయుటకుఁ దిక్కనార్యుఁడెట్టి చక్కని సందర్భమును గ్రహించినాఁడో పరికింపుఁడు. ఆరాత్రితో ద్రౌపది చింతా మహాంధకారం బంతయుఁ దొలఁగెనని చెప్పుచు ప్రకృతికిఁ గథావస్తువుతో సంబంధము కల్పించినాఁడు. దక్షిణదేశప్రతులలోఁ గూడ 'తతఃకల్యే సమాగమ్య' యనుచోట 'తతఃకాలే' యని పాఠభేదమున్నను, ఆకాలమెప్పుడో తెల్లవాతినపిదపనో, చీఁకటి యుండఁగానో, చెప్పుటకు వీలు లేకుండుటచే కాక, తరువాతికి చకులు ద్రౌపదినిగూడఁ గీచకునితో దహించుటకుఁగా విరటుని ననుజ్ఞ వేఁడిన సందర్భములోఁ

'సైరంధ్ర్యా ఘాతితో రాత్రౌ తం దహేమ సహానయా.'

అని 'రాత్రౌ' అని చెప్పుటచే, నీయనుజ్ఞ వేఁడినకాలము మఱునాఁ డుదయమునఁ యని స్పష్టమగుచున్నది. కాఁబట్టి యుత్తరదక్షిణ


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాఠములు రెంటిలోఁగూడ మఱునాఁ డుదయమునసే కీచకసంహా-
రోపక్రమము జరిగినట్లు తెలుపఁబడినచనుట స్పష్టము. ఇదియంతయు
రాత్రియే 'వేగము' జరిగినట్లుగా తిక్కనార్యుఁడే వర్ణి యాకథాసం
దర్భమునకు చక్కనిసొందిక గల్పించినాఁడు. పగలు ప్రాతఃకాలమున
భీముఁడు గోడలు దాఁటి వెడలుట, విరటునిగృహమున లేక యొటకేనిం
బోవుట, పగలు కీచకులచే గుర్తింపఁబడకుండుట, యిట్టి యసంగతిపూ
ర్వాపరములకుఁ జోటులేకుండఁ జేసినాఁడు. దీనిని జూచియే 'కల్యే' యను
టకు బదులుగా 'కాలే' యనుపాఠమును గల్పించి మూచికుఁ తెరువాతి
వారు తప్పింపఁదలఁచి యుండురు. కాని అది తప్పనేలేదు. పిదప కీచ
కులచావుఁ జూచిన పౌరులు కొందఱు విరటునితో సైరంధ్రియుఁ గంధర్వ
లును నగరమున కనర్థపరంపరఁ దెచ్చుచున్నారని చెప్పినమాఁటఁ నాతఁడు
భార్య నామెను పంపివేయుటకుఁ బ్రేరేపించినట్లున్నది. మూలమున.
కాని తిక్కన విరటుఁ డారాత్రియే కీచకానుజులు నిరవశేషంబుగా
హతులగుటను విని చకితచేతస్కుఁడై, సహోదరమరణ శోకాయత్త
చిత్తయగు జీవితేశ్వరి నుచితాలాపంబుల ననునయించి యామె సెల్లయిన
నిచ్చోటు వాపవలయుఁగాన నాదుపలుకుగాఁ జెప్పుమని మిగుల భీయా
తురములతోఁ బ్రేరేపించుచుఁ దనభీరుత్వమునుగూడవ్యక్తముచేసికొనెను.

"పురుష లాలతాంగిపౌరులునఁ బోయినఁ
జేటు వచ్చుఁ గానఁ జెప్ప నేను
వెఱతు నాఁడువారు వెరవులో మృదువచో
రచనఁ జెప్పు టరయ నుచితవృత్తి."

ఇంతకుఁ బూర్వము కీచకులు "ద్రౌపదిని గీచకుని యొడలిపయిం
బెట్టి కాల్చు టుచితంబని" తలంచి విరటుని కెఱిఁగించి చేయువారై



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యీతనితోఁ జెప్పవచ్చినపు డాతఁడు వెనుక కీచకుని వారింప లేకపోయి నట్లే వీరిని వారింప లేక, తనమనంబున వీరివంచంబు చూచి నేను వారించితినేనియు నుడుగంగలవారు గారనియుఁ, గంధర్వులు బలవంతులు గావునఁ దద్రక్షితయైన సైరంధ్రికపాయంబు నొందుననియు నూహించి, "మీకుం బోలినతెఱంగు సేయుం"డని చెప్పినట్లు తిక్కన రచించి విరటుని మనోదౌర్బల్యమును, ఒక విధమున ధీరత్వమును వ్యక్తముచేసినాఁడు. గంధర్వులు బలవంతులు గావున ద్రౌపది కపాయంబు రాదను కారణముచే నీతఁ డంగీకరించె ననునుద్దేశకల్పనము (motive) తిక్కన చేసినదే. ప్రాచీనప్రతులలోను బం. పరి. వారిపాఠములోను

"ఉపక్రమంతు నూతానాం తచ్చ రాజా న్వమోదయత్;
సైరంధ్ర్యాఃప్రేక్షమాణాయాఃసహి|దాహం విశాంపతే."

అని మాత్రమే కలదు. దక్షిణదేశప్రతులలో "పరాక్రమంతు నూతానాం జ్ఞాత్వా" అనుసాతము కలదు. మొత్తముమీద తిక్కనరచన విరటుని స్వభావోన్మీలనమునకుఁ దోడ్పడుచున్నదనుట స్పష్టము.

ద్రౌపది కన్యకాపరిపృచ్ఛయై సుదేష్ణయొద్దకుఁబోయినప్పు డామెలోపలినుండి పొంగిపొరలివచ్చు సంతోషభావాదికము, తత్పూర్వముల మునినికాసాదికము నెట్లు బయలుపడనీక యాఁపుకొని, ధీరయై నిర్వికారయై కనుపడినదో, తన యభీష్టసిద్ధికలుగుటచే సహజముగ బయలుదేరు సంతోషభావమునడఁచివేయుట కామె ప్రయత్నించినప్పుడెట్టి భావసంస్పర్షణము (conflict of feelings) కలిగినదో, ఆమె యెట్లు భావగోపనము చేసినదో తిక్కనార్యుఁ డతిచమత్కారముగఁ జూపినాఁడు. మూలమున నుత్తర దక్షిణదేశపాఠములలోఁగూడ నీమనోవృత్తి వివరణమేమియు లేదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తతస్సభాయాం కస్యాంచి ద్ద్రౌపదీ రాజవేశ్మని,
ప్రాపితేచ్ఛ సుదేష్ణాయాః సమీప మనసూయినీ —"

తెలుఁగున తిక్కన యొకసీసపద్యమునే రచించినాఁడు:

"ముదమున నెలమి సాంపొదవి నెమ్మొగమునఁ
దోఁపంగవచ్చినఁ ద్రోచి త్రోచి" etc.,

పిడప 'భయశోకంబులు దనహృదయంబునఁ బిరిగొన విరాట ధరణీనాథప్రియ ద్రుపదనందనకు వినయపూర్వకముగా సంభావన చేసెను. ఇంతపుఁ బూర్వము జంతయై, 'శాత్యమున్మర్దించిన' సుదేష్ణ ద్రౌపదిపలుకులు సార్థకము లగుటతోడనే భయముతోడను, వినయ పూర్వకముగను సంభావనచేయఁగడంగెను. ఇందలి మనోవృత్తి నూచనలు మూలమున లేవు.

'రాజా బిభేతి భద్రంతే గంధర్వేభ్యః పరాభవాత్;
త్వంచాపి తరుణీ సుభ్రూ రూపే ణాప్రతిమా భువి.'

అని మాత్రమే కలదు. ఈ శ్లోకమునకు బదులుగా తిక్కనార్యుని రచన యెంత గుణవత్తరము (effective) గా నున్నదో పరికింపుఁడు.

"తనమనంబునఁ గదిసిన యనుజవియోగతాపం బుక్కటం బగుటయు నిట్లనియె.

"బిరుదు లను మగలు గలరని
తరమిడి చంపింపఁజాలెదవు జనములు నీ
పొరుపునఁ బోవెఱతురు మా
పురమును రాష్ట్రంబు వెడలిపో మ్మెంతైనన్."

ఇట్లు సుదేష్ణపలుకఁగా ద్రౌపది యిఁక 'పదుమూఁడుదినంబులమాత్రము భవన్మందిర వాసమియ్యకొనినం గడతేరుమదీయవాంఛ'యనిపలికి తుదకు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తనపతు లీనరపతికి శుభప్రతిపాదన లగుమరని చెప్పినది. ఉత్తరదేశ పాఠములో 'తతో మా మవనేష్యంతి' అని తనను తీసికొని పోవుదురన్న విషయము తిక్కన వదలివేసినాడు. కాని సుదేష్ణ తనను నిలుపుకొనట్లు చేసికొనుటకుగా ద్రౌపదిచే మిగుల యుక్తియుక్తముగా నన్న యపూర్వకముగా బలికించినాడు. మంచు జరుగఁబోవు కథనుగూడ నూహించినాడు.

కీచకుని గంధర్వ లతిరహస్యప్రకారంబునఁ జంపి యాతనితెమ్ముల నారాత్రియ తెగఁజూచిరనువార్తయే దుర్యోధనుఁడు పాండవులయని కినిగూర్చి యూహించుట కెట్లు ప్రోత్బలకమై గోగ్రహణ సంకల్పమున బెంపొందించినదో యిదివఱకే కొంతపరిశీలించియున్నాము. ఇప్పుడీ పర్వమున నిది, కీచకులబారినుండి రహస్యముగ ద్రౌపదీమోక్షణమున సాధించి యుత్తమనాయకుఁడను బిరుదునుబొందిన భీముఁడు, గోగ్రహణసందర్భమున శత్రువులచే జిక్కిన విరటుని మోక్షణమును బహిరంగముగ శత్రుసేనలతోఁ బోరాడి సాధించుటచే నాటరుమను సార్థకత్వమును బొందించుకొనుట కవకాశము కల్పించినది. పాండవులు విరటుని బెంబడించు సందర్భమున నుత్తరదేశపాఠములో:

"కంకవల్లవ గోపాలా చామగ్రంధిశ్చ వీర్యవాన్,
యుధ్యేయు రితి బుద్ధిర్మే పర్తతే నాత్ర సంశయః;
ఏతేషా మపి దీయంతాం రథా ధ్వజపతాకినః.

అని విరటుఁడె చెప్పినట్లున్నది. ఆతని యూహకుఁ గారణ మగపడదు. కాని దక్షిణదేశపాఠములో

"రథేషు యుజ్యమానేషు కంకో రాజాన మబ్రవీత్;
మయా హ్యస్త్రం చతుర్వర్షం హ్యవాప్తో బుషిసత్తమాత్.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని సమయముకనిపెట్టి చెప్పుకొనినట్లు మాత్ర మున్నది. ఇది తిక్కన రచనకు దగ్గరగానున్నను, తిక్కనరచన స్వతంత్రంబై యాతని కళాశక్తిని ప్రకటించుచున్నదనుటకు సందేహము లేదు. విరటుఁడు బలంబులంగూర్చి కొనుటకుఁ బురబహిరంగణంబునం గొండొకసేపునిలుచుట—ఆదేమంచి సమయ మని తలంచి, ఆసమయమునసే యంతఃపుం జొడనూపిన పవన తనయు మాత్రీతనయులను నిలువుం డని నిపుణంబుగా నియోగించుట, తాను మత్స్యుహీనల్లభు నల్లనచేరి పలుకుట, తన్నుఁగూర్చిచెప్పుకొని, మున్నుసు పేరులు మువ్వురఁగడకలకొలఁదు లే నెఱుంగరు కొంతకొంత యని వారికొలఁదులనుగూర్చి తెలుపుట, మొదలగునదంతయు నా సన్ని వేశమునకు (Situation) స్వాభావికత్వగుణము నాపాదించుటకుఁగా తిక్కనార్యుఁడు చేసిన కల్పనమే.

ఇట్లు పాండవులు విరటునితోఁగూడి యుద్ధమునకై పోయినను ఈతనితోఁ గలిసి శత్రునేనలతో యుద్ధముచేసినట్లు తెలుఁగు భారత ములోఁ జెప్పఁబడియుండలేదు. బం. పరి. వా రాదరించిన ప్రాచీన పాఠములోఁగూడ లేదు. కాని దక్షిణదేశప్రతులు కొన్నింటిలో

"యుధిష్ఠిరోఽపి ధర్మాత్మా భ్రాతృభి స్సహితస్తథా,
వ్యూహం కృత్వా విరాటస్య అన్వయుధ్యత పాండవాః."

అని యుధిష్ఠిరుఁడు తమ్ములతోఁగూడి యొకవ్యూహమునుగొని విర టునికి సహాయమై యుద్ధముచేసినట్లుగాఁ జెప్పఁబడియున్నది. తిక్కన విరాటుడు సుశర్మమోఁద దనరథంబుఁ దోలింపఁగా నిద్దఱును దలపడి కోపంబు రూపంబులైనట్లు శౌర్యోన్నతిం బోరిరని చెప్పెనేకాని, పాండవులు వాని కీపగటివూట జరిగిన యుద్ధములో సాయపడినట్లు చెప్పకుండుటచే ను త్తరపాఠమునే యనుసరించిన ట్లగపడుచున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆదినమతో ఁగాని వీరికిఁ బదుమూఁడేండ్లు నిండవు గావున వీ రప్పుడు బయలువడ నిశ్చయించుకొనలేదు. రాత్రియుద్ధము చేసినచో వీరు బయలువడుట కవకాశ మంతగా నుండదు. వీరి సమరోత్సాహ ము దీరును. గావున నీ సందర్భమునంతను గుర్తించినవాఁడువలెనే

"తనమనుములు పాండుతనయు
లనిసేతకు వేడ్క సేయు టాత్మ గని తిరుం
బున మెఱయసేరరని ని
చ్చినక్రియ శిఖి పూగ్వ శైలశిఖరం బెక్కెన్."

ఇట్లు సమయ సముచితంబుగ నత్యంతగంభీరార్థసూనకం బగునటుల నుత్ప్రేక్షించుచు తిక్కన చంద్రోదయవర్ణనమును జేసి యా వెన్నెలలో వీరు పోనట్లు తెలిపినాఁడు.

ఇఁక నుత్తరగోగ్రహణసందర్భమున కౌరవసైన్యమును జూచిన పిమ్మట నుత్తరార్జునుల సంభాషణయు, అర్జునుఁడు కురుసైన్యమునుగవిసి పోయసల్పినరీతియు, నెంత సక్రమము, సహేతుకము, సుప్రయుక్తము నగుపద్ధతిని (well arranged plan) తిక్కనార్యుఁడు నడిపియున్నాఁడో యింకఁ బరికింతము. కురుసైన్యమును జూచి యుత్తరుఁడు భయభ్రాంతుఁడై "సైన్యమిది యేఁ జేరంగ శక్తుండనే", "వికర్ణకర్ణాది యోధవీరుల కెదురే", "మనకు మార్కొనుటట్టి కొలఁదిగాదు" అని వాపోవుచున్నను, ఆ 'మనకు' అనునది తనకు వర్తింపదని తెలుపు వాఁడువలెనే అర్జునుఁడు వీని మాటలను లక్ష్యపెట్టక తన దారిని దాను ముందుకు రథమును దోలుకొని పోవుచుండెను. అర్జునుని యీ నిర్ల క్ష్యభావమును బ్రత్యేకముగాఁ జెప్పక తరువాతి యుత్తరుని మాటలచే సూచించినాఁడు తిక్కన.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"కారవసేనఁజూచి వడకఁడొడఁగెఁ మదితోన మేను నీ
పూరక పోవుచున్కి యిది యొప్పునె యెప్పటిభంగి"

అప్పు డనాదరమును జూపు 'పరహసిత వదనమతో' ముందుగా "నన దృశేలీలఁ బొల్చు రథికావళి"మీఁదికిఁ బోయి తాఁపట తన యుద్దేశము కాదని, తాము వచ్చినపని కూడ నదికాదని, గోధనమును వేగ మరల్చుటయే ప్రథమకర్తవ్యమని, ఆయామిమమునుగొని మార్గమువట్టిన తుచ్ఛసైన్యము నే తామముట్టనలసినదని, కొంత యూరటఁబలికి తాను నిర్దేశించుకొనిన యుద్ధపద్ధతిని (Plan of attack) నూచించినాఁడు. మొదట నే పురునేనలజోలికిఁ బోవక, వీఁ డొంటిగ నేమి సేయునని వారు చూచుచుండఁగనే, ముందుపోయి, 'మార్గమువట్టిన తుచ్ఛసైన్యమును దాఁకి గోవులను విడిపించి, యా సందర్భమున నేన లడ్డంబైనచో వారితోఁ బోరాడవచ్చునని యర్జునుండు వేసిన యెత్తు. ఈ పద్ధతి ప్రకారమే యాతఁడు పోయి విజయముఁ గాంచినాఁడు. దీని కనుకూలముగనే తిక్కనయు గోవులను మరల్చుట యుద్ధసన్నాహము వఱకు మాత్రమే నాల్గవయశ్వాసమునఁదెల్పి, యుద్ధము సైదవయశ్వాసమునకుఁ ద్రోసివేసినాఁడు. ఆట్లు తనయుద్ధక్రమమునఁగూర్చిన యుద్దేశములను దెల్పి

"అంతిపురంబులోనఁ గల యంగన లెల్లను నెమ్మనంబులన్
సంతసమందఁగాఁ బసులఁ జయ్యనఁ దెచ్చెదనంచుఁ బూని"

వచ్చుటను జ్ఞాపకముచేసి యొత్తిపాడినాఁడు.

దీనితో నుత్తరునికి ఎలుఁగుపడినది! 'పసులదయ్య మెఱుఁగు, పడఁతుల సంతోషమేలనాకన్నాఁడు. ఇక శూరుల లక్షణములను దెల్పి కొంచెము పురెక్కింపఁదలఁచినాఁడు గాని, ఉత్తరుఁ డట్టివారి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోఁ జేరినవాఁడు కాఁడుగదా! ఈ సందర్భమున నర్జునుని యనుభవము నకుఁ దగినట్లుగాఁ బలికించినాఁడు తిక్కన—తనయనుభవమును గూడ వెల్లడించుచున్న వాఁడేమో! అర్జునుఁడుచెప్పిన యీ మాటలన్నియు ను త్తరునికి వెడమాటలైనవి. ఎవఁడైన నొంటిఁ దలపడి యట్టి కరుసేన నోర్వఁగలఁడని యాతఁ డూహింపఁగలఁడా? కావున నిక భారమంత యుఁ దనపైని వేసికొని

"నను సైరంధ్రిఁ గడంగి చొర్కొనియె దానం బెంపుమీఁ బిల్చి తో
డని తోడ్తెచ్చితి వీవు బంటుతనమ ట్లగ్గించి పొ మ్మాళి దీ
వన లిచ్చెం దుదిఁ బోయి కారవులు గోవర్గంబుఁ గొంపోఁగాఁ
గని యేఁ గ్రమ్మఱి రిత్తవోదునె భియోత్కంపంబు నీకేటికిక్."

"కారనసైనికులెల్లఁ జూచి
వెఱగువడ వేగమును లావు వెరవు మెఱయ
గడుపుఁ జెట్టించి పోదము గ్రమ్మఱంగ"

తాను యంతను నిర్వహింపఁగలనని సూచించినాఁడు. కాని యుత్తి రుని కీమాట లెట్లర్థమగును. 'నను నాఁగకు నీక్రొవ్వుఱఁ దేసిఁ దలపడు' మని శరములు శరాసనములు నరదమునై డిగ్గవిడిచి, వాని తోపాటు లజ్జనుగూడ నచ్చటనే విడిచి పురిదెసకుఁ బోవఁబాఁతెను. ఆతని నెయిది పట్టుకొనఁబోయిన నర్జునుఁజూచి 'అజ్ఞులు కొంద అప్పు డప హాసమునేయుచుఁ దద్వికృతకాయమునిఁక దృష్టినిల్పఁ, బ్రాజ్ఞులమూ ర్తి సౌమ్యత - ఉదాత్తత మొదలగువానిఁ జూచి సంశేయముఁబొంది, తుద కు నిశ్చయ రహితహృదయు లయిరని చెప్పిన తిక్కన-రచన ప్రాచీనం బగు నుత్తరదేశపాఠమునే ఫోలియున్నట్లున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"సైనికాః ప్రాహసన్ కేచిత్ తథారూప మవేక్ష్యతామ్;
సుశీఘ్రు మనుధావన్తం సంప్రేక్ష్య కురవో బ్రువన్.....
ఇతిస్మ కురవ స్సర్వే విమృశంతః ప్రథకపృథక్

'సైనికాః కేచిత్' అని 'కురవః' అని ఉన్నదానికి బదులుగా తిక్కన 'అజ్ఞులు' 'ప్రాజ్ఞులు' అనువిభాగము కల్పించి, వా రెట్లు విమర్శించినది చెప్పినాఁడు. కాని దక్షిణదేశప్రతులలో ద్రోణుఁడు, కృపుఁడు, కర్ణుఁడు మొదలగువారందఱను డీర్ఘోపన్యాసముల నిచ్చినట్లుఁ జెప్పఁబడినది. ఆనిచ్చినవాఁడు ఫల్గునుఁడని ద్రోణుఁడు నిశ్చయించి పల్కిన పిదప సుత్తర దేశపాఠములో భీష్ముఁడే యుద్ధమునకుఁ దగినయేర్పాటులఁ గూర్చి చెప్పినట్లున్నది.

భీష్మఉవాచ:

"అథ యా మామికా బుద్ధిః శ్రూయతాం యదిరోచతే,
క్షిప్రం బల చతుర్భాగం గృహ్య గచ్ఛ పురం ప్రతి;
తతోఽపర శ్చతుర్భాగో గాః సమాదాయ గచ్ఛతు."

కాని దక్షిణదేశపాఠములలో తెలుఁగు రచనలోవలె ద్రోణుఁడే నిర్ణయించినట్లున్నది.

"భీష్మస్యోపరతే వాక్యే తథా దుర్యోధనస్యచ,
ప్రాప్త మర్థ్యం చ యద్వాక్యం ద్రోణ శ్చాహ ద్విజోత్తమః."

తిక్కన 'ద్రోణుఁడే' 'కార్యగతియు' 'గయ్యంబుభంగిని' (plan of attack) గూర్చి చెప్పుట యుచితమని తలంచి, అట్లాతనిచేఁ జెప్పించఁగా సురనదీసూనుండు దానికియ్యకొని రాజన్యునకు సైన్యంబుఁ బంచియిచ్చి యాచేఁడు చెప్పినరీతిని మోహరించెనని చెప్పియున్నాఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"అహంవై సర్వసైన్యస్య పార్ష్ణింస్థాస్యామి పాలయన్;
అనుదానికి సరిగా "తాలధ్వజంచెత్తి మెఱసి తాను వెనుకయయి నడిపించుచుండె"నని రచించినాఁడు.

ఆ కురుసైన్యంబు లెట్లు నడచుచున్నది యొక్కసీసపద్యమున వర్ణించినాఁడు. ఇక్కడను నడచుచున్న కురుసైన్యమునే వర్ణించెనే గాని, తనవర్ణనకొఅనుగా వారి నచ్చట కొంతసేపు నిలువఁబెట్టలేదు. తిక్కన సామాన్యముగా నడుచుచున్న అనఁగా కథావ్యాపారము నందు వ్యాపృతమైయున్న వ్యక్తులను సందర్భానుకూలముగా వర్ణింపయత్నించునే కాని, తన వర్ణనకాశలమును—లేదా కండూతిని—వ్యక్తముచేయుటకో—మాన్పుకొనుటకో, వర్ణింపదొరకొనఁడు. ఆవర్ణించుటలోను; ఆసందర్భమున నొకవై పునుండి వారిని సమీపించుచున్న యర్జునునిరాక ఆసేనలపై నెట్లు తన ప్రభావమును నెరపుచున్నదో, అప్పటి వారి స్థితి యెట్లున్నదో, అది యెట్లు వారిపైఁ బ్రతిఫలించుచున్నదో తెలుపుచు నాదృశ్యమును మనకనులయెదుటఁ బెట్టుచున్నాఁడు. మూలమునందలి

"తథా వ్యూఢే మ్వనీకేషు కారవేయై ర్మహారథైః;
ఉపాయా దర్జున స్తూర్ణం రథఘోషేణ నాదయన్."
"దదృశు స్తే ధ్వజాగ్రం వై శుక్లవుళ్ళే మహాస్వనమ్;
దోధూయమానస్య భృశం గాండీవస్యేవ నిస్వనమ్."

అను దాని యర్థము నెంతస్వాభావికముగాఁ బెంచి వర్ణించినాఁడో పరికింపుఁడు:

"దేవదత్తాభీల రావంబువెసఁ గర్ణ
ములు దీటుకొన లేటమొగము వడుచు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రథసేనివళిత ధరాధూళి యంగంబు
దెల్లఁ గప్పఁగ వెలవెల్లనగుచు
బహుళశకపిధ్వజప్రభలు లోచనములు
మిఱుమిట్లుగొనఁ బర్వ మెండుకొనుచు
నుద్భటాకాశసముద్ధతి మనములఁ
ద్రలపాటుదోఁపంగఁ దల్లడిలుచు
నడచు కౌరవరాజ సైన్యంబు గదిసెఁ
దీగ దిగిచినగతిఁ దనతేఱు మెఱయ
రయముమైఁ జని ప్రళయవైరవసహస్ర
గర్జనోద్యతభర్జనుఁ డర్జునుండు."

క్రోశద్వయ మాత్రమునంగూడ మట్టి తలయెత్తి మ్రోసి యాకా రవసేనాసన్నివేశ మెట్లున్నదో, అందు దుర్యోధనుఁ డెచ్చటనుండెనో పరికింపఁజొచ్చెను. ముందు రాజసు దుర్యోధనునిపైఁ బడి యెట్లయిన నాతనిఁ జిక్కించుకొనినచో, దాన నంతయుఁ జక్కఁబడునని యాతని యుద్దేశము. ఆతనినిఁ గానకపోయినచో నీసేనజోలికిఁ బోవక "వీరిని ట్లేశల డించి యాకడుపు నేదిఁగఁ బోడముగాక వ్రేల్మిడిఁ" అని గోవు లను ముందు విడిపింపవలయునని యెత్తువేసినాఁడు.

"విచ్చి చనకుండఁ బసులం
దెచ్చట మునుమున్న వలయు లెఱుఁ గాపనికిం
జొచ్చి యది చక్కఁ బెట్టఁగ
నచ్చోటన దాయ మనకు నగపడెడు బలే."

ఉరగకేతనుండు సేనలో లేఁడు గావున నాతండు గోవులఁ గొనిపోవనోపు నని యూహించినాఁడు. నిరామిమంబగు సేనతో నని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేయ నాతనికిఁ బనిలేదు. కావున వీరియొడ నెయిది యడ్డపడి కుమ్మ నేయకమున్న పసులం బెట్టించుకొనవలయునని తలంచెను. ఈతలంపు ద్రోణుఁడు కనిపెట్టినాఁడు. మొనఁ గలయఁజూచి యూకక చనుట యాతని యనుమానమునకుఁ గారణమైనది.

వాసవాత్మజుండు వసుధేశనంచను
మట్టికొనిన నొకటి పుట్టెనేని
మన ప్రయోజనంబు మటియేమి పసు లవి
యేటి కొండుఘనము లెల్ల నేల.

అని పలుకుచు రాజరక్షణతత్పరుండై ముందుఁ బోయెను. అర్జునుఁడు నేనలు కూడ ముందుకు నడచివచ్చుచుండుటను గనిపెట్టి అవి వచ్చి పడకుండగనే, గోవర్గమును జీలఁదీయుటకుగా నాలెంటి నడుమంగాఁ జొచ్చి, నిశితశరపరంపరలచే నానేనల నచ్చటనే నిలిపి తెఱపిచూపి వెలిచీర సారించి, దేవదత్తంబుపూరించి కదుపులను దక్షిణదిశకు దొఱ లంబొమ్మునట్లు చేసెను. మరల నీసేన లాపసుల కడ్డపడకుండ వాని కెదురై గోపసంఘమును "క్రొనిపొండు పసుల నోడక, యని తొలఁగి చ్చి వీటికై నూల్కొలిపెను." మూలమున

"తస్య శంఖస్య శబ్దేన రథనేమి స్వనేనచ,
ఊర్ధ్వం పృచ్ఛా న్వినున్వానా రేభమాణాః సమన్తతః;
గావః ప్రతినివర్తన్త దిశే మాస్థాయ దక్షిణామ్."

అనియున్నను, ఆ సేనాసన్నివేశము, అర్జునునిపన్నుగడ, (Strategic move) దానిప్రకార మాతఁడు తనయభీష్టమును సాధించినరీతి మన మనోదృష్టికి గోచరంబగుటలేదు. తిక్కన యాసన్నివేశమంతను ఆసేనల యొక్కయు, అర్జునునిరథముయొక్కయు నడకలను గూడ మనకుస్పష్ట


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముగఁ జూపియున్నాడు. పనులంచెట్టించుటలో-"గోగ్రహణము"లో నాలవ యాశ్వాసమును ముగించి, కౌరవవీరులతోడి యుద్ధము నైదవ యాశ్వాసమున వర్ణించినాఁడు.

ఈయుద్ధవర్ణనసందర్భమున నుత్తరదిక్కుదేశ ప్రభులకుఁ గొంత భేద మగపడుచున్నది. గోవులను విడిపించినవెంటనే కురువీరు లెదుర్కొనుట్లును

"గోషు ప్రయాతాసు జవేన మత్స్యా
కిరీటినం కృతకార్యం చ మత్వా;
దుర్యోధనా యాభిముఖం ప్రయాన్తః
కురుప్రవీరాః స్సహసాభ్యపేతుఃం."

అప్పు డుద్యుక్తుఁ డుత్తరునితో

"యోయోద్ధు మాకాంక్షతి నూతపుత్రః
తమేవ మాం ప్రాపయ రాజపుత్ర;
దుర్యోధనా పాత్రేయజాతదర్పం"

అని కర్ణునిపైకి రథముతోలుమనిచెప్పి యాతనితో యుద్ధముచేసి యోడించినట్లును,

అపయాతేతు రాధేయే దుర్యోధనపురోగమాః;
అసీకేన యధాన్యేన కేన రార్చంత పాండవమ్.

పిదప దుర్యోధనాదు లెదుర్కొనఁగా, నపుడు కౌరవవీరుల లక్షణము లను వర్ణించి వేఱువేఱుగా భీష్మద్రోణాదుల నుత్తరునకుఁ జూపినట్లును గలదు.

"ధ్వజే కమండలు ర్యస్య శాతకుంభమయః శుభః."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాని దక్షిణదేశప్రతులలోను, తిక్కన తెనుగు రచనలోనుగూడ మొదట కర్ణునితోడి యుద్ధమునుగూర్చి యేమియు చెప్పఁబడలేదు. ఆనతిమార్వర్తియగు చక్రవర్తి దెసం గనుఁగొని భూమింజయు నక్కడఁ దేరుపటుపం బనుపఁగా కురుపీరు లడ్డపడుటయు, రాజును పసులు పట్టుపడుటకు నిట్టూర్పునిసడించుచు వెన్నుదన్ని నిలిచెననియు, నప్పు డర్జునుఁడు 'వీరరసమయాత్మకుఁ' డగుచు

"కనుఁగొని రెలనవ్వోలయ వ
దనమున గరువంపుఁ జెన్ను దలకొనఁగా న
ర్జునుఁడు విరాట సుతున కి
ట్లనుఁ గేవల వీరరసమయాత్మకుఁ డగుచున్."

కారవవీరుల వేఱువేఱ నిరూపించి చెప్పినట్లున్నది. అనఁగా యుద్ధమునకుఁ బూర్వమే కారవవీరుల నుత్తరునకు నిరూపించిచెప్పుట జరిగిన దన్నమాట. ఈ సందర్భమున నర్జునుని స్వరూపము నెంతచక్కఁగా జిత్రించిచెట్టినాఁడో తిక్కన గమనింపుఁడు. ఇఁతకాలమునకు వీరితో యుద్ధము సంప్రాప్తమైనది గదా యని కాఁబోలు ఎలనవ్వు. లేదా ఇంతేమంది చూచుచుండగనే కదుపులఁ జెట్టించితిమిగదా ఇప్పుడు రాజును తప్పించుటకు మాత్ర మెట్లో వీ రడ్డపడఁగలిగిరి-అని ఇఁక వీరికిని నా ప్రతాపము గనఁబఱచెదగాక యను భావము మనమునఁ బుట్టుసరికి వదనమున గరువంపుచెన్ను దలకొన్నది. యుద్ధము ప్రారంభింపవలయ ననుకొనఁగానె యర్జునుఁడు వీరరసమయాత్మకుఁ డైనాఁడు. ముందచ్చటి వీరులనుగూర్చి యుత్తరునకుఁ దెలుపఁబోఁడంగాను. ఉత్తరదేశప్రతులలో మొదట రాధేయునితో యుద్ధమైనపిదప, భీష్మాదివీరులను త్తరుని కెఱిం గించినపిదప నింద్రాదిదేవతలు విమానములలో వచ్చి యభ్రవీథిని నిలిచి నట్టు వర్ణింపఁబడినది. ఈ వచ్చినవారిలో శిబి, యయాతి, నహుష,


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గయ, రఘు, కృపాశ్వత్థామాదులున్నారు కాని పాండురాజుమాత్రము లేడు. తిక్కన దేవతల రాకనుగూర్చి యింతకుఁ బూర్వమే ఆనఁగా భీష్మాదులు యుద్ధసన్నాహమును చేసికొని యర్జునుని రాకను జూచుచుండిన సందర్భమునఁ దెలిపినాఁడు. అందీరాజులపేళ్లన్నియుఁ జెప్పక స్వర్గమందున్న రాజులందఱు వచ్చిరనియు, పాండురాజుగూడ వచ్చిచూచుచున్నట్లును తెలిపినాఁడు.

తెలుఁగులో యుద్ధప్రారంభమునకుఁ గారణము అశ్వత్థామ సోపాలంభవాక్యములకుఁ గినిసి కర్ణుఁడు తలపడుటయే యైయున్నది. కాని బం. పరి. పాఠమును బట్టి అర్జునుఁడు కృపుని రథమునకుఁ జుట్టు తిరిగి యాతనితోఁ బ్రారంభించిన ట్లగపడుచున్నది. కృపభంగమైన పిదప ద్రోణునితోడను, అనంతరము ద్రోణపుత్రునితోడను, ఈతనితోడ యుద్ధముచేయుచుండఁ గర్ణుఁడు మధ్యనచ్చుచేఁ ద్రోణపుత్రుని ఐదలి కర్ణునితోడను, పిదప భీష్మునితోడను, సుర్యోధనునితోడను, పిదప సంకులయుద్ధమును జేసిన ట్లగపడుచున్నది. కాని తిక్కన యుద్ధవర్ణనము వేరుమార్గమున నొకక్రమపద్ధతి నవలంబించిన ట్లున్నది.

మొదట నశ్వత్థామపైఁ గినిసి కర్ణుఁడు తలపడఁగా, ద్రోణుఁడు ద్రోణసుతుఁడు, కృపుఁడు, శాంతనవుఁడు వానికి ముందుగనె గడంగిరి. సంకులయుద్ధము జరిగినది. ఇందు మొదట నర్జునుఁడు శత్రువులపైఁ జేసిన బాణప్రయోగముగాక శత్రుబాణముల నొక్కఁడు నెట్లు చక్కసాబాలుగా వ్రయ్యలు వాపెనో, తుత్తునియలుగాఁ ద్రుంపెనో ఇసుమంతలుగా నఱుమాడెనో, చిఱునుగ్గుగాఁ బొడిచేసెనో వర్ణించెను. పిదప వర్మాస్త్రసంబులను శిథిలముచేయుట పగతుర జర్జరితాంగులను జేయుటను వర్ణించెను. దీని ఫలముగా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శక్తిస్ఫార ధనంజయాయతభుజా సంరంభగాండీవని
ర్ముక్తక్రూరశరావళీవలితశత్రువ్రాతముల్ శోణితా
సిక్తాకారతఁబొంది సాంద్రకుసుమశ్రేణీ వికాసోల్లస
ద్రక్తాశోక తరువ్రజంబులక్రియ రంజిల్లి యొప్పె"

నని వ్యక్తపఱిచినాఁడు. తదవసరమున దొర లొక్కఁ బెట్ట నర్జునుం బొసఁ
వుట, అప్పుడీతని బాణవిజృంభణము:

సమవిషమ వినిర్మోన్నత
సమీప దూరస్థలములు సదృశేములుగఁ జి
త్రము క్రియ నవిహతగతులను"

చను నాతని రథగతిచే బలమును రెండుపాయలుగను, నాలువుగను,
మూలల నానాశేకలాకృతిగను జేసి వలయముల్ గని చించి చిక్కఁబఱి
చుట, ఈ మొదలగు శిక్షితచిత్ర సంగరవిశేషముల నత్యద్భుతముగా
వర్ణించి "యత్తటిక సహస్రాశ్వతనూజు సారథి రథాశ్వేచయధ్వజ
ముల్ పరాస్త్ర శస్త్రక్షతి లేక యొప్పె" నని మరల దానిస్థల
మును వెంటనే వర్ణించి చెప్పినాఁడు. యుద్ధసమయమున నర్జునుఁడు
'వేల్పువచ్చినయట్ల మేనువొంగ, నలిరేగి' యుండునో అట్లే తిక్క
నార్యున కట్టి యుద్ధవర్ణన సందర్భమున నత్యావేశము గదురును.
అర్జునుని సంకులయుద్ధమును వర్ణించి, 'యీ సంగ్రామం బభిరామం
బయ్యు నెట్లు ఘోరప్రకారం బయ్యెనో' ప్రబంధరీతి నలంకార
భూయిష్ఠంబై పటుసమాసజటిలం బగు దీర్ఘంబైన గద్యలో వివ
రించినాఁడు. ఇంతవఱకు సంకులయుద్ధవర్ణనరీతు లైనవి. ఇక "సవ్య
సాచి ప్రత్యేక ప్రధన పటూహాలాయత్తచిత్తుం డయ్యె"నట. మొదట
'వృషభంబున కాదికొను చెబ్బులియునుం బోలె రాధేయుఁ డెన నడ


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెను." వీరిద్దఱు నొండొరులఁ దలపడుట సూచి యుత్కంటమను నచ్చెరు వాటు గొనుకంబు నడర నయ్యిడ నాపురుసేన లారక చూచుచుండె నట. తిక్కన ద్వంద్వయుద్ధవర్ణనలలో నీరీతి వర్ణన మొక విశేషము. 'వెఱచి నూతిపుత్రుఁడు పఱచుటయు,' పార్థుఁడు ద్రోణునిపైఁ బోఁదలంచి "గురులకు మారొక్కనియెదము రాజధర్మంబున కీడునఁజేసి యింత పుట్టఁగవలసెఁ" అని సమర్థించుకొనుచు నెదురొక్కెను. ఇది తెలుఁగు బ్రౌన్‌దొరగారి ప్రతిలోనున్నదిగాని తిక్కన ప్రతులలో గానవచ్చుటలేదు.

అర్జునుఁ డాచార్యునకు భరంబుగ నేల్లాఁటనుజూచి యశ్వత్థామ యాతనిఁ దాఁకెను. ద్రోణతనయుఁ తూణీరంబులు శరశూన్యంబులగుటచే, నధికుండగు నప్పాండవమధ్యముం గనుఁగొని కృపుఁడు సెంగటం దలమోపిన, గురుపుత్రుని రథమువిడిచి యాతనిం గవిసెనట. క్రమముగా నొకరిపిదప నొకరితో నీతనికి పోరు సంభవించుటను ఎట్లు సకారణంబుగ వ్యక్తముచేయుచున్నాఁడో తిక్కన పరికింపుఁడు. కృపుఁడు ప్రయోగించిన శక్తినిగూడ 'గడికండలు' చేయఁగా నాతఁడు తేరుడిగ్గి కవిసి తుదకు వెఱఁగుపాటున ద్రోణపుత్రుని రథం బెక్కెనట. అప్పుడు సేనలన్నియు భీష్ముని మరువుసొచ్చుటయు, యుధ్యవచ్చిన వృషసేనాదులను జంపి భీష్మునితోయుద్ధముచేసి యాతఁ డొల్లఁబోయి సోలుచు రథకూబరమాత్రఁగ జేసికొని నిల్చినట్లుగా నొనర్చెను. పిదప నుత్తరుఁడు వెనుకకు లాగుచున్నను 'కవ్వడి నవ్వుచు' నేనుండ నీకోహటింపనేల యనిచెప్పి 'ఎల్లపనులును జక్కనయ్యె రాజొక్కఁడుండు గొఱంత' యని యాతనిపైఁ దేరుఁ బోనిమ్మనెను. దుర్యోధనుఁ డీతనికిఁ జాలలేక సైన్యములు విచ్చిపాఱి నీశ్వరుఁడను మరలుటయు, వీరిని వెంబడించి తనతోడంబుట్టువుల ప్రతిన లూహించి


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొండుసేయ నొల్లక ధార్తరాష్ట్రులను భంగ పెట్టందలంచి సమ్మోహనాస్త్ర ప్రయోగముం జేసెను.

దీనినిఁబట్టి మూలమునంఁబలిక్రమముననుసరించెను, తిక్కన రచనయందలి క్రమమునుసరించెనో భేదము కలదో, తిక్కన యుద్ధవర్ణనము మూలములోవలె దారి తెన్ను లేక యుండక యొకనిర్దిష్టక్రమము సహేతుకమార్గము (a logical order and arrangement)తోఁ గూడి యున్నదని చూపుటకే యింతగాఁ జెప్పఁబడినది.

దీనినిఁబట్టి తిక్కనార్యుఁడు గ్రహించిన సంస్కృతమూలప్రతి యిప్పుడు దొరకినహానిలో నతిప్రాచీనంబని తలంపఁబడుచుండి, బందార్కరు పరిశోధనాలయమువా రవలంబించిన పాఠమునకు మూలమైనట్టి ప్రతికే, దగ్గరగా నుండియుండుననియు, "నందలియర్థంబు సంగతంబు నేసిన్నికొని కావ్యకళాదృష్టితో నద్దాని నొక "ప్రబంధంబుగ" రచింప దొరకొనిన సందర్భమున నసేకవిధములను మార్పుల నాతఁడు చేసెననియు, వీనిలోనియర్థము సందర్భానుసారముగా కొన్ని దక్షిణదేశపు మూలప్రతులలోని కెక్కుట సంభవించియుండుననియుఁ దలంచుట కవకాశ మేర్పడుచున్నది. ఆ మహాకావ్యంబు నర్థంబు, సంగతంబునేయునెడల నాతఁడొనర్చిన మార్పులయొక్క సారస్యమును, ఔచిత్యమును గొంతవఱకు కాయాభాగములను మూలముతో సరిపోల్చినప్పుడు గమనించియే యున్నాము. ఇఁక నాతనిస్వతంత్రకల్పన లాతనికళాప్రతిభల నెట్లు వ్యక్తపఱిచెనో పరిశీలింతము.

---



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

## ౮

### తిక్కనార్యుని కళాప్రతిభలు

ఆంధ్రవాఙ్మయమున నాంధ్రకవులు ప్రత్యేకముగా బరిణతి నొందించినదియు, కేవల సంస్కృత మూలమునకు భాషాంతరీకరణ గ్రంథమని చెప్పఁబడనిదియు నగు కవితాశాఖ యేదియని ప్రశ్నించి నచో నది యాంధ్రప్రబంధశాఖయే యని చెప్పక తప్పదు. ఇది శిష్ట కవితాశాఖయని చెప్పఁదగియున్నది. ఆంధ్రవాఙ్మయము రెండుశాఖలు గలదిగా బయలుదేరిన ట్లగపడుచున్నది. అందు దేశీయచ్ఛందములో రచింపఁబడి, ద్విపదలు, పదములు, పాటలు మొదలగువానిరూపమున నుండి జనసామాన్యమున వ్యాప్తిఁ జెందియున్న దేశీయకవిత మొదటిశాఖ. ఇది తరువాతికాలమున భారతాది గ్రంథములరూపమున బయలుదేరిన శిష్టకవితయొక్క ప్రాబల్యముచే నణఁగఁద్రొక్కఁబడినను, నంతఃప్రవాహినిగాఁ బ్రవహించుచు నప్పుడప్పుడు పాడనూపుచునే యున్నది. దానిచిన్నె లే సోమనాథ రంగనాథాది శైవవైష్ణవకవుల ద్విపద కవితలయందును, తరువాతికాలమున పల్నాటి వీరచరిత్ర, కాటమరాజుకథ, చిన్నన్న ద్విపదలు, బొబ్బిలిపాట, బాలనాగమ్మకథ, లంకాయాగము, కుచ్చలకథ, లక్ష్మణదేవరనవ్వు మొదలగు వానియందును, నింక నసేకములగు స్త్రీలపాటలయందును గొంతవఱకుఁ గానం బడుచున్నవి. ఈ దేశీయకవితాశాఖకి నవలంబించి రచింపఁబడిన ద్విపద గ్రంథములు, నాటకములు నసేకములు దక్షిణదేశ వాఙ్మయశాఖలలో గూడఁ గానవచ్చుచున్నవి. అందలి నాటకములన్నియు సంస్కృత నాటక నియమముల ననుసరించి రచింపఁబడినవిగాక దేశీయపద్ధతి నను



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సరించియున్నవి. ఉత్తరాంధ్రమున నింతకాలమునుండియు స్త్రీలపాట లమూలముగా నైన నిలచియుండిన యీ దేశీయకవిత యిటీవలి కాల మున పాశ్చాత్యనాగరకత, పాశ్చాత్య విద్యానిధానములను స్త్రీజన సంఘమునఁగూడ విశేషముగ వ్యాపించుచుండుటంజేసి, కళ్లజోళ్లు, కాలేజీలు, హార్మనీలు, బ్యాండుట్యూసులు మొదలగువానియం దభ్యా తాదరముగల యిప్పటి నాగరకస్త్రీజనము పాఁత ముసలవ్వలపాటలయం దాదరము లేని వారగుచుండుటచే నవి యంతరించిపోవుటయే శట స్థించునట్లున్నది. కావున నాశాఖాకవిత కేవల మంతరింపకుండునట్లు గా నిప్పటికిని వృద్ధస్త్రీలయొద్ద నిలచియున్న పాటలను పోసుచేసి పరిశుద్ధమగు పాఠముతో నచ్చువేయించి యీ దేశీయ కవితాశాఖను గాపాడవలసిన యావశ్యకత గనఁబడుచున్నది.

నన్నయకుఁ బూర్వము రెండుమూడుపండల యేండ్లనుండియు కన్నడదేశమునందు వలెనే, యాంధ్రదేశమునందును శిష్టకవితారచన ప్రారంభింపఁబడి యుండునుగాని, "ఆహుఁ గద్యపద్యాది ప్రబంధ పూరిత సంస్కృత భూయిష్ఠరచన"కు నన్నపార్యుఁడే గట్టిపునాదులను వేసినవాఁడని చెప్పకతప్పదు. ఈతని తరువాతికవులును, అందు ముఖ్య ముగా తిక్కనార్యుఁడు నీ శిష్టకవితామార్గమునే యనుసరించినను, కేవల మాదారినేపడిపోక తన కవితయం దాంధ్రదేశీయతాగుణము నాంధ్రజాతీయము నచ్చుపడున ట్లొనర్చి యసమానంబులను తనకళా ప్రతిభలను వెలయించి, స్వతంత్రముగ నాంధ్రకవిత బీజములను వెదచల్లి యాంధ్రప్రబంధశాఖకు మార్గదర్శకుఁ డైనాఁడు.

తరువాతికాలమునందలి యాంధ్రకవులు నీతని మార్గములనే యనుసరించినను, ఈ వాఙ్మయమునై సంస్కృతభాషాప్రభావమునకు, ఆలంకారిక నియమముల ప్రభావమునకును దోడుగా నాయాకవుల స్వ.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పాండిత్య ప్రకటనోద్యోగము ప్రబలుటచే, నీప్రబంధకవితయే తక్కిన శాఖలనన్నిటిని ద్రోసివైచి, తానై నిలచినను, మొత్తముమీఁదఁ దన సహజ లావణ్యమును గోలుపోయి, కానరా నొకవిధమగు కృత్రిమ రామణీయకమును వహించి విజృంభింపసాగినదని చెప్పవలసియున్నది. ఇట్లాంధ్రప్రబంధ పరిణామము నన్నెచోడ తిక్కనాదులకాలము నుండియు నన్వేషించి తెలుసుకొనవలసియుండును. ఆంధ్ర ప్రబంధ కర్తయాంధ్రకవితా పితామహుండగు నన్నపాని పెద్దనార్యుఁడనియే తలంపఁబడుచున్నాఁడు. కాని నిజముగ నాంధ్రప్రబంధకన్యకు పితామహుఁడు పెద్దనార్యుఁడేయైనను, నంతకంటె ప్రపితామహుఁడు తిక్కనార్యుఁడు మఱియొకఁడుగలఁడని మనము ముఖ్యముగా గుర్తింపవలసియున్నది. పెద్దనార్యుని తరువాతి సాహిత్యచక్రవర్తులంతయు తాతకు తప్పులుదిద్దినట్లుగా పితామహునికవితకు మెఱుఁగువెట్ట యత్నించినట్లు కనఁబడుచున్నను, వీరుపెట్టినది తదకు మెఱుఁగేగాని సహజకాంతికా లేదు. వీరిసాహిత్యచక్రవర్తిత్వమే యీ ప్రబంధములందు సహజకవిత సన్నగిలుటకు ముఖ్యకారణంబైనది. ఆంధ్రభావములో సహజకవితను రుచిచూడవలెనన్న భారతకవులయొద్దకు, నందు ముఖ్యముగా తిక్కనార్యునొద్దకుఁ—బోవలసినదే. తరువాతికవులలో పలువు రాతని కవితాచ్ఛాయల ననుసరించి రచింపయత్నించిరిగాని, ఆ కవితాశిల్పము, ఆసహజగుణసంపదయేయొక్కనికిని సంపూర్ణముగా నబ్బియుండలేదు. తరువాతి యుగమునందలి కవులకు స్వపాండిత్యప్రకర్ష ప్రకటనోద్యోగము, అపూర్వకల్పనా సంయోజనమందుఁ బ్రీతి, శబ్దాడంబరమునందు లౌల్యము, అలంకారికనియమములందు, సాంకేతికజీవితమునం దాదరము హెచ్చుగుటతటస్థించుటంజేసి తిక్కనార్యుని సహజకవితయందు వారిదృష్టి సరిగాఁ బడలేదు. వారి యభిప్రాయములకు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సరిపడిన కొన్ని సందర్భములందు మాత్రమే తిక్కనకవిత ననుకరింప యత్నించి, ఆసందర్భము నట్లు రచించుటలో తిక్కనచూపిన యూచిత్యపరిజ్ఞానమునైనను సరిగా గుర్తింపక యాతనివర్ణనల కింకను మెఱుగు పెట్టఁ దలంచినవారై తమపాండిత్య ప్రకర్షనే చూపుచు వికృతపువర్ణనలలోనికి దిగినవారైరి. భారతకథ యను మేలిమిబంగారమునఁ దన సహజకవితా చాతుర్యముచేనసమానతేజోవిరాజమానంబులగు ప్రబంధమణులను పొదిగి యాంధ్రవాణి కమూల్యాలంకారములను జేసినవాఁడు తిక్కన. పైబంగారమునూనఁ వికృతపునగిషీపనులను విపరీతముగాఁ జేసిచూపుటచే నందు పొందుపరుపఁబడిన ప్రబంధమణుల సహజనిలాసమును, గాంతిని తగ్గించినవారు తరువాతి ప్రబంధకవులు. పురాణప్రబంధయుగముల మధ్యనున్న శ్రీనాథయుగ మొకసంధియుగమని యింతకుఁ బూర్వమే చెప్పియున్నాను. ప్రబంధావతారమార్గము నన్వేషించి తెలిసికొనవలె నన్నచో నీసంధియుగముందలి కవులు పూర్వయుగము నందలి పురాణకవితలలో నిమిడియున్న ప్రబంధచ్ఛాయలను వైకిఁదీసి, వీనికి సంస్కృతమహాకావ్య విశేషముల నింకనుజేర్చి, తమపాండిత్య ప్రకర్షను జూపుకొనుచు, నెట్లు క్రమముగాఁ బూర్వయుగముందలి పురాణకవితశసు, సంస్కృతకావ్యమునకును భిన్నమయ్యెను, వానియంశములనుమాత్రము కొన్నిటినిగ్రహించి యొకప్రత్యేక స్వతంత్రస్వరూపమును బడసిన యాంధ్రప్రబంధముగాఁ బరిణతి నొందించినారో పరిశీలింపవలసియుండును. ప్రబంధస్వరూపనిర్మాణము (Form construction) విషయమునఁ దరువాతికవుల సాధన కొంతతోడ్పడినను, ప్రబంధలక్షణములలో నుత్తమలక్షణము లనేకములు తిక్కనార్యుని కవితయందే కానవచ్చుటంజేసి యాతనికవితయే యాంధ్రప్రబంధమునకు మూలము—పుట్టుకస్థానము నని చెప్పఁదగియున్నది.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనార్యుఁడు సంస్కృతమూలమునందలి కథనే తెలుఁగున రచించుచున్నను, ఈవిరాటపర్వమున నొకవిధముగ పాత్రైక్యమునుసము కూర్చుట కెట్లు ప్రయత్నించెనో యిదివరకే కొంత చెప్పియున్నాను. ఆంధ్రప్రబంధమున కితఁడే దారిచూపెననుటకుఁ దగిన మతికొన్ని నిదర్శనముల నూహించి విడిచెదను. సంస్కృతమూలమునఁ గానరాక, యీతఁడు స్వయముగాఁ జేర్చెననవలసిన విమర్శము లనేకములు ప్రబంధపక్కి కి మూలములైనవి. అందు తిక్కన దేశాభిమానమును వ్యక్తపఱచు దేశీయాచారవర్ణనలును గలవు. విరాటపర్వ మొక ప్రబంధమనుటకు దగిన యీక్రిందిసామాన్య ప్రబంధలక్షణములను, సందర్భములను గొన్నిటిని గమనింపుఁడు.

ఇష్టదేవతాస్తుతి, తానురచింపఁబోవు కృతినిగూర్చిన వితర్కము, కృతిప్రశంస, కృతిపతినిగూర్చిన యాలోచన, (ప్రబంధమండలి కధినాథుఁడు,) స్వప్నము, కృతిపతితనకుఁ గృతినిమ్మని యడుగుట ప్రతిజ్ఞ, మధ్యంతరములు, కృతిపతిసంబోధనము, వస్తునిర్దేశము, (సుఖితసము జ్వలాకృతులు), విరాటపురప్రవేశము, కృతిపతిసంబోధనము, ఆశ్వాసాంతగద్యము. రెండవయాశ్వాసమున భీముని మల్లయుద్ధవర్ణనము, కీచకుఁడు ద్రౌపదిని చూచుట, మోహించుట, ద్రౌపదీకీచకుల సంభాషణము, సుదేష్ణసహాయము, కీచకుఁడు మోహమునఁ బరితపించుట. కీచకునిశృంగారవిలాసవర్ణనము, ద్రౌపదినిఁ బట్టుకొనఁబోవుట, తన్నుట, ద్రౌపది భీమునితోఁ దనభంగపాటు చెప్పుకొనుట,—వరూధిని భంగపాటు,—ప్రభాతకాలవర్ణనము, సూర్యోదయవర్ణనము, కీచకునిశయకము, కీచకునివిరహతాపము, ఉద్యానవనవిహారము, చంద్రకాంతశిల్పముచేయుట, శిరోపచారములు, సూర్యాస్తమయవర్ణనము, తమోవర్ణనము, నర్తనాగారప్రవేశము, కీచకవధ, కృతిపతి సంబోధనము, ఆశ్వాసాంత గద్యము,


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మూడవయాశ్వాసమున నుపకీచకులవధ, దుర్యోధనుఁ డీవృత్తాంతమును వినుట, చానిఫలము, దక్షిణగోగ్రహణము, ఉత్తరగోగ్రహణము, యుద్ధము, పాండవులు విరటునకుఁ గమ్మెజేంగించుకొనుట, విరటుడు ఉత్తరను దోడితెచ్చుట, లగ్ననిరూపణము, వివాహము, తరలివచ్చుట, వివాహవిధులు, తెర యెత్తుట, తలంబ్రాలు, అరణమిచ్చుట.— ఈ విషయములను దరువాతి ప్రబంధకథాభాగములతోఁ బోల్చి చూచిన, కథాస్వరూపమున నెట్టిభేద మున్నను వర్ణనావిషయములందు విశేషముగా ప్రబంధచ్ఛాయలు కనఁబడకపోవు. ఈ వర్ణనాంశములలో మూలములో లేని దేశియాచారములకు సంబంధించిన యనేకవిధములను విశేషములను స్వయముగా తిక్కనార్యుఁడు తెచ్చిపెట్టి, యీ భాషాకృతిగ్రంథమునై నాంధ్రతాముద్రఁ దగిలించి యాంధ్రకవితాప్రపంచమున వసలివేసినాఁడు. మూలకథపై నీతఁడాంధ్రతాముద్రము వేసిన రీతినిబట్టియే యీతని కళాచాతుర్యము, ప్రతిభామహత్వము నెల్లడియగుచున్నవి. కావున నీతఁడు స్వయముగాఁ దెచ్చిపెట్టిన విశేషములను, వాని కాయాసందర్భములఁ గల పొందికను గూర్చి యించుక తెలిసికొందముగాక.

విరటుని కొలువులో పాండవులు ప్రవేశించి తాము మెలగు రీతులను సంప్రతించుకొను సందర్భమున నకులసహదేవు లశ్వశిక్షణ గోపాలనములఁగూర్చి చెప్పిన సీసపద్యముల యర్థ మేమియు మూలమునఁ గానఁబడదు.

"గోడిగజాతిలోఁ గొదమ పెంటుల నేర్చి
మావుల హత్తించు మార్దవంబు"

ఇత్యాది సీసపద్యము తిక్కనార్యుని యశ్వశాస్త్ర పరిజ్ఞానము జాటుచున్నదే కాని మూలమునుండి గ్రహింపఁబడినది కాదు. తిరువాళి విరటునియొద్ద చెప్పిన


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"అనయవలక్షణం బాయుష్ప్రమాణంబు
గర్భంబు లింగితాకారములును"

అను పద్యమునఁగూడ మూలమున లేని విశేషములు దెలిపి యశ్వశిక్షణ మతోడఁ దనకుఁ గల సన్నిహితపరిచయమును తిక్కన సూచించినవాఁడుపలె నున్నాఁడు.

"అశ్వానాం ప్రకృతిమ్ వేద్మి వినయం చాపి సర్వశః,
. దుష్టానాం ప్రతిపత్తించ కృష్ణ్నంచైవ చికిత్సితం.
న కాతరం స్యా న్మమ వాజివాహనం
న మే స్తి దుష్టా బడబా కుతో హయాః."

ఇంతమాత్ర మే సంస్కృతమూలమునఁ గలదు. సహదేవుఁడు తనకుఁ గీలారితనమునఁ గల ప్రావీణ్యమునుగూర్చి చెప్పుచు ధర్మజుని చింతఁ బాపుటకుఁగా పలికిన

"నంజలనైనను వల నేర్వఁడఁగ నొక
భంగిఁ జేఁపఁగఁ జేసి పాఁడిగొనఁగ"

అనుపద్యమునకు మూలమున సరియగు శ్లోకము లేమియు లేవు. ఇఁక విరటునియొద్ద మాత్ర మిట్లు పలికిన ట్లున్నది:—

"వ్యక్తభావానపి జానామి రాజన్ పూజితలక్షణాన్,
యేషాం మాత్ర ముపాఘ్రాయ అపి వంధ్యా ప్రసూయతే."

తెలుఁగులో నిచ్చట మూలములోని విషయములొక్కొన్ని గానవచ్చుచున్నను గోవులకు సంబంధించిన రోగములనుగూర్చి తిక్కనయించుక పెంచినాఁడు.

"నాచేతం గ్రేపులు పురాణించుటంజేసి కొండొకకాలంబు నీకడుపులం బెనుతు నేనగునని కైకొనిన నాఁబోతుపంచితంబు మార్కొని


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నఁబై గాలిపీచినను గొడ్డునకైనను జూలునిలుచు నుంగిడి యదురుఁ ద్రిక్క్ర యనువానికి నా షేరు చెప్పినం జాలు మతియుఁ బసికివలయు తెఱఁగున్నెల్ల నెఱుగుదు,"

పీనివలన తిక్కనార్యుని పశుశాస్త్ర పరిజ్ఞానము, లేదా వస్తు పరిశీలనాశక్తి వ్యక్తమగుచున్నదని చెప్పనలసియున్నది. నుంగిడి, యదురు, ద్రిక్క్ర మొదలైన రోగములను సూచించుపదములను, వాని చికిత్సావిధానములను, ఆంధ్రదేశమున పరిపాటిలో నున్న వానిని గ్రహించి సందర్భానుకూలముగా మూలమును బెంచినాఁడు.

విరటుఁడు క్షత్తరను బృహన్నలకు నర్తనమునకై యప్పగించు సందర్భమునఁగూడ దేశీయాచారములను విశేషముగా వర్ణించియుండుట నిదివఱకే చూపియున్నాము. ఉన్నత రాజవంశీయులందలి కన్యకలఁ దగిన ప్రవర్తన మీ యుత్తరయొడల చూపినాఁడు తిక్కన. విరటుఁడు తనగాదిలికూఁతు సుమిత్రరీతి నుపలాలించి బృహన్నల దెసం గనుంగొని సాదరదరహసిత రుచిరాననుండై యిమ్ముగను నీకు నాట గఱపందగు పాత్రం బగునేయని యడిగి కర్పూరసహితంబగు తాంబూలంబు వెట్టి, చిత్రంబులగు చీనాంబరంబు లిచ్చి, మణిమయంబులగు నాభరణంబు లొసఁగి సంభావించెనట. ఈయాచారములు దేశీయములే గాని మూలగ్రంథములోనివి కావు. ఇంతేకాక కూఁతు నప్పగించు విధానము "ఇక్కన్నియ నెచ్చెలులతోడ నాడుచిగినయది గాని యింతకు మున్ను చ్చేడియ శిక్షయొఱుఁగదు సుమ్మీ... నెలఁతకేఁగుఁగడయు నీవకావె" అని యుచితంబుగాఁ బలుకుటయు నంగనహస్తముఁ బట్టి తక్కరంబు నఁగదియించుటయు,-

"ఎల్లచుట్టములును దల్లియుఁ దోడును
జెలియుఁ బరిజనంబుఁ జిలువనీకు గురువ"

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యని కూతునకు బుద్దులు చెప్పి యీమె గురువులనెడల వర్తించుకొను రీతి. దెలుపుచు నయ్యిరువుర నొండొరుల కప్పగించుట—ఇది యంతయు తిక్కనార్యుఁడు కల్పించినదే.

భీముని మల్లయుద్ధమును వర్ణించు సందర్భమునఁగూడ తిక్కనార్యుఁ డాంధ్రదేశమున తనకాలమందలి మల్లులు పట్టు కుస్తీపట్టులను వర్ణించియుండుటను గమనించితిమేయున్నాము. ఇక్కడనే కాదు, కీచకుని జంపుసందర్భమునఁగూడ భీముఁడు తన మల్లయుద్ధ నైపుణ్యమును జూపినాఁడు. అక్కడకూడ వీరి కుస్తీపట్లను తిక్కన యొక సీసపద్యమున వర్ణించినాఁడు. వివాహసందర్భమునఁగూడ తిక్కనార్యుఁడు విశేషముగ దేశీయాచారములను పనిపట్టి వర్ణించియున్నాఁడు. ఉత్తరా వివాహసందర్భమున పాండవులు ప్రకాశులై యుపప్లావ్యమున వసియించియుండఁగా వీరినిఁజూచుటకుఁగా ముందు బలదేవాదులు వచ్చిరి. అప్పుడు హరి లలితమణివిభూషణములు, రుచిరాంబరములు మొదటఁ గుంతీపుత్రుల కెల్ల నిచ్చి పిదప ద్రుపదజ కిచ్చినటు. పిదప బహుదేశముల బంధుమిత్రవర్గములు రెండు దెఱంగుల చుట్టంబులునైన భూపతులు పెండ్లికి వచ్చినారు. విరటుఁడు పురంబున నుత్సవంబు సాటించినాఁడు.. అంత,

"కలువడములు మణితోరణ
ములు గట్టిరి క్రముకకాండ మోచాస్తంభం
బులు నాఁటిరి కుంకుమమునఁ
గలయ నలికి క్రమ్గ లిడిరి కర్పూరమునక్."

మత్స్యవిభుఁడు నుజ్వలలీల వహించి భూమిదేవానయనాదికృత్యపరులైన జనంబుల గారవించుచుండెను.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఉత్తర నలంకరింప ను
దాత్తాభరణాదివస్తు తతి యొసఁగి నరేం
ద్రోత్తముఁడు నేర్పుగల చెలి
కత్తియలం బుచ్చెఁ బ్రీతి గడలుకొనంగన్."

తాను వైవాహికవర్తన సంవిధాన సావధానుండై లగ్నం బా
సన్నంబగుచు వచ్చినని ధర్మతనయున కెఱింగింపం బనిచెను. ఆక్రమ
బంధుజనులఁ గూర్చుకొని యభిమన్యునకు శృంగారంబు సేయించి భద్ర
గజారూఢుం జేసికొని తరలివచ్చెను. ఆ సమయమున యోగ్యవస్తువుల
విస్తరిల్లిన క్రాంత నడిచినది. విరటుని నుందిరమునకు వరుఁ డేతెం
చారలు శంఖ జయఘంటా పణవాది నిర్ఘాణంబులతోడ నెమరొక్కొని
నేసలు చల్లిరి (ఎదురుసన్నాహము). విరటుఁడు సంభ్రమమున నింటి
యొద్ద పూజాపరుఁడై యుండెను. అవసరము తెరయొద్ద కృష్ణ యుధి
ష్ఠిర పార్థ మత్స్యవర లవ్యభూవరులను నిలిపిరి. తెర యెత్తిరి. అమ్మా
నినియుఁ గురూరుఁడు ననోన్యావలోకనము నేసిరి. పిదపఁ దలంబ్రాలు;
పాణిగ్రహణము; వధూవరు లేకాసనమున నుండుట; హోమసమయ
కృత్యములు; వివాహమైన పిదప మత్స్యరుహీనాథుండు మణిభూష
ణాదులు పల్లెరంబులఁబచరించి పాండవులకు వాసుదేవ పురస్సరంబుగా
గట్ట నిచ్చుట; బంధువుల కర్హసత్కారంబులు; సౌభద్రున కరణం
బిచ్చుట; యీ మొదలగు వైవాహికాచారముల విశేష వర్ణనమం
తయు తిక్కన స్వయముగాఁ దెచ్చి పెట్టినదే. మూలములో

"ప్రతిగృహ్యచ తాం పార్థః పురస్కృత్య జనార్దనమ్,
వివాహం కారయామాస సౌభద్రస్య మహాత్మనః;
కృతే వివాహే తు తదా ధర్మపుత్రో యుధిష్ఠిరః,
బ్రాహ్మణేభ్యో దదౌ విత్తం యదుపాహార దచ్యుతః."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని వివాహమంతయు రెండు ముక్కలలో నెనరఁగొట్టి వేయఁబడి యున్నది. ఈ వివాహసమయ సముదాచారముల నన్నిటిని తిక్కనార్యుఁ డెంతయో స్వాభావికముగా వర్ణించి తరువాతి ప్రబంధకవులకు మార్గదర్శకుఁ డయ్యెను

## తిక్కనార్యుని వర్ణనలు

తిక్కనార్యుని వర్ణన లన్నియు సహజసుందరములు గాని కృత్రిమభావగర్భితములు కావు. స్వాభావికములు, సందర్భానుకూలములు నై యుండునేకాని సాంకేతికములును (conventional), పాండిత్య ప్రకర్షను జాటునవియు నై సమయము దొరకినది గదా యని చేయఁబడినవిగా నుండవు. ఉదాహరణమునకు ఒక విశేష మేమనఁగా, వర్ణనలకూడ కథాగమనమునే సూచించుచుండును గాని వర్ణనలకొఱకుగా కథ ఆగిపోయినట్లు కనఁబడదు. కథావేగమున నావర్ణన మధ్యవచ్చినను, అందలి వర్ణితాంశములు స్ఫుటముగ మనకనులయెదుట గోచరించినట్లయి మనదృష్టి యావర్ణిత వస్తుస్వరూపముచే నాకర్షింపఁబడునే కాని వర్ణనపద్ధతిపై ప్రసరింపదు. భావస్ఫురణము వెంటనే కలుగిక యావర్ణన శ్లేషార్థములతోడను, గూఢభావములతోడను నిండినదై భావవేగమునకు లేదా కథాగమనమునకు నడ్డులేగిలినపుడే మనదృష్టి యావర్ణనయొక్క బాహ్యరూపంబును రచనాశైలీచమత్కారములందుఁ దగులొక్కనును. తిక్కనార్యుని వర్ణనలలో ననేకములు తరువాతి ప్రబంధవర్ణనలకు మార్గదర్శకము లైనవని చెప్పనలసియున్నను, ఆతని భావసౌందర్యము మనల నాకర్షించినట్లు భాషాసౌందర్యము మనమనముల ముందుగా నాకర్షింపదు. ఈ రెంటికి నట్టి సూక్ష్మమైన పొందిక గల్పించుటలో నీతని చాతుర్యం బప్రతిమానము. కేసినీవృత్తివర్ణనముఁ గూర్చి యింతకు పూర్వమునఁ జెప్పఁబడినది. ఇక్కడ దాని భీకర



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రూపమును మనకనులయెదుటఁ బెట్టుటయే యాతని ముఖ్యోద్దేశము. ఎందుకనఁగా, పాండవులు వారియమ్మలు పెట్టుట కనువై యితరులు చెంతఁ జేరరానిదై యుండవలయును. ఇతరు లెప్పుటకు వీలులేనిదై భయమును గొల్పునది గావలయును. ఆయుగ్రము లితరులకుఁ గనఁబడకుండ దట్టమైన జొంపములు కలదై యుండవలయును. దానిపైఁ బెట్టినఁ దను యాయుధముల నెవరైన సుర్తించి పైకి లాగుటకు రేమో యనుదిగులు లేకుండ పాండవులు యథేచ్ఛనుండుట కనువైనదై యుండవలెను. ఇట్టి లక్షణములు కలదని చెప్పుటయే తిక్కన చేసిన వర్ణనయొక్కఫలము. దాని స్వరూపమును సీసపాదములలో చక్కఁగా వర్ణించి, అట్టిదానిని చూచిన వారికిఁ గలుగు భావమును సీసగీతికలో పటుదీర్ఘసమాసములలో వర్ణించి చెప్పినాఁడు. ఈ వర్ణనకొఱకుగా కథ యించుకంతైన నాఁగినదేమో చూడుఁడు. ఆసందర్భ మెంతపాండిత్య గలదై యున్నదో. ధర్మజుఁడు తిక్కన యస్త్రములమాట యెట్లున్నను, గాండివము మనతోఁ గోనిపోయినచో నగపాటు నిశ్చయము గావున దీని నెచ్చటనైనను పెట్టి చనవలయునని చెప్పినాఁడు. తీసికొని చనుట విషయములోఁగాని, యొక్కచో బెట్టిచనుటలోఁగాని తిక్కన యన్నివిండ్లు నొకయెత్తును, గాండివ మొకయెత్తు నైనది. ఏలయనఁగా, "నది పెనుబాము చందమున నెంతయు భీషణమై జనంబులక్ బెదరఁగఁజేయు"ను. అట్లగుటఁ బెట్టి చనక్ వలయునని, దానిని బాయుటకు హృదయ మియ్యకొనం జొరకున్నను, కిరీటి యెట్లో యూరియాడు చిత్తంబు నుత్తలం బుసిపికొని, అట్టి భీకరంబగు నాయుగ్రమును బెట్టుటకు యోగ్యస్థలనిరూపణంబుసేయ నలుదిక్కులం బరికించెనఁట. ఆసమయమున ప్రేతభూమి పరిసరారణ్యాంబునఁ దన యుద్దేశమునకుఁ దగిన ఆభీలభుజగచండమూర్తి శమీతరుచక్రవర్తి నాఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డు గనియెను. అట్టి చెట్టాతనికిఁ గనఁబడియెనని చెప్పెనేగాని తానుగా నాచెట్టు వర్ణించుటకు దొరఁకొనలేదు. తాను గనుఁగొనిన యావృక్షము తమపని కుపయోగించునని ధర్మజునికి నచ్చఁజెప్పువాఁడువలెనే దాని భీకరాకారము నాతనికి

"పక్షి వ్యాకులముం బరేతనిలయ ప్రాంతోత్థముక్ ఢాకినీ
రక్షోభూత పిశాచగోచరము దుర్గంధంబునై చూడఁ జి
త్తక్షోభం బొనరించున ట్లగుటఁ జెంతం జేరరా దీ కమీ
వృక్షం బెవ్వరి కిందుఁ బెట్టుదమె పృథ్వీనాథ కస్తాస్రయుల్."

తాను చూచినరీతియంతయు నాతనికిఁ జెప్పి యాతని నొప్పింపవలయుఁ గదా;—కావున,

"పెనుబొడవుఁ బఱపు బొంప
మ్మును గలయది దీన నెల్ల పురుషులకుఁ బ్రయో
జన మొకఁడు లేదు నేరం
జనఁ జూడఁగ నరయ నెక్క సమకట్టంగక."

అనిచెప్పి 'కావున దీనియం దిడుట కార్యము' అని తననిశ్చేయమును దెలిపెను. చిత్తక్షోభం బొనరింపఁగల యా కమీవృక్షముయొక్క భీకరాకారంబును వర్ణించుటకు తిక్కనార్యుఁడు శార్దూలవృత్తమును గ్రహించి తుకారప్రాస ముంచుటలోఁ గల యౌచిత్యగుణమును గమనించి యానందింపుఁడు.

భీమునియొక్కయు, కీచకునియొక్కయు నర్తనాగారప్రవేశ సందర్భమునను, భీముఁడు విరటుని కొల్వుఁ జేరి యాతనితో స్వవిషయమును జెప్పుకొనఁ గడంగినపుడును



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"దేవా నాలవ జాతివాఁడ నిను నర్థిం గొల్వఁగా వచ్చితిన్"

ద్రౌపది కీచకునితోఁ బరుషవాక్యములను బలుకునపుడును

"దుర్వారోద్యమ బాహువిక్రమ రసాస్తోక ప్రతాపస్ఫుర
ద్గర్వాంధ ప్రతివీర నిర్మథన విద్యాపారగుల్ మత్పతుల్"

కావ్యాదిని కృష్ణద్వైపాయనుని మహిమాతిశయమును, భారతము యొక్క గొప్పతనమును సూచించుసందర్భమునను గూడ తిక్కనార్యుఁడీవృత్తమునే యవలంబించినాఁడు. ఉదాత్తత, గాంభీర్యము సూచించుటకైన సందర్భము లివి. మితిమీరినయుత్సాహము, ఔద్ధత్యమును జూపుటకుఁగూడ నీతఁడీవృత్తమునే చేపట్టెననుటకు భీముఁడు కీచకుని జంపినపిదపఁ దన ప్రియురాలికోర్కె నెఱవేర్చితిఁగదా యను నుత్సాహమును సూచించుటకుఁగాఁ బల్కిన

"చింతాశల్యము వాసెనే రిపు భయోత్సేకంబు చల్లారెనే"

యనుపద్యమును, సుశర్మ దక్షిణ గోగ్రహణంబు చేసి కదుపులఁ గార్చిచ్చు చందంబునం బొదివి నిలిచినపుడు గోపాలకులు వారితోఁ బోరుటను వర్ణించుసందర్భమున రచించిన కార్దూలవృత్తమును నిదర్శనము లగుచున్నవి.

"కూడం బాటి సముద్ధతిం గడఁగి తద్గోపాలకుల్ మూక ల
ల్లాడందాఁకి" etc.

సుశర్మపై విరటుని "రణోచితోద్యమమునొక్క పటిమను సూచించుటకుఁగా కార్దూలవృత్తమే గ్రహింపఁబడినది.

ఇట్లే తిక్కనార్యుఁ డాయా సందర్భములకు, ఆయాపాత్రల గుణశీలాదులకు, వారి సంభాషణవైఖరికిఁ దగినట్లుగను, తత్తద్రసానుకూలముగను వృత్తసంగ్రహణము చేయుచుండినట్లు కనిపెట్టవచ్చును.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంతేగాక యీ తిక్కనార్యుని రచనలో భావము, భాష, శైలి, ఛందఃపరికరములు నొండొంటితో చక్కని పొందికగలవై కథాంశ మును నడిపించుచుండునే గాని వీనిలో నేయొక్కటియు తానై బయటపడదు.

"తపనీకం నుహా త్తేషాం విస్తృతం సాగరోపమమ్,
సర్పమాణమి వాకాశే వనం బహుళపాదపమ్."

అను మూలశ్లోకములోని యుత్తరార్ధమునందలి యర్థమును, లేదా ఉపమానమును గ్రహించి విస్తరించినాడు.

"అభినవజలధరశ్యామంబు లగునెడ
లాసుజొంపంబుల ననుకరింప
సాంధ్యరాగోపనుచ్ఛాయంబు లగుపట్లు
కిసలయోత్కరములఁ గ్రేణినేయ
రాజమరాళగౌరంబులై తగుచోట్లు
దటుచుఁ బూఁబొదల చందఁబునొంద
హారిద్రరుచి సమానాకృతులగు తావు
లడరెడు పుష్పాడు లట్లుమెఱయఁ
గలయనెగసి ధరాధూళిలలితవనము
దివికినలీఁగాపువోయెడు తెఱఁగుదాల్ప
గోగణము ముంగలిగనేల గోడివడగ
నడచు కౌరవ రాజసైన్యంబుఁగనియె."

అర్జునుఁడు యుద్ధప్రారంభమునకు ముందుగా గ్రోశద్వయమా త్రంబునఁగూడ మట్టిన కురుబలంబును వర్ణించు సందర్భమునఁగూడ తిక్కనార్యుఁడు 'నడచు కౌరవరాజ సైన్యంబుఁగనియె' ననియే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెప్పియున్నాఁడు. రెండుమైళ్ల దూరముననుండి వచ్చుచున్న యాతని రాక నీకురుసైన్యం బెట్లు గ్రహించినదో యతిస్వాభావికముగాఁ జూపినాఁడు: మొదట దూరముననున్న యప్పుడు

"దేవదత్తాభిలాషంబు వెసఁగర్ణ
ములు దీటుకొన లేట మొగమునమచు"

అనంతరము

"రథసేమిదళిత ధరాధూళియంగంబు
లెల్లఁగప్పగ వెలవెల్లనగుచు"

అంతికంబె సమీపించినపుడు:

"బహుళ కపిధ్వజప్రభలు లోచనములు
మిఱుమిట్లుగొనఁ బర్వ మెండుకొనుచు"

ఇంకను సమీపించినపుడు:

"ఉద్భటాకార సముద్ధతి మనము లు
త్తలపాటు దోఁపంగఁ దల్లడిలుచు."

నడచు కౌరవరాజసైన్యంబు గదిసె
దీగదిగిచినగతిఁ దనకేరు మెఱయ
రయముమైఁ జని ప్రళయ భైరవసహస్ర
గర్జనోద్యతగర్జనుం డర్జునుండు."

తీగదిగిచినగతి తనకేరు మెఱయ రయముమై యర్జనుడువచ్చుట, కౌరవ రాజసైన్యంబులు నడచుచుండుట, దూరమునుండి వచ్చునాతని రథవేగము, (వేగముగ వచ్చుటచేతనే రథసేమిఛళిత ధరాధూళి పైకెగసి ముందరనడచుసైన్యంబుఁ గప్పినది) క్రమక్రమముగా నతిస్వల్పకాలమునసే యాతనిరాక యీసైన్యమునకుఁ దెలియవచ్చిన రీతి, ఆరాక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొక్క యొక్కక చిహ్నమునే చూచుచుండుటచే, వీరి మనోవృత్తులయందుఁ గలిగినమార్పు – (మొదట లేటమొగమువడుట, పిదప వెల్లవెల్లనగుట ఆమోద ముత్తలపాటుచేఁ డల్లడిల్లుట)– క్రమముగా నెంత స్వాభావికముగా, నత్యద్భుతంబుగ సూచింపఁబడినవో పరికింపుఁడు. శాపంతలమున వాయుమార్గమునఁ బోవుచున్న దుష్యంతుని రథయానమును వర్ణించిన కాళిదాసు ప్రతిభను దలపించుచున్నదీ వర్ణనము.

## ప్రకృతివర్ణనలు

తిక్కనార్యుఁడు మూలమునలేని ప్రకృతివర్ణనలను పలుచోట్లఁ దెచ్చిపెట్టినాఁడు. అవి యాయా కథాసందర్భముల కత్యంతానుకూలములై కథాప్రవృత్తికిఁ దోడుపడుచు, కథాగమనమునకొక్క కాలవ్వి ఖరిని సూచించుచుండును. మఱియు నాయాపాత్రలయవస్థలతో బ్రకృతి తనసానుభూతిని దెలుపుచున్నదా యన్నట్లుండును ద్రుపదనందన పరిభవదుఃఖమున దురపిల్లుచున్నదా యన్నట్లు ప్రభాతం బయ్యెనట.

"ద్రుపదనందన పరిభవ దుఃఖమునకు
నుల్లమున దురపిల్లుమ నున్న సరసి
వేడి నిట్టూర్పులో యన వెడలెఁగొత్త
తావి మూతులువచ్చు నెత్తమ్మివిరుల."

ఉద్యోగపర్వమునఁగూడ నిట్లే "తనకులమునఁ బుట్టిన ధార్తరాష్ట్రులన్న డమ్ములతో విగ్రహించినందులకు వివర్ణుఁడై చంద్రుఁడు కందిపోయెనని వర్ణించినాఁడు. ఈ ప్రభాతకాలవర్ణనవిషయమున తిక్కన కొంత పాటుకు సంస్కృతకావ్యాలంకారిక పద్ధతిననుసరించి, తిరువాతి ప్రబంధ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధోరణికి మార్గదర్శకుడైనాడు. ఇక్కడ యీతడు సాంకేతిక భావ రూపజనము నలంకారిప్రయోగమును గొంత యవలంబించినవాడైనను స్వాభావికతను సంపూర్ణముగా వీడలేదు. ఈతని ప్రకృతి వర్ణనము గూడ శృంగార భావగర్భితమె. తరుణులు, పతులు గేళి సల్లాపనొక సీసపద్యమున నతిమనోజ్ఞంబుగ నిర్మించి, పిదప నంబరతలంబును వర్ణించుచు నీపై శృంగారవర్ణనతో నాని సెట్లు రస్యముగాఁ గలిపివేసినాఁడో చూడుఁడు: ఆ సతీపతుల కేళీ సమయమున

"రాలియున్న పువ్వుప్రకరము విదిర్చి
చెన్నుగా నున్న నేసిన సెజ్జయనఁగ
వేసటయు జొక్కలన్నియు విరిసి విరళ
భాతిఁ జెలువొందెఁ జూడ నంబరతలంబు."

తరువాతి గద్యలోఁగూడ నీతఁడు వర్ణించిన విషయములు ప్రాచీన గీర్వాణవాఙ్మయపద్ధతినే యనుసరించియున్నవి సరోవరములు, భూరుహములు, లతాముంటపములు, కుముదవనంబులు, దీపంబులు, వీటిజన లలనాలోకనంబులు మొదలగునవియె వర్ణింపఁబడినవి. తరువాత నొక సీసపద్యములో ప్రబంధశక్తిని రచింపఁబడిన యుత్ప్రేక్షలతో సూర్యోదయ వర్ణనము చేయఁబడినది. విశేషమేమనఁగా నిచ్చటఁ గూడ తేన యద్వైతభావమును వ్యక్తముచేయక విడువలేదు.

"హరి హర బ్రహ్మమహేను భావంబు లా
క్రుటిగాఁగఁ గరఁగిన గట్టి యనగ
అతులవేదత్రయ లతికాశ్రయము వెను
శ్రోంచఁ బుట్టెడు మూలకందమనఁగ"

ఈసవిత్రుదేవత త్రిమూర్తిస్వరూపమే యని భూషించుచున్న వాఁడువలె నున్నాఁడు. క్రుంకింపరాని సౌందర్యసిరులకి ల్లడపడుచూ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శూన్యహృదయపద్మం బలర దివసనాథుఁడే ప్రొంకిపోగాఁ దానువర్ణనలతోఁ గాలయాపనము చేయుట తగదనికాఁబోలు నిశ్చట కవి సూర్యాస్తమయవర్ణనమును మాత్రము ప్రభాతవర్ణనవలెఁబొడిగించక రెండుమూఁడు పద్యములతో ముగించినాఁడు. దక్షిణ గోగ్రహణానంతరమునఁ బోలిక లని వర్ణనముగూడ "బ్రోవులుగొనియున్న ప్రేవులపలన లావుగలయంచపిండు", "నటేముటంచెఱికిన గుఱుపులుగట్టిన మృణాళనాళంబులు" అనునిట్టియను ప్రాసగుంభితంబై ప్రబంధధోరణికి మార్గదర్శకంబైయున్నది. అట్లయ్యును వర్ణితాంశము, దృశ్యము, మనకుప్పట్టముగ గోచరించుచుసే యుండును. కేవలాడంబరమున నాదృశ్యము మఱుగువడియుండదు. తిక్కనార్యుని సూర్యోదయవర్ణన మొకవిధమునభక్తి, భావోన్నత్యము (elevated feelings) కలుగఁజేయుచున్నదివలెనున్నది. ఆతని తమోవర్ణనమెంత స్వాభావికంబై యాదృశ్యమును మనకనుభవమునకుఁ దెచ్చుచున్నదో పరికింపుఁడు.

పెనుమి ట్టిది పల్లంబిది
యనకుండఁ నోలమును బయలునొక్కటిగాఁ
గనువిచ్చుటయును మోడ్చుట
యును సరిగాఁ దమముపర్వె నుర్వీం దోడ్తోన్.

నన్నపార్యుఁడు నిట్టిరచనల నతిరమ్యముగాఁ జేసియున్నాఁడు. వర్షాకాలవర్ణనమున

"ఘనతర దర్భతమంబొకొ
యనఁగ ఘనాఘనతమిస్ర మవిరళమై క
ప్పినజనులకు వస్తువి భా
వన మొక్కొకమాటు గలిగె వైద్యుతరుచులన్.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాని ప్రకృతివర్ణనలలోని భావబలము, కల్పనాచాతుర్యము నెన్నవల సివచ్చినపుడు ప్రాచీనకవులలో నన్నెచోడునిచెప్పి మఱియొకరిని చెప్పవలసినదే.

తిక్కనార్యుఁ డీప్రకృతి వర్ణనల మూలముగా నాయూదేశకాల స్థితిగతులను సూచించుచుఁ గాలనియమమును బాటించుటలో నెంత జాగరూకుఁడై యుండెనో యించుక తెలుపవలసియున్నది. కీచకుఁ డప్పను మొక్కుటకై పూర్వాహ్ణమునవచ్చి యామె యింట ద్రౌపదిని జూచినాఁడు; కామించినాఁడు. ఎమ్మెయిసైనను కొమ్మ నలవరించి కూర్చుదలంచిన సుదేష్ణ "ఆసవమునకని నీదుని, వాసమునకు దినములో నవశ్యంబును నే నాసుదతింబుత్తెంతు"నని చెప్పి పంపినది. ద్రౌపదియు సుదేష్ణ మందిరంబువెడలి దినకరుం గనుంగొని కేలు మొగచినది. పిఱప కీచకునిచేఁ బరాభూతయై సింహబలుని జయింప ననిలతనయు బాహుబలంబు చూడఁ దగునని యూహించి రాత్రిసమయంబగుట సమస్తజనంబులు నిద్రింపఁ దొడంగిన పిదప శయ్యాతలంబువిడిచి మహానసంబున సుప్తుఁ డైన వృకోదరుకడకుం జనినది. అంత రాత్రియైనది గనుకనే యాతఁడు సుప్తుండై యున్నాఁడు. మంచసంభావనముల ప్రబుద్ధుఁడు కాలేదు కాని పాణిస్పర్శనము కలుగుటతోడనే మేల్కాంచినాఁడు. వీరి మాటలలోఁ గాలమిట్టె కడచిపోయినది. వేకువసమయమైనది. ద్రౌపది తిరిగి నిద్రించు నెడకుఁబోయి పర్యంతభాగంబునఁ దనువువైచి నిదురం బోరయని కనుదోయి మోడ్చియుండెను. అనఁగాఁ దెల్లవారుటకు మఱి కొంతకాలము కలదనుట. ఈసందర్భమున కనుకూలముగానే క్రమక్రమముగా వేకువజా మెట్లుగడచి, తెల్లవారి నూర్ధ్వోదయ మైనదో తెలుపుచు, సావకాశముగా తిక్కన ప్రభాత వర్ణనము చేయుట కవకాశము దొరకినది. వెనుకజాముగడచి ప్రభాతంబగుటకు


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కథావేగ మాగి పోయినదని సూచించుటకే యీతఁ డీవర్ణన నింత పొడి గించినాఁడు. కాని యా తరువాత రాత్రి యెప్పుడగునాయని "దివము కాని యింక భువనంబునఁదిటఁ బట్టి రాత్రి లేని యట్టుగాఁగఁజేసె నొక్క విధి" యనుచుఁ గ్రుంకింపరాని ప్రౌద్ధరసియరసి పాసులుచున్న కీచకుని, తొందర పాటునపుఁ దగినట్లుగా జేయుటకో యన్నట్లు తిక్కన నూర్యాస్తమయవర్ణనమునుమాత్ర మొక్కపద్యముతో సరిపుచ్చెను. పిదపఁ జంద్రోదయవర్ణనము చేయకయే, నక్కలను, చక్రవాకములను గూర్చి చెప్పి బారచ్చోరజనంబుల మనంబు లలరం జంద్రాస్తమయమయ్యెనని చెప్పుటచేతనే, యవి శుక్లపక్షపుముగ్ధదినములని సూచించినాఁడు. ప్రకృతికథ కనుకూలమగునట్లు గాఢతమమును వర్ణించినాఁడు. అప్పుడా కృష్ణోదరివృకోదరుని కడకుంజని సమయమయ్యెనని చెప్పినది. ఇట్లు కీచకవధ శుక్లపక్షపుదినములలో నర్ధరాత్రమున జరిగినది అది యష్టమో నవమో యయియుండును. ఆ మరుసటిదినమే సుదేష్ణ ద్రౌపదినెందేనిఁ బొమ్మనఁగా నామె "ఇంకఁ బదునూఁడుదినంబుల మాత్రకున్ భవన్మంది రవాస మియ్యకొనినం గడతేఱుమదీయవాంఛ" అని చెప్పినది. కావున నప్పటికజ్ఞాతవాసపుగడు వీక 18 దినము లున్నదని తెలియు చున్నది. అనఁగా బహుళాష్టమితోఁ జెల్లునన్నమాట. దుర్యోధనుఁడు విరటునిపై దండెత్తుటనుగూర్చి చెప్పుచు

"బహుళాష్టమి నీతఁడు స
న్నహనమతోఁ బసులఁబట్టు నవమిని
మనగోగ్రహణము"

అని నిశ్చయించినట్లు చెప్పఁబడినది. భీష్ముఁడజ్ఞాతవాస పర్యవ్యాప్తి నిరూపించుచు "బదునూఁడుహాయనములు దప్పక నిన్నటితోడన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిండెనని చెప్పినాడు. కావున ద్రౌపదిచెప్పిన 18 దినముల గడువు నకును భీష్మునినిమిత్తమునకును తిక్కన సరిపుచ్చినాడు. ఇంకను సంధ్యానుకూలముగ గాలసూచన నెట్లుచేసినాడో చూడుడు. బహుశా మ్మటిదినమున సుశర్మతో విరటునిసైన్యము యుద్ధముచేయుచుండగా జీకటిపడుటచే యుద్ధమాగిపోవునట్లును, మతీకొంతసేపటికి చంద్రోదయంబైనట్లును వర్ణించినాడు. రాత్రిభాగమున చీకటిలో యుద్ధముజరుగదు. కావున, తినమనుచులను పాండవులనిం జేరసవేడ్కనేయుటాత్మగని, వారికొక్క దీర్ఘటకుగా నంద్రుడుదయించెనని చెప్పి, యీనంద్రికలోనే బాండవులు యుద్ధముచేయుటను సూచించినాడు. యుద్ధమైనపిదప బోలికలను గలయంగనుంగొనుచు వెడలి చంద్రికాసుందరంబగు నొక్కసైకతస్థలంబున నాంత్రిపుచ్చి"రని తెలుపుచు నారాత్రి చంద్రికాసుందరంబని సూచించినాడు. ఇట్లు భీముడు విరటునినిడిపించుట యర్ధరాత్రమున వెన్నెలలో జరిగినది. భీముడు కీచకునిజంపుట యర్ధరాత్రమున కటికచీకటిలో జరిగినది. కావున నిది శుక్లపక్షపు మధ్యదినములలోను, అదికృష్ణపక్షపు మధ్యదినములలోను జరిగెనదనుట స్పష్టము. ద్రౌపది 18 దినములగడవును దీనితోసమన్వయించుచున్నది. ఈకాలసూచన మూలముగా తిక్కనార్యుడీకథ కెట్టి రామణీయకత నాపాదించినాడో చూడుడు!

## తిక్కనార్యుని మనోవృత్తి వివరణశక్తి నాటక కళా చాతుర్యము

తిక్కనార్యునికథ, సచలనంబైన పాత్రలుసచేతనంబులై మనల నంతగా నాకర్షించుటకుగల కారణములలో ముఖ్యమైనవి రెండు: అతని మనోవృత్తివివరణశక్తి, నాటకకళాచాతుర్యము. వీనికిఁదగిన



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట్లుగా సహజము స్వాభావికమునను నాతని కవితాశైలియు, జాతీయ ప్రయోగ నైపుణ్యంబును దోడుపడి యాతనికవితాసృష్టి నప్రతిమాన మైనదానినిగాఁ జేసినవి ఆయాసందర్భముల నాయాపాత్రల కృత్యము లకును, వారి బాహ్యాకారములకును, ఆంతరంగిక వృత్తులకును గలసం బంధమును, సంసర్గణమును, వారిమనములలో దూరి చూచినట్లుగా వ్యక్తముగ బయలుపఱచుచు, వానివానికి పొందికగల్పించు చుండు టలో తిక్కనశక్తి యత్యద్భుతమైనది. ఆతని యీమనోవృత్తి విసర ణశక్తిని గనిపెట్టినిదే తిక్కనార్యుని ప్రజ్ఞావిశేషము మనకవిగాకాను. ఆతని కవితాశక్తికంతకు నిదే మూలబీజము, మూలశక్తియని చెప్పవచ్చును. దీనికి నాటకాభినయసూచనాచాతుర్యము తోడ్పడి యాతనికవికట్టి సహజరామణీయకము దెచ్చినది. తిక్కన యవతా రికావిమర్శన సందర్భమునసే దీనికి నిదర్శనములు గొన్నిచూపఁబడినవి. ధర్మజుఁ డజ్ఞాతవాసమెట్లుగడుపునో యని యర్జునుఁడు, సవితిర్కం బును, సవిసాదంబును, సగౌరవమునుంగా నుపలక్షించుచుఁ బలుకును. ధర్మజుఁడు బీభత్సువీక్షించి ఘూర్ణమానమానసుండగుచు నిట్లనును. నకులునిఁజూచి నెమ్మనమ్మున నుమ్మలికమ్మగుర నెలుఁగుచందంబు వేఱుగా నిట్లని, ధర్మజుని సందేహమును భాపుద్రౌపది "యనాదర మండస్మిత వదనారవింద" విరటునిప్రార్థన సంగీకరింప నొల్లనిభీముఁడు. "మొఱకుచఁడంబున మోమడ్డముగదల్చి భూవిభుఁడు సభాజనులు వినఁ బ్రస్ఫుట నిరర్గళాలాపముల నిట్లనును." భీమని స్వభావమున కీవర్ణన మెంతయుక్తమైయున్నది. తిక్కన యీసందర్భమునచేసిన యభినయ సూచన (sign of dramatication) యాతని నాటకకళాభిజ్ఞతను (power of dramatic presentation) ఎంతచక్కఁగా వ్యక్తము చేయుచున్నది! నకులునిఁజూచి విరటుఁడు "చూచితిరే చిత్తంబునుదా-


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్తతగానఁ గనయ్యెడున్ వదనమునభంగిఁ" అని పలుకును. చిత్తమునం దలియుచా త్తత వదనమున ప్రతిఫలించుచున్నదట. ద్రౌపది సుదేష్ణను గొలువనెచ్చినపుడు

"పరిచారికాత్వ రేఖా
పరిణతి దన మేన నచ్చుపడు భావనపుం
దిరమై తలకొను నంకిత
కరణముతోఁ బురము ద్రుపద కన్యకసొచ్చె"నట.

ఈద్రుపదకన్యకను జూచినతోడనే యాదరాశ్చర్య నిర్భర యగు సుదేష్ణ నెట్లు చిత్రించినాఁడో యిదివఱకే చూచియున్నాము. ఆమె ముఖవైరి ద్రౌపదిని చూచుటతోడనే యప్రయత్నముగ గడల్గొనిన గేలపురఃప్రసారము, తనువున నగ్రుభావము దంతరీచుల సామినిర్గమనము, నాదరాశ్చర్య సహితయగు సుదేష్ణస్వరూపమును మనయెదుట నెట్టుటయేకాక, ఆయాంతరంగికభావమప్రయత్నముగ బాహ్యావయవముల నెట్లు చలింపఁజేసి, తద్ద్వారా తన్ను తాను ప్రకటించుకొనునో వ్యక్తము చేయుచున్నవి. ఈసుదేష్ణస్థితి ద్రౌపదిరూపము యొక్కయు, గరువతనముయొక్కయు మహత్త్వమునుగూడ వెల్లడించుచున్నది.

పార్థునకు సుయశభంగంబువలని భయంబు లేపండుటను సురనదీనూనువలన నెఱిఁగి మనంబునం బ్రియంబందిన ద్రోణాచార్యుఁడు యుద్ధసన్నద్ధుఁడై వచ్చు నర్జునునిరాక నెంతగంభీరముగా శార్దూలవృత్తములో వర్ణించినాఁడో చూడుఁడు:

"సింగం బాఁకటితో సహాంతరమునం జేడ్పాటుమై నుండి మా
తెంగన్భూర్జిత యూథదర్శన సముద్యత్రోషమై వచ్చు నో


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జం గాంతార నివాసభిన్నమతి నన్మ్లేచ్ఛనవై వీడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతిన్."

మఱియు, తిక్కనార్యుని వర్ణనలో నొకవిధమున సక్రమత, పేర్కొటలు గానవచ్చుచుండును. ముఖ్యముగా వర్ణనలకుఁగా గ్రహింపఁబడు సీసపద్యములలో నిది స్పష్టముగాఁ గానవచ్చును. వర్ణనలన్నియు సామాన్యముగా సీసపద్యములలోనే చేయుచుండును. వెనుకటి కవిమా వృక్షవర్ణనమందువలెనే మొదట నాలుగుపాదములలో స్వరూపమును వర్ణించి, పిదప గీర్తనమున దానిఫలితముగాఁ గోచరించు గుణమును (effect) గంభీరమనుశైలిలో వర్ణించుటకు ద్రౌపది భీమునితో ధర్మరాజుమహిమను వర్ణించిచెప్పుసందర్భమున నీ క్రింది సీసపద్య మొక నిదర్శన మగుచున్నది:

"ఎవ్వనివాకిట నిభమదపంకంబు
రాజభూషణరజోరాజి నడఁగు
నెవ్వనిచారిత్ర మెల్ల లోకములకు
నోజయై వినయంబు నోఁపు గఱపు
నెవ్వనికడకంట నివ్వటిల్లెడుచూడ్కి
మానితసంపద లీనుచుండు
నెవ్వనిగుణలత లేడు వారాసుల
కడపటికొండవైఁ గలయఁ బ్రాకు
నతఁడు భూరిప్రతాపమహాప్రదీప
దూరవిఘటిత గర్వాంధకారవైరి
వీరకోటీరమణిఘృణివేష్టితాంఘ్రి
తలుఁడు కేవలమర్త్యుఁడే ధర్మసుతుఁడు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అర్జునుఁడు పేడిరూపమున విరటుఁ గొల్వఁబచ్చుటప్పు డాతని వికృతమయ్యును ప్రకాశించుచున్న వింతరూపమును మొట్ట మొదట సీసపద్యపాదములలో

"కాళ్లఁ దొప్పిద మాఁడు కట్టసుజ్జ్వలము చే
యఁగ సంపులబాహు లంద మెఱలఁ
గంచుక మంగంబుకాంతికి మాటుగా
మెడ హేమపట్టిక మెఱయుచుండ
వదనంబుకొమరు భాసనసేసి వేఱుగ
నుదుటిపెం పలకలఁ బొదువఁబడఁగఁ
బనడంపుజొత్తులఁ బెవులరా పడఁగంగఁ
బాపట తలకట్టుభంగి గప్ప"

అని వర్ణించి, యి ట్లవయవక్రమముగా వర్ణింపఁబడినవాని, సంపూర్ణాకార మెట్లుండునో కొన్నియుపమానముల మూలముగాఁ దరువాతి గీతికయందు స్ఫురింపఁజేసినాఁడు:

"మంచు మబ్బుఁగవిడిన మార్తాండుఁడునుబోలె
నివుఱు గవిసియున్న నిప్పుబోలె
వేమఱారియైన విష్ణుండువోలెన
విరటుకొలువు చేర నరుఁడు వచ్చె."

ఈతని సీసపద్యపాదములు సామాన్యముగా తూఁగు కలిగిన (balanced) సమాంతరవాక్యములుగా (sentences of parallel construction) నుండుటయే కాక, క్రింది గీతపద్యమున క్రమముతోఁ దెలుపఁబడిన విశేషములను వర్ణించుననై యుండును. నన్నయసీసముల కిట్టిలక్షణము పట్టున ట్లగపడదు. వర్ణనసందర్భమునఁ గాక తఱు


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుగా కథాకథనమునకుఁగూడ నన్న పార్థుఁడు సీసములను వాడుచుండు టచే, నొక పాదము మఱియొక పాదములోనికిఁ జొచ్చి నడుచుచుండునే. గాని సామాన్యముగా నేపాదమున కాపాదము సమాంతరవాక్య రూపంబై యుండును. ఇట్లు వర్ణనాంశముల కనువుగ సీసపద్యరచన గావించుట తిక్కనార్యుఁడే ప్రారంభింపఁగా శ్రీనాథాదులు దీనిని గ్రహించి మఱింత సానఁబట్టి, కమ్మచ్చున లాగి యధికలేఖోవం తములుగఁ జేసినారు.

ద్రౌపది భీమునెదుట నర్జునునిగూర్చి వర్ణించిన సందర్భమున

"తొడరినహారునైన దోర్బలంబునఁ దన్ను
మిగులంగనీఁ డనుమేటిమాట
యమరేంద్ర నర్ధాసనమునకునైన న
ర్ధాం డెంతయును నను రూఢిమాట
జము నిలు సొచ్చిన జంతువునైనను
గాచు నెమ్మొయి నను రాచమాట
దనుఁ గోరి యూర్వశి దాన వచ్చిననైన
లోలుండు గాఁ డను మేలిమాట"

ఇట్లు మాట, మాట యని సమాంతరవాక్యములను జెప్పి, యీ నాలుగు పాదములలోను బళంసించిన గుణము లివి యని మరల స్పష్టముగా గీత మునఁ జేర్చొనుచున్నాఁడు:

"శౌర్య, వైభవ, ప్రాభవ, శౌచములకు
నొరులకైనఁ గైవారమై యుల్లసిల్లు
నొక్కనికి నివియొల్లను నిక్క మొప్పె
నెందుఁ గలుగునె యర్జును నీడువాఁడు."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిక్కనార్యుని రచనలలో నేవిషయమునైనను సక్రమత, క్రమవిధానము (regular method) స్పష్టముగా గనఁబడుచునే యుండును. ఆతని కళ యంత యుక్తమైన దగుటకు ముఖ్యకారణ మిదియే. అది సంభాషణ గానిండు, లేదా వర్ణన గానిండు, లేదా ఆయాపాత్రలు చేయు కృత్యములు గానిండు, దేనిని గ్రహించినను ఒక క్రమము, ఒక ఉద్దేశపూర్వకమగు విధానము (a purpose and a method) లేనిదే యాతఁడు రచింపఁడా యనునట్లు తోఁచును.

కీచకుఁడు ద్రౌపది సౌందర్యమును నిర్ణించుటలో

"నెత్తమ్మిరేకుల మెత్తదనముఁ దెచ్చి
యచ్చునఁ బెట్టిన ట్లంద మొంది"

యని యాయా యవయవములను వేరొక్కనకయే వాని సౌందర్యమును నాలుగుపాదములలో వర్ణించి, చివరగీతములో క్రమముగా

"యంభ్రితలములు గుచములు నాననంబు
కచభరంబును ని ట్లున్న రుచిరమూ ర్తి"

యని వానిని వేరొక్కని యవి యామె మూ ర్తియొక్క రుచిరత్వము నెట్లు పోషించినవో తెలిపియున్నాఁడు. సీసపద్యములలోఁ జేయఁబడిన వర్ణనలలో నిట్లు రచించుటయం దీతనికి ప్రీతి మెండు. కీచకవధను సాధించిన భీముని ప్రశంసించుచు ద్రౌపది చెప్పిన సీసపద్యములో మొదటి నాలుగు పాదములలో,

"కొలువులోపల నున్న కోపమ ల్లెత్తినఁ
దలఁకక నిలిచిన ధైర్యమహిమ
నేఁ డిందుఁ జనుదెంచి నిర్వికారతఁ బ్రజ
కన్నులు గప్పిన గౌరవంబు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనవారిలోన నొక్కనినైనఁ బిల్వ కు
త్సాహంబు నేసిన సాహసంబు
లోక దుర్జయుఁ డగు నీకీచకునిని వ్రే
ల్మిడి రూపుమాపిన కడిమి సొంపు"

అను నీ నాలుగు గుణములను వర్ణించి, పిదప గీతములో, వీనిని, 'చూడఁ, దలపోయ, మెచ్చ, సంస్తుతియొనర్ప, నా తరమా' యని క్రమముగాఁ గ్రియాపదములను బొందుపఱచినాఁడు.

అర్జునుఁడు కేసీవృక్షముపై నున్న బాణముల నుత్తరున కెటిం గించు సందర్భమునఁ గూడ, మొదట వారివారి బాణముల లక్షణములను వర్ణించి చెప్పి, యవి

"వరుసఁ
బాండవాగ్రజుండుఁ బవనపుత్రుఁడు, నకు
లుండు దదనుసంభవుండుఁ బట్టు
నవి కుమార యగ్గవాజిన కోశ మ
హోరంబు పార్థ నదియు చూవె"

యని 'వరుస'గాఁ దెలిపినాఁడు.

అర్జునుని శంఖారవంబు విని ద్రోణాచార్యుండు దుర్యోధనుని కా వచ్చునది యర్జునుఁడే యని తెలియఁజెప్పటలో నాతఁడు వర్ణించిన క్రమముఁ జూడుఁడు:

"శ్రవణపుటంబులు వ్రయ్యంగఁ దాఁకి సం
క్షోభంబు గావించె గుణముత్రోత
బ్రహ్మాండభాండంబు పగిలించి భూత ని
శ్చైతన్య మొనరించె శంఖరవము


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

. గగనభాగంబెల్లఁ గప్పి క్రాలుచు బెగ
డడరించె నుగ్రంపుఁ బడగపఱపు
మిఱుమిట్లు గొని చూడ్కి పటివోవఁ బెరిఁగి ప
రిభ్రాంతి సేసెఁ గిరీటకాంతి"

అని నాలుగు పాదములలో హేతువులను ముందు వర్ణించి తెలిపి, వాని వలన ననుమేయంబు లగు వస్తువులను క్రమముగా గీతమునఁ దెలిపినాఁడు:

"తెల్ల మిది గాండివంబును దేవదత్తు
మును గపిధ్వజమును వాసవుని వరమునఁ
గన్న మకుటంబు నగు వేఱు కొన్నియైన
నుజ్వలాద్భుతభంగులై యుండె నిట్లు."

ద్రోణుఁ డావచ్చునది యర్జునుఁడే యని చెప్పఁగా దుర్యోధనుఁ డిద్దానిని నమ్మక

"యర్జునుండెయేని యడవి కరిగి
భ్రాతృయుతముగాఁగఁ బండ్రెండువత్సర
ములును నంద నిలువవలయు మనుడ"

అని పల్కియున్నాఁడు గావున దానికిఁ బ్రత్యుత్తరముగా

"నీ వచ్చుచునున్నవాఁడు బలవద్రిపుభీమ రోషుఁడైన వి
వ్వచ్చుఁ"

డని నిశ్చయించుటకుఁ దగిన హేతువులను జూపినాఁడు. ఆ యర్జునుని గాండివము, దేవదత్తము, కపిధ్వజము, మకుటము నైనఁగాని యిట్లుండ వన్నాఁడు. ఈవర్ణనలో మఱియొక విశేషము గమనింపవలసియున్నది. అర్జునుఁడు దూరమున కేమాత్రమువద్దనుండిగదా వచ్చుచున్నాఁడు.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కావున దూరమునన్నవాఁడు మొదటఁ గానరాఁడు. మొదట దూరము నుండియైనను వినవచ్చినది గుణమ్రోఁత; తరువాత శంఖరవము; పిదప నాశ్రఁడు మఱికొంత సమీపింపఁగా ముందు రథమువైని పడగపఱపు గానవచ్చును; ఇంకను సమీపించినఁగాని రథమునందున్న యాశ్రని కిరీట కాంతి కనఁబడదు. కావున నీవర్ణనమున నెట్టి స్వాభావికమగు క్రమత (order) ను పాటించినాఁడో చూడుఁడు. దీనికిఁ దగినట్లుగనే యింత పుఁ బూర్వ చుర్జునుఁడు గాండివమును గ్రహించిన తోడనే "యొక్కఁ బెట్టి మ్రోయ నలవరించి గుణధ్వని నేసిన",

"పక్షి మృగజాతు లెల్లను బ్రమసి యిట్టు
నట్టుఁ గలఁగొనఁ బెరరె వృక్షాళి యదరె
గురుబలంబును బెదరె నంబరము దిశలు
బూరటిల్లంగఁ బెలఁగె దదారవంబు"

అని యా గుణధ్వనివలనఁ గలిగిన ఫలమును వర్ణించి, పిదప

"పిడుగులపిండు బిట్టులియుఁ బెల్లునఁ బార్థుఁడు శంఖ మొత్తినఁ",
"గలఁగెఁ దోయధిస్ప్రకంబు గిరివర్గం బెల్ల నూటాడె..."

ననియు, హయములు నిశ్చేష్టితంబులై జాఁపకట్టుగఁబడ మత్స్యకీతీశ నందనుఁడు నొగలపై క్రుందినట్లు క్రొమ్మోతిల జాఁగి బలితంపు మూర్ఛఁ బెందెనని యు వర్ణించినాఁడు. ఇచ్చట ద్రోణునిచేఁగూడ క్రమవిమయ మునఁజేకాక ఫలితమునుగూర్చియు దానికిఁ దగినట్లే పలికించినాఁడు. పూర్వోత్తర సందర్భముల కట్టిపాందిక యొచ్చటఁజూచినను గనఁబడుచునే యుండును.

## తిక్కనార్యుని శృంగారవర్ణనలు

తిక్కనార్యుని శృంగార వర్ణనలలోఁగూడ నిట్టిపాందిక యత్యద్భుతముగాఁ గనఁబఱచిన సందర్భములు కలవు. తిక్కన శృంగారవర్ణన


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లలో మఱియొకవిశేషమును గూర్చి యిదివఱకే సూచించియున్నాను. ఉత్తర, ద్రౌపది మొదలగువారినిగూర్చిన శృంగారవర్ణనల నించుక డిల కింపుడు. ఆయాపాత్రల నెదుటనిలువఁజెట్టి వారిసౌందర్యమును నెప్పుడు తిక్కన స్వయముగా వర్ణింపఁడు. ఏదో కథాసందర్భమునకుఁ దగిన మిషను గల్పించుకొనియె వర్ణించుచుండును. లేదా, మఱియొకపాత్రచే వర్ణింపఁజేయుచుండును. తిక్కన గాదు సరేగదా, కీచకుడు గూడ ద్రౌపది నెదుట నిలువఁజెట్టి వర్ణించి యొయ్యారఁడు. "సుదతీ నీమై చక్కఁదనాచాట కోడెవఁ గనుఁబాటు వొరయునో యని తలంచి" యన్నాఁడు. అతఁ డొకవేళ వర్ణింతమని తలంచినను, "మదిఁ బొనర్చిన మాట యా మగువపెంపున నుదిసి నాలుకతుదికి రా"దఁట. కీచకునిచేతను నిట్లు భావగర్భితముగఁ బలికించి యామె సౌందర్య మహత్వమును ధ్వనింపఁజేయుచున్నాఁడే కాని వర్ణనలోని కంతగా దిగలేదు. ఒకవేళ చేసినపుడో, "ఆమె నేయున్న బాము దలఁపవ, యీయొడలీచీర యిట్టి యేపు చందంబు" అని పలికినదానికి బదులు చెప్పుటపుఁగా నామె యంఘ్రితలములను, కుచములను, ఆననంబును, కచభరంబును వర్ణించి యామె రుచిరమూర్తిని గొనియాడెను. మఱియొకమారు "సైరంధ్రి నీ రసాకార" యని పలికిన తనయప్పకు సమాధానము చెప్పుటపుఁగా నామెసౌందర్యమును వర్ణించినాఁడు:

"నాకొలువువార కా ర
న్నా కేలుం గొలుచునంగనలలోనైనక్
లేకునికి నాకుఁ దెల్లం
బాకొమ్మపు నీడు వోల్పనయ్యెడు సుదతుల్."

అని యాతఁడు చెప్పిన ప్రత్యుత్తరము, తనువాత నాతఁడు వర్ణించి కొనియాడిన యామెరేఖ, గరుపచందము, కలికితనము, చెన్ను మొద



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లగువానినిబట్టి చూడఁగా నీతఁడు వాస్తవార్థమునే చెప్పుచున్నాఁడు గాని మదనోన్మాదముచే నున్మత్తప్రలాపములు చేయుచుండుట లేదని తోఁచకపోదు. ఇఁక తిక్కన సామాన్యముగా నాయా పాత్రలనడకలను వర్ణించుమిషచే వారి సౌందర్యమును స్ఫురింపఁజేయుచుండును. ఏదోసౌందర్యానుకూలమైన క్రియలను—నడకలను—వర్ణించుట యందే యీతని కుత్సాహముగాని, తన వర్ణనలొఱుగా నాపాత్రల నచ్చట నిలువఁబెట్టఁడు.

అర్జునుఁడు పేడిరూప మెట్లున్నదో మనకుఁ జెప్పనలసియున్నపుడు, ఆతఁడు పేడిరూపమున విరటునిఁ గొల్వఁబచ్చుటను అనఁగా నాతనిరాకను

"కాళ్లఁ యొప్పిదమాడు కట్టనుజ్వలముచే
యంగసంకుల భాహుదండ మెడల

* * * *

* * * *

విరటు కొలువుచేర నరుఁడు వచ్చె"

నని వర్ణించుచు నాతని పేడిరూప మచ్చొత్తినట్లు మనకగపఱిచినాఁడె కాని, యీరాకకుఁ బూర్వమున నాతని స్వరూపమును వర్ణింప దొరకొనలేదు. కావున నిక్కడి నాతనిరాకకే ప్రాధాన్యము గదా.

ద్రౌపదీసౌందర్యమునుగూర్చి యీతఁడుచేసిన వర్ణనలు చాలవఱ కామెనడకలకు సంబంధించినవే. "పరిచారికాత్వ రేఖా, పరిణతి దన మేన నచ్చుపడ భావనకుం,దిరమై తలకొను నంతఃకరణముతోఁ బురము ద్రుపదకన్యక చొచ్చు"టనే



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పటిమొయిల్ గప్పిన బాడతి నునుగాంతిఁ
గదలిన యమృతాంశు కళయుఁబోలె
యను పద్యమున వర్ణించినాఁడు.

పిదప నా వనితారత్నంబు వినయనైభవము సతీతనువొందిన చంచలునఁ గేకయసుతానుచారికల బడిన్ జని సౌభాగంబెక్కి- యానుదేవ్ణ యొద్దకు జనుటనే వర్ణించినాఁడు చూపుఁడు. ఇచ్చటఁ జనుట— పోకనుగూర్చి వర్ణించుచునే యామెసౌందర్యము నెట్లు స్ఫురింపఁజేసినాఁడో పరికింపుఁడు.

"పదతలంబుల కెంపుపరగినతలము కుం
కుమ లిప్తమైన చందము వహింప
నంగంబు నునుఁగాంతి యడరిన గోడలు
వేదులు మణిమయవిభము నొంద
గనుఁగవమెఱుఁగులు గదిరిన మందర
పుష్పోపహారంబు పాలుపుచ్చా
వేనలికప్పు పర్వినమోదు నీలము
కూలంబు మేల్కట్టు కొమరువడయఁ
దానుజొచ్చిన కతన మత్స్యాక్షితీశు
నింట నిమ్మెయి క్రొత్తయొ చ్చెపక మెసఁగ
నమ్మహాదేవి యున్నెడ కల్లనల్లఁ
బాండు రాజతనూభవపత్ని యరిగె"

ఇచ్చట నాతఁడు వర్ణించినది పదతలంబుల కెంపు, అంగంబు నునుగాంతి, కనుఁగవమెఱుఁగులు, వేనలికప్పు. ఇదియైనను నామె సౌందర్యవర్ణనము కాదు. ఆమె చొచ్చినకతన మత్స్యాక్షితీశు నింట క్రొత్త


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొ ప్పెట్లు కలిగినదో చెప్పుటయే. ఇందలి వ్యంగ్యవైభవము ప్రత్యేకముగా గమనింపదగినది.

ఉత్తరనుగూర్చిన వర్ణనలు వివాహసందర్భమునఁ గాక మఱి రెండుసారులు వచ్చినవి. ఈరెండు నామె రాకపోకలను గూర్చినవే. మొదటి బృహన్నలయొద్ద విద్య నేర్పించుటకై తండ్రి రావింపఁగా

"అల్లఁదసంబున ననువుమై కొనఁజూచు
నడపుకాంతికి వింత తోడవుగాఁగ
వెడవెడసూఁగారు వింతయై యేర్పడఁ
దాతనివళులలో నారు నిగుడ
నిట్టలు ద్రోయుచు నెలవులకలమేర
లెల్లను జిగియొక్కి యేర్పడంగఁ
దెలుపును గప్పును వెలయంగ మెఱుఁగొక్కి
తారకంబులఁ గల్కితనము దొడర
జరణములును నడుముఁ జన్నులఁ గన్నులు
జవ్వనంబు చెన్ను నివ్వటిల్లు
చునికిఁ దెలుపుచుండ నుత్తర ననుదెంచె
నలరువిలుతుపువ్వుటమ్మువోలె"

ఇట్లామెరాకను వర్ణించుచు నామె జవ్వనంబు చెన్ను నివ్వటిల్లు చునికి యెట్లో సూచించినాఁడు. మఱియొకమా ఱుత్తరుని సారథ్యమునకుఁగా బృహన్నల నియ్యకొలుపుటకుఁ దా నాతనిఁ దోడ్కొనిపొమ్మని పోయి

"అడుగుల ననుకాంతి నయ్యెడ పద్మరా
గంబుల నెలకట్టుకరణి నొప్ప



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాలిండ్లు తనువెడ వ్రాలింపఁ జెన్నొందు
నసదు గౌఁదీగ యల్లాడుచుండఁ
దటివేచి వెనువెంటఁ దగులు కామాంధకా
రములీలఁ గ్రొవ్వెద గొమరు మిగులఁ
గర్ణభూషణమా క్తిక ప్రభాడోలన
మీఁతణదీ ప్తుల నిసుమడింప
నందియల మొరపంబున కరుసుదెంచి
ప్రోదిరాయంచ రయమునఁ బోవు నవ్వి
ధఁబు దగ నభ్యసించు చందమున దోన
చనఁగ నుత్తర నర్తనశాల కరిగె."

ఇచ్చట నీమె రాకపోకలను గూర్చి వర్ణించుటయే యీ కథా సందర్భమునుబట్టి యాతనికిఁ బ్రధానమైనను, ఈయాలముగా తిక్కన యీమెసౌందర్యమును, వయోవిలాసములను వర్ణించి యవి యీమెన డకయొక్క సొంపున కెట్లు తోడ్పడినవో చూపినాఁడు. ఇక్కడ నడక సొంపునకున్న ప్రాధాన్యము సౌందర్యమునకు లేదు. కాని యప్రధానమైనను, ఈమెసౌందర్యము, వయోవిలాసములు కాలగతినిబట్టి యెట్టి మార్పులను బొందుచున్నవో, యనువిషయము నెంతజాగరూకతతో నీపద్యములలో సూచించినాఁడో పరికింపుఁడు. మొదటివర్ణనకాలమునకును, రెండవ వర్ణనకాలమునకును సుమా రొకసంవత్సరము వ్యవధానముకలదు. ఈరెండుపద్యములలోనుగూడ నుత్తరచరణములు, నడుము, చన్నులు, కన్నులునే వర్ణింపఁబడినవి. మొదటిపద్యమున నవి 'జవ్వనంబు చెన్నునివ్వటిలుచునికిఁ' దెలుపుచున్నవని తెలిపినాఁడు. కాని సంవత్సరమైన పిదప నామెస్థితియెట్లుండునో, దానికిఁ దగినట్లుగ కాలానుగుణంబుగనే యెట్లువర్ణించినాఁడో చూడుఁడు. మొదట అల్లదనంబు


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తోడి నడపు కాంతికి వింతతోడవుగాగ, నిప్ప డడుగులయందు పద్మ రాగకాంతితోఁ దులయగు నునుగాంతి ప్రబలినది. అప్పుడు వెడవెడనూ గారువింతయై యేర్పడుచున్నది. ఇప్పుడో పాలిండ్లభరముచే నసదు కాఁదీగ యల్లాడుచున్నది. అప్పుడు తెలతెలఁబోవుచు మెఱుఁగెక్కి కలికితనము దొడరిన కనుఁగవల యాత్మణము లిపుడు దీప్తినొందినవి. నడక హంసయానమును బోలినది. ఇట్లు సంవత్సరము గడచినపిదప యీవన ప్రాదుర్భావమగలదై యున్న యా త్తరసౌందర్యమును సమయానుకూల ముగా వర్ణించినాఁడు. అయితే ఇనియన్నియు నామె నడకవర్ణనలో నైక్యపుందినవిగాని ప్రత్యేకముగా పనిచేసికొని వర్ణింపబడినవి కావు. ఇట్లే తిక్కనార్యుని వర్ణనలన్నియు దేశకాలపాత్రమునకుఁ దగినవై, సందర్భానుకూలములై, సహజవైఖరిని చేయఁబడినవై యుండును. గాని యప్రసక్తములు, పాండిత్యప్రదర్శకములు, సాంకేతిక భావగర్భితములు నై యుండవు. సచలనంబగు వస్తువులనే (moving objects) వర్ణించుటలో తిక్కనార్యునకుఁ గల యుత్సాహమును నూఁచించుటకు మఱియొక నిదర్శనముకలదు. ఉత్తరుఁడు బృహన్నలసారథిగా గోరక్షణార్థమై బయలుదేరివచ్చి పశ్చిమనిలయప్రాంతదేశంబు చేరంజని గోగణము ముంగలిగనేల గోడివడగ, నడచు కౌరవరాజసైన్యంబుం గనియెఁ నట. ఈనడచురీతి నొకచక్కని సీసపద్యములో వర్ణించినాఁడు. ఇచ్చట మూలములోనున్న యొక్కనూచననుమాత్రమే గ్రహించి విశేషముగా పెంచి రచించినాఁడు.

ఇక ఆకారగోపనము నెట్లోతేఁడు వర్ణించునో చూడుఁడు సుదేష్ణ "సంభ్రమము దెచ్చుకొని తా నెలుంగని తెఱఁగుఁగాల్చి కాత్యమున నుమ్మలించి పాంచాలితోడ నెలుఁగు వేఱొకభంగిగా నిట్టులనును." భీముఁడు "గమనము వీక వేఱొకవికారము పుట్టక సంగరోత్సవోద్యమ రభసాతి


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శేకము బయల్పడు టించుకలేక, రోమసంభ్రమ మొక యింతయైనఁ బరభావనిరూప్యముగాక" నాట్యశాలకుఁ బోయెను. భీముని "సహజ స్వభావమునకు నీ సమయానుకూల ప్రవర్తనకుఁ గలసంఘర్షణము నిచ్చ టను వ్యక్తము చేసినాఁడు. మఱియు కీచకవధానంతరము ద్రౌపది యేమియు నెఱుఁగని దానివలె వికృతిలేక యప్పటియట్ల సుదేష్ణ యొద్దకుఁబోవు సందర్భమున నామె హృదయగతంబగు సమ్మదపూరమునకు గఱుపతనమును బలితంపుఁ గట్టవెట్టి, యెట్లాకారగోపనము చేసి ప్రవర్తించినదో యత్యంతరమణీయంబుగఁ జూపఁబడియున్నది. ద్రౌపది "పులిఁగనుగొన్న లేఁడులునుబోలెను భీతి గలంగువారి, నన్నెలఁతుక యంతరంగమున నించిన హాస్యరసంబు మోముపై వెలివిరియంగనీక" చనెనట. ద్రౌపదీ కీచకుల సమావేశమట్టమునసే తిక్కన మనోవృత్తి వివరణ చాతుర్యము విశేషముగాఁ గనఁబడుచున్నది. కీచకుఁ డామెను దగిలి చూచుట. చూచినప్పు డాతని మనోవికారముల ఛాయలు—ధృతియ ల్లలనాడిన తల్లడించుట—వైకొను తల పోరగించుట—మదికోర్కులు వేర్చిన నప్పళించుట—తెగనగ్గలించుట—బుద్ధిమాలినవెన గళవళిం చుట—మొదలైన భావచ్ఛాయలయందలి సూక్ష్మభేదములు ఎంతయు చక్కఁగా వర్ణింపబడినవి. ఆ భావచ్ఛాయలను సూచించుటకెట్టి సము చిత పదపరికరము సనుకూర్చినాఁడో గమనింపుడు. తన్నుఁజూచి రోసిన డెందముగల తరుణిభావము నెఱుంగలేక మనఃకాలుష్య భయాదికార ణములచే నామెయెడఁగలిగిన స్వేదకంపాది సాత్వికభావములు, ఆతఁడు పలుకరింపగా, నిర్వికారయైయున్న ద్రౌపదినిజూడ నాతనికిఁ గలిగిన మనోవికారములు, సుదేష్ణ పంపున ద్రౌపది కీచకునింటికిఁ బోవునప్పు డామె పరితపించిన రీతి—ఇట్టి సందర్భములం దాంతరంగికభావములు బాహ్యాకారము లందెట్లు వ్యక్తమగునో—ఆకారగోపనము—భావసం



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఘర్షణము—ఒకరి భావములు మఱియొక భావములపై ప్రబలించి వారి వారి మనోముకురముల నెట్లు ప్రతిఫలించి, వారి ముఖవైఖరి నెట్లు మార్చుచుండునో, అను నీవిషయముల నీతఁడత్యద్భుతముగా వర్ణించి యున్నాఁడు.

మఱియు నాయాసందర్భములందలి పాత్రల మనోవృత్తులకుఁ దగిన యింగితాకారములనేగాక, తదనుకూలముగ వారుచేయు నభినయమునుగూడ సూచించుచుండుటచే నీకథనమున కొకవిధమగు నాట్యకళాశోభ గల్గునట్లు చేసినాఁడు. విరటునికొల్వున భీముఁడెట్లు మెలఁగునో వాఁడో యని ప్రశ్నింపఁదలఁచిన ధర్మజుఁడు "అనిలతనయు నిరీక్షించి తత్కాలజనితంబయిన ఖేదంబునం దోరగ నుకట్టుబావ్వ జలంబులు మగుడనింకించుచు, నిట్టూర్పులడంచి ధైర్యంబవలంబించి యిట్లనును." ఆయుధనిక్షేపంబు కర్జంబుగాఁబలికి 'యోగ్యస్థల నిరూపణంబునకు నలుదిక్కులుం బరికించును." తన్నుఁ జూచి రూపెఱిఁగింపుమన్న విరటునకు ధర్మజుఁడు "సత్యమనఁడుపు క్రమమును గూర్చి చెప్పనుపుము" మందహాసము చేయుచుఁ బలుకును. భీముఁడు విరటునిసభను 'సముదవారణ పతిగమనమున' చేర నరుగును. ఉత్తర విరటుని కొలువుసాచ్చి "నెచ్చెలిపిండు నంతంత నిలువఁబనిచి యల్లనల్లగదిసి ప్రౌఢవనిత కైవడి" తండ్రికిమ్రొక్కును. తండ్రి, బుజ్జగింపుప్రీతియంతయు మనకన్నులకుఁ గట్టునట్లు "తిగిచికవుంగలించి" 'etc' అను పద్యమున వర్ణించినాఁడు. నకులుఁడు విరటునికొల్వు ప్రవేశించినరీతిఁ దైవయోగంబున భూవిభుండు దురగంబులఁ దేరగఁబంచి చూడఁగా, నాయాస్థానంబు నేరవచ్చి భూటకంబుల నుపలక్షించుచున్న, నన్నఁ దేంద్రుండు కనుంగొని పరిజనంబుల కతనింజూపి 'ఈత్రడెవ్వడొక్కో' యని ప్రశ్నించును. సుదేష్ణ తనను దన పాలికిఁ బిలువనంపఁగా ద్రౌపది



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తన తలచీరయరసి య
వ్వనితారత్నంబు వినయనైభవము సతీ
తనువొందిన చందంబున
జనియెం గేకయసుతాను చారికలబఱిక్తా."

విరటుఁడు భీమునికి మల్లముఖ్యుంజూపి యతనితోడి యుద్ధంబు నకు సన్నద్ధుండవు గమ్మనిన నతండును ధర్మతనయు కనుసన్నఁగయి కొని యమ్మత్స్యవిభునకు వినయంబుతో నిట్లనును. మల్లులకృత్య ములు వారి యుద్ధసన్నాహము, యుద్ధమునందలి చేచీలు కన్నులకుఁ గట్టునట్లే వర్ణింపఁబడినవి. సుదేష్ణచే ననుచితవ్యాపారమున నియోగింపఁ బడిన ద్రౌపది నిర్వేదావస్థను వర్ణించుచు నామెభావశుశ్రూషణమునకుఁ దగిన బాహ్యవ్యాపారముల నెట్లు కనఁబరచినాఁడో గమనింపుఁడు.

"అలమటఁబొందు మాయ విధియాయని దైనముమాఱుని త్తతిం
గలరొకొనాపదిక్కను మొగంబున నశ్రులువెల్లిగొల్పు దో
ట్రిలఁబడు భల్లనం బెదరు డెందముఁ గూడఁగదెచ్చినన్నఁ గే
వలమును ముట్టనెవ్వరికివచ్చు ననుం గలఁగుం వెనుంబడున్."

విరటుని సభలోనుండి కీచకుని గీటడంగింపఁజూచిన భీముఁడు అచ్చేరువనున్న యాన్నతవృక్షంబు నిరీక్షించి యాననంబుపల్లటిల్ల ధర్మతనయుం గనుంగొనిన నతండు దననయనాకారంబున వారించెనట. కీచకవధానంతరము తనయొద్దకువచ్చిన ద్రౌపదిని సుదేష్ణసంభావించి యత్తరుణిం దనపరిసరంబున నునిచికొని తదీయవదనం బవలోకించి ఇట్లు పలికినది.

"నీవుచక్కనిదానవు నెలఁతధైర్య
రహితచిత్తులు మగవారురాజు దీని


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దలఁచిభేయమంది నిన్ను నీ వలచునెడకు
...నరుగునట్లుగఁ బ్రార్థించి యనుపుమనియె."

ఈపలికిన పలుకులెంత యను నయపూర్వకములు గా నున్న వో పిదప యనుజ వియోగతాపం బుక్కటం బగుటతోడనే యామె పలికిన పలుకులెంత ధార్వ్యమతో గూడియున్న వో, వెనుకటిగీతమునందు వలెఁగాక, యీకందమునందలి పదముల జిగివి, నడక, సుదేష్ణ సహజశీలమును నెల్లఁ దించుచు నెంత సందర్భానుకూలమై యుండెనో గమనింపుఁడు.

"బిరుదుగల మగలుగలరని
తరమిడిచంపింపఁ జూచెదవు జనములు నీ
పొరుపునఁ బోవెఱతురు మా
పురమును రాష్ట్రంబువెడలి పొమ్మెందైనన్."

సుశర్మ సైన్యముచే దెబ్బలుతిన్న గోపాలకులు,
"అసదుగఁదాఁకి మేనఁడలిచై పారినెత్తురు గ్రమ్మిపోటులక్
పసమటి తూలుచుండియును వారనిభీతిబదంబులక్ గడుక్
వెసఁగదియన్ బురంబునకు వేగమెకొంపఱుపాతి"

మత్స్యనాథునితో నీరెలుంగు దలంకఁబల్కిరట. విరాటుం డదిరిపడి "ఏమీ నిక్కమె మున్నెఱుంగఁ డెత్రిగర్తేశుండు" అనుచు వీరాలాపములు పల్కెను. పిదప విరాటుఁడు బలంబులం గూర్చుకొను తలంపునం బహిరంగణంబునం గొండొక సేపునిలచె"నట. ఇది మూలమున లేకున్నను ధర్మజుఁ డాతనియొద్దకుఁ బోయి తామును వెంబడింపఁ దలంచుటను గూర్చి చెప్పుటకుఁ దగిన యవకాశమును గల్పించి కథకు స్వాభావికత్వము నాపాదించుటకై తిక్కన తెచ్చిపెట్టినాఁడు.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నకులుని ప్రవేశమున కనుకూలమగునట్లు విరటుఁడశ్వములను విచారించు సందర్భమును తిక్కన కల్పించుట యిదివఱలో జూచియున్నాము. ధర్మతనయుండు నట్టిసమయంబున పవనతనయమాద్రీతనయులంతంతం బొడసూపిన నిలువుండని నిపుణముగా నియోగించి తానునుమత్స్య మహీపల్లభునల్లనచేరి పలుకును. పురుహూతపుత్రుండు శుండాలరయ లీలాసమరేఖంబగు గనునంబునం బదశేతమాత్ర ప్రదేశపలాయితుండైన భూమింజయు నెయిదిపట్టుకొను. కదుపులను విడిపించిన పిమ్మటను, త్తరునకు గౌరవవీరులను వేఱువేఱ నిరూపించిచెప్పు సంసర్భమున నర్జునుని యాకారము నెంతచక్కఁగా సందర్భానుకూలముగా గనులపఁగట్టునట్లు వర్ణించినాఁడో చూచియే యున్నాము. భీష్మోడొల్లఁబోయి సోలుచు రథకూబరమాఁతగ నిల్చియుండ సూతుండాతని రథమావలకు గొంపోవుటయు, క్రీడి "ఇట్లత్తెత్తిచూచి గాండీవంబు దొడసి, గుణంబు సారించి, కవదొనలు బిగియించి ఆచార్యనూర్యతనయాదుల దెసకేచి యరిగెను.

విరటుఁడు "శరములు, శరాసనము నయ్యరదము పైడిగ్గవిడిచి— ధరణికి లంఘించె" నట. వానిని డిగ్గవిడిచి ధరణికి లంఘించెననుటలో నాతని భయావేశము, దానివలని తెగింపు, ఏదెట్లుపోయినను సరే ప్రాణమును దక్కించుకొందమను భావము, ఇవి యన్నియు కన్నులపఁగట్టినట్లనుచున్నవి. తనకు బుద్దులుచెప్పఁదొడంగిన యప్పమాటలనువిననొల్లక, నెట్లయిన నామెను తనకోర్కెఁ దీర్చునట్లొడంబడఁ జేయుటకుగాఁ గీచకుఁడు

"అనుచు ధైర్యంబు నొందెడునాననంబు
తోడ దిగ్గనలేచి యత్తోయజాక్షి
చరణపీఠంబుకడఁ జక్కఁజూఁగి మ్రొక్కు"ను.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

## పాత్రపోషణ రీతులు

తిక్కనార్యుని శీలపోషణరీతు లత్యద్భుతములు. ఎవరెవరు మాటలాడినను, వారివారిమాటలు, సంభాషణలు వారి స్వభావములకు ప్రవర్తనకుఁ దగియుండుటేగాక, యిత్తరులు వీరి స్వభావమును గూర్చి పలికిన పలుకులద్దానిని దిక్కగవ్యక్తపఱచుననై సందర్భానుకూలము లై యుండును. తమపైవచ్చుచున్న యర్జునుఁజూచి ద్రోణకృపకర్ణాశ్వత్థామల వాగ్వాదమును విని తుదకు భీష్ముఁడు కారవేశ్వరు నుద్దేశించి భర్మార్థ సంగతంబును హితంబుగాఁ బలికినపలుకు లెంతయు యుక్తములై, స్వభావోద్యోతకములై యున్నవి. వీరాడినమాటలు తత్స్వభావానుగతంబులే. "ద్రోణాచార్యుఁడు నీతిపథంబునం బలికె. ఆచార్యతనయుఁ పచనంబు లుచితంబులఁ; కృపాచార్యుం డాడిన చందంబు తెఱంగునఁడి యున్నది. మన్ననగల మానిసియగుట నంగరాజునకు సంగరపాటవంబు లసమాటలు దనుంగాక." ఇఁక దేశకాలానుగుణ్యముగా నాయా పాత్రల స్వభావమునందును ప్రవర్తనయందును గలుగుచుండు మార్పులను, క్రొత్తఛాయలను నీతఁడు చమత్కారముగా వ్యక్తపఱచుచుండును. ఉత్తరుని స్వభావమున నీఛాయలను గమనింపుఁడు. మొదట ప్రగల్భముల గొట్టిన యుత్తరుఁడు—కౌరవరాజు సైన్యంబుఁజూచి భయకంపితుఁడైన యుత్తరుఁడు—బృహన్నల నర్జునుఁగానెఱిఁగి యుత్సాహవంతుఁడైన యుత్తరుఁడు—తండ్రికి ప్రవర్తనపద్ధతిని గఱుపు నుత్తరుఁడు—కాలమునుబట్టి యెట్లు మాటుచువచ్చెనో తెలుపును. సుదేష్ణా విరటుల స్వభావమును మూలమునకంటే గొంచెము మార్చినాఁడు తిక్కన. తనపతియగు విరటుఁడు ద్రౌపదీరూపమోహితుఁడై యామెను కోరగా, తా నామెకు రక్షకులను గంధర్వపతులనుగూర్చి చెప్పివారించి తినని తమ్మునితోఁ జెప్పుకొనియు, తుదకు తమ్ముని వారింపలేక యాతని


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోర్కెఁదీర్ప సంసిద్ధురాలై 'శుభాచార' యను ద్రౌపది నాతని యొద్దకుఁ బంప సమకట్టిన సుదేష్ణశీలము నింకను దించివేసి, కొంత వరకు విరటుని శీలమును గాపాడ యత్నించినాఁడు. మొదట నీమె యొద్ద కొలువడిగినపుడుమాత్రమిమె "వినుసీరూపముసూచి మానృపతి యువ్విళ్లూరు" ననిపల్కినట్లు తిక్కనచెప్పెనేగాని నిజమునఁగావిరటుఁడామెనుకోరఁగా తానుగంధర్వులవలని భయమునుదెల్పివారించితిననియుమె తమ్మునితోఁ జెప్పినట్లు మూలమందున్న విషయము నిచ్చట జారవిడిచినాఁడు. ఇచ్చట సుదేష్ణ కీచకునికి "దగిన తెఱంగున" అనఁగా నాతని యితర స్త్రీల యనురాగంపుఁ జెయ్వులను, సైరంధ్రి నీరసాకారమును వర్ణించియు, ధర్మనిగ్రహమునుదెల్పి జారసాంగత్యమునువర్ణించి యందు సుఖము లేపండుటను దెలిపియు, తుదకుఁ గంధర్వులవలని భయమును సూచించియు వారించినదేగాని, గంధర్వుల భయమువలని తనభర్త యీమెను వదలుకొనినాఁడని మాత్రము చెప్పలేదు. మూలమున వ్యక్తిత్వము (Individuality) లేక యున్న సుదేష్ణశీలమును మిగుల చమత్కారముగా పోషించియీమె భర్తృప్రేమనుస్వీకృతముచేయుచు, నతిగడుసుదానిగను పరమశాఠ్య యుక్తగనుజేసి, యీమెశీలమున కొకవిధమున సైచ్యము నాపాదించినాఁడు (lowered her character). అజ్ఞాతవాస నియమమునంజేసి ద్రౌపదీభీముల వృత్తమునందు గలిగిన విభేదమును, వారి మనములందు గలుగు భావసంఘర్షణమును జక్కఁగాఁజూపుచు వారిమనోవృత్తులను సుయోధనుకూలంబుగ వెలిపుచ్చుచు వారిశీలముల నతిరమ్యంబుగ పోషించినాఁడు. నన్నయ ద్రౌపది తిక్కనచిత్రించిన ద్రౌపదివలె సచేతనంబైయున్న ట్లగపడదు. వస్త్రాపహరణ సందర్భమున ద్రౌపదియొక్క భావవృత్తులను, శీలచ్ఛాయలను నన్నయ యేమియుగనుపఱుపలేక పోయినాఁడు. ద్రౌపది యజ్ఞాతవాసకాలమునఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దానుమెలంగు రీతినిగూర్చి ధర్మజుఁ డడిగినప్పు డాతనికి బ్రత్యుత్తరము నొసంగునపుడు చూపిన యాత్మవిశ్వాసముతోఁ గూడిన యనాదరమం దస్మితభావము, సుదేష్ణకొలువులోఁ జేరనరిగి యామెయొద్ద బ్రవే శించుతఱి వ్యక్తముచేసిన ఆత్మగౌరవము, "గర్వవతనము," మహిమా దికము, నివేకముహితత్వమున, కీచకుని వారించుటకుగా నెత్తిన దొమ్మ్తుగ డలు, తుదకు కోపముపుచ్చి యానీమని జంకించినరీతి, కీచకునింటికిఁ బంప సముకట్టిన సుదేష్ణతో, కీచకునిఁజనఁ గలుగు భయపరాభవాద్యుల మాట యెత్తకయే, ఆత్మగౌరవమును, మొదట తానుజేసినసమయ ముసే, పురస్కరించుకొని గంభీరముగా బ్రతిఘటించుచుఁ బలికి తప్పిం చుకొనఁ జూచినరీతియు, వెళ్లకతప్పక నచ్చినపుడు "పాండుపుత్రుల కేనుచప్పని మనంబుగలుగుదాన" నగుటచే "నన్నుఁ గేవలమును మొట్ట నెన్నరికివచ్చును" అని తలంచి "హృదయపుండరీకమున బుండరీకాక్షు నిజేపించుకొని" సుదేష్ణ మందిరంబు వెడలుసమయమున జూపిన ఆత్మ వైతిప్రత్యబలము, మనోధైర్యము, భక్తివిశ్వాసములును; విరటుని స భలో "నులసతుల గరువచందము దొలఁగగ నట్లునికిఁ దగునె" యని ప్రశ్నించిన ధర్మజునిప్రశ్నకు సాభిప్రాయముగా, చపలోత్కారముగా తనగరువతనమును నిలుపుకొనుచు, ధర్మజుని నెత్తిపొడుచు బదులుప లికినరీతియు, కీచకునినిర్జింప నియోగించునపై భీమునియొద్దఁజేరి యాత నినాకార్యమునకై పురికొల్పినరీతియు, మఱునాఁడు కీచకునిమాటలకు "మెత్తనసినయట్లు సుభగమెయినడి చూపుగాఁ జూచి" కర్జంబు దప్ప కుండ మిసల జాగరూకతతో నెట్లు సంకేతంబునేసినదియు కీచకుని చావుఁజూచి చేసిన స్త్రీ సహజములనుచేష్టలును, ఉపకీచకులవధానంత రము సహోదరకురణ శోకాతుర యగు కైకేయికడకుం జనునప్పుడు పాంగిపారలి వచ్చుచున్న సమ్మదపూరమునకు గరువతనమును బలితంపు



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గట్టవెట్టి, ధీర్రయైవికృతి లేక పలికినరీతియు, నాద్రౌపదియొక్క స్వభావస్వరూపములను రెంటినిగూడ నెంతెచక్కఁగాఁ జిత్రించిచూపు చున్నవో గనునింపుఁడు. కవ్వములంను సహితము ధైర్య స్థైర్యములు, ఆత్మవిశ్వాసము, నిగ్రహము, ఆత్మగౌరవము, ముఖ్యముగా 'గరువత నము' ఇవియే యీమెస్వభావమునఁ బ్రధానగుణములుగాఁ జూపినాఁడు తిక్కన. ఈమె "గరువతనము"ను గూర్చి స్వయముగనేగాక కీచకుఁడు ధర్మజుఁడు, సుదేష్ణ మొదలగు పాత్రలచేఁగూడ పలుమారు ప్రశంసింపఁ జేయుటచే, నిది యీమెయొడల నొక ప్రత్యేకలక్షణముగాఁ జూపి పోషింపఁదలచిన ట్లున్నాఁడు. తిక్కన ద్రౌపదిశీలములోని ప్రధానలక్ష ణము 'గరువతనమై' నట్లే తిక్కన సుదేష్ణశీలములోని ప్రధానగుణము 'శాంతమై'న ట్లని యీమెచేసిన ప్రతిస్వల్పకృత్యములలోఁ గూడ నెట్లు వ్యక్తంబైనదో యిదివఱకే గనునించియున్నాము.

## తిక్కన రసపోషణ రీతులు

తిక్కనార్యుని పాత్రపోషణ పద్ధతులవలెనే రసపోషణరీతులు ననితర సాధారణములు. ఈతని కవితాకళ కంతకును గూడ స్వాభావిక త్వగుణమే (realism) మూలసూత్రమగుటచే, నొక్కొక్కచో కతిచిత్రప్రయోగముచేతనే యాయాపాత్రల స్వభావోన్మీలనమును సాధించినట్లే, ఆయాసందర్భముల యందలి పాత్రల మనోవృత్తులను, వారి సమాజచేష్టలను నత్యల్పముగ వర్ణించుటచేతనే యాసన్నివేశమును మనకుఁ గోచరింపఁజేసి యారసస్ఫురణను గలిగించుచుండును. ద్రౌపది యందలి మోహంబునఁ బ్రితాపమును బొందు కీచకుని శృంగారభావ ములను, చేష్టలను వర్ణించుచు విప్రలంభశృంగారరసము నతిరమ్యముగాఁ బోషించినాఁడు. కీచకుని శృంగారభావములయొక్కయు, మనోవృత్తుల యొక్కయు, గమనవైఖరుల నెన్నిరీతుల వర్ణించి రసము పుట్టించి


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాడో యిదివఱకే చూచినాము. ఇక దక్షిణగోగ్రహణసందర్భమునన్ను, నంతకంటె నుత్తరగోగ్రహణసందర్భమునన్ "వీరరసమయాత్మకుఁడగు నర్జునుని పరాక్రమ విజృంభణమును వర్ణించుపట్లను, తిక్కనార్యుఁడు తనవీరరస పోషణచాతుర్యమును వెల్లడించెను. ఇట్లు ప్రధానరసముల కీయాశ్వాసమునఁ బ్రాధాన్యమిచ్చి తిక్కనహాస్య, రౌద్రాదుల నాయా సందర్భానుసారముగా స్ఫురింపఁజేసెను. సింహబల ప్రభృతి కీచక విధ్వంసనంబునందెలివొందిన, పురంబు సొచ్చి రాజవీథి నరుగు ద్రౌపదిని జూచి పులిఁగనుఁగొన్న లేఁడులనుబోలి భీతిఁగలంగి "గ్రహమున నుపగ మప్పళించి యస్మదీయ రక్కసి యంచు నల్ల ములుకు వారుచున్" యున్న పురజనుల భయచేష్టలను వర్ణించుచు హాస్యరసస్ఫురణ కవకాశ మును గలిగించినాఁడు తిక్కన. ద్రౌపదియు నంతరంగమున నిండినహాస్య రసంబు మోముపై వెలివిరియంగనీక చనినదట. ఉత్తరుఁడు

"తెప్పించి తోడుసు మీపని
యొప్పించిన నిట్టునట్టు నోఁవలుగా మై
గప్పికొని యాబృహన్నల"యుఁ

గొంత హాస్యరస స్ఫురణమునకుఁ గారకుండయ్యెను.

రౌద్రరసస్ఫూర్తి భీమునియందే మనకుఁ దరచుగాఁ బొడసూపు చుండును. కీచకునిచేఁ బరాభవింపఁబడి యార్తయై విరటునిసభఁ జేరి మొఱవెట్టుచున్న ద్రౌపది సభలోనుండి చూచిన భీముని ఘనతరకోప వేగమున నిప్పులురాలు కన్నులయందును, సాంద్రఘర్మసలిలంబుగ్రమ్మిన యంగంబు లందును, "నిశాంతపంతప్తిడనరటదాస్యరంగవికటభ్రుకుటీ చటులప్రవృత్తనర్తనఘటనాప్రకారభయదస్ఫురణాపరిబద్ధమూర్తియం దును రౌద్రరస మెట్లు మూర్తిభవించినదో యింతకు పూర్వమే గమ నించియున్నాము. భీమునిరౌద్రరూపమును వర్ణించుపట్ల తిక్కనా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ర్యుఁడు సందర్భమునకుఁ దగిన భావచేతనే యారౌద్రస్వరూపమునెట్లు ధ్వనింపఁజేసినో చూడుఁడు. భీముఁ డుపకీచకులం జంపు సందర్భమున "నాదుపల్లభకు వీండ్రును నింతిచేసిరేయనుచు సరోమసంభ్రమత నాయితనై"యొక్క-

"యున్న తావనీజంబు వెఱికి రౌద్రాతిరేక
మడర నిజభుజశిఖరంబునం దమర్చి"

"వికటభ్రూకుటిభూరిఫాల కలితస్వేదోద్భటుఁడుం జల
ద్వికృతోష్ఠద్వయుఁడుం బ్రవర్ధనదళావిర్భావసంభావితాం
గకుఁడుం జిత్రవిధానదోహల సమగ్రక్రోధవేసంబునై
బకవిధ్వంసకుఁడయ్యెడిన్ నిలిచె శుంభన్మూర్తివిస్ఫూర్తితోఁ"

ఇఁక నర్ధరాత్రమున భీమునిఁజూచి పాఱు కీచకుల స్థితిని వర్ణించు సందర్భమునకు, కౌరవసేనఁజూచి పాఱు నుత్తరుని వర్ణించు సందర్భమునకు భయానకరసస్ఫూర్తిఁ గల్గించినాఁడు తిక్కన.

"వెలవెలఁబాఱుచు వెగడొంది పెదవుల
తడి యాఱ సెంతెయుఁ దల్లడిల్లు
జల్లనసంగంబు లెల్లనిండఁ జెమర్చు
బడములుఁ గరములుఁ గుదియవడఁకు
హృదయంబు దటతట నదరంగఁ బెలుకాడు
దీనపృష్టుల మోము దేటిచూచు
నెలుఁగుగద్దడికఁ దొట్రిల నేడ్చువిడుమని
ప్రార్థించు మాటఁ గీడ్వాటుదోఁప"

అని యాతని యార్తస్వరూపమును వర్ణించుచు నుత్తరుని యప్పటి బాహ్యస్వరూపమునే గాక యాతనిసుండెలు తటతట గొట్టుకొనుటగూడ మనకు వినఁబడునట్లు చేసెను.


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"కుర్యాన్నిర్వహణేఽస్మృతం" అన్నట్లుగా తుపాకిదెబ్బతో శ్వాసము పాండవులు విరటునికిఁ దమ్మెఱింగించుకొని బయలుదేరు వారై యున్న సందర్భమున నద్భుతరసస్ఫూర్తి కవకాశము గల్పించినాఁడు:

"ఇదియేమి కంకనీ వు
న్మదవృత్తిని శీఁకటక్కి నాగద్దియపైఁ
బదిలంబుగఁ గూర్చుండితి
వదియునుగా కిపు డిగ వహంకారమునఁ"

అని పలికిన విరటునకు మందహాసంబుచేసి సంక్రందన నందనుఁడు

"కారవసలోష్ణవుఁ డార్య నికాయసమ్మత
ఖ్యాతచరిత్రుఁడీచిఱుతగద్దియకుం దగఁడే నరేశ్వరా."

అని బదులుచెప్పుచు నాతని విస్మయసంశేయములు పెనంగొన నాశ్చర్య రసాంబుధిని ముంచివేసినాఁడు.

శోకరసా విష్కరణము నెట్లు సాధించినాఁడో చూడుట కారణ్యవాస పర్వమున ధృతరాష్ట్రుఁడు గాంధారీ సహితుఁడై వనంబునకుఁ బోవు సందర్భము నొకదాని గ్రహింతము. వారు నగరు వెడలి

"గొంతి మొదలైన కారవ
కాంతాజనులెల్ల నెవ్వగలఁ బొగులుచుఁ బ
ల్మాంతంబుల భావ్యసలిల
సంతానములురలఁదోన చనుదేరంగఁ

వీగుచుండిరట.

"పాండవాగ్రజుఁ డక్షయభ్ర ర్తవలను
శోకదీనుఁడై తప్పకమాచి యేర్చి



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"మా మహారాజమ్ము యెందరిగెదనుచు
నోడలు కంపింపఁ జదికిలఁబడియెనధిప.

ఆ ధర్మజుని స్థితి, పలుకులు, కృత్యములు, వర్ణించి యెంతలో నా శోక రసమును పెంపొందించినాఁడో మూఁడు. ఏమియు చేయలేక యేడ్చి యేడ్చి తుదకుఁ 'నోడలు కంపింపఁ జదికిలబడియె' ననుట, యీ సందర్భమున నెంత స్వాభావికమై రసోద్బోధకం బగుచున్నది. ఇంకను

"నరుఁడనునయించెవెసన
న్నరపతి నెత్తుచును దాననయమును బనటం
బురపురఁ బొక్కిం గురు భూ
వర యద్దెన తెఱఁగురాదు వాక్రువ్వంగన్"

ఈ తుదివాక్యముచే నా స్థితివర్ణింప శక్యముకానిదనిచెప్పుచు నా శోక రసము నెట్లు పరాకోటి నధిష్ఠింపఁ జేసినాఁడో గమనింపుఁడు. పిదప కుంతియు నరణ్యమునకుఁ బోవ సిద్ధపడుటయు, ధర్మజాదులు వలదని ప్రార్థించుటయు, నా సందర్భమున వారి సంభాషణంబులు, చేష్టలు, ఏడ్పులు, ఓదార్పులు, నెంతయు నుదాత్తంబు లై, యొట్టి ధైర్యవంతున కైనను కన్నీళ్లు దెప్పించునవై యున్నవి!

తిక్కన-రచన—నాటకరీతులు

తిక్కనార్యుని రచనయందలి నాటకరీతులను (dramatic elements)గూర్చి యింతకుఁబూర్వ మాయాసందర్భములఁ గొంత తెలుపఁబడియే యున్నది. కావున నా రీతి లక్షణములనుమాత్ర మించుక గ్రహింతము. విరాటపర్వము నొక ప్రబంధముగాఁ జేయనెంచినను, అందు నాటకమందువలె వస్తైక్యము (unity of plot) నెట్లు సాధించి నాఁడో చూచి యున్నాము. కథా వస్తువు నాటకమందు నాందీపద్య


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున వలె కథాప్రారంభమునకే 'మహిత సముజ్వలాకృతులన్న పద్య మున సూచింపఁబడినది. మూలములోని పర్వములవలెనే యిందలి యాశ్వాసములు నైదే యున్నను, అందలి కథాంశముల నాశ్వాసము లుగ విభాగించుపట్ల తిక్కన కొంత స్వాతంత్ర్యము వహించినాఁడు. పూర్వాశ్వాసముఁ దలి కథాంశము లుత్తరాశ్వాసము కథ కెట్లు దారి తీయుచు సూచకము లగునో సంవర్ధనుకూలముగా వ్యక్తముచేసి నాఁడు. ఈ పర్వము 'నానారసాభ్యుదయోల్లాసి' యని చెప్పుచు శృం గార వీరములకుఁ బ్రాధాన్యము కల్పించి, "కుర్యా న్నిర్వహణేష్కుతం" అను నాటక నియమమున కనుకూలమునట్లుగాఁ జివర నద్భుతరస మును బోషించినాఁడు. ఈ విరాటపర్వకథ మంగళాంతమే యగుటచే తిక్కన కేమియుఁ జిక్కులేకపోయినది. కావుననె యుత్తరావివా హమునత్యుత్సాహముతో వర్ణించినాఁడు. ఇట్టి లక్షణములన్నియు దీని యం దీతనికిఁ గుదిరినవి గనుకనే మొట్టమొదట దీనినిగూర్చి యంతగాఁ బొగడినాఁడు తిక్కన. ఇక వస్తువిస్తర విషయమును గమనింతము. మహితసముజ్వలాకృతులను సాండవు లంగనాసహితులై యహితుల కప్రభేద్యమను నాపదుమూఁడను నేఁడు గడపి బయలువడుటగదా యింపలివస్తువు. ఈ విషయమునే బీజరూపముగాఁ,—

"ఒకనాఁ డీ మును నాపద
లకు విడుమర గాంచి విప్రులం జుట్టలఁ బె
ట్టుకొని సుఖముండఁ బడయుదుమొకో"

యని ధర్మజునిచేఁ బలికించి,

"మనలోన నెవ్వఁ డెమ్మెయిఁ
బనివెంటను విరటునిమ్ము వడయుద మది యొ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ల్లను నేర్పఁజించి యఁదలు
తినతినమదినున్న తెఱఁగు నేర్పడ చెపుఁడా"

అని కార్యారంభమును సూచించినవాఁ డైనాఁడు. పాండవులి ట్లేవిరటుని కొలువుఁ జేరి కాలముగడుపుచుండ రెండవయాశ్వాసమున సుదేష్ణయింటనున్న ద్రౌపదిని జూచి కీచకుఁడు మోహించుట, దాని మూలమునఁ గలిగిన 'యవాంతరార్థ విచ్ఛేదమున'కు భీమునిచేఁ రహస్యము బయలు పడకుండఁగా సాధింపఁబడినకీచకవధ, "అచ్ఛేదకారణం" బగుటచే బీజమును సూచింపఁబడిన దనవచ్చును. ఈ కీచక వృత్తాంతము కథాప్రవృత్తి కొకవిధమగు సంకీర్ణత్వము (complexity) నాపాదించిన దన్నమాట. ఈ సంకీర్ణత్వము భీమునికీచకవధ మూలముగా పెంపొందినది. యీకీచకవధ వృత్తాంతమును చారులవలన విన్న దుర్యోధనుఁడు పాండవుల నెట్లైన బయలువెట్ట నుద్యోగించియున్నవాఁ డగుటచే విరటునియొద్ద పాండవులయునికి శంకించి, వీరిని బయలుపెట్టుటకు గా విరటునిపై నెత్తిపోవలయునని నిశ్చయించెనంటలో నుచ్చస్థానమును బొందినది (reached the crisis). ఈ దుర్యోధన ప్రయత్నమే 'పతాక' యని చెప్పఁదగియున్నది. దక్షిణ గోగ్రహణసందర్భమునఁ దాము బయలువడక విరటుని విడిపించి సుశర్మ నోడించుటచేతనే 'ప్రాప్త్యాశ' కలిగినది. దుర్యోధనుని యుద్దేశము మూలముగా, పాండవు లహితుల కప్రభేద్యమైన ఆయజ్ఞాతవాస సమయమును దాటుట విషయమునఁ గలిగినచిక్కు (complexity) దక్షిణ గోగ్రహణ విజయముచే కొంత విశ్లేషత్వమార్గమును (resolution) బట్టుట కారంభించిన దన్నమాట. కథాసంకీర్ణత్వమునందలి యుచ్చస్థానమును (crisis) సామాన్యముగా మేక్స్ పియర్ కాళిదాసాదులవలెనే, యీదాశ్వాసములలోఁ జెప్పఁబడిన యీ కథలో మధ్యభాగమునసే, అనఁగా మూఁడవ యాశ్వాసపు నడిమిభాగ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనసే పెట్టుటలో తిక్కనార్యుడు చూపిన నాటకకళాభిజ్ఞతావైభవము నిదానముగ నిరూపించుటకే యున్నాము. కాళిదాసుకూడ నేడంకములచేనొప్పుమన్న శాకుంతలనాటక చక్రమునకు నాభివలె (లేదా, ఇరుసువలె) నున్న దుర్వాసశాపమును నాలుగవయంకము మొదటనే, అనగా గ్రంథమునకు మధ్యమునలోనే, యుంచి తన కళాచాతుర్యమును చెలియింపఁ జేసినాఁడు. ఉత్తరగోగ్రహణ సంచర్భమున నర్జునుఁడు బయలువడుట, భీష్మాఁ డజ్ఞాతవాస వత్సరవ్యాప్తి నిరూపించి ద్రోణదుర్యోధనాదుల సందేహమును బాపుట, యర్జునుని యుత్తరగోగ్రహణ విజయము మొదలగునవి 'నియతాప్తి'ని సూచించుచున్నవి. మఱునాఁడుదయమున ధర్మజుఁడు విరటుని సింహాసనము నాక్రమించుట కారణముగా పాండవులు బయలువడుట, దాని ఫలితముగా నుత్తరావివాహము ఫలాగమమును సూచించుచున్నవి. ఇట్లే విరాటపర్వ రచనయందు తిక్కనార్యుఁడు నాటకమునకు వలయు సంధ్యాది లక్షణములను గూడ నొకవిధముగ సమకూర్చినవాఁడని చెప్పవచ్చును. ఆయాపాత్రల స్వభావమున కనుగుణంబులును, సయుక్తికంబులు, సక్రమంబులు నగు సంభాషణల మూలమునను, ఆయాసంచర్భముల నామాటలాడు వారియొక్కయు, వినువారియొక్కయు నాకారేంగితములను, హావభావాదులనుగ్రహించి, నాటకకర్త యాయాసందర్భముల నాయాపాత్రలు చేయవలసిన పనులను దెలుపు (stage directions) రీతి నా పాత్రలను మనకనులయెదుటఁ జెట్టుచుండుటచేతను, రసానుగుణంబుగ వారి మనోవృత్తులను వివరించుచు నెక్కడికక్కడ నాయాపాత్రల కృత్యములను, చేష్టలను (action) పదములచే నతిస్వాభావికముగ వర్ణించి చూపుచుండుటచేతను, తిక్కనార్యుఁడు తనరచనకు నాటకలక్షణ మబ్బునట్లు చేసినాఁడు. మఱియొకవిశేష మేమఁగా, నాటకము లేదోయొక


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విధమను వెలుఁగులోఁ జూడఁదగినవేకాని చీఁకటిలోఁ జూడఁదగినవి కావు. కాని తిక్కనార్యుఁడు చీఁకటిలో జరిగిన ద్రౌపదీభీముల సంభాషణా సన్నివేశమును, భీముకీచకులయుద్ధమును గూడ మనకనుల కగపడునట్లు చేసినాఁడు. మూలమున నంత వ్యక్తములుగ లేని (hazy) యీ పాత్రలను, వారిగుణశీలములను సువ్యక్తముగఁజేసి వారి ప్రత్యేకవ్యక్తిత్వమును (individuality) స్ఫుటపఱచినాఁడు. మొత్తముమీఁద నీతని కవితకు ముఖ్యలక్షణంబగు 'స్వాభావికతా' గుణమే యీ భారతకథ యెప్పుడో యెచ్చటనో జరిగినదివలెఁ గాక, మనకనులయెదుట జరుగుచున్నదానివలెఁ బ్రత్యక్షానుభవములోనికిఁ దెచ్చుటకు విశేషముగాఁ దోడ్పడినదని చెప్పవలసియున్నది. ఈగుణమునే యీతనిభాషాశైలులలోఁ గూడ మనము గుర్తింపవలసియున్నది.

## తిక్కనార్యుని భాషాశైలులు

ఈకవి చిత్రించినపాత్రము లతిమానుషలక్షణములు (supernatural) కలవారు గాని, లేక కొయ్యబొమ్మలవలె చలనములేక యున్నవారు గాని కాక మానవమాత్రులును, స్వవ్యాపారమందు వ్యాపృతులునై యున్నట్లే, వారిభావములు నతిమానుషములు, సాంకేతికములు (conventional), కృత్రిమములు గాకుండుటచే, వారిభాషయు సహజము, స్వాభావికము, నకృత్రిమమునై యొప్పుచున్నది. ఇట్టి స్వాభావికత్వమును సాధించుటకుఁగా నీతఁడవలంబించిన రచనారీతియొక్క విశేషగుణములను, మన మీయవలసియున్నది.

౧. పూర్వోత్తరసందర్భములకుఁ జక్కనిపొందిక కల్పించుట— ద్రౌపది, ధర్మజభీమాదులు మొదట తా మెట్లు సంప్రతించుకొనినది, దానికిఁ దగినట్లుగనే వీరు విరటునికొల్వు చేరు సందర్భమున నాయా



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సన్నివేశము లెట్లు కుదిరినది యిదివఱకే పరికించియున్నాము. అర్జునుఁడు గోగ్రహణసందర్భమునఁ గురుబలంబులఁ గ్రోశద్వయమాత్రంబునం గూడ మట్టి తలయెత్తి చూచి యప్పటి కాగవసేనా సన్నివేశము నంతను త్తరున కాటంగించి, "కురురా జెట్ట నున్నవాఁ డొక్కఁ"; "విచ్చి చనకుండ పసులం దెచ్చుట మునుమున్న వలయు లెఱఁగు" అని యీ రీతి తాను చేయఁదలంచిన యుద్ధక్రమమంతయుఁ (plan of attack) దెలియఁజెప్పి, తదనుసరణంబుగనే యుద్ధక్రమము నడిపి విజయము సాధించెను. భీకుఁడు కీచకుని సంకేతప్రదేశమునకు రప్పింపమని చెప్పియు, "వచ్చిన నాసాబసునిం దెగఁజూచి నీకుం జూపి నీచిత్తంబు వడసెద" అని చెప్పినదానికి సరిగనే సూర్యాస్తమయం బైనపిదప నాకృష్ణోదరి వృకోదరుకడకుం జని సమయ మయ్యెనని చెప్పి, యాతనితోఁ వెనుక న్నట్లు వంతంసి వరిగినట్లును, ఆతఁ డీనెపు పగ్గంకంబున కనతిదూరంబున నోసరిల నునిచినట్లును, తుద "కనలము గూఢయత్నమున నయ్యెడకుం గొనిపెచ్చి దానిఁ జయ్యనఁ వెలుఁగొందఁజేసి" యాఁమెకా 'విసుమానపుఁ బీనుఁగు'నుఁ జూపినట్లును ప్రాచీన మూలపాఠమునందు లేని విషయమంతయుఁ జేర్చి రచించినాఁడు. ఉత్తరుఁడు తండ్రి కుత్తరగోగ్రహణ విజయ సందర్భమును దెలుపుచు, తాను పురసేనఁ జూచి భయమొంది రథము డిగ్గి పాఱినది మొదలు జరిగిన వృత్తాంతమంతయు యుద్ధక్రమముతోఁగూడ నెట్లు జరిగినదిగా ముందు వర్ణింపఁబడినదో యట్లే వర్ణించి చెప్పునట్లు చేసినాఁడు.

"తేన తే నిర్జితా గావ స్తేన తే కురవో జితాః,
తస్య కర్మ ప్రశస్యం న మయా తాత యత్కృతమ్"

అని రెండుమూఁడు శ్లోకములుమాత్రమే కలవు మూలములో. వెనుక జరిగిన విషయములనుగూర్చి మరల చెప్పవలసి వచ్చినపు డాయాపాత్ర


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లాయాసందర్భములఁ జెప్పినమాటలనే మరల ననువదించి చెప్పినట్లు చేయుచుండును. ద్రౌపది భీముఁ డడుగఁగాఁ దన భంగపాటునుగూర్చి

"ఉన్నరూ, పెఱఁగియు నేన చెప్పిన నిష్టము గల్గుట చాలఁ జెప్పఁ
తెఱఁ గెఱిఁగించెదఁ విసుము తెల్లముగా మొదలింట నుండియఁ"

అని పలికినప్పు డామె వెనుకఁ గీచకుని జంకింపఁదలంచి కోపముతోఁ బలికిన "దుర్వారోద్య" మేత్యాదిపద్యమునే మరల నిచ్చట ననువదించు నట్లు చేసినాఁడు.

౩. ఉపమాలంకార ప్రయోగము—సామాన్యముగా తిక్కన యలంకారములనే ప్రయోగింపఁడు. ప్రయోగించినపు డావృత్యిమును ననకండ్లకుఁ గట్టునట్లు చేయుటపఁగా సాధారణముగా నుపమాలంకార ముసే—పూర్ణోపమనే—ప్రయోగించుచుండును. కీచకుఁడు

"సింగం బున్న గుహానికేతమునకున్ శీఘ్రంబునన్ వచ్చు మా
తంగంబుం బురడించుచుం బవనపుత్ర స్వీకృతంబైన యా
రంగాగారము చేరవచ్చె."

ఇక్కడ భీముఁడు సింహము, కీచకుఁడు మాతంగము. కొంతయూద్ధ మైన పిదప

"వాని నడంగఁ బట్టి పడవైచి మహోగ్రత నాక్రమించెఁ బం
చానన మేణముం బొదవునట్లు."

భీముఁడు కీచకుని గ్రిందఁ బడవైచి యాక్రమించు సందర్భమున నాతఁడు పంచాననము, కీచకుఁడు మీణము నైనారు. సందర్భానుకూల ముగా మార్చినాఁడు. అప్పుడు కీచకుఁ డుద్భటుండై "సమీరసుతు నల్కకుఁ బ్రాణకిడినట్లు వీఁకతోన" నెగసెనఁట. తీఁగెకుఁ బ్రాణకు వెట్టిన నందిపుచ్చుకొనినట్లు పై కెట్లు విజృంభించునో యట్లే భీమని


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యల్కయు కీచకునితోడనే పైకి నెగసినపటు. అంత నీతని పిడికిట్టి పోటు దిన్న కీచకుడు సేలంబడుటను దెలుపుట కెట్టి యుపమానమును గూర్చెనో చూడుఁడు:

"పల్లవప్రసూన ఫలభరితంబగు
ద్రుమాను గూలఁ ద్రోయు మత్తగజముఁ
బోలె వివిధ రత్నభూషణ భూషితుం
డైన సూతుఁ గూల్చె ననిలసుతుఁడు."

యుద్ధవర్ణనసందర్భమున నీతఁ డీ యలంకార ప్రయోగము విశేషముగా నొనర్చిన ట్లగపడును.

"నరు లొరులు దృశ్యములపై
బరఁగింపఁగఁ జూడ్కు లెట్లు పడుఁ దప్పక యప్పరుసున నరుఁ డేయునిశిత
శరములు లక్ష్యములు దప్పి చన వించుకయున్."

"కరి సొచ్చిన తుంగమడువు
పరుసున మొన చాపకట్టుపడియె నతనిచేన్."

"తేజోధనుఁడగు నరుఁ డు
ద్యాజితగతి నడుమ మెఱసి బడబాగ్ని దళం
బై జలనిధిఁ ద్రెక్కొనియెడు
నోజం గురుబలము చేర్మి యడిపెం దోడ్తోన్."

"సవ్యసాచి బాణసంఘంబు మత్తశుం
డాల ఘూరిలీల సేలిసలిపె."



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కేసరివిక్రముండు "బాణజాలనిన్యాసమునన్ వెసం బొదివె నర్క-సుతుం గరుమంపు పాము నుద్భాసితపక్షుఁడై పానువుభంగి." ఇచ్చట బాణజాలనిన్యాసమునకు గరుఁడుని ఁయుద్భాసిత పక్షుల'పు సాపమ్య మెంత చక్కగా సరిపోయినదో గనునింపుఁడు.

"సంగ్రామం బభిరామం బయ్యెను భూతప్రకారంబయ్యె" నని వర్ణించు సందర్భమున నుపమాలంకారమును మిగుల దీర్ఘముగఁ బెంచి నాఁడు. ఇట్టి దీర్ఘోపమల (long drawn out similes) నచ్చటచ్చట తిక్కనార్యుఁడు ప్రయోగించుచునేయుండును.

"ప్రళయాంభోధరముక్త సాంద్రవిసరత్ప్రావాభ వర్షంబు మి
క్కిలియై శైలము గప్పినట్లు నరునత్తీక్ష్ణాస్త్రసంతాన మి
ట్టలమై కప్పినఁ దీవ్రమారుతము గాఢవ్యాప్తి దీమూతముం
డలిఁ బోలెన్ విరియించె భానుజుఁ డవష్టంభోజ్వలాకారుఁడై."

దీర్ఘతరంబైన రూపకము (a prolonged metaphor) నకు దాహరణము:

"గోమంబు భీమణ రూపమై చెలువొందఁ
నతులకేతువు శిఖయై వెలుంగ
శరజాలములు పటుజ్వాలలైనిసుడ న
ర్క-తనూభవోగ్రాగ్ని ప్రజ్వరిల్ల
సుద్ధతి సైపక యుజ్వలదివ్య ప
తాక మెఱుంగు గా దళితధరణి
రథనేమిరవము గర్జనముగ శరపరం
పరలు ధారలుగాఁగఁ బరఁగియడరె


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నర్జునాంబువం బన్యసామాన్య స
మువ్య మమున ముఖపద్మోరుహముల
కాంతి దటీగి యపుడు కారవనే నా స
రోవరంబు దీనభావ మొంద."

తిక్క-నార్యుని యుపమానములు కొన్ని యాతని మానసికవృత్తివై భవము (intellectual similes)ను సూచించుచుండును. "రాగాదివికార నిరాసనబునం బ్రసన్నయయిన బుద్ధియుంబోలె సింహబల ప్రభృతి కీచకవిధ్వంసనంబునం దెలివొంది"నది ద్రౌపది.

నర్తనాగారము-"వివేకరహితుహృదయంబునుంబోలెఁ దమో దూషితము, విదగ్ధనిరాక్రోశంబునుంబోలె దుర్నిరూప్యము, అనభ్యస్తశాస్త్రంబునుంబోలె గుగ్గునుంబు, స్వప్నలబ్ధపదార్థంబునుంబోలె నదృష్టిగోచరంబు, విమతకావ్యంబునుంబోలె నస్పష్టాలంకారంబు" నై యున్నదట.

"మంతిసుతకాంతా చింతామహింగకారముతో, సంశయసము మ్మర్చరించిన దన్నట్లుగా ప్రభాతం బయ్యె"నట.

తిక్క-నార్యుని యుపమాలంకార ప్రయోగవైచిత్ర్యము పరిశీలించిన కొలఁది పెంపొందుచునే యుండును.

8. సందర్భానుకూలముగ భావమును స్ఫురింపఁ జేయుపదబంధము-పదరచన, (Sound echoing the Sense).-నర్మజుఁడు భీభత్సుని, నకులుని, ద్రౌపదినిజూచి ఘూర్ణమాన మానసుఁడగుచు, నెలుఁగు చందంబువేఱుగా, భిన్నాంతఃకరణుఁడగుచు, వారెట్లు మెలంగుదురో యనిపలికిన పలుకులాతని హృద్గతవేదనను వ్యక్తము చేయుచునేయున్నవి. ఈసందర్భములందును, ద్రౌపది తనపతినిపథిశ్రమంబు నెఱిఁ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గించు సందర్భమునఁ గూడ నీతని యుత్పలమాలా వృత్తరచన మెంత యు సందర్భానుకూలమై యున్నది.

వర్ణనసందర్భముల సామాన్యముగా సమాంతర వాక్యములుగల పాదములతోఁగూడిన సీసపద్యములను వాడుచుండుటయేగాక, మొదటి నాలుగుపాదములలో వస్తుస్వరూపమును నిర్ణించి, పిదప దానిఁ జూచి నందువలనఁ గలుగు భావవృత్తిని (impression on the mind) వర్ణించు చుండుటను శేమీతరువుమొక్క— "చండమూర్తి"ని వర్ణించిన సందర్భమునఁ బరికించియే యున్నాము. భీముని కోపాటోపమును పటుదీర్ఘసమాసముచేఁ జక్కఁగ ధ్వనింపఁజేయుటయు గమనించి యున్నాము. 'దుర్వారోద్యమేత్యాది' పద్యమునందలి పటుదీర్ఘసమాసము, తుదకు 'కీచకా' యను సంబోధనము, ద్రౌపది కీచకుని జంకించుట కెంతయోఁ దగియున్నని తలఁచియున్నాము. కీచకుని యురియాటము నొక గీతపద్యమున "తుదిముట్టగాన నిశ్చయించుఁ గలఁగుఁ దేఱు"అనియు; "చిడిముడిపాటును చిడిముడిపడు, భ్రమునపడు, వెడంగుపడు, వెనుంబడుఁ, దల్లడపడు, దురంత చింతబారికినగపడు, సింహబలుఁడు" అనియు, దుర్యోధనుని చారులు పాండవులను వెనకటను పరగఁ బొదరు పొదరు పల్లంబు పల్లంబు etc." అనియు వర్ణించి యాపద రచనచేతనే యాభావములను స్ఫురింపఁజేసినాఁడు.

ధర్మజుఁడు విరటునిఁబట్టిన సుశేర్మవైకి భీమునిఁ బురికొల్పుట యందలి యాకూతమును-'సత్వరంబగు చిత్తంబు' అను పదములచే స్ఫురింపఁజేసినాఁడు:

"ఎయిదు మెయిదుము రథరయ మెసక మెసఁగ"

అర్జునుని గుర్తించినయుత్తరుని యుత్సాహము:



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ననుఁబని గొమ్మ లెమ్మ కురునాథు నవల్ల మరల్ప గోవులన్."

ఉపకీచకుల బాటినుండి ద్రౌపదిని విడిపించుటకుఁగా శ్మశానము నకుఁ బోయిన భీముని క్రోధవేగమును "వికట భ్రూకుటి ఘోరఫాల కలితస్వేదోద్భటే" త్యాది పద్యరచనయే స్ఫురింపఁ జేయుచున్నది.

తనను గేలిసేయుచున్న యశ్వత్థామకుఁ గర్ణుఁడు క్రోధఘూర్ణ మానతారకుండగుచు బదులుపల్కుట యాతని స్వభావమున కెంతయుఁ దగియున్నది:

"తలఁకెదవానికిన్ మగఁడు దానఁటనన్నడకించు వాఁడిసిన్, పలుకకు భీతునట్లొదుగఁ బాఱుసెఱూరుఁడు నిన్ను నచ్చియే, కలనికి ఇచ్చితిఁ"

దేవవత్తా భీలరావంబునకు లేటమోగముపడుచు నడుచు కార వరాజసైన్యంబును గదిసినవాఁడు "ప్రళయ భైరవసహస్ర గర్జనోద గ్రకిర్జనుం డర్జునుండు"

కీచకునికి దినముసాగి నిలుచుట నీరచనయే స్ఫురింపఁజేయుచున్నది:

"అనుచుఁగ్రుంకింపరాని ప్రొద్దరసి యరసి

* * * * * *

మిగుల వందిరి వందిరి పొగిలి పొగిలి."

విరటుని యొక్కయు, నాతనికొడుకు యొక్కయు "పీరాలాపములు" వారి యవిచారితడాంబికత్వము నెంతయుఁ చక్కఁగా సూచించుచున్నవి:

"ఏమీ నిక్కమె మున్నె అంగఁడె etc"

"త్రగుసారథి దొరకొనినం
బగతురభంజించు నెంత పని కదుపుల ద
వ్వుగ గొనిపోదురొకో"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శత్రువుచేఁ జిక్కిన తన్ను విడిపించిన భీమునిఁగూర్చి విరటుఁడు విస్మయము, సంతోషము జిత్తమున బెనఁగొనఁగా నిట్లనును:

"ఉపకారమొ బంటుతనమొ
కృపయో పెంపో సమగ్ర కీర్తిప్రియమో."

నానావిధ దీనాలాపములాడు నుత్తరునిఁ జేరునేరంబెచ్చి యర్జునుఁ డాతని భయముమాన్పి సారథిగాఁజేసికొను సందర్భమున నాతనిపలుకులెంత మృదువులై ధైర్యమును గొల్పునవై యున్నవో చూడుఁడు:

"వెఱవకువున్న పోటు కురువీరులతోడ నశేష్యమేని యీ
త్తెఱఁగదిరోల నీవుమసు, తేరికిసారథిగమ్మనాఁపు"

ఆయా భావములను స్ఫురింపఁజేయుటకుఁ గాని, యాయాపాత్రలగుణములను వ్యక్తపఱచుటకుఁగాని తిక్కనార్యుఁడు ప్రయోగించువిశేషణములత్యంత సార్థకములనుట కొక్కనిదర్శనము చాలును. అర్జునుఁడు త్తరునిఁ బెట్టెక్కి గాండివంబుదీసి యిమ్మనినసందర్భమున నాతఁడదిపీనుఁగని శంకించి "నన్నీ నీచప్రఁబాఁ బరుపంగా నీకుందగునె పాపకర్మముగాదే" యనిచెప్పినపుడు, అదివిని"ధర్మనందనానుజుం డత్యాసరమున" "నమ్ముము కైదువుమోపము"నని నమ్మఁబలికెనట. తిక్కన యిచ్చట నీవిశేషణమును ధర్మనందనానుజుఁడధర్మనిమయమై యుత్తరుని ప్రేరేపింపఁడని సూచించు సుద్దేశముతోడనే వేసియున్నాఁడు. ఇందుకు నిదర్శనముగా మఱియొకచోట (4-148) నర్జునునిచేతనే యీమాట వ్యక్తముచేయించినాఁడు. ఉత్తరునికి నమ్మకముగలుగుటకై తననామములను వానియర్థములను దెల్పుచు

"పృథయుగఁ బలుకుదు నేయవి
తథవచనుండైన ధర్మతనయుననుజుఁడక."


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనిపలికించినాఁడు. దీనినిఁబట్టి తిక్కనార్యుఁ డాయా సంవర్ధముల నా యా నిశ్శ్రేణములను తూచి ప్రయోగించుకళాకుశలుఁ (a conscious artist) డని తెలంపఁదగియున్నది. ద్రోణుఁ డావచ్చువాఁడు ఫల్గు నుఁడే యని నిశ్చయించి ధుర్మిత్తములఁజూపి యుద్ధసన్నాహముం జేయు నుత్సహించిన సందర్భమున దుర్యోధనుఁ డాతనికి బుములుపల్కిన రీతి యాతనిస్వభావమున కెంతయుఁ దగియున్నది:

"అర్జునుఁడైన నేమి సురలైనను నేమగు విద్విషచ్ఛిదో
పార్జితమైన గోగణముఁ బట్టితి మెవ్వరు వచ్చిరేని."

ఈశైలిలోనే యాతని స్వాతంత్ర్యప్రియత్వము, ఇతరులమా టను లక్ష్యముచేయ నొల్లకుండుట, ద్రోణానుపాలంభించుబుద్ధి, అర్జు నునియం దనూయాపరత, మొదలగునవన్నియు స్ఫురించుచున్నవి. అర్జు నుఁడు త్తరునితో "ధార్తరాష్ట్రిగజుఁ డీతనిం గదిసినప్పుడు పందువు నాపను త్తరా" యనిపలికి ఆతని

"తేరుమనబారికగపడు తెఱఁగుగాంచి
యడరిబాసటలై యెవ్వ రడ్డపడిన
మెఱుఁగు మెఱసినచాప్పునఁ దటీయఁబోరుము" అనెను.

రేఫాను ప్రాసయుక్తంబయి యీపద్యమున గంతులిడుచున్న శైలి (racy style) యందఁ భావము నెంతచక్కఁగా వ్యక్తము చేయుచున్నదో గమనింపుఁడు.

౪. ఆంధ్రభాషాజాతీయ ప్రయోగనైపుణ్యము:—తిక్కనభార తము దేశీయపుఁబలుకు బడికి జాతీయమునకు నొకపెద్ద గని వంటిది. ఏ యొక్క కవియు నింతటి దేశీయపదజాలమును, జాతీయమును ఇంత గుణవత్తరముగా (Effectively) ప్రయోగించి యుండలేదు. అట్టి


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాషాజాతీయప్రయోగమును చేయుటచేతనే యాతని కవిత కట్టిస్వా భావికతాగుణము, మహనీయత్వము నబ్బినవి. తిక్కన భావచ్ఛాయ లను సూచించుటకుగాఁ బ్రయోగించిన దేశీయపదజాల మపారము. కీచకునింటికిఁబోవు ద్రౌపదికిఁగలిగిన భయ దైన్యముల యంతరము లను వర్ణించునప్పుడు ప్రయోగించిన పదజాలమును జూడుఁడు:—భయ ము,దైన్యము,వెగడు,తల్లడము,తలఁకుపుట్టుట, కొంపకొల్లఁదికి మీఁటు, వెంబాటు, ముట్టుపాటు, వెఱఁగుపాటు, నొవ్వు, నెఱనాడుట, వగలు పగలనీనుట, దిగులువొందువుట. కీచకుని పరితాపమును వర్ణించుచు నాతఁడు చిడిముడిపడు, బ్రమసుపడు, వెడంగుపడఁ, వెసుంబడు, తల్లడపడు, దురంతచింతభారికి నగపడు నని చెప్పినాడు. మనోజ వికారమగ్నుఁడగు కీచకుఁడు ఉగ్గడించు, తల్లడించు, తలపోరగించు, నప్పళించు, తెగ నగ్గలించు, జనులం బిక్కించు, గళవళించును. సుదేష్ణ జారపాము వర్ణించు సందర్భమున భయమున నుల్లమదరు, పుయిలోట మున మోము పుల్లగిల్లు, కలతమై చెమటలు క్రమ్మిదేరు, వెగడుట చెయ్వాలుఁబడుపడు, కాతుకంబురియాడ చవులుకొనియాడు. రెండవ పర్యాయము ద్రౌపదిని సుదేష్ణమందిరమునఁ జూచి కీచకుఁడు చేయఁ దొడంగిన దుర్వికారముల నెంత స్వాభావికముగా వర్ణించినాఁడో చూడుఁడు: వెంగలిపలుకు పలుకు, నేల మునుగాళ్లనప్పళించు, రిత్త కు రిత్త చెలఁగినవ్వు, వెడపాటపాడు, చేరువఁబోలయు, ఇక్కఁడక్కఁడఁ బడు, తగులినుమడింపఁజూచు. ద్రౌపదియంఁటి మోహపరితాపముచే నాతఁడు తలరు, నలంపురు, నవయు, వెచ్చనూర్చు, నొల్లఁబోవు, వెగ డందు, గలంగు, పరిభ్రమించు, గొందలపడు, వెగ్గడిల్లు, చేడ్పడు. ఆ సమయమున నాతని మనోవృత్తి లెన్ని విధములో! పార్థుఁడు శంఖ మెత్తగా తోయధిసప్తకంబు కలఁగె, గిరివర్గమూటాడె, వసుంధర



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంచలించె, ఆశాచక్రమల్లాడె, త్రిదశేంద్రు పట్టము కొందలమందె, పాతాళము భూర్ణిల్లె, తారకలాపలమయ్యె, వేధసంక్షోభించె. శత్రువుల శస్త్రాస్త్రసంచయము నర్జునుడు వ్రయ్యలు వాపె, బిట్టుత్రుంచె, నుఱుమాడె, పాడిచేసె.

సందర్భానుకూలముగ నీశ్వరుడు ప్రయోగించిన జాతీయము(Telugu idiom) తరువాత కవులుగాని పూర్వమున నన్నపార్యుడు గాని ప్రయోగించిన ట్లగపడదు. కాని యాపదబంధముల బిగి, శక్తి (force and vigour) యిప్పటి మన వ్యావహారికభాషలో వలెనే గనబడు చుండును. కొన్నియుదాహరణములను మాత్రము చూపెదను:

"విపులం జుట్టలా బెట్టుకొని సుఖముండుదుమో"

"దీని నొగాదనుఁడా"

"ఈత్రిప్పలేటికిక కమలవదన"—డొంక తిరుగుడుమాటలని యిప్పుడు మన మందుము.

"కొంకు గొసరించుకయు లేక కూలఁదాఁచె"

"మీముక్కున నూర్పుగలఁగ నొకమూర్ఖునిచేఁ బడితిఁ"

"ఆపదలక్కల నోర్చెద దానికేమి"

"విచారము కోర్కికిఁగాని వావియే"

"ఇట్టి యవగాఢపు వాత్సు మనంగవచ్చునే"

"నన్ను నిట్లాలి గొనఁగనేల"

"ఆకలి కెయ్దుట లేదు సేనియున్"

"రాధేయుం డొక చీటికిం గొనఁడు"

"సంవత్సరంబునుం జేరువ చేరువఁ గడచె"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తప్ప గ్రుంకతీఱు నీకుక"

"కనికొలువు చేసికొని"

"ఆశాప్రక్రముల కొలఁదులు భారవెట్టంగ"

"నా నేర్చుషనుల వెంట నీకడ నిలువందలంచి"

"సేల నాలుగు చెఱఁగుల నృపులకొలువులందు వర్తించితి"

"వీనికి మార్కొనఁజాలెదు దానికి"

"ఆఁడుఁ బుట్టువులతోడన నీవును బుట్టినావు"

"వలసన్ననుడిగెడువాఁడుగాఁడు-మాయదైవము-నేనేమిచేయుదాన'

"ఆ లేమపాలసిన మఁడ్కికి జుబ్బన చూఅగాదె"

"కొనిరమ్మ చూతముగాని నీ గమనవేగంబుక"

"పిడుగుపడినవానిం గొఅవింజూఁడిన తెఱంగున"

"ఏడుసాగరములు నిక్కడక్కడఁబెట్టి పలుచని
రొంపి మై నలఁదికొనఁగ"

"వెనుకగూడఁగ ముట్టిపట్టుకొని తన్నెక పల్కు లింకేటికిన"

"ఆకటయూఁదుకూయు నాలకూయు లాఁతివారికైననరయవలయు"

"వీఁడొకటి కాదవునా నెఱుంగంము"

"నెయ్యంబు తియ్యంబు నెఱప నడచి"

"వన్యసత్వముల పాల్పడి చచ్చినచోటఁ బూరియుక మొలవదె"

"నావలని మన్నన యట్టిదకాదె"

"సారథి నారయుచున్న వాఁ డెటెంగినపని సెప్పఁగావలయు"

"బొమ్మ పాత్రికలకుండెండి"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పసుల దయ్యమెఱుఁగు పడఁతులసంతోమమేల నాకు"

"ఎవ్విధిఁ జని లేమి యనుచు"

"చెప్పఁదొడఁగితి నింకఁ గొఱత వెట్టఁగనేల"

"వీచి మున్నీరు చే యీఁతనీఁద"

"తనిన వారి చెవికిఁ జేఁదుగాఁగ"

"చిత్తములం దెడనేయునట్టి తఱమేమిరహి"

"తానట నన్నడికించువాఁడిసీ"

"తనచేతికొలఁదిచూపి క్రీడి సెలఁగె,

"కన్నిటిపిన మాత్రలోన"

"తొల్లింటి చూఱగలదె."

"పనిఁదెసు కాంతేయుఁడు సారఁడుగాని క్రౌర్యంబునకున్"

"నీవరవాయించుక లేకపఱపఱతయు రథంబున్"

ఇఁక భాషావిషయమునఁ బరికింపఁగా నీతనికవితలో నిష్ప్రయోజనమై మాఱిపోయిన పదజాలమెంతైనఁ గనఁబడును. ప్రయోగ వైఖరియందును ప్రాచీనతాసరణమును బయలువెట్టు సందర్భము లనేకములు కలవు. ఇప్పు డింతగా వాడుకలోలేని ధాతువులు, భిన్నరూపములఁ బొందిన ధాతువులు ననేకములు గనఁబడును.

కూరు—"ఆలోకూరిన మదితోన్"=కలుసు—ఏపసికి జాలఁగూర్తునేను' = ప్రియపడు cf కూరిమి etc. త. కూర్=అధికమగు, పొందు. కి—ఆలోకూర్చెదు.

ఊడివోవు = తొలఁగిపోవు. "భక్తిని గడికండలు నేసినఁ జూచి యప్పు డాతం డుడికోక."—ఊడి+పోవు, ఊడుసు+పోవు—కాదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇప్పుడు దీనినుండి 'ఉడుగు' అనుధాతు వేర్పడినది. కన్నడ మున 'ఉడగు' అనియు కలదు. కావున 'ఉడుగు' అనుదానికి ప్రాచీన మూలరూపము "ఉడి"యైయుండును—ఉడి + అగు = ఉడగు స్వరసామ్యముచే (Vowel harmony) ఉడుగు, ఉడువు అయియుండును.

త్రెయ్యి—త్రెస్సిన "కాంతల సంఘములగతిఁ ద్రెస్సితొరగిన హారముల్" "త్రెవ్వు"—తూడఁ గలదు—"కంధరలు త్రెవ్వితెలలు వసుంధరరాలె" దీనినుండి ఇప్పుడు—'తెగు' ధాతువుగా నేర్పడినది. క. తెగె.

ఎలయు—సిరియెలసి పొదల—దీనినుండి ఎలమి, మొదలగు రూపములు వచ్చియుండును.

తెలియు—బలంబులు తెలిసిన = మేలొక్కనిన. వాడుకలో నిప్పటికి నప్పటికి గల భేదమును గమనింపుఁడు.

విఱుచు = ఓడించు—"సంతకారి విఱిచినయట్లు లగ్గలిక విఱుతు." తత్సైన్యము సెడఁ, విఱిగిపాతి భీష్ముఁ మఱువుసొచ్చె." 'తునుగు' అనునర్థ మిప్పటివలెనే యాకాలమున నున్నను, పాలువిఱిగిన వన్నట్లుగా, నేనలు విఱిగినవనుట యిప్పుడు ప్రసిద్ధముకాదు. 'విఱు' అనునదే 'వేఱు' రూపమునుఁ బొందినది. విఱిగియే వేఱుపడు.

త్రేగు=భారము—త్రేకన, త్రేకము, త్రేకఁదనము—అను రూపములుకూడఁ గలవు "త్రేకదనము దోచునట్లు చరింతుఁ." "త్రేగు పెద్దన నోడ వారిధిఁ దరింపలేని భంగి"—భార. శాం. ౫౯. ఇందలి యర్థానుస్వారము—'త్రేంగు' రూపమును సూచించుచున్నది. కన్నడమున ప్రోవుచేయుట, నొకదానిపై నొకటిపెట్టుట (to collect, to heap up) అనునర్థమున "బెరంచు" అను ధాతువుకలదు. బెరంచు—



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బెరంగు–వెరంగు–వ్రేఁగు–లకు సంబంధము కనఁబడుచున్న ది. శబ్దరత్నాకరమున–వేఁగు=కేపించు, అను దాని కిది మొదటిరూపముగాఁ దెలుపఁబడినది. కాని తమిళ కన్నడములలో 'తపించు' అనునర్థము కలసజాతీయరూపములలో (cognate forms) లేశమెచ్చటను గానరాదు. 'వెం' ధాతువు. కన్న–బెంకి=వేడిమి,నిప్పు; తమి–వెకై్క–; మళ–వెచ్చు, వేడియగు; కన్న–బెచ్చగె, బెచ్చనె; బెచ్చనె, మాడు=వేడిచేయు, తె–వెచ్చన. తమి–వెయిల్=నూర్యునివేడిమి, ఆతపము. మళ–వెయిల్, కన్న–బెసిల్ వె–వెట్ట, వేడిమి. ఇన్ని రూపములలో నెప్పట లేశము లేకుండుటచే వేఁగు–వ్రేఁగులకు సంబంధమునుగూర్చి సందేహింపవలసి యున్నది. ఇక్కడ వ్రేకదనము=(ద్రౌపది) గరువతనము. (dignified nature)

అఱు=కొయించు, నఱించు "ఱక్క–అ భంజింతు" cf. పెంపఱు. తమిళ. అఱు=కోయు (to cut) ఆతి–అట్టిం=అంతము (the end). ఇప్పుడిది 'గు' అంతమందు గ్రహించిన "అఱుగు"(=శీర్ణించు) ధాతువై వాడుకలో నున్నది. కాని 'అఱు' రూపమున నంతగాలేదు. కన్న "అఱువె" = జీర్ణించిపోవుట - (the state of being decayed or worn out.)

కిట్టు=సమీపించు. "మృగనాభునైనను గిట్టిముట్టి." ఈధాతువు తమిళ, కన్నడ, మళయాళములం దీయర్థమునసే కలదు. కన్న–కిట్టు–గిట్టు=to touch, to reach. తమి–కిడై; మళ–కిడే = to reach, to approach. కాని యిప్పుడు తెలఁగులో నంతవాడుకలేదు. 'అది నాకు గిట్టదు" అన్నప్పు డిధాతువే ప్రయోగింపఁబడుచుండెనేమో.

కొఱలు=ఉండు, పొందు. (శ. రత్నా.) "కఱపకతక్క– రుచిత ప్రకారము శుభముం గొఱలుహితులు" ఇది యిప్పుడువాడుకలో లేక



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పోయినను, దీనిస్వరూపమే కాఁవలయు కొఱఁగట్లు, "కొఱగామి" అనుపదములలోను "కొఱఁకు"(=ప్రయోజనమునకు) అను చతుర్థీవిభక్తి ప్రత్యయములలోను గానవచ్చుచున్నది.

మెఱయు=ప్రకాశించు–బయలువడు (శే. రత్నా.) "తా మెఱసి బహులంపడఁ బెల్లుగవిచ్చలవిడి భోగింపక" ఇప్పుడు 'మెఱుపుమెఱసినది.' 'ఆవస్తువు 'మెఱసి' పోవుచున్నది.' 'నేను, మెఱసితిని' 'తాను మెఱసినాఁడు' అను ప్రయోగములు వినఁబడులు. 'మెఱు' ధాతువు కన్నడమునను గలదు. "వింతలెఱవుల నేర్పుట్ మెఱయుచు" ఇట్లు సకర్మకముగ నిప్పుడు ప్రయోగమున లేదు.

పెలుకఱు=నిహ్వలించు–చలించు; "పెలుకఱి తాశంబీ మదిఁ బలఁచి." ఇప్పుడిదివాడుకలో నుండిపోయినది. 'బెడఁకు' అనురూపనఁ దరువాతి ప్రబంధములలో 'చలించు' అను నర్థమునఁ గానవచ్చును. కన్నడమున పెళర్(=భయే.)అళ్కు–ఱు బెళ్కు––ఱు అనియు, తెమి–'పెళ్గు' (=fear, alram) అంజా. = అనియు గలదు. ఈ 'అంజు' ధాతువుకూడ నిప్పుడు వాడుకలో లేదు. cf. "అంజెదపుగాక నను చెంతఁజేరఁగనీక"–ఉత్తరా.

ఈడంబోవు=వెనుదీయు. (శే. రత్నా.) "శార్దూలశుండాలాములతో నీడంబోక పెనంగి" తమి, కన్న–ఈడు–ఈణ్డు=శలియాట (coming together, join, equality) అని యర్థము కలదు, సనూనముకాక–అతిక్రమించియని యర్థము కానోపు. ఇది యిప్పుడు ప్రచారమున లేదు.

నెక్కొను–"సిలీముఖైనెక్కొను చూపిక్" నెల + కొను= నెక్కొను. cf. నిల్ + కొను=నిక్కొను, నిక్కు. cf. తమి–నిక్కు–ం–నిక్కాదు (నిక్కాదు) నిల్లాదు=నిలువదు.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దొరకొను—లభించు, యత్నించు, సిద్ధించు. (శ. ర త్నా. "పెఱవారలు దను మెఱగెడు, తెఱగుల దొరకొన్న వింత తెఱవుల సేర్పుల్ మెఱయుచు" ఈ రెండుధాతువులు నూడ నీకాలమున నకర్మకముగనే గాని సకర్మకముగ ప్రయోగింపఁబడుటలేదు. కావున పై యర్థము లిచ్చట సరిపోవునట్లులేదు. తిమ తెఱఁగును తెలిసికొని నట్లయితే, "వానిచే ర్చిన జ్ఞానమును లభింపజేసికొనినట్లయితే" అని యర్థము చెప్పుకొనవలసి యుండును. ఈ 'దొరకొను' నుండియే అకర్మకధాతువు 'దొరకు' (=లభించు) అనున దేర్పడిన ట్లున్నది. ఆఁగా దీనికి ప్రాచీనరూపము 'దొరకొను' గానోపును.

తగులు—"సంక్రందన నూతికిన్ దగిలి కన్గొనఁ జాలదె" = సక్తమై, ఆసక్తితో. ఇప్పుడు తాఁకట అనియర్థము. ఆధునికకన్నడమునను—'తగులు' కలదు. ప్రాచీన కన్నడమున — తాగు = to touch: తాంగు. ఇప్పుడు 'తగులుకొనిపోయినాడు' అను నప్పు డీయర్థము గాననగు.

తనుకు—"మథనాగ్ని జ్వాలలు తనుకఁగ=జ్వలింపఁగా. ఇది సంస్కృతానుసారముగ లక్షణార్థమేయుండు. 'తాఁకట'యే మూలార్థము—అంటుకొనఁగా అనుటయుక్తము. ఈ 'తనుకు' నుండియె 'తాంకు'—'తాంగు' 'తాఁకు' వచ్చియుండును.—కావున 'తనుకు' 'తగులు' లకు 'తాఁకు' సంబంధమును గలఁపుచున్నట్లున్నది.

ఏచు=నిర్మించు "ఇందిరానందను నాజ్ఞయేచి భువనంబులఁ బబ్బె"—దీనికి మూలరూపము 'ఏబు(=ఎక్కు-); తెమి, ఏబు= to rise; తెలుఁగున - ఎత్తు. ఏతామ, ఎక్కుట మొదలగు పదము లీధాతువు నుండి యేర్పడి యుండును. "దానికేసిపోవుచున్నాడు" "వానికేసి-



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చూచెను" అని వ్యవహారమునఁ గల 'ఏసి' అనునది 'ఏచి' యొక్క రూపాంతరమై యుండనోపు.

సుడియు—"కరువలి సుడియమి కడలక చెన్నొందు" తె సుడి, సుడిసుండము. అను వానిలో నీ ధాతువు కనఁబడుచున్నను, ఇప్పుడది వాడుకలో 'సుట్టు'—'చుట్టు' అనురూపమున నేయున్నది. కన్న—సుత్తు

చూఁడు—"కొఅవింజూఁడిన తెఱఁగున."తమి—సుడు; కన్న—సుడు(=దా హే). 'చూఁడాయిరుక్కి—అను'—'వేడిగానున్న' దనుటకిప్పుడు తమిళమున వాడుకలో నున్నది. ఇది యీయన్ని భాషలలో మిగుల ప్రాచీనంబగు ధాతువులలో నొకటి. ఇటీవలికాలమున నిది తెలుఁగులో నంత వాడుకలో లేదు.

అప్పళించు = కన్న-అప్పళిసు=కొట్టుట – "బాహప్పళించి"

పంబు— "పంబినకోపమున్ సమయభంగభయంబును నగ్గ లించి" = ఆతిశయించు. ఈధాను విటీవలికాలమున బొత్తిగా వ్యవహారమున నున్నట్లు లేదుగాని, కన్నడమున, పర్బు—పబ్బు—హబ్బు (= వ్యాపించు – ) అను రూపములుగలదై యున్నది.

తఱుగు—" నీమేను చెమ్మఁదతీఁగె" = తగ్గు. 'తఱుఁగు'లో నుండియే – 'తగ్గు' – నచ్చినను ఇప్పుడర్థమునఁ వీనికి గొంతభేదముకలదు మూలధాతువు తల్. తల్ + అగు = తలగు = ఖండించు,—తర్గు—తగ్గు—కొక్క–వ.

నచ్చి = నమ్మి – "మీలావునచ్చి"—"అమ్మా నినునమ్మి చాల విషమంబగు నివ్వనవాసము కొప్పికొంటి" అని 'నమ్మి' ప్రయోగము



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కూడ నందే కలదు. 'ఇది నాకు నచ్చినది' అనునప్పుడుమాత్ర మీ ధాతువు ప్రయోగింపఁబడు చున్నది. కన్న-నచ్చు' విశ్వాసే. (=) ధాతువు ప్రాచీనభాషలోనే కలదు. ఆధునికభాషలో నది 'నంబు' అను రూపమును బొందినది. తెలుఁగునను నంబిక—నమ్మికయను రూపము కలదు గదా.

భావింను = ఎంచు - తలఁచు - (శే. గత్నా.) "పాంచాలి రావించి సుదేష్ణతృష్ణ భావించుచు నిట్లనియె" మదిలో తృష్ణను తలంచుకొనిన నిచ్చట లాభమేమి? తనకు తృష్ణకలిగినట్లుగా నెదుటి వారికి 'ముఖవికారాదులచేఁ నగఁబఱచుచు"నని యర్థము చెప్పుకొనవలసి యున్నది.

"భరమున నీపొరెడునెడ
బరమవిషాదంబు నీవు బలిమి మెఱసియు
ద్ధురవృత్తి జయము గొనినం
బరితోషముఁ బొందు నన్ను భావించియుదిక్"
వ. ఊహించి.

"వలలుని దెస మాలిని చూ
డ్కుల తెఱఁ గెదపొందు దెలిపెడుం గంటిరా"

అని పలికినది.

విషాద సంతోషములు కలిగిన సమయమున ద్రౌపదిని "భావించి"—ఆమె ముఖవికారాదులను గుర్తించి, ఊహించి-మదిలో తర్కముచేసి—చూడ్కుల తెఱంగునుబట్టి యామె "యెదపొందు" హృద్గతాభిప్రాయమునుగని పెట్టినదటసుదేష్ణ. ఆనఁగాసుదేష్ణభావించినది—కనిపెట్టినది ద్రౌపది చూడ్కుల తెఱంగు. పిదప నాయావికారలక్ష


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణములకుఁ గారణమును 'మదినూహించినది.' దీనినిబట్టిఁ 'భావించుట' భావ్యవ్యాపారము, ఊహించుట—మదిలో జరుగు నాంతరంగికవ్యాపారముగాఁ గన్పట్టుచున్నది. వెనుక ద్రౌపదిని రావించి సుదేష్ణకృష్ణ భావించుచుఁ బలికినది. అనఁగా కృష్ణ కలిగినట్లు ముఖవికారాదులచే వ్యక్తము చేయుచునుండియనుట. సందర్భానుకూలముగా నీపదము నర్థము మాఱుచున్నట్లున్నది. తిక్కనార్యుని భాషాప్రయోగ వైచిత్ర్యమ్, దానివిలన భావకెట్టి యపూర్వోక్తి కలుగుచున్నదో గమనింపఁదగి యున్నది.

అగ్గము—"ఆపదలకు నగ్గంబయ్యెఁ"=అధీనమయ్యెను. ఇది యిటీనలికాలమున సంతగా వాడుకలోలేదు. కాని దీనినుండి యేర్పడిన 'అగ్గముపడు', 'అగ్గపడు', 'అగపడు'—అను ధాతువుమూలము—అధీన మైనది కంటఁబడునదే గావున, 'కనఁబడు' అనుఅర్థమున నిక్ష్వాకవ హారములో నున్నది.

ఈఁగు=తొలఁగించు, నివర్తించు—"ఆండ్రకుభంగము నీఁగఁజాలువారు." కన్నడమున నిది "నీగు" (=నశించు, పోఁగొట్టు) అనురూపకులదై యున్నది. త.నీంగు cf.—నెగయు, ఎగయు.నణిత్తు-అణిత్తు.

"ననునాఁగకు, క్రొవ్వరుగ దేని తలపడు"—అను సందర్భమున 'ఆగు' ధాతువువలెనే 'ఈగు' కూడాప్రాచీనకాలమునసకర్మకముగాఁ బ్రయోగింపఁబడి యున్నది. "మెఱయు, కురియు" మొదలగునవిట్టివనే కములింకనుగలవు. cf. "లోచనదీపులడర నుంకించిన నాఁగి యాఁగి" (=ఆఁపి యాఁపి).

"మనంబుల వాంఛలకుఁదగంగ నీకేవిధి నీఁగువాడ" ఇక్కడనిచ్చుననియే యర్థము గనఁబడుచున్నది. అది 'నీఁగు', ఇది 'ఈగు'ననునా?


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తరమిడి=వరుసగా. "తరమిడి చంపింపఁజాచెవు" కన్న-తరవిడిచు. ఈయర్థము, ఈపదముకూడ నిప్పుడు వాడుకలోనున్నట్లగపడదు. కాని 'తరవాత' 'తర్వాత' అనుపదము 'తెరము'=క్రమము-ఆనుపూర్వీ నీరూపమునుండియే యేర్పడినట్లున్నది. cf. నన్నె-పుకూ. 'తరతరంబఁ.'

మోసిరి—"ఇట్లని మోసిరిజనులు పురమునందును భూమిక" మోయు-ధాతు విప్పుడు కలదు. 'మోఁగు'-మోఁగు అయినది. ఇదియే ప్రాచీనరూపమైనట్లగపడుచున్నది. తమిళ-మూటంగు కన్న-'మొఁ' మొఱు-మొఱ నూ-మోయూ-మోగు-(cf) పక్క-మొఱగుట, 'మొర' యాలకించుట. మొగవెట్టుట, అందియల మొఱపము-etc. 'జనులు మోయుట' మాత్ర మిప్పుడు వాడుకలో లేదు.

తివురు = మోఁగు-"దెనలు బీట్లు వార తివురు చిందెములు." దీనికి కోరు, యుత్నించు' మొదలను నర్థము లనేకము లున్నవి. కాని యిది యిప్పుడు వాడుకలోనే లేనట్లున్నది.

ఎద్దుు = వెంబడించు. ఎద్దుుమెద్దుుముఁదఱయమెసక మెసగ"-కన్న. తమి-'ఎద్దుు,' ఇది ప్రాచీనధాతువేగాని యిటీవల తెలుఁగులో బొత్తుగానంతరించినట్లున్నది.

తెక్కొను = తొను-మింగు "నడుము మెఱసి బడబాగ్ని దళం బై జలనిధిఁ దెక్కొనియెమనోజం." ఇదియు వాడుకలో నుండి తొలఁగినది.

ఉదిలగొను = పరితపించు (శ. రత్నా) "ద్రౌపదీరూపమును నురిఁదగిలి తనము హృదయమను మృగము త్తఱిఁనుదిలగొనుచు." "అట్లు మదనాగ్నినుదిలగొని యగ్ని దేవుం డక్కాంతతో నిట్లనియె." అగ్ని సంబంధము కలిగినపుడు పరితపించు ననునర్థము యుక్తముగనే గనఁ


CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడను. కాని యీ ధాతు విటీవలికాలమున వాడుకలో నుండి పోవుటచే దానిమూలార్థమును నిర్ధారణచేయుటయు కష్టమే. ఈ ధాతువుయొక్క మూలరూపమును నిర్ధారణచేయుటలో నితర ద్రావిడ భాషలు కొంత తోడ్పడవచ్చును. తమి. ఉదై = తన్నుట (to kick) ఉదైత్తుకొండ్రు = తన్నుకొను. కన్నడమున 'ఒదె'–పాదప్రహారణె (to strike with the foot) (ఒడెదాడు–ఒద్దాడు = తన్నులాడు) అనియు ధాతువులు కలవు. 'మృగమురిఁగిలి యుచిలగొను' అనుసందర్భనమునందిలకొనుటకుకొట్టుకొను, తన్నుకొను'అనునర్థమెయుక్తరముగా గనఁబడుటచే, నిదియె దాని మూలార్థమనియు, పరిశీలించుననునది లాక్షణికార్థమనియుఁదలంపఁగలయున్నది. ఇట్లేతిక్క–ననాఁడువాడుకలో నుండి తరువాతి వాడుకలో నంతరించిన ధాతువులయొక్కయు రూపముల యొక్కయు, వాస్తవార్థమును నిర్ణయించుపట్ల నితర సజాతీయ భాషారూపములు కొంతవఱకుఁ దోడ్పడుచుండు ననుటకు సందేహము లేదు.

కెడగూడు—"కెడగూడ దీని నీతని యొడలిపయిం బెట్టి కాల్పుటుచితం బక్కాఁకే" = చచ్చిపోవునట్లుగా లేదా–చెడిపోవునట్లు. కిట్టెల్ నిఘంటువున నీరూపము గ్రహింపఁబడలేదు గాని 'కెడయు = చచ్చు, పడు–అనురూపము తెలుపఁబడినది. కన్నడమున కెడు = వినాశే (to be ruined) అను ధాతువు కలదు. తమిళమున 'కెడు'= పాడయిపోవు అనుధాతువు కలసు. త. కెడు 'కెట్టాఁ' = పాడయిపోయినాఁడు. తాలవ్యాచ్చను 'ఇ'కారసాహచర్యముచే 'కంక్యకారము', తాలవ్య 'ఎ'కారముగా మారి తెలుఁగున 'చెడు' అను రూపకము కలిగినది. చెడునుండి—చెట్ట వచ్చినది. కీడు అను ప్రాచీన రూపము కూడఁ గలదు. ఇప్పుడు 'చెడిపోవు' అను రూపమేగాని



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'కెడ్డుడు' గాని 'కెడయు' గాని 'వాడుకలో లేవు. మఱి యొక రూపము 'కీడ్పడు' అనుదానిని కూడ తిక్కన వాడినాడు "పేడియన్న గీడ్పడియుండెనో కాక"

ఆలిగొను = అపహసించు—"ఆకటనైరంధ్రి నన్ను నిట్లాలిగొనగనేల."—ఇప్పుడిది వాడుకలోనున్నట్లు లేదు. సంస్కృత ధాతువు 'పరిభవించు' అనునది దీని వ్యవహారమునుండి త్రోసివేసినది. కాని కన్నడమున 'అలె' పరిభావే (to slight, to disgrace) అనుధాతువు కలదు. 'అలిగొళ్' =అపహసించు, మోసగించు. కావున నిదియు ప్రాచీన ధాతువుగనే పరిగణింపదగియున్నది.

ఫుల్లగిల్లు = భయపడు (కే. రత్నా) "పుయ్యోల మోమున పుల్లగిలగ." ఇచ్చట నీయర్థము కుదురదనుట స్పష్టమే. భీతివలన గలిగిన వికారము మోమున వ్యక్తమైనదనియా? పుల్లనిపదార్థవు దినినప్పుడు మోమెట్లు చిట్లింతుమో అట్లయ్యెనని యర్థము కానోపు.

ఈన— "మానితసంపదలీనుచుంను"— సంపదల నీనుట. మఱి యొకసందర్భమున నీధాతువు ప్రయోగింపఁబడుచున్నను ఇట్టి ప్రయోగమిప్పుడు వాడుకలో లేదు. (తిమి. "శిబిప్ప ఈనుం శైల్వముల్ ఈనుం"= మోక్షము ఇచ్చునుభక్తునిచ్చును. ఈన్ఱాళ్ =పల్లి. తెలుఁగు కన్నడముల తిర్యక్ప్రసవమునకె 'ఈను, తమిళమున నట్లుకాదు')

ఈ మొదలగు ధాతువు లనేకము లిప్పటివాడుకలో లేక యితర ద్రావిడభాషలలోని ధాతువులతోఁ బోల్పఁదగి సజాతీయములైన (cognate forms) రూపములుగలిగి తిక్కనచే ప్రాచీనం బగు మూలార్థమునఁ బ్రయోగింపఁబడి యాంధ్రభాషా చరిత్రమును బహచరిత్రమును దెలిసికొనుట కత్యంతసహాయమును జేయునవై యున్నవి.



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంకను విచిత్రములగు ప్రాచీన ప్రయోగములు మఱికొన్ని కలవు. క్రియారూపములలోను, కారకప్రయోగమున గూడ నట్టివి చిత్రములుగాన నగును.

మూదల=తొట్రాటము. క్రియారూపమున 'మూదలించు=హెచ్చరించుమను నర్థమునిచ్చినది. మన్+తల అనఁగా ముందుతల చూపునది. మార్గదర్శి అనునది మూలార్థము కావచ్చును.

వలను—"వంజలనైనను వలనేర్పడగ నొకభంగిఁ జేపఁగ జేసి పాడినొనగ"=తగినవిధము. ఇప్పుడు 'ఆవలను' ఈవలను—ఆవల, ఈవల. ప్రక్క—'వలనక' అనునది. మూలార్థమును గోలుపోయి పంచమీవిభక్తి ప్రత్యయమై స్థిరపడినది.

విచారము—"ఈవిస్మితకార్యము చేయఁగా విచారమ్మనున్న" "అదియకావగచి"—వీనియర్థమునందలి మార్పు గనునింపఁదగినది.

వెల్లు—"దుర్దశలవెల్లునకు దురపిల్లుట"

వెంటను—"ఎమ్మెయిపని వెంటను"—వానివెంటఁబడిపోయెను. అని యందుముగాని, పనివెంటవెళ్లినాఁడని యిప్పుడనము.

బడిక—అనుదానికి 'వెక్కబడిక' అని 'వెంట' పదముతోఁ జేర్పకుండ, వ్యస్తప్రయోగ మిప్పటికాలమున లేదు. కాని తిక్కన ప్రయోగమున "చనియెంగేకయ సుతానుచారికలబడిక" అనికలదు.

చూఱ—"తొల్లింటి చూఱగలదె." 'చూఱగొను' ధాతువులో తప్ప 'చూఱ' కిప్పుడువ్యస్తప్రయోగము లేదు. తమి చూఱయాడు=తొల్లగొను.

కలిమి—"కాంతాదులతోడి పొందుకలిమి భటునకుఁ" "పొందుగలిగియుండుట." ఇప్పుడు కలిమిలక్షణార్థమున 'సంపద' యర్థ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేగాని, ధాత్వర్థమున వాడుక లేదు. ఇట్టిది "కోపరసంబు పేర్మిచె రిచెక్క".

గోసెక్కు—"దీని నీవుగోసెక్కగఁ జేసి"=దూఱుదోషము—గోసు—భగ్నోత్పన్నశబ్దభేదమై యుంటను. 'గోసెక్కు' అనుపదబంధము నెంతళక్తిపంతముగ (effectively) తిక్కనప్రయోగించినాఁడో చూడుఁడు.

చెట్టపట్టు—'నన్ను నతఁడు చెట్టపట్టినక్ర ద్రోచి వెసంజన్న వెనుకొనుటయు", ఇక్కడ మూలార్థమునఁ బ్రయోగింపఁ బడినది. ఇప్పుడు చేపట్టు—వివాహము అనునర్థమున రూఢిఁ జెందినది.

మై—"రెండుమైల నడతము"=రీతులుగా

మైమై—"సింహబలుఁడు నిన్ను పరిభవించి మైమైతోన యునికిం జేసి"—"మైమై పోరి రుగ్రాకృతిక్ర" అనాయాసముగా—త. మెన్‌మై=మెల్లమెల్లగా—నూర్దవము (తో)

కొలఁది—"లోకుల చిత్తమునకు ప్రేగను కొలఁదిమనసు"—(=రీతిగా)—ఈయర్థమున నిప్పుడు వాడుక లేదు. (చేసినకొలది—లేదా—నాళక్తికొలది—అనియంటము)

మెయివడి=సమ్మతి—"మెయివడి చూపుగా"

వలపు=కోరిక—మూలార్థము. "రిపుంబరిమార్పంగా వచ్చునేని యట్టిద నావలపు" cf. చేయవలయు—ధాతువు—'ఓల్' cf. చేయనొల్ల. తమి. కన్న. మళ ఒల్, ఒల్లు.

ఓలము=మఱుగు—"ఓలము బయలు నొక్కటిగా". దీనినుండి 'ఓల మాసగొనియె' అను క్రియారూప మేర్పడినది.

ఒంటికి—"ఏచిచలంబున నొంటికిఁబూచిన"=వేఱుగనిధముగా?



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉద్దవిడి—ఉద్ద=మిక్కిలి అనునర్థముగల యుపసర్గ — కాని శ. రత్నా. న దేళ్యమనియే చెప్పబడినది. "ఉద్దవిడిన పసుల నూన ముట్టుగఁదెత్తు" = "మిక్కిలి విడిపోయిన" cf. నన్నె. పుమా. ఉద్దపరి.

తరము—"తరమెఱిఁగి"—"మేల్ తరములు"

"ఎందు లేకునికివలన—(లేకుండుటవలన)

"విచ్చి జనిసమస్త దేశంబులుం గ్రున్మారి"=విడిపోయి. ఇప్పుడు విచ్చి=విప్పి-విడదీసి.

చాలుట—కార్యంబే చందంబునఁ దెఱఁగునాచాలుట కోర్వ వలయు. తమ—చాలు; కి-సాలు=to be sufficient

కుఱుచ—"నాపలుకులు గఱుచనేయక"

అలె—"జయలక్ష్మిం జేకొనునలె"

రూపు—గుణములను రూపుగా నర్థయుట.

పొందు—వారు తమతమ పొందుపల్ల కేగిరి

తేఱు—"గోమునమైఁగండ క్రొవ్వుడేఱనేర్తు" = క్రొవ్వుపైకి గనబడునట్లుగాఁ జేయు

తేజము—"ఎంత తేజమైనవాని బుద్ధిగలుగు వారొల్లరు"

తఱుము—"కాంతారంబున తఱిమిపోవు సమయంబున" = త్వరి తపడు—ఈ యర్థమిప్పుడు వాడుకలో నున్నట్లగపడదు—ఇప్పుడు "తఱిమికొను పోవుట"యని కాదు.

మొఱపము=స్వని "అందియల మొఱపంబున కరుగుదెంచి" ధాతువు-క్రోఁగు-తొ పాఁ మొఱపాలు?



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"మూడమంచు", "అర్జునుఁడు గవియించిన యంప మూడమంచు దళముగఁ గప్పిన "— తెమి. మూడ=మూయు. మూసుకొని పచ్చిన మంచు–మూడమంచు.

ఓజలు మెఱయు—భీముఁడనేక విధముల నోజలు మెఱయుచు'

ఊఱడిల్లు—"ఇట్టి పనికి నూఱడిల్లి తోడుకొనగ నిటట నీడగు చుట్టంబుఁదడవి పడయువాఁడనొక్కఁ." = ఉపశమించు!

"బిట్టేసిన మదనునిచే ధృతివాసిన సింహబలుఁడు.' చే=కృతీ యర్థము 'మూలముగా' ననియా?

"ఇట్టు దానియ్యెడ కేసుదేవలయుఁబోపని నేయుఁగ బూని"

"దీనిపై నెయ్యముకల్మి యే కొలది నీయదికింతయు నాకుఁ జెప్పుమా"—మఫ్లీప్రయోగ విశేషము గమనింపఁ దగినది = నీమనస్సునకు దీనిపై స్నేహముండుట.?

"ప్రియము చూడ్కి—మునుఁగువడఁ దనుసంభావించు నెడ"

దెస = దుర్వస్థ = అవస్థ — "తననీచపుదెస యొరు లెఱుంగక యుండిక" ఇప్పుడు 'దిక్కు' 'వైపు' అనియె యర్థము.

ఐ—కిలికికి నొప్పగు నీగియు బలికికి దొడవైనయట్టి బల గముపై." = బలగము కలవాఁడై యను నర్థమున.

"మత్స్యపతిమను దనయల్లుకఁగోనివాఁడ కాఁదలంచి"

"పలుకఁగఁ జాలఁడయ్యెడునకటా"

"శౌర్యవైభవ ప్రాభవశౌచములకు నోరులకైనఁ గైవారమై యుల్లసిల్లు"

"తనవర్తనమువిన్న మునిజనంబులకైననలరించుకొనగవలయువాఁడు"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"రి త్తకు రి త్తచెలగినవ్వు"

"తెమయన్నకు నగ్నియిచ్చువారై"

"వారేమనిరేని చుఱియుం దగనాడి"

"నీమాటలకు నేమిగులంగా వెఱతుఁబోదు మీ డెట్లుండెఁ"

"మనకు మార్కొ ను నట్టి కొలఁదికాదు"

బాసట లేరయెవ్వరున్"

"తనతెన వాహనము లాయుధము లెల్ల జనంబులు ననువునేసికొనుడు"

"ఇవి నీతెగకొలఁదివి."

"పాండునందనులయున్న యిమ్మెయిఁగానవేఁడి". తమి_వేండుం.

"బలమెల్లఁ వెఱరెండురూపాయలుగఁ బొచ్చి"

"నాలువుగఁ బోయి"

"భయంకరము వట్టుపెట్టునఁ బగఱువాఱి"

"పెద్దదొరలు చీరలొలువఁబడిరి"

"పతియెఱుఁగఁడొకో జనులు నిజమునేయుదురే"

"దుఃఖములకు నగపడకుండ"

"కీచకుఁ బరిమార్చుటకిపుడు గడవఁబడియెనే"

కారకవిశేషములు

"ఇంతకు నేర్చునీకు"

"నినుంగొని యాడుచేతఁ దానెంతయుఁబెద్ద"



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తద్వృత్తమునకు నన్నేలుము.

"యక్షునిచే నగపడ్డవీని ప్రాణంబులు.

"విసరి నేలతోఁ ద్రవేసి వీపునమండివెట్టిన"

"కీచకునిచెన నన్నొకకీడు తెరవు పొరయకుండఁగావుము"

"కీచకుమరాచగణంబు నాకుఁ బ్రకటించి"

"ఇట్టు లొక మూర్ఖునిచేఁ దుదిఁబోయి కోలుపోయిన యభిమానము"

"పృథాసుతుల దిక్కునఁ దద్దయుభీతుఁడై"

"వారికిఁ బ్రలాపమునే సె"

"తలపోతగలిగి యమ్మొలతవచ్చుటకుఁ దానొండు వింతలు పుట్టకుండునొక్కొ"

"గంధర్వులచే పడి మృతినొందె"

"సైరంధ్రి కపాయము వొందపని యూహించి"

"వారికినుతింపగ నేల నిసర్గవృత్తులఁ"

"మాకుంజూడ పాండవులు పొడవడంగి లేకపోయిరి.

"నాతోడి ప్రేముడింగడు నాతురయై"

"ఏమనివినియెపనో నీచేతనుడు."

"వారలకు వగవవలదు."

"ఆతని నెవ్వరికేనియుం బొగడవలయు."

"పాపమున గురులకు మారొకనియెదము"

ఇట్లు తిక్కనార్యుని యాంధ్రభాషా జాతీయప్రయోగ చమత్కారము లపారములై వెలయుచున్నవి. ఆతనిభాషాశక్తి, ప్రయోగ



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చమత్కృతి, జాతీయవైఖరి, పదసంగ్రహణ నైపుణి, యనన్యసామాన్యములు. అప్పటి తిక్కనార్యుని భావమును, ఇప్పటిభావమును విశేషవ్యత్యాస మగపడుచున్నది. ధాతు, పద, కారక, క్రియావిశేష, జాతీయప్రయోగ విషయమున నెంతేని భేదముకలదు. ఆతని కాలము నందలి యాంధ్రభాషా స్వరూపస్థితి గనుగొని, అది కాలక్రమమున నెట్టిమార్పులకులోనై ప్రస్తుతస్థితికివచ్చినది, అప్పటి యాతని భావ యెంతవఱకంతరించినదియు దెలిసికొనుటకుగా నాతని భారతమందలి దేశీయ పదముల పట్టికలను తయారుచేయు నెంతయు నావశ్యకమై గన్పడుచున్నది. వీనిని తిరువాతి భావతోడను, పూర్వకవుల యొక్కయు శాసనములయు భావతోడను బోల్చినచో నాంధ్ర భాషాచరిత్రమును గొంతవఱకు దెలిసికొనుట కవకాశమేర్పడఁ గలదు.

## ఉపసంహారము

ఇట్లు సహజంబై, సలక్షణంబై, శక్తివంతంబై, జాతీయయుక్తంబై, దేశీయబహుళంబగు నాంధ్రభాషలో, భవ్యకవితా వేశుండు, విజ్ఞాన సంపద్విఖ్యాతుఁడు, సంయమిప్రకర సంభావ్యను భావుండనగు కృష్ణద్వైపాయనుఁ డర్థిలోకహితనిమ్మంబూని రచించిన లక్ష్యంబగు నీ యామ్నాయమునందలి యర్థమును ప్రబంధకుండలిగా రచించియాంధ్రావళికి మోదమం గూర్పఁ జెంచిన తిక్కనార్యుఁడు "హృద యాహ్లాది, చతుర్థ, మూర్జితకథోపేతంబు నానారసాభ్యుపయోల్లాసి" యగు నీవిరాటపర్వమును రచించు సందర్భమున, సంస్కృత మూలమునం దలియర్థమును కావ్యకళాదృష్టితోఁ జూచి యందలి విషయముల యౌచిత్యానౌచిత్యములను, గుణదోషములను బరిశీలించి మూలమునందలియే విషయమెచ్చట నుపయోగించుకొననగునో దానిఁజ్చో నుపయోగించు కొనుచు, సందర్భానుకూలముగఁ రసమును పోషించుచు, పాత్రలశీలమును వ్యక్తీకరించుచు, సంభాషణలను జెంచుచు, కథాంశములను



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చాగుమారుచేయుచు, కావ్యకళా సౌందర్యమునకుఁ దోడ్పడని సందర్భములను విడనాడుచు, నద్దానిఁ బోషించుచు కనువగు వర్ణనలను—అనఁగా ప్రకృతి వర్ణనలను, శీలపోషక వర్ణనలను, భావచ్ఛాయనూచక వర్ణనలను మనోవృత్తి ప్రకాశక —ప్రసంగక— వర్ణనలను, స్వీయదేశీయాచార వర్ణనలను సందర్భానుకూలముగ స్వయముగరచించి చేర్చుచు దనభాసాంతరీ కృతగ్రంథము నత్యంత రసోద్దీపకంబై కావ్యకళాదర్భభూతంబై స్వతంత్రంబగు నుత్తమ ధ్వనికావ్యముగనొనర్చినవ్యఁడై నాడు. ఆంధ్రావళి కత్యంతమోదమును గూర్చినాఁడు. భక్తకోటికి వరణీయుఁడైనాఁడు. తాననుభవించినకవిత్వతత్వ నిరతిశయానుభావానందమును దనదేశీయులకుఁ గూడ చవిగొలిపినాఁడు. ఇఁక ఉద్యోగాదులను లెక్కిన పదునాల్గింటిలోఁ గూడ నాంధ్రావళి యీమహనీయుని కావ్యశిల్పమహత్వము నారసి యత్యంతామోద భరితులై కావ్యరసాంబుధి నవైవ్వానందాంబుధి నోలలాడుదురు గాత!!!

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7500



CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri